హిందూరాజుల పరిపాలనము ఆ ద్వీపములలో పదునైదవ శతాబ్ది వరకు సాగినది. పదునైదవశతాబ్దిలో ఆద్వీపములు మహమ్మదీయ ప్రభుత్వమునకు లోబడిపోయినవి; అంతేకాదు; ఆద్వీపములలోని ప్రజలందరును మహమ్మదీయమతావలంబకులే యైనారు. ఆద్వీపములు ఇప్పటికి అయిదువందల సంవత్సరముల నుండి మహమ్మదీయులకు పట్టుగొమ్మలైనవి. అచ్చట మహమ్మదీయ సంస్కృతి స్థిరముగా పాదుకొనిపోయినది. అయినప్పటికి, నేటికికూడ హిందూసంస్కృతి అచ్చట దిగవిడిచిన ముద్రలను మనము విస్పష్టముగ చూడవచ్చును. పురాతన హిందూదేవాలయములు, పురాతన హిందూకళలు మన కింకను అచట గానవచ్చును. జావాద్వీపమునందు కంటెనుగూడ హిందూమత, సంస్కృతిచ్ఛాయలు బాలిద్వీపమున ఎక్కువగ నిలిచిపోయినవి. బాలిద్వీపమునను, జావాద్వీపమునను నేటికిని ప్రాచీన హిందూ సంప్రదాయములను, ప్రాచీన హిందూ పౌరాణిక గాథలను పోషించి పరిరక్షించుచు వచ్చుచున్నవి ఆద్వీపవాసుల 'వాయంగ్' వినోదములు.

జావా, బాలిద్వీపవాసుల వినోదములలో ప్రధానముగా చెప్పవలసినది 'వాయంగ్' వినోదము. 'వాయంగ్' అనగా బొమ్మలాట. ప్రజలలో దీనికున్న ఆదరము మరి ఏవినోదమునకును లేదు. 'వాయంగ్'లో చాలరకము లున్నవి. అందులో ప్రధానమయిన వేవన:

(౧) 'వాయంగ్ వోంగ్' (Wayang Wong). ఈ ప్రదర్శనము మన దేశములోని వీథినాటకమువంటిది. ఇందు పాల్గొనుపాత్రలందరును జీవించియున్న నటకులే. వీరు మన వీథిభాగవతులవంటివారు. దేశమందంతట, పల్లెపల్లెకు, పట్టణపట్టణమునకు పోయి, వీరు వీథినాటకములను ప్రదర్శించుచుందురు. వీరాడునవన్నియు రామాయణనాటకములును, మహాభారతనాటకములును. చిత్రవిచిత్రము లయిన అందమగు దుస్తులను ధరించి, 'కవి' భాషలోని రామాయణ, మహాభారతగాథలను చదువుచు, పాడుచు అభినయింతురు. విచిత్ర మేమన, జావాద్వీపమునందలి సుల్తానులు (స్వదేశసంస్థానాధిపతులు) ఇట్టి వీథిభాగవతులను దమ యాస్థానముల నుంచి, పోషించుచు, పండుగ సమయములయందును, పర్వసమయములయందును, తమ సంస్థానమునకుగాని, కుటుంబమునకుగాని సంబంధించిన యుత్సవావసరములయందును, జావాద్వీప విశేషములను జూడ వచ్చిన విదేశీయులైన యాత్రికులు తమ యాస్థానములకు వచ్చినప్పుడును ఈ ప్రదర్శనముల నేర్పాటు చేయుచుందురు. కాని ఇటీవల ఈ వీథినాటకములమీద మోజు తగ్గిపోవుచున్నది.

(౨) 'వాయంగ్ టోపెంగ్' (Wayang Topeng). ఇది 'చేతమొగము'లను ధరించి చేయునృత్యము. దేవ, దానవముఖములను ధరించి పురాణగాథల నభినయింతురు. బాలీద్వీపపు హిందూ దేవాలయములలో దేవతోత్సవముల సందర్భమున పూర్వముపయోగింపబడుచువచ్చిన 'చేతమొగము'ల (Masks) నిప్పటికిని చూడవచ్చును. వీనికికూడ వెనుకటి ప్రజాదరణము తగ్గిపోవుచున్నది.

(3) మరొకవిధమయిన వినోదప్రదర్శనము జావానీయుల బొమ్మలాట. ఇది కొయ్యబొమ్మలాటయని, తోలుబొమ్మలాట యని రెండు విధములు.

కొయ్యబొమ్మలాటకు 'వాయంగ్ క్లిటిక్' (Wayang Klitik) అని పేరు. ఈ కొయ్యబొమ్మ లొకొక్కటి పదంగుళముల ఎత్తుండును. వీటికి తెర యక్కఱలేదు. ఈ బొమ్మలకు పాత్రస్వభావమున కనువయినట్టుగా చక్కని రంగులు వేసి, వెలగల ఆభరణములు, రంగురంగులదుస్తులు తొడిగి వాటిని చక్కగ అలంకరింతురు. మన దేశములో 'పెళ్లాడే బొమ్మా, పెళ్లాడే బీబీనాంచారి' అని పాడుచు, కొందరు బిచ్చగాండ్రు పట్టుకొని వచ్చి యాడించుబొమ్మను చూచినచో, వీటిని ఒకవిధముగా మనము ఊహించుకోవచ్చును. ఈ నాటకప్రదర్శ

నములలోని ఇతివృత్తము చరిత్రాత్మకమయినది. జావాద్వీపమునందలి హిందూసామ్రాజ్య వినాశనమునకు పూర్వపుచరిత్రలోని శౌర్య, సాహసగాథలకు సంబంధించిన నాటకములను ఈవిధముగ ప్రదర్శించుచుందురు. జావాయందంతట ఇట్టి ప్రదర్శనములులేని పల్లెయే లేదనవచ్చును. ఈ ప్రదర్శనములు మధ్య జావాద్వీపపు తూర్పు మండలములలో ఎక్కువగా జరుగుచుండును. ఇవి దేశీయులకు ప్రాచీన చారిత్రక గాథలను స్మరణకు దెచ్చి, వారి హృదయము నుత్తేజపరుచుచుండును.

ఇక రెండవదయిన తోలుబొమ్మలాట అచ్చముగా మన దేశమునందున్నదానివంటిదే. ఈ బొమ్మలాట-వినిపించే కథను బట్టి,- 'వాయంగ్ పూర్వ' (Wayang Purva) అని, 'వాయంగ్ గెడక్' (Wayang Gedok) అని రెండు విధములు. 'వాయంగ్ పూర్వ' అను తోలుబొమ్మలాటలో ఎత్తుకొను కథ లన్నియు పౌరాణికమయినవి; రామాయణ, మహాభారతములకు సంబంధించిన గాథలు. 'వాయంగ్ గెడక్' అను ఆటలో ఎత్తుకొనేవన్నియు చరిత్రాత్మక గాథలే.

మొత్తముమీద ఈ రెండు రకాలయిన ఆటలలోను ఉపయోగించెడివి తోలుబొమ్మలే. వీటిని సాధారణముగా బర్రెతోలుతో చేయుదురు. వీటిని తయారుచేయుట ఒక ప్రత్యేకవృత్తియే అయినది. తోలును చక్కగా కోసి చదును చేసి పదును పరిచి ఆయాపాత్రల స్వభావము చూచుటతోనే తట్టునట్లు స్వభావానుగుణమయిన రంగులు పూసి ఆభరణములు దుస్తులు మొదలైనవి చిత్రించి బంగారుమలామా చేసెదరు. ఈ బొమ్మలవి అనేక విచిత్రమయిన రూపములు. కానైతే అవి మానవ, దేవప్రతిమలయినను పక్షిముక్కుల వలె పొడుగాటి ముక్కులతోను, మరి దీర్ఘము లయిన చేతులతోను అవి చాల వింతగాను, విచిత్రముగాను, వికృతముగాను ఉండును; కాని యారంగులతోను, దుస్తులతోను, ఆభరణములతోను అతి విస్తరముగ నలంకృతము లయిన వాటిని చూచినప్పుడు మనకు ఆ వికృతత్వము కాక మనస్సునకు చిత్రమయిన యానందమును గలిగించు భావ మేదో తట్టుచుండును.

ఈ తోలుబొమ్మలు ఇంత వికృతమయిన ఆకృతులతో నుండుటకు కారణముగ చెప్పు ఒక గాథకూడ



జావా ద్వీపవాసుల తోలుబొమ్మలాట (మహాభారతములోని ఒకరంగము)

కలదు. మహమ్మదీయులు జావా ద్వీపమును పదునైదవశతాబ్దిలో వశపరచుకొనుటయేకాక అచ్చటి ప్రజలకుగూడ మహమ్మదీయమత మిచ్చినారు. మహమ్మదీయమతధర్మము ప్రకారము మనుష్యప్రతిమలను చిత్రించుటకాని, చెక్కుటకాని నింద్యము; నిషేధము. కాని వారా దేశమున ప్రవేశించునరికి ఈ తోలుబొమ్మల ప్రదర్శనములు చాల జనరంజకములుగా నున్నవి. క్రొత్తగా మహమ్మదీయమతము నవలంబించిన దేశీయుల యీ వినోదమును నశింపజేయ గూడదు; అవి మహమ్మదీయ మతసిద్ధాంతములకు భిన్నముగను నుండకూడదు. ఈ యుద్దేశముతో జావాద్వీపమునందలి మొదటి మహమ్మదీయ మతప్రవర్తకులలో నొకడగు "సుసూనన్ మోరియా" అదివరకు మనోహరముగ నుండు నీ బొమ్మలలో ఇప్పుడు కనబడు మార్పులు — పొడుగాటి ముక్కులు, సుదీర్ఘములయిన బాహువులు మొదలైనవి — చేసినాడట. ఇట్టి మార్పులవలన వాటిని కేవలము మనుష్యప్రతిమల క్రింద జమకట్టుకొన వీలు లేదు కావున మహమ్మదీయమతసిద్ధాంతమున కివి భిన్నమయినవి కావు. జావాద్వీపవాసులు — ప్రతిమలు వికృతముగా నున్నప్పటికి — వాటిని చూచి, ఆయాబొమ్మలు స్ఫురింపజేయుపాత్రలను స్మరణకు దెచ్చుకొని తమ ప్రాచీనపురాణగాథలను విని రహస్యముగ ఆనందించుటకును అవకాశము గలదు గాన ఇది వారి కొకవిధమైన సంతృప్తి.

ఇది గాథ; కాని ఇది అంత నమ్మదగినదిగ తోచదు; ఏమన జావాద్వీపపు ప్రాచీన నాణకముల మీదకూడ కొంచెమించుమించుగ ఇట్టి విచిత్రాకృతులు కానబడును. కావున మహమ్మదీయ మతము జావాలో ప్రవేశించుటకు పూర్వమునుండియు ఇవి ఇట్టిరూపములతోనే ఉండియుండు ననుట కవకాశము కలదు. మరి అంత అంగవికారమయినవి కాకపోయినను కొంచెమించుగ నిటువంటివే ప్రాచీన శిల్పచిత్రములు కొన్ని బాలిద్వీపమునందున్నవి. దీనినిబట్టి చూడగ ఈ బొమ్మలాట హిందూదేశమునుండి యచటికి వెళ్లినను ఈవిధమైన చర్మపుత్రికారచన ఆ ద్వీపవాసుల మనఃప్రవృత్తులనుబట్టి, కళాసంప్రదాయములనుబట్టి, చిత్రరచనా సమయములనుబట్టి అచట స్వతంత్రముగా వికసించినదే యనియు, మన రామాయణవీరులును, భారతవీరులును ఆ దూరస్థ ద్వీపములకు వలసపోయి నూతన రూపములను ధరించినారనియు చెప్పవలసియుండును.

ఈ తోలుబొమ్మలాటలోని ప్రధానాంగములివి: (౧) తెర; (౨) దీపము; (3) 'దలాంగ్'; (౪) 'గమేలన్'.

తెరమీదనే ఈ తోలుబొమ్మల ఛాయలు పడుచుండుటవలన దీనికి 'ఛాయాక్రీడ' (Shadow play) అని పేరు వచ్చినది. ఈ తెరకు 'కేలిర్' (Kelir — చేలము?) అని పేరు. ఇది అరడుగుల వెడల్పును, పదునైదడుగులపొడుగును ఉండి, ఒకకొయ్యచట్రమున బంధితమై యుండును. కొన్నికొన్ని చోట్లలో తెర ఇంతకంటె కొంచెము చిన్నదిగా నుండుట కూడ గలదు.

బొమ్మలను ఆడించుటకు, కథ పాడుటకు ప్రధానముగా ఒకడుండును. ఇతడే నాయకుడు. 'ఇతనిని దలాంగ్' (Dalang) అందురు. ఆట బాగుగా జరుగుట రక్తికట్టుట మొదలైనవి ఇతని నేర్పరితనమునుబట్టి యుండును. బొమ్మలను ఎంతో చాకచక్యముతో ఆడించుచు, నడుమ నడుమ తన ప్రజ్ఞ కూడ చూపి, ఆయాపాత్రల సంవాదమును నడపుచు, ప్రేక్షకుల హృదయ భావములను గనిపెట్టి వారికి విసుగుకలుగకుండ మధ్యమధ్య హాస్యము చెప్పుచు' దలాంగ్' బొమ్మలాట కంతకును ప్రాధాన్యము వహించును. ఎంతో కాలము గురువుదగ్గర శుశ్రూష చేసి, చక్కగా కావ్యములు వల్లించి, బొమ్మల నాడించుటలో క్రమశిక్షణ పొందినమీదకాని ఎవ్వడును 'దలాంగ్' కానేరడు.

తెరవెనుక కూర్చుని బొమ్మల నాడించు 'దలాంగ్'కు సరిగా నెత్తిమీదనే 'దమర్' (Damar) అను పేరబరగు (ప్రమిద?) దీపము పెద్దది వ్రేలాడుచుండును. ఇది తెరమధ్యభాగమును ఎక్కువగ ప్రకాశవంతము కావించును. తెరమీది ఈ ప్రకాశమానమయినభాగమునకే తోలుబొమ్మలు వచ్చి, తమ పాత్రముల నభినయించి కుడివైపునకో, ఎడమవైపునకో నీడలలోనికి జారిపోవును.

పులోమ

తడవు నిలిపిన నన్ను దయతోడ మీరిపుడు
మన్నింపవేడెదను మహిత ప్రభావాఢ్య !

భృగుడు

[వేదిమీదఉన్న తామ్రకమండలము చూపిస్తూ]

దయయుంచి నా కిమ్ము తామ్రపాత్రను చేతి
అరిగి వచ్చెదను నే నగ్నులను విహరింపు.

[భాగీరథీనదికి స్నానానికి పోతాడు.]

౨

పులోముడు

[శైత్రేయా శ్రామార్గమధ్యంలో ఉన్న భృగ్వాశ్రమానికి వచ్చి]

అతిథినై వచ్చితిని ఆశ్రమంబున కేను
కనుపించ రెవ్వరును కారణం బేమిదో !

పులోమ

[లోపలినుండి వచ్చి]

అతిథులై తా మిపుడు అరుదెంచితిర యేని
వేవేగ లోపలకు విచ్చేయ రండయ్య.

పులోముడు

భృగ్వాశ్రమముగాదె పూతచరితా ! ఇద్ది
ఆ మహాఋషి కేమి అగుదువమ్మా నీవు ?

పులోమ

అ మహామహుడు నా కౌనిటుల యం చేమి
అన్నియు న్నతడెగా అనుసరించెద నతని.

[వేదికను చూపించి]

విశ్రమింపుడు మీరు వేదిపై కాసేపు

[లోపలికి పోతుంది.]

పులోముడు

ఎంత చక్కని నాతి ! ఎంత చక్కని చుక్క !
ఈ సుందరాంగి నే నిదివరకె చూచితిన !

చూచినట్లే నాకు తోచుచున్నది యెడద
అట్టి సుఖసమయంబు అరిగినది యేనాడొ !
ఎప్పు డరిగిన నేమి ? ఇపుడు కాంచితి మరల
నీ సుందరీ రమణి నీ యిందిరాదేవి
అతని కే మాదువని అడిగినంతనె తన్వి
అన్ని అతడే యంచు నరిగె యర్థం బేమొ !
వింతగా నా మనసు వెలితిపాలైపోవు
ఈ భామ విడిచితిన ఇలలోన మృతి యేను.

[ఇంతలో చుళకంలోని అగ్నిజ్వాల పైకెగసి మళ్లీ క్రుంగిపోతుంది. కలిగిన క్రీనీడ అంతరిస్తుంది. అది చూచి]

అక్క డెవ రోయుండి నక్కినట్లున్నారు
అరిగి యడిగెదగాక నాతన్వి చరితంబు.

[లేచి అగ్ని ఉన్న గదిలోపలికి పోబోతాడు.]

అగ్ని

రాక్షసాధము డితడు రాన వచ్చెను విధీ !

పులోముడు

[మానవమూర్తి కనుపించదు.–చుళుకంలోని అగ్నిని చూచి]

ఓ హవ్యవాహనా ! ఒడలు బలిసిన దేమి ?
పలుకకున్నా వేల పాపాత్మ నీ విపుడు ?

అగ్ని

[రూపం ధరించి]

జయ జయ దితిసుతా ! జయ సురపతినుతా !
ఎపుడు వేంచేశారు ఎటనుండి వచ్చారు?

పులోముడు

మా రాకతో నిపుడు మా పోకతో నిపుడు
కాలమ్ము వ్యర్థముగ గడపజూడకు మోయి
ఈ యాశ్రమములోని ఇంతి ఎవ్వరో నాకు
తెలియ జెప్పితివేని దిక్కు లేలెదవోయి.

అగ్ని

[నెమ్మదిగా]

భృగుపత్ని యంటినా భృగుడు శాపం బిచ్చు
కాదన్న పక్షాన కలుగు నసృతపు దోష
మెటులైన నామెడకె ఏవిధిని తప్పదిది
మునిశాప మంటేను మోదమే కాని
అనృతదోషఫలంబు అనుభవింపగలేను.

పులోముడు.

ఇంత తడవేలోయి ?

అగ్ని

ఇంతి భృగుపత్నియే.

[రూపం సంహరించుకొంటాడు.]

పులోముడు

ఏను వలచిన కన్య నీమునిప్రవరుండు
పరిణయంబాడి తా పడయు సుఖముల నిపుడు
కాంత నెత్తుకొ పోయి కామించి పరిణయము
చేసుకొని సుఖముగా జీవింతు నిపుడైన.

[తిరిగి వచ్చి కొంతసేపు వేది మీద కూర్చుంటాడు.]

3

పులోముడు

[లోపలికి పోయి కుశాస్తరణంమీద గర్భభారంతో బాధ పడుతూఉన్న పులోమను చూచి.]

గర్భభారము దాల్చి కడు బాధ పడుచున్న
కరణి నున్నది కాంత ; కాన నేవిధిని నే
నీమె నిటనుం డిపుడు ఎత్తుకొనిపోగలను
భ్రూణహత్యాదోషమునకు పాలౌదునో!
తడవుచేసితినేని తపసి విచ్చేయునో!
విచ్చేసి శాపమే ఇచ్చునో క్రోధాన!

[పులోమను చేతులలోకి తీసుకుంటాడు.]

పులోమ

[బాధలో కళ్లు మూసుకున్నామె కళ్లు తెరచి.]

అతిథివై విచ్చేసి అపమార్గమును త్రొక్కి
ఆచరింపగనౌనె అనుచితం బీసరణి.

పులోముడు

[మందస్మితముచేసి]

కాంత నీపై ప్రేమ నింతగా తలపెడితి
నన్ను చేపట్టితే నెన్నో సుఖా లబ్బు.

పులోమ

అతిథివని యంటేను అడుగుపెట్టగ నిస్తి
ఇటువంటి దుర్మార్గ మీవు తలపెట్టితివ
పతికంటె నాకెందు పరమాత్మ లేడురా
పతిప్రేమలోనే నేను బ్రతికియుంటానురా
అన్యపురుషుడ వీవు అడుగగా తగునయ్య
సౌఖ్యముల మునిపతులు సంతసించెదువారె ?

పులోముడు

ఏమి కాంక్షించినను ఇత్తునే నీకిపుడు
సుందరీ నన్నింక సుఖములన్ తేల్చినన్
పతివి కమ్మందువా పరిణయం బయ్యెదను.

పులోమ

చాలు నాపుముర వాచాలతను నీవు నా
పతి వచ్చు వేళయ్యె ప్రాణములు పోవురా.

పులోముడు

తపసి చేసెడిదేమి తల దీసివేయునా ?
భయపెట్ట జూచెదవు భర్త గొప్పల జెప్పి.

పులోమ

దయగలాడవటంచు తలపోసితిని ముందు.

పులోముడు

ఇపుడు కాకుంటినా ?

ఈస్ట్ ఇండియ ఫిలిం కంపెనివారి

తెలుగు సాంఘిక చిత్రము

కవితాకళానిధి బలిజేపల్లి లక్ష్మీకాంతకవి నటించిన చిత్రము



ముఖ్యనటులు:

దైతా గోపాలం, కె. సత్యనారాయణ, శ్రీరంజని, దాసరి కోటిరత్నము, పుష్పవల్లి, భానుమతి.

Chamria Talkie Distributors,

20, Vepery High Road - - - P. T., MADRAS.

పులోమ

ఐన పాతివ్రత్య
మపహరింపకుమయ్యా అదయుండ వీవొచు.

పులోముడు

పతిని నేనై నీకు సతివి నీవైనపుడు
రక్షింతు నేను నీ రమణి పాతివ్రత్య
మంత దాకను నీదు నాశయము నెరవేర్ప

[చేతులలో ఉన్న పులోమతో పర్వతోపల ప్రాంతానికి పరు గెత్తుతాడు.]

౪

[శిలాతలాల్లో పులోముడు పరుగెత్తుకుంటాడు. పులోమ గర్భంలో ఉన్న]

అజాతశిశువు

మహితాత్మయౌ సాధ్వి మానంబు కెరుపగా
తలచి పారెదవేర దానవాధమ నీవు?

పులోముడు

[బెరుకుపడి నాల్గు దిక్కులూ చూచి]

కనుచూపు మేరలో కానుపించ డెవండు
కర్ణగోచరమైన కంఠ మెవ్వానిదో!

[ఆలోచించి]

వెనుదిరుగ నను జూచి వెరగుపడి నక్కెనా
పాషాణమయమైన ప్రాంతమం దెచ్చటైన!

అజాతశిశువు

వెరగుపడి వెడలుటకు వెలితివాడను గాను
ఈ పాటి బలమునకె ఇంత గర్వం బేల?

పులోముడు

ఎందుండి నీ విట్లు ఎరుగకే నా బలిమి
పలుకుచున్నవురా పాపాత్మ చాటుగా.

అజాతశిశువు

కనుల ముందరయున్న గర్భగోళమునుండి.

పులోముడు

ఆకాశవాణియా!

అజాతశిశువు

ఆమె కాదుర నేను.

పులోముడు

[పులోమగర్భంపైపు చూచి]

ఇందుండి ఎవడైన నిటు పలుకుచున్నాడ!

అజాతశిశువు

కొంచె మాగుర గర్భకుహారంబు వెలివడెద.

పులోముడు

వింతగా నున్న దిది వేగిరమ ఇటనుండి
చేరుకొనియెదగాక జీవితేశ్వరితోడ
సర్వభద్రంబైన సదనమ్మునకు వేగ.

[త్వరగా భయంతో పరుగెత్తుతాడు. పులోమకు గర్భచ్యుతి పై శిశూదయం అవుతుంది. పులోమ మైకంలో ఉంటుంది- శిశువు మృతి కెంకాడని. క్రిందపడ్డ శిశువు శేచిపోతూవున్న పులోముడితో]

జాతశిశువు

చాలురా నిలు రాక్షసాధమ సాధనము
నీచేత కా దెటుల నిలిచి పోరాడేవు?

పులోముడు

[వెనుదిరిగి చూచి]

ఎవ్వడవురా నీవు ఎటనుండి వచ్చావు?

జాతశిశువు

ఇపుడె ఈలోకమున నెత్తినాడను జన్మ
నిన్ను రణమున జంప నిలచియున్నా నిదే.

పులోముడు

తడవేల యత్నైన తాకి చంపెదగాక!

జాతశిశువు

తేలు నిపుడే నీదు తేజంబు శౌర్యంబు.

పులోముడు

అడుగు ముందుకు రమ్ము అడుగు ముందుకు వత్తు
అపుడు పోరాడితే అంద మగుపించురా.

జాతశిశువు

ఇదుగో వేసితి నడుగు ఏమి చేయుదువురా?

పులోముడు

అడుగు ముందుకు వేయ నాదిత్య తేజుడై
దహియించుచున్నాడు దానవునై నన్నిట్లు

జాతశిశువు

ఒక అడుగు నే వేయ నొక యడుగు వెనుకకే
వేయుచున్నా వేల వెలితిపడి దానవా!

పులోముడు

[మాటాడడు.]

జాతశిశువు

విడువగాదగదు నిన్ విగతజీవుడవైన
ఇదుగో వచ్చానురా ఇంక నడుగులు నాల్గు.

పులోముడు

శిశువె యయ్యును వీడు శీర్షమొగ్గించురా!
బ్రతుకుపై నాకిపుడు పాలుపోవుట లేదు.

[వెనక్కు నడుస్తూంటాడు.]

జాతశిశువు

పర్వతాగ్రమ్మునకు పరుగిడెద వేలరా
ప్రస్థమ్ము పైనుండి ప్రత్యంతముల మీద
పడిపోయి వడిలోన ప్రాణముల విడిచెదవు,

పులోముడు

దుర్బుద్ధి నైనాకు దురితముల బాపుకొన
నింతకంటె వేరు నిరవు కనబడదురా,
ఆ ఋషికి నే జేయు నపచారమున కిపుడె
తగిన శాస్తియె నాకు దయచేసె దైవంబు
అర్భకుని చేతిలో హతమౌటకంటెను
ఆత్మహత్యను నేను ఆచరించెద నిపుడు

[శైలాగ్రంనుంచీ క్రింద పడిపోతాడు. శిరస్సు భిన్నమౌతుంది. ఆ శిశువు తల్లిదగ్గరకు పోయి]

జాతశిశువు

ఏను వ్యృతి నొందుదని ఏడ్చినక్క కన్నీరు
కాల్వగా నిటుమారి కలసినది నదిలోన
భాగీరథీనదికి ప్రాయగా ప్రవహించి.

[తల్లి దగ్గరకు వచ్చి]

అంతకుని గృహమునకు అంపియున్నా నతని
అమ్మ లే లేవమ్మ ఆశ్రమంబున కేగ.

పులోమ

కుక్షిచ్యుతుండవై రాక్షసుని సమయించి
వరహాలనాబిడ్డ వచ్చితివ నాతండ్రి!

[అని ఎత్తుకొని ముద్దాడి]

అభిషేచనార్థమ్ము అరిగియుండిన నాన్న
ఆశ్రమప్రాంతమున కరుగో వస్తున్నారు.

[బిడ్డ నెత్తుకొని ఆశ్రమానికి పోయింది.]

※

[ఆశ్రమప్రాంతము - భృగువు, పులోమ.]

భృగుడు

[కంటి కన్నీటి కాల్వను చూచి]

ఈ ప్రవాహ మ్మిచటి కెటనుండి వచ్చినది?
బాలార్కులోని ఈ బాలు డెవడే తన్వి?

పులోమ

కాలకోపిదులు వీరా కేల నే వచియింప?
దోషజ్ఞ! న న్నిపుడు త్రోసివేయకుమయ్య.

భృగుడు

[నివారిత లోచనుడై - పర్వం గ్రహించి, మకుకంలోని అగ్నిని చూచి]

సర్వభక్షకుడవై జగతి చరియింపు మిక

అ గ్ని

[ప్రత్యక్షమై]

తా నెరింగినయర్థ మే నెఱగనని చెప్ప
పాపపంకమునందు పడుట నిక్కంబౌట
అపసత్య దోషంబు అనుభూత మౌనంచు
వెరచి నే చెప్పితిని వెలది నీ తన్వియని.
బ్రాహ్మణుడ వీవౌట ప్రతిశాప ముడిగితిని
అమరులకు నర్పించు హవ్యకవ్యంబులున్
నాముఖంబునగదా నాకలోకము చేరు
న్యాయమా శపియింప నన్ను భట్టారకున్ ?

భృ గు వు

[పశ్చాత్తప్తుడై]

అగ్నిభట్టారకా! ఆచరించిన కార్య
మపసవ్య మొనరింప తపము నోచగలేదు
విధికృత మ్మిదిగాన వేడెదను నే నిచే
కనికరము నామీద కలిగియుండుము దేవ!

బ్ర హ్మ

[సాక్షాత్కరించి]

విశ్వంబులో నెవరు వెనుద్రిప్పగా లేరు
ముని శాప మెంతయు నమోఘంబు గావునన్
ముల్లోకముల కిపుడు ముప్పు వాటిల్లినది.

[అగ్నితో]

శుచులలో నత్యంత శుచివి నీవై అగ్ని
సర్వభక్షకుండవై చరియింపు భువనముల.

[భృగునితో - పులోమను చూపిస్తూ]

ఈ మహాదేవితో నెనవైన పతివ్రతల్
దృష్టిగోచరమైరె సృష్టిలో నెవ్వరైన !
కంటి కన్నీరిట్లు కాల్వగా మారినది
నామకరణము చేతునా ? వధూసరయంచు.

భృ గు వు

[నమస్కరించి - జాత శిశువును చూపిస్తూ]

చిరుతవానికి కూడ చెప్పిపోవలె పేరు.

బ్ర హ్మ

చ్యవనుండు. నీకులము పావనంబయ్యె ఋషి !

భృ గు వు, పు లో మ

[నమస్కరిస్తారు.]

బ్ర హ్మ

[అంతర్హితు డౌతాడు.]

భృ గు వు

అగ్ని కార్యమ్మునకు ఆలస్యమైనయది
అందుకై మన మిపుడు ఆయత్తపడవలయు.

పు లో మ

స్వామి ! మీ యాజ్ఞానుసారముగ వర్తింతు.

[లోపలికి పోతారు.]





సంస్మృతి

తుమ్మల సీతారామమూర్తిచౌదరి

౧

తల్లి విపత్తు గాంచి పరితాపమునం బడి రాష్ట్రబీజముల్
చల్లిన జొన్నవిత్తులకులప్రథపున్ గురునాథు నెంచుఁ డీ
చల్లనివేళ; నాతని కొసంగినపిండముఁ గాకి ముట్టఁగా
నొల్లదు పేరుఁజెందినసహోదరు లిట్టికొ అంత లుంతురే ?

౨


మన్నించెనా ? యొక్కమాతేని పానుగల్ విభుఁడు రంథ యొసంగు వీడియమ్ము
గురుఁ డెంతగా వేఁడుకొన్నను గోష్ఠికై తలనూపెనొక్కొ ? వేదముబాధుండు
వినముగాదా ? సుధారసధార మోచర్ల రామచంద్రున కాంధ్రరాష్ట్రరవికి
కారింపదా ? నందనారామ సుమబంధు వనిలంబు నెమిలి పల్లాక్షిరాము

గాంగవాఃకణ మంగారకణము గాఁగఁ
జీకుసం బడఁడో ? నారసింహశర్మ
తల్లి సంకెలలోఁ దల్లడిల్లుచుండ
నాకమైనను నరకంబు గాకయున్నె ?

౩

ఎవ్వం డాతఁడు మింట నిల్చి మనపై నీ నందనోద్యానపుం
బువ్వుల్ చల్లెడి ? నాంధ్రరత్నము సుఁడీ! పుణ్యాత్మ ! నీ వప్పుడే
దవ్వై పోయితివా ? త్రిలింగజనసిద్ధాన్యంబు దూలింపఁగా
నువ్విళ్లూరెడి మా కొసంగవె జయప్రార్థంబు లాశీస్సులన్.

("రాష్ట్రగానము" నుండి)



చౌ చౌ

లేక నాలుగు గీతికలు

కవికొండల వేంకటరావు

౧

పూచింది మల్లియ!
కాసింది మామిడి!
వీచింది తెమ్మెర!
ఊచింది లతకూన!
ఏచాయ సుగమో యిదీ?
చూచాయగా తోంకి
చూచేనురా సఖుడ!
క్రొంగ్రొత్త యేడాది.—
కుశల మాతన్ నీకు!
కోర్కె లీడేరుతన్!

౨

రాయలరాజ్యం
మాదము కాగా
కుడిచెయి విరిగిన చొప్పయ్యావు.
వారంగల్ నైజాముని కలవ
దాపలచెయ్యి దండగపడ్డావ్.
తంజావూరున అరవం గ్రమ్మ
నో రడిపోయి మూగైపోయావ్.
ఉరిమూకు గంజామును గూర్చ
శిరమే త్రుంచుకు పోయిం దిన్నీ!
మొండెతుండెములలా గున్నాయి
దత్తమండలం - ఉత్తరసర్కార్!
తెనుగుతల్లి! ని న్నేమని కొలుతు?
తెనుగుతల్లి! ని న్నేమని పిలుతు?
గరుడునిలాగు అమృతం దెచ్చి
మరల నిన్ను బ్రదికించే దెవరో! —

౩

మేఘశకలంబేవి అడ్డని
లాఘవపు సూర్యాస్తమానము.
ఎఱ్ఱబింబము కఱ్ఱచీకటి
అంతే! — సాంధ్య వికీర్ణ శోభల
మధ్యవర్తిత్వంబు లేదటు —
చల్లనగు తెమ్మెరలు గౌతమి
యుల్లమున మేల్కొల్పె కెరటులు
దరిని గల సాంద్రపుఁ గనుపపు
లరయ, దీర్ఘ శిరోజముల, నొక
యింతి యభ్యంగినంబై, వె
న్నారబోసి కొ, గోళ్ల దువ్వేచు
లీల మెడ గప్పికొని యాచెడు
అందమున గనుపట్టదొడగెను.—
తొందఱగ మా నావ బోతూ
డెందమున కానంద మిచ్చెను.

౪

ఎండినపువ్వు కొండకు విసరితె
కొండగాలి కది కుహరం జొచ్చె:
కుహరంముందు కూరుచున్నవి
సహారా గాయుచు పదివ్యాఘ్రాలు
పదారుఏండ్ల పడుచుపిల్ల తా
ఎండినపువ్వే కోరుకొన్నది.
కుహరంలోపల కుమిలెదు పువ్వే
సహారాకాశ నిదాన మన్నది.
వేదాంతార్థము వెదగుల కంటది
వేదాంతిము తా మాటలాడ్దది.

విప్లవము

దొడ్లేటి వెంకటకృష్ణయ్య

కలకలలాడుమోము వెటకారము పాలయిపోయె దాస్యశృం
ఖల యొకటే మొగమ్మున వికారము గ్రక్కుచు నవ్వుచుండ నీ
తలపుల మాసిపోని యవతారము దాస్యముసేవ జేయుచున్
కలగి కృశింతువోయి కలకాలము స్వప్నపు స్వేచ్ఛమూర్తులన్.

కందరముల్ కిరాతవిశిఖంబుల పోటులలోన గ్రుగ్గి నీ
రెండకషాయధీధితి స్ఫురించిన రక్తములోన లీనమై
భండన భీమునే లయప్రభంజనునే విలయాగ్నిరుద్ర మా
ర్తాండులనే కడంగి తలదన్నిన శౌర్యము జూపె వీరుడా!

నెత్తురు బొట్టులోపల జనించిన శౌర్యరసానుభూతి మి
న్నెత్తున పొంగిపోయి అట నిల్చినదోయి! రణంబులోన నా
కత్తికటారులన్ దెగిన కంఠములన్ దిలకింప నీవు క
న్నెత్తుటకైన చాలవట! ఏమి విచిత్రము పూర్వశౌర్యముల్.

కటిక దరిద్రదేవతముఖాన నదించిన కాళరాత్రి చీ
కటిరొద తాండవించెడు నొకానొక దుర్భరకాలమందు రే
పటి నడిలేక ఈ రసపిపాసువు ఇట్లె నశించిపోవు; వి
స్ఫుటదరుణాంశురాగపరిశోభిత మంగళమున్ స్మరించుచున్

క్షీరసాగరమథనగంభీరదృశ్య
మిక ముగిసెనోయి దేవత లేగినారు
కాలగర్భగుహాంత రాగాధములను
వెళ్లగించి బయల్పడె భీకరాగ్ని
జ్వాలమాలాకులంబు విశాలజగము
గళమునందున బంధించు ఘనుడు లేడు.

లేచి రమ్ము హాలాహలవీచి నొకటి
కంఠమున నిల్పు విశ్వరక్షణముకొరకు
నీలగళమూర్తివౌదు. ఘూర్ణీకృతోగ్ర
వికటమాయాప్రపంచాంబునికరసీమ
నొదిగి నేడు జ్వలించు సుప్తోత్థితాగ్ని
నొరసికొని చిమ్ము విషము నీ వొకడవే కు
దించుకొన ఫాలలోచను డేమిలెక్క?

తెలుఁగునాటితల్లి

కేసరి ఆదినారాయణశర్మ



భవ్యగోదావరీ - ప్రముఖ జీవనదీ త, రంగ డోలావిహా - రముల నెసఁగి,
శ్రీమత్కుటుంబినీ - ప్రేమోల్లస ద్ద్రాష్ట్రి, విజయా స్త్రిగేయముల్ - వినుచు నలరి
లలితధారాశుద్ధిఁ - జెలువారు కవులయా, శీస్సులందుకొనుచు - లెస్స మెఱసి,
సాంద్రాంధ్రపౌరుష - చాళుక్యార్జిత, కీర్త్యున్నతికి నమ - స్కృతు లొనర్చి

మంజు మంజీరశింజిత - మహితగతుల
హైందవాభ్యుదయపసిడి - హారములను
స్వేచ్ఛ శిల్పో - త్తిఁ బొనరించుచతుర వీవు,
వంద్యగుణవల్లి! యో తెల్గు - నాటితల్లి !!

౨

ఆంధ్రమహాసభా - వ్యత్సురి సమరోచి, తోక్తుల కెన లేని - యుబ్బుఁ గనుచు
రాయలసీమా ప్ర - రాజ్యాభిలకు మదిఁ, గలఁగుచు నిస్పృహా - కులిత వగుచు
అతివృష్టిపరిపీడి - తానాథజనసాధ్వ, సము నుడుపఁగఁ గార్య - సరణిఁ గనుచు
దారుణక్షామని వారణసన్నాహ, ముల విరివియొనర్పు - పొలుపుఁ గనుచుఁ

తెలివి మంచితనమ్మును - గలిమి బలిమి
నైకమత్యమ్ము ధైర్య మ్మ-యార్జ్ఞ సూన్య
తాదరమ్మును మాతృదే - శాభిమాన
మాంధ్రహృత్సీమలను నిల్పు - మమ్మ! తల్లి !!

3

పస మించు పోరువల్ - బాగుగఁ గట్టిన, గరితలు ముడిగుడ్డఁ - గట్టినారు
లలి 'వసూర్యంపశ్య' - లెలమిని స్వాతంత్ర్య సమరభూమిని పోరు - సలిపినారు
మృదుల వీణాతంత్రి - మీటనేర్చిన పురం, ధ్రులు రాట్నములఁ ద్రిప్పఁ - గలిగినారు
సౌధాంతరముల వా - సముఁ జేయుసాధ్వులు, దేశోద్ధరణకునై - తెరలినారు

కష్టముల కోర్చి, సౌజన్య - గరిమఁ గాంచి
సహజభీరుత్వ మెడలించి - జడిమ దులిపి
దేశహితకార్యసాధన - దీక్షఁ బూని
నారు; నీ పుత్రికలు తెల్గు - నాటితల్లి !!

౪

శ్రీవిశాఖపురిం బ్ర - సిద్ధవిద్వజ్జనా, మోఘవాక్యములకు - మోద మంది
సప్తగోదావరీ - స్నానమ్ముఁ బచరించి, భీమేశు నర్చలఁ - బ్రీతిఁ జేసి
కృష్ణవేణమ్మకుఁ - గెరళినభక్తినిఁ, బూజానమస్సులఁ - బూనఁగ నెరిపి
'దేశభక్తు'ని యింటఁ - దృప్తిగ భుజయించి, యాంధ్రభీష్ముని సల - హాల నంది
పంటకాఁపుపడంతు లు - పాయనములు,
గానొసంగెడు ఖడ్గశల్ - గట్టి సింహ
పురిని స్వేచ్ఛగ విహరింపఁ - బొమ్ము వేగ
సంద్యగుణవల్లి! యో తెల్గు - నాటితల్లి!!

౫

తుంగభద్రా దివ్య - తోయమ్ములను దెచ్చి, పశ్చిమాంధ్రులకుఁ బి - పాస దీర్చి
విద్యానగర పూర్వ - విభవమ్ము స్మరియించి, కృష్ణరాయని కళా - తృష్ణ కెఱఁగి
గ్రామీణజీవన - ప్రాముఖ్యము నెఱింగి, సారస్వతవికాస - సరణి నెమకి
'శ్రీబాగు ప్యాక్టు' సం - చితముగ వివరించి, యాశయ ప్రాతికూ - ల్యముల దులిపి
తమిఁ గుటీరపరిశ్రమో - ద్ధరణమునకు
వలయునవకాశముల గూర్పఁ - దలపుమమ్మ
పారతన్త్ర్యమ్ము వోవు నిం - జారు సాకము
సంద్యగుణవల్లి! యో తెల్గు - నాటితల్లి !!

౬

ఆంధ్రరాష్ట్రముఁ గోర - నద నిదియే యని, పలువురు పెద్దలుఁ - బల్కినారు
ఆంధ్రాభ్యుదయమున - కడ్డంకు లెవ్వియు, నుండరా దనియెను - యువకసమితి
ఆంధ్రత్వసిద్ధి క - భ్యంతర మెందును, సహియింపమని రాంధ్ర - మహిళ లెలమి
ఆంధ్రభారతిని స - ర్వాంగీణ లావణ్యఁ, జేయుడు మనిరి, ప్ర - సిద్ధకవులు
ఉద్ధత రావేశకలితు లై - యొప్పినారు
తెలుఁగుమండలములవారు - కలఁత జెందఁ
బోకు మచిరమ్మునను, నీక - పూర్వవిభవ
భవ్యరాజ్యాధిపత్య సం - ప్రాప్తి గలుగు
సంద్యగుణవల్లి ! యో తెల్గు - నాటితల్లి !!

౭

అరిదుర్భేద్యము లైన దుర్గము లనం - తాహార్యపఙ్క్తు ల్మహా
త్తరనౌకాశ్రయరాజియున్, భయదన - త్యారణ్యవారమ్ము దు
స్తరకూలంకషలు న్మహార్ణవము, రత్నస్థానముల్ సర్వదా
పరమౌన్నత్యముఁ గూర్చు నీకు గనుమా - భవ్యాంధ్రరాష్ట్రాంబికా !



ఆవేశం

రుక్మిణీ నాథశాస్త్రి

పత్తిని వొదులుకు
కత్తిని పట్టుతా!


కలం పట్టుకు
కిలం పట్టిన
పాతమాటల
కోత లన్నీ
కూల్చివేస్తాను!

కుంచెపట్టుకు మనోవీధిని
సంచరించే 'భావి-సౌఖ్యం'
పత్రపత్రంలోన స్పష్టు గ
చిత్రముల్ రాస్తాన్!

గడ్డిగం వేసేటి పెద్దల
మడ్డిమాటలు మాయపాటలు
కల్లబొల్లి, కాలవాహిని
కలిపివేస్తాను!

తెగువ తెచ్చుకు
చేవ తెచ్చుకు
తిరుగుతూ దేశాంతరమ్ములు
వ్యక్తికీ వ్యక్తికీ మధ్యా
వెలుగు నిచ్చేస్తాన్.

ఆర్తులను కాపాడతానూ
కార్తవీర్యార్జునుణ్ణౌతా
చచ్చు సిద్ధాంతములు కాల్చుకు
స్వర్గధామము కట్టుతా!





ఆంధ్ర విద్యార్థి సంఘము, కలకత్తా.



శ్రీ మండా బుచ్చిరామారావుగారు



శ్రీమతి టి. అన్నపూర్ణగారు



శ్రీమతి ఐ. కే. సీతాలక్ష్మిగారు

మరొక శ్రోత్రపేయమగు గానము

శ్రీమతి కె. అశ్వత్థమ్మ

నటించిన

శాంత సక్కుబాయి

ప్రదర్శనకు సిద్ధముగ నున్నది

థియేటర్ల వారికిని, వీక్షించు ప్రజలకును తృప్తిని కలిగించునట్టివి

రాయల్ టాకీస్ వారి తమిళ చిత్రములే !!!

చింతామణి } (హిందూదేశమున దీనివలె లెక్కలేనన్ని వారములు ఒకేయూరిలో ప్రదర్శింపబడిన చిత్రము మరేదియు లేదు.)

కోవలన్

లలితాంగి

కృష్ణార్జున

భామాపరిణయము

తూకారాం—

వీనిని చూచియున్నారా ?




రాయల్ టాకీ డిస్ట్రిబ్యూటర్స్,

120 సాతుమాశివీధి, : : మధుర,

బ్రాంచి : బాలకృష్ణ వన్, బెజవాడ.

౫౨-వ దేశీయ మహాసభ, (విష్ణుదత్తనగరము) త్రిపురి.



విష్ణుదత్తనగరము, జెండాచౌకు.



కాంగ్రెసు ప్రదర్శనశాల: కళామందిర ద్వారము



గుంటూరు హిందూనాటక సమాజము (ఛక్కు కంపెనీ) వారి హరిశ్చంద్రలోని ఒకదృశ్యము.

శ్రీ హరి ప్రసాదరావుగారు (హరిశ్చంద్రుడు) శ్రీ కోపల్లె హనుమంతరావుగారు (చంద్రమతి)



పై నాటకసమాజము వారి శాకుంతలములోని ఒకదృశ్యము.

శ్రీ హరి ప్రసాదరావుగారు (దుష్యంతుడు) శ్రీ కోపల్లె హనుమంతరావుగారు (శకుంతల)

కొరవంజి



చింతా దీక్షితులు

కొరవంజి అనగా ఎరుకలసాని అని అర్థము.

కొరవంజి పదమునకు కురవంజి అనే రూపాంతరంకూడా గ్రంథములలో కనిపిస్తోంది.

ఈ ఎరుకలసాని పూర్వకాలంలో ఎక్కువ పలుకుబడి సంఘములో సంపాదించుకొంది. రాజులున్నూ రాణీలున్నూ ఆవిడకు సులభముగా దర్శనమిచ్చి ఎరుక చెప్పించుకొని ఉచితవిధంగా బహుమతు లిచ్చేవారు.

కదిరీపతి వ్రాసిన శుకసప్తతిలో ఒకకొరవంజి రాజుగారి దర్శనానికి వస్తుంది. ఆవిడను కవి యీవిధంగా వర్ణించాడు:

"ఇఱుకుఁబవలిసబ్బచన్నుల
దొలుకుంజవరా లొకర్తు దొలుకులో యవ్వా
దొలుకులో యని తనచందం
బెలుకపసంగా హజార మెలమిం గదిసెన్.

అప్పు డప్పనంతుక తేజం గమ్మహీం
ద్రుండు పరిచారికాజనంబులవలన విని నవధ
రింది పమ్మనుమ్మనుకు రావించిన —

పవరనిపనివన్నె అవిక పిక్కటిలంగఁ
గులుకుపాలుబ్బుసబ్బులు చెలంగ
ముంకేశులను ముఖాంబుజమున నొకవింత
పాలుపు జల్వెదు పచ్చబొట్టు లెసఁగఁ
గుఱుచుపు పుసవన్నెంటు చెంగుసలో నిడుకొన్న
ముత్తెంబులక్కుల చిన్ని బుడుతఁ జమరఁ
దరతరంబులనుండి తనయింట వెలయు పు
త్రడి పైడిబుట్ట మస్తమున వెలుఁగ
బొమలసందున నామంబు, భూతిపూఁతి
నెన్నెనుటఁ, బక్కిటనిడెంబు, కన్నుఁగొనలఁ
గాటుక, రహింప వచ్చి యాపార్థివేంద్రు
చరణముల కొరగా మొక్కి చక్క నిల్చి;

ఇది దారికట్టు, మునక
ట్టిది, కొంతవశ్యకరణ మిది నీమది కిం
పొదవించు నోవశిశ్వర!
పదిలంబుగ తెల్పి కొన్ని బదనిక లొసఁగెన్.

తలఁపున నిది గారడి మని
తలఁపకుమా, సింగఁ దల్ల తలకొంపదరిన్
దల మోచి తెచ్చినవి యివి
తెల నుంచుము పకేడితో రాదెలనుండి నృపా!

అని విన్నవించిన యమ్మత్రితకాశిక రాం
బురుహదత్తం బగు నయ్యుత్తమదివ్యౌషధ
శ్రేయంబు రయంబునఁ గ్రహించి కరుణావ
లోకనపరుండై ప్రియ వినయ గంభీరభావ
ణంబుల నిట్టు లనియె —

ఏయేభూములఁ జూచితావె కొరవం
జీ! రూపలావణ్యశో
భాయుక్తిందగు కొమ్మ లెందుఁ గల రీ
ధ్వ్యమండలిన్ నాసభా
వాయత్తైకవిలాసనై భరుల మే
లం దెవ్వరిం జెందు న
య్యార్యావార్తలు తెల్పవే పఠికముం
దానందముం జెందఁగన్."

ఉత్తమదివ్యౌషధాలు అమ్మడమే కాకుండా కొరవంజి చేతులు చూచి భవిష్యత్తుకూడా చెప్పుతుంది. తన వేషమహిమవల్ల నైతేనేమి, తన మాటల చమత్కారమువల్ల నైతేనేమి, వర్తమాన భూత భవిష్యత్తులు కరతలామలకం చేసుకొన్న తన ప్రజ్ఞవల్లనైతేనేమి — ఈకొరవంజి తెలుగువాఙ్మయంలోనే కాకుండా కన్నడ ద్రావిడ వాఙ్మయాలలో కూడా శాశ్వతస్థానం సంపాదించుకొంది.

తెలుగు ప్రబంధాలలో అక్కడక్కడ కొరవంజివర్ణనలు కనిపించినా అవి అంత చెప్పుకోదగ్గవి కావు. కాని పాతతెలుగు నాటకాల్లో సాధారణంగా ఈ కొరవంజి ప్రధానస్థానం ఆక్రమించుకొన్నది.

ఈపాత తెలుగు నాటకాలకే యక్షగానా లని పేరు.

తెలుగు ప్రజాసారస్వతములో బాలవాఙ్మయం, స్త్రీల సారస్వతం యక్షగానాలూ దివ్యమైన శాఖలని యిదివరలో నిరూపించాను. యక్షగానాలు పండితులూ పండితకవులూ వ్రాశా రనిన్నీ, మహారాజులూ, దేవుళ్లూ వాటిని ఆదరించా రనిన్నీ

అవి కనవస్త్రబంధము లనిన్నీ యిది వరలో మనవి చేసికొన్నాను.

కొన్ని యక్షగానాలలో — మరీ ప్రాచీనమైనవాటిలో — కొరవంజి పాత్ర లేదు. రుద్రయ్య సుగ్రీవవిజయములో కొరవంజి రాదు.

కొన్ని యక్షగానాలలో కొరవంజి పాత్ర ఉంటుంది. అట్టి యక్షగానాలకు కొరవంజులని పేరు.

"కొరవంజి పాత్రప్రవేశముగల యక్షగాన రచనమునకు కొరవంజియని పేరు"- ఆంధ్ర వాఙ్మయ సూచిక.)

పట్టివినోదం కల్పించడానికి మాత్రమే కాకుండా ఈ కొరవంజి కథానిర్వహణానికికూడా ఎంతో తోడ్పడుతుంది. సంస్కృత నాటకాల్లో విదూషకుడివంటిదే తెలుగు యక్షగానాల్లో కొరవంజి. తెలుగు కృష్ణలీలలనే నాటకాల్లో (యక్షగానాల్లో—) చల్లమ్మే గొల్లది ఈకొరవంజివంటిదే. వినోదంతో జోడించి కథానిర్వహణం జరగాలంటే ఈకొరవంజి ఉండితీరాలి — ప్రతాపరుద్రీయంలో పేరిగాడులాగ.

వినోదమూ, కథానిర్వహణానికి సహాయమూ కాకుండా ప్రేక్షకులలో విజ్ఞానబీజాలు చల్లుతుంది ఈ కొరవంజి.

"భామకలాపం"లో ఏవిధంగా గొల్లది వేదాంతోపన్యాసం చేసి ప్రేక్షకులకు విజ్ఞాన మందిస్తుందో ఆవిధంగానే కొన్ని యక్షగానాల్లో కొరవంజి పూర్తిగా వేదాంతబోధే చేస్తుంది.

ఇంతకీ యక్షగానాల్లో వేషం వేసుకువచ్చే కొరవంజి మామూలు ఎఱుకలసాని కాదు.

పార్వతీ పరమేశ్వరులు విలాసార్థము కిరాతవేషం ధరించిన విధంగా, భారతీదేవో, పార్వతీదేవో కొరవంజివేషం ధరించి యక్షగానాల్లో వినోదం కల్పిస్తున్నది, విజ్ఞానం వెదచల్లుతున్నది, కథను నిర్వహిస్తున్నది.

మన తెలుగులో ఉన్న కొన్ని కొరవంజి నాటకాలు :— జ్ఞానకొరవంజి, జీవకొరవంజి, భిన్నకవులు వ్రాసిన ఎఱుకల కొరవంజులు, రాజమోహన కొరవంజి, సత్యభామ కొరవంజి, జానకీసుఖోల్లాసకొరవంజి, వగైరా.

కన్నడంలోకూడా ఇట్టి యక్షగానా లున్నవి. "కన్నడసంస్కృతి" అనే గ్రంథంలో ఉదాహరించబడ్డ కొన్ని యక్షగానాలు: — పార్వతి కొరవంజి, అర్జున కొరవంజి, కృష్ణ కొరవంజి, రామాయణ భారత భాగవతములు. — ఇంతే కాకుండా మైసూరు ఓరియంటల్ లైబ్రరీలో అముద్రిత పుస్తకములపట్టి చూస్తే యీయక్షగాన సాహిత్య మెటువంటిదో తెలుస్తుందంటున్నాడు గ్రంథకర్త నరసింహాశాస్త్రిదేవుడు యం. యే.

మన తెలుగుకొరవంజి నాటకాల్లో వర్ణించబడ్డ యెరుకసాని ఎట్టిదో, దాని చాకచక్య మెట్టిదో, దానిమాటలనేర్పు ఎట్టిదో యీక్రింది ఉదాహరణములవల్ల గ్రహించవచ్చు.

(౧) గోకులపాటి కూర్మనాథకవి వ్రాసిన మృత్యుంజయవిలాసము—

పార్వతి శివునిగూర్చి తపస్సు చేస్తుంది. శివుడు సమాధిలో ఉంటాడు. మన్మథుడు తపోభంగంచేసి దగ్ధమైపోతాడు. పార్వతిని హిమవంతుడు తీసుకుపోతాడు. అప్పుడు శివుడు విరహవేదన పాలై పార్వతిని చూడవలె నని తహతహ లాడతాడు. తాను కొరవంజివేషం వేసుకొంటాడు. పార్వతిదగ్గిరికి వెళ్లి ఎరుక చెప్పతాడు. ఎట్లంటే —

"శివుండప్పు డాత్మీయదివ్యాకృతుల్ మాని
సకలమాధవలిమ నగవుల్ బూని
కరకురంగాకృతి కడెగంట నిలిపి
తరుణేందుకళ ఫాలతటిని గీలుకొలిపి

* * *

పృథివిమహత్త్వంబు పిఱుఁదులయందు
ప్రగుణతరపరసత హృదయంబునందు
బంధుర తేజంబు వాతెరయందు
గంధవహత్వంబు కాయంబునందు

* * *

కలికిబంగరుపూల గాజులు దొడిగి

* * *

ముక్కునఁ బలుకెంపు ముక్కెర వెలఁగ
చెక్కుటద్దమ్ముపూసకేల్ల చెన్నొంద
శిరమున రత్నభాసితపాత్రిఁ బూని
యెఱుకతయై వచ్చె హిమశైలమునకు."

* * *

ఆటతాళము

"ఎఱుకసాని వచ్చె ఎరు కనుచు ॥అ॥
ఎఱుకలసాని వచ్చె వెరుకో యెరుకో యెరుకో
యనుచు ॥ఎరు॥

మురిపెంపునడలతోన ముంగురు లల్లాడ— సరసంపుమాటల — చతురతతో — శిరమున నవరత్నఖచితమైన బుట్ట పెట్టి — మెఱుపువలెను మేను మెఱయఁగను."

* * *

వచ్చి ఈవిధంగా తనగొప్ప చెప్పుకొంటోంది. —

ఆటతాళము.

* * *

సరసిజభవురాణి పరిణయమాట మా — యెరుకను కాదటవె — సురపతి పౌలోమి శోభనకృతి మా — యెరుకను కాదటవె మాటాదేవి — తిరుతిమునికి నేఁ దార్కాణగాఁ జెప్పి — తనుకోర్కె లందెదనె — యోదేవి॥ యెరుకగలవారు గల రెందరైన మా — సరివత్తురె రమణి॥

ద్విపద

అంగన యామాట లాలించి వేడ్క
బంగారుచేటలో పలు ముత్తియములు
నుమ్మాయు తన కరాంబుజమునఁ బట్టి
సమ్మతి ఫాలదేశంబున నిలిపి
మ్రొక్కె యిట్లనెఁ జిత్తమునఁ దలపోసి
మిక్కిలికంటిసామికిని సాహేద
చెన్నుడు దయవచ్చు సెప్పుడు పెండ్లాడు
చెన్నుఁడు వారోర్కె తీర్చును నను
చేతము ముత్తియములు చేటలోఁ బోసి
నాతి యందిచ్చెను నగుమోముతోడ
నాయెరుకలసాని యాత్మదైవముల
ధ్యాయని భక్తితో ప్రస్తుతిచేసె॥

ద్విపద

* * *

శ్రీభారతీదేవి సొంపల్కు మాత
సరసంగ నాజిహ్వ నాయకయుండి
నెరగొందకుండఁగ వృత్తముల్ మదుపు
ఇగవాలు తొలఁగించె శిగిసేశపరుచె
సగిపాలు చెప్పఁగ హంగంగ జేయు
నుల్లంబులో నిల్వఁ డొకశేలార!
కొల్లాపురీదేవి! గోలవ నిన్ను

* * *

యీకాంతమనసు నాదెుడ వచ్చునట్లు
వాకేయరె నాదు వాక్కున నిలిచి.

అని యిస్సాడు యెుంటి వాల్గంటి పంటెతి నని కేలు గీలించి దేవుని యెరుక చెప్ప చున్నది—

అనోదేవి భాగ్యంగల చెయ్యి, పతిష్ఠగల చెయ్యి, సంతానముగల చెయ్యి, నల్లని చెయ్యి,

అనోదేవి యెుక్క తలంపు తేసినావు, యెుక్క కోరిక కోరినావు, యొకరొడ్డమే లకిగినావు,

అది కాయో పండో, కల్లో నిజమో, అవునో కాదో, చేకూడునో చేకూడదో యని తెవకముందు లోక్కు లాడుతున్నావు,

అది కాయ కాదు పండు, కల్లగాదు నిజము, శీఘ్రంబే యింతలోన చేకూడు తున్నది.

అది యేకోపకార్యమంటె యిదుగో యీ కోపు, ఆడవారివంక తలంపా మొగవారివంక తలంపా అంటే యిదుగో మొగవారంటే గడ్డంబు ఆడవారంటే లక్కాకు —

యిదుగో నీయెదలో తలంపు యెవ్వాళ్ల కంటె ఒకటే రెండే మూఁడే ఒకటంటే ఒక యేఁడు గాదు, రెండంటే రెండేండ్లు కావు, మూఁడంటే మూఁడేండ్లు కావు, శీఘ్రంబే, యింతలోన చేకూడుతున్నది, యింక నాకేల, కోడిగాడితో తక్కుర టిక్కురలాడుకుంటా పలకమన్నావె, అప్పుడు నన్ను మెచ్చేవే, కోర్కె తీర్చేవే,

* * *

నీకు నాథుండ నచ్చొద్ద నని యిప్పడిచ్చుటనే యున్నాడు, నీపై చాలా దయ వచ్చింది, శీఘ్రంబే పెండ్లియాడు, నీకోర్కె చేకూరు, నమ్మ నాబుట్టలోదని నమ్మించి చెప్పిన —

* * *

ద్విపద

అంత నయ్యింతి యింతం తనరాని
సంతోష మంది యాశ్చర్యంబు నొంది

* * *

యెరుకలసానిగా చెన్ను నాహౌరి
హరకృపమూర్తియై యవతరించినది
ఇచ్చేటి మెచ్చి నే నే మిచ్చుదాన
నిచ్చెదెను జగంబు లిచ్చినఁ జాల
దన తనమౌక్తికహారంబు కంఠ
మున వైచె మల్లెపూమొగ్గలదండ
పరునిపై వరియించి వైచెనో యనఁగ

* * *

వినయవాక్యములచే వీడ్కొల్పె నంత.

కథానిర్వహణానికిన్నీ, వినోదము చేకూర్చడానికిన్నీ యీకొరవంజి ఏ విధంగా తోడ్పడిందో గమనించదగ్గ విషయం.

(౨) రంగాజమ్మ వ్రాసిన మన్నారుదాసవిలాసనాటకం —

దరువు

"చెలువ మన్నారుదాసుపై వలపు నిలుపలేక, కలవరింపుచున్న కాంతిమతికి దలఁచిన తలఁపెల్లఁ దార్కాణగాఁ జెప్ప, నల చెంగమ్మ యెరుకచెలువమై వచ్చె"

చెలికత్తె ఎరుకసానిసంగతి కాంతిమతికి చెప్పతోంది —

"విను కాంతిమతి! యెుకవింత యీవేళ
మినుకుబంగరుఛాయ మెఱయు నెమ్మేను
నుప్పాటిముత్యాల పొలసకమ్మలును
గప్పురాణిగిమించు కస్తురిబొట్టుఁ
బలుచని నెక్కులు బటువుపాలిండ్లుఁ
జెలువైన కెంగేలఁ జెలఁగు బెత్తంబు

* * *

విరులచెండును నెమ్మిసింఛంబు మెఱయ
నురమున బుఱ్ఱని హారాయలుగాఁ బూని

* * *

ఎఱుకత యొక్క తె యిదె రాజవీథి
నొంటరిగా వచ్చుచున్నది యమ్మ.

కాంతిమతి కొరవంజిని పిలిపించింది. ఎరుకసాని వచ్చి తనయిష్ట దేవతలను కొనియాడిం దీవిధముగా-

శ్రీరాజగోపాల, ద్వారకానాథ,
బంగారుమువ్వ, రంగమరేండా,

* * *

పల్లనిదేవర గొల్లలపాపు

* * *

యీకలికి తలంచిన తలంపు నిజముగా బలుకవయ్య, నిక్కముగా బలుకవయ్య, తోర్కణగా బలుకవయ్య —

అమ్మాయమ్మ, అమ్మాయమ్మ, సెయిసూపు, సెయి సూపు, సెయి సూపవే
దుండీ, దనముగల సెయ్యే, ధాన్యము
గల సెయ్యే, బంగారు సెయ్యే, భా
గ్గనుల సెయ్యే దుండీ, అటునిటు
సూడక నే సెప్పేసరికి ఉంకొని
వినవే దుండీ, కంట్లంటే తోడు, కడు
పంటే కొడుకు, కంటెంటే మగండు
వొండే రెండే వొండు ....
అరం నేరితమువా దంటా అడిగేవే
...... అయితే తెలిసేను వినవే దుండీ—
"చేమారుపలుకుల శెలయుదు దక్షిణ
నాయకుండని మించి వలువొందువాడు
అతడే నీపతి యును నందుకు తార్కాణ
యితడైన సెప్పెలి యిదిగో వచ్చీనే

అని పలికి యీకలికి చిలుకల కొలికిచేత సకల బహుమతులు తెంది నిజమందిరంబు నేరె.

* * *

(3) తులాభారం అనే యక్ష గానం (కవిపేరు తెలియదు.)

"బ్రహ్మసమ్మతిని యీభారతీదేవి
యెరుకలవేసంబు (యింపుగా) దాల్చి
భామను చూసంగ భామిని వచ్చె.

దరుజంపె

జిలుగుబంగరుచీర తెల్లనిజారుకుప్పులు
మెరయగా! గరిమతో గుబ్బ్తంపు చం
దురుకాని రవికయు తొడగుచూ!
వచ్చె సెరుకత అహహా!!

చొక్కమగు రత్నములు చెక్కిన
బుట్ట శిరమున బెట్టుకొని!
చందనపుక ట్లమరచేసిన
చరుచకెత్తను చేతబట్టుకు ॥వచ్చె॥

ఫాలమున పసియాడు అల కెలవంక
పాపిటబొట్టుతో! సోగకన్నులు వాలు
చూపులు వైనార్యపచ్చాబొట్టుతో॥
వచ్చె॥

అంద మలరగ రొమమహూపున ఆడకొం
పును గట్టుకూ! మందయానలతోటి వీధులు
మళ్లి మళ్లి / దురుచూ॥ వచ్చె॥

చిలుకతాళియు కంకణమ్ములు
కెలను దంతపు కమ్మలున్!
వెలయు ముత్యపు సరులు గవ్వల
పేరు లల్లలవాడగా.

* * *

కరుజంపె

యెరుకోయమ్మ యెరుక! వచ్చేది పా
ద్యేది యెరుకా! రాగల దద్యేది
యెరుక దానంబు చేసినా యెరుకా!

* * *

వారణాశికి బోతి నవ్వా! అన్నపూర్ణ
కెరుక చెప్పితి నవ్వా! వరహాలపే రి
చ్చె నవ్వా...

అప్పుడు సత్యభామ అడుగుతోంది.

దరువు

"యేదీమదానావె యెరుకతా! నీ
కెందారు పవతులే యెరుకతా!

* * *

మగడు నీపై నెపుడు యెరుకతా!
మక్కువతో నుండునా యెరుకతా.

* * *

బొట్టుమందర మున్నూరు పూజ చేసి
భాగ్యవతినైన శ్రీసత్యభామ నపుడు
ధమిడిశెట్టంబు తిన స్త్రీల బట్టమనియు
యెరుక చెప్పంగదొడగ నామనుని బోమ్మ.

* * *

శ్రీవెంకటేశ్వరా! శ్రితపారిజాత
మంగళాద్రి నృసింహా మదనగోపాల
బెజవాడ మల్లయ్య చేరికోటయ్య
జల్లేళ్ల కనకయ్య శ్రీసుబ్బరాయ
కోరిక లిచ్చేటి కొల్లాపురమ్మ
గుంటూరు సర్వేశ సువ్వలచెన్న
ఓసగంటిపురమ్మ ఓహూనలమ్మ.

* * *

దుండీ, వకమేలు కని యడిగినావే, యవ్వో యవ్వా, పకులకు సాధ్య మగుపోట నందుకే యవ్వ— నారదముని వచ్చేనే యవ్వా, వ్రత మడిగితివే యవ్వ, మగని దాన మిమ్మనవే యవ్వ, పద్దెకపోతివే యవ్వ, చిరునవ్వు నవ్వితే యవ్వా—

* * *

ఎరుకసాని తనగొప్పతనం చెప్పుకొని చివరకు చెప్పిన మాటలు—

* * *

"అవ్వా అవ్వా వకటే, రెండే, మూడే, నాలుగే, నాలుగంటే నాలుసంవత్సరాలు గావు ....నాలుగుదినంబులలోనే నీ వొకగొప్పనోము నోచేవే యవ్వా, నీవు కనిమిటిని పారుజాతపువ్వుమునకు గట్టి దాన మిచ్చేవే యవ్వా, నీసవతు లందరు నీమాటకు కయ్యానికి వత్తురే యవ్వా, సవతులలో నీవు చాలా కించనొందుదువే యవ్వా...

* * *

(౪) ఏనుగలూరి పాపరాజు వ్రాసిన రుక్మాంగదచరిత్ర అనేయక్షగానం —

మోహిని విరహబాధపడుతుంటే "నీరజగర్భునివంపున గారవమున యోగమాయ" యెరుకత వేసము తో వచ్చింది.

"రంగశ! నారుపేరు కొర
వంజి యటందురు; నారుసామియున్
సింగడు; తావు ద్రోణగిరి
సీమ, జను లొక్కనియూడ నెప్పుడున్

పొంగుచు సోది చెప్పి వర
 భూమణముల్ కొని వార్త కెక్క మా
బంగరుపల్లెవాని మదిఁ
 బాయక నమ్మినవార మెయ్యెడన్."

*   *   *

అని యీవిధంగా ఎఱుక చెప్పుతుంది.

"సూర్యవంశములో శ్రేష్ఠుండైన రుక్మాంగద రాజేంద్రుండు నిన్ను వివాహమాడి అన్యకాంతల గూడినా వని నీమనస్సున యెంచినావే ఇంతి తల్లీ, ఆయన నీయందు మోహితుడైనాడు, అన్యకాంతల గూడనివాడు వినవోయమ్మ.

అంతేకాకుండా స్త్రీ సాముద్రికం కూడా చెపుతుంది యీ కొరవంజి.

"శుక్లపక్షంబు పంచమి శుక్రవార
మంచిలగ్నంబుగ నతివల కనుము మేలు.

"తరుణికి దాపలికుచమున
స్థిరముగ కెంపులరుమచ్చ దీకొనియున్నన్
వరసుతుఁడు పుట్టు ...."

*   *   *

"పొలఁతికి దాపలిపక్కను
తిలకముపగిది మచ్చ గలిగి స్థిరమై యున్నన్
తొలిచూలు కొడుకు గలుగును."

*   *   *

"మందయానా దరగతి భూ
మండలమున తరుణిపక్షి మానితమైనన్
మెండుగ లాభము భాగ్యము
పండితులను సుతులఁ గాంచుఁ బరమప్రీతిన్."

(౫) వెంకటరాయకవి వ్రాసిన లేపాక్షీ జలక్రీడలనే నాటకంలో ఎరుకలవారి పుట్టుపూర్వోత్తరాలు వర్ణించబడ్డవి.

"......అఖిలభూతముల
తెర గెల్లఁ దెలుపు తెల్లంబుగాను
ఎరుకగల్గినవార మాటకు మమ్ము
లెరుకలవారని యందురే తెలియ."

అంతేకాకుండా ఈ క్రింది విద్యలు కూడా తనకు వచ్చునని కొరవంజి చెపుతుంది.

"స్తంభన, వశీకరణ, ఆకర్షణ, ఉచ్చాటన, విద్వేషణ, వ్యోమగమన, పరకాయ ప్రవేశాది విద్య లెరుంగుదునే యవ్వా; పర మంత్ర, పరతంత్ర, పరయంత్ర భేదంబు లెరుంగుదునే యవ్వా; అశ్వలక్షణ, గజ లక్షణ, రత్నలక్షణ, స్త్రీలక్షణ, పురుష లక్షణ సాముద్రికలక్షణంబు లెరుంగుదునే యవ్వా."

*   *   *

ఈమె శ్రీకృష్ణ బాలునికి చెయ్యి చూచి సాముద్రికంకూడా చెపుతుంది.

(౬) పార్వతీకొరవంజి అనే కన్నడ గ్రంథంలోకూడా కొంచెం హెచ్చు తగ్గుగా ఎరుకలసాని తెలుగునాటకాలలో వలెనే ప్రవర్తిస్తుంది –

దశరథుడు పుత్రకామేష్టి ఆచరించిన తరువాత కౌసల్య గర్భవతి అయింది. అప్పుడు

"పరమేశ్వరను పార్వతియన్ను కరెదు
 నీకతాళ
కొరవంజివేషదలి ధరగె పోగువుదు
అరసి కౌసలెగె నీకణియ పేళువుదు.

(పరమేశ్వరుడు పార్వతిని పిలిచి కొరవంజివేషం వేసుకొని కౌసల్యాదేవికి ఎరుక చెప్పమంటాడు)

కొరవంజివేషం యిట్లా ఉన్నది:

"హిడిదక్కై యొళు బంగార్న బెత్తదు చెల్వ
శిసువు బెన్ని నొళిరె కొరవంజి (చేత బంగారు బెత్తము, మూపున చిన్నశిసువును కట్టుకొంది.)

"తరుణి యెన్న మాతుత లియమృతవాక్య
కరెయుతా హోదళు కొల్లాపురదమ్మ నాన."

(కొల్లాపురమ్మ అవసుమ్మా, ఎరుక చెప్పుతా, నామాట అమృతవాక్యం.)

ఈమె తన దేవతలను పేర్కొంటోంది.

"నా కొల్లాపురదమ్మ గోవిందరాజ సోదరనైయ్యాన సోమేశలింగ కొండలగిరితిమ్మ కోటేటిరాయ చెలువ అహోబలరాయ జానకీ రమణ కంబదరాయనెకబుద్ధిగెళ, కల్యాణ బసవణ్ణ కరుణదినింగా..."

*   *   *

ఇంతలో

"సింగాసానియ సరసుత్తె యరుకలసింగను బందవ దెంతెన."

పైపదములు తెలుగుకూ కన్నడముకూ సమానముగా ఉన్నవి.

కొరవంజి కౌసల్యాదేవికి పుత్రోత్సవవార్త చెప్పి సెలవుతీసుకొంటుంది.

కౌసల్యాదేవి కొరవంజికి

"ముత్తురత్నంగళం, బుట్టిముత్తుంబి బురుకనిగె హాలు తుప్పత నెరెదు అనేకవస్త్రాభరణగళింద అలంకరిసి కళుహిదళు."

*   *   *

పై విషయములనుబట్టి చూచిన తెలుగు యక్షగానములు ప్రశస్తమైన వాఙ్మయశాఖ అనిన్నీ, ద్రావిడ వాఙ్మయంతో సంబంధంకలవి అనిన్నీ వెల్లడి అవుతోంది.

ప్రేమరాజ్యము

ఉన్నవ లక్ష్మీనారాయణ

"ఏకమేవాద్వితీయం బ్రహ్మ". ఇది "బహుస్యాం ప్రజాయేతి" అను సంకల్పము జనించుటకు పూర్వపు భూమిక. అది సత్. అది కేవలము సత్-మాత్రమే యైనచో సంకల్పము గలుగదు. అది శుద్ధ ప్రేమస్వరూపము గూడాను. అందువల్లనే సృష్టికార్యమునకు సంకల్పించినది. సంకల్పింపగనే ఒకటి రెండయినది. ద్వైతము సిద్ధించినది. కాని లింగభేదము కలుగలేదు. లింగభేదము కలిగినది మూడవభూమిక. ఇదియే త్రిమూర్తిసృష్టము. ఇప్పటికిస్థితి కంతకును శక్త - శక్తి స్వరూపము సిద్ధించినది. పృథక్ భావ మేర్పడినది. ఏకత్వమునకు బహుత్వము రా మొదలిడినది. ఈస్థితియందే మహామైథున కార్యమునందు తిక్కన "శుక్ర మగ్రభాసితమగు" నని శాంతిపర్వమున జెప్పినాడు. పిపీలికాది బ్రహ్మపర్యంతమును - ఇంతియే కాదు - స్తంబ బ్రహ్మపర్యంతమును - ఇంతియే కాదు- తత్పూర్వమున సహితమును స్త్రీపురుషతత్త్వముల పరస్పర మేళనముచేతనే సృష్టి వికాసము జెందుచున్నది.

పరబ్రహ్మము వరుసగ మహాపరనిర్వాణ, పరనిర్వాణ, నిర్వాణభూమికలనుండి దిగి విజ్ఞానమయ, మనోమయ, కామమయ భౌతిక భూమికలయందు సహితము అవతరించి అనుభవించుచున్నాడు. భూమికలలో ఒకకోశమునుండి మఱియొకకోశమునకు సంకోచవికాసములు స్వవశమున గలుగవచ్చునుగాని భౌతిక భూమికయందు స్థిరత్వ మేర్పడకుండుటచే ఈభూమికయందు అమృతత్వము ఇంకను సిద్ధింపలేదు. అందఱు మతకర్తలును సృష్టియొక్క గమ్యస్థానము "అమృతత్వ మానశుః" అని అమృతత్వమును స్వభక్తములోనికి తెచ్చుకొనుటయే యని చెప్పుచున్నను, గమ్యస్థానమును చేరుటకు దారిలో నున్నామని తెలియక ప్రస్తుతస్థితియే యథార్థమని గ్రహించి జననమరణములనుండి విముక్తి నొందుటయే పరమార్థమనియు - సృష్టి అనిమిత్త మనియు తలంచుచున్నారు.

భగవానుడు నామరూపరహితమయినస్థితినుండి సృష్టిని నామరూపసహితస్థితికి దెచ్చి ధాతువృక్షజంతువర్గముల దాటించి మానవుడను నొక మహత్తరవస్తువును ఫలింపజేసినాడు. కాని యితని కింకను సంపూర్ణానుభవము గలుగలేదు. సర్వతోముఖజ్ఞానము సిద్ధించలేదు. నిర్మలానందము లభించలేదు. ఈస్థితి సప్తభూమికలయందును అమృతత్వము గలిగినగాని సమకూరదు. ముక్తియనగా బహుకాలవికాసమువలన భగవంతుడు లభింపజేసిన సప్తభూమికల బ్రద్దలుగొట్టుట గాదు అనగా; ఉపాధుల నశింపజేయుట గాదు ; ఇది వెనుకకుబోవుట. సప్తభూమికల యందును అమృతత్వమును సిద్ధింపజేసికొనుటయే పరమగమ్యము.

సృష్టియంతటను పరివ్యక్త మూతున్న స్త్రీపురుష సంబంధమే అన్నిటికిని మూలము. శక్తి-శక్త రూపమున నున్న యీ పురాణ దంపతుల సాంగత్యమే అన్ని సంబంధములకును ఆధారము. సృష్టి యంతటను నిరంతరము నీ మహామైథునమే సాగి ఉత్పత్తికి కారణ మగుచున్నది. ఈ స్త్రీపురుష సంబంధమే నాయకీనాయక పితా మాతా పుత్ర ప్రభు భృత్యాది సంబంధముల కన్నిటికిని కారణమయినది. స్వదార పుత్రాదిక పరిపోషణమునకు ధన మవసరమయినది. గృహధర్మములు సంఘధర్మములు, రాజధర్మములు ఈ సంబంధముల పరివర్తనమున కేర్పడినవే. వర్ణాశ్రమధర్మము లీధర్మముల నిర్వహించుట కేర్పడినవి. సృష్టికార్య నిర్వహణమున కంతకును పరమ గమ్యస్థానమును పొందుటకు అవసరమయిన ధన దారపుత్రేచ్ఛలు ఈషణము లని త్యాజ్యము లని ఎందు కన్నారో తెలియదు. "అతి

"సర్వ్రతవర్జయేత్" అనునది సత్యము కావచ్చును. అంతకుదప్ప ఈ యీ మతసిద్ధాంతమునకు తావు లేదు.

సృష్టి ప్రవర్తకుల విషయమును వదలి స్త్రీపురుష రూపియగు కుండలి రూపమున శక్త - శక్తులు అవతరించి సమష్టిరూపమునను వ్యష్టిరూపమునను సృష్టికార్యమును నిర్వహించు కార్యమును కొంత విమర్శింతము. జలసృష్టి కాకపూర్వము సప్తమ భూమికయందు జరిగిన వికాసవర్ణనము మనకు సమగ్రముగ చిక్కదు. మహత్ తత్త్వము, అహంకారము జనించి 'ఆకాశాద్వాయుః, వాయో రగ్నిః, అగ్నేరాపః, అద్భ్యః పృథివీ, పృథివ్యాం ఓషధయః' అని అష్టూల వర్ణనముమాత్రము మన కున్నది. అవతారములలో మొదటి దయిన మత్స్యావతారము జలసృష్టిలోనిది. వాస్తుశాస్త్రమున రాళ్లకుకూడ లింగభేద మంకురించినట్లు కన్పట్టుచున్నది గాని, వ్యక్తి కుండలి ధాతు వర్గమున అనుభవమును సేకరించుకొని వృక్షవర్గమున ప్రవేశించినప్పటినుండియే దాంపత్యభేదము పరివ్యక్త మగుచున్నది. జీవకణము మొట్టమొదట సముద్రతీరపు నీటిపై తేలియాడ ప్రారంభించినది. అది విరివిగ విస్తరించి ధాతువర్గముగ మారినవి. ఇచ్చట స్త్రీపురుష భేదము స్పష్టముగ గన్పట్టుచున్నది. పృథక్ భావమును పొందని మొదటి శక్తి-శక్త స్వరూపము (పార్వతీ పరమేశ్వరులు)వలెనే వృక్షసృష్టిలో స్త్రీ-పురుష తత్త్వములు రెండును ఒక వ్యక్తియందే ఉండి స్త్రీపురుష చిహ్నములు రెండును ఒక వ్యక్తియందే కన్పట్టును. బెండ, చిక్కుడు మొదలయిన వానిలో స్త్రీ పురుషతత్త్వములు ఒక చెట్టునందే ఉండి స్త్రీపురుషావయవములు రెండును ఒక పుష్పమందే కన్పడి అన్యోన్యసంయోగము గలుగును. తరు గుల్మ లతాదులలో బహుభాగ మీ జాతికే చెందియున్నవి. కాకర పొట్ల బీర మొదలగువానిలో పిందె పూవులు వేరుగా నుండును. ఇవి స్త్రీలు, వట్టిపూవులు పురుషులు. వీనియందలి పుప్పొడి రేతస్సు. కాని యీ రెండు పూవులును ఒక చెట్టుననే ఉత్పత్తి యగును. అడ మగ చెట్లభేదము వృక్ష వర్గములో బహు తక్కువ. తాళ్లలో పోతుతాడి పెంటితాడి అని వేరుగా నుండును. బొప్పాయి మున్నగునవి ఈవర్గములోనివి. మొత్తముమీద స్త్రీలు పురుషులు అని వేరుగా నుండుట చెట్లలో బహు తక్కువ. ఒకటిగా నున్నను విడిగా నున్నను సాయంకాల మగునప్పటికి చల్ల గాలి వీచుటకు మొదలిడుతోడనే చెట్లు పులకరించి ఒడలు పొంగి పుష్పవతు లగును. కింజల్కముల నుండి పుప్పొడులు జారి వానియందలి కోట్లాది జీవకణములు విచ్చలవిడిగ విహరించుచు పుష్పాండములకై అన్వేషించుచు ఒక్కొక అండము దొరకినప్పుడు దానిలో ప్రవేశించుటకు చోటు దొరకక బహు అండములు పోరి బలముగలవి అండములో జొరబడును. ఈ పోరాటము జంతు మానవవర్గములలో కంటె వృక్షవర్గములో తక్కువనుటకు వీలు లేదు. చెట్లపడుచులలో సహితము సీసంగమకాంక్షను బెట్టి పురికొల్పి పోటీలు పెట్టి సృష్టికార్యమును చిత్రమును చిత్రముగ నిర్వహించుకొనుట వేడుకచేత గాబోలు. ఈ కార్యము తనము భగవానున కెబ్బెతికముగా దోచదు గాబోలు. పెద్దవాండ్లను మన మే మనగలము? గొప్పవాండ్లు రంకు పోతే అది నోమో వ్రతమో అంటారు. చిన్నవాండ్లు వ్రతము చేస్తే ఏ రంకుతనమునకో అంటారు. ఇది లోకమర్యాద.

ఈ దారేషణముతోపాటు చెట్లలో పిందెలను, కాయలను, విత్తనములను రక్షించి పెంపుచేయుటకును, తమకును, తమసంతానమునకును ఆహారము సేకరించుటకును చేయు ప్రయత్నములను కాంక్షయును జంతు మనుష్య వర్గములలోవలె మిక్కుటముగనే యుండును. ఈ కోరికలను ఈషణము లని పాడు పేరు పెట్టుటకంటె స్వవికాసమునకు ఆద్యధర్మ మయిన స్వపోషణ సంతాన రక్షణధర్మ మనుట మేలు. ఈషణశబ్దమునకు అసలు కోరిక యనియే అర్థమయినను ఇటీవల వేదాంతు లీ యపార్థమును గల్పించినారు.

ఇక జంతువర్గమును విచారింతము. సరీసృపములలో ద్విలింగ జాతులు కలవని ప్రకృతిశాస్త్రములు చెప్పుచున్నవి. వీనిని 'హెర్మా ఫ్రడైట్స్' అను పేరుతో నీజాతులు దక్షిణ అమెరికా సముద్రతీరమున పెక్కు లున్నవి. ఇట్టి ద్విలింగజాతులు అనూపస్థలములలో కొన్ని గలవని చరకములో వ్రాయబడి

యున్నది. కాని సృష్టిలో, జంతు సృష్టి ప్రారంభములో లింగవిభేదము పూర్తియయినది. అయినను జంతువులలోను మానవులలోను గూడ లింగవిభేద మేర్పడినను స్త్రీలలో పుంస్త్వమును పురుషులలో స్త్రీత్వమును అణిగియున్న చిహ్నములు వ్యక్తమగుచునే యున్నవి. పురుషులలోను మగ జంతువులలోను బిడ్డలకు స్తన్యమిచ్చు పని లేకున్నను యుక్తవయఃస్సు వచ్చునప్పటికి పెరుగకున్నను స్తనచిహ్నములు గన్పట్టుచున్నవి. స్త్రీలలో బ్రహ్మచారిణులకును కాన్పు లుడిగిన వారికిని మీసము లంకురించును. కాని స్త్రీ పురుషభేదము మాత్రము జంతుమనుష్యవర్గములలో నేర్పడి కన్పట్టుచున్నది. మరికొన్ని వేల సంవత్సరములలో నీభేదము మానవులలో సంపూర్తియగును గాబోలు. ఒక్క మానవులలోనేగాక దేవయక్షగంధర్వులలో గూడ స్త్రీపురుష భేదము పురాణములు చెప్పుచున్నవి. అక్కడ ఈభేదము సంపూర్ణమయినదో లేక సాంకర్యమయినదో తెలియదు. కాని విచారణీయము.

"శరీర మాద్యం ఖలు ధర్మసాధనం" అను సూత్రప్రకారము జీవుడు స్వవికాసమునకై శరీరధారియై యుండుటయు, వీలయినంతవరకు జీవితమును పొడిగించుకొనుటయు అవసరము. ఇందుకు స్వరక్షణము సంతానమును బడసి పెంచుట అను రెండు ధర్మములును సర్వసామాన్యములు. ఆహారనిద్రాభయమైథునము లను నాలుగు సామాన్య ధర్మములను భర్తృహరి చెప్పినాడు గాని వీటిని స్వరక్షణ తిరిగిపుట్టుట అను రెంటి క్రిందికి దేవచ్చును. ఈ రెంటిని గూర్చి మన మిచ్చట కొంత వరకు చర్చింపవలసి యున్నది. మొదట స్వరక్షణమును గూర్చి యోచింతము. ఆకలి దీర్చుకొనుటయు రుచి ననుభవించుటయు ద్వారా నీపని నెరవేరుచున్నది. ఈ రెంటిని జరుపుకొనుటకై ఆహార పదార్థములను లేక వాటి విలువ రూపమయిన ధనమును నిలువచేసి కొనుట అవసరమయినది. జంతువులాకలి యైనప్పుడు పదార్థములకై దేవులాడును. మానవుడు ముందుగా నిలువజేసి పెట్టుకొనును. ఈ పనిలో లోభము, దూబరతనము, అతిసంచయేచ్ఛ, పరధనాపహరణము, అరుకువరోగములు, బీదతనము, ఐశ్వర్యము, దానధర్మములు, ధనికవర్గము, వైరాగ్యము మున్నగునవి బయలుదేరినవి. వీటిని నడుపుటకు ధర్మశాస్త్రములు పుట్టినవి. ఇక సంతానమును బడయుటకై యౌవనము, మైథునేచ్ఛ, రతి, ఆనందము, స్వేచ్ఛావిహారము, వివాహము, పాతివ్రత్యము, ఏకపత్నీవ్రతము, వ్యభిచారము, చిలిపిరోగములు, అందము, శృంగారము, అందవికారము, కుటుంబము, మాతా పితా పుత్ర సంబంధములు, వాత్సల్యము, బ్రహ్మచర్య, గార్హస్థ్య, వానప్రస్థధర్మములు, పరదారాపహరణము, వారసత్వము మున్నగునవియును వానికి సంబంధించిన ధర్మశాస్త్రములును బయలుదేరినవి. ఈ రెంటి సంబంధమున ఈషణత్రయమునకు తోడు కామ, క్రోధ, లోభ, మోహ, మద, మత్సరము లను ఆరుగుణములును బయలుదేరినవి. ఈ తొమ్మిదియును రెండు ఒరల కత్తులు ఈ తొమ్మిదింటిలోను పనికిరాని దొక్కటియును లేదు. వీనిలో నేది లేకున్నను సంసారము నడువదు. లోకవ్యవహారము కుంటుపడకతప్పదు. వీటిని ఈషణము లని శత్రువులని చెప్పుట దైవదూషణమని నా భావము. వీటిని నిగ్రహించి యథాస్థానమున నుంచి, ఉపయోగించినప్పుడే సృష్టియొక్క నిజ ధర్మమును గ్రహించి వర్తించినవార మగుదుము. సక్రమముగ యోచించిన యెడల వీటి యన్నిటియందును ప్రేమయొక్క నడక అంతర్వాహినిగ కన్పట్టుచునేయున్నది.

మనకిప్పుడు సృష్టిలో శక్తియొక్క విజృంభణమే ఎక్కువగ గన్పట్టుచున్నను మనము దీర్ఘముగ యోచించినయెడల సృష్టిలో క్రూరజంతువులయొక్క వ్యాపకము నశించిన దని తెలియును. సృష్ట్యాదినున్న భీకరకరాళదంష్ట్రనఖసహితములయిన వన్యమృగములు రూపుమాసినవి. నరకరావణ జరాసంధాదుల కిది కాలము గాకున్నను, బ్రహ్మాస్త్ర పాశుపత నారాయణాస్త్రములప్రభ తగ్గినను ఇంకను హిట్లరు, ముసులోనీలు హావిడ్జర్లు, బాంబులు, టాంకులు, ఫిరంగులు, విషవాయువులను సృష్టించుచున్నను ప్రహ్లాద, బుద్ధ, క్రైస్తు, గాంధీ కంఠములనుండి అహింసానిస్వనము క్రమక్రమముగ విస్తరించు

చునేయున్నది. ఇప్పటి యవతారములు దుష్టసంహారమునకు గాక దుష్టత్వసంహారమునకై యవతరించుటచేత అహింసాసిద్ధాంతము ఎన్నియో మెట్లు పైకెక్కినదని చెప్పవలసియున్నది. ఇటీవల జరిగిన ప్రపంచ విషయములను బట్టి బలవంతుడే న్యాయవంతుడను సిద్ధాంతమునకు బలము తగ్గినట్లు కన్పట్టుచున్నను లోతుగ విచారించినయెడల న్యాయవంతుడే బలవంతుడను సిద్ధాంతముగూడ బలపడుచున్నట్లే స్పష్టమగుచున్నది. "బహుస్యాం ప్రజాయై" అనుసంకల్పము ప్రేమనుండియే బయలుదేరుటచేత శక్తికి మాతృస్థానము ప్రేమయే. క్రమముగ అన్నిరకములయిన బలములును ప్రేమకు లొంగక మానవు. శివస్వరూపమునకున్న బలము శక్తిస్వరూపమునకు లేదు.

హిందూపురాణములందు వర్ణింపబడిన సముద్రమథనకథనుబట్టి దైవ రాక్షస శక్తులయొక్క సంఘర్షణము వల్లనే అమృతము సిద్ధించినది. నిరోధరూపకమయిన రాక్షసశక్తి ప్రతిబంధకము గాక నిజముగ లోకకల్యాణమునకే ఉద్దేశింపబడినది. ఏవిధముగ జూచినను సృష్టిలో నిస్పృహత్వమునకు తావే లేదు. సర్వజ్ఞుడును ప్రేమమయుడు నగు భగవానునియొక్క నిర్మాణమే యీ సృష్టియంతయును. గమ్యస్థానమును శీఘ్రముగ చేర్చుటకు అన్ని శక్తులును అనుసంధింపబడినవే గాని ఒకదాని కొకటి ప్రతిబంధకములు గావు. ఈ శక్తులలో నొకటియును పనికిరానిదియును, ప్రతిబంధకమయినదియును, తీసివేయవలసినదియును లేనేలేదు. అట్లుండినయెడల భగవంతునియొక్క సర్వజ్ఞత్వమునకును, సర్వ దయాపరత్వమునకును ప్రత్యవాయము రాకతప్పదు. సత్యము జ్ఞానము ప్రేమ అను మూటియొక్క ప్రభావమే ఈ విశ్వమని చెప్పక తప్పదు.

సృష్టి ప్రారంభమై గమ్యస్థానము వైపునకు చాలవరకు నడచినది. భౌతికముగ విచారించిన యెడల జీవుడు ధాతు, వృక్ష, జంతువర్గముల దాటి మానవవర్గమునకు వచ్చినాడు. కుండలికి నాలుగవ వ్యూహములో పని జరుగుచున్నది. ఆంతరంగికముగ విచారించినయెడల పరనిర్వాణ, నిర్వాణ, జ్ఞానమయ, మనోమయ కోశములు దాటినవి. ఈ నాలుగువ్యూహములును స్థిరపడినవి. శరీరము మారినప్పుడివి నశించుటలేదు. కామమయ అన్నమయ కోశములకు మాత్ర మింకను నిలుకడ చిక్కలేదు. ఇవి ఇంకను గట్టిపడలేదు. ఇవి గట్టిపడిననేగాని సర్వతోముఖజ్ఞానమును సత్యమయిన ఆనందమును సిద్ధింపవు. ఈనాలుగును జరుగునప్పటికి లోకములో పశుబలప్రభావము తగ్గి ప్రేమరాజ్యము రావలెను. అదియే ముక్తి.



సూర్యరాయాంధ్ర నిఘంటువు



వడ్లమూడి వెంకటరత్నంగారు

'ఆంధ్రసాహిత్యపరిషత్తువారు సమగ్రాంధ్రనిఘంటువు తయారుచేయబూనుకొన్నారు. నిఘంటువు సిద్ధమగుచున్నది. ఆంధ్రభాష కొకపెద్దలోటు తీఱనున్నది' అని ఆంధ్రలోక మెదురు చూడగా చూడగా దాదా పొకపాదశతాబ్దికి ఒక్కసంపుటము బయలువెడలినది (౧౯౩౬ లో). అందు అకారాదిపదములు సంగ్రహింపబడినవి. మిగిలిన భాగము లింకను పరిషద్గృహమునందే యున్నవి. అవి యెప్పటికి బయటపడునో తెలియదు. ప్రకటితమయిన యీ ప్రథమసంపుటము రానున్న సంపుటముల స్థితిగతులను కొంతవఱకు తెలుపుచున్న దనవచ్చును. దీనిలో నున్న లోటుపాట్లు వానిలోకూడ నుండకతప్పవని యూహించుట సాహసము కాదు. నిఘంటునిర్మాణములో పరిషత్తువారి యుద్దేశము చూడుడు: "భాషలో నున్న శబ్దజాల మంతయుఁ జూపుచు ఆ శబ్దముల రూపములు, నర్థభేదములును సప్రమాణముగాఁ దెలుపునట్టి బృహన్నిఘంటు వావశ్యక మని ... అట్టి నిఘంటువును రచించి ప్రకటించుట యాంధ్రసాహిత్యపరిషత్తువారి ముఖ్యోద్దేశములలో నొకటి" (నిఘంటుపీఠిక, ౨-౩ పుటలు). ఈ యుద్దేశమున నీనిఘంటువు ఫలితమే యయినచో వారిప్రయత్నము వ్యర్థమయిన దని చెప్పక తప్పదు. ఇట్లనుటకుగల కారణములను ఈ వ్యాసమున కొన్నిటిని సంగ్రహమున దెలిపెదను.

లేక, 'యిది సమగ్రము కాదు; సమగ్రనిఘంటువునకు మరల ప్రయత్నము చేయవలసియున్నది' అని పరిషత్తువారితలంపయినచో నా నిఘంటువు పీఠికయువారు చూడలేరు. మఱి యెప్పటి కాయదృష్టము గలదో ఆ పరమాత్మున కెఱుక. నిఘంటువు సర్వాంగసంపూర్ణముగా లేదని పరిషత్తువారే తెలపోసినట్లు పీఠికలోని యీ క్రిందివాక్యములు తెలుపుచున్నవి:

దేశ్య వైకృతవిభాగవిషయసందర్భమున "ఈ సంబంధ మింకను విమర్శనపూర్వకముగా నిర్ణీతము కావలసియున్నది. వర్తమానకాలమం దీ విభాగము చేయుట సాహసముగా నుండును అనుభీతిచేత మానివేయుటయైనది" (పీఠిక ౫ పుట). "ఏయేయర్థ మెప్పు డెప్పుడీరీతిగా నేర్పడెనో నిర్ణయించుటకుఁ దగిన సాధన సామగ్రి మాకు దొరకలేదు" (౬ పుట). తత్సమ దేశ్య వైకృత పదసమ్మిళితమయిన యీ భాషాపరిచయము గలుగవలయునన్న దేశ్య వైకృతవిభాగము తెలిసికొనకతప్పదు. ఒకపదముయొక్క అర్థము లెప్పు డెప్పు డేయేరీతులుగా మాఱి రూఢికెక్కెనో భాషాజిజ్ఞాసువు లవశ్య మెఱుఁగదగినది. కనుక నీ విషయములు రెండును నిఘంటుసంపూర్ణతకు ప్రధానాంగములే యనవచ్చును. కావున నివి లేని నిఘంటువు సమగ్రము కాదని తలంచుట సాహసము గాదుగదా! కనుక ఈ నిఘంటునిర్మాణమునకు బూర్వము ఆంధ్రసారస్వతమున కట్టిలో టున్నదో దాదాపుగ నట్టిలోటే — ఇంతమందిపండితులు — ఇన్నియేండ్లకాలము — పనిచేసినపిమ్మటగూడ — ఏర్పడియున్నదని తలంచుట తెంపరితనము గాదు.

శబ్దరత్నాకరములో ౧౫౬ పుటలలో నున్న అకారాదిశబ్దములు గ్రంథము ఈనిఘంటువులో ౧౦౦౦ పుటలదాక పెరిగినదే; ఇది యంతకంటె బృహన్నిఘంటువు కాదా? యన్న అవును; అంతకంటె దీనిలో కొంత బృహత్త యుండుట నిశ్చయమే; కాని మనభాషకు కవపరమగు — సమగ్రరూపమగు నిఘంటువుతో బోల్చి చూచినచో దీని గొప్పతనముక్క లెక్కలోనికి రాదు. ఈ గొప్పతనము కూడ కళేబరమునందే గాని రచనాపద్ధతిచేత గాదు. ఆ కళేబరమును సహజముగా పెరిగినది కాదు. కృత్రిమరూపముగా పెరిగినది; అనగా భాషలో నున్న శబ్దములచేత గాక లేనిశబ్ద రూపములను కల్పించుటచేత. సంస్కృతశబ్ద రూపములను పెక్కింటిని పరిషత్తువారు వ్యాకరణశాస్త్రమును ముం దుంచుకొని సృష్టించియున్నారు. ఈ రూపముగా నిఘంటువునాకారము కొంత పెరిగినది. కాని సమగ్రనిఘంటునిర్మాణమునకు ఇప్పుడు పరిషత్తువారు స్వీకరించినపద్ధతి చాలదు.

మన కవపరమగు నిఘంటువులో ఆంధ్రపదము లన్నియు మనభాషలో చేరినయితర పదసమూహముతో నిమిడియుండవలయును. గ్రంథములలో గాని, వ్యవహారములలో గాని ఉన్న తెలుగుపద మొక్కటియైన తప్పించుకొనిపోగూడదు. ఆ పదములు వ్యస్తములై ఏరూపముతో ఏయర్థము నిచ్చుచున్నవో, సమస్తములై యేరూపముతో ఏయర్థ మిచ్చుచున్నవో స్పష్టముగ బోధింపవలయును. అవి తత్సమములో, వైకృతములో, దేశ్యములో ఏభాషలోనుండి వచ్చినవో వాని మూలపదము లేవో వానియర్థ మెట్లు మాఱినదో తెలుపవలయును. తెనుగునామములకు మూలధాతువు లేవో వివరింపవలయును.

గ్రామనామములు మున్నగువానిలోని శబ్దముల మూలరూపములు తెలిపి వానియర్థములును, వానిపరిణామములును, ఆ శబ్దముల చరిత్రములును క్రమముగ నెఱిగింపవలయును. భాషలో నేశబ్దమును గూర్చియైన నేవిషయమైన మనకు విస్పష్టముగా వెల్లడింప వలయును. అటులైననే అది సమగ్రనిఘంటువు కాగలదు. అట్టిసమగ్రనిఘంటువు మాటలతో నయ్యెడిది కాదు అనుట నిశ్చయమే; కాని పరిపుష్టినందిన భాషలలో మనదికూడ నొక్కటి గావలయు ననుకొన్నచో నందుకు ప్రయత్నింపక తప్పదు. అట్లు లేని యసంపూర్ణ నిఘంటువులవలన సమగ్రలాభ మెట్లుండగలదు?

ఇప్పు డీనిఘంటు నిర్మాణ పద్ధతినిగూర్చి "వాఙ్మయ మంతయు క్రొత్తగా జదివి యర్థ సహితముగా నొక్కొక్కశబ్ద మొక్కొక్క కాగితపు ముక్కమీద నెత్తి వ్రాసి.... రెండు మూడుతడవలు పరిశీలించి నిర్ణయించుటయైనది" (పీఠిక ౫-౬ పుటలు) అని వ్రాసియున్నారు. కాని యామాట నమ్మదగునో, నమ్మకపోవలెనో తెలియుటలేదు. ఏ మందురా? మ|| రా|| శ్రీ జయంతి రామయ్య పంతులుగారి వంటివారు చెప్పుచున్నప్పుడు నమ్మకయుండుట యెట్లు? ఇక ఆంధ్రసారస్వతములో నందును ఆంధ్రభారతములో నున్న పదములే వందలో వేలో ఈ నిఘంటువులో చేరనప్పుడు ఇది వారు చెప్పినట్లు నిర్మింపబడ్డదని నమ్ముట యెట్లు?

'వందలో వేలో' అన్నందులకు కారణ మేమనగా:- ఆనవదుమమామిత్రులగు, భా-ప్ర. అబ్బరాజు వీరరాఘవయ్యగారు (P. O. L.) తమసోదరులగు. భా. ప్ర. అబ్బరాజు సూర్యనారాయణగారి తోడ్పాటుతో మూడు సంవత్సరములు శ్రమపడి ఆంధ్రమహాభారతమునకు ఒకచక్కని నిఘంటువును తయారుచేసియున్నారు. ఆనిఘంటువును, సూర్యారాయాంధ్రనిఘంటువును పోల్చి అకారాది పదములలో పరిమన్నిఘంటువులో లేని పదముల నెత్తి వ్రాసినాను. చూడగా భారతములోని వానిలో అకారాదిపదములలోనే దాదాపుగా ౫౦౦ పదములు పరిమన్నవారి నిఘంటువులో కనబడలేదు. మరి తక్కిన అజాదిపదములలో ఎన్ని విడువబడ్డవో, హలాదిపదములలో ఎన్ని విడువబడ్డవో ఎట్లు చెప్పవచ్చును? ఇక తక్కిన వాఙ్మయ ప్రపంచములో ఎన్నిపదము లిందు లేవో చెప్పుట యెట్లు? ఒకచక్కని నిఘంటువు సిద్ధమయినప్పుడుగదా బయటపడునది? నేను పైన చెప్పిన ౫౦౦ పదములనుగూర్చి ఒక్కమాట తెలుపవలసియున్నది.

శ్రీ రామయ్య పంతులవారు "కీలునుబట్టి యన్నియో కొన్నియో జన్యశబ్దములనుగూడ ప్రధానశబ్దములయడుగున నుదాహరించి -- మాపేరిమి" (పీఠిక, ౭-వ పుట) అని వ్రాసియున్నారు. కీలులేకనో మఱెందువలననో కొన్ని జన్యశబ్దములను వారు విడిచిపెట్టియున్నా మనుచున్నారే. నేను మాజన్యశబ్దములనుగూడ లెక్కవైచినాను. తమ నిఘంటువులో లేనిజన్యశబ్దములలో అర్థభేదములేదను కారణముతో కొన్ని శబ్దములను పంతులవారు త్రోసివేయగలిగినను మిగిలిన శబ్దములు సయితము విశేషముగనే యుండును. ఇక ముందు రానున్న సంపుటములలో భారతపదము లన్నియు సంగ్రహించినను ఇప్పుడు విడిచినవే వందలలో నుండును. పరిమన్నిఘంటువులో లేక ఆంధ్రమహాభారతములో నున్న పదములు 'ఆంధ్రమహాభారత నిఘంటువు'నుండి యేఱి వ్రాసిన వి మచ్చునకు కొన్ని :

అంగజన్ముఁడు

అంగత్రాణము

అంగవంచనము

అంగశోధనము

అంజలికము

అంతఃపరివారము

అంతశ్చరము

అంపపెట్టు

అంపసెల

అంబుజగర్భుఁడు

అంబుజనాభుఁడు

అంబుజాక్షి

అంబుజాతుఁడు

అంబుజాపుత్రుఁడు

అంబుజోదరుఁడు

అకా

అఖిలాండము

అగ్నిదైవత్యము

అగ్నిశర్ముఁడు

అగ్ర్యము

అగ్నివస్త్రీము

అగ్నివేశుఁడు

అగ్రపుస్తకము

అగ్రిసరుఁడు

అనంతశయనుఁడు

అనిమిషసరువు

అనిలజుఁడు

అబ్జభాండము

అబ్జనాభుఁడు

అబ్జముఖి

అబ్జాక్షి

అబ్దకము

అరుణగభస్తి

అరుణమణి

అలుఁగుటమ్ము

అల్లిదనము

అవనిజము

అవనిపుఁడు

అవనిభృత్తు

అవఘనము

అసిపట్టిక

అహంకరణము.

శ్రీరామయ్య పంతులువారు పీఠికలో "ఉపసర్గ శతంతాది శబ్దములుగూడ నిందు గ్రహింపఁబడినవి", (పీఠిక ౩-వపుట) అని వ్రాసియున్నారు. శబ్దములు అనుమాటకు 'కొన్ని' అనువిశేషణ మున్నచో నది యథార్థమే

యగునుగాని ఆ విశేషణములేక 'అన్యాయ' అనుభావము కలుగవలయు నను తలంపుతో వ్రాసినయెడల నది ఘోరాపరాధమే యగును. పండితుల వారిమాటలో 'ఉపసర్గ' అనుటకు ఉపసర్గపూర్వకములు అనియేగదా వారి భావము. చూడుడు ఆంధ్రమహాభారతము నుండియే కొన్ని పదములు:

అకలంకము
అకాలకౌముది
అచిత్తు
అజరామరము
అతిలోకము
అధశ్శయనము
అధిపాలుఁడు
అధోనివి
అధ్యాత్మ
అనపహార్యము
అనధీయానుఁడు
అనిర్వృత్తము
అనింద్యము
అనిమిషత్
అనిర్వాచ్యము
అనీహామానుఁడు
అనుజన్మ
అనుజాతి
అనుపోష్యేము
అనుమృతి
అనుసంధవుఁడు
అనుషక్తి
అపక్రాంతము
అపత్యత్రిము
అప్రసక్తము
అప్రాప్యము
అప్లువు
అభిఘట్టము
అభిదారణము
అభియుక్తి
అభిలీఢము
అభినివిష్టము
అభిశోభి
అభివృష్ట్యము
అవపాదితము
అవిద్ధము
అవివాధికత్
అశ్లథము.

ఒక్క మహాభారతమునుండియే కాదు; వీరు శబ్దములను విడిచి పెట్టినది. తక్కిన వాఙ్మయమునుండియు వదలి వైచినారు. ఎన్నింటిని వదలిపెట్టినారో ఆ దేవునికే యెఱుక. ప్రబంధములనుండి నేను నకలు వ్రాసికొన్న పదములలోనుండి కొన్నింటిని, ఈ సంపుటములో లేనివానిని, మచ్చునకు ఉదాహరింతును.

అసత్ప్రపంచము (పాండు.)
అయ్యలదొడ్డి ,,
అట్టహాసము (భీమ.)
అవాక (కాశి.)
అనాదల (హర.)
అధ్వానము ,,
అయదము ,,
అటమాటము (భీమ.)
అరిజాలు (శివ.)
అతికపి (పాండు.)
ఇరుచంబడు (క్రీడా.)
ఉమ్మస (స) (కేయూర.)
ఎసగర (భార.)
ఎలహానెము (హర.)
ఏకభోగము (భీమ.)

గ్రంథస్థపదము లీటు లుండగా దేశ్యపదముల నెంతవఱకు స్వీకరించినారో చూతము. సమగ్రనిఘంటువునకు గ్రంథస్థము లెంత ప్రధానములో యితరములు నంతే ప్రధానములే యవవచ్చును. మన తెలుగు దేశ్యపదములు గ్రంథస్థములు కావని, నిఘంటువుల కెక్కవలసినవని వందలకొలదిగా గలవు. వేలలో నుండునన్న ను ఆశ్చర్యముకాదు. ఆంధ్రకవీశ్వరులు సంస్కృతమువదలి తీసిచేత వాని నాదరించుచు తెనుగుపదములన్న నీసడించుచువచ్చినారు. కనుక వారు పెక్కులగు తెనుగుపదములను పెక్కింటిని గైకొనవైరు. ఇట్లు వదలివేయుటచే 'కంపుగల చిక్కని తెనుఁగులు' కాలగర్భమున బడిపోయినవి. కనుకనే కొందఱు విమర్శకులు "తెనుగువారు దీపము నెఱుఁగరు. వారికి పాపపుణ్యవివేచన లేదు. వారికి దేవుడు లేడు" అనుచున్నారు. దీపము, పాపము, పుణ్యము, దేవుడు అన్నగు పదములు సంస్కృతపదము లగుటయే యందులకు కారణము. ఇట్టి విమర్శనలకు తా విచ్చినవారు మన తెలుగు గ్రంథకర్తలే కనుక ఇప్పుడైనను తెలుగువారు తెలివితెచ్చుకొని తమ మిగిలిన దేశ్యపదసంపదనైన సంగ్రహించుకొనవలయును. లేనిచో వారు ఒకప్పటికైన పశ్చాత్తాపముపాలుగాక తప్పదు. ఇంత, మంది మార్పులముతో, ఇన్నియేండ్లు పూండ్లు పని చేసిన పరిషత్తువారే వానిని కూర్చుటకు నడుము గట్టనప్పుడు అంతలింతలవా రెవ్వరు పూనుకొనగలరు? పూనుకొని యెవ్వరు గట్టెక్కింపగలరు?

ఆ మాటలు కూర్పవలయునన్న పండితులు లాయా ప్రాంతములసంచారము చేయవలయును. అచ్చటచ్చటనున్న భాషాభిమానులను కోరి వారి సహాయమున ఆ ప్రాంతీయ పదములను సంగ్రహింపవలయును. సామాన్యులను, అడుగ ద్రొక్కబడిన జాతులను నిరసింపక వారి వాడుకలోని తెనుగుపదముల నేరి కూర్పవలయును. తాము సమకూర్చిన తెనుగుపదముల పట్టికలను ప్రకటించి అందు లేనిపదములు తెలుపవలయు నని దేశీయులను కోరవలయును. ఈపని చేయుటకైనను ఈకాలమున పెక్కు అవకాశములు గలవు. నేను చేయలేనిచో కేనాడును చేయలేరనుట స్పష్టము. ఇట్లు చేసియున్నచో అసలగు తెలుగు పలుకుబడులను, వానియర్థములను, వాని వింత ప్రయోగములను సేకరింప వీలయ్యేడిది. కాని పరిషత్తువారి కా ప్రమేయమే లేదు. భాషలోలేని సంస్కృతపదములను పుట్టింప పాటుబడినారుగాని ఉన్న తెనుగు పదములను సమకూర్ప పాటుపడలేకపోయినారు. ఔరా! ఏమియభిమానము!

చూడుడు కొన్నిమాటలు:

అబ్బగలు = ఇతరులు

అటె = ఎక్కువ

ఉదా: అట్లగడవియ్య మాటవచ్చును.

అమాంతము

ఉకము

ఉదా. ఉరు ; ఉకము

అస్తవప్రవేళ = మధ్యాహ్న సమయము

అరికలు = ప్రాతిచెప్పలు

అంకె వేయుట

ఉదా. ఎద్దు అంకె వేసినది.

ఉచ్చిళ్లు = కారము తినునప్పుడు చేయు 'ఉ'ష్ణనిశ్వాసములు

ఆయగట్టుట.

ఉదా: వాడు కడు పాయగట్టుకొని చేయుచున్నాడు.

ఇట్టివ్యస్తపదములే గాక సమస్తపదముల లోని అంగములను పెక్కులు వివరణమును వాంఛించుచున్నవి. సమగ్రనిఘంటువున కవి యన్నియు గ్రహణీయములే.

చూడుడు :

అది :— పంచాది, ఏనాది, ఉత్తరాది, దక్షిణాది, ఏడాది.

అరు :—అరు దొంప, అరుకాడు, అరుమూడి, అరువీటి, అరుగొలను, అరుకోలము, అరుంబాక, అరువల్లి, మొ.

ఏరు :— ఉదా: కోనేరు, కొల్లేరు, పాలేరు.

ఇందలి అరు, అది, ఏరు మున్నగువాని కర్థమేమి ? వీనికి మూల మేది ? వీనియర్థమెట్లెట్లు మారినది ? అయితానగరము, అయితవోలు, అయితము, అయితాపట్నము మొదలగు ఊళ్లపేర్లలో అయితా అనుశబ్దము కనబడుచున్నది. బాలచంద్రునితల్లి 'అయితాంబ'. ఈ అయితకు మూల మేది ? ఈ నామముతో దేని యొక్కటైన గలదా ? మొదలగు విషయములను నిర్ధారణపూర్వకముగా - ఔయి శ్రద్ధ - చెప్పకున్న పోనిందు; కొంతదూరమైన ప్రయత్నింప నక్కఱలేదా? ఇట్టివిచారణలో నెంతవఱకు పయనించినారు పరిష్కర్తవారు ? ఇట్టిపదముల చరిత్రము భాష కక్కఱలేదా ? వీని పుట్టుపూర్వోత్తరములు అవసరములే. అందువలన మన కెన్నియో గుట్టుమట్టులు ఎఱుకపడగలవు. మన మొక్కపారి సంపూర్ణ చరిత్రమును సమకూర్పలేకపోయిన కొంతదూరమువఱకైన ఆధారములు తెలిసికొని ప్రయత్నించినచో వానిని ప్రాతిపదికగా చేసికొని మఱికొందఱు ప్రయత్నములు చేయ వీలగును గాదా ? అట్టిసాధనసామగ్రిని కొంతవఱకైన ప్రోగుచేయవలదా ? కాని పరిష్కర్తవా రేమియు చేయక పెండ్లినడకలు సాగించినారు.

పోనిండు తాము సంపాదించిన పదములకైన మనభాషలో సందర్భానుసారముగా చెప్పవలసిన యర్థముల నన్నిటిని చెప్పినారా యన్న నదియు లేదు.

చూడుడు కొన్నిదృష్టాంతములు :

అయ్య — దీనిని శ్రీనాథుడు పురుషసామాన్యవాచకముగా తన శృంగారనైషధములో ప్రయోగించినాడు. "కొంద అయ్యలు కొనియాడనేరరు." (శృం. నై, ౧.)

వ్యవహారమునందును 'పిల్లను ఎవరో ఒకయ్యచేతిలో పెట్టి బరువు దింపుకొనవలెను' అని కనబడును కాని పరిష్కర్తవారీయర్థమును గ్రహింపలేదు.

అనుప్రాసము, ఆమ్రేడితము, అధ్యాహారము, ఇత్యాదిపదములను శ్రీనాథ కవిచంద్రుడు తనకావ్యములలో ప్రయోగించియున్నాడు.

ఉదా: "ముక్కంటి దరహాసమున
కనుప్రాసంబు......
నలువకుద్ధాంతంబున కనుభాష
త్రిదశేంద్రుకరటి కామ్రేడితంబు
పుండరీకారణ్యమునకు నధ్యాహారము"
(భీమ. ౧.)

"అధ్యాహారమోకాని యమృతపతికి
అన్వాదేశమోకాని యత్రినేత్రోద్భవునకు
ఆమ్రేడితమొకాని యద్రిజునకు"
(కాశీ, ౪.)

వీనికి లక్ష్యార్థములు చెప్పవలయునుగాని శాస్త్రపరిభాషతో నర్థములు పొసగవు. కాని నిఘంటుకర్త లాకోలికి పోలేదు.

అస్వయ్యము : గ్రాసమాత్రభిక్షము అను నర్థమున కాశీఖండమున బ్రయోగింపబడియున్నది. కాని పరిష్కర్తవారు దానిని చూడనేలేదు.

తెలుగు పురుషనామములలో కొన్నింటికి చివర 'అమ్మ' అనుశబ్దము గానబడుచున్నది. కృష్ణమ్మ, అంకమ్మ, నల్లమాచార్యులు, కృష్ణమాచార్యులు మొదలగువానిలో నిది స్త్రీలింగబోధక మేమియో కాదు. మఱి సీతారామాచార్యులుగారు చెప్పిన 'నామామ యోగమము' లందుమా ! అం దర్థము లేదు. దీనికి మూల మొకటిదైయుండును. ద్రావిడములో 'అమ్మ' యనుపుంలింగశబ్ద మొకటి గలదు. దీనికి స్త్రీలింగరూపమే 'అమ్మాళ్' అనునది. అదియే దీనికి ప్రకృతియనుట సముచితము. కాని పరిష్కర్తవా రీమూలపదము నుట్టంకింపనేలేదు. అతెనుగు పదములందలి చింతదనమును గమనించినట్లే లేదు.

పరిష్కర్తవారు ప్రకరణార్థమును గమనింపలేదనుటకు దృష్టాంతముగా మహాభారత పదములనే చాలు గయిదింటేరి, 'ఆంధ్రమహాభారత నిఘంటువు' సంగ్రహించినవాని నుండి యుదాహరింతును.

అంతర్గతము =మనస్సు

ఉదా : ఇట్లతని రూపాతిశయంబున
కోటువడి
చూచుచు నిజాంతర్గతంబున

ఆసు = ఆధారమును, ప్రాపును
(విరాట, ౧-౩౧౪.)

ఉదా: అధికతాపతప్తమైనది నాచిత్త
మొదర నతనితోడ నొకట ననికి
రొయన్నదోక్క మనకు నిందఱ
[కను నాతఁ

జీల మనరెనొక్క యిన్ని యేండ్లు
(అరణ్య, ౩—౨౯౦.)

ఇచటి 'యసు' ధాతువున కాశ్రయమను ననియే యర్థము చెప్పవలయును.

మూలము చూడుడు

శ్లో. "సర్వేషా మాశ్రయోఽస్మాకం,
రణేఽరీణాం ప్రమర్దితా"
(అరణ్య, ౧౭౧—౧౬.)

మూలములోని 'ఆశ్రయ' అనుమాటకే తెలుగుభారతమున 'అసు' ప్రయోగింపబడినది.

అసు = జీవించు

ఉదా: నేడు రణభూమియందు నర్జును
జొంపేఁ ద్రిగర్తులాండెం
గావలయు
(ద్రోణ, ౧—౨౨౦.)

ఈ అసుధాతువునకు 'జీవించు' అను నర్థము చెప్పుటయే సమంజసము. మూలము చూడుడు:

శ్లో. "అద్యా ప్యసస్య నర్జునా భూమి
రత్రిగర్తాఽథవా పునః"
(ద్రోణ, ౧౬—౧౭.)

అవరు = వెంబడించు

ఉదా: అతిరథసంఘమై నదరి యాతనిఁబట్టి
సుశర్మ జెల్వనార్చి
(విరాట, ౩—౨౦౧.)

ఈ 'యవరు'నకు వెంటాడి అనికాదా యర్థము? మూలము తిలకింపుడు.

శ్లో. "ప్రమథ్య తరసా చైవ
ప్రసహ్య మత్స్యకం
విరాట మోజసైవ మభ్యధావత"
(విరాట, ౩౩—౭.)

అవరు = పడు

ఉదా: "అట్లు వచ్చునాగడఁ గని యచటి
[యోధు
లలికి తమతమవీఁదన యవరు ననియుఁ
దలఁచి రొయిదిగిరి రారాజుఁ దలపరైరి"
(భీ, ౩—౫౮.)

ఈ 'యవరు'నకు పడు అని కాదా యర్థము చెప్పవలెను? ఇదిగో మూలము.


శ్లో. "విహాయ సర్వే తవ పుత్ర మగ్రం,
పాతం గజాయాః పరిహాతుకామాః"
(భీ, ౮౬—౩౬.)

మూలములోని 'పాత'మునకేగాదా తెనుగున 'అవరు' ప్రయోగింపబడినది?

ఇట్టి యర్థములను గమనింపకపోయినచో మనము కవిహృదయమును చక్కగా గ్రహింప శక్తుల మగుదుమా? అప్పుడు కవి పడినశ్రమ యంతయు వ్యర్థమేగదా! ఆతని పలుకులు 'మూగ చెవిటివారి ముచ్చట'లేగదాయగును?

ఈ లఘు విమర్శనమువలన పరిషత్తువారి బృహన్నిఘంటువులో నెన్ని యెంతగలదో పాఠకు లూహింపగలరు. వ్యాసవిస్తరభీతిచే నిమకొడవలసి వచ్చుచున్నది. స్థాలీపులాక ముగా నొక కొన్ని విషయములుమాత్రమె ఇందు చెప్పబడినవి.

ఇంతకును నిఘంటులోపములను నలుగురి చెవుల వేసి పరిషత్తువారిని పరిహాసపాత్రులను చేయుట నాయుద్దేశముగాదు. సమగ్రనిఘంటువు నాకాంక్షించువారు దాని స్వరూప మును స్థూలముగా నిర్ణయింపబూనుట సాహసముగాదు. అందుల కిప్పుడు బయలువెడలిన సంపుటములోని లోటుపాట్లను తెలిపి యవి దిద్దుట కవకాశము గల్పించుటయు సహింప రానిది కాదు. ఇది యంతయు భాషాభిమాన మునసే. పరిషత్కార్యనిర్వాహకులు ఈ లోపములు గమనించి రానున్న సంపుటములం దైన నిట్టిదోసములు కలుగకుండునట్లు జాగ రూకత వహించి, అయినయాలస్య మెటులైన నయినది కావున నింక కొంత యాలస్యమైనను సైరించి, నిఘంటువుమాత్రము సమగ్రముగా నుండునట్లు ప్రయత్నింప ప్రార్థితులు.



"ఏమి మగవాళ్లు!"

(ఏ కాం క ము)

పాకల రాజమన్నారు

పా త్ర లు

వేణుగోపాల్	...	
సోమసుసుందరం	...	వేణు పెదతండ్రి
సుందరమ్మ	...	సోమ॥ రెండవభార్య
కృష్ణమూర్తి	...	సోమ॥ తమ్ముడు
శంకరశాస్త్రి	...	సోమ॥ స్నేహితుడు
కనకాంగి	...	వేశ్య, వేణుభార్య
నిర్మల	...	సోమ॥ మొదటిభార్య కూతురు

కాలం — ప్రస్తుతం

రంగము : సోమసుందరంగారి ఇంట్లో.

[భోజనం చేసి తాంబూలం వేసుకుంటున్నారు సోమసుందరంగారు. వయసు సుమారు ౫౦, ప్రాత కాలంవాడే. బుర్రముక్కు, స్థూలకాయం, అయితే ఒడ్డూ పొడుగూ ఉండడంచేత అసహ్యంగా లేడు.

సుందరమ్మ సోమసుందరంగారి రెండవభార్య. మొదటి భార్య ఒక్క కూతుర్ని వదిలిపెట్టి గతించింది. సుందరమ్మకు ౩౫ కన్న ఏండ్లు ఎక్కువ ఉండవు. సన్నగా ఉండడం చాలించిందిగాని ఇంకా లావు కాలేదు. అందంగానే ఉంటుంది. ముస్తాబు క్రొత్తరకమే. గ్రామఫోను త్రిప్పుతూ నిలబడి వుంది.

ప్రక్కనే కృష్ణమూర్తి రికార్డులను అందిస్తూ నిలబడ్డాడు, సోమసుందరంగారి తమ్ముడు. ఒక్కపలచగా ఉంటాడు, వయసు ౨౫. ఖద్దరుపంచా, చొక్కా, క్రాఫు, కంటికద్దాలు.

సుందరమ్మ పాటకోశంగా ఉన్నప్పుడల్లా కృష్ణమూర్తివంకనే చూస్తూవుంటుంది. కృష్ణమూర్తిమాత్రం ఎప్పుడో తప్ప గోడమీది బొమ్మలు, పైకప్పు చూస్తుంటాడు....

నిర్మల (౧౦ సం॥) సోమసుందరంగారి మొదటిభార్యకూతురు గుమ్మందగ్గరకు వచ్చి పాట వింటూ నిలబడ్డది.]

సుందరమ్మ

(నిర్మలతో) వెళ్లు! వెళ్లి చదువుకో, పాట లేమిటి చిన్నపిల్లలికి?

నిర్మల

పాఠా లన్నీ చదివేశాను పిన్నీ.

సుందరమ్మ

అబద్ధం.

నిర్మల

లేదు. నిజంగా.

సుందరమ్మ

చూడండీ!

సోమసుందరం

చిన్నిమాటకు అలా ఎదురు మాట్లాడ్డం తప్పుకదూ ...ఈపాట విని వెళ్లిపో.

సుందరమ్మ

గారాబంకూతురు!

నిర్మల

(పాట ముగించకముందే వెళ్లిపోతుంది.)

సోమసుందరం

(పాట ముగిసింది.) అబ్బ! ఎంతసేపూ ఈహిందీ నాటకం పాటలేనా, చెవులు చిల్లులు పడిపోతూవున్నవి.

సుందరమ్మ

అయ్యో! చండీదాసులో పాటలండి. సైగల్ వాళ్లూ పాడినవి.

సోమసుందరం

ఏడిచిన ట్లున్నాయి. రాగమా, తాళమా,—ఏదోగోల. ఒక్కత్యాగరాజుకీర్తనలో వుండే సంగీతం వుందీ వీటినన్నీ కలిపినా?

సుందరమ్మ

అవి వేరు, ఇవి వేరు. ఫిల్ముల్లో త్యాగరాజుకీర్తనలు పాడితే ఏమీ రక్తికట్టవు. అందుచేతే మనతెలుగు ఫిల్ముల్లోకూడా బంగాలీ, మరాఠీ మెట్లే... ఏదీ కృష్ణా! మొన్న మనం వెళ్లిన "చంద్రహాస"లో కనకాంగి పాడింది.

సోమసుందరం

చాలు చాలు. ఇవ్వేళటికి చాలు.

కృష్ణమూర్తి

ఈ కనకాంగినే మనవేణు పెళ్లాడింది.

సోమసుందరం

ఎవత్తో ఒక భోగం ముండ, కనకాంగో - రత్నాంగో — చిత్రాంగో, ఎవరైతే నేమి?

సుందరమ్మ

ఇక మనతో కలిసివుండడుకదా, తనభాగం తన కిమ్మని అడిగాడండీ వేణు?

సోమసుందరం

లేదులే. కాని, అడక్కుండా ఊరుకుంటాడా? చేతులో గవ్వలు తగ్గగానే పార్టీషనుదావా బయలుదేరుతుంది.

కృష్ణమూర్తి

అతడూ వకీలేగా.

సోమసుందరం

అయితే మాత్రం భయపడతానా?

సుందరమ్మ

ఏమండీ? ఈవివాహం చెల్లుతుందండీ మనధర్మశాస్త్రాలప్రకారం?..

సోమసుందరం

మనధర్మశాస్త్రాలు మట్టిలోకలిసిపోయినవి. ఇప్పుడు మనకు చాకళ్లూ మంగళ్లూకూడా శాస్త్రాలు నిర్మిస్తూ వున్నారు.... శాసనసభల్లో.

కృష్ణమూర్తి

చట్టప్రకారం ఈవివాహం చెల్లుతుంది, వదినగారూ!

సోమసుందరం

ఏమిచట్టా లున్నానలే. అగ్నిసాక్షిగా, ధర్మసమ్మతంగా శాస్త్రానుసారంగా చేసుకున్నదాన్ని తప్ప ఇంకోదాన్ని భార్య అనడానికి నేను ఒప్పుకోను. సానిదానికి బొట్టుకడితే సతి అవుతుందా? కుక్కకూ కడతారు బొట్టు మ్యునిసిపాలిటీవారు.

సుందరమ్మ

మంచిసామ్యం చెప్పారు. మీ వేణుకు చెప్పండి వస్తే.

(వీధితలుపు తట్టిన చప్పుడు.)

కృష్ణా! చూడు ఎవరో.

కృష్ణమూర్తి

(నవ్వుచు) వేణు!

(అని వెళ్లును.)

కృష్ణమూర్తి

(మళ్లీ ప్రవేశిస్తాడు చేతిలో కాగితంతో.)

వినండి. వినండి.

సోమసుందరం

ఏమిటి?

కృష్ణమూర్తి

టెలిగ్రాము, వేణుదగ్గిరనుంచి. నేటి ఎక్స్‌ప్రెస్సులో వస్తున్నాడు — భార్యాసమేతంగా.

సోమసుందరం

ఆఁ!

సుందరమ్మ

నిజంగా?

కృష్ణమూర్తి

అంటే ఈపాటికే వచ్చివుండాలే. టెలిగ్రాము ఆలస్యమైంది చేరడానికి.

సుందరమ్మ

ఏమి చేస్తారండి?

సోమసుందరం

ఏమి చెయ్యడం. ఈ యింట్లో మాత్రం కాపరం చెయ్య నివ్వను. వాడివాటా వాడిమొఖాన కొట్టడానికి సిద్ధంగా వున్నాను.

సుందరమ్మ

అయితే కడప తొక్కవస్తే వాళ్లని వెళ్లగొడతామా?

సోమసుందరం

నీ కెందుకు? నాపూచీ అది.

(మళ్లీ వీధిలో ధ్వని.)

సుందరమ్మ

వారే.

(సైకిలు, కిల సవ్వడవుతుంది. కృష్ణమూర్తి నిష్క్రమణ.)

[తెరలో మాటలు —

'హలో! కృష్ణా! ఇది నావైఫ్!' 'నమస్కారం'- 'పాపాన్ని ఈగదిలోనే ఉంచేయి!' 'ఏ సూరీ!—' 'హవ్ ఈజ్ ఎవ్విరిబడీ?']

[ప్రవేశం. కృష్ణమూర్తితో వేణుగోపాల్, భార్య కనకాంగి ప్రవేశంగా. వేణుగోపాల్ సోమసుందరంగారి అన్నకుమారుడు. వయస్సు 30. వేషం, భాష, అంతా నవీనపంథా - తెలివికన్నా ఉత్సాహం ఎక్కువ. న్యాయవాది.

కనకాంగి పుట్టింది వేశ్యకులంలో. అవలంబించిన మొదటివృత్తి కులవృత్తియే గత్యంతరం లేక. సంగీతజ్ఞానం, సౌందర్యం, వాక్చక్యం ఉండడంచేత కీర్తి గడించింది. ఆకీర్తి ఫిల్ముకంపెనీ వాళ్లని ఆకర్షించింది. నటి అయింది. ఆకీడంలోనే మొదటివృత్తి వదిలేసింది క్రొత్తహోక్కు రాగానే పాతహోక్కువలె... ధనం, కీర్తి, కావలిసినంత లభించినా గౌరవం, సంప్రదాయం అంటే అభిమానం. వివాహం అంటే గొప్ప మర్యాద...వయస్సు దాదాపు 30 ఉన్నా అలాగే వుంటుంది.]

వేణు

బాబయ్యగారు! నమస్కారం. పిన్నీ, ఆనవాలు పట్టినావా...మీ కోడల్ని అందరికీ పరిచయం చెయ్యవలెనని పిల్చుకొని వచ్చాను.

కనకాంగి

నమస్కారం!

సుందరమ్మ

కూర్చోండి!

కృష్ణమూర్తి

బాగా వుంది వదినెగారు! కోడలికి మర్యాద.

వేణు

ఏమి బాబయ్యా! నిరుడు చూచినప్పటికీ ఇప్పటికీ చాలా వయసు మీరినట్లు కనబడుతున్నారు ... ఒంట్లో కులాసాగా వున్నదా?

సోమసుందరం

ఆహా! నా కేమీ లేదు- రోం పైనా పట్టలేదు. నీవింకా అలిసిపోయి నట్లున్నావు.

వేణు

అది ప్రయాణంచేత ... పిన్నీ! కోడల్ని లోపలికి పిల్చుకవెళ్లి నీళ్లు గీళ్లు ఇయ్యరాదూ?

సుందరమ్మ

ఇలా! రా.

(దారి తీస్తుంది.)

కనకాంగి

(వెంబడ లేచి)

అలాగేనండి...

(సుందరమ్మతో లోపలికి వెళ్లను, కృష్ణమూర్తి రెప్పవాల్చక మాది ఆనందిస్తున్నాడు ఆమరుకు, ఆచైతన్యం.)

సోమసుందరం

అబ్బాయి! ఏమి టీ ఆకస్మిక ఆగమనం?

వేణు

(నవ్వుతూ) ఆశ్చర్యంకదూ. అవును. మేము నిన్నటివరకూ అనుకోనే లేదు. ఆదివారం సెలవురోజే గదా, మిమ్మల్ని అందర్నీ ఒకసారి కలుసుకొని రావచ్చునని కనకాంగి చెప్పితే సరే నన్నాను. (మెల్లగా) కనకాంగికి మీరందరంటే చాలా గౌరవం, భక్తి. దానికి కొంచెమైనా అహంభావం, బడాయి లేదు...

సోమసుందరం

అయితే మళ్లీ......

వేణు

వెళ్లడమా? రాత్రికో, రేపో.

సోమసుందరం

అలాగా...కృష్ణమూర్తితో కబుర్లు చెప్పకుంటూ వుండు. నేను అలా బజారు వెళ్లి వచ్చేస్తాను. .

(వెళ్లును.)

వేణు

ఏమి, కృష్ణా! ఏమిటివిశేషాలు?

కృష్ణమూర్తి

సరే. కూపస్థమండూకంలాగ వున్న నేనా నీకు విశేషాలు చెప్పేవాణ్ణి.

వేణు

ఒప్పకోను, పట్టణంవిశేషాలు వేరు, పల్లెటూరు విశేషాలు వేరు... పోనీ, వివాహం ఎప్పుడు?

కృష్ణమూర్తి

విఘ్నేశ్వరునికి జరిగినమర్నాడు.

వేణు

నేనూ అలాగే అనేవాణ్ణి.

కృష్ణమూర్తి

అందరికీ దారిలో బంగారం దొరుకుతుందా?

వేణు

అంటే?

(ప్రవేశం సుందరమ్మ: కనకాంగి)

కనకాంగి

(కృష్ణమూర్తి మాటలు విన్నది.)

నన్ను దెప్పిపొడుస్తున్నారండీ ... నాలో లేకపోయినా నాపేరులో బంగారం వున్నదని.

వేణు

(నవ్వుచు) అదా! కనకాంగి వనా?

కృష్ణమూర్తి

(కనకాంగితో) ఏమండోయి! నామీద అన్యాయంగా అపనింద మోపుతున్నారు. తమరు సార్థక నామధేయులు, యథార్థం చెప్పు తున్నాను.

సుందరమ్మ

వేణూ! నీవు కాఫీగన పుచ్చు కోవూ ?

వేణు

ఎస్! కాఫీ అంటే జ్ఞాపకం వచ్చింది. నా ఓల్డు ఫ్రెండ్ రామ రావును కలుసుకొని వాడితో రమ ణమ్మగారి కాఫీహోటలు దర్శించి రావాలి. తప్పదు కనకం! వెళ్ళనా?

కనకాంగి

అయ్యో! నా ఆజ్ఞమీదనే నడుచుకొంటున్నారు గాబోలు — మీవాడిదగ్గర అగుడుచెయ్యడానికి నన్ను — అంతే...

వేణు

ఆల్ రైట్; పార్డన్ మి...గుడ్ బై.

(వెళ్లును.)

(కొంతవరకు ఎవ్వరూ మాట్లాడరు. కృష్ణమూర్తి కనకాంగిని కండ్లతో తినేస్తున్నాడు. సుందరమ్మ కృష్ణమూర్తివంక కోపంగా చూస్తున్నది.)

కనకాంగి

ఓహో! గ్రామఫోను! సంగీత మంటే అందరికీ ఇష్టమేనా?

కృష్ణమూర్తి

నాకు మరీన్నీ ... మీపాటంటే చాలా ఇష్టం ...

కనకాంగి

నాపాటా! టాకీల్లోవేనా? అన్నీ సెకండు హ్యాండు హిందీతర్జుమా లేగా?

కృష్ణమూర్తి

అయితేమాత్రం మీకంఠం! అది ఫస్టుహ్యాండు కాదూ?

కనకాంగి

నాకంఠం మీరే మెచ్చుకోవాలి.

కృషమూర్తి

నే నొక్కడినేనా ... ఎందరో - వేలకు - పదివేలకు మించి ...

సుందరమ్మ

మీది ఏవూరండీ?

కనకాంగి

ఒకటి గాదు. పుట్టింది ఏలూరు- పెరిగింది కాకినాడ.— నాటకాలు, ఫిల్ముల కోసరం ఏవూరు పడితే ఆవూరు—బొంబాయి, కలకత్తాతో సహా.

కృష్ణమూర్తి

మాకు పుట్టడం, పెరగడం, చావడం — అన్నీ ఒక్కవూరిలో నే లెండి.

కనకాంగి

శాంతిజీవులు.

కృష్ణమూర్తి

ఆఁ- జీవచ్ఛవాలం...

సుందరమ్మ

ఒంటరిగానే వెళ్లేవారా ఇన్ని చోట్లకీ?...

కనకాంగి

అంటే?

సుందరమ్మ

మా వేణుని పెళ్లాడకపూర్వం?

కృష్ణమూర్తి

ఏమిప్రశ్న అది వదినగారు?

కనకాంగి

జవాబు చెప్పుతున్నా ... పది మందిలో ఒంటరిగానే...

సుందరమ్మ

సమస్య.

కనకాంగి

పరమసత్యం...

కృష్ణమూర్తి

బలే! ఎంతభావం చల్లేశారు.

సుందరమ్మ

(కోపంగా) ఏమిటో! నా కేమీ అర్థం కాలేదు. మొద్దుముండను.... మీరు మాట్లాడుకోండి, నే ఇంట్లో పనులు చూచుకొంటాను.

(రంయ్యిమని వెళ్లిపోతుంది.)

(కృష్ణమూర్తి కనకాంగివంక చూస్తాడు. కనకాంగి ఫక్కుమని నవ్వుతుంది. కృష్ణమూర్తి కూడా నవ్వుతాడు -పకపకా. ...)

కనకాంగి

కోపం వచ్చింది మీావదినెగారికి.

కృష్ణమూర్తి

ఎందుకు?

కనకాంగి

మీాకే తెలియాలి.

కృష్ణమూర్తి

పోనివ్వండి...ఒక పాట పాడరూ?

కనకాంగి

అమ్మహ్హో! ఇక్కడ పాడడమే?

కృష్ణమూర్తి

ఏమీా? అరణ్యమా?

కనకాంగి

అరణ్యంలో చక్కగా పాడుకో వచ్చును. దుష్టమృగాలుకూడా పాడుతూవుంటే ఏమీా చెయ్యవట.

కృష్ణమూర్తి

అయితే ఈయిల్లు అరణ్యంకంటే చెడ్డదన్న్నీ, సింహశార్దూలాల కన్న నేను దుష్టుణ్ణీ అనిన్నీ మీా అభిప్రాయం!

కనకాంగి

అంతంత ఊహాలు చేస్తే నేను బ్రతకలేనండోయి ... పోనీ ... మెల్లగా పాడతాను.

(హిందీపాట పాడుతుంది.)

కృష్ణమూర్తి

(పరవశుడైపోతున్నాడు. ఆ సన్నని స్వరం మరింత తల త్రిప్పేస్తూవుంది. పాడేటప్పుడు కొంచెంగా ఎత్తిన మెడ, విప్పినకండ్లు అదురుతూవున్న నాసికాపుటాలు మోహ సముద్రంలో ముంచేస్తున్నాయి.)

హోయి! హోయి! ఏమి ఆనందం!

(అకస్మాత్తుగా తెలిసిమో తెలియకనో కనకాంగిచెయ్యి పట్టుకుంటాడు.)

కనకాంగి

(పాట ఆపి) ఆగండి! ఏమి టిది? ... మరిచిపోతున్నారు.

(చెయ్యి లాగుకొ పోతుంది)

కృష్ణమూర్తి

(పిచ్చిగా) వదలను. నేను వదలను... బంగారం చేతికి దొరికితే వదుల్తానా?

(ప్రవేశం వేణు.)

వేణు

హాలో!

(చూచి ఆగిపోతాడు.)

కృష్ణమూర్తి

(కనకాంగిచెయ్యి వదిలివేసి లేచి, వేణు వంక చూడకుండా)

చాలా థ్యాంక్సు! పాట అద్భుతంగా వుంది.

(అని నిష్క్రమిస్తాడు.)

కనకాంగి

(కృష్ణమూర్తి వెళ్లగానే గొల్లుమని నవ్వి)

రండి. రండి. చాలాసంగతులు చెప్పాలి, రండి.

వేణు

(నవ్వక, ఉత్సాహం చూపించడు.)

కనకాంగి

మీాయింట్లో ముచ్చట్లు చెప్తా, రండి. కూర్చోండి.

వేణు

(కూర్చుని) ఇంతలోనే విశేషాలా?

కనకాంగి

కావలసినన్ని...అయితే తర్కించకుండా వినాలి... మొదటివిశేషం మీాపిన్నిగారికి మరిది మీాదే మనస్సంతా.

వేణు

(ఉలికిపడతాడు.)

కనకాంగి

సందేహం లేదు. ఆవిడ అతన్ని కళ్లతో చూడ్డంలేదు; తినేస్తూవుంది. పాపం ఆ అబ్బాయి గ్రహించినట్లు లేదు; లేదా గ్రహించి మింగా లేక కక్కా లేక సందిగ్ధావస్థలో బాధ పడుతూవున్నాడు. రెండో విశేషం. నేను వచ్చినప్పటినుంచీ మీాకృష్ణమూర్తికి నామీాదే కళ్లు. మంచి యౌవనం. బ్రహ్మచారి. సంగీత సాహిత్యాలంటే అభిరుచి. ఈసంగతి అప్పుడే కనిపెట్టింది మీాపిన్ని... అల్లాంటిసంగతులు మా ఆడవాళ్లకు సులభంగా తెలుస్తవిలెండి...

వేణు

తరువాత?

కనకాంగి

ముగ్గురమూా కూర్చుని రెండు నిమిషాలు మాట్లాడేసరికి మీాపిన్ని కోపంచేసుకొని రివ్వుమని తారాజువ్వలాగ లేచి వెళ్లిపోయింది. ఇద్దరమే ఉండిపోయాము. పాడమని బ్రతిమాలాడు. పాడుతూవుంటే హఠాత్తుగా చెయ్యిపట్టుకున్నాడు పిచ్చివాడు... నిజంగా అంత మతిపోయి ప్రవర్తిస్తాడనుకోలేదు...ఇంతలో మీారువచ్చారు ద్రౌపదీమానసంరక్షణంకోసం వేణుగోపాలమూర్తివలె.

వేణు

తల తిరిగిపోతూవుంది...రాత్రికే తప్పక వెళ్లిపోవాలి...

(లోపలికి వెళ్తాడు.)

కనకాంగి

(ఒంటరిగా వుంది. కూనిరాగం తీస్తూ. ప్రవేశం మెల్లమెల్లగా నిర్మల.)

కనకాంగి

రామ్మా! రా. ఎవరమ్మాయివి?

నిర్మల

పంతులుగారి అమ్మాయిని.

కనకాంగి

అమ్మగారు ఏమి చేస్తున్నారు?

నిర్మల

(పలకదు.)

కనకాంగి

నాతో మాట్లాడ వద్దన్నారా?

నిర్మల

(ఏడుస్తూ) మా అమ్మ లేదు. చచ్చిపోయింది.

కనకాంగి

(కరిగిపోయి) నాతల్లి నిగదూ. ఏడవవద్దు. రా.

(అని చేరదీసి ప్రక్కన కూర్చోపెట్టుకుంది.)

నిర్మల

పిన్ని చూస్తే తిడుతుంది.

కనకాంగి

నే నున్నానుగా భయం లేదు చదువుకుంటున్నావా?

నిర్మల

ఓ...మాబళ్లో పాటకూడా నేర్పుతారు. నాకు పాటంటే ఇష్టం...

కనకాంగి

నే పాడనా?

నిర్మల

(సంతోషంతో తల వూపుతుంది.)

కనకాంగి

('చక్కని రాజమార్గము' అనే కీర్తన పాడుతూ వుంటుంది.

ప్రవేశం ఇవతనుండి సోమసుందరం గారు పాటపారవశ్యం అనుభవిస్తూ.)

సోమసుందరం

(పాట ఆగగానే) చాలా బాగా పాడతావు. అందులో కీర్తన, బంగారంలాంటి కీర్తన.

(నిర్మల జారిపోతుంది.)

కనకాంగి

(లేచి సగౌరవంగా) కూర్చోండి. మామగారికి వెధవ హిందూస్తానీ మట్లకన్నా మన పూర్వపుకీర్తనల పైనే అభిమానంలా వుంది.

సోమసుందరం

ఆఁ. బాగా చెప్పావు. వెధవ హిందూస్తానీమట్లు...

కనకాంగి

నా కసలు మన సంగీతం అంటేనే ఇష్టం. చిన్నప్పుడు కొంచెం నేర్చుకున్నాను కృతులు, పదాలు, జావళీలు.

సోమసుందరం

జావళీలుకూడా వచ్చునా?

కనకాంగి

ఏవో కొన్ని.—పాడనా?

సోమసుందరం

మెల్లగా పాడు. మెల్లగా, మృదువుగా పాడితే జావళీలు సుఖంగా ఉంటవి.

కనకాంగి

అబ్బో! మామగారు రసికులు.

(జావళీ పాడుతుంది.)

సోమసుందరం

వహవా! చిన్నప్పుడు చదువుకున్న మనుచరిత్ర జ్ఞాపకం వచ్చింది నీకంఠం వింటే.

(కొంచెం రాగయుక్తంగా)

"రహిపుట్ట జంత్రగాత్రముల రాల్ కరగింతు, విమలగాంధర్వంబు విద్య మాకు..."

కనకాంగి

(చప్పట్లు తట్టుతూ, సంగీతం సాహిత్యం అన్నిట్లో ప్రవేశంవుంది మామగారికి.

సోమసుందరం

(ఒళ్లు తెలియనంతలేదు, ఉక్కి కనకాంగి దగ్గరకు లాక్కుంటాడు.)

ఏదీ! ఇంకోపదం ఒకటి!

కనకాంగి

(పాడుతూంటుంది.)

సోమసుందరం

(కనకాంగి పాడుతూవుంటే తాళం వేస్తుంటాడు. తప్పిపోయి ఉద్రేకంతో ఒక దరువు కనకాంగి తొడమీద వేస్తాడు.)

కనకాంగి

(దప్పుమని పాట ఆపి లేచి నిలబడుతుంది.)

శ్రుతి మారిపోతూంది.

సోమసుందరం

(కంగారుతో లేచి, తడబడుతూవుంటే వీధితలుపు తట్టిన చప్పుడు వినబడుతుంది).

వస్తున్నా: వస్తున్నా.

(అని త్వరగా వెళ్లి శంకరశాస్త్రితో ప్రవేశిస్తాడు)

(శంకరశాస్త్రి సోమసుందరంగారి ఆప్త వర్గంలోవాడు. సుమారవి ఏకవయస్కులే ఇద్దరు. కలిశారు.)

శంకరశాస్త్రి

ఎవరది? కనకమా ?...కనకమే!

కనకాంగి

శాస్త్రిగారు !

సోమసుందరం

(ఇక నిక్కు దుంపపూజ అనుకొని)

కూర్చో, కూర్చో. ఇప్పుడే వస్తా. (వెళ్తాడు.)

శంకరశాస్త్రి

నిజంగా ఇవి నాకళ్లే నా?... నేను మేలుకున్నానా ...ఎన్నాళ్లె కెన్నాళ్లకు.

కనకాంగి

అంత ఆపేక్ష మరి.

శంకరశాస్త్రి

(కూర్చుని) నే నేమిచెయ్యను ? అందరానిపండు వైపోయావు ... అన్నట్లు ఇక్కడి కెలా వచ్చావు, ఆశ్చర్యంగా వుంది.

కనకాంగి

ఇంకా ఆశ్చర్యం ... నే నెవ్వరి ననుకున్నారు ? ... సోమసుందరం గారి కోడల్ని.

శంకరశాస్త్రి

(పకపక నవ్వుచు) తరవాత ?

కనకాంగి

మీరు నమ్మటం లేదు. ఒట్టు.

శంకరశాస్త్రి

అంటే వేణు పెళ్లాడాడా నిన్ను?

కనకాంగి

ఊఁ.

శంకరశాస్త్రి

ఎలాగ ? చెల్లుతుందా ?

కనకాంగి

ఓః చట్టం వుందట.

శంకరశాస్త్రి

ఓసి. ఎంతపని చేశావు ! సోమసుందరంగారి వంశం అంటే అంత ఛాందసులని ప్రతీతి ... దిగ్విజయమే నీది...ముసలివాడు ఒప్పుకున్నాడా?

కనకాంగి

వివాహం అయ్యాక తెలిసింది వారికి. నన్ను చూచింది నేడు.

శంకర

మండిపడ్డాడా?

కనకాంగి

లేదు. వచ్చినప్పుడు చల్లగా పైకి వెళ్లిపోయారు. మళ్లీ వచ్చాక ఎవ్వరూ లేకపోతే నాదగ్గర వచ్చి కూర్చున్నారు. పాడమన్నారు. పాట మెచ్చుకున్నారు.

శంకర

ఆఁ ఆఁ...

కనకాంగి

(నవ్వుతూ) పాటపారవశ్యంలో గాబోలు పొరబాటున తాళం నాతొడపైన వెయ్యడం మొదలు పెట్టారు.

శంకరశాస్త్రి

(విరగబడి నవ్వుచు) ఓరి ముసలి నక్కా !

కనకాంగి

(నవ్వుచు) పాపం! ఖంగారుపడి పోయారు నేను అదలించేటప్పటికి.

శంకరశాస్త్రి

ఎంత అవస్థ !

(ఇద్దరు కలసి నవ్వుతూవుంటే ప్రవేశం వేణుగోపాల్.)

వేణు

(కఠినంగా) కనకం! ఏమిటది!.. శాస్త్రులుగారు! నమస్కారం!

శంకరశాస్త్రి

చాలాకాల మైందికదూ, వేణు! విన్నాను. కనకం చెప్పింది. అదృష్ట వంతుడవు. కనకం మంచి పిల్ల.

వేణు

(ఈప్రసంగం నచ్చడం లేదు.)

కనకాంగి

శాస్త్రులుగారు నన్ను చిన్నప్పటినుంచీ ఎరుగుదురండి.

వేణు

ఓహో !

(సోమసుందరంగారు ప్రవేశించి)

సోమసుందరం

శంకరం ! రావోయి !...

(అని వీధికి దారితీస్తాడు.)

శంకరశాస్త్రి

కనకం ! సెలవు. కొన్నిరోజు లుంటారా ?

వేణు

లేదు. రాత్రికే ప్రయాణం.

శంకరశాస్త్రి

అయితే సెలవు.

(సోమ, శంకర, నిష్క్రమణ.)

కనకాంగి

ఎందుకండీ అంత కోపంగా వున్నారు ?

వేణు

వైఖరి బాగా వుంది. వచ్చి రోజన్నా కాలేదు. కృష్ణమూర్తితో

సరసం, ఎవడో కోన్ కిస్కా శాస్త్రి లతో నవ్వులాటాలు, పిన్నితో దెబ్బ లాట...

కనకాంగి

అవును. అన్నీ నాతప్పేగదూ? ముసలివాణ్ణి కట్టుకొని మరిదిమీద మీపిన్ని మనులుకోవడం నా తప్పే. పిచ్చి బ్రహ్మచారి అందమైన పిల్ల కనబడగానే అవకతవకగా ప్రవర్తిం చడం నాతప్పే. మరిది నామీద కన్ను వేశాడని అవిడ ఉడికిలితే నాదే తప్పు ... ౬౦ ఏండ్ల ముసలివాడు ధర్మశాస్త్రాలు తలక్రిందుగా చదివే మీ బాబయ్య ఒంటరిగా చూచి వద్దచేరి, వావీ వరసా లేకుండా, నాతొడమీద చెయ్యి వేస్తె నాదే తప్పు. ఎప్పుడో కాకినాడలో మా యింటి ప్రక్కనున్న శాస్త్రిలతో ఆగొడవ చెప్పుకొని నవ్వితే అదీ నాతప్పే...

వేణు

ఆఁ ఆఁ ... అంతేపని చేశాడా బాబయ్య...తనంత...నీవు ప్రోత్సా హం చెయ్యకుండా... కృష్ణమూర్తి మాత్రం...నీవే వాళ్లని బుట్టలో వెయ్యడానికి ప్రయత్నించివుంటావు.

కనకాంగి

రామ రామ!

వేణు

చాల్చాలు. అసహ్యం. వెనకటి బుద్ధి ఎక్కడ పోతుంది?

కనకాంగి

(లేచి దీనంగా) అలా అనకండి. నన్ను చంపేస్తున్నారు...

వేణు

నిన్ను పదినిమిషాలు వదిలి వెళ్ల డానికి జంకుగా వుంది. ఏమైనా చేస్తావు...అవును. నీలాంటిదాన్ని పెళ్లిచేసుకోవడమే పొరపాటు.

కనకాంగి

ఆఁ.

వేణు

అప్పుడే ఇద్దర్ని చెడగొట్టినావు.

కనకాంగి

నేనా? వెర్రికుక్కల్లాగ వాళ్లు మైనబడితే...

వేణు

ఛప్. నోరు ముయ్యి.

కనకాంగి

(దుఃఖం కోపం ఆపుకుంటూ) ఎందు కంతమాట?

వేణు

వెళ్లిపోవాలి ఈరాత్రికే.

కనకాంగి

సరే.

వేణు

(లోపలికి వెళ్లిపోవును.)

కనకాంగి

(కండ్లనీళ్లు తుడుచుకొని, నిరసనభావం తో పెదవి విరిచి, మంగళసూత్రం చేతితో తెంపి పారవేసి)

ఛీఛీ! ఏమి మగవాళ్లు...

(వీధి సమ్ముంవైపు వెళ్లుతుంది.)



తమిళభాషా ప్రాచీనత

చిలుకూరి నారాయణరావు

భాష అనేది అనాది. పశుపక్ష్యాదులకు కూడా వాటి జీవితావసరములకు కావలసిన భాష ఉండనే ఉంటుంది. దానిని గురించి ఎవ్వరున్నూ పరిశోధన చేయలేరు. మనుష్యునికి మాత్రం మాట్లాడేజంతువు అని పేరు పెట్టినారు. ఈ మనుష్యులు దేశభేదమునుబట్టి, కాలభేదమునుబట్టి, యితర అవస్థాభేదములనుబట్టి వేర్వేరు సంఘములుగా నివసించి, భాషావిషయమై ప్రత్యేక సంకేతములను ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారు. ఆయా తెగల భాషలన్నీ మొదట ఏకభాషగా ఉండి ప్రత్యేక భాషలుగా చీలిపోయినవో, లేదా ప్రత్యేకభాషలుగా ప్రత్యేక స్థలములలో ఉద్భవించి, ఆ యా జాతుల పరస్పర సమ్మేళనమువలన విశాలమైన భాషలుగా పరిణమించినవో చెప్పడానికి వీలులేదు.

ప్రపంచములోని భాషల నన్నిటిని వర్గీకరించి వాటివాటి లక్షణసామ్యమువల్ల శాస్త్రజ్ఞులు వాటిని వేర్వేరు కుటుంబములుగా విడదీసినారు. ఆకుటుంబములలో ఇండో-యూరోపియనుకుటుంబము చాలా విస్తారమైనది. అది ఆసియా, యూరోపాఖండములలోని అనేక భాషలకు సామాన్యమైన కుటుంబముగా ఉన్నది. ఆ ఇండో - యూరోపియను భాషలలో వైదికభాష, సంస్కృతభాష, ప్రాకృతభాషలు అనేవి చేరియున్నవి. భారతవర్షములోనున్న భాషల కన్నిటికిన్నీ ఇవి మూలములని ఆయా భాషల వ్యాకరణములను వ్రాసినవారు తెలిపి ఉన్నారు. కాని కాల్డువెల్లు అనే పాశ్చాత్యపండితుడు దక్షిణ ఇండియాలోని ద్రావిడభాషలకును, ఉత్తర హిందూస్థానములోని ఆర్యభాషలకున్నూ ఎట్టి సంబంధమున్నూ లేదనిన్నీ, ద్రావిడభాషలు మధ్యఆసియాలో ఉండిన, ఇండో-యూరోపియను భాషలకు సంబంధించనిన్నీ, సిథియను భాషలతో పోలిక గలిగి ఉన్నవనిన్నీ, సిద్ధాంతము చేసినారు. అసలు సిథియనుభాషా కుటుంబమను పేరే తగినదికాదనిన్నీ, సిథియనుభాషలని చెప్పబడేవాటిలోనే పరస్పర సంబంధము కానరాకున్నదనిన్నీ, సిథియను భాషలని చెప్పబడేవాటిలో కొన్ని ఇండో-యూరోపియను భాషాకుటుంబమునకు చెందినవనిన్నీ, సిథియను భాషలకున్నూ ద్రావిడ భాషలకున్నూ గల కాల్డువెల్లు చూపిన పోలికలు సరియైన పోలికలు కావనిన్నీ నిర్ణయిస్తూ గ్రియరుసను మొదలైన పాశ్చాత్యపండితులు ద్రావిడభాషలను ప్రత్యేక కుటుంబముగా ఏర్పాటు చేసినారు. సంస్కృత ప్రాకృతములకును ద్రావిడభాషలకునుగల సంబంధమును గురించి వారెట్టి పరిశోధనమూ చేయలేదు. హిందూదేశ చరిత్రమునుబట్టి ఆలోచిస్తే ద్రావిడులను అనార్యజాతులుగా పరిగణించడానికి కారణములు కనబడవు. హిందూదేశములో అనార్యజాతులు లేకపోలేదు. కాని జాతులకున్నూ, భాషలకున్నూ విడతెగని సంబంధము ఉంటుందని చెప్పవీలులేదు. బలవంతులు, నాగరికులు ఐన జాతులవారి భాషలను, అంతకంటె తక్కువ నాగరికత కలవారు అవలంబిస్తారని చెప్పడానికి ప్రపంచ చరిత్రనుండి అనేకములైన ఉదాహరణములను చూపవచ్చును. ద్రావిడభాషల తత్త్వమునుబట్టిన్నీ, దక్షిణ హిందూదేశపు చరిత్రమునుబట్టిన్నీ, లక్షణగ్రంథములను వ్రాసిన పండితుల అభిప్రాయములనుబట్టిన్నీ ఆలోచిస్తే, ద్రావిడభాష ఆర్యకుటుంబములో చేరినవే అనిన్నీ, అవి ఒకరీతి ప్రాకృతభాషావిశేషము లనిన్నీ నేను రచించిన ఆంధ్రభాషాచరిత్రములో నిరూపించడానికి ప్రయత్నించినాను.

హిందూదేశములోని అనేక భాషలలో వాఙ్మయము లేదు. ఉత్తర హిందూస్థాన భాషల వాఙ్మయము చాల నవీనమైనది. ద్రావిడభాషావాఙ్మయము అంతకంటె కొన్ని శతాబ్దములకు పూర్వమునుంచీ ఉన్నట్లు చరిత్ర తెలుపుతున్నది.

ద్రావిడభాషావాఙ్మయములో అతి ప్రాచీనమైనది తమిళ మనిన్నీ తరువాత కన్నడ వాఙ్మయమూ, పిమ్మట తెలుగువాఙ్మయమూ, ఆ తర్వాత మలయాళవాఙ్మయమూ ప్రాచీనము లనిన్నీ ఇప్పుడు మనకు లభ్యములైన గ్రంథజాలమునుబట్టి చరిత్రకారులు నిర్ణయించినారు. ఇది స్థూలముగా సత్యముగానే కనిపిస్తున్నది. ఈప్రాచీనత విషయమున తమిళ భాషకును తక్కిన ద్రావిడభాషలకును వేయిసంవత్సరములకు తక్కువకాని అంతరమును తమిళభాషాప్రియులు నిర్ధారణచేస్తున్నారు. తమిళభాష తమిళవిద్వాంసులు చెప్పినంత ప్రాచీనమైనది కాదనిన్నీ, ప్రధాన ద్రావిడభాషలలో వాఙ్మయ మించుమించు ఏకకాలమునందే బయలుదేరిన దనిన్నీ, చెప్పడానికి తగిన ఆధారము లున్నవి.

తమిళభాష అతిప్రాచీనమైనదని చెప్పడానికి ముఖ్యాధారము దానిలో "సంగం" ('సంగము') వాఙ్మయము అనేది ఉండెడమని తమిళభాషాప్రియులు చెప్పుతున్నారు. కనకసభాపిళ్లెగారు "౧౮౦౦ ఏండ్లకిందట తమిళులు" (Tamils 1800 years ago) అనే గ్రంథమును వ్రాసి దానికి సంగంవాఙ్మయమునే మూలాధారముగా చేసి తమిళులు తమ తమిళభాషతోపాటు, క్రీ. శ. మొదటి శతాబ్దములలో అత్యుచ్ఛదశలో ఉండేవారని తెలిపినారు. వాటినుంచిన్నీ పాశ్చాత్యచరిత్ర

కొందరు ఆసిద్ధాంతమునే అవలంబించి దానిని లోకములో ప్రచారముచేసినారు. కొందరు తమిళులు తమ భాష కొప్రాచీనత చాలక క్రీస్తుపూర్వము పదివేళశతాబ్దమునుండిన్నీ తమిళభాష ఉన్నదని నిర్ధారణ చేయడానికి ప్రయత్నించినారు. ఇటీవల తమిళపండితు లలో కొందరు క్రీస్తు మొదటి శతాబ్దముల వరకుమాత్రము తమిళ భాషావాఙ్మయమును నిలిపినారు. కొందరు దానిని క్రీ. శ. ఏడవ శతాబ్దమువరకును తీసుకొనివచ్చినారు. ఈ రీతిగా తమిళపండితులలోనే తమిళభాషా ప్రాచీనతనుగురించి అనేకములైన భిన్నాభిప్రాయము లున్నవి.

ఈ ప్రాచీనతను నిర్ణయించడానికి ఈ పండితుల కందరికిన్నీ గల ఆధారము 'సంగము వాఙ్మయ'మనేది ఒక్కటే. ఈ వాఙ్మయము స్వరూపమును మనము కొంతవరకు తెలుసు కొంటేనేగాని తమిళ భాషా ప్రాచీనతత్త్వము బోధపడదు. తమిళములో పాటలు, పదములు మొదలైన గేయరూపములతో కొంతవాఙ్మయ మున్నది. ఆపాటలలో కొన్నిటిలో పూర్వవీరులపరాక్రమము, దాతృత్వము మొదలైన సుగుణవిశేషములు కీర్తింపబడియున్నవి. కొన్నిటిలో శృంగారరసము వర్ణితమైయున్నది. కొన్నిటిలో నీతు లుపదేశింపబడినవి. కొన్ని మతవిషయములకు సంబంధించినవి. వీటి అన్నిటినుంచిన్నీ ఆయాపాటలు రచింపబడిన కాలమునాటి జనుల ఆచారవ్యవహారములను గురించి తెలుసుకొనవచ్చును. మొదట ఈ పాటలున్నూ, పదములున్నూ చాటువులవలె ప్రత్యేకము ప్రత్యేకముగా ఉండేవి. వాటి నన్నిటినీ ఎవరో ఒకచోట చేర్చి "అహం" "పురం" మొదలైన విభాగములుగా ఏర్పాటు చేసినారు. "అహం" అనగా శృంగారమును వర్ణించునట్టి భాగము. "పురం" అనగా పరాక్రమము మొదలైన విషయములను వర్ణించే భాగము. ఈరీతిగా ఆయా సంపుటములను ఏర్పాటుచేసి వానిలోని ప్రత్యేకములైన పాటలకును పదములకును ఛందో వ్యాకరణాలం కారాది జ్ఞాపికలతో ఆగ్రంథములను వ్రాసి ఉంచినారు.

ఈ జ్ఞాపికలలో కొన్నిటిని తరువాతివారు కూడా చేర్చినారు. ఈగ్రంథములలోని పాటలున్నూ పదములున్నూ అనేకములు చాల చిన్నవి. కొన్ని పెద్దవికూడా కలవు. కొన్నిటిలో వాటిని రచించిన కవులపేర్లు అంకితములై ఉన్నవి. కొన్నిటిలో లేవు. ఈగ్రంథ సంచయముల వ్రాతప్రతులలో అనేకములయిన తప్పిదములు కానవస్తున్నవి. వాటిలో పాఠభేదము లనేకము లున్నవి. ఈపాఠభేదముల వలన ఆపాటల కర్తృత్వాది విషయమున ఎన్నో సందేహములు కలుగుతున్నవి. వీటి నన్నిటిని గమనించి మహామహోపాధ్యాయ వి. స్వామినాథయ్యరుగారు అనేకవ్రాతప్రతులను పరిశోధించి తమయభిప్రాయమున కనుకూలమనునట్లు వాటిని పాఠభేదముల ననుసరించి సవరణలను చేసి లభ్యమయిన ఈవాఙ్మయమును ప్రకటించినారు. దీనినే సంగము వాఙ్మయమని అంటున్నారు.

"సంగము" అనేది సంఘశబ్దభవము. రాజస్థానములందు ప్రఖ్యాతి వహించిన మహాకవులు నియమింపబడి, దేశములో కవిత్వము చెప్పగలవారు చేసిన కావ్యములు తమచే పరిశీలింపబడి తమమెప్పును పొందితేనే గాని వాటికి ప్రచారము కలుగగూడదని శాసించేవారట. ఈమహాకవుల సమూహమునకే సంగ మని పేరుండేదట. ఇటువంటిసంగములు మూడు ఉండేవట. ఈసంగముల గూర్చిన గాథ "ఇఱైయనార్ అహప్పొరుళ్" అనే గ్రంథమువీది వ్యాఖ్యానములో ఈవిధముగా ఉన్నది.

'పాండ్యరాజులు ఆదిసంగము, మధ్య సంగము, అంత్యసంగము అని మూడు సంగములను స్థాపించినారు. వీటిలో మొదటి సంగములో ౫౪౯ మంది కవు లుండేవారు. వీరిలో మొదటివాడు 'అగత్తియనార్' (అగస్త్యుడు). త్రిపుర సంహారకుడైన ధూర్జటి శివుడు, మురుగక్ లేక కుమారస్వామి, ముడంజియూరి ముడి నాగరాయడు, దిక్పాలకుడైన కుబేరుడు కూడా యీపరిషత్తు లోనివారే. వీరి యెదుట ౪౪౪౯ మంది కవులు తమకావ్యములను విమర్శార్థము సమర్పించినారు. ఆ కావ్యములలో 'పరిపాడల్', 'ముదు నారై', 'ముదుకురుహు', 'కళరియా విరై' అనేవి కొన్ని ఉన్నవి. ఈసంగములోని ౫౪౯ మందిన్ని ౪౪౪౦ ఏండ్లు తమ వ్యాపారమును సాగించినారు. వారిని 'కాయ్సినవళుది' అనేరాజునుండి 'కడుంగోన్' అనేరాజువరకు ౮౯ మంది రాజులు ఆదరించినారు. ఈ రాజులలో ఏడుగురు స్వయముగా కవులు. ఈసంగము మదురలో ఉండేది. ఈమదుర తరువాతికాలమున సముద్రములో మునిగి పోయినది. ఈసంగమువారు 'అగత్తియమ్' అనేవ్యాకరణమును ప్రమాణముగా తీసుకొన్నారు.

రెండోసంగములో ౫౯ మంది ఉండేవారు. వారిలో 'అగస్త్యుడు', 'తొల్కాప్పియనారు', 'ఇరుందయూర్ కరుంగోయి', 'మోసి', 'వెళ్ళూర్ కాప్పియనారు', 'శిరుపాండరంగన్', 'తువరై' (ద్వారక) రాజైన 'తిరైయన్ మారన్', 'కీరందై' అనేవా రుండేవారు. వీరియెదుటికి ౩౭౦౦మంది తమకావ్యములను తెచ్చినారు. ఆకావ్యములలో 'కలి', 'కురుహు', 'వెండాళి', 'వియాళమాలై అహవల్' అనేవి కొన్ని. అగత్తియం', 'తొల్కాప్పియము', 'మాపురాణము', 'ఇశైనుణుక్కము', 'భూదపురాణము' అనేవి వీరనుసరించిన వ్యాకరణములు. ఈసంగము ౩౭౦౦ సంవత్సరము లున్నది. 'వెండేల్ శెళియన్' అనే రాజునుండి 'ముడత్తిరుమారన్' అనే రాజువరకు ౫౯ మంది పాండ్యరాజులు దాని నాదరించినారు. ఈ రాజులలో ఐదుగురు స్వయముగా కవులు. ఈసంగము కవాటపురములో

చేరేది. ఈస్థలముకూడా సముద్రములో మునిగిపోయి ఉంటుంది.

మూడో సంగములో ౪౯ మంది ఉండే వారు. వీరిలో ముఖ్యులు శిరుమేదావి యారు, శేందం బూదనారు, అరివుడైయ నార్ పెరుంగుండూర్ కిళార్, ఇళం తిరుమారన్, నల్లందువార్, మరుదన్ ఇళనాగనార్, నక్కీరన్ అనేవారు. వీరి రోజులకి ౪౪౯ మంది కవులు వచ్చి నారు. వారు పరిశీలనార్థము సమర్పించిన కావ్యములలో 'నెడుంతొగై' (అహనా నూరు), కురుందొగై – నానూరు, నట్రి ణై – నానూరు, పుఱ -- నానూరు, అయింగురు – నూరు, పదిట్రుప్పత్తు, (పదిపదులు), కలి (నూటయాభై), పరి పాడల్ (డెబ్బై), కూత్తు, వరి, శిట్రిశై, పేరిశై అనేవి ముఖ్యములు. ఈ సంగము వారు 'అగత్తియము,' 'తొల్కాప్పియ ము' అనేవ్యాకరణాలను ప్రమాణములుగా అంగీకరించినారు.

ఈసంగము ౧౮౫౦ సంవత్సరము లుండి నది. తన రాజ్యములో కొంతభాగము సముద్రములో మునిగిపోగా మధురలో రాజధానిని స్థాపించుకొన్న 'ముడత్తిరు మారన్' అనేరాజునుండి ౪౯ మంది రాజు లీ సంగమును ఆదరించినారు. ఈరాజు లలో తుదివాడు 'ఉక్కిరప్పెరువళుది' అనేవాడు. ఈసంగము ఉత్తర మధురలో అనగా నేటిమధురలో సమావేశమయ్యేది.'

పైని తెల్పిన విషయములం దత్యద్భుత ములు, అసాధారణములు, అసాధ్యములు, అసంభావ్యములు వైన సంగతులు గోచరిస్తు న్నవి. శివుడు, మురుగుడు, కుబేరుడు మొద లైన దేవతలే యీసంగములలో ఉండడమూ, ఈ దేవతలు ఊరును పేరును లేని కవుల తోను, కవయిత్రులతోను కలసి ఉండడమూ, ఈ సంగము లుండిన అతి దీర్ఘకాలము, పాండ్యరాజుల దీర్ఘ రాజ్యకాలములు, కృత్రి మపుటంకెలు, ఒకసంగపుకవి తక్కిన సంగము లలోకూడా ఉండడము, ఇవన్నీ యీసంగం గాథ కృత్రిమ మనిన్నీ, కల్పిత మనిన్నీ చెప్పకయే చెప్పుతున్నవి. మొదటి సంగము ౪౪౪౦ ఏండ్లుండినదట. ఇంతకాలములోనూ ౪౪౪౯ మంది కవులుమాత్రమున్నారట. రెండవ సంగములో ౩౭౦౦ ఏండ్లకు ౩౭౦౦ మందే కవులున్నారట. మూడవ సంగములో ౧౮౫౦ ఏండ్లున్నూ ౪౪౯ మంది సభ్యులట. అంటే ఈమూడు సంగములకాలము, ౪౪౪౦ + ౩౭౦౦ + ౧౮౫౦ = ౯౯౯౦ సంవత్స రము లన్నమాట. తక్కిన పదేండ్లను చేర్చి పదివేలేండ్లుగా చేస్తే బాగుండేది. విన్నవారు నమ్మరేమోనని అట్లుచేయడం మానివేసి ఉంటారు.

ఈ సంగములగాథ అవిశ్వసనీయ మనడా నికి ఈక్రింది కారణములను మద్రాసు విశ్వ విద్యాలయము పరిశోధక శాఖలో పనిచేస్తూ ఉన్న కె. ఎస్. శివరాజపిళ్లగారు వివరించి ఉన్నారు.

౧. సంగములను గూర్చిన సంప్రదాయము జన సామాన్యమునకు తెలియదు. కొందరు విద్వాంసులును పురోహితులునూ కలసి దీనిని కల్పించినారు.

౨. సంగం గ్రంథములు అని చెప్పబడే వాటిలో ఏసంగమును గూర్చియున్నీ ప్రస్తావన లేదు.

౩. సంగము వాఙ్మయములో కనబడే రాజకీయ సాంఘికపరిస్థితులనుబట్టి అట్టి సంగ స్థాపనకుగాని, పోషణకుగాని అవకాశములు లేవు.

౪. ఈ సంగసంప్రదాయములో తెలుప బడిన విషయములును, అంకెలును చాలకృత్రి మములు. వాటిని బుద్ధిపూర్వకముగా అంక గుణితముచేసి ఆరీతిగా ఏర్పరచినట్లు స్పష్ట మవుతున్నది. అవి సహజములు కావు.

౫. సంగసభ్యులలో దేవతలనూ మనుష్యు లనూ కలిపి చేర్చడము ఆర్యులు తమిళదేశము నాక్రమించి తమపురాణకథలను తమిళదేశ ములో వ్యాపింపజేయ ఆరంభించినకాలము నుండి జరిగిఉంటుంది.

౬. మూడుసంగముల కాలమైన ౯౯౯౦ సంవత్సరములను వాటిని పోషించిన పాండ్య రాజులసంఖ్య ౧౯౭తో భాగిస్తే ఒక్కొక్క తరమునకు ౫౦ పైచిల్లర ఏండ్లు ఏర్పడుతవి. సాధారణముగా ఒక్కొక్క తరమునకు ౨౫ ఏండ్లకంటె ఎక్కువ ఇవ్వడానికి వీలులేదు.

౭. ఈ దీర్ఘకాలములో ఒకటి రెండు సార్లు సముద్రము భూమిని ముంచివేసినది. అట్టి సందర్భములో ఒక సంగమువాటి వృత్తాంత ములు తక్కినసంగమువారికి ఎట్లు తెలిసినవో వింతగా ఉన్నది.

౮. మధురకు 'తిరుమ్యారన్ గానత్తుపాం డ్యన్' కాలమువరకును 'కూడల్' అనే పే రుండేది. దానికి తరువాతికాలములో ఉత్తర మధుర అనిపేరు పెట్టడము దక్షిణమధుర సముద్రములో మునిగిపోయినదని చెప్పినదానిని సమర్థించుకొనడానికై ఉంటుంది. ఆప్రాచీన కాలంలో మధురఅనే సంస్కృతపు పేరుండ డానికి వీలులేదు.

౯. మొదటి రెండు సంగములలోని గ్రంథ ములలో ఒక్కటన్నీ నేడు మిగిలి ఉండలేదు. ఆరెండుసంగములలోని గ్రంథముల విషయము కేవలము కట్టుకథగాని మరొకటి గాదు.

౧౦. ఈ సంగములవృత్తాంత మంతా అసహజము, అశాస్త్రీయము. ఏ దేశములో నైనా, జ్ఞానము, పాండిత్యము క్రమక్రమంగా అభివృద్ధి చెందవిగాని ఒక్కసారిగా అత్యున్న దశపొంది నానాటికిన్నీ క్షీణించిపోవు. సంగ మును గూర్చిన కథనుబట్టి తమిళవాఙ్మయము లో నానాటికి క్షీణత ఉన్నట్టు తెలుస్తున్నది. ఇది సరికాదు.

ఇట్టి కారణములనే తెలుపుతూ ఇతర తమిళవిద్వాంసులుకూడా మొదటి రెండు సంగములను వదలుకొన్నారు.

ఇక మూడోసంగమును గూర్చిన గాథ. 'వంగియ సాగరన్' (వంశశేఖరుడు) అనే

రాజా కాలములో కౌశిపట్టణములో బ్రహ్మకు సరస్వతిమీద కోపము వచ్చి ఆమెశరీరమైన ౫౧ వర్ణములలో అ నుండి హ వరకుగల ౪౮ వర్ణములును మనుష్యజన్మ మెత్తి కవులగుదురుగాక అనిన్నీ, తక్కిన వర్ణములకు మొదటిదిన్నీ, మధురలోని దేవుడున్నూ అయిన అకారము దేహమును ధరించి కవియై తక్కిన వారితో ౪౯-వవాడై ఒకసంగమును స్థాపించునుగాక అనిన్నీ అతడు చెప్పినాడట. ఆశాపము ప్రకారము ౪౮ అక్షరములున్నూ భౌతిక దేహములతో ప్రపంచములో సంచరిస్తూ, అనేక స్థలములలో విద్వాంసులతో వాదములు చేసుకొంటూ తుదకు మధురకు చేరుకొన్నారట. అక్కడనే వారికి శివుడు, మనుష్య రూపముతో ఎదురుపడి మధురలోని దేవుని పూజించవలసిన దని ఉపదేశించినాడట. అప్పుడు వా రా దేవునిమీద పద్యములను చెప్పి పాండ్యరాజు సమ్ముఖమునకు పోయినారట. ఆరాజు దేవాలయమునకు వాయవ్యదిశను వారికోస మొక సభామంటపమును గట్టించి వారి కనేకములైన బహుమానములను చేసినాడట. అంతకుపూర్వము రాజ సమ్మానమును పొందుతూ ఉండే విద్వాంసుల కీర్ష్య పుట్టినదట. ఈ క్రొత్తవిద్వాంసులు పాతవిద్వాంసులను వాదములో ఓడించి ఇతరుల కవితా ప్రాశస్త్యమును, పాండిత్యమును పరీక్షించేటప్పుడు తాము కూర్చొనడానికి ఒక కట్టెపలకను ప్రసాదించవలసిన దని శివుని వేడుకొన్నారట. అప్పుడు శివు డొక కవివేషముతో వారికి సాక్షాత్కరించి రెండుజేనల చదరపు పలకను చేతితో పట్టుకొని వారియెదుట నిలిచినాడట. వా రాపలకకు ధూపము వేసిన మీదట 'నక్కీరరు' మొట్టమొదట దాని మీద కాలుపెట్టినాడట.

అతని తరువాత ఒకరివెనుక ఒకరు కసిలరు, పరణరు మొదలైనవా రెక్కినారట. సరియైన విద్వాంసుడు దానిపై ఎక్కుతూఉన్న కొద్దీ ఆపలక పెద్దదికావడ మారంభించిందట. ఇట్లు కొంత కాలానికి నాకవిత్వం గొప్పదంటే నాకవిత్వం గొప్పదని ఆ కవులు పోట్లాడుకోవడం ఆరంభించినారట. అందుచేత శివుడు పదేపదే వచ్చి వారివివాదాలను పరిష్కారం చేసేవాడట. ఇది కథ.

ఈగాథ విశ్వాసపాత్రమైనా కాకపోయినా సంగమనే దొకటి ఉండే దనిన్నీ, మూడు నే వనిన్నీ స్థిరపరుస్తుంది. ఈమూడో సంగముకూడా లేదనే తమిళ విద్వాంసులు కూడా లేకపోలేదు. కాని తమిళ వాఙ్మయమునుబట్టి తమిళభావప్రాచీనతను నిర్ణయించడానికి ఇంకా అనేకులు ప్రయత్నిస్తున్నారు కాబట్టి దాని తత్త్వమునుగురించి కొంతవరకు ఆలోచింతాము.

మొదటి సంగములోని గ్రంథములన్నీ పోయినవి. దానిలోని 'పరిపాడల్' అనేది మూడో సంగమునదై ఉంటుంది. తక్కిన గ్రంథములకోవను 'నార్రై తిరుహు' అనే పదము లుండడంచేత అవి సంగీతగ్రంథములై ఉండవచ్చు నంటారు. రెండోసంగంగ్రంథములుకూడా అన్నీ నష్టము లై పోయినవి. అప్పటి గ్రంథములలో 'తొల్కాప్పియమ్' మాత్రము మిగిలినది. కాని ఇదికూడా మూడో సంగములోనిదే అని కొంద రంటారు; కొందరు ఈ తొల్కాప్పియము నవీనమైనదని కూడా అంటారు. ఈ తొల్కాప్పియమును గురించి యీక్రిందిగాథను చెప్పతారు.

మూడో సంగంకాలమున పాండ్యదేశము లో ద్వాదశవర్ష క్షామము కలిగినదట. అప్పుడు పాండ్యరాజు తనసభలోని పండితులనూ కవులనూ పోషించలేక మరియొక్కడికైనా పోయి జీవనము చేయమని పంపివేసినాడట. కరువు పోయిన తర్వాత అక్కడక్కడ మిగిలిన పండితు లందర్నీ పిలిపించి అడుగగా వారిలో యెవ్వరికిన్నీ తొల్కాప్పియములోని 'ఇఱైయనార్ అహప్పొరుల్' అనే భాగమునుగురించి తెలియలేదట. ఏమిచేయుదు నా అని రాజు ఆలోచిస్తూంటే శివునికి రాజుమీద కనికరం పుట్టి యీభాగమును అరవైసూత్రములలో పూర్తిచేసి రాగిరేకులమీద చెక్కించి మధుర దేవాలయములోని విగ్రహముపీఠముక్రింద పెట్టిపోయినాడట. పూజారి ఉదయం పోయి గర్భగుడిని తుడుస్తూండగా ఈ రాగిరేకులు అతనికంట బడినవట. తొల్కాప్పియములోని అంత పెద్దఅధ్యాయము అరవై సూత్రములలో మాత్రము సంగ్రహింపబడడముచేత దానిఅర్థ మెవరికిన్నీ బోధపడలేదు. అందుచేత రాజు గిన ఆ స్థానవిద్వాంసులను సూత్రములకు వ్యాఖ్యానము వ్రాయమన్నాడట. అనేకులు ప్రయత్నించినారు. కాని ఆ వ్యాఖ్యానము సరిగా ఉన్నదో లేదో నిర్ణయించడానికి ఒక అధ్యక్షుడు కావలసి వచ్చింది. అట్టి అధికారం కలవాడు ఎవడున్నూ కనిపించలేదు. అందుచేత రాజు శివునికే మొరపెట్టుకున్నారు. మొరపెట్టగా అతడు మధురలోనున్న ఒక్కబ్రాహ్మణుని కొడుకును చూపినాడు. ఆ పిల్లవాని వయస్సు ఐదేండ్లు. వాడు పుట్టుమూగ. వాని పేరు రుద్రశర్మ. వాని తండ్రిపేరు 'ఉప్పూరి కుడికిళార్.' ఆమూగవానికి యీ వ్యాఖ్యానము లన్నీ చదివి వినిపించినారు. ఒకొక్క వ్యాఖ్యానము వింటూ వాడు ఊరుకునేవాడు. తుదకు 'మరుగనా ఇళనాగనా' అనేవాని వ్యాఖ్యానమును చదువుతూంటే కొన్నికొన్ని పట్టులలో ఆపిల్లవాడు ఏడ్చేవాడట. తరువాత 'నక్కీరనా' తన వ్యాఖ్యానమును చదువ నారంభించినప్పటి నుండి ముగించేవరకూ ఒక్కటే ధారగా కన్నీళ్లు విడిచినాడట. ఈ తొల్కాప్పియ ములో మూ డధికారము లున్నవి. 'ఎయుత్తదిగారం', 'శొల్లదిగారం', 'పొరుళదిగారం' అని వాటిపేర్లు. గ్రంథములో మొత్తము ౧౬౧౨. సూత్రము లున్నవి. ఒకొక్క అధికారంలో తొమ్మిది 'ఇయలు' లున్నవి. ఈ గ్రంథముపై అనేకులు వ్యాఖ్యానములు వ్రాసినారు.

పైగ్రంథము కాక మూడో సంగమునకు సంబంధించిన గ్రంథములు 'ఎట్టుత్తొహై', 'పత్తుప్పాట్టు', 'పదినెన్ కీల్ కణక్కు' అనేవి. వీటికి శిలప్పదిగారం, మణిమేకలై అనేనాటినికూడా కొందరు చేరుస్తారు. ఈ

తుదిరెండున్నూ నవీనము లని, అనగా తరువాతికాలపు వని కొందరి అభిప్రాయము.

'ఎట్టుత్తొహై' అనే గ్రంథములో 'నట్రిణై', 'కురుందొహై', 'ఐంగుఱునూఱు', 'పదిట్రుప్పత్తు', 'పరిపాడల్', 'కలిత్తొహై', 'నిడుందొహై', 'పుఱనానూఱు' అనే ఎనిమిది గ్రంథసంపుటము లున్నవి.

౧. 'నట్రిణై'లో నన్నూటఒక్క పద్యము లున్నవి. ఒక్కొక్క పద్యములో తొమ్మిది నుండి పన్రెండు పంక్తులవరకు ఉన్నవి. ఇవి ౧౭౫ మందికవులు రచించినవి. ఈపద్యములు ఐదు 'తిణై'లకు సంబంధించినవి. 'తిణై' అనగా ఒకస్థల మన్నమాట. ఇవి 'ముల్లై' (పర్వత ప్రాంతములు), 'మరుదం' (నదీ ప్రాంతములు), 'పాలై' (ఎడారులు), 'నెయ్దల్' (సముద్రతీరములు), 'కురింజి' (అరణ్యములు) అని ఐదు విధములుగా ఉంటవి. మనుష్యుని నాగరికత ఆయా స్థలములందు వరుసగా అభివృద్ధి పొందుతూ వచ్చిందని దీనికర్థం చెప్పతారు. 'నట్రిణై'లో 'ముల్లై'కు సంబంధించినవి ౨౯, మరుదం'కు సంబంధించినవి ౩౩, 'పాలై'కు సంబంధించినవి ౧౦౪ 'నెయ్దల్'కు సంబంధించినవి ౧౦౩, 'కురింజి'కి సంబంధించినవి ౧౩౨ పద్యము లున్నవి. ప్రణయము వీటిలోని విషయము. 'పన్నాడుతంద పాండియన్ మారన్ వళుది' అనే పాండ్యరాజు ఈ పద్యము లన్నిటినీ ఒకచోట చేర్పించినాడు. ఈగ్రంథముమీద ప్రాచీన వ్యాఖ్యాన మేదీ లేదు. క్రీ. శ. ఎనిమిదో శతాబ్దిలో మహాభారతమును 'తమిళించిన' పెరుందేవనార్ అనేవాని ఈశ్వరస్తోత్రరూపమైన పద్యము ఈ గ్రంథమున కాదియం దున్నది. ఈ విషయమును బాగుగా గమనించవలెను.

౨. 'కురుందొహై' అనగా చిన్నపద్యముల సంపుట మన్నమాట. దీనిలో ౨౦౫ మందికవుల 'అహవల్' ఛందస్సులో నన్నూటరెండు చిన్నపద్యములు చేరినవి. ఒక్కొక్క పద్యమునకు నాల్గునుండి ఎనిమిది పంక్తులుంటవి. 'నట్రిణై'వలెనే దీనిలోని పద్యములు ప్రణయ విషయకములు. వీటినికూడ ఐదు 'తిణై'ల క్రింద విభాగించవచ్చును. ఈ గ్రంథమును 'పూరి' అనేదేశపు రాజైన 'పూరిక్కో' అనేవాడు ఒకచోట చేర్పించినాడు దీనిమీద 'పేరాశిరియర్', అనేవాడు వ్యాఖ్యానమును వ్రాసెనట. కాని అదిప్పుడు లేదు. దీనిలోని ౨౦ పద్యములమీదమాత్రము 'నచ్చినార్క్కినియర్' వ్రాసిన వ్యాఖ్యానము మాత్ర మున్నది.

౩. 'ఐంగుఱునూఱు', అనగా ఏనూరు చిన్నపద్యము లన్నమాట. ఇదికూడా 'అహవల్' ఛందస్సులోనే ఉన్నవి. నూరేసిపద్యముల కొకభాగముక్రింద ఈ గ్రంథమును ఐదుభాగములుగా విభజించవచ్చును. వీటిలో ఒక్కొక్క పద్యములో మూడునుండి ఆరుపంక్తులవరకు ఉన్నవి. ఐదు భాగములలో ఒక్కొక్క భాగమును ఐదు'తిణై'ల క్రింద విభజించ వచ్చును. మొదటి భాగములోని నూరుపద్యములు నదీప్రాంతమునకు సంబంధించినవి. వీటిని వ్రాసినకవి 'ఓరంబోగియార్'. రెండో భాగమును 'అమ్మూవనార్' రచించినాడు. దీనిలోని పద్యములు సముద్ర తీరమునకు సంబంధించినవి. మూడో శతకమును కపిలరు వ్రాసినాడట. దీనిలోని పద్యములు అరణ్యవాసుల ప్రణయమునకు చెందినవి. నాల్గోశతకమును 'ఓదలాందయార్' అనేకవి రచించినాడు.

దీనిలో పద్యములు ఎడారులకు సంబంధించినవి. 'పేయనార్' అనేకవి పార్వతీయ ప్రేమకు సంబంధించిన ఐదోశతకమును రచించినాడు. ఈగ్రంథమును ఒకచోట కేర్చిన విద్వాంసునిపేరు 'కూడలూర్ కిళార్' అనే సంగ్రహనామముగల 'పులత్తురై ముట్రియ కూడలూర్ కిళార్' అనేవాడు. ఈవిద్వాంసుడు 'చేరమాన్ ఇరుంపొఱై' అనే సంగ్రహనామముగల 'యానైక్కట్చేయ్ మాందరన్ చేరల్ ఇరుంపొఱై' అనేరాజు ఆస్థానమువాడు. ఈ గ్రంథముమీద వ్యాఖ్యాన మేదీ దొరకలేదు.

౪. 'పదిట్రుప్పత్తు' – అనగా పదిపదులు. దీనిలో చేరవంశమునకు సంబంధించిన అనేకరాజుల పరాక్రమము వర్ణింపబడినది. పది భాగములలోనూ మొదటిదిన్నీ తుదిదిన్నీ యిప్పుడు లేవు. తక్కిన ఎనిమిది సంపుటములలో ఒక్కొక్కదానిలో నూరుపద్యము లున్నవి. వీటిలో ఇమయవరంబన్ నెడుంజేరలాతన్, పల్యానై చెల్కెళు కుట్టువన్, కళంగాయ్క్కణ్ణి నార్ముడిచ్చేరల్, శంగుట్టువన్, అతనికొడుకు కుట్టువన్ చేరల్, ఆడుకోట్పాట్టుచ్చేరలాతన్, శెల్వక్కడుంగో వాళియాతన్, తగడూరెరింద పెరుంజేరల్ ఇరుంపొఱై, కుడక్కో ఇళంజేరలిరుంపొఱై అనేరాజుల పేర్లు కనబడుతున్నవి. రెండోపదిలో 'ఇమయవరంబన్' ఏబైయెనిమిదేండ్లు రాజ్యముచేసినట్టున్నూ, మూడోపదిలో అతని తమ్ముడు 'పలియానై కుట్టువను' ఇరవై యేండ్లు రాజ్యము చేసినట్టున్నూ తెలుస్తున్నది. ఈరెండోవాడు 'పాలైగోదమనార్'అనేవానికి గొప్పయజ్ఞము చేయడమునకు సహాయముచేసి నట్టున్నది. నాలుగోపదిలో 'నార్ముడిచ్చేరలు' ఇరవై సంవత్సరములున్నూ, ఐదోపదిలో శెంగుట్టువను ఏబై యేండ్లున్నూ, ఆరోపదిలో చేరలాతను ముప్పైఎనిమిదేండ్లున్నూ రాజ్యమేలినట్లున్నది. ఏడోపదిలో 'శెల్వక్కడుంగోను' ౨౫ ఏండ్లున్నూ, ఎనిమిదోపదిలో 'ఇరుంపొఱై' ౧౭ ఏండ్లున్నూ, తొమ్మిదోపదిలో 'కుడక్కో' ౧౬ ఏండ్లున్నూ రాజ్యముచేసినట్లు తెలుపబడ్డది. ఈ'పదిట్రుప్పత్తు'ను ఎవరు గ్రంథముగా కూర్చినారో, ఏరాజు కూర్పించినాడో తెలియదు.

౫. 'పరిపాడల్' – అనే గ్రంథము మొదటి సంగముగ్రంథములలోనూ, మూడోసంగము గ్రంథములలోనూకూడా కనపడుతున్నది. ఈరెండుగ్రంథములున్నూ వేరువేరువైనయెడల, మొదటి సంగములోనిది నశించినది. మనకు మిగిలినగ్రంథములో ౨౪ పద్యములు మాత్రము మిగిలియున్నవి. వీటిమీద 'పరిమేలళగరు' వ్యాఖ్యానము వ్రాసినాడు.

౬. 'కలిత్తొగై' — అనే పేరు దానిలోని నూటయాభై పద్యములున్నూ 'కలి' అనే ఛందస్సులో వ్రాయబడినందువల్ల కలిగినది. ఈగ్రంథమునకు కురుంగలిత్తొగై లేక 'కలి' అనికూడా పేళ్లున్నవి. దీనిలోని పద్యములు ఐదు 'తిణై'లకు సంబంధించినవి. వీటిలోని విషయము ప్రణయమే ఐనా, కొన్ని నీతివాక్యములుకూడా ఉన్నవి. దీనిలోని పద్యములనుబట్టి ఆకాలములోని వివాహములను గురించిన ఆచారములు కొన్ని తెలుస్తున్నవి. దీనిలోని పద్యములను కడుంగోన్, కపిలర్, మరుదన్ ఇళనాగనార్, చోళ నల్లుత్తిరన్, నల్లందువనార్ అనేకకవులు రచించినారు. ఈ పద్యములను ఎవరు చేర్చినారో, ఎవరు చేర్పించినారో కూడా తెలియదు. సైకవులలో ఒకడైన నల్లందువనారే వీటిని చేర్చినాడని ప్రతీతి. నచ్చినార్క్కినియరు యీ గ్రంథము మీద వ్యాఖ్య వ్రాసినాడు.

౭. 'నెడుంతొగై' — దీనికి అహప్పాట్టు, అహనానూఱు, అహం అనికూడా పేళ్లున్నవి. దీనిలో ౪౦౧ పద్యములు 'అహవల్' ఛందస్సులో ఉన్నవి. వీటిని 'కళిట్రియానైనిరై' అనే ౧౨౧ పద్యములుగాను, 'మణిమిడైపవళం' అని ౧౮౦ పద్యములుగాను, 'నిత్తిలక్కోవై' అని ౧౦౦ పద్యములుగాను విభజించినారు. ఈగ్రంథములోని విషయముకూడా ప్రణయమే. పద్యములలో ౧౩ నుండి ౩౧ వరకు పంక్తు లున్నవి. దీనిలో ౧౪౫ మంది కవుల పేర్లు కనబడుచున్నవి. వీటి నన్నిటిని మదురలోని 'ఉప్పూరికుడికిళార్' అనేవాని కొడుకైన 'ఉరుత్తిరశర్మన్' అనేవాడు పాండ్యరాజైన 'ఉక్కిరప్పెరువళుది' అనే వాని ఆస్థానమున గ్రంథముగా కూర్చినాడు.

౮. 'పుఱనానూఱు' — లేక 'పుఱప్పాట్టు' లేక 'పుఱం' అనే గ్రంథములో 'అహవల్' ఛందస్సులో ౪౦౦ పద్యము లున్నవి. ఇది అహనానూఱు అనేదానికి శేషగ్రంథ మన వచ్చును. ఈగ్రంథములో తర్వాతికాలపు 'పాయిగైయార్' అనే కవిపేరుండడము చేత ఇది నవీనగ్రంథ మని కొందరంటారు.

ఇంతవరకునూ 'ఎట్టుత్తొగై' అనే గ్రంథమునుగురించి వ్రాయబడినది. ఇక 'పత్తుప్పాట్టు'లో పదికావ్యములున్నవి. 'ఇఱైయనార్ అహప్పొరుళ్' అనే గ్రంథపు వ్యాఖ్యానములో చెప్పబడ్డవాటిలో ఈగ్రంథము లేకపోవడముచేత ఇది సంగంకాలపు గ్రంథము కాదని కొందరంటారు. కాని వాటిలో 'ఎట్టుత్తొగై'లోని భాగములను రచించిన కవులున్నూ, వానిలో చెప్పబడ్డ రాజులున్నూ దీనిలోగూడా ఉండడముచేతనున్నూ, భాష విషయమునబట్టిన్నీ దీనిని సంగంకాలపు గ్రంథముగానే పరిగణించవలసిన దని కొందరి వాదము.

ఈగ్రంథములో (౧) తిరుమురుహాట్రుప్పడై, (౨) పొరునరాట్రుప్పడై, (౩) శిఱుపాణాట్రుప్పడై, (౪) పెరుంబాణాట్రుప్పడై, (౫) ముల్లైప్పాట్టు, (౬) మదురైక్కాంజి, (౭) నెడునల్వాడై, (౮) కురింజిప్పాట్టు, (౯) పట్టినప్పాలై, (౧౦) మలైప్పడుకడాన్ — అని పదికావ్యము లున్నవి.

౧. వీటిలో 'తిరుమురుహాట్రుప్పడై'లో ౩౧౭ పంక్తు లున్నవి. దీనిని వ్రాసినకవి 'నక్కీరర్'. తమిళదేశములో వివిధ దేవాలయములందున్న మురుహునికి (కుమారస్వామి) స్తోత్రములుగా ఈపాటలు కూర్చబడినవి. సుబ్రహ్మణ్యభక్తులందరున్నూ ఈపద్యములను తప్పక వల్లెవేసుకుంటారు. ఈకావ్యము మీద నచ్చినార్క్కినియర్ వ్రాసిన వ్యాఖ్య ఉన్నది.

౨. 'పొరునరాట్రుప్పడై' — దీనిని వ్రాసిన కవి 'ముడత్తామక్కణ్ణియార్.' దీనిలో చెప్పబడ్డరాజు ఇలంజేట్చెన్ని కొడుకైన కరికాల్ చోళన్. దీనిలో కరికాలచోళుని పరి వృత్తాంతము, అతని వీరకృత్యములు, జన్మ పాలనా సామర్థ్యము వర్ణితమైనవి. ఈకావ్యములో ౨౪౮ పంక్తు లున్నవి.

౩. 'శిఱుపాణాట్రుప్పడై' — దీనిని 'ఇడైకళినాట్టునల్లూర్ నత్తత్తనార్' అనేకవి రచించినాడు. దీనిలోని రాజుపేరు ఓవియర్ తెగకు చెందిన ఓయిమానాట్టిప్రభువైన 'నల్లియక్కోడన్' అనేవాడు. ఈ రాజుపేరే కాక మరికొందరు చిన్నప్రభువుల పేర్లున్నూ ఈ గ్రంథములో గలవు. దీనిలో ౨౬౯ పంక్తు లున్నవి.

౪. 'పెరుంబాణాట్రుప్పడై' దీనిని రచించినకవి — 'కడియలూర్ ఉరుత్తిరన్ కణ్ణనార్.' 'పట్టినప్పాలై' అనేభాగమును రచించిన కవికూడా ఇతడే. 'పొరునరాట్రుప్పడై'లో చోళరాజ్యము వర్ణింపబడియుండగా, ఈ గ్రంథములో కాంచీరాజ్యము వర్ణింపబడినది. దీనిలోనిరాజు 'తొండైమాన్ ఇళందిరయన్' అనేవాడు. దీనిలో ౫౦౦ పంక్తు లున్నవి.

౫. 'ముల్లైప్పాట్టు'ను కావిరిప్పూంపట్టినములోని 'నప్పూదనార్' అనేకవి రచించెను. దీనిలో ౧౦౩ పంక్తు లున్నవి. 'తలైయాలంగానమ్' రాజైన నెడుంజెళియన్ అనేవాని స్తోత్రమే ఈకావ్యము. దీనిలోని విషయము ప్రణయము. యుద్ధమునకు వెళ్లిన వీరుడైన తనభర్తయెడల, అతని ప్రేయసికి గల ప్రణయమిందు వర్ణితమైనది.

౬. 'మదురైక్కాంచి'ని వ్రాసినవాడు మాంగుడి మరుదనార్. ఈగ్రంథములో పాండ్యరాజ్య మభివర్ణితమైనది. దీనిలో స్తుతింపబడిన రాజు పాండ్యన్ తలైయాలంగానత్తు చ్చెరువెన్ఱ నెడుంజెళియన్ అనేవాడు. దీనిలో ౭౮౨ పంక్తు లున్నవి.

౭. 'నెడునల్వాడై' అనే గ్రంథమును వ్రాసినవాడు 'నక్కీరర్'. ఇందలిరాజు 'తలైయాలంగానమ్'నకు సంబంధించిన నెడుంజెళియన్. యుద్ధమునకు వెడలిన ప్రియునికై అతని ప్రేయసికి గల ప్రణయ మిందు వర్ణితము. దీనిలో ౧౮౮ పంక్తు లున్నవి.

౮. 'కురింజిప్పాట్టు'ను కపిలర్ రచించెను. ఒకచక్కనియువతి మరియొకకన్యకతో కొన్ని

చేనిని కాచుటకు బంపబడినది. ఒకకొండ రాజు వేటాడుతూ అక్కడకు వచ్చి ఆమెను చూచి మోహించి గాంధర్వవివాహం చేసుకున్నాడు. నాటినుంచిన్నీ వా రిద్దరున్నూ జొన్న చేనిలో కలుసుకుంటూఉండేవారు. ఆ సంగతి ఆమెతల్లిదండ్రులకు తెలియదు. ఆమె నానాటికిన్నీ కృశించిపోతున్నది. దానికి కారణమును కన్యక తల్లితో చెప్పింది. వా రిద్దరికీ పెండ్లిచేసినారు. ఇది దీనిలోని కథ. కావ్యములో ౨౬౧ పంక్తు లున్నవి.

౯. 'పట్టినప్పాలై' అనే కావ్యమును వ్రాసినవాడు ఉరుత్తిరన్ కణ్ణనార్. దానిలోనిరాజు కరికాల్ చోళన్. కావ్యమును పొగడును స్వీకరించి రాజు కవికి ౧౬౦౦౦౦౦ పొన్నులు బహుమానముగా నిచ్చినాడట. దీనిలో ౩౦౧ పంక్తు లున్నవి.

౧౦. 'మలైపడుకడామ్'— దీనికి 'కూత్తరాట్రుప్పడై' అని నామాంతరము కలదు. దీనిని పెరుంగౌశికనార్ అనేకవి రచించినాడట. దీనిలోని ౫౮౩ పంక్తులలో 'నన్నన్' అనేవానినిగురించిన్నీ, వానిపూర్వీకులను గురించిన్నీ వర్ణన లున్నవి.

'పదినెన్ కీల్ కణక్కు' - ఇది నీతిని బోధించే ౧౮ కావ్యములుగల సంపుటము. కీల్ కణక్కు అంటే ఏభైపద్యములకు తక్కువ ఉన్న కావ్య మన్నమాట. ఏభైనుండి ౫౦౦ పద్యముల వరకుగల కావ్యములకు కీల్ కణక్కు అని పేరు. 'ఎట్టుత్తొగై', 'పత్తుప్పాట్టులు' 'మేల్ కణక్కు' గ్రంథములు. ఈ కీల్ కణక్కులో చేరిన ౧౮ గ్రంథములున్నూ ఇవి :—

౧. తిరుక్కురళ్ - దీనికి ముప్పాల్ అని కూడా పే రున్నది. దీనిని తిరువళ్లువర్ రచించినాడు. ఇతడు క్రీ. పూ. మొదటి శతాబ్దములలో ఉండేవా డని కొందరున్నూ, క్రీ. తర్వాత ౬, లేక ౭ శతాబ్దములలో ఉండేవాడని కొందరున్నూ అంటారు. దీనిలోని పద్యములు ద్విపదల రూపముగా నున్నవి; అంటే ఒకొక్క పద్యములో రెండుపాదము లుంటవన్నమాట. వాటికిన్నీ తెనుగులోని ద్విపదలకున్నూ సంబంధము లేదు. వీటిలో ధర్మార్థకామముల విషయము బోధింపబడినది. గ్రంథములో ౧౩౩ అధ్యాయము లున్నవి. ఒకొక్కధ్యాయములో ౧౦౦ పద్యము లున్నవి. ఈగ్రంథము తమిళవాఙ్మయములో ఉన్నత స్థానము నాక్రమించినది.

౨. నాలడియార్ - ఇదీ కురళ్ వంటి గ్రంథమే. దీనిలో అధ్యాయమునకు ౧౦ పద్యముల చొప్పున ౪౦ అధ్యాయము లున్నవి. ఈ పద్యములను వివిధకవులు రచించినారు. వాటిని పదుమనార్ అనే ఆయన ఒకచో చేర్చినాడు. ఈ పద్యములలో ముత్తరైయర్ల ప్రశంస ఉండడముచేత ఇది ఎనిమిదో శతాబ్దపు దని కొంద రంటారు.

౩. కళవళి నాఱ్పదు - అనగా యుద్ధ పద్ధతులను, సాధనములను తెలిపే నలభై పద్యము లన్నమాట. దీనిని 'పొయిగైయార్' అనే కవి రచించినాడట. దీనిలోనిరాజు చేరన్ కణైక్కాల్ ఇరుంబొఱై అనేవాడు. ఇతనిని శెంగణాన్ అనేచోళరాజు కళుమలంయుద్ధములో ఓడించి కుడవాయిలులో చెరలో ఉంచినాడు.

౪. కైనిలై అనే గ్రంథము వ్రాతప్రతి మాత్ర మున్నది. ఇంకా అచ్చుపడలేదు.

౫. ఇనియవై నాఱ్పదు, లేక ఇనియదు నాఱ్పదు - లో నలభై పద్యము లున్నవి. దీనిని పూదన్ శేందనార్ అనేకవి రచించినాడట. ఇనియవై అనగా ఇష్టార్థము లని యర్థము. అట్టి అర్థములు ప్రపంచములో ౧౨౬ కలవని కవి యీగ్రంథములో తెల్పినాడు.

౬. ఇన్నా నాఱ్పదు - ఈగ్రంథమును కపిలుడు రచించెను. దీనిలో కూడా నలభైపద్యము లున్నవి. ఇన్నా అనగా అనిష్టమని అర్థము. అనిష్టార్థములు లోకములో ౧౬౪ ఉన్నవనిన్నీ, బుద్ధిమంతుడు వాటిని కోరకూడ దనిన్నీ కవి యీగ్రంథములో ఉపదేశించినాడు.

౭. నాన్మణికడిగై-అనే గ్రంథమును విళంబినాగనార్ రచించెను. ఈకవిని గురించి ఏమిన్నీ తెలియదు. గ్రంథమునుబట్టి అతడు వైష్ణవు డైనట్టు తెలిసికోవచ్చును. గ్రంథములో ౧౦౪ పద్యము లున్నవి. మనుష్యుడు చేయవలసిన, చేయరాని పనులనుగురించి ఈ గ్రంథములో ఉపదేశింపబడినది.

౮. కార్ నాఱ్పదు. - దీనిని రచించినకవి మదురైక్కణ్ణన్ కూత్తనార్. ఈగ్రంథములో ౪౦ పద్యములున్నవి. విషయము ప్రణయము. ప్రోషితభర్తృక విరహ మిందు వర్ణితము. గ్రంథము మేఘసందేశముమాదిరిగ నుండును.

౯. ఐందిణై ఐంబదు. - ఇదికూడా శృంగారగ్రంథమే. దీనిని మారన్ పొఱైయనార్ రచించినాడు. ఇతనినిగురించి ఏమీ తెలియదు. దీనిలో ఏభైపద్యము లున్నవి.

౧౦. తిణైమొళి ఐంబదు. దీనిని శాత్తందయార్ కొడుకైన కణ్ణంశేందనారు రచించినాడు. కవినిగురించి ఇంతకంటె ఏమిన్నీ తెలియదు. దీనిలో ఏభై పద్యములున్నూ ఐదు తిణైలకు సంబంధించినవి గలవు.

౧౧. ఐందిణై ఎళుబదు.- ఇది పైరెండు గ్రంథములవంటిదే. కవిమువ్వాదియార్. ఇతనినిగూర్చి యేమిన్నీ తెలియదు. గ్రంథములో ౭౦ పద్యము లున్నవి. విషయము శృంగారము. ౧౪ పద్యముల కొక తిణై చొప్పున వర్ణన లున్నవి.

౧౨. తిణైమాలై నూత్తైంబదు. ఇది పై మూడు గ్రంథముల వంటిదే. కణిమేదావియార్ అనేవాడు. దీనిని వ్రాసినాడట. దీనిలోని ౧౫౦ పద్యములున్నూ ఐదుతిణైలకు సంబంధించిన శృంగారవర్ణనములుగనున్నవి. కవిని గూర్చిన యితరవిషయములు తెలియవు.

౧౩. తిరికడుకాం (త్రికటుకం). దీనిలోని ౧౦౧ పద్యములను నల్లాదనార్ అనేకవి వ్రాసినాడు. త్రికటుకములు ఏరీతిగా శారీరిక రోగములను పోగొట్టునో ఆరీతిగా

ఈ పద్యములలోని యుపదేశములు మానసిక రోగములను పోగొట్టి శాంతి నిచ్చునని కవి అభిప్రాయము.

౧౮. ఏలాది. ఇది తిరికడుహం అనే గ్రంథమువంటిదే. తిరికడుహములోని ఒక్కొక్క పద్యములో మూడేసి ఇష్టపదార్థములు చెప్పబడి ఉండగా దీనిలో ఆరేసి చెప్పబడినవి. ఈ ఉపదేశములుకూడా మానసిక రోగములను పోగొట్టేమందులే. ఈ గ్రంథములో ౮౦ పద్యము లున్నవి. దీన్ని వ్రాసినవాడు కణిమేధావియారు. ఇతడు జైనుడుగా కనబడుచున్నాడు. గ్రంథములో వాల్గువేదముల ప్రశంస ఉన్నది.

౧౯. ఆచారక్కోవై అనే గ్రంథమును పెరువాయిల్‌లోని ముళ్లియార్ రచించినది. దీనిలో గృహస్థుల ధర్మములు వివరింపబడినవి. ధర్మశాస్త్రములో నున్నట్లే దీనిలో గృహస్థధర్మములు వివరింపబడ్డవి.

౨౦. పలమొళి నానూఱు.— దీనిని రచించినవాడు మున్రుఅయ్యఅయ్యర్. ఇతడు జైనుడు. ఈ గ్రంథములో నన్నూరుపద్యము లున్నవి. ఒకొక్క పద్యము నందు ఒకొక్క సామెత ఉన్నది. ఈ సామెతలు కొన్ని నేడును వాడుకలో ఉన్నవి.

౨౧. శిఱుపంచమూలం-అనగా మందుకు పనికివచ్చే ఐదువేళ్లన్నమాట. దీనిలో ౯౭ పద్యము లున్నవి. పంచమూలములవల్ల శారీరికరోగములు కుదిరినట్లే, ఈ ఉపదేశముల వల్ల జననమరణరోగము కుదురుతుందట. కవి పేరు కారియాశాన్. గ్రంథములోని విషయము స్వధర్మము, అహింస, సత్యము, మాంసాహారవర్జనము, అస్తేయము అనేవి.

౨౨. ముదుమొళిక్కాంచి.— దీనిని రచించినవాడు మదురై కూడలూర్‌కిళార్. గ్రంథములో పది అధ్యాయము లున్నవి. అధ్యాయమునకు మాత్రప్రాయముగా పదినీతివాక్యము లున్నవి. లోకములోని అనిత్యపదార్థములను నిత్యత్వముకలిగే ఉపాయము ఈ గ్రంథములో తెలుపబడినది. దీనిని రచించినకవి పురనానూఱు, కురుంతొగైలలోని కొన్ని పద్యములనుగూడా వ్రాసినాడు. ఇతడు తొండైమండలమువాడని కొందరున్నూ, మదురవాడని కొందరున్నూ అంటారు.

ఇంతవరకున్నూ సంగముగ్రంథము లని చెప్పబడేవాటినిగురించి సంగ్రహముగా చెప్పబడినది. వీటిని ఆధారముగా చేసికొని తమిళ విద్వాంసులు తమిళభాషప్రాచీనత్వమును స్థిరపరచడానికిప్రయత్నిస్తున్నారు. వీటిలో తెలుపబడిన రాజులుగాని ఇతర నాయకులుగాని ఎవ్వరున్నూ చరిత్రప్రసిద్ధులు కారు. వీరిని గురించి తెలిపే ఒక్క శాసనమున్నూ లేదు. ఆయా పురుషుల పేర్లు వికారములుగా ఉండడమే కాకుండా సాధారణమనుష్యుల కుండదగిన పేర్లుగాకూడా కనబడవు. వారివారి గుణములను వర్ణించే పదములు వారిపేర్లుగా ఉదాహరించడమువల్ల అవి కల్పితనామములేమో అనిపించును. ఐనా తమిళవిద్వాంసులు ఆయా పురుషులను చరిత్రపురుషులుగా నమ్మి వారికాలమును నిర్ణయించడానికి పాట్లు పడుచున్నారు. వారిలో నక్కీరరు, కపిలరు, పరణరు, అవ్వయ్యారు, అనేవారి చరిత్రములను వర్ణించడానికి ప్రయత్నములు జరుగుతూఉన్నవి. వీ రందరున్నూ క్రీస్తుమొదటిశతాబ్దమువారని ఎట్లానో పరిపెట్టుకొంటున్నారు. కాని వారి కాలనిశ్చయమునకు తమ ఊహలే ఆధారముగా ఉన్నవి కాని సరియైన ఒక్క కారణమున్నూ వీ రెవ్వరున్నూ చెప్పియుండలేదు. చారిత్రకపురుషులుగా కనబడే కరికాలుడు, శెంగుట్టువన్ మొదలైనవారిని గురించికూడా అవిశ్వసనీయములైన, లేక అతిశయోక్తులతో కూడిన కొన్ని గాథలు మాత్రము కనబడుచున్నవి కాని వారిని గురించి మరేమిన్నీ తెలియదు. అందుచేతనే శ్రీరు చాలాపురాతనపురుషులుగా ఎన్నబడవలెనని సంగమువారు అంటారు. వారు చారిత్రకపురుషులు కారనిగాని, ఇటీవలి పురుషులై ఉండవచ్చునని గాని చెప్పడ మెంత నిక్షేపముగా ఉంటుందో వారు క్రీస్తుశకారంభమున ఉన్నవారని చెప్పడముకూడా అంతే నిక్షేపముగానే ఉంటుంది.

వీరిపేర్లలో ఒకటిన్నీ ఒక్క శిలాశాసనములోగానీ ఒక్క తామ్రశాసనములోగానీ కనిపించకపోవడము చాలా వింతగా కనబడకమానదు. ఐనా శాసనములమీద అంత నమ్మకముంచి గ్రంథస్థవిషయములను, అనగా తాటియాకులమీద వ్రాసిన విషయములను నమ్మకపోవడానికి కారణము కనబడదని నీలకంఠశాస్త్రిగారు మొదలైనవారు తమ గ్రంథములలో శాసనపరిశోధకులను, వాటిపై విశ్వాసముగలవారిని ఎత్తిపొడిచినారు. కాని శాసనస్థవిషయములకున్నూ గ్రంథస్థవిషయములకున్నూ ఒక గొప్పభేద మున్నది. శాసనము శిలాశాసనమైనయెడల దానిని కల్పించడానికి వీలే ఉండదు. శిలాశాసనాలు సాధారణముగా జను లందరియెదుటనూ నిత్యమునూ కనబడుతూఉండేవి. వాటిని ఫోర్జరీ చేస్తే వెంటనే యెప్పటి కప్పుడు దొరకిపోతారు. తామ్రశాసన విషయములలో ఫోర్జరీలు కలగడానికి అవకాశము లేకపోలేదు. కాని ఏది ఫోర్జరీలో ఏది కాదో కనుగొనడానికి అనేకమార్గము లున్నవి. వ్రాతలోని భేదమునుబట్టి తిథి, వార, నక్షత్ర, మాస, సంవత్సరములలోని అవకతవకలనుబట్టి, రాజుల పేర్లను ఉదాహరించడములో తప్పొప్పులనుబట్టి ఇంకా ఎన్నివిధములుగానో ఫోర్జరీలను సులభముగా కనుగొనవచ్చును. అట్టి కృత్రిమశాసనముల లిస్టొంటిని ఫ్లీటు మొదలైనవారు కనుగొని ప్రకటించియే ఉన్నారు. ఒకవేళ శిలాశాసనములుకూడా ఫోర్జరీలైనయెడల వాటినికూడా సులభముగా కనుగొనవచ్చును. ఇదిగాక శాసనములు ఒకసారి వ్రాయబడినతర్వాత స్థిరముగా నిలిచిపోవును. వాటిలో మరేట్టిమార్పున్నూ కలుగదు. కలుగజేయడానికి ప్రయత్నిస్తే రాయి పగిలిపోవడమో క్రిందియక్షరము స్పష్టముగా కనిపించడమో జరిగితీరుతుంది. తామ్రశాసనములవిషయములోకూడా ఇంతే.

ఇట్టివాటినే ఇంగ్లీషులో పేలింప్సెస్టులు (Palimpcesta) అంటారు. ఇట్టివాటిని కూడా ఎన్నింటినో శాసనపరిశోధకులు కనిపెట్టియేఉన్నారు. గ్రంథముల వ్రాతప్రతులవిషయములో అట్లు గాదు. అక్షరములు వ్రాయబడిన ఆకు చిరస్థాయిగా నిలవదు. కొద్దికాలములో అది చివికిపోతుంది.

అందుచేతనే గ్రంథములను మరల మరల ఎత్తి వ్రాయవలసిఉంటుంది. ఏ తాటాకు పుస్తకంగూడా నేటికి మున్నూరేండ్లకు పూర్వపుది దక్షిణహిందూదేశములో ఇంతవరకున్నూ కనబడలేదు. గ్రంథములను తిప్పి వ్రాసేటప్పుడు గ్రంథవిషయమును వ్రాయసగాని జ్ఞానము ననుసరించి మారిపోవడము సంభవిస్తుందని వ్రాతప్రతులను పరిశోధించినవారికి తెలిసినసంగతే. అందులో విషయములు కవుల నోళ్లలో పడి బుద్ధిపూర్వకముగానూ, కొంతదానూకూడా అనేకవికారములకు లోనౌతవి. ఒకడు మరియొకణ్ణి మించవలెనని తనపాండిత్యము చూపించి, ఉన్నదానిని మార్చి, లేనిదానిని కూర్చి, ఉన్నదానిని పెంచి లేక కుదించి, అద్భుతవిషయములను చేర్చి, సాధారణవిషయములను ఆశ్చర్యావహములుగా చేసి, ఎన్నోమార్పులను కలుగజేస్తూంటారు. ఇట్టిగ్రంథములను పరమ ప్రమాణములుగా స్వీకరించడము సాహసమే. గ్రంథములోని విషయములు శాసనములలోని విషయములను స్థిరపరుపగలుగునేగాని, చారిత్రకముగా వానికి ప్రత్యేకవిలువను ఇవ్వుటకు వీలులేదు. గ్రంథస్థవిషయములు శాసనములమూలమున స్థిరపడును. శాసనాధారములు లేనప్పుడు చారిత్రకముగా గ్రంథములు నిరుపయోగములు.

దక్షిణహిందూదేశమున అశోకుని నాటి నుండియు శిలాశాసనములు కానవచ్చుచున్నవి. అవి సంఖ్యలో వెనుకకు పోవపోవ తక్కువవౌతున్నమాట నిజమే. ఆరోశతాబ్దమునుంచిన్నీ మనకు శిలాశాసనములసంఖ్య హెచ్చవుతున్నది. తామ్రశాసనములుకూడా పల్లవులకాలము నుంచిన్నీ ఎక్కువవతరముగా కనిపిస్తున్నవి. క్రీస్తు మొదటి శతాబ్దములలో నాసిక, అమరావతి, మదుర, తిరుచునాపల్లి, మొదలైనచోట్ల బ్రాహ్మీలిపిలో కొన్ని శాసనములు కానవచ్చినవి. కాని వీటివల్ల సంగమ వాఙ్మయస్థితిని నిర్ణయించడానికి తగిన ఆధారాలు కనబడలేదు. తిరుచునాపల్లిప్రాంతములలో కనబడిన చిన్న శాసనములు తమిళ భాషలో ఉన్నవని నిర్ణయించడానికి కె. వి. సుబ్రహ్మణ్యయ్యరుగారు చాలా తంటాలుపడినారు. అవి ప్రాకృతశాసనములే అని రుజువు చేయడానికి (New Indian Antiquary) లో వ్రాసిన వ్యాసములో నేనున్నూ తంటాలుపడినాను. దక్షిణదేశశాసనముల చరిత్రను బట్టిగాని, వాఙ్మయచరిత్రనుబట్టిగాని ఆలోచిస్తే ఈప్రాంత మంతట్లోనూ ప్రాకృతభాషే ప్రచారములో ఉండినట్లు తెలుసుకోవచ్చును.

తమిళభాషలో వ్రాయబడి కాలము నిరూపింపబడిన ఒక్కశాసనమున్నూ ఆరవశతాబ్దానికి పూర్వపుది లేదని తమిళవిద్వాంసులే ఒప్పుకున్నారు. ఐనా అంతకు పూర్వము తమిళభాషావాఙ్మయ ముండక కూడదా అని శంకించి, ఉన్నదని నిర్ధారణ చేయడానికి విద్వాంసులు పూనుకుంటున్నారు. అనేకవిధముగా కన్నడులుకూడా క్రీ. శ. మూడో, నాలుగో శతాబ్దపు ఒక గ్రీకుభాషలోని ఒక ప్రహసనములో గ్రీకుభాషలో లేని కొన్ని వాక్యములు కనబడగా, ఆవాక్యములు కన్నడవాక్యములని నిర్ణయించడానికి ప్రయత్నము చేసి విఫలమనోరథులైనారు. అట్లే తెనుగు వాఙ్మయమునకుకూడా ప్రాచీనతను కల్పించడానికి ప్రయత్నం చేసినవారు లేకపోలేదు. అట్టి అభిమాన ముండడము సహజమే. కాని తగిన ఆధారములు లేనప్పుడు శాస్త్రదృష్టితో పరిశోధన చేసేవారు ఎట్టిసిద్ధాంతమును చేయడానికీ పూనుకోనరు. తమిళసంగముగ్రంథములని చెప్పబడేవి వివిధకవుల చిన్న చిన్న కావ్యముల సంకలనములు. వీటిలో కొన్ని తెనుగులోని 'దేశింగు రాజుకథ', 'బాలనాగమ్మకథ' మొదలైన పదములవంటివి. ఒక్కటి కూడా పెద్దగ్రంథముగా చెప్ప దగినది లేదు. నోటిపాటలలోనూ, వానిని ఒకచోట కూర్చినవారి చేతుల్లోనూ, వాటిపై వ్యాఖ్యానములు వ్రాసినవారి చేతుల్లోనూ, తర్వాత వ్రాతప్రతులమూలమున వ్రాయసగాండ్ర చేతుల్లోనూ, ఆతరువాత వాటిని ముద్రణమునకు తయారుచేసిన పండితుల చేతుల్లోనూ ఎన్నోమార్పులు పొందిన గ్రంథములలోని విషయముల కపార్థములు కల్పించిన్నీ, లేని విషయములను ఊహించిన్నీ, సిద్ధాంతములకు సరిపడని విషయములను పరిహరించిన్నీ కూర్చిన చరిత్ర విశ్వాసార్హము కానేరదు. ఇంతవరకున్నూ స్వామినాథయ్యరుగారున్నూ, మరికొందరున్నూ ప్రకటించిన గ్రంథములు అసమగ్రము లనిన్నీ, వారు చేకొన్న పాఠములలో ఎన్నో సందేహాస్పద విషయము లున్నవనిన్నీ, గ్రంథములలో ఒకచోట ఉండవలసిన పద్యములు మరొక్కచోట చేరి ఉండవచ్చు ననిన్నీ, అందుచేత వాటి అర్థము దురవగాహముగా ఉన్న దనిన్నీ, వారే గ్రంథపీఠికలలో వ్రాసుకొన్నారు. పెద్దగ్రంథములైన శిలప్పదికారము, మణిమేఖలై అనే గ్రంథముల కాలముకూడా ఇప్పటికిన్నీ సరిగా నిర్ణయము కాలేదు. గ్రంథములోని జ్యోతిష వివరములనుబట్టి ఆ గ్రంథములు ఏనిమిదో శతాబ్దములో బయలువెడలినవని స్వామికన్నుపిళ్లె మొదలైన జ్యోతిశ్శాస్త్రపండితులు తెలియజేసినారు. ఆ గ్రంథములు సంగముకాలములోనివని నమ్మేవారు వారు నిర్ణయించిన కాలము సరికాదని వాదిస్తున్నారు. స్వామికన్నుపిళ్లెగారి నిర్ణయమునకు ఆనాటి ఆధారమైనా ఉన్నది. వీరి కదికూడా లేదు.

ఇట్టి యవస్థలో ఉన్న సంగపుగ్రంథముల కాలమును నిర్ణయించడానికి ఒక్కటే మార్గమున్నది. అది భాషాచరిత్రమునకు సంబంధించినది. భాషాప్రాచీనత ననుసరించి ఇంచుమించుగా ఆగ్రంథములకాలమును నిర్ణయించవచ్చును. ఈవిషయమును నీలకంఠశాస్త్రిగారు చక్కగా గుర్తించినారు. "చోళులచరిత్రము — రాజ్యపద్ధతి" (Studies in Chola

History and Administration) అనే గ్రంథములో వా రిట్లు వ్రాసినారు — (పుట. ౮-):

"ఈరీతిగా తేలిన కష్టసమస్యలనుగూర్చి సిద్ధాంతము చేయుటయు, ఈవ్యాసోద్దేశము కాదు. సంగమువాఙ్మయము విస్తారమైనది కాకపోయినా దానినిగూర్చిన చారిత్రకభాషా విషయములు చాలా చిక్కులతో గూడి ఉన్నవి. వాటినిగూర్చి సర్వతోముఖముగా, సక్రమముగా విచారింప అర్హతగల విద్వాంసులు చాలా తక్కువగా ఉన్నారు. వాటినిగూర్చిన పర్యాలోచన ఇంకా ఆరంభము కాలే దనే చెప్పవచ్చును. చరిత్రకారుడు ఆ వాఙ్మయములోని గ్రంథముల పౌర్వాపర్యమును కాలనిర్ణయమును చేస్తాడేమో అని భాషాశాస్త్రజ్ఞుడు నిరీక్షిస్తున్నాడు. అట్టి చారిత్రకజ్ఞానము లేకపోతే భాషాచరిత్రమును దాని వివిధావస్థలనూ నిర్ణయించడానికి వీలు లేదు. ఇట్లుండగా ఇతరవిషయములైన సాక్ష్యములవల్ల ఏట్టిప్రయోజనమున్నా కనబడక చరిత్రకారుడు భాషాపరిణామ విషయమున భాషాశాస్త్రజ్ఞు లేమైనా కృషిచేస్తారేమో అని నిరీక్షిస్తున్నాడు" అని.

ఇంతవరకున్నూ సంగముగ్రంథముల భాషననుసరించిన పరిశోధనలు ఎక్కువగా జరుగలేదు. భాషాపండితులైన శివరాజపిళ్లె వంటివారు ఈకార్యమునకు పూనుకొనవలసి ఉన్నది. అట్లు పూనుకొనక పిళ్లెగారు 'ప్రాచీన తమిళుల కాలనిర్ణయము' (The Chronology of the early Tamils) అనేగ్రంథములో ఒకక్రొత్తమార్గము నవలంబించినారు. వారు సంగమువాఙ్మయములో కనబడే అద్భుతములు, అసందర్భములు, వివిధవిషయముల నన్నిటిని విడిచిపెట్టినారు. తరువాత ఈ తమిళ వాఙ్మయములో వారికి మూడు అవస్థలను తెలియజేసే పట్టులను ప్రత్యేకించి వాటికి ప్రాకృతికావస్థ, నైతికావస్థ, మతావస్థ అని పేరుపెట్టినారు. ఈ అవస్థలలో ప్రాకృతికావస్థ మొదటిదనిన్నీ, నైతికావస్థ తరువాతిదనిన్నీ, మతావస్థ తుదిదనిన్నీ నిర్ణయము చేసుకొన్నారు. ప్రాకృతికావస్థలో మనుష్యుడు దేహధారణముకోసము, అన్నపానములకొఱకుమాత్రము పాటుపడుతూ ఉండేవాడట. జీవితసౌకర్యములు కొంతవరకు సమకూడినతర్వాత సంఘములుగా చేరి నీతి నలవరచుకొన్నాడట. ఆ తరువాతనే ఈశ్వరుడు ఆత్మ మొదలైనవాటి విచారమునకు దిగినాడట. ఈ సంగమువాఙ్మయము ప్రాకృతికావస్థకు సంబంధించి ఉండవలెనట. కాబట్టి ప్రాకృతికావస్థకు సంబంధించిన సంగంవాఙ్మయపు పద్యములే ఆకాలపు చరిత్రనిర్మాణమునకు పరమాధారములట. కాబట్టి వాటినే ఆధారములుగా చేకొని తమిళుల ప్రాచీన చరిత్రమును నిర్ణయించడానికి ఆయన పూనుకొని తన గ్రంథమును సాగించినారు. సమకాలికులై ఉండవచ్చునని తా నూహించిన కొద్దిమందిపురుషులను మాత్రమే తీసుకొని ఒక పెద్ద పట్టికను ఏర్పాటుచేసినారు. వీ రింత యత్నముచేసిన పరిశ్రమ అసాధారణ మైనదని ఒప్పుకోక తప్పదు. కాని వీరిప్రయత్నము కూడా సంగంకాలనిర్ణయ విషయమున కృతార్థతను పొందలేదు.

పైని చెప్పినవిషయములనుబట్టి ఇప్పటివరకున్నూ క్రీ. శ. ఆరోశతాబ్దమునకు పూర్వము తమిళవాఙ్మయ మున్నదని చెప్పడాని కాధారములు కానరాలే దని స్పష్ట మౌతున్నది. సుమారు ఈ శతాబ్దములోనే తక్కిన ద్రావిడ వాఙ్మయములలో కూడా పెద్ద గ్రంథములు లేకపోయినా వాఙ్మయము కలిగి ఉండడాని కనుకూలమైన పరిస్థితులను సూచించే పద్యములున్నూ, గద్యములున్నూ శాసనములలో కనబడుతున్నవి. కాబట్టి తమిళ, ఆంధ్ర, కన్నడములు మూడింటిలోనూ ఏకకాలమునందే వాఙ్మయము బయలుదేరడాని కారంభించిం దనిమాత్రము ఇప్పటికి చెప్పవలసిఉన్నది. అంతకు పూర్వపు భాషావస్థలను నిర్ణయించడానికి తగిన ఆధారము లింతవరకున్నూ బయలుపడలేదు. ఉన్న ఆధారములనుబట్టి మాత్రే ప్రాకృతభాషలే దేశములో వాఙ్మయమునందు వినియోగపడుతూ ఉండే వనిన్నీ, ప్రాకృతభాషల వ్యావహారికరూపములుగా ఉండిన ద్రావిడభాషలు గ్రంథస్థము లగుటకు ఆరోశతాబ్దప్రాంతమున ఆరంభించిన వనిన్నీ చెప్పవలసిఉన్నది.

ఈవ్యాసరచనకు తోడ్పడినగ్రంథములు:

1. Tamils 1800 years ago—by Kanakasabha Pillai.
2. The Beginnings of South Indian History — by Dr. S. Krishnaswami Ayyangar.
3. Historical sketches of Ancient Deccan—K. V. Subramanya Iyer.
4. History of the Tamils — P. T. Srinivasa Iyengar.
5. Studies in Tamil Literature and History — V. R. Ramachandra Dikshitar.
6. The Pandyan Kingdom — K. A. Nilakantha Sastry.
7. Studies in Chola History and Administration — K. A. Nilakantha Sastry.
8. The Cholas — K. A. Nilakantha Sastry.
9. History of the Pallavas of Kanchi — R. Gopalan.
10. The Chronology of the Early Tamils — K. N. Sivaraja Pillai.
11. Tamil Studies — M. Srinivasa Iyengar.

తక్కువ వ్యయమునకే

ఎక్కువ మోటారు సౌకర్యములు

వాక్సుహాల్

వాక్సుహాల్
ప్రత్యేకాంశములు
చాలాకాలము వినియోగపడును. హాయిగా ప్రయాణము సాగింపవచ్చును.
కంట్రోల్లు సింక్రో-మెష్.
ఓవర్ హెడ్ వాల్వు ఇంజను. మితవ్యయముతో కూడిన కార్బ్యురేటర్.
అనుకూలమైన సీట్లు.
అందమైన ఆకారము.
నికట్టుముతో కూడినది.

ది వాక్సుహాల్ రేంజి.


10 హెచ్. పి. ఫోరు. ప్రపంచమున అన్నిటికంటె ఎక్కువ మితవ్యయముతో కూడినది.

12 హెచ్. పి. ఫోరు; 12 హెచ్. పి. కారు—గాలెన్ 35 మైళ్లు వచ్చును.

14 హెచ్. పి. సిక్సు. సౌకర్యముతో కూడిన ప్రయాణము చేయవచ్చును.

అందరు దీనిసేకావలెనని కోరుచున్నారు.


25 హెచ్. పి. సిక్సు ప్రపంచమున పోటీనెదుర్కొనుటకు ప్రత్యేకముగా తయారుచేయబడినది.



సింప్సన్ అండ్ కో., లిమిటెడ్,
మదరాసు ఉదకమండలము తిరుచునాపల్లి.

మరల చెవర్లెట్!

అనుభవమున్న "ట్రక్ మేన్" ప్రతివాడును చెవర్లెట్‌నే కోరుచుండును. రోడ్డుపై ప్రయాణము హాయిగానుండును. మితవ్యయముతో కూడినది. ఎట్టి వాతావరణ పరిస్థితులలోగూడ అతివేగమున పనిచేయును. చాలాకాలము నమ్మకముగా వినియోగపడును.



ప్రయాణము

నమ్మకమైనది. CHEVROLET మితవ్యయముతో కూడినది.

పూర్తి వివరములను ఫోన్ ద్వారా తెలుసుకొనుడు లేదా ఈదిగువ ఎడ్రసుకు వ్రాయుడు

SIMPSON & CO., LIMITED,

MADRAS OOTACAMUND TRICHINOPOLY

"రమ్యాలోక" సమీక్ష

కురుగంటి సీతారామయ్య

ఇది శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారు రచియించిన నూతనగ్రంథము. వెనుకటివాని వలెగాక యిది విలక్షణమైనది. దీనిని చదివిన వెంటనే యందలి ప్రాశస్త్యము నుగ్గడింపవలె నని ప్రేరణము జనించెను.

స్వవిషయము

నేను నాకించిజ్ఞత్వము నెరుగకపోలేదు. ఈగ్రంథముయొక్క సమీక్షను రచించుటకు నా కట్టి యధికారమును లేదు. నవ్యుడను గాను. నలువదికి మించిన వయసు కల్గి ప్రాత యభిప్రాయములతోను, నాశయములతోను నిండినవాడను. ఆంధ్రభాషయందు ప్రజ్ఞకల వాడను కాను. సంస్కృతము నా యభిమాన భాష. కవిత చెప్పుగ నాకసలే లేదు. ప్రకటితముగా ఒక్కపద్యమైనను నాది లేదు. ఇట్టి నేను శ్రీ సుబ్బారావుగారి గ్రంథమును పరిశీలించుట మిక్కిలి సాహసము నిస్సహాయుడనై ప్రకృతికి లొంగి వ్రాయుచున్నాను. ఎక్కడనైన — కాదు కాదు – యిందంతటను గ్రంథకర్తగారి యభిప్రాయములను కనుగొనకపోయినగాని, పొరబాటొనర్చినగాని క్షంతవ్యుడను.

సందేహము

గ్రంథకర్తగారిపద్య మొకటి యిచ్చట మిక్కిలి ప్రస్తుతముగా నగపడుచున్నది.

"కానబడె కనుమాన ప్రమాణమునకె
అంద నందని పరతత్త్వ మవల నుంచి
పంచభూతదృశ్యంబైన ప్రకృతి యొకటె
సన్నిహితలక్ష్య మనిదియె వచస్సు నేడు."

ఎట్లు గ్రంథకర్తగారికి పరతత్త్వ మంది యందకుండునట్లున్నదో యట్లె గ్రంథకర్తగారి తత్త్వము నాకుగూడ నంది యందకట్లున్నదనక తప్పదు. గ్రంథకర్తగారి కెట్లె దుటనున్న ప్రకృతి లక్ష్యమయ్యెనో యట్లె వారి యక్షరరాశి నాకు లక్ష్యమైనది. ఇచ్చట మరియొకవిషయము చెప్పవలసి యున్నది. నేను తెల్పు నీక్రిందివిషయములో నెచ్చటనైన కవిగారి యభిప్రాయమునకు భిన్నముగా నుండవచ్చును. రచియించి ప్రకటించినంతవరకును మాత్రమే వారి యధికారము. శబ్దమెప్పుడు వెలువడెనో యప్పుడె యది శక్తులు మూటికిని లోబడవలెను. నే నెంత ప్రయత్నించినను నాయల్పబుద్ధికి తగినంతనే గ్రహింపగలనని నాకు తెలియకపోలేదు.

అనుబంధచతుష్టయము

మొదట నీగ్రంథముయొక్క యనుబంధచతుష్టయమును వివరింతును: (౧) రసవంతమగు సాహిత్యలక్షణము విషయము. లక్షణగ్రంథములు సామాన్యముగా తలకొప్పి పుట్టించును. కాని యిది మొదటినుండి తుదివరకు రసవత్తరముగా నున్నది. కేవల నవ్యాంధ్రకవితాలక్షణముకే గాక నవ్యాంధ్రభాషాలక్షణములుగూడ ప్రాస్తావికముగా నిరూపింపబడినవి. ఏది చెప్పినను రసవచ్ఛబ్దజాలములో చెప్పబడినది. మరియు సామాన్యసాహిత్యవిషయము లుగ్గడింపబడి యవి నవ్యాంధ్రకవిత్వమందు సమన్వయింపబడినవి; (౨) రెండవది ప్రయోజనము. లోకోపకారమే ప్రయోజనము. ఇంతవర కిట్టిగ్రంథము వెలువడకుండుటచే దాని విలువ (ప్రయోజనము) మరింత హెచ్చుచున్నది; (౩) మూడవది సంబంధము. ఉపపాద్యోపపాదకసాధ్యసాధకాదు లెన్నియో స్ఫురించును. కాని నాకు లక్ష్యలక్షణసంబంధము ముఖ్యముగా స్ఫురించుచున్నది. ఇంతవరకును శ్రీసుబ్బారావుగారు లక్ష్యములనే రచియించి యున్నారు. ఇప్పుడు వానియన్నిటియందును ననుస్యూతముగా కన్పడునట్టియు, వారికి అనుభవముచే సాధనలో నున్నట్టియు లక్షణములను తెల్పుకాల మాసన్నమైనందున నీగ్రంథము వెలువడినది. కావున వారి వెనుకటి వానికిని దీనికి నుండుసంబంధము లక్ష్యలక్షణాత్మకమని వేరుగా చెప్పబనిలేదు. లక్ష్యముల వెనుకనే గదా లక్షణము నిర్దిష్టమగుట; (౪) నాల్గవ యనుబంధ మధికారి. వెంటనే సహృదయుడు, జిజ్ఞాసువు నధికారు లని తోపకమానదు. ఇట్లనుబంధచతుష్టయ నిర్దేశానంతరము ౧౯౧౦-౧౧ నాటి కవిత్వస్థితిని గూర్చి కొంచెము ముచ్చటింతును.

పూర్వస్థితి

నవ్యాంధ్రకవితకు పునాదులు దాదాపు ౧౯౧౦-౧౧ సంవత్సరప్రాంతమున, నన గా షుమా రిరువదియెనిమిది వత్సరముల క్రిందట వేయబడినవని మనము చెప్పవచ్చును. ౧౯౧౦-౧౧ నాటికే శ్రీవీరేశలింగంగారు మొదలగు వారు, ముఖ్యముగా కేంకపేంద్ర ఘటాపంచాననులు సారస్వతకాననమున నూతనమార్గముల కంచనాలు వేయుచుండిరి. గ్రంథములలో పరోక్షులుగా నున్న కవులు ప్రత్యక్షులగుటకు ప్రయత్నించు చుండిరి. భాషావిషయమున గూడ పట్టు సడలించుటకు ప్రారంభించిరి. ఈ కార్యముల ముఖ్యముగ ప్రవర్తించినవారు తిరుపతి వేంకటేశ్వరకవులు. ఏనాడు శ్రీనాథాదుల కాలములో వింటిమో! తరువాతి కవు లందరును గతానుగతికములను కావ్యములను శబ్దమే పరమావధిగా పెట్టుకొని రచియించుచుండగా నీ తిరుపతి వేంకటేశ్వరులు భగవత్కృపచేత నధావనిధానమునకు గడంగిరి. అందు వా రనుసరించిన కవితాపద్ధతి వారి

గ్రంథముల నుపయోగించుటయేగాక రాబోవు మార్పునుగూడ సూచించెను. ఇట్లు సారస్వతమునకు చేసిన మేలునకు వారు సర్వదా సంస్మరణీయులు. అప్పటినుండి రెండు పద్ధతులు సారస్వతమున నాటబడెను. మొదటిది "స్వానుభవభావ్యములను విప్పి" వ్రాయుట; రెండవది "ఇంపుఘటిల్లు తెనుగు పలుకుబడి."

బ్రహ్మ ; నవ్యాంధ్రసాహిత్యదండి

రెండువ్యక్తు లీ నవ్యాంధ్రకవితామార్గదర్శి పదవికి పోటీచేయుచున్నారు. కొంతకాలము క్రిందట గోలకొండ పత్రికలో నేను శ్రీ సుబ్బారావుగారినిగూర్చి యొక వ్యాసమును వ్రాయుచు నందు శ్రీ సుబ్బారావుగారి యొక్కయు, శ్రీ గురజాడ అప్పారావుగారి యొక్కయు నవోద్యమస్థానమునుగూర్చి వ్రాసియుంటిని. అందలి యొక్క వాక్యము ననువదించుచున్నాను. "అప్పారావుగారు భాషాసంస్కర్త. సుబ్బారావుగారు కవితామార్గ సంస్కర్త." శ్రీ అప్పారావుగారికి కవితామార్గ సంస్కారము ప్రక్కవాద్యమువంటిది. కాని శ్రీ సుబ్బారావుగారి కది ప్రధాన సాధన. కాని యీ రెండు వ్యక్తులలోను బ్రహ్మత్వము శ్రీసుబ్బారావుగారికే యిచ్చుట సమంజసమని నాయభిప్రాయము. మరియు నాత్రోవను నిరంతరసాధన చేయుచున్నవారు శ్రీ సుబ్బారావుగారు. ఇదిగాక వీరి మార్గము ననుసరించిన తరువాతివా రందరును వీరినే భావనాగురువుగా నంగీకరించినప్పుడు వీరికే యీగౌరవమునకు తగుదు రనుటలో బొరబా టుండదు. మాన్యులు శ్రీ తల్లావఝుల శివశంకరశాస్త్రిగారు "ఆధునిక కవిత్వమునకు శృంగకంకణము ఆదిగ్రంథమని అస్మదాదుల ఆశయము" అని శృంగకంకణ రజతోత్సవసంచికకు నీరాజన మిచ్చినారు. నవ్యాంధ్రసాహిత్యప్రవక్తలే యట్లనునపు డిక మన కావిషయమున సందేహ ముండకూడదు.

ఇప్పు డీనవ్యకవిత యపారముగా పెరిగి పోయినదని లోకమున వాడుక. ఎంత పెరిగిన దనుకొనినను సహారాలోని పచ్చికబయళ్లవలె కొందరి కృతులుమాత్రమే సహృదయహృదయాహ్లాదకరములుగా నున్నవని చెప్పవలసినందులకు నన్ను మన్నింపవలయును. ఏది యెట్లున్నను నవ్యకవిత యనుపేరుతో కొంత సారస్వతము ప్రబలియున్నది. తీవ్రవాదులు తమకవితయందు [illegible]కవితకంటె సార్థక్య మున్నదని వాదించుచున్నారు. కాని యీసార్థక్య మెచ్చట నున్నది? అది యేలక్షణములు గలది? యనుప్రశ్నముల కింతవర కెవ్వరును తృప్తికరముగ సమాధాన మిచ్చుట కలుగలేదు. ఎచ్చటనో యుపన్యాసములలోనో, సంభాషణములలోనో, పత్రికలలోనో, కొందరు దీనిని చెప్పుటకు ప్రయత్నించిరిగాని సమగ్రముగా నెచ్చటను కానము. దానిని సమగ్రముగా తెలియ జెప్పుటకుగూడ శక్తి కావలసియున్నది. కవులు కొందరు తమపద్యములకే కొన్నిటి కర్థము చెప్పలేని స్థితియం దున్నారని నా యనుభవము. ఇటీవలలో నిట్టిసాహిత్య లక్షణగ్రంథమును సర్వతోముఖపాండితిగల శ్రీశివశంకరశాస్త్రివంటివారు వ్రాయుదురని యనుకొనుచుంటిని. నవ్యాంధ్ర సాహిత్య పరిషదధ్యక్షుల యుపన్యాసము లన్నిటిని కడు జాగ్రత్తతో చదివితిని. పైప్రశ్నల కిట్టిసంపూర్ణ సమాధానమును రాకపోగా తామే తీర్మానముచేసికొన వలెనని యభిప్రాయములను కొంద రుల్లేఖించి విషయమును గహనముచేసిరి. ఇట్టిస్థితిలో నీ "రమ్యాలోకము" వెలువడినది. శ్రీ సుబ్బారావుగారీగ్రంథమును రచించి యాంధ్రలోకము యొక్క కృతజ్ఞతకు పాత్రులైరి. నవ్యాంధ్ర కవిత్వగ్రంథరచనయందు శ్రీ సుబ్బారావుగా రెట్లు ప్రథము లనిపించుకొనిరో, తత్సాహిత్య లక్షణగ్రంథకర్తలలో ప్రథమస్థానమునుగూడ బడసిరి. వీరిని నవ్యాంధ్రసాహిత్యదండి యని పిలుచుట తప్పుగాదు.

శక్తి

సాహిత్యలక్షణ గ్రంథమును రచించుట సామాన్యకార్యము కాదు. అది కొంతవరకు విమర్శనాశక్తికి సంబంధించిన కార్యము. అప్పు డప్పుడు సంభాషణములలో వీరికి సృష్టిశక్తితోబాటు విమర్శనాశక్తి యున్నట్లు వ్యక్త మగుచున్నప్పటికి, సిద్ధాంతగ్రంథ రచన తరువాతకాని యిట్టిగ్రంథమును రచించుశక్తి యున్నట్లు స్పష్టము కాలేదు. ఇట్టిశక్తిని వారి కాప్తమిత్రులలో నొకడనగు నాకడ కూడ దాచుట యాశ్చర్యము. ఇటీవల "ఆంధ్రసారస్వతమార్గములు" అను విషయముపై వీ రాంధ్రవిశ్వవిద్యాలయ పక్షమున నిచ్చినయుపన్యాసములను విను భాగ్యము నాకు లభించినది. అవి విన్నప్పు డీయనసామర్థ్య మమోఘమైనదని నాకు స్పష్ట మయ్యెను. ఆ యుపన్యాసములను గ్రంథరూపమున విద్యాలయమువారు ప్రకటింతురని యాశించుచున్నాను. ఆయుపన్యాసములయందు వా రుపయోగించిన యాంగ్లభాష, నింగ్లీషున కార్లైలు, న్యూమెను మొదలగువారి భాషతో బోల్పనగును. రమ్యాలోకమువలెనె యదికూడ నొకకావ్య మన దగును.

సంస్కృతమున దండ్యాచార్యులు, పండిత రాయలు మొదలగు నల్పసంఖ్యాకు లెవ్వరో తప్ప కవులైన లాక్షణికులు గానరారు. ఆంధ్ర సారస్వతమునగూడ నేభట్టుమూర్తివంటివారో యల్పసంఖ్యాకు లగపడుదురు. ఆంగ్లవాఙ్మయమును నవలోకనచేసినగూడ నేకొలెరిడ్జి ఆర్నాల్డువంటివారో యల్ప సంఖ్యాకులే యగపడుదురు. సృష్టియు విమర్శనమును పరస్పరవిరుద్ధగుణములుగల శక్తులని చెప్పుదురు. ఎట్లు లక్ష్మీసరస్వతులు శ్రీసుబ్బారావుగారి నాశ్రయించిరో యట్లే సృష్టి విమర్శనములు రెండును వీరియందు పొందుపడెను. ఈయన హృదయము ఋష్యాశ్రమమువలె మిక్కిలి పవిత్రమైనది. సహజశత్రుత్వముగల జంతువులు ఋష్యాశ్రమమున మైత్రితో నెట్లుండునో పరస్పర విరుద్ధములుగ కనపడుశక్తు లీయనయందు తమ యందచందములతో కలిసి యున్నవి. శ్రీ శివశంకరశాస్త్రిగారివద్దకూడ నీ శక్తులు రెండు నున్నవి.

వచ్చేది రైతురాజ్యం
ఏలేది రైతుసంఘం

సుభాస్ బాబు
విజయం విన్నా,—
కాంగ్రెసులోని
తీవ్రవాదుల విజృంభణ
చూచినా,—
ఫెడరేషన్
విషయంలో
నాయకుల
దృక్పథం
ఆలోచించినా,
కేలేది
ఇది

సారథి

"రైతు బిడ్డ"

యీ సత్యాన్ని చాటటానికి

త్వరలో వస్తున్నది.




For Booking apply to :—
SARATHI FILMS LTD.,
159, Lloyds Road, Royapettah P. O.

Telegrams : "SARATHFILM"
Telephone : 8436

క్రాస్లీ

ఆయిల్ ఇంజనులు — **గాస్ ఇంజనులు**



ప్రపంచమున వివిధప్రాంతములలోను ఈమధ్య ఆర్థికదుస్థితి ప్రబలుటచే తక్కువ వ్యయమునకే పనిచేయించుటకు అనుకూలించు హెవీ ఆయిల్ ఇంజను ఎక్కువగా ఆచరణలోనికి వచ్చినది.

మావర్కుషాపులో ఆయిల్ ఇంజనుల సందర్భమున ఎక్కువ అభివృద్ధిసాధనములను చేకూర్చగల్గినందున ఈ ఫలిత మేర్పడినది. ఫ్యూయల్ కణ్సంప్షన్ 50 0/0 తగ్గినది. గంట కగువ్యయము 80 0/0 తగ్గినది. మాన్యుఫాక్చరులో చేసిన మార్పులవలన, క్రూడ్, రెసిడ్యుయల్ ఆయిల్ వాడుటవలన ఈ అభివృద్ధికలిగినది.

ఇంటర్నల్ కంబస్టన్ ఇంజనులను మేము 70 సం॥నుండి తయారుచేయుచుంటిమి. మాపనులకు జగద్విఖ్యాతిగలదు. డిజైన్, మెటీరియల్, వర్కుమన్‌షిప్ అన్నీ దివ్యమైనవి. వీటిని వాడుకొనుట కగుఖర్చు చాలతక్కువ.

క్రాస్లీఆయిల్, గాస్ ఇంజనులు హారిజాంటల్, వర్టికల్ డిజైనులుగలవి వివిధరకములు 2¾ B. H. P. మొదలు 8,000 B. H. P. వరకు గలవు.

క్రాస్లీ ఇంజనులు బ్రిటిషుఇంజనీరింగు స్టాండర్డ్సు అసోసియేషను వారికి అన్ని విధముల అనుకూలమైనవి.

ప్రపంచమున వివిధప్రాంతములలో 1,30,000

క్రాస్లీ ఇంజనులు అమ్మబడినవి.

BINNY & Co. (Madras) Ltd.,

7, Armenian Street, MADRAS.

Agents For : CROSSLEY BROTHERS, LIMITED

OPENSHAW, MANCHESTER, ENGLAND.

Sub-Agents for Andhra Districts :—

PYDA CHINA VENKATARAMANA BROS., COCANADA & VIZIANAGARAM.

వాఙ్మయ చక్రము

ఈయనకు తిక్కనాదుల కవితాసంప్రదాయములయం దెంత ప్రతిపత్తిగౌరవము లున్నవో, సంస్కృతాంగ్లముల సాహిత్యలక్షణ సంప్రదాయముల నంత ప్రతిపత్తి గౌరవము లున్నవి. చారిత్రకముగా చూచిన సారస్వత విషయములు కొల మెట్లు చక్రభ్రమణమున నడచుచున్నవో యట్లే చక్రనేమిభ్రమణముతో దిరుగుచుండును. పూర్వసంప్రదాయములపై కొంతకాల మైనవెనుక ప్రత్యేయము తగ్గును ఇది యూకతగా శృంఖలావిచ్ఛేదనము గావింపబడును. ప్రకృతి యెల్లప్పుడును నియమబద్ధగాన నియమము మరల వరలును. ఈ నిదానముగా తత్వములు, క్రిందినుంచి పైకిని, పైనుంచి క్రిందికిని పరిభ్రమించుచుండును. ఒకటే సూర్యోదయమే! ఒకటే సూర్యాస్తమయమే! ఒకటే స్త్రీపురుషప్రణయమే! ఒకటే హృదయావేదనలే! ఒకటే చిత్తోద్వేగములే! ఆనందదుఃఖము లన్ని ప్రాణులందును సమానములే! కాని వానిని వెలిబుచ్చు పద్ధతులు భిన్నవ్యక్తులందు భిన్నములైనట్లే, పునాది యదియే యైనను పైకట్టడములోని మార్పులు భవనమును నూతనము చేసినట్లే, మూలసూత్రములపై ననుసరింపబడుచున్న పద్ధతు లీకవితకు నవ్యత నాపాదించుచున్నవి. ఈవిషయమును శ్రీ సుబ్బారావుగారు చక్కని రసవద్వాక్యములతో నీక్రింది విధముగ తెల్పినారు.

"ప్రాతసామ్ములు కరగించి, పసిడికొల్చి,
క్రొత్తనగలను చేయించుకొనరె జనులు."

ఈ వాక్యములు శ్వేతకేతూపాఖ్యానమును స్మరింప జేయుచున్నవి. ఒకటే మృత్తు! కుండ, చట్టి, మూకుడు నామభేదము! ఒకటే బంగారము! నగలలో భేదము! ఆవిధముననే యవియే శబ్దములు! అదియే వాగర్థప్రణయము! వక్తృపద్ధతిలోని భేదమున, వక్తృదృష్టిభేదమున పృథక్త్వము నాపాదించుచున్నవి. ఈవిషయమునే మరియొక చక్కని యుదాహరణముతో విశదీకరించినారు గ్రంథకర్తగారు.

"నాకీ వాయింపబోగిన వీణమీద
పారసీకగీతంబులు పలుక మనెనె?
ఋషుల నీవారములు ఫలియించినట్టి
పొలమునందు గులాబీలు పూయమనెనె?"

అదియే వీణ! అదియే పొలము! అదియే నాదము, అవియే సప్తస్వరములు! అదియే మట్టి, అదియే బీజావాపసూత్రము! కాని పరిణామము నూతనము! అచ్చట పారసీకగీతము! ఇచ్చట గులాబీపువ్వు! ఎంత చక్కని సాదృశ్యము! కవి తన ప్రతిభావిశేషముచే దేశకాలపాత్రములను తనవెంట నిడుకొని మానవుని హృదయము కరగునట్లు పాడును "కవి సామ్రాట్, కృతుల్ నగల్" అని యొక యాధునికకవి యనినాడు. కమసాలి యాబంగారముతోనే యాయా కాలములకు తగిననగల జేయుటలేదా? కర్షకుడు ఒకటే భూమియందే ఒకటే సూత్రముల నాధారము చేసికొనియే క్రొత్తపంటలను పండించుటలేదా? గాయకుడు ఒకటే సప్తస్వర సమ్మేళనముచేతనే నూతనరాగముల నాలాపన చేయుచుండలేదా? ఎంత నవ్యమైనను ప్రతిదానిక్రిందను సార్వకాలికములై శాశ్వతములగు మూలసూత్రము లుండును. కావున నవ్యతనే మోక్షముగా చూచు నవ్యులకును, దానినే పతనముగా గ్రహించు పురాతనులకును, నది దేశపాత్రముల ననుసరించి కాలపురుషుడు చేయుమార్పనియు, దానివలన ద్వంద్వములకు పాలుగా నవసరములే దనియు మనవి చేయుచున్నాను. నన్నయదానినుండి శ్రీనాథమార్గము నవ్యము! అంతకంటె పెద్దన నవ్యుడు! వీరేశలింగ మింకను నవ్యుడు! సుబ్బారావుగా రంతకంటె నవ్యుడు! ఇప్పటికి దాదాపు వారిమార్గము ముప్పది సంవత్సరములు నడచినది గాన ప్రాత పడవచ్చును. శ్రీ సుబ్బారావుగారి చిత్తసంస్కార మట్లే యున్నదిగాని దేశకాలములు మారుచున్నవి; సుబ్బారావుగారికంటె ముద్దుకృష్ణ నవ్యుడు! ఆ నవ్యత కొన్నిసంవత్సరములు గడచినతరువాత మరల దాని కొకప్రవక్త బయలు వెడలును! విప్లవము! నియమము ననుసరి యొకదాని వెనుక నొకటిగ వచ్చును. సృష్టి, స్థితి, సంహారములు. మరల సృష్టి "ధాతా యథాపూర్వమకల్పయత్" అని శ్రుతి. రాజకీయమున, సాంఘికమున, వ్యావహారికమున, సారస్వతమున, నీచక్రభ్రమణము కనపడుచునే యున్నది! శ్రీ సుబ్బారావుగారు మొదట వ్రాసినపుడు విప్లవమే కనబడెను! ఇప్పుడది సహజమై పలుకుచుండు కాలము వచ్చినది. "కాలో హ్యయం నిరవధి ర్విపులా చ పృథ్వీ" యనుకొని కవి వ్రాయును! దానిని కాలపరిణామమని సహృదయుడు గ్రహించును. వీరిద్దరిసంబంధ మవినాభావసంబంధము. ఈసంబంధమును గ్రంథకర్తగా రీక్రింది పద్యమున చక్కగా విశదీకరించినారు.

"ఈ త్తరోత్తరోత్పన్నసమున్నకులకు
కవుల కంఠము మాత్రంబ వివృతమగు
సహృదయాశ్రాంత చేత నాభాయ లెల్ల
అల్లనల్ల మున్ముక్తమై యవతరించు."

కవి వాక్యములకును ప్రపంచమునకును నడుమగా నొకసన్నని యవనిక యుండు ననియు దానిని సహృదయుడు దొలగించి, కవిభావమును ప్రపంచమునకు విప్పి చెప్పవలెననియు, గ్రంథకర్తగారి యాశయమని నాకు తోచుచున్నది. కాళిదాసు మహాకవియందు కవిని ప్రవక్తయనియు, విమర్శకుని నావేశముగల కవిని పాఠకప్రపంచమునకు తెలియజేయు వ్యాఖ్యాతయనియు తెల్పియున్నాడు. పైపద్యభావ మట్టిదే.

అందరికిని నచ్చునా?

ఒక్క ప్రశ్నను రావచ్చును. శ్రీ సుబ్బారావుగారు తెల్పిన సూత్రము లన్నియు ప్రతినవ్యకవి కవిత్వమునకు వర్తించునాయని. ఇది యొకగడ్డుప్రశ్న! కాని యిక్కడ శ్రీ సుబ్బారావుగారి సాధనయే మన కుత్తరవాది యగుచున్నది. ఆయన తనకృతుల ననేక పర్యాయములు తనస్వవిషయమును తెల్పియున్నాడు. దీనిసారాంశ మిది. "నిర్గుణం కష్టసాధ్యం కావునంచేత తాను పంచ

భూతాత్మకమైన ప్రకృతి నారాధించా నని ఆయన కంఠోక్తిగా చెప్పాడు...ఈన మొదట్నించి ఆస్తికుడు. ఈ ఆస్తిక్యం యీన్ని భావకవిగా చేసింది. అందులో శాక్తుణ్ణి చేసింది. ఈనగ తేవగణం యీన భావగీతిలో చూడచ్చు...అశక్తినే మానసికంగా లలితగాను, వాచికంగా ప్రకృతిమాతగాను ఆరాధించాడు" (ఆంధ్ర వార పత్రిక ౨౦-౧౦-౩౬). ఎందులకు నాట్యము చేయుచున్నదో తెలియని మయూరమువలె, యెందులకు కూయుచున్నదో తెలియని కోకిలవలెగాక యీయన గీతములకు పూర్వరంగముగా నీయనలో విజ్ఞానబీజమును జిజ్ఞాసయు నున్నవి. ఈజిజ్ఞాస యీయనను తత్త్వాన్వేషణమునకు పురికొల్పినది. గురుశుశ్రూష యొనర్చి తత్త్వమును గ్రహింప ప్రయత్నించినాడు. కాని యీయనబుద్ధి కదియందిలేదు. శివశక్తులలోని శివు డందకపోవుటచేత నీయన శక్తి నారాధించినాడు. ఈయర్థమునే యీ క్రింది పద్యరత్నములలో సుద్ఘోషించినాడు.

"కానబడె కనుమూన ప్రమాణమునకె
అందని యందని పరతత్త్వ మవల నుంచి,
పంచభూతదృశ్యంబైన ప్రకృతి యొకటె
సన్నిహితలక్ష్య మనియె వచస్వి నేడు.
అందు నీవిలకుణాతీవ యాత్రికయిన
పృథివినే నవ్యులు సమాశ్రయింత్రు భక్తి
తల్లిగా ధాత్రిగా దేవతామతల్లి
గా, సమస్తపరాపరకార్యములకు.

జ్ఞానమో, మోక్షమో, తదైక్యంబో యనును
నరుని పత్న్యానకెల్ల పరమసిద్ధి
వాగతీతం బదే కాని; వాగ్వ్యయులను
కవుల కది యెట్లు సిద్ధలక్ష్యముగ నొప్పు?"

ఈ జిజ్ఞాసయు, తత్త్వలము సాధనయు నవ్యులలో నెంతమంది వ్రాసినకావ్యములలో కనపడునని ప్రశ్న వేసికొనిన బహుళముగా నా కగపడలేదని చెప్పవలెను. శ్రీ విశ్వనాథ సత్యనారాయణ జాషువాలవంటి యొకరిద్దరిలో పోలిక లున్నవి. ఇతరులలో ప్రకృతి చిత్రవర్ణనము లుండవచ్చును. ప్రకృతిపరిశీలన సామర్థ్యముండవచ్చును. పరిశ్రమ నుడికార ముండవచ్చును. వస్తువైచిత్రి యుండవచ్చును. భావపరంపర యుండవచ్చును. కాని యిట్టి భావపవిత్రతయు, తత్త్వాన్వేషణము, ప్రకృత్యారాధనము, "నమలిన శృంగారము" మరి యెచ్చటను కానము. "ఈనకు లోకం పాకశాల; ప్రకృతి ఉపాస్యదేవత. వ్యక్తు లందరు ప్రేమస్వరూపులు. ప్రకృతంతా కామరహితమైన పవిత్రప్రేమతో నిండి ఉన్నదని యీన ఆశయం. ప్రకృత్యారాధనమే యీనమతం." ఈవిషయము నీయన తనకు తానే యీక్రింది పద్యమున చెప్పకొని నాయభిప్రాయమునకు సాక్ష్యము నిచ్చుచున్నారు.

"ధర్మమనుడు, యోగ మనుడు తత్త్వ మనుడు
ప్రాణి సాధింపగల పరమార్థములకు
తల్లి భావ ప్రధానమాత్రంబ యగుట
భావుకంబె నవ్యులకు తపస్సు లేదు!"

ఇతరులు రసపిపాసులు కావచ్చును. సౌందర్యార్చకులు కావచ్చును. కాని యిక్తి భావాతిపవిత్రతో సౌందర్యార్చన చేసి పరతత్త్వమును సాధింప బ్రయత్నించినవా రితరు డని చెప్పకతప్పదు. కావున నీగ్రంథమునందలి సంపూర్ణలక్షణ మీయనకవితకే వర్తించునని యీ నందరు నవ్యుల కవిత్వమునకు వర్తింపజేయ వీలులే దనియు, చెప్పవలసియున్నది. అన్ని నదులను గంగతో బోల్చనగునా? అన్ని పర్వతములను హిమాలయముతో బోల్పనగునా?

ముఖ్య భేదము

ఈయన తృణకంకణ రచనాకాలమునకు కొంచెము వెనుకనో ముందో వాయువిమానము పరిణామ మొంది యుద్ధములకుకూడ నుపయోగింపబడుట ప్రారంభమయ్యెను. అప్పటివారు, వీరు వ్రాసినకృతులు చూచి, వీరిభావికృతులు, విమానములవలె భూమి నంటక భావనాంబరవీథులలోనే సంచరించు ననుకొనిరి. కాని వీరు భూమిని వదల నందులకు వీరి కాంధ్రలోకము కృతజ్ఞము. నేల విడచి సాముచేయుట పతనహేతువు. అట్లు ప్రపంచమును వదలి కేవల భావాంబరవీథులలో సంచరించుచు, నమాహ్యానిర్దిష్టవస్తువున్నదేశములు కలిగి సహృదయులకుకూడ నందరానివై, యిటు భూమికి గాక యటు స్వర్గమునకుగాక కొన్నికృతులు నిరంతరాకాశయానమున నున్నవి. శ్రీ సుబ్బారావుగారికృతు లట్లుగాక కృతికి జన్మభూమిగా గలిగి, మాతృ యధిదేవతగా గలిగి, సాధనఫలముగా గలిగి, తోడినవ్యులయం దానందజిజ్ఞాసలు కలిగింప సమర్థములై చిరస్థాయి నాశించుచున్నవి. పవిత్రత, సచ్ఛీలము వీరి కృతుల కాధారణములు. ఈ క్రిందిపద్యము తిలకింపుడు.

"శీలమట్టుల నాచితిం జెపరసీక
అహిచిథాన నశ్లీల మనాదరించి,
ప్రేమమంత్ర మహోపాసనామయులను
నవ్యులకుసాధియయ్యె సౌందర్య మొకటె."

శీల మెంత ముఖ్యమో యోచిత యంత ప్రధానము! అశ్లీలము త్యాజ్యము! ఈపరీక్షతో చూచిన కొందరు నవ్యుల కృతు లానునో యనుమానింపవలసియున్నది. ఆనందముతోబాటు ధర్మముకూడా కావ్యమునకు పరమావధి యని యీయన యాశయము.

"మంత్రమహిమా విభూతి బ్రహ్మర్షి గణము
నీతిబాహాబలసమాప్తి నృపకులంబు
నమ్మి, విడిచిరి ప్రేమమాత్రమ్ము; దాని
తమవరాదో కాంతాసమ్మితముగ నేదు?"

ఇందు 'కాంతాసమ్మితతయోపదేశయుక్త' మును మాత్రము నంగీకరించుట కాదా? "సద్యః పరనిర్వృతి" మాత్రమే కాదు కావ్యోద్దేశ్యము కొందరు నవ్యు లంగీకరించినట్లు.

ఉత్తమకావ్య పరీక్ష

పూర్వాలాక్షణికాభిప్రాయములే సాహిత్య విమర్శనమునకు పునాదియని వీరి దృఢాశయము. అందరికంటెను పూర్వుడగు దండ్యాచార్య డీయనకు పరమగురువు.

" రుచిమదిష్టార్థ కోమల ప్రచురశబ్ద
సరమునే కావ్య మనియె నాచార్య దండి."

"ఇష్టార్థవ్యవచ్ఛిన్నా పదావళీ" యను దండివచనము నీపద్యమునందు గ్రథనముచేసి నారు. ఈవిషయమున మరియొకచో నిర్దిష్టార్థ ముకంటె రసవదిష్టార్థమే పరిగ్రాహ్య మనుచు రమణీయార్థ యన నీయిష్టార్థమేయని యీక్రిందివిధమున వివరించియున్నారు.

"కావ్యమందు నిర్దిష్టార్థ లనకంటె
రసవదిష్టార్థమే పరిగ్రాహ్య మగుట,
కవిశబ్దైకరీతియు, రసజ్ఞప్రసాద
వదనవిస్ఫురణయు, ప్రమాణంబు లిందు."

"క్షణేక్షణే యన్నవతా ముపైతి తదేవ రూపం రమణీయతాయాః" అను లాక్షణిక వచనముచే ప్రమాణముగా గొనినారు. ఈరమణీయతయే రసవత్త్వమునకు పరీక్ష. ఈక్రింది యాంగ్లకవి కోలెరిడ్జి యభిప్రాయము నీసందర్భమున చూపవలయునని ప్రార్థనము.

"Not the poem that we have read but that to which we return possesses the genuine quality of poetry" (Biographia Literaria). రమణీయము గాకపోయిన పునః పఠనాసక్తి యుద్భవించునా? కొన్ని కావ్యములు మొదలికిచదివెంటనే యౌదాసీన్యము కల్గును. మరి కొన్ని కొంత చదివిన తరువాత జుగుప్స కలుగ జేయును. ఇంక కొన్ని తుదివరకు చదువగలము గాని మరల చదువ మనసుపుట్టదు. అల్ప సంఖ్యాకములగు కొన్ని మాత్రము పునఃపునః పఠనాసక్తి కల్గించును. ఇవియే యుత్తమ కావ్యములు. భారత భాగవత రామాయణాదు లును, మనుచరిత్రాదులు నట్టివి. శ్రీ సుబ్బా రావుగారి కావ్యములు నట్టివె. తృణకంకణ మేనాడు వ్రాసెను? ఇప్పటికి పాఠకప్రపంచ మానంద మొందుచునేయున్నది. ఇంతకంటె పరీక్ష వలయునా? ఈ పరీక్షతో నవ్యుల కావ్యము లన్నియు పరిశీలించిన నెవ్వరికావ్య ములు నిలుచునో పాఠకులు తామే చూచు కొందురుగాక! శ్రీ సత్యనారాయణ, రామి రెడ్డి, జాషువా మొదలగు నల్పసంఖ్యాకు లెవ్వరో మాత్రమే నాబుద్ధికి తట్టుచున్నారు.

అట్టిదానికి ప్రథమసామగ్రి సంస్కారము. ఈ సంస్కార ముపాదాన కారణము. ఒక్కొకచో నీ సంస్కారముగల కవి వలయు నితరసామగ్రీసాధనములలో కొర వడినను నాతనికవిత్వము సహృదయుల నానందింపజేయును. ఒక్క యుదాహర ణము. "ఎంకిపాట"లను గొనుడు. అం దంతయు ముగ్ధసంస్కారమును పామరుల భాష యుపయోగింపబడినది. కాని శ్రీ సుబ్బారావుగారి "శీలము, ఔచితి, అశ్లీల రాహిత్యము, సౌందర్యార్ద్రవము" నను నీ ముఖ్య లక్షణములు కల్గియుండుటచేతను, కవియగు నండూరివారుగూడ చిత్తసంస్కా రము కల్గియున్నవా రగుటచేతను, జానపదుల దైనను ఎంకినాయుడుబావల పవిత్రప్రేమ, ప్రేమపూర్వక పవిత్రసంభాషణములు, మన యందు సానుభూతితంత్రిని మ్రోగించి రసమున ముంచి తేలవైచును. భాష యట్టిదగుట చేతనే గ్రంథము త్యాజ్యమనువారు సహృద యులు కారని నిస్సంశయముగా ననవలెను. శ్రీ సుబ్బారావుగారి గ్రంథములవలె నిదియు నుత్తమనవ్యకావ్యములలో నొకటియై పునః పునః పఠనాసక్తి కల్గించుచు పారవశ్యతను శాశ్వతస్థానము కల్గియున్నది. మాగుడు పులుసు సహృదయోత్తములను నను బ్రహ్మశ్రీ ఆదినారాయణశాస్త్రిగారియన్న వసేసిన కావ్యమునకు కావ్యత్వమునకు లోటగునా?

ఔచితి ; పదజాలము

వీ రాదరించిన యౌచితిని కొంచెము విచారింతము. తమయౌచిత్యము నీక్రింది పద్య మున తెల్పినారు.

"సంధులు, విసంధులైన సాంస్కృతములు
శబ్దములతోడ సమసించి తీరగానిద."

మిశ్రమసమాసమని వెంటనే బహిష్కరిం తురు వీరు. "తీరగానిన"దాని నాదరింతురు. విసంధియగుటకు వీలుగాదంత కలిసిన దాని నెప్పటికిని వర్జించరాదు. ఇందు వీరు వ్యతిరేకులు గారనియు లాక్షణికులనే యనుసరించుచున్నారనియు నీక్రింది పద్యము వలన తెలియనగును.

"సుప్రసిద్ధదేశ్యంబులకు సిద్ధసంస్కృ
తములతో గల్పదగు, సంప్రదాయమున నెవి
మానుమను ?……………………"

వామనుని పై యంగీకారము నాచరణము నం దుంచినారు మల్లినాథసూరి తనమేఘ సందేశవ్యాఖ్యయందు. ఇట్టిది సమంజసము కాదని యెవ్వ రనగలరు? ఇట్టివిషయము లందు వీరికి ప్రమాణ మేమి యని యడుగ వచ్చును? ఈక్రింది పద్యభాగమును తిలకిం పుడు.

"……శ్రవణసుఖంబు పొందలేని
అవిరళించు రథంగెను వాగునిపులు."

కావున శ్రవణసుఖమే వీరికి ప్రమాణము. శ్రవణసుఖ మిచ్చుశబ్దజాలమును కూర్చుటలో వీరిని చెప్పి మరియొకనిని చెప్పవలయు. జాషువ రామిరెడ్డిగూడ నిట్టిశబ్దజాలమును కూర్చుటలో సమర్థు లనదగును. శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు మృదుపద గుంఫనము కంటె భావగాంభీర్యమున కెక్కుడుస్థాన మిత్తురు. "అపాతకః" కొంతదైన వర్ణ మును స్ఫురింప జేయవట్టి పదజాలగ్రథ నము శైలికి నాతికేశత్వము నిచ్చును. కవియొక్క పాండిత్యప్రకర్ష కాదు కవితకు ముఖ్యలక్షణము; "గూఢతయు జాటిలత్వంబును లేకయుండ" నన్నారు పెద్దన్నగారు. శైశిర్యప్రీతియు, వైదర్భీ రీతియు కవితకు హృదయాహ్లాదకరత్వము నిచ్చును. ఈ "పదబంధసరణి" నీక్రిందిపద్య మున చూపనగును.

"మృదుల పదకోశరముల సమ్మేళనాస్తి
వార్ద్రినవనీతమార్దవ మగుచు నదుపు,
శ్రవణసుఖ మిచ్చు పలుకులోచ్చారణమున
భంగిమ యటందు రీపదబంధసరణి."

నవ్యులు సామాన్యముగా రీతివాదులుగా కనబడుచున్నారు. వామనుడు రీతివాది. "రీతి రాత్మా కావ్యస్య" యని యాయన కోరిక. కాని నవ్యరీతివాదులవలె గాక శ్రీ సుబ్బారావుగారు రసమును రీతిని రెంటిని

సమానమైన దృష్టితో చూచినారు. కవిత్వమునకు కావలసిన ముఖ్యాంశములను "భావ, వస్తు, రచన"లలో భావ రచనల రెంటికిని సమానస్థాన మిచ్చినారు. ఈ రెంటికిని ప్రత్యేకముగా "స్వతః" ఆనందమునిచ్చు శక్తిగలదు. రెంటిలోనొక్క ప్రత్యేకపము నిక వేరె చెప్పవలయునా? శ్రీసత్యనారాయణగారు భావ వస్తువుల కెక్కువప్రాధాన్య మిచ్చువారని నాకు తోచుచున్నది. ఇచట మరియొక్క పద్యము నిట్టియర్థము నిచ్చుదానినే యనువదింతును.

"అన్య దేశ్యంబులను, సంస్కృతాదిపూర్వ
వాఙ్మయస్థశబ్దంబులన్, పాటెరింగి
మచికరింపరు గాన తెనుంగునందు
మధురిమార్థగౌరవముల్ ప్రమాణములుగ."

"మధురిమార్థ గౌరవములు" ప్రమాణములు. ఈ మధురిమచే వెనుక శ్రవణసుఖమనినది.

భాషా విషయము

వీరు జెలిబుచ్చిన భాషాతత్త్వమునుగూర్చి కొంచెముగ సూచ్యటించి మరియొక విషయమునకు పోదును. సంస్కృత మెల్లభాషలకును తల్లి యనియు (ఇట్టి యభిప్రాయ మెల్లకాల ముండును.), గుణములు బిడ్డయందు సంక్రమించినవి యనియు నమ్మువారు వీరు. ఈగుణము జన్యజనక సంబంధ విశేషమును బట్టి మారు ననియు ననుచున్నారు. సంస్కృతము మృతభాష యనువాదమునకు వీరు చక్కని సమాధాన మొసంగినారు.

"అపరస్మృతి యున్న దృశ్యమయి పోయె
నంత్రము ; భావింతు నేను తదమృతజీవ
నము సమస్తభాషా స్తనంధయులకు
ఇచ్చి తాను కృశించినదేమొ యనుచు."

పెద్దలు పిల్లలను సద్గుణశీలుర జేసి తాము విశ్రాంతినొందుట సహజమేకదా! విషయముపై సలహా కావలసినపుడు పెద్దల నడిగినట్లు సందేహము వచ్చినపుడు సంస్కృతము ప్రమాణముగా గొనుటయు సహజమె!

తెనుగు సంస్కృతజన్యమైనను తనచుట్టునున్న భాషలతో సంపర్కముచే పలుకులను, వానినుండి గ్రహించి విశాలమై తత్సమపదములను స్వీయమర్యాదల ననుసరించి స్వీయముల నొనర్చుకొన్న దనియు, నిష్ప్రపదముల పరీక్ష యనవసరమైన దనియు వీరిభావము. ఈ సంపర్కాగత పదజాలముతో, తెనుగు మిక్కిలి మృదువై వరలిన దనియు నీమార్దవము భాషకు సహజగుణమైన దనియు చెప్పుచున్నారు.

"ఈపలుకుబడి యింపుఘటిల్ల తెనుగు
భాషకు నిసర్గకోమలభూషణముగ."

అందువలననే పైదేశపు లీభాషను "(Italian of the East)" అని పిలుచుట తటస్థించినది.

"............బలిమికలిమి
నాచికొని స్వీయకోశకంక ప్రబద్ధ
ములుగ జేసికొన్న సువర్ణపుంజములకు,
అరవ కన్నడ యూజమాన్యంబు గలదె?"

శ్లేషప్రధానముగ నిట్టి సువర్ణములతో చెప్పినారు గ్రంథకర్తగారు!

వ్యావహారిక భాష

వ్యావహారిక భాషలయొక్క సామాన్య మర్యాద యిదియే! గ్రహించి పరిష్కరింపక పూర్వ మన్యభాషలకు సంబంధించినపదము లన్నియు సంస్కృతము లైనవెనుక నాభాషలో విలీనమై, భాషను విశాలముచేసి కావ్యములలోని కెక్కి భాషాకుమారుల నానందింపజేయును. ఇచట నొకరసవ దుదాహరణముచే చూపినారు గ్రంథకర్తగారు.

"క్షేమమ్ములు తిను బహువిధతృణచయమ్ము
త్రావు నానావిధస్వాదు జీవనమును,
కలిసి పరిణమింపవె పాలుగా ధరిత్రి?
శబ్దమేళనతంత్రమై జన్మ్య విధియె."

కొంతకాలమునకు వెనుక నీ శబ్దము లన్నియు కలసి భాష యొకసరసమైనట్టియు, విలక్షణమైనట్టియు నూతనవస్తువై వరలును.

శాబ్దిక విమర్శకులు

ఇట్టి భాషలో వాఙ్మయము పుట్టి పెరుగును. ఈవాఙ్మయము కొంత పెరిగిన వెనుక శాబ్దికుడును, విమర్శకుడును వరలుదురు. వాఙ్మయమును శాబ్దికుడు పరీక్షించి సామాన్య విశేషపరివర్తనములను గుర్తించి సూత్రించును. భాషావాఙ్మయములు శబ్దవిమర్శనా శాస్త్రములకు పూర్వరంగము. భాషా వాఙ్మయములు స్వతంత్రములు. తత్కర్తయగు కవి స్వతంత్రుడు. ఈవిషయమునకు వేద భాషా వ్యాకరణముల నుదాహరణములుగ నిచ్చియున్నారు.

"ఋషులు ప్రతిచేసి పాడిన ఋగనువాక
భాష నాని శాసించడే పాణినిముని."

ఆభాషయే తరువాత మార్పులతో కావ్యభాష యయ్యెను. తరువాత నాగిపోయెను. దేశభాష లట్లుగాక ధారావాహికగా జీవనదులవలె ప్రవహించుచున్నవి. వానిని పాణినీయమువలె సార్వకాలికమగు వ్యాకరణముచే శాసించుటకు వీలులేదు. చూడుడు:

"ధాతునిష్పన్న రూపబద్ధంబ యగును
సంస్కృతంబు; ప్రవాహినీసదృశయగును
దేశభాష. ప్రమాణనిర్దిష్ట మొకటి
ఒకటి స్వస్థానవాగరకోపయోగి."

కవి శాబ్దికుల సంబంధమునుగూర్చి యెంత సున్నితముగను, శక్తిగను, నిరుత్తరముగను చెప్పెనో గమనింపుడు.

"భావగతి కవలంబనవాక్య మగుట
వాక్యసంధాత కవియౌట వాఙ్మయమున,
శాబ్దికుండు పూర్వపాండు కాలాల దెప్పుడు
అవయవవిభాగ మెటు లవయవిని దిద్దు?"

ఇటులనే గీతికిని, కావ్యమునకును రెండును నాదమూలము లైనను భేదము లున్నవి మొదలగు ననేకవిషయములపై పూర్వాచార్యాభిప్రాయ సమన్వయముతో సరసోదాహరణపూర్వకముగ గ్రంథకర్తగారు విమర్శించి సమాధానముల నిచ్చియున్నారు. గ్రంథకర్తగారొకచో కవి శాస్త్రజ్ఞుల కెపుడును స్పర్ధ

యనియు, రాగరక్తతా రాగముక్తతలు వారికి భేదము కల్పించుచున్న వనియు, పరమ నిర్గుణ ములకు సఖ్య మసంభవ మనియు తెల్పుచు న్నారు. రక్తతాముక్తతల కానందమే పర్యవ సానముగాన నిద్దరు మహాపరులే గాన, భిన్నత్వ మాభాసమే గాని వస్తుతః లేదని మనవిచేయు చున్నాను.

లలితకళలు

కావ్యమున కానందము పరమావధి యని యు, నట్టి యానందము రసానుభవము చే కలుగు ననియు, లలితకళ లన్నియు నట్టి యానంద పర్యవసాయులే యనియు రసానుభవమునకు హ్లాదరామణీయకములు మార్గము లనియు మొదలగు ననేకవిషయములను మిక్కిలి సమం జసముగా చర్చించియున్నారు. లలితకళ లనగా, కావ్యగీతిచిత్రకళలు పశువులనుండి మానవుని వేరుచేయు వంశలని చెప్పుచు నీకళా త్రయముయొక్క విశిష్టగుణముల నీక్రిందివిధ ముగ రసవచ్ఛైలిలో చెప్పియున్నారు.

"సృష్టియందె యీశ్వరుని అర్చింత్రు కవులు
శ్రుతికి మూలంబయగు మాతృసుస్వరంబు
ధ్యానధారల ఫలియించు జ్ఞానరేఖ
అమలినానంద మొకటె లక్ష్యంబ యగును."

ఇప్పటికే చాలా పొడుగైన దీవిమర్శ నము. కాని యెంత వ్రాసినను నింకను మిగిలి పోవుచున్నవి విమర్శింపవలసిన విషయములు. ఇంకొక విషయమును ముచ్చటించి తరువాత నవ్యకవితాలక్షణముల నిత్తును.

వాఙ్మయము - దేశకాలములు

వెనుక దేశకాలముల ననుసరించి వాఙ్మ యముకూడ మారుచుండునని తెలిసినది. ఒక్క మారు మనవాఙ్మయ పరివర్తనములను సింహావ లోకనము చేసిన నిందలి నిజము తెలియగలదు. వెనుకటి పురాణ ప్రబంధయుగముల నటుం చుడు. ఈశతాబ్ద ప్రారంభమునను వెనుకటి శతాబ్దాంతమునను నాగరకతా ఫలముగా వచ్చిన సంఘసంస్కారసమస్య వీరేశలింగం మొదలగు మహామహుల హృదయముల బడి యెంత వాఙ్మయమును పెంచి సర్వతోముఖ మొనర్చెను? ఇటులే యాకాలపు "మాన్య ము"గ నాటకము, ప్రహసనము, చిన్నకథ, వ్యాసము, పత్రికావాఙ్మయము మొదలగు వాఙ్మయ సోపానము లెన్నియో నిర్మింపబడి నవి. తరువాత ౧౯౦౭ - వ సంవత్సరపు జాతీ యతావ్యాపన మూలగా గొని యెంతజాతీయ వాఙ్మయము పెంపొందెను? ఇట్లె ౧౯౨౦ సంవత్సరపు సహాయనిరాకరణోద్యమ ఫలిత ముగ నెంత జాతిప్రోత్తేజనకరము వాఙ్మ యము పుట్టెను? శ్రీ లక్ష్మీకాంత కవిగారి పద్యప్రబోధము మరువవలె నన్నను మరపు రాకున్నది. ఏకాలపు వాఙ్మయమును పరిశీలిం చినను నాకాలపు జాతీయజీవనమందు ప్రతి బింబించు చుండును. ఈనవ్యకవిత పుట్టిన యీ ముప్పది సంవత్సరములును భారతదేశ మున కావేదనాకాలము. ఎందరో దేశభక్త లుద్భవించిరి. కీర్తిశేషు లైరి. కొందరద్యాపి వశమున నింకను దేశస్వాతంత్ర్యసమరమును సల్పుచున్నారు. మరియు ననేకమతసాంఘి కోద్యమములు పుట్టి, ప్రజలు వారివాసనల ననుసారముగా వాని నాదరించుచున్నారు. ఎన్నో రాజకీయార్థిక నూతనసిద్ధాంతములు పుట్టి యిప్పటికిని సాధింపబడుచున్నవి. వీని కన్నిటికిని దేశభాషాభిమానములు ముఖ్య బీజములు. కావున నీముప్పది సంవత్సర ములలో వెలసిన వాఙ్మయ మంతయు దేశ భాషాభిమానములతో నలరుచుండవలసినది. ఎవరు మేము నవ్యులమని బిగ్గరగా చెప్పు కొనుచున్నారో వారిలో నే యల్పసంఖ్యాకు లందో తప్ప నీయభిమానము ముఖ్యమాత్ర ముగా కన్పట్టుట లేదు. శాశ్వతానశ్వరజాతీయ గీతముల కర్తయగు మామిత్రులు గరిమెళ్ల సత్య నారాయణగారిని గాని, "దండాలు దండాలు భరతమాత" యను గీతమును రచియించినకవిని గాని జాతి యెప్పటికైనను మరువగలదా? ఒకవేళ కృతఘ్నులై పేరులను మరచినను తద్గీతములను మరచిన తెలుగువా రెన్నటికిని గారు.

"తాటికెట్లు వాడినంట భరతమాతా! - వాడి
తాత వచ్చి పాలించాడో భరతమాతా."

ప్రస్తుత మద్యపాననిషేధోద్యమ మం తయు నీరెండుముక్కల నిమిడియున్నది. ఇట్టిదేశభాషాభిమానము ముఖ్యముగా గల ముగ్గురు నవ్యకవులు నాకగపడుచున్నారు. గ్రంథకర్తగారు, విశ్వనాథ సత్యనారాయణ గారు, జాషువాకవిగారు. వీరిలో నగ్ర స్థానము శ్రీ సుబ్బారావుగారి కిచ్చు చున్నాను. కారణమును వెనుక నేను వ్రాసిన వాక్యముల నుదాహరించుచున్నాను. "ఈన చేసిన ప్రబోధంలోనూ, మిగతావారి దానిలోనూ [illegible]భేద ముంది. ఈన ప్రబోధంలో అంతటా ఉత్సాహ ప్రవా హమే కాని దుఃఖం వెతికినా అగపడదు". ఈవాక్యముల కుదాహరణముగా రెండు పద్యముల ననువదించెదను.

"ఏప్రఫుల్ల పుష్పంబుల నీశ్వరునకు
పూజ సల్పితినో యిందు పుట్టినాను!
కలదయేని పునర్జన్మ కలుగుగాక
మధురమధురంబయిన తెనుగుమాతృభాష!"

ఎంత మధురభావ మెంత హృదయంగమ ముగాను, నుత్సాహకరముగాను చెప్పబడినది! తమ జన్మసంప్రదాయములను మరచిన యాంధ్రులను హెచ్చరించుచున్నారు!

"వీరవరుల సౌందర్యార్చనాతిరేక
మాత్మభావన, నానందమై ఫలించు;
జంతువుల జన్మ, వర్ధనా స్తమయములను
ఆద్యమాత్ర మానందమే యగును కవికి."

తా నిట్టియానంద మనుభవించినగాని పాఠ కునికి దాని నందియ్యలేడు. జన్మాంత మస్త మయము! పునర్జన్మమున కాది యస్తమ యము. "ధీర స్తత్ర న ముహ్యతి" యనుగీతా వాక్యమును స్మరింప జేయుచున్న దీపై పంక్తులు!

నవ్యకావ్యలక్షణములు - చర్చ

పైవిధమున ముఖ్యవిషయముల యనంత రము నవ్యకవితా లక్షణములకు వరలుదును.

శ్రీసుబ్బారావుగారు ఉగ్గడించినవాని నేను పూర్తిగా విప్పుటకు యత్నించెదను.

(౧) "భావకంబె నవ్యులకు తపస్సు లేదు". దీనినే శ్రీ సుబ్బారావుగారు వాక్ప్రతి మనిమరియొకచో ననుచున్నారు. కావ్యనిర్మాత తనకర్తవ్యమును ధర్మబుద్ధితో, వాఙ్మూలమున తానానందము ననుభవించి, యితరుల నానందింపజేయవలెను. ఈలక్షణ మనితర సాధ్యముగా తోచుచున్నది. రాజకీయమున గాంధీమహాత్ముని సత్యాగ్రహింప లెట్టిదో యీ లక్షణ మట్టిది. ఈ లక్షణమును బట్టి నేము నవకవుల మని చెప్పకొను వానేకుల కబ్బును లీయావరణమున కావల మండవలసివచ్చును. ఇది కేవలము శ్రీ సుబ్బారావుగారి కృతులకుమాత్రమే వర్తించునని చెప్పుట తగదుగాని యట్టికృతు లత్యల్పసంఖ్యాకములనిమాత్రము చెప్పకతప్పదు.

(౨) "రసములకునెల్ల శృంగారరసము తల్లి
అనిరి పూర్వులు సంభోగ మవధిగాగ;
అక్షరానందసిద్ధి లక్ష్యముగ నెంచు
నవ్యులకు నది అప్రధానంబ యయ్యె."

స్థాయిభావమునరతినే ప్రణయ మందము. దీనినే పర్యాయముగా శృంగార మనియు, సౌందర్య మనియు వాడినారు.

"కావరాదు సౌందర్యశృంగారములకు
భేద మధిక మారాధనవృత్తియందు."

శృంగారరసమున నప్రధానమగు సంభోగమును వదలిన మిగులునది ప్రణయము. శృంగారముయొక్క రెండవవిధమగు విప్రలంభము (వియోగము)న నీసంభోగము లేకపోవుటచే నది పక్షాంతరమున వీరి కుపాదేయమే యయినది. అప్పటికూడ విప్రలంభమునకు హేతువు ప్రణయమే! సంస్కృతభాషలోని యుత్తమ కవులగు కాళిదాస భవభూతులుకూడ సంభోగమునకంటె విప్రలంభమునకే ప్రాధాన్యము నిచ్చినారు. ఉత్తరరామచరితమునందలి రసము విప్రలంభమైన ప్రణయమేగదా! మేఘదూత యందలిదికూడ విప్రలంభ మంతముగాగల ప్రణయమేగదా! కాళిదాసు కంఠోక్తిగా నీవిషయమునే యీక్రింది మాటలలో చెప్పినాడు.

"పరస్పరప్రాప్తి నిరాశయోర్వరం
శరీరనాశోపి సమానురాగయోః."

ఈసందర్భమున శ్రీ సుబ్బారావుగారు పండితరాయల నీక్రిందివిధముగా ననువదించుచున్నారు.

"యూథం లిచ్ఛయించెదరు సంభోగసుఖము
నే వియోగమాధుర్యలీలావిహార
మనుభవింప నట్టివాడె నవడె యాంధ్ర
రసికకవులరాజు పండితరాజు మున్ను."

మరియు సర్వరసపరిజభూతమని పూర్వులచే నంగీకరింపబడిన శృంగారమందు, సంభోగమును తొలగించి, యట్లు తొలగించిన సాత్త్విక శృంగారమును ప్రణయ మనియు, సౌందర్య మనియు (వియోగ) నామ మిడి దానినే ప్రపంచంబునం దంతటను చూచుచున్నారు. అట్లు ప్రపంచమునందలి ప్రతివస్తువును ప్రేమ (ప్రణయ)మయముగా చూచి తత్ప్రియము నుద్ఘాటించుట నవ్యకవికర్తవ్యము. దీనినే గ్రంథకర్తగారు సౌందర్యార్చన మనుచున్నారు. వీరిసిద్ధాంతమున సౌందర్యార్చనమేగాని సౌందర్యానుభవము లేదు. అనుభవాభావమే దాని నమలినము చేసినది. ఈ భావమునే శ్రీ సుబ్బారావుగారు క్రిందిపద్యములలో తెల్పినారు.

"తీవమీద సుతారంపు కీవి నిలిచి,
పగలబడినవ్వు పువ్వు పైకెగయు అలిని,
ప్రియుడు ప్రియురాలియట్లుచేర్చనోక సుకవి
బిడ్డ తల్లి నిభాతి కల్పె మరొకండు."

వీరిశృంగారతత్త్వ మిది! రెంటను ప్రణయమే యున్నను రెండవది స్వార్థరహితము, అయినను నానందపర్యవసాయి!

"కులసు భాంగీవయోధీరకుసుమమంచు
మోహమగుచె గరేషించె మున్ను సుకవి
సాత్త్వికప్రేమకోశపేశలములయిన
వత్సలామృతరసములను వలచె నేడు."

మాచితిరా భేదము? వీరికి మోహారహిత శృంగారమే ముఖ్యోపాదేయము. ఇదికూడ భావాతపస్సువలెనే మిక్కిలి కఠినపరీక్ష. ఇతర నవ్యులకుకూడ రసము లన్నిటిలో శృంగారమే ముఖ్యోపాదేయమని వారిరచనములవలన తెలియుచున్నది. కాని యీ యమలిన శృంగారము చాల యరుదుగా కానవచ్చుచున్నది. వీరిదృష్టిలో స్త్రీయుతప్ప యితరనాయికలు లేరు. వీరల సంభోగరహితమైన శృంగారములో ధర్మరూపమైన కామపురుషార్థమునే వీరు తప్పక, యితరులు గ్రహించినంతున నోర్వగలరు.

"విషయమయమైన సంభోగవిధి జగాన
క్షయమయమయ్యె, రూపాంతరసంగ్రహమున
సుప్రజాతంత్రనిర్వాహమాత్ర మగుట;
తలచెదరు దంపతీనిష్ఠ ధర్మముగనె."

మాచితిరా ధర్మబద్ధమైన కామమందుకూడ వీరి కెంత వైరస్యమో! విధిలేక యొప్పుకొనుట! మనస్ఫూర్తిగ రాదు! ఇది ప్రపంచమున కతీతమైన పావిత్ర్యము! ఒకవేళ చెప్పవలసివచ్చినపు డెట్లు చెప్పవలెనో యొకయుదాహరణము నిచ్చినారు.

"పచ్చిముత్యాలతమ్మిపూబల్లెరమున
తిరుకు లరమోడ్చుకొను జంటకలువలమర;
జారులతికల, విశదమంజరులతోడ
చెలియ దోచె భోగార్చన సలిపినట్లు."

ఎంత విషయనిగరణము! ఎంతగూఢత! ఈ గూఢత నవ్యకవిత కొకముఖ్య లక్షణము. గూఢత యనిన కావ్యశోభను గూఢార్థమును గ్రహింపవలదనియు, నింగ్లీషున **mysticism** అనుపదమునకు సమానార్థముగ వాడితిననియు మనవి. కాని గూఢత యనిన మాయమాకొంత పండితుని యమోఘయము కాదని హెచ్చరిక!

(౩) ప్రకృత్యారాధనము నవ్యుల లక్ష్య మని చెప్పుచున్నారు. అందును ప్రకృతిని "తల్లిగా, ధాత్రిగా, దేవతామతల్లిగా, సమస్తపరాపరకార్యములకు "ను భక్తితో

నవ్యు లాశ్రయించుచున్నారని నుడువుచున్నారు. ఈప్రకృత్యారాధనము బాహ్యముగాను ఆంతరముగాను నుండవచ్చును. మరియు వర్ణనముగాగాని భావనగాగాని యుండవచ్చును. ఇచ్చటకూడ వీరికిని నితరులకును అంతరము గలదు. ఎచట చూచినను నుదాత్తమగు భావనాతిశయం బీయనలో అగపడును. శుష్కమైనట్టియు, భావవిరహితమైనట్టియు, పవిత్రము గానట్టియు వర్ణనములు గావరావు. అప్పుడు కేవల వస్తువర్ణనమై సహృదయునియందు వలసిన భావపరివర్తనము చేయజాలదు. పూర్వులకు ప్రకృతి వర్ణ్యము. నవ్యులకు సర్వస్వము!

(౪) ఇచటనే సౌందర్యాస్వాదనమును తీసుకొందము. నవ్యులు సౌందర్యాస్వాద మహాధిగా గలవా రనియు, నెల్లపుడును నానందమే వారి కనుభావ్య మనియు, ఈసౌందర్యమునకు శృంగారము గుణ మనియు వీ రుగ్గడించుచున్నారు.

> " సుఖము శృంగార మనుచు, తద్గుణశరణ్య
> మమృతసౌందర్య మనుచు నవ్యార్భకులకు."

> " జంతువుల జన్మవర్ధనాస్తమయములను
> ఆద్యసూత్ర మానందమే యనును కవికి."

ఈ యవిచ్ఛిన్నానందముకూడ సుబ్బారావుగారి కృతులలోనే యెక్కువగా అగపడుచున్నది. శ్రీసత్యనారాయణ రామిరెడ్డి జాషువగార్లుకూడ నీసందర్భమున చాల వరకు వీరికి దగ్గరకు వత్తురు. నవ్యులకంతయు మోదమయ మేగాని ఖేదమయ మెన్నటికిని యెచ్చటను లేదని వీరియాశయము. రసానుభవావస్థలో సహృదయునికికూడ నట్లే యని వీరియభిప్రాయము. కవి కెట్లున్నను సహృదయుని కట్లేయని ఘంటాపథముగా చెప్పుచున్నాను. ప్రపంచానుభవమున ఖేదమోదములకు తావుండును గాని కావ్యరసానుభవమున ఖేద మెన్నటికిని లేదు! ఇట్టి యానందము ప్రకృతిసహజగుణ మనియు నందుచే ప్రకృతి నర్చించు లలిత కళోపాసకులందరు నెల్లపు డానందానుభవము చేయుచుందు రనియు చెప్పుచున్నారు.

> "ఇట్టిసౌందర్య మీమహాప్రకృతి ధరించు
> బహువిధాల వసంతరూపముల నెపుడు,
> రక్తి వర్ణింతు రభిరుచిక్రమముకొలది
> శిల్పులును గాయకులు కవి శేఖరులును."

ఈయర్థము నుగ్గడించుచు గ్రంథకర్తగారు చేసిన పృథివీవర్ణనములును, మన్మథువర్ణనములును పాఠకులు చదివితీరవలయును. సౌందర్యోపాసనపద్ధతిని తా ముదాహరణపూర్వకముగా చేసి చూపినారు గ్రంథకర్తలు. ఋతువర్ణనము కాళిదాసుని ఋతుసంహారమును స్మరింపజేయుచున్నది.

(౫) రెండు లక్షణముల నాదిలోనే స్థాలీపులాకన్యాయముగా చెప్పియుంటిని. వానిలో మొదటిది "స్వతంత్రభావములను" చెప్పి వ్రాయుట. ఇది యన్నిటికంటె బహుళముగా దాదాపు అందరు నవ్యులలో అగపడుచున్నది. ఇది కవియొక్క దృక్పథ పరివర్తనమేగాని వేరొండు గాదు. వెనుకటివారిలో నేచాటుధారలలోనో శతకములలోనో తప్ప యీగుణము కానము. అట్టివారిలో శ్రీనాథుడు ముఖ్యుడు. ఇప్పుడు ప్రతికవియు నిర్భయముగా ప్రథమపురుషైకవచనమును ధారాళముగా నుపయోగించుటకు సాహసించుచున్నాడు. దీని కింకొకకారణముకూడ గలదు. ఇది స్వాతంత్ర్య కాలము. అంతటను వ్యక్తిస్వాతంత్ర్యసూత్ర మనుసరింపబడుచున్నది. ఈ స్వాతంత్ర్యేచ్ఛ సారస్వతమున కవిస్వాతంత్ర్యముగా పరిణమించినది. ఆంగ్లసారస్వతమున ఫ్రాన్సువిప్లవము కారణముగా వ్యక్తిస్వాతంత్ర్య సూత్రము యూరపుఖండమున వ్యాపించెను. తత్ఫలితముగా నింగ్లాండున వర్డ్స్వర్తు మొదలగు కవు లవతరించిరి. హిందుదేశమున కట్టికాల మిది. తత్స్వాతంత్ర్యము సారస్వతమునకూడ స్థానమును పొంది కవితనుకూడ స్వతంత్రము చేసినది. నియమములయెడ నైరపేక్ష్యము కలిగినది. కొందరిలో నీస్వాతంత్ర్యము పిచ్చిగా కూడ పరిణమించినది.

(౬) తరువాతిలక్షణము మృదుపదబంధసరణి. పరమసరళవర్ణతత్వమును జెలిసి యెట్టిసన్నివేశమున నెట్టిశబ్దసమ్మేళన ముండవలెనో యోచించి కవి యుపయోగింపవలసియున్నది. ఇచట నొకవిశేషము కలదు. ప్రకృతి యెల్లపుడును సరళగాక, యొక్కొకకాలమున తీక్ష్ణగ నుండును. ఒక్కొకచో భావకర్కశతయు వర్ణింపవలసివచ్చును. ప్రకృతిదృశ్యము లొక్కొక్కపుడు భీభత్సములై కన్పట్టును. అట్టి సమయములలోకూడ నీపదబంధసరణి తదనుగుణమై యుండవలెను. శ్రీసుబ్బారావుగారు కాళిదాసువలె సరళప్రకృతివర్ణనములకే గమనించిరిగాని భీకరప్రకృతి వారి కన్నడును దృష్టిగోచరమైనట్లు తోచదు. ప్రకృతి యాయనకు తల్లి గాన మృగ్యరూపమునకూడ నాదేవి యాయనకు సరళరూపమునే చూపుచున్నది. బహుళముగా నవ్యులలో నీసరళప్రకృతివర్ణనములే గన్పట్టుచున్నవి. భయభీతిదములె శ్మశానములును, కరాళపంక్తులు, సర్పచీత్కారములు, మార్గముదొరకనికానన దృశ్యములును మొదలగునవి ప్రకృతిలో చాల నుండి నవ్యుల కగపడినట్లు లేదు. ఒక్క శ్రీ సత్యనారాయణగారు కొన్ని సందర్భముల నద్భుతదృశ్యముల వర్ణించుసామర్థ్యమున్నట్లు వ్యక్తీకరించినారు. కృష్ణపక్షకర్త కామె ఘోర ఘోరార్భటులు మొదలగువానితో క్వాచిత్కముగా కనపడినది. చూచినకొలది నవ్యులకు చాలామందికి ప్రకృతియొక్క సుందరసరళాకృతియే గోచరమయ్యెగాని, యామె తన భీభత్స భయానకాకారము చూపు దయ వారిపై రాలే దని తోచును.

(౭) తరువాతిలక్షణము భాషకు సంబంధించినది. వెనుక వీరి యౌచితినిగూర్చి ముచ్చటించితిని. భాషావిషయమున వీరు పట్టు సడలించుటకు ప్రయత్నించిరి. నిజముగా చూచిన " శాబ్దికుడు ధూర్వహుడు " కాకపోవుటచేతను " కవి నిరంకుశు" డగుటచేతను భాషావిషయమున దేశకాల భేదముల ననుసరించి వ్రాయుటకు కవికి సంపూర్ణమైన యధికార మున్నది. మరియు


నీది విజ్ఞానవర్ధనమును ప్రజాబాహుళ్యములపై కురిపింపవలసిన కాలము. పారవశ్యతమున కాటవట్లు రాజాస్థానములు గావు. కవుల నాదరించువారు రాజులు గారు. అక్షినప్రభు రాజులనే నాయకుల గావించి వారిచరిత్రములనే కవులు గ్రంథస్థముల జేసిరి. ఇప్పుడట్లు చేయుట తగదు. బహుళప్రజాదరంబు వడయుటకు భావమునందు పరివర్తనము తప్పక యావశ్యకము. నవ్యకవితా ప్రథమలేఖకులలో నొకరగు శ్రీ అప్పారావు పంతులుగారీయుద్యమమును శ్రీ గిడుగు రామమూర్తిగారి సాయముతో లేవదీసిరి. ఈ నవ్యకవితా భావోద్యమములు రెండును నొకేకాలమున నొకే యాదర్శములతో పుట్టినవి. భావములో వచ్చిన యీ మార్పును గమనింపదగియున్నది. ఈ ముప్పది సంవత్సరములనుండియు గ్రంథములయందు కవి కెంతస్వాతంత్ర్యము తీసుకొనుచు కవకాశ మున్నదో యంతస్వాతంత్ర్యము తీసుకొనబడుచున్నది. ఉదాత్తములగు కావ్యముల కుదాత్తత యవసరమని కవు లుదాత్తభాషాశైలులనే యుపయోగించుచున్నారు. కావున నీలక్షణములు దాదాపన్ని నవ్యకావ్యములయందు సామాన్యసుగుణముగా గ్రహింపవచ్చును. శ్రీ సుబ్బారావుగారి యీలక్షణము నింకను సంపూర్ణముగా ననుసరించుట లేదు.

(౮) వారు కంఠోక్తిగా చెప్పకపోయినను రెండువిషయములనుగూర్చి యుద్ఘాటింపవలసియున్నది.

౧. భావప్రాధాన్యము, ౨. గేయములు. పూర్వపు కవులుకూడ నీభావమును బొత్తిగ నిరాదరింపలేదు. భావ, వస్తు, రచనలకు మూటికిని సమానగౌరవ మొసంగినారు. ఇప్పుడు వస్తురచనలకంటె భావమునకే నవ్యులు బహుళముగా స్థానము నిచ్చుచున్నారు. ఇయ్యదివలసినదే! ఎప్పుడు ప్రకృతి కవులు తల్లి బిడ్డలై ప్రవర్తించిరో, యెప్పుడు కవులు తమస్వానుభవములను వ్రాయ మొదలిడిరో, యెప్పుడు ప్రకృతి బిడ్డలైన కవులకు పాతములు చెప్ప మొదలిడెనో యప్పుడు కవులు తప్పక కావ్యములయందు ప్రత్యక్షులై తమ భావములకు ప్రాధాన్య మియ్యక తప్పదు. "మనోరథానా మతటాః ప్రవాహాః" అన్నట్లే భావము లనూహ్యములగుట కావ్యమునకు ప్రాశస్త్యము తెచ్చినది. ఇక గేయముల సంబంధించినపుడు నవ్యులలో కొందరు గణచ్ఛందస్సులను వదలి మాత్రాఛందస్సులను గ్రహించుచున్నారు. దీనికి రెండుమూడు కారణములు కలవు. కష్టము గావున ననుదు, మరేమిగ్గైన నేమను! నియమసైరస్యము, మొదటి కారణము, సౌలభ్యము రెండవ కారణము. వ్రాయువారికిని నర్తము చేయువారికిని ప్రజాబాహుళ్యమునకునుకూడ నీకారణము వర్తించును. మరియు గేయమునకు పద్యమునందుకంటె హృదయాకర్షణ సామర్థ్యమున్నది. ఇంకను విజ్ఞాన ప్రచారమునకును, ఉత్సాహజననమునకును, ప్రాచీన వీరగాథాబోధనమునకును గేయము మిక్కిలి యుపయుక్తమైనది. బొబ్బిలి పాటలను, పల్నాటివీరచరిత్రము నుదాహరణములుగా గొనుడు. కావున బహుసంఖ్యాకులు గేయములను వ్రాయుట ముదావహము.*

ముగింపు

ఇక కుతిమాటలను చెప్పి విరమింతును. ఇది యొకలక్షణకావ్య మనవచ్చును. గ్రంథకర్తగారి పవిత్రవాక్సూనన యీ గ్రంథమునకు భూనాది. కాని యిందలి యన్ని లక్షణములును నవ్యుల యన్నికావ్యములందు నున్నవని చెప్పటను వలనుపడదు. ఇక నిది యేయే తమలక్షణ గ్రంథశ్రేణిలో నెట్లు చేరుచున్నదో యట్లే యొక యుత్తమకావ్య మనవచ్చును. ఈ కావ్యమును వ్రాసి భాషామతల్లి కొక నవ్యాభరణమును చేకూర్చినారు గ్రంథకర్తగారు. దానినిగూర్చి నా పాడిమాటలలో నైనను వ్రాయుభాగ్యము లభించినందుల కానందించుచున్నాను. ఇంకను వ్రాయవలసిన విషయములున్నవి. అయిన నివియే నమస్కారములు.



* ఈ సందర్భమున మా మిత్రులు శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారి "అవాద్యతవాఙ్మయము" అను వ్యాసమును చదువవలెనని ప్రార్థన.

వరూధిని - కళాప్రియ

కొండేపూడి సుబ్బారావు

వరూధిని అందమునకు పేరుగన్న యచ్చర. వయసున నవయౌవని. చిన్ననాటినుండియు రత్నకందరములందును, నందనచందనోత్కర సీమలందును లతాలనికుంజమధ్యమునను తిరిగినది. అందుచే, బాల్యమునుండియూ వరూధిని సౌందర్యోపాసియు రసపిపాసువు కాగలిగినది. సౌందర్యవాతావరణమునందు వరూధిని హృదయము స్నిగ్ధముగ్ధమై పులకించినది. సౌందర్యమునకు తోడు కళాస్వరూపమును గూడ నీగంధర్వాంగన గ్రహింపజాలినది. మనోహరమగు సంగీతాభ్యసనమున కీమె మని శితమైన రసజ్ఞతతోడైనది. ఈయమపసిడి కలలు "తరుణాంగుళీధూత తంత్రీస్వనముల" లో జిలిబిలిపాటలుగా కరగి, ముద్దులు నటించినవి బ్రహ్మానందకుల్యమగు రసస్వరూపమును, సంతతానందప్రదము లగు కళా సౌందర్యములను వరూధిని నిత్యశీలితమున లీనము చేసికొనినది. తనకు జోలినవారు లేరని గర్వపడినదికూడ. ఆమె గర్వకారణ మామధుర జీవితమే. వరూధినీసైగర్గ్యములకు ప్రకృతిసయితము చలించి, పూరేకులు విచ్చి చూచినది. వరూధినిని దన కుమారిగనే పెంచుకొనినది.

వరూధిని సౌందర్యమునకు బానిస. సౌందర్యమునకై తనమేని వంపులు దిద్దికొనినది. సౌందర్యోపాసనలో జీవితమాత్రముల వల్లి కొని, సౌందర్యతృష్ణలో బ్రతుకుబాటను దిద్ది తీర్చినది. సౌందర్యమునకు, పరవశమున హృదయ మిచ్చినది; కాని, తన సౌందర్యమును తానే గ్రహింప లేకపోయినది. రాలైనను కరగునట్టి విమలగాంధర్వము నేర్చి, వీణ ప్రమోయించినది. వీణావాదము సరిదైనదా, కాదా, అనునది యామె ప్రశ్న కాదు. చమత్కారముగ మాటలాడగలదు; కాని మాయలు నేర్వని యమాయిక : జిత్తులు లేనిముగ్ధ. లోకమంతయు దనవలెనేయుండు ననుకొని పొరపడినది పాపము! అంతటితో నామె పసిడికలలన్నియు పంచశారకమునే చెరిగిపోయినవి. వరూధిని అభాగ్య: అదృష్టనిహీన.

వరూధిని వృత్తాంత మింకను తెలిసికొనుటకు ప్రవరునితోడి పరిచయ మవసరము.

ప్రవరు డలేఖ్యతనూవిలాసుడై నైనను
'వాని చక్కదనము వైరాగ్యమున నేసె
కాంక్ష నేయు జారకామినులకు
భోగబాహ్యమయ్యె; పూచినపంపెంగ
పొలుపు మధుకరాంగనలకు బోలె.'

అని వరూధినీయత్నవైయర్థ్య హేతువగు నతని వైరాగ్యదీక్షను పెద్దన శేభని తొలకరిలోనే చిత్రించినాడు. సౌమహీనుడైన ప్రవరుడు హిమగిరిపై తిరుపుం గానక, యచట గాంచిన కోనలోనికి మల్లికలవలం బనముగ రత్నసోపానముల దిగి వచ్చునపుడు, పరిమళమై 'మగువ పొలుపు తెలుపు నొక్కమాధురితో మొలచినది. అంతేకాదు, 'తదీయ పరంపరా పరిమళ వ్యాపార లీలయు' గలిగినది ప్రవరునకు. ద్వితీయాశ్వాసమున నీపద్యమునసే వరూధినీవిషయ మారంభమువ సూచింపబడుట. వైరాగ్యపు బుద్ధి తనము చే ప్రవరు డావోట పెవరో జనులుండి రనుకొని 'జనాన్విత' మనినాడు, కాని, మగవలున్నారను తలపే యాతని మనసున బొడమలేదు. అటుపోయి శశి కాంతమణి పీఠిపయి 'నింపు దనుకొత్తవీణ వాయించుచున్న యొకసుందరిని చూచినాడు. ఈమెయే నాయికాపాత్ర మగు వరూధిని. ఈమె ధరించిన వేషము గూడ వేశ్యాసముచితమును, శృంగార సూచకము నగు భూషణాంబరాదులే. ఆలాప గతి బొత్తిగా పరవశయై పోవుచున్నది. ఆపరవశత్వ మంతయు కళోపాసవలోననే. ఎంతటి రససిద్ధి! ఆ పరవశత్వమునం దామె ఏమహాగానముల సృష్టించుచున్నదో, యేయే స్వప్నవీధుల విహరించుచున్నదో, యామెకే తెలియవలయును.

సౌందర్యరాశియగు వరూధినిని చూచినప్పటికిని, ప్రవరునిలో మార్పు లేదు సరికదా, భావచాంచల్యమైనను కలుగలేదు. అది వరూధినీవిభ్రమవిలాసములందలి లోపము కాదు; ప్రవరుడు వైరాగ్యము మూర్తీభవించిన వ్యక్తియగుటయే. అతడు శ్రోత్రియత్వమునకు నెలవు. అతనిలో చాంచల్యము కననిది; వినరిది. ఈవిషయము నాతనివ్వరియుంగడు. ఏజీవన పేమి కలహంసప్రన్నిభుడను భూసురుని సౌందర్య మయస్కాంతమువలె వరూధినిహృదయమును దనవైపు లాగికొనినది. ఇక వరూధిని వరూధినిగ కాదు. ఆ విషయము మామెకును సమ్మతమే కాని, తత్ఫలితము పాఠకులకు తెలిసినంతగ నామెకు తెలియదు.

నాయిక కనుదమ్ములు విచ్చి యబ్బురపాటుతో బ్రవరుని జూచినది. ఆమె కనీనికలకొంగులు జల్లిగొనినవి. చిత్తమున గోరికతీగె లెత్తినవి. పుష్పబాణు డిక యుద్ధసన్నద్ధు డగుటకన్న పేలుపని లేదు. ఇది వరూధినీ ప్రథమదర్శనము. దశవిధ కామావస్థలలో ప్రథమమగు నభిలాష యప్పటికే యామె నావరించినది. వరూధిని ప్రవరుని 'మావి,

ఝళంఝళత్కటక చూళికతేగ వదార వింధమై లేచి......పూర్వదిన యొక్క పోక చేరి "తదీయ పదవీ కలశాంబుధి చెల్లి గాల్పి" నది. నూత్నపురుష దర్శనమున స్త్రీలకు లజ్జ విడువకపోవుట సహజమే కదా. ఈమె వేశ్య యయ్యును లజ్జాపరిత్యాగమునకు దను రసానుభవ మింకను పరిపక్వము కాలేదు.

వరూధిని కళాస్వరూపను. విద్యుల్లతా విగ్రహ, కేవల రసోత్సాహిని. ప్రవరుడో 'అలేఖ్య తనూవిలాసుడు'. 'మకరాంక శశాంక మనోజ్ఞమూర్తి.' చుట్టునున్న కోనమూడ నుద్దీపన విభావానుకూలము ప్రకృతితో భావిరాజమానము! "తావుల్ క్రేవల జల్లు చెంగలువ కేదారంబు తీరంబు." ఇక, నాయికాన్యాదయమున ప్రేమ యంకురింప కుండుట రసహీనము. తరువాత రసప్రతీతి ప్రశ్నకమునా, ప్రేమరాగముగ మారుట యెట్లా యను నదియే ప్రశ్న.

వరూధిని శృంగారశీల. కులట మాత్రము గాదు. ప్రథమదృష్టినే ప్రవరుని గామించిన దన్నమాత్రమున నపవిత్రయు గాదు. అట్లైనచో నెట్టి సౌందర్యరూపమునైన గరింప జాలు కామరూపియగు నాపూర్వ గంధర్వున కింతవరకున్నే యెన్నడో కైవసమయ్యేడిది. కాని వరూధినిసిద్ధియే వేఱు. ఆమెసౌందర్యము, కళాతపస్వి గంధర్వునికొఱకు గాదు; ప్రవరునికొఱకే. ఆ భూసురుని జూచినంతనే యామె కోడలు గగుర్పొడిచినది. కోరిక లూరినవి. ప్రవరుడు వరూధినికి హృదయసంబంధిగా గోచరించినాడు. అతనిలో దన కేకత్వము జూడ గలిగిన దామె. ఆబంధనమే క్షణకాలములో నామె నతనిపై వ్రాలగగలిగినది. సౌందర్యము! సౌందర్యము నాకర్షించినది. ప్రవరుని తనూవిలాస మామెకన్నులకు విందుగ. అంతటి యందగాడు కనిపించుటతో వరూధినికి మనోరథ మీ దీరినటులుగను, కళాతపస్సులు ఫలించినటులుగను తోచినది. ఆమె ధోరణియే యామెది కాని, ప్రవరు డెట్టివాడో యోచింపనైన లేదు. తన ప్రేమప్రయత్నము సుఖపర్యవసాయి యగునో లేదో యనుసంశయమే యామెకు గలుగలేదు. ప్రేమించుటే యామెపని. ప్రేమించిన తరువాత ముందున్న ముసుళ్లపండుగ నూహించుకొనలేకపోయిన దాయమాయిక. ఆమె సౌందర్యమును కాంచి, తప్పక ప్రవరు డామెవలలో జిక్కుకొనగల డను ధైర్యము వరూధినికి గలదేమో. నిజమున వరూధినీలావణ్యములు ప్రవరుని తలపులలో జిఱుకలతనైన గలిగింపలేదు. ఆ చిహ్నముల దెలిసికొనిదైన నామె తన ప్రయత్నములకు స్వస్తి చెప్పినది గాదు. ఇదంతయు మోహమే; గాని, వరూధినిదోసకారు, కామపరతంత్రులైనవా రెట్టివారైన నెట్టితరుణమున, మానమేమములు లెక్కించుచు ముందువెనుక లారయుట యరుదే.

తాను విచ్చలవిడిగా నా విప్రకుమారుని జూడగలుగుటకే పోకమ్రాని మాటున జేరినది వరూధిని. అచటినుండి వికసిత నేత్రయై యతని జూచినది. ఎట్లు ?

'మునుమున్ బుట్టెడు కొంకు లౌల్యమునిచెన్
మోదంబు విస్తీర్ణతం
బొ-పం గోర్కులు క్రేల్దిప్ప మదిమె
చ్చుల్ చెప్ప లల్లార్ప న
త్యనురంగస్థితి జిచ్చపాటొనగ నా
య్యారంబునం జంద్రికల్
దనుకం జూచె లతాంగి భూసురు బ్రఫు
ల్లన్నేత్ర పద్మంబులన్.'

ఇందు ప్రియుని దొలుత జూచినది మొదలు, నాయిక కను లాయాకారణములచే దశావిశేషముల బొందుచు బూర్ణవికాసము నందుట సహజముగను,సరసముగనే కవి చూపగల్గెను. మదనాగ్నితప్తయగు నాయిక యట్లు ప్రియుని మరిమరి జూడ, నింతవరకు గొండొకచో నున్న పులకలిపుడు మే నెల్ల నంకురితము లైనవి. వానిని 'ఆవిష్కృత మోహాంకురముల' సూచక ధూమాంకురములగ గవి యుత్ప్రేక్షించుట ప్రౌఢము. ఇంతవరకు ముగ్ధగా నుండిన వరూధినిని ప్రౌఢనాయికగా కవి చిత్రింప దలచుట విస్పష్టము. ఇంకను నాయికకు లలాటమునను, చెక్కిళులయందును లేజెమ్మటలు గ్రమ్మినవి. భావోద్రేక కారణమగు సాత్త్వికాభినయమున గగుర్పాటు స్వేదము మున్నగునవి గలుగుట సహజమే కదా. ఈ వివిధభావప్రకటనమే రసోత్పత్తి కాధారమనుట యాలంకారిక సమ్మతమే. ఈపూర్వ నాయికా నాయకులయందు గోచరించుటయే రసానుభవము.

ఆ వికలత, లేతమనసు, చెలువ నాపు నవ్వలేగాక,చిత్తరపుజూపు,నవస్వేదసమృద్ధి, మోహవిభ్రాంతియు వరూధినిని సర్వవిధముల మానవాంగనగా గరగిపోసినవి. మానవుని భావించుటచే నామె మానవాంగనగా మారిపోయెనేమో యనిన సంశయము మన లనేకాను, కవినే బాధించినది. ఇక దుదివఱకును వరూధిని కవిప్రభావమున మర్త్యకాంతవలెనే పొడగట్టును. వరూధినీ దర్శనము పాఠకులను దొలుతనే కలిగినది. ఆమె 'లేనడు మల్లలనాపె' జాటున కతి సుకుమారముగా ముద్దునడకలతో చేసటతో నీచిత్రము మఱెంత బ్రస్ఫుటము. వానికి దోడు పైభావప్రకటన లాధారముగా వరూధిని యెట్టిదని, యొకశృంగారరసాధినాయిక యగు సుందరాంగనను మన మూహించుకొనగలము. ఈ సౌందర్యమునకే, అల్లసాని కవిగారి వరూధిని రాయలంతటివానిచే నందలము బట్టించుకొనినది. ఈ గొప్పతన మితర ప్రబంధములలో జూడము. వరూధినితో బోటీపెట్టుకొనిన నాయిక రామరాజభూషణుని గిరిక. వరూధినికన్న వయస్సున గిరిక పెద్ద. సర్వశాస్త్రము లభ్యసించినది. సౌందర్యమున వరూధినికి దీసికట్టే. శాస్త్ర సమ్మతముగ దాళలయవర్ణములు దప్పకుండగ గిరిక పాడగల దేమోకాని వరూధినివలె రాలైనను కరగునంతటి మనోజ్ఞముగ బాడి, గానప్రభావమున రతిపారవశ్య విభ్రమము జెందునంతటి సిద్ధికి రాలేదు. మఱియు, గిరికరూప మిట్టిదని రామరాజభూషణుడు చెప్పలేక పోయినాడు. పద్యపద్యమున గామరూపిణిగా

గిరిక కొన్పించును. ఇంతేకాని, యాహో
సాహ్యము మనోహర సౌందర్యరూప మా
పెను లేదు. ఎందునను గిరికపాత్రకు బూర్ణత
లేదు. వరూథినిమాత్ర మన్నిటను పరిపూర్ణ.
కావ్యములను ప్రబంధమార్గముల ననుసరిం
చినను, పెద్దనకవిహృదయము రామ
రాజభూషణుడు గ్రహింపలేకపోవుటయే
యిందులకు కారణము.

దశవిధ కామావస్థలలో ప్రథమాభిలాష
వరూథినికి ప్రవరుని జూచినప్పుడే చక్షుః
ప్రీతితో కలిగినది. ఇంక మిగిలిన యవస్థ
లొక్కొక్కటియు నామెస్థితి సంతకంటె
తన్నత స్థానమునకు దీసికొని పోయినది.
వరూథిని అగ్నిపూని పేనిపనలను చూచుటే
తెసవుగ నామె యప్రయత్నముగ ప్రవరుని
సంకీర్తన మొదలిడినది "యక్షకిన్నరేంద్ర
జయంతవసంతకాంతు"లను చక్కదనమున
గెలువజాలిన యాగ్నిపు డెక్కడివాడో యని
చింతించుచు నాతడు దనను పరిగ్రహిం
చినచో మన్మథునైన జోడించి ప్రేమ
సామ్రాజ్యపట్టభద్రభాగ్యమునొందాని సంభావ
వన్నుపగదా యని వరూథిని యువ్విళ్ళూరు
చున్నది. ప్రవరుని ప్రతియవయవము నొకతో
వింతగ బరికించి పరికించి తుదకు

'నెరకుటెటియుపల్ కద్ది నీరజాక్షు
సానబట్టిన రాపాడి చల్లి పిటపి
పదను సుగ నిడి చేసెనో పద్మభవుడు
నీని గాకున్న గలదె యీ మేనికాంతి?'

అని తనలో ననుకొని పొంగిపోయినది.
ఇంకను, దానింతవఱకు గనుగొనిన 'సురగరు
డోరగ వర ఖేచర కిన్నర సిద్ధ సాధ్య చారణ
విద్యాధర గంధర్వకుమారు'లలో నొక్కరుడు
నీని బోల డని తలచినది. అటు లనుకొనుచు
జూపులచేగాదు, హృదయము నగూడ ప్రవరు
నిపై కేంద్రీకరించి నిలిచినది. సౌందర్యమునకు
పరవశతకు హృదయ మిచ్చిన వరూథినిమనసు,
ప్రవరునియందు లగ్నమైన దనుటలో నాశ్చ
ర్యము లేదు. ఆమెభావములు ప్రవరుని దాట
లేకపోయినవి. మదనజ్వరపీడితయగు వరూ
థినికి దనను ప్రవరునుండి విడదీయున దెవ్వియు
లేనట్లు దోచినది ఇంతవఱకుండిన సిగ్గుబిడియము
గూడ నొక్కొక్కటియే క్రమక్రమమున
జరిగి జారిగిపోయినవి. ఊరకవారి నామెచాటు
మాటులకు బోవలసిన యగత్యము లేదు. ఆమెచే
జోడింపబడిన మన్మథుడే యీవలకు బోవును.
కావుననే, ధైర్యముగ నామె ప్రవరునిమార్గ
మున కడ్డమువచ్చి యొయ్యారమొలుక నిలచి
నది. ప్రవరుడు విభ్రాంతుడై యేమో పలుక
బోవుచున్నాడు. విభ్రాంతి వరూథినీలలిత
లావణ్యములకుమాత్రము గాదని, ప్రవరు నెఱు
గిన యందఱకు దెలియును.

బ్రాహ్మణుడను. పేరు ప్రవరుడు. త్రోవ
దప్పితిని. పురమునకు దారి యెద్ది? యని ప్రశ్న.
ఆపై 'కథంబు నీకగుట' అనియొక యాశీర్వా
దము. ప్రవరుని ప్రథమసంభాషణ మంత
టితో సరి. శృంగారరసము చిమ్మునైన నందు
గాన్పింపదు. శృంగారము దాని వైరాగ్యము
నకు తానిపదే. ఉన్న కొలదిశృంగారమున్నైన
నాతడు 'హరిమపోమిదమ్మ కడసే' పచరిం
చుచు. ఇచట వరూథినియెదుటమాత్ర మీమె
'సౌందర్యమునకు లొక్కని 'బిరిధాన్వరనిర్మల
ధర్మకర్మ దీక్షాపరతంత్రుడు'. నియమ నైష్ఠి
కత్వమున నాతని హృదయము గడ్డకట్టుకొని
పోయినది. అది భక్తిభావమున కరుగునేమో
కాని, శృంగారమునకు నిలువ నీడగూడ
నీయదు.

వరూథినిదైన వంతటితో దన ప్రయత్న
ముల విరమించు కొనలేదు. ప్రవరు నుద్రేకింప
వలసినపని వరూథినిది. ఈమెయందు శృంగా
రమునకు కొఱతలేదు. వలపు గులుకు నటుల
సాంగికములను వాయ్యారముల నెఱపినది.
పెలవిపాట నవ్వినది. మేనెల్ల పులకింప వడకి
నది. అంతటితో నాగలేదు. వాచికముగగూడ
దనవగలు మిగిలినది. తా 'నేకాంతమునందు
నున్న జవరాలి' ననెను. ప్రవరుడు రసికుడే
యైనచో నీసరికే వరూథిని ప్రయత్నములు
ఫలించియుండును. కాని, ప్రవరునియందు
నీరసము మెండైనది. ఎటులైన ప్రవరుని
లోబఱచుకొనుతలపుతో నామెతనవిద్యావంత
ములగూర్చియు దనయానందమయ జీవితమును
గూర్చియు గవయిత్రివలె నీ క్రిందివిధమున
జెప్పినది:

'చిన్ని వెన్నెలకందు వెన్నుదన్ని సుధాబ్ధి
పొడమిన చెలువ తోబుట్టు మాకు,
రహిపుట్టు జంత్రగాత్రముల రాల్గరగించు
విమల గాంధర్వంబు విద్య మాకు,
ననవిల్తు శాస్త్రంపు మినుకు లావర్తించు
పని వెన్నతోడ బెట్టినది మాకు,
హాయిమీఱ నజరామరులని పేర్వడ్డ
పవనతంత్రంబు లంకువలు మాకు,
కనక నగసీమ కల్ప వృక్షములనీడ
పచ్చరాచట్టుగమి రచ్చపట్టు మాకు
పద్మసంభవ వైకుంఠ భర్గసభలు
సాము గరిడీలు మాకు గోత్రామరేంద్ర.'

అని మఱియు నింకెన్నియో మాయలు
పన్నినది. తుదకు 'పరిఖేలన్మంజరీ సౌరభ
విలసితములగు వరూథిని యుద్యానములు
గూడ ప్రవరుని మోహమెట్టలేకపోయి
నవి. తుద కామె తన యభిప్రాయము మఱి
కొంత నేటపఱచి యాతిథ్యము గైకొనుటకు
నిలువు మనినది. ఈమె పలుకు లన్నిటికి
నొక్క ప్రత్యుత్తరమే ప్రవరుడు నేర్చికొని
నాడు. 'ఇం దుండగరాదు......వేగ జన
గావలయు' నని చెప్పి 'కరుణింపు' మని
వేడుచున్నాడు. ఆపై, 'తల్లి' యనిగూడ
నామెను సంబోధించుచున్నాడు. ఈమాటలు
నుడువునపుడు ప్రవరునిలో, నెచ్చటను చిఱు
కదలికయైన లేదు. ధ్వనిలో నొకింత మార్పు
యైనను లేదు. ఎట్లు వచ్చెనో యట్లే యుండి
పోయినాడు. ఇది యంతయు వరూథిని ప్రయ
త్నములకు మొదటి గొడ్డలిదెబ్బ. ఇది యామె
యందుగూడ నెందుచేతనో మార్పు గానరా
లేదు. ఆమె 'మారక లేతనగ వాడనమీరు
దోచినది'.

నరోత్కృష్టులింకగట్టిపెట్టి తనవిషయ మేమో
చెప్ప మంకించినది వరూథిని. ఆమె 'తన్న

కంధరములు' 'చందనచంపకనోక్కరములు' 'గాంగసైకతములు', 'లవలీనికుంజములు' ప్రవరుని కాతని 'కుటీరనిలయము'లకంటె దక్కువగనే కన్పడినవి. వరూధిని స్వయం దూతియై ధైర్యమూని యతనితో 'నీసైం జొక్కె మనంబు నా' కనినది. ఇంతటితో నామె ప్రేమభావము పరమావధి చెందినది. ఇందుల కతని ప్రత్యుత్తరము వెనుకటి రీతి గనే 'తా నాహితాగ్ని' ననియు, తా 'నిల్లు చేరకపోయినచో సమస్తధర్మములు తూలు' ననియు చెప్పినాడు. ఎప్పుడు నొకేవాక్యము; పరమావధి చెందిన వరూధిని ప్రణయ భావమునకు పతనము వెంటనే సంభవించినది. తత్ఫలితముగ నింతవఱకు గలకలలాడు వరూధినివదనమున చిన్నబాటు దోచినది. అంతతో, మూరకొనక, వరూధిని ప్రవరునందలి మమతచేత నాతనిని యుక్తిమార్గముల లో గొనుటకై మఱియొకమాఱు ప్రయత్నించినది. అతని 'రొల్లబ్రాయము వైదికకర్మ నిష్ఠలందు' వెచ్చించుటుచితము గాదనియు, గంధర్వాంగనలపొందు సామాన్యలభ్యము గా దనియు నింక నెన్నెన్నియో విధముల బల్కినది. ఈ మారు తా 'నకాముడ 'నని ప్రవరుడే చెప్పినాడు. అంతటితో నాగక వరూధిని 'ఆనందమే బ్రహ్మ' మనియు, 'విషయానందమే పరబ్రహ్మ' మనియు నే మేమో, శృంగారతత్త్వము నాతనికి బోధింపసాగినది. ఈతర్కములు తత్త్వము లాశ్రోత్రియుని తల కెక్కవు. తుదకు వరూధినీ విలాపము లన్నిటికంటె 'నరణులు, దర్భలు, నెయ్యి'లే బ్రవరునికి ప్రియము లైనవి. 'మీసాలపై దేనియ' లనునట్టి తుచ్ఛసుఖముల దనకు జెప్పవ ద్దనినాడు. ఈమాటలతో నతని తత్త్వము వరూధినికి బాగుగ నాటినది. ఇంక దనయాటలు సాగ వనుకొనినది. ఆమెగళము గద్గదిక మైనది. హృదయము జల్లుమనినది. మోము వెలవెల బోయినది. కనులు గూడ చెమ్మగిల్లినవి. 'వనిత తనంత దా వలచివచ్చిన జుల్కనగాదె యేరికిన్' అనుచు తనను తానే నిందించు కొనినది. ప్రవరు డీమెకు మనసు నీయడు. అతనిపై నీమెకు మమత గొప్పది. అతనికి వైముఖ్య మెక్కు వైనకొలది వరూధినికి వేడిమి దుస్సహమైనది. త్రోసినపుడు నఖాంకురము సోకెననియో, మూసిపోని తనమేని సోయగము జూచినను చలింపడను కినుకవలననో, యాడుది కనుకనో వేదన నెపంబిడి కలస్వనముతో నతికరుణముగ నేడ్చినది. ఆమె శృంగార మంతయు గనలకెంపు కరుణముగా గరగి జాలువారినది. భూతదయార్ద్ర బుద్ధిలేని యాతని చదువు వ్యర్థమనినది. వరూధినిదృష్టిలో బ్రవరునకు భూతదయయే గాదు, హృదయమే లేదు. ఎన్నో యుదాహరణముల జెప్పి 'ఇనుపకచ్చడాల్ కట్టుకొను మునిముచ్చులెల్ల తామరసనేత్ర లిండ్ల బందాలు' కాలేదా యని ప్రవరుని దూరుచున్నది. నిష్కారణము దన ప్రవరునిపై వరూధినికోప మంతటితో దీరిపోయినది. నిరాకృతప్రణయ యైనంతమాత్రమున బురుషులకు బ్రాణాపాయము దెచ్చునంతటి సాహస కార్యములకు దిగ నుద్రాంగింపలెను, మఱి కొందఱు పాశ్చాత్యాంగనలవలెను, వరూధిని నీచస్వభావ కాదు. ఆమెగొప్పతనము తీవియు నామెదే. ఎంతకును వరూధిని యాటలు సాగలేదు. ప్రవరుడు మాత్రము వరూధిని వంటి జవ్వనివాసనలు తన కంటుకొనగా బూత్రిగ గడుగుకొని తనదారిని పోయినాడు. వైరాగ్యమూర్తులకు సౌందర్యమేగాక, సువాసనకూడ దుర్భరమే కాబోలును.

ప్రవరుడు తనదారిని తాను బోయినాడు. ఇంక వరూధిని యొక్క తెగే ప్రవాసమున మిగిలిపోయినది. మిగిలి ప్రవరునితోడి స్నేహ భాగ్యములేని తనహీనత్వమునకు గుమిలి కుల్లి పోయినది. సుఖస్వప్న దరిద్రమైన యామె జీవిత మామెకే రోతగా గాన్పించినది. ఆమె యానంద జీవితమున దురదృష్టదేవత యినుప పాదాలపైశాచికనృత్యము సల్పినది. ఆమె జీవితభాగ్యము లన్నియు గరాళగహ్వరాంధకారమున బడి, చీకటితెరలలో జిక్కుకొనిపోయినవి. వాసంతలక్ష్ముల సుకుమితమై ఫలోన్ముఖము గావలసిన వరూధిని ప్రేమాంకురము, విరహాగ్నిసాన్నలమున వాడి మాడిపోయినది. అనన్యకాంత యగు వరూధినిని చేపట్టక బాధించిన ప్రవరుని క్రౌర్యమును సహింపలేక నభోమణిసైతము కషాయదీధితుల 'రోషభీషణ స్ఫురణ' వహించిన దట. పెద్దన కవియై పల్కిన వాక్య మిది. వరూధిని కిజగ మంతయు విషాదచ్ఛాయగా దోచినది. దశదిశలు మృత్యుభీకరములై వెఱపుగొల్పినవి. ఆమెకు మరణమే గత్యంతరము. అదిగో! వరూధిని. ఆమెసౌందర్య మంతయు నిప్పుడేమైనదో, తలవిరియబోసికొని కను లెఱ్ఱజేసి భయంకరాకృతితో వెఱ్ఱిచూపుల జూచుచున్నది. ఇది యంతయు నిరాకృత ప్రణయఫలితమే కాబోలును. నిబిడాంధ మృత్యువీధిం బడి, దరులులేని యగాధపాతాళమునకు బోవ నామె తనకు హృదయమొసగని యను మృత్యుదేవి నాహ్వానించుచున్నది. తాను గంధర్వాంగన యగుట నీ విషయమున గూడ వరూధిని భగ్నమనోరథయే. మృతిలేని యామెచెలు వామెకే దుస్సహమైనది.

ప్రవరుడుగూడ పట్టినపట్టు విడువని మూర్ఖుడన వీలులేదు. సకలనిగమశాస్త్రవేత్త. విధిధాధ్వర నిర్మలధర్మకర్మ దీక్షాపరతంత్రుడు. కాని వరూధినియార్ద్రహృదయ మాతనిలో లేదు. ఈతని గభీరతయు నామెయందు లేదు. తుదకు మాయాప్రవరుని వేషమున వచ్చిన గంధర్వుని నిజమను ప్రవరు డనుకొని పొరపడినది వరూధిని.

బర్మా కెమికల్ డైమండు వర్క్సు, నెం. 144 మొగల్‌రోడు, రంగూను.

నేషనల్ వజ్రములు.

SCIENTIFIC NATIONAL DIAMONDS

TRADE MARK REGISTERED

ట్రేడ్ మార్కు

రిజిష్టర్డు నెం. 2828.

వజ్రం 1-కి రూ 0-8-0.

ఆంధ్రదేశములో అన్నిచోట్లను ఏజంట్లు కావలెను. వివరములకు వ్రాయవలెను.

బ్రాంచి: బర్మా కెమికల్ డైమండు వర్క్సు. V. T. అణ్ణాసామి పిళ్లె. పెద్దబజారు వీధి, తిరుచినాపల్లి.

జెయా క్వాలిటి కమలములు.



ట్రేడ్ మార్కు

రిజిష్టర్డు నెం. 2576.



నేషనల్ వజ్రములు.

అసలు వజ్రములవలె అన్ని రంగులుగల ప్రకాశమును, కాంతి యును గలిగి జ్వలించుచున్నవి.

కెమికల్ వజ్రము లన్నిటికన్న మిక్కిలి మేలైనవి. ఒకసారి కొని చూచిన యెడల నిజము విశదమగును.

నేషనల్ వజ్రములకు పూచియిస్తాము. అసలు ట్రేడ్‌మార్కు చూచి కొనవలెను.

జెయా క్వాలిటి డైమండ్సు.

ప్రస్తుతం సీల్డు పొట్లములలో ప్రఖ్యాతి చెందినవి జెయా క్వాలిటి కమలములు. జెయా క్వాలిటి కమలములు, పరిపూర్ణ సంతృప్తి గలుగ జేయును.

జెయా క్వాలిటి కమలములు ఎల్లచోట్లను, మా యొక్క ఏజంట్లువద్దను, అన్ని రత్న వ్యాపారస్తులువద్దను దొరకును.

అసలు సీల్డు పొట్లములోనుండు జెయా క్వాలిటి కమలములను కొని తృప్తిపొందుడు.

మాతృభాషలో విద్య - ఆంధ్రరాష్ట్రము

శ్రీపాద లక్ష్మీనారాయణమూర్తి

నేడు సర్వతోముఖముగ విద్యావిధానమున కలవరపెట్టుచున్న సమస్యలలో "ఉన్నత పాఠశాలలలోను, కళాశాలలలోను ఏభాషలో విద్యగరపుట" యనునది ముఖ్యమైనది. ప్రభుత్వపుటుత్తరువు ననుసరించి యిక ముందన్ని పాఠశాలలలోను మాతృభాషద్వారా విద్య నేర్పవలెననువిషయము స్థిరపడినది. కళాశాలలలో ఈవిషయ మిప్పటికిని సమస్యగానే యున్నది. మాతృభాషలో విద్య నేర్పవలసిన ఆవశ్యకతను గుర్తించినను ప్రత్యేకరాష్ట్రనిర్మాణము కానిదే అది ఆచరణీయము కాదను అభిప్రాయము వెంటనే కలుగును. ఈవిషయమును విమర్శించుటకు పూర్వము ఇంగ్లీషున విద్యగరపుట యెట్లు ఎన్నాళ్లనుండి వచ్చుచున్నదో దాని పుట్టుపూర్వోత్తరములు తెలిసికొనుట ఆవశ్యకము.

క్రీ. శ. ౧౮౩౪-౩౫లో మెకాలే మొదటి లామెంబరుగా వచ్చినప్పుడు దేశములో రెండుతెగలవా రుండెడివారు. ఇంగ్లీషున విద్య నేర్పవలెనని కొందరును, దేశభాషలలో విద్య నేర్పవలసినదని కొందరును వాదించుచుండిరి. అప్పుడు మెకాలే తన సిఫార్సులో మొదటిపక్షమునే బలపరచుచు వ్రాసెను. అతను 'వడబోతసిద్ధాంతము'ను (Filtration theory) ఊహించెను. గొప్ప కుటుంబములవారికి ఇంగ్లీషున విద్య నేర్పినయెడల (దేశభాషలలో సరియైన పుస్తకములు లేకపోవుటచేత) వారే సాధారణ జనులకు జ్ఞానసంపద నిత్తురని అతని ఆశయము. అప్పటి పరిస్థితుల నాలోచించి గవర్నరు జనర లయిన బెంటింకు ప్రభువు మెకాలేతో ఏకీభవించెను. నాటినుండియు ఇంగ్లీషున విద్యగరపుట ఆచరణలోనికి వచ్చెను. కాని మెకాలే యొక్క వడబోతసిద్ధాంతముమాత్రము కొనసాగ లేదు. ఇంగ్లీషున చదువు నేర్చుకొనినవారు తక్కినవారిని చేరదీయక, ప్రభుత్వోద్యోగముల కాశపడి తమ విజ్ఞానమును తక్కినవారికి చేరనీయక నిరక్షరాస్యతను పెంపొందించిరి. ఇంగ్లీషుభాష నేర్చుకొనుటకును, ఆ భాషద్వారా యితర విషయములు నేర్చుకొనుటకును గలభేదము గమనింపకపోవుటయే మెకాలేయొక్క ఆ సిఫార్సుకు కారణము. ఆనాడు మెకాలే చేసిన ఆ పొరపాటు నేటికిని దిద్దబడలేదు.

విజ్ఞాన సముపార్జనకై ఇంగ్లీషు తెలియవలెను; అంతర్దేశీయ వ్యాపారవిషయములలో ఇంగ్లీషు అవసరము; శాసనసభలలో ఇప్పుడు కూడ ఇంగ్లీషు కావలెను. కాని సాధారణజనులకు తెలియవలెనన్న ఇంగ్లీషున చెప్పుట శోచనీయము. ఇంతకన్న నష్టకరమైన విషయము విద్యార్థులు ఇంగ్లీషుననే వ్రాయవలెననుట. క్రొత్తవిషయమును నేర్చికొనుటకే పరభాష నిరుపయోగము. తిరిగి ఆభాషలో మనము చెప్పవలెనన్న ఎంతకష్టమో ఊహింపవచ్చును. ఈకారణములచేతనే మన మీ క్రిందిలోపములను చూచుచున్నాము. (౧) పాఠశాలలలో మాతృభాషకు ౫ పీరియడ్లు ఉన్నయెడల ఇంగ్లీషునకు ౧౦ పీరియడ్లు ఉండుట. (౨) అయినను ఇంగ్లీషులో సరాసరి జ్ఞానము లభింపకపోవుట. (౩) ఇంగ్లీషున చెప్పుటచేత తక్కినవిషయములుకూడ సంతృప్తికరముగ తెలియకపోవుట. (౪) మాతృభాష మరచిపోవుట. ఇదికాక మన దేశములో ఇంగ్లీషుభాష నేర్చుకొను విధముకూడ విపరీతముగా నున్నది. పాశ్చాత్య దేశములలో విద్యార్థులు (౧) పుస్తకములలోనిభాష బోధపరచుకొనుటకును (౨) మాట్లాడినప్పుడు తెలిసికొనుటకును పరభాషను నేర్చుకొందురు. కాని మన దేశములో అట్లు కాదు. ఈదేశపు పరిస్థితులనుబట్టి (౧) ఇంగ్లీషు మాట్లాడుటకును, (౨) ఇంగ్లీషు వ్రాయుటకును మనము ఆభాష నేర్చుకొనుచున్నాము. ఇంగ్లీషు నేర్చుకొనుట గ్రహించుటకు మాత్రమే అయి వ్రాయుటకు

మాట్లాడుటకు మాతృభాషయే అయినట్లయితే అంత నష్టము లేదు. ఈఅభిప్రాయమునే వెస్టుదొరగారు చెప్పియున్నారు.

"Bilingualism is not necessarily a handicap if a child's education is bilingual in its receptive aspect but unilingual in its expressive aspect."

శాడ్లర్ కమిషనువారు ఉన్నత పాఠశాలలలో విద్య మాతృభాషను నేర్పవచ్చు ననియు, కళాశాలలలో మాత్రము ఇంగ్లీషున ఉండవలె ననియే నిశ్చయించిరి. కాని యీ మధ్య ప్రజాభిప్రాయము మారు చున్నది. కళాశాలలలో కూడ మాతృభాషను నేర్పుట అవశ్యక మని కొందరి అభిప్రాయము. దీని సాధక బాధకములను చర్చింతము. ఏదిఎట్లున్నను ఇంగ్లీషుభాషను నేర్చుకొనుట మానివేయ నక్కర లేదు.

కళాశాలలలో నిది పనికిరాదనుటకు సామాన్యముగ చెప్పబడు కారణములు : (౧) సరియైన పుస్తకములు మాతృభాషలో లేకపోవుట, (౨) ఇప్పు డధ్యాపకులుగ నున్న వారికే మాతృభాషలో చెప్ప సామర్థ్య ముండునా అను సందేహము, (౩) ఒక విశ్వవిద్యాలయములో నొక భాష యింకొక విశ్వవిద్యాలయములో నింకొక భాష అయినయెడల ఒకదగ్గరనుండి యింకొకదగ్గరకు పోవునప్పుడు విద్యార్థులకు కష్టము కల్గుట, (౪) క్రొత్త క్రొత్తపరిశోధనముల విజ్ఞానము ఇంగ్లీషులో వ్యాప్తిచెందినప్పుడు అది విద్యార్థుల అందుబాటులో నుండక పోవుట. వ్యాకరణ దోషములు లేకుండ ఇంగ్లీషున వాక్యములైనను వ్రాయలేని విద్యార్థులు దేశచరిత్ర, గణితశాస్త్రము మొదలగు నితర విషయముల నన్నిటిని ఇంగ్లీషున ఎంత అసంతృప్తికరముగా వ్రాయుచున్నారో గమనింపవలెను. ఇంగ్లీషున వ్రాయుట మాట్లాడుట వీటిమాట అటుండగా మాతృభాషలో కూడ చెప్పుకొనదగినజ్ఞానము లేకపోవుట విచారకరము. కనుక మాతృభాషలో విద్య గరపవలెనను సూత్రముగురించి వివాదపడనక్కర లేదు. కాని దీనికిగల ఆటంకములను పరిష్కరించుటకు తగిన మార్గములను చర్చించుట కర్తవ్యము. పుస్తకములు మాతృభాషను వ్రాయించవచ్చును ; కొంచెము కష్టముతో ప్రస్తుతమున్న అధ్యాపకులు కూడ మాతృభాషను చెప్పగలుగుదురు. క్రొత్త విషయములను నేర్చుకొనుటకు ఆసక్తియున్న వారికి ఉపయోగపడునట్లు ఈ తెలుగుపుస్తకములలో పారిభాషికపదములకు వెంటనే యింగ్లీషుమాటలుకూడ వ్రాయవలె.

ఆచరణమున పెట్టుట యెప్పుడు? ప్రత్యేకరాష్ట్రము వచ్చువరకును వేచియుండవలెనా ? అనుప్రశ్నలకు ఇక సమాధాన మాలోచింపవలసియున్నది. ఆవశ్యక మని తోచినప్పుడే ఆచరణీయముకూడ అగును. కాని దీర్ఘాలోచన చేసినచో కొంచెము సందేహము కలుగకతప్పదు. మదరాసు ప్రభుత్వమున ముఖ్యమైన భాషలు నాలుగు. ఆంధ్ర ప్రదేశములలో విద్యాశాఖాధికారులు, విద్యాసంస్థలలోని అధ్యాపకులు, ఇంజినీర్లు, డాక్టర్లు ఒక్క తెలుగువారే కారు. అన్నిభాషలవారును వచ్చుచున్నారు. అందుచేత తెలుగున విద్యగరపవలెనన్న అసాధ్యమగును. ఇంగ్లీషుననే చెప్పవలసి వచ్చుచున్నది. ఆంధ్రప్రదేశములు చెన్నరాజధానిలో నొకభాగమైయున్నంత కాలము ఉద్యోగములలో ఈచిక్కులుండక తప్పదు. ప్రతి విషయములోను ప్రామాణిక గ్రంథములు ప్రభుత్వమువారు వ్రాయించవలెను. పంటలసౌకర్యములకే ధనము చాలకుండ క్షామబాధకు లోనగుచున్న ఆంధ్రప్రదేశములకు — చెన్నరాజధానిలో కలిసియున్నంతకాలము — విద్యావిషయమై ఖర్చు పెట్టుటకు ధన మెక్కడనుండి వచ్చును ? ఆసుపత్రులను అభివృద్ధిచేయుటకు డబ్బు చాలక డిగ్రీలవిలువ పొందలేని ఆంధ్రులకు వైద్యశాస్త్ర గ్రంథములు తెలుగున వ్రాయించి ప్రచురించుటకు ధన మెక్కడనుండివచ్చును ? శాసనసభలలో ఇంగ్లీషున మాట్లాడుట, స్థానికసంస్థలనుండికూడ ప్రభుత్వమువారికి ఇంగ్లీషుననే వ్రాసికొనుట మొదలగునవి ఉన్నంత కాలము ఇంగ్లీషు మాతృభాష యొక్క స్థానము నాక్రమించక తప్పదు. ఈవిషయముల నాలోచించినచో మాతృభాషలో విద్యగరపుటకు సత్వరాంధ్రరాష్ట్ర నిర్మాణ మావశ్యకమని స్పష్టమగును. విద్యాధికులును, ఆంధ్రనాయకులును ఈ సమస్యను పరిశీలించి తగినచర్య తీసికొందురుగాక.


Simplex

సింప్లెక్స్

టాకీ పరికరములు

రెండు రకాలు:

పోర్టబుల్, & ఎస్. పి. మాడెల్సు



టాకీ మెషిన్‌లలో
కోకిల వంటిది.

ఇప్పుడు ధరలు తగ్గించబడినవి — లాభం పొందాలంటే, ఆనందం కలగాలంటే, నేడే ఒక మిషన్‌ను తీసి వెళకొల్పండి.

సింప్లెక్స్ మిషన్‌ను ఉపయోగించుటకు ఆంధ్రదేశము గర్వపడుతున్నది. ఎందుచేతనంటే,— ఆంధ్రులు ఉపయోగిస్తున్న మెషిన్‌లలో చాలమట్టుకు సింప్లెక్స్

సింప్లెక్స్ మిషన్ ఉపయోగించుటలో-తృప్తి, మన్నిక, ఎన్నిక, నమ్మిక, శబ్దఉచ్చారణ-ఈఅన్నీ గ్యారంటీగా ఉన్నవి.

సింప్లెక్స్‌ను ఉపయోగించేవారు మళ్లీ సింప్లెక్స్ కావాలని కోరుతారు కాని, మరొక రకం అంగీకరించరు. ఉత్తమమైన రకములలో దీనికి ఇదే సాటి.

సోల్ ఏజంట్లు:—

దీ సెంట్రల్ టాకీ
ఇక్విప్‌మెంట్ కంపెనీ,
1-18 మౌంట్‌రోడ్, మద్రాసు.
హెడ్ ఆఫీస్: కలకత్తా. బ్రాంచి: ఢిల్లీ.



ఆరోగ్యము ఆనందము బలము

శీఘ్రములో కలుగజేయు అద్భుత బలవర్ధక ఔషధము

మానవులకు, దేహదారుఢ్యము, వీర్యవృద్ధి, జీవితములో ఆనందము కలుగుటకు, పుష్కలమైన రక్తవృద్ధియే మూల కారణము. బలహీనత, నిద్రాహీనత, ఆకలిలేమి, ఆయాసము, నిస్సత్తువ, మొదలగు వ్యాధులచే పీడించబడి ప్రపంచ సౌఖ్య మనుభవించుటకు వీలులేని మానవకోటికి, రక్తవృద్ధి, వీర్యవృద్ధి, నరములకు పటుత్వము, మనోధైర్యము, పూర్ణ ఆరోగ్యమును ప్రసాదించి, జీవితములో నూతన ఉత్సాహమును, ఆనందమును కలుగజేయును. స్త్రీపురుషు లెల్లరు వయోభేదములేక అన్ని ఋతువులయందు సేవింపదగిన బల

వర్ధక రసాయనము **జీవామృతము**

రెండు సైజులలో ఎల్లప్రదేశములందును దొరుకును.



జీవామృతము

వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులవారి

40 సంవత్సరములుగా ప్రసిద్ధిగాంచిన ఔషధరాజము.

ఆయుర్వేదాశ్రమము,

గోవిందప్పనాయక వీధి - - - జి. టి., మద్రాసు.

ధరల జాబితా కోరువారికి ఉచితము.

సృష్టిలోని కొన్ని రహస్యములు

ముద్దులపల్లి వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి

సృష్టిలో ౮౪ లక్షల జీవరాసులు గలవని చెప్పగా విందుము. ఇది జాతి కొక్కటిచొప్పున లెక్కించిన మొత్తము కావలయును. కానిచో నున్న జీవకోట్ల మొత్తమున కీసంఖ్య చాలదు. ఇన్ని లక్షల రకముల జీవరాసులు కలవా? యని శంకింపఁ జనదు. సృష్టి యెంత? సూక్ష్మదేహసృష్టి! స్థూలదేహసృష్టి!! అందులోను — స్థలప్రపంచ మెంత? జలప్రపంచ మెంత? ఇతరభూత ప్రపంచ మెంత? స్థలప్రపంచములోను — చరప్రపంచ మెంత? స్థిరప్రపంచ మెంత? బ్రహ్మాది స్తంబ (గడ్డిపోఁచ) పర్యంతము గల సృష్టి యీమొత్తమున నిమిడి యుండు ననుట కభ్యంతర ముండదు.

బ్రహ్మాది స్తంబ పర్యంతము గల జరాయుజములు, అండజములు, స్వేదజములు, ఉద్భిజ్జములు ననుచతుర్విధ సృష్టిలో నుత్పత్తి మొదలు వినాశమువఱకును నాశ్చర్య జనకము గాని యంశమే లే దని చెప్పవలయును. సృష్టియే గారడివలె వినోదకరమైనది గదా! అందు లోకసహజములై కొన్ని స్వాభావికము లనిపించుచున్నవి. అలోకసామాన్యములైనవి కొన్నిమాత్ర మద్భుతావహము లగుచున్నవి. అవాఙ్మనస గోచరమైన సృష్టిలో గల యద్భుతరహస్యములను వ్యక్తిపర్యాయముగా విశదీకరించుట సులభసాధ్యము గాదు. అందుఁ దెలిసినవి కొన్ని, తెలిసికొన్నవి కొన్ని యద్భుతావహము లని తోఁచినవి స్థాలీపులాకన్యాయముగ వివరం చెదను గాక.

గోఁదురుకప్ప

ఈజాతికప్పలు వాన కురిసినప్పుడు నీళ్లపైఁ బసుపు పచ్చగాఁ బట్టెఁడేసియాకారములతో బెకబెక లాడుచు మనకుఁ గాన్పించును. ఆ నీ రింకిపోవఁగనే యవి యే మగునో మనకుఁ దెలియదు. వాన కురియఁగనే యవి యెక్కడనుండి వచ్చునో యదిగూడ మనకుఁ దెలియదన్నమాటే. కాని

శ్లో. 'అహో! సృష్టి విచిత్రత్వం
భేకా భూకేణుతాం గతాః'

అనుసూక్తి కప్పలు భూకేణువులై భూమిలో నడఁగియుండు ననువైచిత్ర్యమును వెల్లడించుచున్నది. ఇది యాశ్చర్య మని తోఁచి యొక మహనీయుఁడు కటక్షించినపు డడుగఁగా నీరహస్యమునే వెలువరించెను. కప్ప, రాతిలోపల నుండఁగా మనలోఁ జాలమంది చూచియుందురు. అది యెట్లు రాతిలోనికిఁ బోయినదో యారహస్యము తెలియదు. గోఁదురుకప్పలు భూకేణువులై యుండు ననుట చాలమంది శ్రుతిపూర్వమును —, అజ్ఞాతపూర్వమును— నై యుండవచ్చును.

ఏనుఁగు

ఏనుఁగునకు జిహ్వాపరివృత్తి; అనఁగా నాలుక నోటిలోనుండి కంఠములోనికిఁ దిరుగఁబడియుండునఁట. ఏనుగు, నోరు తెఱచినపుడు దానినాలుక మొద్దువాలె యుండినట్లు మనకుఁ గాన్పించును కాని యది మొద్దువాలుట గాక తిరుగఁబడియుండుట యఁట. అట్లుండుట కగ్నిశాపము గలదఁట. ఈవిషయము భట్టబాణుని కాదంబరిలోని 'అగ్నిశాపా దస్ఫుటాలాపతా శుకానా ముపజాతా, కరిణాం చ జిహ్వాపరివృత్తిః' అనువాక్యమువలన స్పష్ట మగుచున్నది. పూర్వము చిలుకలును, ఏనుఁగులును స్పష్టముగ మాట్లాడుచుండిన వనియు, వీరో వాగ్దోషమునుబట్టి యగ్ని వానికి మాటలు పడిపోవునట్లు, చిలుకల కస్పష్టాలాపతయు, ఏనుఁగులకు జిహ్వాపరివృత్తియుఁ గలుగునట్లు శపించె ననియు నైతిహాసికము. ఏనుఁగులకు నాలుక తిరుగఁబడి యుండుసను రహస్యము జనసామాన్యమునకుఁ దెలియనిది.

మఱియు 'కరి మ్రింగిన వెలఁగపండు గదరా సుమతీ' అను సుమతిశతకకారుని నీతివాక్యము ఏనుఁగు తినిన వెలఁగపండు మరల నది లద్ది యుడినపుడు పండు పండు తీరుననే యుండి, పగులఁగొట్టి చూడఁగా దానిలోని గుజ్జుమాత్రము మాయమై వట్టి లొత్తగాఁ గాన్పించు ననియు, దానిలోని గుజ్జెట్లు మాయ మైనదో యెవరు తెలుపగలరనియు నీసృష్టిరహస్యమును బ్రకటించుచున్నది.

కుందేలు

కుందేటికి దప్పి గలిగినపు డది నీరు త్రాగదఁట! దప్పి గలిగనేని వెనుకటి యెడమకాలు నాఁకుకొనునఁట. అంతటితో దానికి దప్పి తీరునఁట. కుందేటికి ఒకరు వేసిన పుల్ల దాఁట దని, ఒకరు వేసిన పడియ నీరు త్రాగ దని నియమమఁట. ఒకరు వేసిన పుల్ల దాఁటదను నియమమున కడవిలో వేఁటకాండ్రు వేసిన కుందేటి డొంకయే సాక్షి. కుందేళ్లను వేఁటాడువాండ్రు వాని జాడఁబట్టి యిరుప్రక్కల నొకయరమైలునకు మిక్కిలి ప్రదేశమునుండియుఁ జెట్లమండలను నఱికి మండపరుసను వేసికొనుచు వచ్చి, రానురాను డొంక దగ్గఱికి మూసికొనివచ్చునట్లు ముగియఁజేసి, యాదాపున నొకచో మాటుపెట్టుకొని యక్కడ రెండు కంప

కరలకును నడ్డముగా వల యొడ్డి యొక డామూటలో దాఁగియుండఁగా ఆవైపుండియు వేఁటకాండ్రు రంపులు వేయుచు, రాళ్లు ఱువ్వుచు వెంటఁ బడఁగా నప్పుడే పొదలలో దాఁగియున్న కుందేలు ప్రాణభీతిచేఁ దప్పించుకొనవలె నని యిటు నటు ప్రక్కలకుఁ బరుగిడి వేఁటకాండ్రు వేసిన మంచి లక్ష్యపడ దాఁటి పోక ముందునకు పోవుచుఁ జివరకు వేఁటకాండ్ర బలవత్ప్రియత్నముతో వలలోఁబడి ప్రాణములను గోల్పోవుచున్నది. కుందేటి సృష్టిరహస్య మాటవికులకుఁ దెలియునుగాని నాగరకులకుఁ దెలియ దనియే చెప్పవచ్చును. ఆటవిక జనులవలనఁ దెలియఁ దగిన రహస్యము లింకెన్ని యున్నవో !

ఆటవికులవలనఁ దేనెపరీక్షలో నొక రహస్యమును గనఁగొందుము. శుద్ధమైన తేనె తేనెటీఁగలు కూర్చునదియే. ఆ తేనెను కూర్చునే ర్వాయీఁగలకే తెలియవలెఁ గాని తదితరులకుఁ దెలియదు. కృత్రిమములైన తేనెలంగూడఁ గొన్ని లేకపోలేదు. చొక్కమైన తేనెను దెలిసికొనుటకు నీరు పోసినచో విఱిగిపోవునని పరిశుద్ధమైన దని చాలమందికిఁ దెలిసిన విషయమే. కాని యాటవికులవలనఁ దెలియురహస్య మేమన శుద్ధమైన తేనెలో నీఁగ పడిన చావక యది మరల నెగిరిపోవలయునఁట. అందులకు విపర్యయముగాఁ జాపెట్టినపుడు నేను ప్రత్యక్షముగాఁ జూచితిని. తేనెపై వాలినయీఁగమీఁద ధారగట్టి తేనె పోసెను. అయీఁగ లోపలికి మునిఁగిపోయి కొంతసేపటి కీదుకొనుచుఁ పైకిఁ దేలివచ్చి రెక్కల కంటుకొనిన జిడ్డును దులుపుకొని యెగిరిపోయెను. అంతసేపు జిడ్డుపదార్థములో మునిఁగిపోయి చావక మరల నెగిరిపోయిన దనుట యాశ్చర్యము గాకపోదు. నూనె, నెయ్యి మొదలైనవానిలోఁ బడఁగానే యీఁగ చచ్చిపోవుచున్నదిగదా ! ఈ రహస్య మాటవికులకెట్లు మనకుఁ దెలియ లేదు.

కోడి

కోడికి జీర్ణశక్తి యపరిమితమఁట. దీనిజీర్ణకోశమున కున్నంత తీక్ష్ణత మఱిదేనికిని లేదనఁగా వింటిమి. ఇది ముక్కునఁబొడుచుకొని, కడుపున వేసికొనినపదార్థము కడుపులోఁ బడినదకముందే యంతలో జీర్ణించునఁట. కోడిజీర్ణశక్తిని నిరూపించు నొకసన్నివేశమును ప్రత్యక్షముగాఁ జూచినవారు చెప్పఁగాఁ దెలియవచ్చెను.

ఒక రక్షకభటుఁడు (పోలీసుకానిస్టేబులు) ఎక్కడికో పోయి యింటికి వచ్చి చొక్కా విప్పుచుండఁగా జేబులోనుండి వెండిరేకుబిళ్ల క్రిందఁ బడెనఁట. అంతలో నాసమీపమునఁ దిరుగుచున్న కోడి యది యేదో యనుకొని దానిని ముక్కునఁ బొడుచుకొని గుటుక్కున మ్రింగివేసెనఁట. వెండిబిళ్ల పోయెనే యనియు —, ఏమి చేయుటకును వీలు గాదుగదా యనియు — వాఁడు దాలోచించుచుండఁగా నింతలోఁ గొంద ఱది విని యాశ్చర్యపడి, రెట్ట వేసినపుడు దొరకును లెమ్మని కొందఱును, ఇం కెక్కడిది ? అప్పుడే జీర్ణించి పోయియుండు నని కొందఱును జెప్పిరఁట. అయినఁ — పరీక్షించి చూతమనియు —, కోడు గాకున్న రేపైన నపయోగపెట్టుకోవలసినదే కదా యనియు— వాఁడు వెంటనే కత్తితో దానిపొట్ట చీల్చి చూచెనఁట. ఇదియంతయు నసుపరికిఁ బది నిమిషములకాలముగూడఁ గాలేదఁట. అప్పటికే యావెండిబిళ్ల సగము జీర్ణించి పన్నబాటియుండెనఁట.

కోడికూఁత — కోడిపుంజు జాముజామునకును వేళ తప్పకుండఁ గూయుచుండును. కోడికూఁతనుబట్టి రాత్రిందినములయందును కాలపరిమాణము తెలిసికొనఁబడుచున్నది. ఈనాఁడు విశేషముగ గడియారములు వచ్చిన తర్వాత 'తెల్లవారఁగాఁ బేయి గాల్చుకొనుట యెందుల' కన్న సామెతగా అవిజ్ఞానము చాలవఱకు పడిలిపోయినదిగాని, గడియారముల ప్రచారము లేని పల్లెటూళ్లలో నిప్పటికిని ఈజ్ఞానము చెక్కుచెదరక యున్న దని చెప్పవచ్చును. అందులోఁ బగటిపూట యెట్లున్నను, రాత్రులయందుమాత్రము కాలజ్ఞానమునకుఁ గోడికూఁతయే చాలవఱకు ప్రధానసూచకము. ఇంతవఱకును మనయందఱికిని దెలిసినవిషయమే గాని పుంజుకోడి నియతి దప్పక యవేళల కూయునో యను సృష్టిరహస్యమే తెలియఁబడదిది. పుంజుకోడికి జాముజామునకును గంటమునకుఁ గఫముద్భవించునఁట. అకఫము తొలఁగుటకై యది గొంతెత్తి కూయునఁట.

చేపలు

నీటిలోఁ జిన్నచేపలను పెద్దచేపలు తినుటను రహస్యము 'అబలాన్ స్వకులాశినో ఝషాన్' అను శ్రీహర్షుని పద్యోక్తివలన దెల్లమగుచున్నది. మఱియు,

శ్లో. వీక్షణ ధ్యాన సంస్పర్శై
ర్మత్స్యకూర్మ విహంగమాః,
పుష్ణన్తి స్వాన్యపత్యాని
ఫోకాః పాదాహారేణ చ.

అను పక్షిరూపోక్తి, చేపలయుఁ, దాఁబేళ్లయుఁ, బక్షులయుఁ, గప్పలయుఁ బ్రసవ రహస్యమును వెల్లడించుచున్నది. వీనిలోఁ బక్షులు గ్రుడ్లు పెట్టుటయు—, ఆగ్రుడ్లను బొదిగి పిల్లలను జేపుటయు మనము చూచుచునేయున్నారము. చేపల తాఁబేళ్ల కప్పల శిశూత్పత్తియే యజ్ఞాతపూర్వ మని చెప్పవచ్చును. చేపలు గ్రుడ్లు బెట్టి, ఆగ్రుడ్లు పిల్లలగుట కొరకు వానిపై చే చూచుచుండునఁట. చూడఁగాఁ జూడఁగా నాగ్రుడ్లు పక్వమునకు వచ్చి పిల్లలగునఁట. అట్లే తాఁబేళ్లు గ్రుడ్లు పెట్టి, తా మెందున్నను దమ గ్రుడ్లను గూర్చి యూరక ధ్యానించుచుండునఁట. ఆ ధ్యానముచేతనే యాగ్రుడ్లవిచ్చి పిల్లలగునఁట. కప్పలు గ్రుడ్లు పెట్టి యాగ్రుడ్ల నెప్పుడును గాళ్లతోఁ గొట్టుచుండునఁట. అకాలితన్నుల కాగ్రుడ్లు ప్రిదిలి పిల్లలగునఁట.

విచిత్రములగని మనస్సుశక్తి
(అద్భుతగ్రంథము)

ఈగ్రంథములో రూపాయలను పరుగెత్తుచువచ్చునట్లు చేయుట, దొంగలు దొంగిలించుకపోయిన వస్తువులు ఫలానివస్తువులు ఫలానివారు దొంగిలించుకొని పోయివారని కూర్చున్నచోటునుండియే చెప్పితెప్పించుట, పేకాటలో యెవరివద్ద యేయే ముక్కలున్నది, చూడకుండా తెలుసుకొనుట చెప్పుట, పాములను తేళ్ళనుబట్టి ఆటవస్తువులుగా ఆడించుట, కోతిపుల్లలరహస్యములు సీలుచేసిన కవరులోని ప్రశ్నలు కవరువిప్పక సీలుతీయక కనుగొని జవాబులిచ్చుట భూత వైద్యము పర్యవ్యాఘ్రములు గంటలమీద కుదుర్చుట, చిక్కురహస్యములు గలవు. ఆర్డరుతో పూర్తిసొమ్ముపంపవలెను. అడ్వాన్సు లేని ఆర్డరుపట్టము. కొద్దిప్రతులే వున్నవి. యిందుకు ఉపకరించు క్రియలతో సహా గ్రంథము వెల రు. 4-7-0.

(లాటరీలో) పందెములువేయుట

లాటరీలో సుప్రపంచములలో నేను తెలిపిన నెంబరుటిక్కెట్టు కొనుడు. ఆ నెంబరుమీద మీకు యెంతప్రయిజువచ్చేది తెలుపుదును. నేను తెలిపినప్రకారము ప్రయిజు మీరుగెలువనిచో ఖర్చులు మినహాయించి మీ టిక్కెట్ల సొమ్ము ఇవ్వబడును. అట్లు యివ్వనిచో కోర్టుమూలకముగా పొందవచ్చును. ఈ విధమైన షరతు అచ్చుకాగితము పంపబడును. లాటరీలో గెల్చుటకు, ఛాలెంజి రకం ధరించవలెను. ఎంట్రన్సుఫీజు, రకం, గెలుపు నెంబరు తెలుపుటకు కలిసి-ఫీటెకి రు 5-12-0 లు పంపవలెను. ఆర్డరుతో రు 5-12-0 లు మనీయార్డరుచేయుచు టిక్కెట్టుపేరుగాని పూర్తియింటిపేరుతో తెలుపవలెను.

నాయుడు జ్యోతిషఫలితములు
బ్రహ్మాండముగ దశల చెప్పుచున్నారు జాతకప్రకారము వ్రాసియిచ్చుచున్నారు

వివరం:—తండ్రిగారు వుండేది లేనిది, స్త్రీతార్కికఫలితములు, స్వార్జిత ఫలితములు, లాటరీపందెములో గెలుపువున్నది లేనిది, సహోదరులు యెంతమంది వుండేది, వుండేవారివలన జరిగేచర్యలు, యెన్నివివాహాలు చేసింది యెట్లుజరిగేది, యెంతవరకు వుండేది, యెంతమంది నష్టమైనది, యికమీదట యెంతమంది కలిగేది, కపటయెంతమందికిలిచేది వారి ఫలితం, యింతవరకువచ్చిన ఖాయిలాలు రాబోయే ఖాయిలాలు, గండములు, బంధుమిత్రుల మంచిచెడ్డలు, సుఖకష్టములు వివరములు, ఇంతవరకు జరిగిన దశ ధనజాతకమా? ఋణజాతకమా? యికమీదట జరిగే ఫలితం తీరుమానంవరకున్నూ, భూస్థితిగ్రహములు ఫలితం యేవిధంగా జరిగేదిన్ని యీజాతకునికి తీరుమానంవరకు యేవిధంగా జీవనంవుండేది యీ జాతకునికి దైవభక్తిమార్గంలో యోగంవున్నదా లేదా వుంటే యేవిధం, యీజాతకుడు తత్కాలంలో కోరుకున్న విషయములు, యీజాతకునికి ఆయుతీర్మానం యెంతవరకు జీవించేది, యీవిషయములన్నియు కేరళంవల్ల జాతకం యిచ్చేటయిమునుబట్టి వ్రాసియిస్తాను. ఆర్డరుతో సగముఅడ్వాన్సుపంపవలయును. చార్జి రు 4-4-0.

ప్రొఫెసర్: పి. వి. స్వామినాయుడు,
ది గ్రేట్ కకనల్టింగ్ అస్ట్రాలజర్,
గొట్టిపాడు గ్రామం, ప్రత్తిపాడుపోస్టు, వయా గుంటూరు.

మెస్మరిజ మహాశక్తి

1. ఎవరేని కార్యార్థులయి వచ్చినచో వారిముఖము చూచినమాత్రమునవే వారువచ్చినకార్యమును ఫలితమును చెప్పుట. 2. ప్రశ్నకు వచ్చినమనిషి రోగియైనచో, ఆరోగముట్టినదని స్పష్టముగా చెప్పుట, ఆరోగనివారణకు అనుసరించు ఉపాయములు చెప్పుట. 3. హస్తరేఖల నుచూచి, జాతకచక్రము తయారుచేయుట. **పోస్టుద్వారా**



5 ప్రశ్నలకు సరియైన భావిఫలితములు వ్రాయుటకు రు 1 4-0.


ద్వాదశభావఫలితములు పూర్తివివరములతో తెలుగులో వ్రాయుటకు రు 10

1 సం॥ ఫలితములు మా సవివరములతో వ్రాయుటకు రు 3-0-0

వి.పి. ఛార్జీప్రత్యేకము. జాతకచక్రముయొక్క నకలు పంపవలయును.

ప్రొ. శేఖరుగారు,
ది గ్రేటు మెస్మరిస్టు,
ఏలూరు, (ప. గోదావరి).

4 గడియారములు, 1993 ఫాన్సీవస్తువులు రు 1-4-0 మాత్రమే



సుబాపనగల మా ఆటోలోజ్ 18 బుద్లు ఒకసారి రు 1-4-0 లకు కొనువారికి ఉచితముగా దమిస్కొరోల్డుగోల్డు రిస్టువాచ్, రైల్వే దమిస్కపాకెట్‌వాచ్, సేఫ్టీరేజరు, బ్రష్, సబ్బు, అద్దము, దువ్వెన, సిగరెట్టుకేసు నిపెట్టె, పెన్, ఫౌంటెన్ పెన్, కెట్, కత్తెర, తాళపుచేతులకొలుసు, పెనసలుగ్రూకా, 1200 అడుగుల ఫోకస్‌గలటార్చిలైటు లేక 5 సం॥ గ్యారంటీ "వి" హైంకేస్ మున్నగునవి యొసంగబడును. తపాలాచార్జీ, ప్యాకింగుకు రు. 0-14-0 అదనము.

Oriental Fancy Stores, (Sec. 5.) P. B. No. 12204, Calcutta.

శ్రీమద్భగవద్గీత
(టీకాతాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితము)

శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు

చిరకాలము శ్రమించి, టీకా, తాత్పర్య, విశేషార్థ వివరణ, సారాంశములను స్వయముగా, స్వోపజ్ఞముగా రచించియున్నారు. 600 పుటలు ఖద్దరు బైండు. వెల ఒకరూపాయి.

పో. బా. నెం. **212**   టెలిఫోను నెం. **2544**

ఆంధ్రగ్రంథమాల, మద్రాసు.

సృష్టిలోని కొన్ని రహస్యములు

కోయిల

ఇది పక్షిజాతులలో గాయక శిఖామణి. దీనిగానమున కానందింపని జీవి యుండదు. అంత లోకోత్తరమైన కంఠమాధుర్యము దీనికి గల్పించుటలో సృష్టికర్తయొక్క నైపుణ్యమే తేటతెల్లమయ్యెడినిగదా! దీనిదగ్గఱ నింకొక విలక్షణమైన చాకచక్యము గలదు. ఇది తన కన్నసంతానమును కాకులచే బోషింపజేయును. కనుకనే దీనికి బరభృత మని వ్యవహారము. ఈవిషయమును ప్రాస్తావికముగా జూచి యట్లు వచించె కాళిదాసు శాకుంతలములో,

శ్లో. స్త్రీణామశిక్షితపటుత్వ
మమానుషీషు
సందృశ్యతే, కిముత ! యాః
ప్రతిబోధవత్యః !
ప్రాగంతరిక్షగమనాత్
స్వమపత్యజాత
మన్యైర్ద్విజైః పరభృతాః
ఖలు పోషయన్తి !

అని చెప్పిన శ్లోకార్థము బోధపడుచున్నది. ఆడుకోయిలలు ప్రసవకాలమున గాకిగూటిలో గ్రుడ్లు పెట్టి, యందున్న కాకి పెట్టియున్న గ్రుడ్లను బారవేయునట. కాకి, యవి తనగ్రుడ్లే యని భ్రాంతితో వానిని పొదిగి, పిల్లల జేసి, పెంచి, పోషించునట. రెక్కలు వచ్చి యెగిరిపోగలశక్తి వచ్చిన దనగానే యప్పుడు కోయిలపిల్లలు కూయగా, ఆధ్వని విని, యవి తనజాతి కావని, పెంచిన ప్రేమ గూడ లేకుండ వానిని దనగూటినుండి తరిమి వేయునట. రెక్కలు వచ్చినవి గావున కోయిలపిల్ల లెగిరిపోవునట. తల్లికోయిలలు, కాకులు తమపిల్లలను దరిజేయునంతవఱకును పైపైనుండి తమసంతానమును జూచి యానందించుచు, అవి తెలివిదేఱగనే తమపిల్లలను దగ్గఱ దీసికొనునట. కనుకనే కాళిదాసు, స్త్రీలకు సంతానమును బోషింపగల శక్తి యొకవిలక్షణమైన దనియు, అది యొకరికిశిక్షణమువలన వచ్చునది గా దనియు, అట్టిది వివేకవిశిష్టమైన మనుష్యజాతియందే గాక తదితరమైన పక్షిజాతిలోగూడ నున్న దనియు, నందులకు నిదర్శనముగా నాడు కోయిలలు తమకన్నసంతానమును గాకులచే బోషించుచున్న వనియు సృష్టివైచిత్ర్యమును కబ్బురపడినాడు.

తోడేలు

ఇది యారణ్యకమైన యొక ఘాతుక మృగము. దీని కన్నుప్పెల్ల నోరు తెఱచిపడినదట. అందులకై యది నోటరాయి గఱచుకొని, జీవము దొరకినప్పుడు దానిని విడిచి యాజీవమును బట్టుకొనునట. సాధారణముగా నిది రాత్రిపూట గొఱ్ఱెలు, మేకలు మంద చేరినచోటికి వచ్చి వానిని జంపి యీడ్చుకొని పోవుచుండును. గొఱ్ఱెల కాపరి మఱుపాటు తనజీవము కనబడక పోగా జాడబట్టి తోడేలు విడిచిన రాతిని జూచి తోడేలే జీవమును జేకొని పోయిన దని నిశ్చయించుకొనును. తోడేలి కన్నుప్పెల్ల నోరు తెఱచిపడి యున్న రహస్యమును బెల్లడించిన సృష్టితత్త్వవేత్త గొఱ్ఱెలకాపరి.

బల్లి

ఇది గృహజంతువు. నిత్యము మనము మనయిండ్లలో జూచుచునే యుందుము. దప్పి దైనప్పుడు దీని నీళ్లు త్రాగదట. పైనుండి తప్పక్కున గ్రిందు బడునట. పడగానే దీనికి దప్పి తీఱునట. మనము చూచుచుండగా నెన్నో మాటలు పడుచుండును. గాని యది దాహనివృత్తి కనునది క్రొత్తగా వినువారి కాశ్చర్యము పుట్టింపక పోదు. ఆశ్చర్యమునకు ! మండు వేసవిలో నెండనెత్తమునపై జీవులు మన్నను మనుష్య జీవులు పాటాడుచుందురుగదా ! పాతాళ జలములు లేమతోగూడ నెండిపోవు నా కాలములో నామాత్రజంతువులకు దాహనివృత్తి యెట్లగుచున్నదో ! ఆసృష్టిరహస్యమేమో !

మఱియు, పిల్లిని మోసగించుటకు బల్లి యొకయుక్తి చేయునట. పట్టుకొనుటకు వీలుగాని యేదో యొకయెత్తు ప్రదేశమున బల్లి యున్నప్పుడు దాని నెట్లయినను బట్టుకొనవలె నని పిల్లి తదేకదృష్టితో గాచుకొని యుండును. పిల్లి దృష్టిని గనిపట్టి బల్లి తోక యాడింపసాగును. బల్లి కదలకుండ నున్నప్పుడు పట్టుకొందమని పిల్లి యాటలు పుచ్చుకొనుచు నుండును. అట్లు బల్లి తోక యాడించుచు నుండగా నుండగా తోక తునిగి క్రిందబడును. క్రిందబడి యది కొట్టుకొనుచుండును. అంతట దొరికెగదరా యని పిల్లి క్రిందికి జూచి యాయాందోళనలో నుండునప్పటికి ఇదే సమయ మని బల్లి తప్పించుకొని పాఱిపోవు చున్నది. వెంటనే బల్లికి విఱిగిన తోక యథాప్రకారముగా పెరుగునట. ఇట్టి దృశ్యమును మనము చూడకపోలేదు. కాని దాని తత్త్వమున్మాత్రము మనకు దెలియదు.

ఊసరవెల్లి

'తొండ ముదిరి యూసరవెల్లియైనదట' అని చెప్పికొనెడి సామెతనుబట్టి తొండయే యూసరవెల్లి యగుచున్న దని తెలియుచున్నది. వాడుకగూడ నిట్టిదియే. కాని ఊసరవెల్లి యనునది యొక ప్రత్యేకజీవియని దాని తత్త్వము సాక్షాత్తుగా జూచినవారు చెప్పిరి. ఊసరవెల్లి యనునది రంగులువర్ణములకు దిరిగి ముసలిదిగా గనబడునదియే యని మన తాత్పర్యము. కాని చిన్నప్రాయములోను — నున్న యూసరవెల్లిని జూచితి మని కొందఱు చెప్పుదురు. ఊసరవెల్లి యొక్క రంగులువర్ణములోనే కాక యది తన యిష్టము వచ్చిన వర్ణములలోని కప్పటప్పటికి మాఱుచు గనబడునట. మనము చూచు చుండగనే యొకమాఱు నల్లగాను, వెంటనే యెఱ్ఱగాను, ఆవెంటనే యాకుపచ్చగాను, తర్వాత తెల్లగాను నీవిధముగా క్షణక్షణమును లోనే మాఱిపోవుచుండునట. అది యట్లు మాఱుట చూడగా దాని మనోవికారవశ

జ్ఞానమే కారణముగా నుండవచ్చును. మనోభావములు రసానురూపముగఁ బరిణమించు నపుడు తత్తద్రససూచకముగాఁ బై కట్లు కానవచ్చునేమో యని తోఁచెడిని.

మఱియు జానిచేష్టలను జూచినవారు చెప్పుదురు, ఆశ్చర్యజనకము లని. దాని కన్నులు తలచుట్టు తిరిగి వచ్చునఁట. ముందు భాగమున నున్న కన్నుల వంతలో ముచ్చైన సుంటలోనికిఁ ద్రిప్పుకొని వెనుక వెనుకకుఁ బరుగెత్తునఁట. ఇష్టము వచ్చినట్లు కన్నులను మీఁదికిఁ, బ్రక్కలకు నెక్కడికి కనుకొనిన నక్కడికిఁ ద్రిప్పుకొని తన కనుకూలముగాఁ బ్రవర్తించునఁట. ఇది ప్రత్యక్షముగాఁ జూచినవారు చెప్పిన విషయము గాని యుక్తిది గాదు. ఇట్లజ్ఞాతము లైన విషయము లింకెన్ని యున్నవో!

పాము

పామునకుఁ జక్షుశ్శ్రవ మని పేరు; అనఁగాఁ గన్నులే చెవులుగా నుపయోగించుకొనునది యని యర్థము. దీనిని బట్టి చూడఁగాఁ బాములకుఁ గన్నులు తప్ప వేఱే చెవులు లేవని తెలియఁబడుచున్నది. అనఁగా వినుటకును, జూచుటకును నొకటే యింద్రియ మెట్లు పని చేయుచున్నదో యనునదియే యిట నాశ్చర్యము! ఎంత తిన్నగా మాటాడినను వినెడివారినిగూర్చి 'పాము చెవి' అని చెప్పెడి సామెతవలనఁ బాములకు వినికి యెక్కువ యని తెలియఁ బడుచున్నది. దర్శన శ్రవణముల కొకటే యింద్రియముగదా! దీని కింత వినికి యెట్లబ్బినదో! నేత్రేంద్రియము పని చేయు నపుడు శ్రవణేంద్రియ మేమగునో! శ్రవణేంద్రియము పని చేయునపుడు నేత్రేంద్రియ మేమగునో! ఏకకాలముననే యొకటే యింద్రియము రెండువిధములైన పనులను జేయును గాఁబోలు! ఉభయేంద్రియసమ్మేళన మెట్లమర్పఁబడినదియో యదియే తెలియరాని సృష్టిరహస్యము!!

పాము, కాటువేయునపుడు తల క్రిందికిఁ ద్రిప్పివేయు ననియు, పామునకు గ్రుడ్లు పెట్టినతర్వాతఁ గన్నులు గానరా వనియుఁ, బ్రసవించి యుండుటచే నాఁకటిమంట యధికమై యాహారము గానక యది తన గ్రుడ్లను—, గ్రుడ్లు ప్రిదిలి పిల్లలైనతర్వాతఁ దనయొద్దఁ జేరెడు పిల్లలను భక్షించు ననియుఁ—, తల్లిపాము భక్షింపఁగాఁ దప్పించుకొనినవియే ప్రపంచములోఁ గాన్పించు సర్పము లనియు — మనము సాధారణముగా వినియుందుము.

పులి

ఇట్లే పులులు మున్నగు క్రూరజంతువులు కూడఁ బ్రసవించినతరువాతఁ గన్నులు గానరాక యాఁకటిమంటచేఁ దమయొద్దఁ జేరు గాను తమకన్నసంతానమునే భక్షించు నని చెప్పుదురు. ఇవ్విధముగా జీవిని సృష్టించుటలోఁ గల రహస్యమును గమనించినచో లోకానుగ్రహకాంక్ష గల సృష్టికర్తయొక్క సాధుసంరక్షణదీక్ష తేటతెల్ల మయ్యెడిని గదా! ఇట్లు గాక పుట్టినవెల్ల జీవించిన పక్షమున సాధుజీవులకు నిలువ నీడ యుండదేమో!

పులి కొక్క నియమ మున్నదఁట. అది యుత్తరపుఁ దలాఁపిగాఁ బరుండిన జీవిని ముట్టదఁట. ఈరహస్యము తెలిసిన యొక శూద్రుఁడు పులినోటనుండి తప్పించుకొని వచ్చెను. అతఁడు మునిమునిచీఁకటిలోఁ గొండకుఁ బోవుచుండఁగా నల్లంతదూరము నుండి పులి గాండ్రించుచు వచ్చుచుండెనఁట. ఇఁకఁ దప్పించుకొనుటకు వీలు గాదని వాఁడు ఉత్తరపుఁ దలాఁపిగాఁ బరుండెనఁట. పులి వచ్చి మూర్కొని యేమనక యావల వెళ్లి పోయెనఁట. ఆవల వాఁడు తప్పించుకొని యూరఁ బడి యాసమాచార మందఱకును జెప్పెను.

చెదలు

ఈ జాతిపురుగులు పుట్ట పెట్టుచుండును. ఇవి నీటిసంబంధ మేమాత్రమును లేని యెత్తైనమేడలమీఁద సయితము తేమ మన్ను తెచ్చి పుట్ట పెట్టుచుండుట మనము చూతుము. కాని యట్టి యట్టి ప్రదేశములలో సయితము వానికిఁ దేమమన్ను దొరకుట యనునదియే యాశ్చర్యము. చెదపురుగులకుఁ దలఁచుకొనినచోట్ల నెల్ల మన్ను తేమ యగునట్లు లోకానోక సందర్భమున బ్రహ్మ వర మొసఁగెనఁట. ఆ విషయము యజుర్వేదములోఁ గలదు. విస్తరభీతిచే నామంత్ర భాగ ముదాహరింప మాన వలసె.

కొండచిలువ

ఇది యొక మంపు గల జంతువు. కదలమెదల లేనిది. ఇట్టి దీని కేదో యొకరకముగా నాహారము పెట్టవలసిన భారము సృష్టికర్తపై నున్నది గనుక నప్రయత్నముగనే యాహారము దొరకునట్లు దీని కాయా జీవుల కంఠస్వని గల్పించిన వాఁడు. ఇది తనప్రాంతమునకు వచ్చిన జీవులను బసి పట్టి, కనుఁగొని, తా నచటికిఁ బోలేదు గనుకఁ దన దగ్గఱకవి వచ్చుటకుఁగా నాయాజంతువు లఱచినట్లే యఱచి, యవి తమ జాతిజంతు వేదో యొక్కడనో యుండి యఱచుచున్న దని యాధ్వని వచ్చినచోటికే వచ్చి యిటు నటుఁ జూచుచుండఁగనే యొక్కమాటుగా వానిని మ్రింగివేసి యరుగుదలకై యక్కడ నున్న చెట్టునకుఁ జుట్టుకొని బిగ్గఁబిగియునఁట. మ్రింగిన జంతువు లోపలఁ బిగపిగ విఱిగి నలిగిన ట్లగునఁట. ఇది మనుష్యులనుగూడ మనుష్యకంఠస్వరముతో సంజ్ఞ చేసి దగ్గఱకు రాఁగా మ్రింగివేయునఁట. తోడిమనుష్యులను గొండచిలువనోటఁ బెట్టి విలపించినవా రెందఱో కలరు. కొండచిలువకు నానాజీవుల కంఠస్వరమును గల్పించుట సృష్టిరహస్యముగదా!

విషదర్శనముచే జంతువులకు గలుగు వికారములు

విషము కడుపులోనికిఁ బోయిన తరువాత నది వికారపెట్టి ప్రాణాంతము గలిగించు ననుసంగతి యందఱకును దెలిసినదియే. కాని విషదర్శనమాత్రముచేతనే కొన్ని జంతువులకుఁ గొన్ని వికారములు గల్గు ననునది క్రొత్త. అట్టి జంతువులకు

ఆరోరావారి ఉగాది కానుక --- "అమ్మ"

తన ఏకపుత్రుడు ఐ. సి. యస్. ఆఫీసరు కావలెనని కలెక్టరు ఆఫీసు గుమాస్తా కోరిక.



వెనుకముందు చూడకుండా డబ్బు ఖర్చుపెట్టెను!

ఉన్న ఒక్క ఇల్లుకూడ అమ్మివేసెను!

మంచి రాబడివచ్చే ఉద్యోగమును గోల్పోయెను:

విధికృతము జరిగిరును.

ఫలితము:

తల్లిదండ్రుల మఱచి దుబారా ఖర్చుచేయు పుత్రుడు

ఎటుల — ఎందులకు

సమాధానమునకు

ఆరోరావారి

తెలుగు సాంఘిక చిత్ర రాజము



"అమ్మ" (హోం కమింగ్)

కై వేచియుండుడు.

నవీన్ ఫిలిమ్సువారు తయారుచేసిరి

మాతృప్రేమ, భక్తివిశ్వాసములున్న భార్య విద్యుక్తధర్మము చాటు ఆదర్శప్రాయమైన కథ.

ప్రతివాని జీవితమున నిత్యము సంభవించుచుండు సహజచర్య లిందు ప్రదర్శింపబడినవి.

డైరెక్టరు:— నిరంజనపాల్

కుమారి నాళం అమృతం భరతనాట్యము

నటీనటులు:—లక్ష్మీరాజ్యం, రాజకుమారి, కాశీనాథుని, కుమారి నాళం అమృతం

తెలుగు సంవత్సరాది దినోత్సవమున ఆంధ్రదేశమున విడుదల.

DISTRIBUTED BY:—

Aurora Film Corporation,

66, Armenian Street - - G. T., MADRAS

బసవపురాణము

గ్రంథకర్త : పాలుకురికి సోమనాథకవి

పరిష్కర్త : వేటూరి ప్రభాకరశాస్త్రిగారు

వెల రూ. 2-8-0.

పంద్రెండవ శతాబ్దమున వెలసిన శైవమత ప్రతిపాదకమగు ద్విపదకావ్యము. ఇందు శైవమతోద్ధారకు డగు బసవేశ్వరునియు, తత్పూర్వులు తత్సమకాలికులునగు శివభక్తులయు చరిత్రములను కథాకలు మనసునకరగినట్లుగను, కవి వర్ణించినాడు. గ్రంథము భిన్న భిన్న మండలములకు చెందిన పెక్కు తాళపత్ర ప్రతులతో సరిచూచి పరిష్కరింపబడినది. పాఠాంతరములు సూచింపబడినవి. పరిష్కర్త రచియించిన అమూల్యమగు పీఠిక (129 పుటలు) ఇందు గలదు.

శతకమంజరి (భక్తి సంపుటము)

వృషాధిప; సర్వేశ్వర; దేవకీనందన; రఘువీర; నారాయణ; కాళహస్తీశ్వర; దాశరథి; రామతారక; రంగశాయి; రామచంద్ర శతకములు ఇందుగలవు. శతకకవుల చరిత్రలు పీఠికలయందు వివరింపబడినవి. వెల రూ. 1-8-0 విడివిడిగా ఒక్కొక్కటి 0-4-0

ఆంధ్ర గ్రంథమాల, పో. బా. నెం. 212, మదరాసు.

శ్రీ మల్లికార్జున

పండితారాధ్యచరిత్ర

(శైవమత ప్రతిపాదకమగు ద్విపద కావ్యము)

ఇందలి పీఠిక కొన్ని వందల పేజీలు గలది.

పాల్కురికి సోమనాథకవి రచితము

పరిష్కర్త :

డాక్టర్ చిలుకూరి నారాయణరావుగారు

ఆంధ్రగ్రంథమాల, తపాలపెట్టె 212, మదరాసు.

గలిగిన వికారములనుబట్టి యన్నాదులలో విష మున్నదని గమనించి, యట్టివిషాన్నమును బరిత్యజింపవలె నని విషపరీక్షకై రాజు లర్థ్యా జంతువులను నిజభవనములలోఁ బెంచవలె నని రాజనీతియందుఁ జెప్పఁబడి యున్నది.

విషమును జూచినమాత్రముచేతనే చిలుకలు, శూకరు గడ్డగి కిట్టులు, గోరువంకలు గట్టిగ నఱచునట. హంసలు కాళ్లు తడఁబడి నేలపైఁ బడిపోవునట. జెన్నెలపులుఁగు లాయాసముఁ జెందునట. విషము కంటఁ బడఁగానే చకోరపక్షికిఁ గన్నులు తెల్లనగునట. క్రౌంచపక్షికి మద మతిశయించునట. పావురములు, కోవెలలు, కోళ్లు, చక్రవాకపక్షులు విషదర్శనమాత్రముచేతనే ప్రాణములు విడుచునట. పిల్లి భయపడి వణఁకునట. కోఁతి వెంటవెంట మలము విడుచునట. నెమలి పురి విచ్చి యానందించునట. ఈవిషయము అష్టాంగహృదయము సూత్రస్థానము ౭-వ యధ్యాయములో

శ్లో. ఉత్క్రోశన్తి చ దృష్ట్వైత
చ్ఛుక దాత్యూహ సారికాః,
హంసః ప్రస్ఖలతి, గ్లాని
ర్భృంగరాజస్య జాయతే.
చకోర స్యాక్షివై రాగ్యం,
క్రౌంచస్య స్యా న్మదోదయః,
కపోత పరభృ ద్దక్ష
చక్రవాకా జహ త్యసూన్.
ఉద్వేగం యాతి మార్జార,
శ్శకృ న్ముంచతి వానరః,
హృష్యే న్మయూర స్తద్దృష్ట్వా.....

అని చెప్పఁబడినది.

తరు గుల్మ లతాదులకు దోహదములు

తరుగుల్మలతాదులు వానివాని ఋతుకాలములయందుఁ బుష్పించుటయు, ఫలించుటయు సృష్టిలో సర్వసాధారణమైన విషయమే కాని యకాలమునందైనను వలసినపుడెల్లఁ గొన్ని వృక్షజాతులు పుష్పించునట్లు చేయ వచ్చునట. అట్లు చేయుక్రియను దోహద క్రియ యని పేరు. ఆదోహదము స్త్రీలే చేయవలయునట. అది యొక్కొక్క చెట్టున కొక్కొక్క విధముగా నుండును.

ఆవిషయ మీక్రిందిశ్లోకమువలనఁ దెలియ నగును.

శ్లో. స్త్రీణాం స్పర్శా త్ప్రియంగు
ర్వికసతి, వకుళ స్సీధుగండూష సేకాత్,
పాదాఘాతా దశోక
స్తిలక కురవకౌ వీక్షణాలింగనాభ్యామ్,
మందారో నర్మవాక్యాత్,
పటు మృదుహసనా చ్చంపకో, వక్త్రవాతా
చ్చూతో, గీతా న్నమేరు
ర్వికసతి చ, పురో నర్తనా త్కర్ణికారః.

అనఁగా — ప్రేంకణపుఁ జెట్టు స్త్రీ చేతితో ముట్టుకొనినచోఁ బుష్పించును. పొగడచెట్టు పుక్కిటినిండఁ గల్లు దీసికొని యుమిసి తడిపినచో వికసించును. అశోకవృక్షము కాలితోఁ దన్నినచోఁ బూయును. బొట్టుఁగుచెట్టు స్త్రీలు దృష్టిపెట్టి చూచినచోఁ బూయును. ఎఱ్ఱగోరంట స్త్రీ యాలింగనము చేయఁగనే పుష్పించును. మందారవృక్షము స్త్రీ యెదుట నిలిచి ప్రియభాషణము లాడినచోఁ బుష్పించును. సంపెఁగచెట్టు స్త్రీ యెదుట నిలిచి కొంచెము గట్టిగా సుకుమారముగా నవ్వినచోఁ బూయును. మామిడిచెట్టు నోటితో నూఁదినచోఁ బుష్పించును. సుర పొన్న చెట్టు స్త్రీలు తనయెదుట గానము చేసినచోఁ బుష్పించును. కొండగోఁగుచెట్టు తనయెదుట స్త్రీలు నాట్యము చేసినచోఁ బుష్పించును. ఈదోహదములు ప్రబంధనాయిక లుద్యానవనములలోఁ జేయుచుండు నట్లు ప్రబంధములలోఁ జదువుదుము. (ఈ దోహదములు మతాంతరములచే భిన్నభిన్నములుగాఁగూడఁ గలవు.)

సృష్టిలోఁ గొన్నివస్తువులకుఁ బరస్పర సంపర్క ముత్కర్షకముగాను, గొన్నిటి కపకర్షకముగాను నుండు ననునది ప్రత్యక్ష సిద్ధమే. అందుచేతనే లోకము విధి నిషేధములతో ననేకనియమ నిబద్ధమై యున్నది. విధి నిషేధములను బాటింపని నాఁడు కలిగెడి పరిణామమును చివర కనుభవైకవేద్యము గాకపోదు. అందులకే 'ఉచిత మనుచితం వా కుర్వతా కార్యజాతం పరిణతి రవధార్యా యత్నతః పండితేన' అని పరిణామమును జూచుకొని పాటుపడవలె నని శ్రేయోభిలాషులు హితబోధ చేసిరి.

ఒకచో నొకదానిమ్మచెట్టునకు కోఁతుల బాధ నోర్వఁజాలక చుట్టును వెదురుబద్దలతో నల్లిక నల్లించిరి. కోఁతులబాధ తప్పినది గానఁ జెట్టు గుబురుగా సాగి చుట్టు — అల్లిన యల్లికమునిండ నిండుకొనెను. కాని పూఁత, పిందె యేమియును లేదు. ఆ వెదురుబద్దల సందులలోనుండి వెలుపలికి వచ్చినకొమ్మలను మాత్రము పూలు, పిందెలు, కాయలు పుష్కలముగా నుండెను. ఇట్లుండుటకుఁ గారణ మేమా? యని యూహించి, యాచెట్టునకు వెదురుతోడియావరణము కిట్టింపు గాదేమో యని యాయావరణము తొలఁగించిరి. తరువాత నెప్పటివలెఁ గోఁతులు తినఁగా మిగిలిన ఫలితము దక్కెను. కాన వృక్షాదులకును సంపర్క దోషము లేకపోలే దని మనము గుర్తింపనగును. 'కాకరకు కంపు గిట్టదు. పొట్లకు పోరుగు గిట్టదు' అను సామెత మనము విననిది గాదుగదా!

వంకాయలు చేలలో వేసినచోఁ గన తెక్కువనియు, ఎంతసాగెడి గోధుమలకైనను మిరపకాయల సంపర్కము సోకినచో సాగ దనియు నీమెదలుగాఁ గల పదార్థవిజ్ఞానమును దెలియఁజేయు విజ్ఞాన గురువులు వంటయింటిలో వంటకము చేయు నారీమ తల్లులు.

స్థాలీపులాకన్యాయమున నింతవట్టు విన్నవింప నయ్యెను. ఇట్టి సృష్టి రహస్యము లింకెన్ని యున్నవో! అట్టివాని నెల్లఁ బెద్దల వలన వినఁగల్గుదుము గాక.

గవర్నరుజనరలు - కార్యనిర్వాహకవర్గము

వారిచరిత్ర (౧౭౭౩-౧౯౩౫)

భావరాజు సత్యనారాయణగారు

౧౭౭౩ లో బ్రిటిషుపార్లమెంటు వారిచే అంగీకరింపబడిన రెగ్యులేటింగు చట్టము (Regulating act of 1773), ఈస్టిండియా కంపెనీవారి పరిపాలనలో చాలమార్పులు కలుగజేసెను. వాటిలో ప్రధానమైనది గవర్నరుజనరలుపదవి శంకుస్థాపన. నూతనముగా సృష్టింపబడిన యీ గవర్నరు జనరలు, ఇతని కార్యనిర్వాహక వర్గము యేకమై కంపెనీ యొక్క పరిపాలనాబాధ్యత నంతటిని వహింపవలసి వచ్చెను. అప్పటి గవర్నరు జనరలు బెంగాలునకు మాత్రమే ప్రభువు. మదరాసు, బొంబాయి రాజధానులపై స్వల్ప అధికారముమాత్రమే కలదు.

రెగ్యులేటింగుచట్టము ప్రకారము గవర్నరు జనరలుకు ప్రత్యేకము ఏమాత్రమూ చెప్పుకొనదగినంత అధికారము లేదు. పరిపాలనావిషయములలో ప్రతి అంశమునందును గవర్నరు జనరలు, కార్యనిర్వాహక వర్గము కలసి పనిచేయవలసివచ్చెను.

ఆరోజులలో గవర్నరు జనరలుకు ప్రత్యేక అధికారముల నిచ్చుటకు పార్లమెంటువారు భయపడిరి. అట్లు చేసిన గవర్నరు జనరలు ఆరువేల మైళ్లదూరమునుండి తన యిష్టము వచ్చినప్రకారము నిరంకుశపరిపాలన సాగించునేమోయని పార్లమెంటువారుద్దేశించిరి. అందుచేత పరిపాలనాధికారముల నన్నిటినీ, గవర్నరు జనరలు నిండుసభలో విచారించి వారి యనుమతిచొప్పున నిర్ణయింపవలసినదిగా చట్టమునందు విధింపబడెను. కంపెనీ పరిపాలనక్రిందనున్న రాజ్యములో న్యాయమును విచారించుటకుగూడ గవర్నరుజనరలును అతని కార్యసభవారిని గలిపి న్యాయసభగా నిరూపించబడెను. ఈ రీతిగా ఆదిలో ప్రత్యేకముగా అధికారశూన్యమైన గవర్నరు జనరలు, రానురాను, అనేకప్రత్యేక అధికారములను ఎట్లు పొందెనో తెలిసికొనుట రాజకీయవిద్యార్థుల కెల్లరకు, పౌరులు కాదలచిన ప్రతివ్యక్తికీ, చాల ముఖ్యమైనవిషయము.

నూతన రాజ్యాంగమున, గవర్నరు జనరలుకు ఒసంగబడిన ప్రత్యేక అధికారములనుగాని, విచక్షణాధికారములనుగాని, ప్రత్యేక బాధ్యతలనుగాని, విమర్శించి చూచినచో, ౧౭౭౩ నుండి,గవర్నరు జనరలు అధికారము ఎట్లు అభివృద్ధి చెందినదో బోధపడును. తొలుత పార్లమెంటు వారు చట్టమునందు శాసించినది యొకటి; క్రియాకలాపములో చేకూరినది మరియొకటి. దాని మూలమున చట్టమురీతి యెట్లుండినను, గవర్నరు జనరలుకు భారతదేశ-పరిపాలనలో ప్రాముఖ్యము, అగ్రస్థానము లభ్యమయ్యెను.

రెగ్యులేటింగు చట్టమునందు మొదటి గవర్నరు జనరలు, కార్యనిర్వాహకవర్గము వారి పేర్లుకూడ నిర్ణయింపబడెను. అప్పుడు బెంగాలు గవర్నరుగా నుండిన వారన్ హేస్టింగ్సును (Warren Hastings) మొదటి గవర్నరు జనరలుగా నియమించిరి. మొదటి కార్యనిర్వాహకవర్గపు సభ్యులు నలుగురు- జనరల్ క్లావరింగ్ (General Clavering), కలనల్ మాన్సను, (Colonal Manson), బార్వెల్ (Barwel), ఫిలిప్ ఫ్రాన్సిస్ (Philip Francis) ప్రభృతులు. గవర్నరు జనరలు సెలవుతీసికొన్నను, ఉద్యోగమునకు రాజీనామానిచ్చినను, లేక ఉద్యోగమును చాలించుకొనినను ఆపదవికి మరియొకనిని నియమించువరకు, ఎక్కువ అనుభవము గల కార్యనిర్వాహక వర్గపు సభ్యుడు, గవర్నరు జనరలుగా పని చెయ్యవచ్చును.

మొదట గవర్నరు జనరలుకు, కార్యనిర్వాహక వర్గమునకు ఒకరి

కొరకిక పడకపోవుట తటస్థించెను. దానివలన పరిపాలనకు చాల నష్టము కలిగెను. రెగ్యులేటింగు చట్టమం దున్న లోపమే దీనికి కారణము.

గవర్నరు జనరలు బెంగాలుకు మాత్రమే ప్రభువుగా నిర్ణయింపబడి నందున యితర రాజధానుల- బొంబాయి మదరాసుల- గవర్నరులు అతనిని లెక్కచేయరైరి. అటువంటి పరిస్థితులలో గవర్నరు జనరలు స్థితి యేమియు బాగుండదయ్యెను. ఒక్కొక్కప్పుడు కార్యనిర్వాహక వర్గములో తనమాటలను సభ్యులు లెక్కచేయని పరిస్థితులు ఏర్పడెడివి. అనవసరముగా గవర్నరు జనరలుతో ఏదియోవిధముగా వివాదము తెచ్చుకుని కాలయాపన చేయుటకు సభ్యులకు వీలుగా నుండెడిది. పాపం! గవర్నరు జనరలుకు వారిని త్రోసిపుచ్చి పని చేయుటకు అధికారము లేకపోయెను. నలుగురు సభ్యుల లోను ఇద్దరిటూ, ఇద్దరటూ విడిపోయినప్పుడే తన ప్రత్యేకపుఓటును (Casting vote) ఉపయోగించుకొనుటకు వీలయ్యెడిది. కాని ముగ్గురు సభ్యులు ఎప్పుడూ అతనికి ప్రతికూలముగానే వుండెడివారు. అందులో ఫ్రాన్సిస్ అనునతడు హేస్టింగ్సుకు బద్ధవిరోధి. వారెన్ హేస్టింగ్సు రెగ్యులేటింగు ఆక్టు కల్పించిన యీ కష్టాలకు ఆరు సంవత్సరములు ఓపిక పట్టెను.

౧౭౮౦ లో గవర్నరు జనరలు అధికారమును వృద్ధి నొందించవచ్చునని హేస్టింగ్సుకు కొంచెము ఆశ కలిగెను. మాన్సన్, క్లావరింగు సభ్యుల మరణము, ఫ్రాన్సిస్ లండను ప్రయాణము అతని స్థితిలో మార్పును కలుగజేయుటకు కారణములయ్యెను. వారిస్థానే నియమింపబడిన సభ్యులతో హేస్టింగ్సు సఖ్యపడి క్రొత్తఅధికారమును, పలుకుబడిని, సంపాదించి శక్తిమంతుడయ్యెను. నందకుమారుని ఉరిశిక్ష గవర్నరు జనరలువల్లనే తటస్థించెనని ప్రజలకు తెలియవచ్చెను. దానితో అతని పేరుప్రతిష్ఠలు మారుమ్రోగెను.

౨

౧౭౮౪ లో ఇండియా చట్టము (Pitt's India Act) రెగ్యులేటింగు ఆక్టులోని కొన్ని లోపములను సవరించెను. అది కార్యనిర్వాహక వర్గపు సభ్యులు నలుగురు అనవసరమనియును, ముగ్గురు చాలుననియును నిర్ణయించెను. ఆ ముగ్గురిలోను ఒకరు సైన్యాధిపతిగా నుండవలెననియు, గవర్నరు జనరలు తన ప్రత్యేకపు ఓటును ఎప్పటివలెనే ఉపయోగించుకొనవచ్చుననియు శాసించెను. సభ్యులు ముగ్గురే కనుక గవర్నరు జనరలు తన వోటును అవసరము వచ్చినప్పుడెల్ల ఉపయోగించుకొని, తన్మూలముగా తన అధికారమును, పలుకుబడిని అభివృద్ధి చేసికొనెను.

మరియు, బొంబాయి మదరాసు పరిపాలనావిషయములను పరిశీలించుటకు, గవర్నరు జనరలుకు, కార్యనిర్వాహకవర్గమునకు కలిపి అధికార మొసగబడెను. ఈక్రొత్తచట్టము బొంబాయి ప్రభుత్వమువారుగాని, మదరాసు ప్రభుత్వమువారుగాని గవర్నరు జనరలు యొక్కయు, కార్యనిర్వాహక వర్గము వారి యొక్కయు అనుమతి లేనిదే సంధి చేసికొనుటగాని, యుద్ధమునకు దిగుటగాని చేయరాదనియు, ఇక ఇతర విషయములందుగూడ యీ అధికారము వర్తించుననియు పిట్టు చట్టము శాసించెను. ఈ అధికార నిర్వహణములో, గవర్నరు జనరలు తన సభ్యులను వశపరచుకొన్నవాడగుటచే అతనికి రాజధానులపై ఎక్కువ పలుకుబడి సంప్రాప్తమయ్యెను.

ఈ సమయములోనే బ్రిటిషు పార్లమెంటువారు భారత రాజ్యాంగ వ్యవహారవిషయములలో గవర్నరు జనరలు ఇచ్చు సలహాలకు ఎక్కువ ప్రాముఖ్యము నిచ్చుట ప్రారంభించిరి. ఆరువేలమైళ్లదూరములో నుండుట చేతనూ, రాకపోకల సౌకర్యములు లేకపోవుటచేతనూ గవర్నరు జనరలు ఏమి వ్రాసినను, అదెల్ల పార్లమెంటువారికీ, డైరెక్టర్లకూ వేదవాక్యములయ్యెను. అందువలన ప్రభుత్వనిర్వహణములో తన తెలివితేటలను ఉపయోగించి, కార్యములను సాధించుటకు గవర్నరు జనరలు యత్నించెను. అసలైన అతనికి చట్టమువల్ల లభించిన అధికారములు సుంతైనను లేనప్పటికీ, దేశకాలపాత్రములవల్ల, అప్పటిప్రత్యేకపరిస్థితులవల్ల ప్రత్యేకాధికారములు గలిగెను. ఈయధికారములే లేకపోయినచో హేస్టింగ్సు తరువాత వచ్చిన ప్రభువులు బ్రిటిషు సామ్రాజ్యమును విస్తరింపజేసియుండకపోదురు.

౩

౧౭౮౬లో గవర్నరు జనరలు కారన్‌వాలీసు ప్రభువు (Lord Cornwallis) తన అధికారగౌరవమును, స్థానబలిమిని నిలబెట్టుకొనెను. తను కోరిన కోర్కెలను పార్లమెంటు అంగీకరించినగాని గవర్నరు జనరలు పదవి తనకు అక్కరలేదని అతడు నిరాకరించెను. దానిమీద, రెగ్యులేటింగుచట్టములోని ముఖ్యమైన లోపము సవరింపబడినది. ఈసవరణ ప్రకారము కార్యనిర్వాహకవర్గపు సభ్యులను అత్యావశ్యకమైన, మిక్కిలి అవసరమైన సందర్భములయందు త్రోసిపుచ్చి తన ప్రత్యేకబాధ్యత మీద పరిపాలనకార్యములను చక్క బెట్టుకొనుటకు గవర్నరు జనరలు కధికారము కలిగినది. కారన్‌వాలీసుప్రభువు సైన్యాధిపతిగాకూడ పనిచేయవచ్చునని యీ చట్టము నిర్ణయించెను.

కారన్‌వాలీసుప్రభువు గవర్నరు జనరలుగా వచ్చుటవలన ఆ పదవికి గౌరవము, ప్రాముఖ్యము, పలుకుబడి ఎక్కువయ్యెను. అతడు ఒక గొప్ప గౌరవ కుటుంబములోని వాడు. కీర్తి గడించిన యోధుడు. అనుభవము గల రాజకీయ నేత్త. అతని ననుసరించి, తరువాతకూడ గౌరవ కుటుంబములోని వానినే గవర్నరు జనరలుగా నియమించుటకు పార్లమెంటువారు అలవాటుపడిరి.

ఇప్పుడు గవర్నరు జనరలుకు తన ప్రత్యేక బాధ్యతవల్ల పరిపాలించుటకు స్వాతంత్ర్యము కలిగెను. పై న్యాధిపతి తానే అయినందునను, ప్రభుత్వానికీ, సైన్యానికీ పేచీలు లేక పోయినవి. కారన్‌వాలీసు కాలములోనే గవర్నరు జనరలు వ్యక్తిత్వము విశదమగుటకు ప్రారంభమయ్యెననుటలో అసత్యము లేదు.

౧౭౯౩ లో పార్లమెంటు ఆమోదించిన చార్టరుచట్టము ప్రకారము (Charter Act) జరిగినమార్పులవల్ల గవర్నరు జనరలుకు ఇతర రాజధానులపై అధికార మెక్కువాయెను. రాజధానుల ప్రభుత్వములను పరిశీలించుటకు పోయినప్పుడు గవర్నరు జనరలుకు ఆరాజధాని గవర్నరుమీద తనకు గల పూర్ణాధికారము చలాయించుటకును, ఆ రాజధాని కార్యసభలో తాను ఆధిపత్యము వహించి కంపెనీపరిపాలనమునకు సంబంధించిన ఉత్తర్వుల నన్నింటిని జారీ చేయుటకును అతని కధికారమొసంగబడెను. వెల్లస్లీప్రభువు (Lord Wellesley) టిప్పు సుల్తానుతో యుద్ధము చేయు సందర్భమున మదరాసుకు విచ్చేసినప్పుడు అత డీ అధికారబలమును సంపూర్ణముగా వినియోగించుకొనెను.

న్యాయ విచారణాధికారభారము నింతకాలమును గవర్నరు జనరలును, అతని కార్యనిర్వాహకవర్గమువారును ఏకమై నిర్వహించుచు వచ్చిరి. దీనివలన గవర్నరు జనరలుకు అపఖ్యాతి వచ్చునేమో యని యెంచియు, ధర్మశాస్త్ర ప్రకారము కార్యనిర్వాహక వర్గమును, న్యాయపరిపాలన వర్గమును వేరుగా నుండవలెనని యుద్దేశించియు, వెల్లస్లీప్రభువు గవర్నరు జనరలుకు న్యాయపరిపాలనతో ఏవిధమైన సంబంధము నుండకూడదని మొరపెట్టుకొనెను. ఈ విషయములో అతడు డైరెక్టర్లకు పంపిన రాజకీయలేఖ (Despatch) అమోఘమైనది. వెల్లస్లీకి పూర్వమే వారన్ హేస్టింగ్సు కొంతవరకు ఈ మార్పుకు పూనుకొన్నాడు. అటుతరువాత ఇంపే (Impey) అనునతనిని కంపెనీ ప్రధాన న్యాయమూర్తిగా నియమించుటలో ఉద్దేశము వేరయినా, వెల్లస్లీ కోరిన సంస్కరణకు పునాదివేయుట అయినది. ఇంక వెల్లస్లీలేఖకు ఫలితం సంపూర్ణమైనమార్పు జరుగుటయే. ౧౮౦౧ లో అప్పటివరకు గవర్నరు జనరలు బాధ్యతలోనున్న సాదర్ దివాని అదాలత్ (Sadr Diwani Adalat) క్రొత్తగా నియమితులైన ముగ్గురు న్యాయమూర్తుల యధీనము చేయబడెను. దానిమీదట గవర్నరు జనరలుకు న్యాయశాఖాపరిపాలన కార్యముల బాధ్యత తొలగినది. ఇంక పరిపాలనాకార్యములందు కడుశ్రద్ధ వహించి పూనికతోను పూచీతోను పనిచేయుటకు గవర్నరు జనరలుకు అవకాశము చిక్కినది.

౧౮౧౩-౩౩ మధ్య విశేషమైన మార్పులు ఏవియు జరుగలేదు. కాని ఈయుగము బ్రిటిషు సామ్రాజ్యాభివృద్ధికి పేరుకెక్కినది. దానితోపాటు గవర్నరు జనరలుకీర్తి ప్రతిభలు నలుదిక్కుల వ్యాపించెను. సామ్రాజ్యాన్ని పెంపుచేయుటలో వెల్లస్లీ

చూపిన విశేషధైర్యోత్సాహములు, అతడు పన్నిన పన్నాగములు, హేస్టింగ్సు చూపిన శౌర్యసాహసకృత్యములు, తరువాత మరల డల్‌హౌసీ వేసిన ఎత్తుపైయెత్తులు చరిత్రపాఠకులకు విశదమే. ఈ యుగమునందు గవర్నరు జనరులలో సామ్రాజ్యకాంక్ష మూర్తీభవించినట్లు. అధికములో మగ్నులై ఒళ్లుతెలియక వారు చేసినపనులను తలచుకొన్నచో దేహము కంపించును. అయినప్పటికిని వాటి మూలమున అప్రత్యక్షముగా భారతదేశమునకు కొన్ని ఉపకారములు, లాభములు కలిగినవి. హిందుదేశాన్నంతటిని గవర్నరు జనరలు ఒక్కమారు మేలుకొలిపినారు. తన విజయభేరిని మ్రోగించి. దేశములో ప్రజలలో ఒకవిధమైన సఖ్యత ఐక్యత కలిగెను. ౧౮౫౭ లో యీసఖ్యత మూర్తీభవించి భారత స్వాతంత్ర్యమునకై పోరాడినది. కొందరు గవర్నరు జనరలులు ప్రయాణసౌకర్యాలు కలుగజేయుటలో స్వలాభపరులైనా మొత్తముమీద, వారిపనులకు ఫలితముగా దేశములో రైలుమార్గాలు, పోస్టలువిధానము, విశ్వవిద్యాలయాలు నిల్చిపోయినవి. ఇంక బెంటింకుప్రభువు (Lord Bentinck) కాలములో సంఘసంస్కరణకుకూడా అవకాశము కల్గినది.

౪

మరల ౧౮౩౩లో గవర్నరు జనరలుహోదాలో గొప్ప మార్పు కలిగినది. ౧౮౩౩లో వ్రాసయిన చార్టరుచట్టము(Charter Act)వలన గవర్నరు జనరలును, అతని కార్యసభవారును ఒక్కబెంగాలుకేగాక, హిందూదేశానికి యావత్తు, అనగా బ్రిటిషుహిందూరాజ్యాని కంతటికి అధిపతులైరి. కాని బెంగాలుకు మాత్రము గవర్నరు జనరలే యింకా గవర్నరుగా నుండవలసి వచ్చినది. అందుచే గవర్నరు జనరలుహోదా హెచ్చినప్పటికి, పరిపాలనాబాధ్యత కష్టమయినది. ఇది గ్రహించి పార్లమెంటువారు ౧౮౫౩లో బెంగాలుకు ప్రత్యేకగవర్నరును నియమించిరి.

౧౮౩౩-౫౮ మధ్య ఏ చట్టములను అనుసరింపకయే తన ప్రత్యేకబాధ్యతవల్ల నయితేనేమి, తన శక్తిసామర్థ్యములవల్లనయితేనేమి, తనకున్న పలుకుబడివల్ల నయితేనేమి, తన బుద్ధి విశేషము నుపయోగించుకొని గవర్నరు జనరలు ఇంకా అనేక అధికారములను సంపాదించుకొనెను; అనగా కార్యనిర్వాహకవర్గముతో నిమిత్తములేకుండా చెలాయింపగలిగే అధికారాన్ని గవర్నరు జనరలు పొందెను. దీనికి నిదర్శనములు చాల కలవు. ఒక గవర్నరు జనరలు సింధుదేశమును వశపరచుకొని బోర్డు ఆఫ్ కంట్రోలు అధిపతితో (President, Board of control) ఉత్తర ప్రత్యుత్తరములు జరిపి, ఆ రాష్ట్రమును తను స్వయముగా పరిపాలించుట మొదలు పెట్టెను. గవర్నరు జనరలైన ఎల్లెన్‌బరోను (Ellenborough), అతనితరువాత వచ్చినవారిని బ్రిటిషురాణి పరిపాలనా విషయములందు తనతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపవలసినదిగా నియమించి, వారు చేయుపనులకు రహస్యముగా తన అనుమతి నిచ్చుచువచ్చెను. దీనివలన గవర్నరు జనరలుగౌరవము వెనుకటికంటె ఎక్కువయినది. కార్యసభవారి ప్రాధాన్యము తగ్గినది.

అప్పటి గవర్నరు జనరలు రాజకీయవిషయములలోనేగాక, సైన్యము విషయములందును, సంధి, యుద్ధకార్యసందర్భములందును, స్వతంత్రముగా తన వ్యక్త్యధికారమును చెలాయించుటకు ప్రయత్నించి సఫలీకృతమనోరథు డగుచువచ్చెను. వెల్లెస్లీ టిప్పుసుల్తానుతోను మహారాష్ట్రులతోను పోరాడుట, ఆక్లండు ప్రభువు ఆఫ్ఘనులతోను, ఎల్లెన్‌బరో ప్రభువు గ్వాలియర్ ప్రజలతోను పోరాడుట, హార్డింజి డల్‌హౌసీ ప్రభువులు అనేక యుద్ధాలలో ప్రాధాన్యము వహించుట - పైన చెప్పిన విషయానికి నిదర్శనాలు.

గవర్నరు జనరలు సామ్రాజ్యాభివృద్ధికితోడగుట బోర్డ్ ఆఫ్ కంట్రోల్ వారికిలోపల యిష్ట మున్నను లేకపోయినను పైకిమట్టుకు గవర్నరు జనరలును చివాట్లుపెట్టేవారు. వారు తుదకు వెల్లెస్లీని ఎలాఅయితేనేమి ఉద్యోగము చాలించుకొని రమ్మన్నారు. డల్‌హౌసీ మనస్సును విసిగించేసేరు. వారు ఏమన్నా గవర్నరు జనరలు లెక్కచేయకుండా ఉండడానికి అప్పటి పరిస్థితులు అనుకూలముగా ఉండేవి.

నిబంధనలకు లోబడినవి కొన్ని, నిబంధనలకు లోబడనివి కొన్ని అని (Regulation provinces and non-Regulation provinces) రాష్ట్రము

లను రెండు రకాలుగా విభజన చేయుటవలన గవర్నరు జనరలు అధికారము మరింత హెచ్చినది. నిబంధనలకు లోబడని రాష్ట్రములందు పరిపాలనా కార్యక్రమము గవర్నరు జనరలును, కార్యసభవారును కలిసి ఆమోదించిన ఉత్తరువుల ప్రకారము జరుగునట్లు నిర్ణీతమయినది. గవర్నరు జనరలు కార్యసభాసభ్యులను తన పక్షము చేసికొని, నిబంధనలకు లోబడని రాష్ట్రములయందు, తనకు వశవర్తులైయుండు అధికార్లను నియమించి తన అధికారమును విస్తరింపజేసికొనుచుండెడివాడు.

౧౮౫౩ లో గవర్నరు జనరలు అధికారమునకు ఒకవిధమైన నవశక్తి కలిగినది. కార్యనిర్వాహకవర్గానికి ప్రభుత్వపుటుత్తరువులు నిర్ణయించుటయేకాక, చట్టములు చేయు అధికారముకూడ కల్గెను. కాని యీ కార్యమునకై వారు ప్రత్యేకముగా ఇతర రాజధానుల ప్రతినిధుల సమావేశము జరిపి, వారితో సంప్రతించవలెనని నిర్ణయింపబడెను. కార్యనిర్వహణమునకై సమావేశమైనప్పుడూ, చట్టనిర్మాణమునకై సమావేశమైనప్పుడూకూడా ఆధిపత్యము వహింపవలసినవాడు గవర్నరు జనరలే. శాసనసభ యంగీకరించిన చట్టము తనదృష్టిలో అనవసరమని తోచినయెడల గవర్నరు జనరలు అట్టిచట్టమును నిషేధించుటకుకూడ అధికారము కలిగెను. ఈయధికారమువలన గవర్నరు జనరలుపదవికి ఒక క్రొత్త వికాసము కల్గెను.

౫

౧౮౫౮లో గవర్నరు జనరలు పదవి ఇంకా అపూర్వమైన మార్పు పొందెను. ఇంతవరకూ అతడు పార్లమెంటువారిచే నియమింపబడెడివాడు. ౧౮౫౮ నుండి గవర్నరు జనరలును బ్రిటిషు ప్రభుత్వమువారే నియమించునట్లును, గవర్నరు జనరలు తాను చేయు ప్రతికార్యమువిషయమునను భారతరాజ్యాంగకార్యదర్శి ద్వారా (Secretary of state for India) బ్రిటిషు ప్రభుత్వమునకు జవాబుదారుగ నుండునట్లును శాసనమయినది. చట్టమునందు లిఖింపబడలేదుగాని, అప్పటినుండి గవర్నరు జనరలుకు రాజప్రతినిధి (Viceroy)యను నామము ప్రభుత్వపుటుత్తరువులలో స్థిరపడిపోయెను. ఈ వైస్రాయి బిరుదము గవర్నరు జనరలు పదవికి ఒక నవశక్తిని, నూతనవికాసమును ప్రసాదించినది స్వదేశ సంస్థానములలోకూడ అతనికి ప్రతిష్ఠ గౌరవము హెచ్చినది.

౧౮౫౮ తరువాత, ౧౮౬౧ లో భారత శాసనసభలచట్టము (Indian Councils Act)వలన, గవర్నరు జనరలుకుగల అధికారములలో కొన్ని మార్పులు జరిగినవి. కానింగుప్రభువు (Lord Canning) కార్యనిర్వాహకవర్గము అనవసరమని ఆ సభ నెత్తివేయుటకు యత్నించెను. కాని అది సాధ్యము కాలేదు. సభాసమావేశమునకు సంబంధించిన నిబంధనలను, కట్టుబాట్లను ఏర్పాటు చేయుటకు పార్లమెంటువారు గవర్నరు జనరలుకు అధికారమిచ్చిరి. ఈ అధికారమునకనుసరించి, కానింగుప్రభువు తన ప్రభుత్వశాఖా విభజనపద్ధతిని (Portfolio system) అమలులోకి తెచ్చెను. దాని ప్రకారము కార్యనిర్వాహకసభ్యులకు ఒక్కొక్కరికి ఒక ప్రత్యేక పరిపాలనాశాఖ (Department) ఒప్పగింపబడి, ఆశాఖ పరిపాలనకు వారు జవాబుదారులుగా నుండునట్లు ఏర్పాటయ్యెను. ఈ నూతన నిబంధనలవల్ల కార్యసభవారి ప్రాధాన్యము సంపూర్ణముగా నశించెను. ఇందువలన గవర్నరు జనరలుకు అధికారమింకను హెచ్చినది.

మరియు తన యిష్టము ననుసరించి హిందూదేశములో ఎక్కడైనను సరే తనయిచ్చవచ్చిన స్థలమునందు కార్యసభను సమావేశపరచుటకును, ఆసభకు ఒక సభ్యుడు హాజరయినను సభ జరిపి కార్యనిర్వహణము చేయుటకును గవర్నరు జనరలుకు అధికారము కలిగినది. పరిపాలనాశాఖలన్నింటికి ఒక్కొక కార్యదర్శి నియమితుడయ్యెను. ఈ కార్యదర్శులందరును రాజప్రతినిధితో ప్రత్యేకముగా తమ కార్యభారమును గూర్చి ముచ్చటించుటకు అధికారముకలిగినది. ఈ యేర్పాటువలన, రాజప్రతినిధి కార్యదర్శితో ఆలోచించి కార్యములనన్నిటిని చక్కబెట్టుకొనుచువచ్చెను. ఎప్పుడోకాని కార్యసభాసభ్యుని చూచుటకు రాజప్రతినిధికి అవసరముండెడిదికాదు. ఈవిధానమువలనకూడ కార్యసభాసభ్యుల ప్రాముఖ్యము క్షీణించినది. సెక్రటరీలపలుకుబడి యెక్కువయ్యె, రాజప్రతినిధికి అధికారప్రాబల్యము చేకూరినది.



స్వచ్ఛమైన ఈ సబ్బు

ముఖవర్ఛస్సుకు

చాల శ్రేష్టమైనది

చాల మృదువుగానుండును. మనోహరమైన సువాసన. మేలురకము సాండంల్ ఉడ్ ఖరి మళముండును. ఎక్కువ నురుగువచ్చును. ఈ నురుగు శరీరమున ఉండు మలినపదార్థము నంతను వెడలగొట్టును. దీనినివాడిన ఆనందము కలుగును. శరీరము పరిశుభ్రముగాను, మృదువుగా నుండును.

మైసూరు స్యాండల్ సోపు

నవీన శాస్త్రీయ పద్ధతుల ననుసరించి తయ్యారైనది.

ఎల్లెడలనూ లభించును

గవర్నమెంటు సోపు ఫ్యాక్టరీ,

బెంగుళూరు.

మదరాసురాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్, బర్మా, హైదరాబాదు (నైజాం డొమినియన్సు)

ప్రాంతములకు ముఖ్యమైన ఏజంట్లు :—

మెసర్సు బెస్టు అండ్ కో, లిమిటెడ్., తపాలాపెట్టె 63, మదరాసు.

అది కాక ఆ పరిస్థితులలోనే కార్యసభాసభ్యుని జీతమును ౮౦౦౦ పౌనులకు తగ్గించిరి. గవర్నరు జనరలుచే నియమింపబడిన, కార్యసభ్యునికిగల అధికారముకంటె తక్కువ అధికారము గల్గిన లెఫ్టినెంటు గవర్నరు (Lt Governor) జీతము ౧౦,౦౦౦ పౌనులు చేసినారు. కార్యనిర్వాహకవర్గసభ్యులను నియమించునపుడు ఇండియామంత్రి రాజప్రతినిధిసలహాపై నాధారపడుట ప్రారంభించెను. దానితో కార్యనిర్వాహకసభవారు గవర్నరు జనరలుకు సంపూర్ణముగా లొంగిపోయి, అతనికి జోహారుచేయుట మొదలిడిరి.

౧౮౯౧-౧౯౦౯ సం॥ల మధ్య కార్యనిర్వాహకవర్గమునకును గవర్నరు జనరలుకును సంబంధించిన మార్పులు విశేషమైనవి ఏమీ జరుగలేదు. కాని కొన్ని బాహ్యపరిస్థితులు గవర్నరుజనరలు అధికారాన్ని ఎక్కువ చేసినవి. పోస్టలువిధానము ఏర్పాటగుటవల్ల, రైల్వే టెలిఫోను మార్గములు స్థాపించుటవల్ల, పరిపాలనకు సంబంధించిన ప్రధానవిషయములను గవర్నరు జనరలు అతివేగముగా తెలిసికొనుచుండుటకు వీలయినది. మరియు ఇండియాకు, లండనుకు కేబులు (Cable)మార్గము పడుటవలన వైస్రాయిభారతరాజ్యాంగమంత్రితో ప్రతినిముషము పరిపాలనా విషయములనుగురించి ముచ్చటించుటకును, ఉభయులును సంగతిసందర్భాలను అవగాహనచేసికొనుటకును వీలయినది. వైస్రాయి భారతమంత్రుల ఉత్తరప్రత్యుత్తరములు అతిరహస్యముగా జరుగుట కేర్పాటులు జరిగెను. గవర్నరు జనరలు భారత మంత్రికి తనకు జరిగిన సంభాషణ కార్యసభవారికి తనకు ఇష్టమైనట్లయితే తెలియజేయును. ఈసందర్భములవలన గవర్నరు జనరలు పలుకుబడి అపరిమితమైనది.

కొందరు భారతరాజ్యాంగ మంత్రులు గవర్నరు జనరలు అధికారములను తగ్గింపవలెనని యత్నించిరి. అందులో ముఖ్యుడు మోర్లే ప్రభువు (Lord Morley). కాని కర్జన్ మింటో ప్రభువులు (Lord Curzon and Lord Minto) గవర్నరుజనరలు ప్రాభవాధికార వ్యక్తిత్వములను నిలబెట్టుటకు ధైర్యసాహసములతో పనిచేసి వాటికి భంగము కలుగకుండ కాపాడిరి.

౬

౧౯౩౫లో పార్లమెంటువారిచే ఆమోదింపబడిన ఇండియాచట్టము, కార్యనిర్వాహకవర్గమును అంతరింపజేసి కేంద్రమున ఒకవిధమైన ద్వంద్వప్రభుత్వమును (Diarchy) నెలకొల్పుటకు నిశ్చయించెను. 'రిజర్వుడు' విషయములను (Reserved subjects) గవర్నరుజనరలు నూతనముగా నియమితులగు మంత్రులతో నిమిత్తములేకయే పరిపాలించును. ఈవిషయములకు సంబంధించిన వ్యవహారములను నిర్వహించుటకుగాను గవర్నరు జనరలుకు సలహాదారులు(Counsellors) ఉందురు కాబట్టి కార్యసభవారితరఫున మంత్రు లుండెదరని మనము ఆశపడుటకు వీలు లేదు. మంత్రులున్నప్పటికి, కొంతవరకు బాధ్యతాయుత ప్రభుత్వమును (Responsible Government) నెలకొల్పినప్పటికి గవర్నరు జనరలు అధికారము వెనుకటికంటె హెచ్చినది గాని తగ్గలేదు. అతని ప్రత్యేక అధికారములు, ప్రత్యేక బాధ్యతలు, తనే రాజప్రతినిధియై నిర్వహింపవలసిన సార్వభౌముని అధికారములు — అన్నియు కలిసి గవర్నరుజనరలుకు విశేషాధికారమును విస్తారముగు బాధ్యతను ఒసంగినవి.

ఈవిధముగా గవర్నరు జనరలు చరిత్రను సంక్షిప్తముగా విమర్శనతో తెలిసికొన్నపిదప అతడు తన అధికారమును భారతదేశాభివృద్ధి కొరకై ఎంతవరకు వినియోగించుట కవకాశముండునో యూహించుడు.

ఆర్య-ద్రావిడవాదము

ఎస్. శ్రీకంఠశాస్త్రి

ఆధునిక యూరోప్ ఖండమునందు రాజకీయ విప్లవ మారంభమై ఈ సమస్య ప్రపంచమునంతయు ఆందోళనపరచుచు యూదు జనాంగములకు వివిధహింసాజనకమై పరిణమించినది. జర్మని, ఇటలీ, హంగెరీ, రుమేనియా, ఆస్ట్రియా, పోలెండు దేశములందు ఆర్యులనబడువారు యూదులను తమ దేశములనుంచి తరుమ గొట్టుచున్నారు. బ్రిటిష్ ఛత్రాధిపత్యమునందు ఈ సమస్య లేకపోలేదు. జియోనిస్ట్ ఉద్యమమునకు బ్రిటిష్ మంత్రి మండలమువారు ప్రోత్సాహము నిచ్చి అరబ్బీయుల దేశమగు పాలిస్టయిన్ మొదలయిన భాగములందు ప్రపంచమునందుండు యూదు లందరు వలసలేర్పరుచుకొనుటకు సహాయము చేయుచువచ్చిరి. టెల్-అవీవ్ అను ముఖ్యనగరమును కట్టించిరి. అయితే అరబ్బీయులు ఘోరాందోళనము గావించి మూడు సంవత్సరములనుంచి పోరాడుచున్నారు. ఇప్పుడు బ్రిటిష్ అధికారులు కన్ను తెరచి చూచి అరబ్బీదేశమును రెండు భాగములుగా విభజించు ప్రయత్నమును మానివేసినారు. జర్మని దేశమునందు హిట్లర్ ఈ జాతివాదము నారంభించి ఆర్యులు జన్మతః ఉత్కృష్టు లనియు, తదితర జనాంగము లన్నియు ఆర్యులకు సేవావృత్తి చేయవలె ననియు, ఆర్యులు తమకులము శుద్ధముగ నుండుటకు తదితర జనాంగములతో సంబంధ బాంధవ్యములు చేయరాదనియు బోధించుచున్నాడు.

ఈజాతివాదము సాంక్రామిక జాడ్యమువలె యూరోప్ ఖండమునందేకాక ఆఫ్రికాఖండమునకు, దక్షిణ అమెరికాఖండమునకు వ్యాపించుచున్నది. ఆ యా ఖండములలో జాత్యభిమానముచే అనేక విధములుగ అన్యాయములు జరుగుచున్నవి. ఈ విషబీజమును మన దేశమునందుకూడ నాటవలెనని కొందరు ఇటీవల ప్రయత్నించుచున్నారు. బ్రాహ్మణద్వేషులగు కొందరు ద్రవిడదేశీయులు ద్రావిడసంస్కృతియే యుత్తమ మనియు, ఆర్యులగు బ్రాహ్మణులు దక్షిణదేశమునకు వలసవచ్చినవారగుటచే వారికి ఏవిధమైన హక్కు-బాధ్యతలు లేవనియు వాదించుట కారంభించినారు.

సంస్కృతి యన్న నేమి? జాతి యన్న నేమి? పశుపక్షి కీటకాదిగా గల జరాయు జాండజ స్వేద జోద్భిజ్జ జంతువులు పరిణామవాదప్రకారము ఉత్తరోత్తర ఉత్తమోత్తమ జాతులుగా ప్రవర్ధిల్లుచు పశుధర్మములైన ఆహార నిద్రా భయకామముల నుత్తరించుటయే సంస్కృతి యనబడును. జాతులు కొన్ని దేహధర్మముల ననుసరించినవి, కొన్ని గుణముల ననుసరించినవి, కొన్ని కర్మముల ననుసరించినవి. చాతుర్వర్ణ్య విధానము శ్రీకృష్ణుడు చెప్పినట్లు గుణకర్మముల ననుసరించియే చేయబడినది. మనుష్యశాస్త్రమునందు (అంత్రోపాలజి) 'ప్రైమేట్స్' అను మర్కట మానవాదు లెట్లు జనించినదియు, ప్రపంచమునందు ముఖ్యజాతు లెట్లు పుట్టినవియు నిర్ధరింపబడినది. లెమురాయ్డ్స్, టార్సియాయ్డ్స్, అమెరికాఖండ మర్కటములు, ఏషియా ఖండ మర్కటములు, ఆంత్రోపాయ్డ్ వానరులు, మనుష్యజాతులు క్రమముగా జనించి మానవశాఖాభేదము లేర్పాటైనవి.

భూ భాగములను వివరముగ పరిశీలించినచో శ్వేతజాతులు యూరోప్ పశ్చిమ ఆసియాభాగములందును, పీతజనులు పూర్వ ఆసియాఖండమునందును, తామ్రవర్ణజాతులు అమెరికాఖండమునందును, కృష్ణవర్ణము వారు ఆఫ్రికాఖండమునందును స్థూలముగ గనబడుచుందురు. అయితే ఎన్ని వేల సంవత్సరములనుంచియో ఆహారముకొరకును శీతోష్ణ బాధలను తప్పించుకొనుటకును అన్ని జనాంగములు వేర్వేరు ప్రాంతములకు వలసపోయి యుండుటచే నేడు శుద్ధజాతియనునది లేదు. వర్ణసంకరము ఇదివరకే ఎంతో జరిగిపోయినది.



మనసులో జ్ఞాపకము ఉంచండి
కలరు, ఆఫ్‌టోన్, లయిన్
ఇంక పలవిధములైన బ్లాకులును
తయారు చేయు కంపెని,
M.C.A & Co
14, JONES St.,
ఇదియే కంపెని
ఎం. సి. అప్పాసామి శెట్టి అండు కంపెని
M.C.A & Co.
MANNADY
MADRAS
ఎం.సి.అప్పాసామిశెట్టి అండు కంపెని
14, జోన్స్ వీధి
మన్నడి ------------ మద్రాసు



జండు బాలామృతము

క్షీణించి అనారోగ్యవంతులుగా నుండు బిడ్డలకిది యమృతమువంటిది.

వారి ఆకలిని వృద్ధిపరచి ఆరోగ్యము నిచ్చును.

పిల్లలకు దంతములు మొలుచునప్పుడు కలుగు నొప్పులను పోగొట్టును.

కాళ్లుచేతులు శుష్కించి కడుపు పెద్దదిగానున్న బిడ్డలకిది దివ్యౌషధము.

జీర్ణించని జలుబు, దగ్గు మొదలగువాటినికూడ హరించును.

బుడ్డి ఒకటికి రూ. **0-10-0**

మీ పట్టణమునందలి జండూ కర్ ఏజంట్లవద్ద దొరుకును.

బెజవాడ: చంద్రమౌళేశ్వర్ అండు కో.	ఒంగోలు, తాతా జాలయ్య శ్రేష్ఠి.	విశాఖపట్నం: నీలం అండు కో.
మచిలీపట్నం: కె. వి. సూరయ్య రావు.	గుంటూరు: మెడికల్ & ఆప్టికల్ ఎంపోరియము.	జగ్గయ్యపేట: గ్రాండ్ మెడికల్ స్టోర్సు.
నెల్లూరు: ఆర్యన్ ఫార్మసీ.		నంద్యాల: రాజ పెద్దసుబ్బారాయుడు శెట్టి
తెనాలి: శ్రీకృష్ణ ఫార్మసీ స్టోర్సు.	పెద్దాపురము: సేలం మెడికల్ స్టోర్సు.	రాజమండ్రీ: ఈశ్వర్ దాస్ అండు కో.


లేనియెడల రాజధాని ఏజంట్లవద్ద దొరుకును.

డామోదర్ అండు కో., 78, నైనాబజారు, మదరాసు.

టి. సి. ఎన్. గోల్డన్ మెటల్ నగలే

స్త్రీల కన్నివిధాల అలంకారానికి తగినవి

2 సం॥లు గ్యారంటీ: కాంతిలోను, వన్నెలోను, బంగారుగాజుల కేమాత్రము తీసిపోవు. నలుపెక్కవు



పెద్దసైజుగాజులు 2 ఇంచి మొదలు సైజుకింద జత 1-కి	రూ 3-0-0
మధ్యమసైజు 1¾ ఇంచి మొదలు 2 ఇంచిలకు లోగా జత 1-కి	రూ 2-8-0
బేబీసైజు 1¾ ఇంచికి లోబడినది జత 1-కి	రూ 2-0-0
వి. పి. ఖర్చులు 1 జత మొదలు 6 జతలవరకు	రూ 0-8-0

మా వక్కని బొమ్మలకాటలాగు ఉచితము గాజులకు ఆర్డరుచేయువారు తాము ధ్వనమోగం చేయు గాజులలో చుట్టుకొలతను సిరాలో మార్కుచేసి పంపవల యును, లేక ఆర్డుకొలత పంపవలయును.

N. B:—మీరు వ్రాయు ఆర్డరుజాబులయందు ఆంధ్రపత్రిక సంవత్సరాదిసంచిక పేరు నుదహరించిన మాధరలమీద రూపాయకు 1 అణావంతున తగ్గింపబడును.

టి. సి. నాగలింగప్ప అండు కో.,

నెం. 280, వాల్ టాక్సురోడ్, పార్కుటవున్ పోస్టు, మదరాసు.

గ్యారంటీమందు **కుష్టము - తెల్లపొడలకు**



కుష్టము, తెల్లపొడలు మున్నగు చర్మవ్యాధులవలన బాధపడుచు ఎన్నిమందులను వాడినను ఎన్ని ఇతర చికిత్సలను తీసుకొన్నను నయముకాక నిరాశచెందినవారికి రెప్యూట్ స్పెషలిస్టు పండిత రాంపద్మ కవిరాజగారి మందు అమోఘముగా గుణమొసంగినది. ఈ తీర్ల ప్రత్యుత్తరములను ఆంగ్లమున వ్రాసిపంపుడు. ఉచితముగా పంపుగ్రంథములకుగూడ దరఖాస్తులనుపంపుడు.

ఉచిత గ్రంథము

సచిత్ర


" బాధపడువారికి మార్గదర్శిని "

తెలిసినపుడ్పు ఇప్పుడే వెలుగకినది

ఈ నూతనపుస్తకములో వ్యాధిలక్షణములు, ఉత్పత్తి, నివారణమున్నగు వివరములు గలవు. నవగ్రహముల కోపము కలుగకుండా రక్షించు కొను సాధనమిందు సూచింపబడినది. శాశ్వత యౌవనమును కలుగజేయు రహస్యము లిందుగలవు. కుష్టము, తెల్లపొడలు, వివిధ చర్మవ్యాధులు, నపుంసకత్వము, అజీర్ణవ్యాధి, స్త్రీల వ్యాధులకు చికిత్సావిధానము ఇందుగలదు. గ్రంథముఉచితముగా పంపబడును.

Address:—
HOWRAH KUSTHA-KUTIR.
No. 1 Madhab Ghose Lane, Khurut - Dharmatola, Howrah
Branch:—40, Harrison Road, Calcutta.

ఇట్లు జలచర భూచర ఖేచర జంతు వులందు అనేక భేదములు గల్గినవి.



బృహద్విష్ణు పురాణమునందు,

> స్థావరం వింశతే ర్లక్షం
> జలజం నవలక్షకమ్।
> కూర్మాశ్చ నవలక్షంచ
> దశలక్షంచ పక్షిణః।
> త్రింశల్లక్షం పశూనాం చ
> చతుర్లక్షం తు వానరాః।
> తతో మనుష్యతాం ప్రాప్య
> తతః కర్మాణి సాధయేత్॥

స్థావర జాతులు ౨౦ లక్షలు, జలచరములు ౯ లక్షలు, స్థలజలోభయచరములు ౯ లక్షలు, ఖగములు ౧౦ లక్షలు, పశుజాతులు ౩౦ లక్షలు, వానర జాతులు ౪ లక్షలు, అనంతరము అత్యుత్తమమైన మోక్షమును సంపాదింపగలిగిన మనుష్యజాతులు సృష్టింపబడినవి. ఈ విధానమే దశావతారములగు మత్స్య (జలచర), కూర్మ (స్థల జలచర), వరాహ (వనచర - ఏనుగ, గేండామృగమువగైరా), నారసింహ (అర్ధపశు, అర్ధమనుష్య), వామన ('పిగ్మి' జనాంగములు), దశరథరామ, బలరామ, పరశురామ, కృష్ణ, బుద్ధ, కల్కి యనుటయందు సూచింపబడియున్నదని యూహింపవచ్చును.

ఇది యెట్లుండినను మనుష్యశాస్త్ర ప్రకారము ప్రపంచమునందు మూడు ముఖ్యజనాంగము లున్నవి:

(౧) ఊర్ణకేశములు, కృష్ణత్వక్కు, విస్తృతనాసికములు, లంబకపాలములు గలవారు ఆఫ్రికా ఓషియానియాభాగములందు,

(౨) కృష్ణవర్ణ కేశములు, శ్వేతత్వక్కు, దీర్ఘనాసికలు, వృత్త నేత్రములు గలవారు,


(౩) మంగోలాయిడ్ జనులు విస్తృత కపాలములను, ధనురాకార నేత్రములను, పీతవర్ణచర్మములను గలవారు చీనా జపాన్ కొరియా ఇత్యాది దేశములందు.

౨

ప్రపంచమున ప్రథమ సంస్కృతికి మూలకారణమయినవారు ఆర్యులా అనార్యులా? శ్వేత జనాంగమునందు రెండుతెగ లున్నవి. నార్డిక్ వంగడమువారు దీర్ఘదేహులు, నీల వర్ణములగు కన్నులు గలవారు, తామ్రవర్ణ కేశములుగలవారు. మెడిటరేనియన్ జనులు మధ్యపరిణామ దేహులు, కృష్ణకేశములను, వృత్త నేత్రగోళములను, తామ్రవర్ణచర్మము గలవారు. చారిత్రక యుగమునకు పూర్వము మానవసంస్కృతికి పునాదివేసిన క్రోమాగ్నన్, గ్రిమాల్డి, ప్రెడ్మోస్ట్, కూంబ్ షాపెల్ జనులు ఈ మెడిటరేనియన్ వంగడమునకు చేరినవారు. వీరే ప్రాచీన సుమేరియన్, ఈజిప్ట్ సంస్కృతులకు కారణభూతులు. వీరే మనహిందూదేశ పూర్వ సంస్కృతియగు హరప్పా, మొహెంజొదారో సంస్కృతులకు కారకు లని కొందరు వాదించుచున్నారు. వీరే ఆధునిక యూరోప్ జనాంగములకు మూలపురుషులు. కాలక్రమముగా ఇతర జనాంగముల వారికి వీరితో దేహసంబంధము గలిగి వారు సంకరజాతులవారైరి. యహూదులుకూడ ఈ వంగడమునకు చేరి

వారే. నార్డిక్ సంగడమువారు ప్రపంచమునందు ఏ సంస్కృతికైనను మూలపురుషులు గారు. విస్తృతకపాలములుగల శ్వేతజాతులు ఆల్పైన్ ఇరానియన్, ఆర్మినాయిడ్స్, దినారిక్ అనుసంగడములుగ విభజింపబడినారు. యూరోప్ ఖండములో శుద్ధజాతులు లేనేలేవు. ఇండో - ఇరానియన్, ఇండో - జర్మన్, ఇండో - యూరోపియన్ ఇత్యాది నామములచే వ్యవహరింపబడు జనాంగములందు భాషాసామ్య మున్నదే కాని జాతిసామ్యము లేదు. జర్మనీ జనులు ఇంగ్లిష్ జనులు ఒక్కరేనా? వీ రిద్దరికి రక్తసంబంధము అత్యల్పము. గత యుద్ధకాలమునందు జర్మనులు తామే శుద్ధనార్డిక్ - ఆర్యజనులమనియు, ఇంగ్లీషువారు ధనాశచే సంకరజాతులవారయిరనియు నమ్ముచుండిరి. నార్డిక్ జనులు శీతవలయమునందు సముద్రపరిసర ప్రాంతములందుండిన వారు. వీరు పర్వత ప్రాంతీయులగు ఆల్పయిన్ జాతితో సంబంధములు చేసిరి. జర్మన్ జనులు ప్రాయశః ఆల్పయిన్ జనాంగము వారు. ఇంగ్లండులో ప్రాక్ - శిలాయుగమునందు మెడిటెరేనియన్ జను లుండిరి. అనంతరము ఆల్పయిన్ జనులు ఇంగ్లండుకు వలస వచ్చిరి. కాలక్రమముగ బెల్జి, డేన్, ఆంగ్లో - సాక్సన్, నార్మన్, గైల్ జనులు వచ్చిచేరిరి. ఇట్లు ఆధునిక ఇంగ్లీషుజనులు జర్మనులు సంకరజాతులే కాని శుద్ధజాతులు కారు. ఈ జాతిసాంకర్యము యూరోపునందేగాక అన్ని దేశములయందును కలదు. దానిచే స్థూలముగా జనాంగములను జాతులుగా విభజింపవచ్చునే గాని, ఒక్క వ్యక్తిని దీసికొని వీడు ఈ జాతికి జేరినవా డని నిర్ధరించుట అసాధ్యమైన కార్యము. ప్రొఫెసర్ లోమ్బ్రోర్ అను విద్వాంసుడు కపాల ప్రమాణముల ననుసరించి జాతి నిర్ధారణము చేయుటకాని, బుద్ధిశక్తి నిర్ధరించుట కాని అసాధ్య మని చెప్పినాడు. అయినను మెడిటెరేనియన్ జనులకు కపాలముల ముందు భాగము అధికమగుటచేతను ఆల్పయిన్ జనమునకు వెనుకటిభాగ మధికముగ నుండుటచేతను కొన్ని వ్యత్యాసములు సహజముగ నుండును.

ఇండియా దేశమునందు నిట్లే అనేకజనాంగము లున్నవి. రిస్లేపండితుడు భరతఖండమునందు ఆర్యులు ఆర్యద్రావిడులు, ఆల్పయిన్, మంగోలాయిడ్స్, ముండ-మాన్ ఖ్మేర్, శుద్ధద్రావిడ, ప్రాగ్ద్రావిడజాతు లున్నవని నిర్ధరించియుండెను. బేరన్ వాన్ ఐక్‌స్టెడ్ట్ అను జర్మన్ పండితుడు భరతఖండజనులను ఈ రీతిగా విభాగించినాడు.



మొదట నీగ్రో జాతీయులగు మ్యాలిడ్ - మెలానిడ్ జాతు లుండినవి. అనంతరము ఉత్తర దేశమునుంచి గాండిడ్ జనులు వచ్చిరి. వీరితో ఇండిడ్ జనులు సంబంధములు చేసిరి. ఈ జాతులేకాక పెలియొ-మంగోలాయిడ్స్, తురానిడ్, ఓరియంటలిడ్ మాన్ ఖ్మేర్, హూణ, తుర్కి, మహమ్మదీయులు వచ్చి కలసిపోయిరి. వీరుకాక పోర్చుగీస్, డచ్, ఫ్రెంచ్, ఇంగ్లీష్, జర్మన్ జనులు ఆధునిక కాలమున భరతఖండమునకు వచ్చి చేరినారు.

3

ఆర్యు లెవరు, ద్రావిడు లెవరు, ప్రాగ్జను లెవరు? ప్రాగ్భరతఖండ నివాసులలో ముండ, కోల్, సాంతాల, ముండారి, భూమిజ, బిర్హోర్, కోద, హో, తురి, అసురి, కోరువ సవర, బైగ, ఖైన, భింజ్వార్, మొదలగుజాతులు చేరియున్నారు. వీరి భాష ఆస్ట్రో - ఏషియాటిక్ సంగడమునకు చేరినది. ద్రావిడజనాంగములో ఒరవన్, గాండ్, కంధ్, కురుఖ్, భారియ, మాల్ప, తోద, మాలెపైక, కురుబ, కురుంబ, ఇరుళ, బంజార, లంబాణి, డోంబ, జెట్టి, మాదిగ, నాగజాతులు చేరినవి. వీరిభాష ప్రాగ్ద్రావిడభాష. థర్స్టన్ పండితుడును, ఐక్‌స్టెడ్ట్ పండితుడును శుద్ధ ఆర్యజను లనగా నంబూదిరి, కనూజియ, ఆంధ్రబ్రాహ్మణులే అని నిర్ధరించినారు. తమిళబ్రాహ్మణులందు అనార్య సంబంధము, మహారాష్ట్ర బ్రాహ్మణులందు తురానియన్ సిథియన్ సాంకర్యము గలదు.

		సరాసరి సెఫాలిక్ ఇండెక్స్
తమిళబ్రాహ్మణులు	...	౭౪.౨
పట్టల్ ,,	...	౭౪.౫
మహారాష్ట్రదేశస్థ	...	౭౭.౦
మాధ్వులు	...	౭౮.౦
కర్ణాటక స్మార్తులు	...	౭౮.౦

ఇట్లు బ్రాహ్మణులలోకూడ శుద్ధ జాతి లేనప్పుడు ఆర్యు డెవడో, అనార్యు డెవడో నిర్ధరించుటకు సాధనములు మొదలేలేవు. ఇంతేగాక ఆర్య ద్రావిడభేదమును భాషాపరముగను, సంస్కృతిభేదపరముగను సాధించుటకు వీలు లేదు. ఆర్యసంస్కృతికిని, ద్రావిడ సంస్కృతికిని గల భేదమును కొంద రిట్లు చెప్పుచున్నారు.

౧. ఆర్యులు స్త్రీకి స్వాతంత్ర్య మీయలేదు; ద్రావిడులలో స్వాతంత్ర్యము హెచ్చు.

౨. ఆర్యులు బాల్య వివాహమును, ద్రావిడులు ప్రౌఢావివాహములను చేయుదురు.

౩. ఆర్యులు బ్రహ్మచర్య నియమము ననుసరింతురు; ద్రావిడులలో ఈ కట్టు లేదు.

౪. ఆర్యులలో దాంపత్య విచ్ఛేదము లేదు. ద్రావిడులలో నుండును.

౫. ఆర్యులలో వితంతూద్వాహము లేదు. ద్రావిడులలో గలదు.

౬. ఆర్యులలో వరదక్షిణాపద్ధతియు, ద్రావిడులలో కన్యాశుల్క-పద్ధతియు గలదు.

౭. ఆర్యులు శాకాహారులు; ద్రావిడులు మాంసభోజనులు.

౮. ఆర్యులలో ప్రాణిహింసా పూర్వక యజ్ఞములు లేవు. ద్రావిడులలో పశువులను గ్రామదేవతలకు బలిపెట్టుదురు.

౯. ఆర్యులు విగ్రహారాధకులు; ద్రావిడులు విగ్రహపూజ చేయరు.

౧౦. ఆర్యులు పురుష దేవతలను, ద్రావిడులు మాతృదేవతలను పూజింతురు.

౧౧. ఆర్యులలో తండ్రికి, ద్రావిడులలో తల్లికి ప్రాధాన్యము.

౧౨. ఆర్యులలో పురోహితులావశ్యకము, ద్రావిడులలో లేదు.

౧౩. ఆర్యులు చాతుర్వర్ణ్యనియమబద్ధులు, ద్రావిడులు కారు.

౧౪. ఆర్యులు శ్రాద్ధములు పెట్టెదరు, ద్రావిడులు పెట్టరు.

౧౫. ఆర్యులందు శవదహనము, ద్రావిడులలో ఖననము గలదు.

౧౬. ఆర్యులు అగ్నిపూజకులు. ద్రావిడులు అనగ్నిసంస్కారములు చేయుదురు.

౧౭. ఆర్యులు అనేకదేవతాపూజకులు. ద్రావిడులు ఏకదేవతాప్రాధాన్యవాదులు.

౧౮. ఆర్యులు వేదములను, ద్రావిడులు ఆగమములను తాంత్రికాచారములను అనుసరింతురు.

౧౯. ఆర్యులు జ్ఞానకర్మమార్గములను, ద్రావిడులు భక్తిమార్గము ననుసరింతురు.

౨౦. ఆర్యులు పంచకచ్ఛ ఉపవీతి ప్రాచీనావీతి నివీతి ఉత్తరీయములను రవికెలను ధరింతురు. ద్రావిడులు ధరింపరు. ... ఇత్యాది.

ఇ వన్నియు పండితంమన్యులచే కల్పితములైన యూహలే యగుటచే ఉపేక్షణీయములు. కొందరు శివుడు అనార్యదేవుడనియు,లింగపూజ తాంత్రికమనియు, మరికొందరు కృష్ణుడు రాముడు నల్లవారగుటచే అనార్య దేవత లనియు పిచ్చిపిచ్చిగా వాదములు చేయుచున్నారు. శివుడు తెల్లవాడు, బలరాముడు లక్ష్మణుడు తెల్లవారు-వీ రార్యు లెందుకుకారు? కాళి అనార్యదేవత, గౌరి,ఆర్య దేవతయా ?

పార్జితర్ పండితుడు పురాణములను విమర్శించి ఇంకొక వాదము నారంభించెను. బ్రాహ్మణులు ఆర్యులు కారు. క్షత్రియులే ఆర్యులు. విష్ణ్వవతారములలో ముఖ్యమైనవి క్షత్రియజాతికి చెందినవే యగుటచేతను, బ్రాహ్మణఋషులు పంచాగ్నివిద్య మొదలగు వేదవిద్యలను క్షత్రియుల నుండి నేర్చికొనుటచేతను, క్షత్రియులే ఉత్తములు. పురాణములలో వంశానుచరితమును పరిశీలించి చూచితిమేని చంద్రవంశీయులగు ఐల సంతతివారు శుద్ధ ఆర్యులు. సౌద్యుమ్న వంశమువారు ముండ - మాన్ ఖ్మేర్ జాతిలోనివారు. సూర్యవంశీయులగు మానవులు ద్రావిడు లని నిర్ధరింపవచ్చును. వ్యాడెల్ మహాశయుడు ఈజిప్టు సుమేరియన్ జనులు ఆర్యులనియు, వారే హిందూదేశమునకు వచ్చి సింధుసంస్కృతికి కారకులయిరనియు చెప్పుచున్నాడు.

డాక్టర్ ప్రాణనాథులు బ్రాహ్మణులు ఈజిప్టు దేశమునుండి వచ్చిన ఆర్యులనియు, ఋగ్వేదము ఈజిప్టు దేశములో పుట్టినదనియు అభిప్రాయపడుచున్నారు.

సింధుసంస్కృతి ఆర్యులదా, అనార్యులదా? ఆర్యసంస్కృతియని వ్యాడెల్, ప్రాణనాథులును, ఈవ్యాసలేఖకులును అభిప్రాయ పడుచున్నారు. అయితే డాక్టర్ మార్షల్, హీరాస్ మొదలగువారు ఆది ద్రావిడ సంస్కృతి యనియు, వారిలిపి, భాష ప్రాగ్ద్రావిడమనియు వాదము నారంభించినారు. హారప్ప, మొహెంజోదారో నివేశనములందు దొరకిన అస్థులను పరిశీలించితిమేని అచ్చట ఆల్పయిన్, మంగోలాయిడ్, ఆర్మినాయిడ్, మెడిటెరేనియన్ జనాంగములవారందరు నుండిరని చెప్పవలెను. సింధుజనులభాష ఈజాతికి చేరిన దని దృఢముగా చెప్పుటకు సాధ్యముకాదు. శుద్ధ సంస్కృతమని ప్రాణనాథ్, సుమేరియన్ భాషయని వ్యాడెల్, ద్రావిడ భాషయని హీరాస్, చీనాభాషయని మరి కొందరు వాదించుచుండుటచే సింధుసంస్కృతి ద్రావిడసంస్కృతియే యని చెప్పుట సాహసము. ఆర్యులు హిందూదేశీయులే. పాశ్చాత్య ప్రాంతములనుండి వలసవచ్చినవారని యూహించుటకు బలమైన యాధారములు లేవు. కనుక ద్రావిడసంస్కృతి ఆర్యసంస్కృతి కుత్కృష్టము, ద్రావిడులే స్వదేశీయులు, ఆర్యులు పరదేశీయులు అనువాదము నిరాధారమయినది.

ఆర్యభాష వేరు, ద్రావిడభాష వేరు అను వాదమును కాల్డ్వెల్ పండితుడు ముందరికి తెచ్చెను. పంచ గౌడభాషలు సంస్కృతజన్యములనియు, పంచ ద్రావిడభాషలు ఆదిమ ఆస్ట్రో-ఏషియాటిక్, లేక, ఆది ద్రావిడ భాషాజన్యము లనియు భాషాశాస్త్రజ్ఞులు కొందరు చెప్పుదురు. ద్రావిడభాషలందు తమిళు, మలయాళం, తుళు, కొడగు, తోద కోత, కన్నడ, కురుఖ్, మల్తో, కొంది, కొలామీ, తెలుగు, బ్రాహ్వి భాషలుచేరియున్నవి. ఇవియన్నియు దార్దిక్ భాషాజన్యములనియు, పిశాచ జనులభాషలనియు డాక్టర్ చిలుకూరి నారాయణరావుగారును, శేకుమళ్ళ రాజగోపాలరావుగారును వాదించుచున్నారు. గ్రియర్ సన్ గారు పాళీ భాషావిశేషమే పైశాచి యనిరి. డాక్టర్ నారాయణరావుగారు పిశాచ జనులు సింధుప్రాంతమున నుండిరనియు, వీరు పూర్వదేశములగు నేపాళ, మగధ, గౌడ దేశములకు పోయి ఆయాభాషలకు మూల పురుషు లయి రనియు, వీరే దక్షిణ దేశములకు వచ్చి ద్రావిడభాషా విష్కారమునకు కారణభూతు లై రనియు అభిప్రాయపడుచున్నారు. పైశాచి - దార్దిక్ భాషలు వేదభాష లగుటచే వేదభాషయే ద్రావిడభాషలకును మూలము. ఇట్లు భరతఖండముననుండు భాష లన్నియు ఒక్క వేదభాషాజన్య మనియే చెప్పవలెను. ద్రావిడులకును సుమేరియన్, బ్యాబిలోనియన్ జనులకును సంబంధము లే దని ఖండితముగ చెప్పవచ్చును. జైనులుకూడ ఆంధ్ర ద్రవిడ కర్ణాట భాష లన్నియు సంస్కృతభాషాజన్యము లనియే నమ్ముదురు. కర్ణాటక శబ్దానుశాసనమునందు భట్టాకలంకుడు ఇట్లు చెప్పియున్నాడు:

"అనేక దుఃఖ దావస్కంధానుబంధ సంసార ఘోరాటవీ పర్యటన పరిశ్రాంత చేతస్యమాన వరాకోద్ధరణ పరిణతాంతఃకరణ స్వభావ భావిత ద్వ్యస్త సమస్త వ్యుత్పత్త్యర్థాది భావనా సంభావిత తీర్థకరభగవ్య ప్రభావాదిన్యాపిత ప్రావ్య దివ్య సర్వవాణీ సమస్తాః కర్ణాట కాన్ధ్ర మగధ ద్రవిళ మాళవాది నానాజన పదవాః దివ్యా దేవ మనుష్యాది జాతినికరైర్ప్యక్త్యా నానాత్వం ప్రాప్తా,......నను ఏకస్యా ఏవ భగవద్వాణ్యా నానాభాషాత్మకత్వం కథ ముపపద్యతే ఇతిచేత్, దివ్యధ్వనే రచిన్త్య మహిమా స్వభావః, యథా ప్రావృట్కాలే నభస్థలాత్పతిత మాంతరిక్షం జల మేక మ ప్యక్షీరసమపి లవణకృష్ణోష రాదిక్షేత్రగతం సత్ తదేవ లవణ మధుర కషాయ రసభేద భిన్నం నానాత్మక మనుభూయతే ... తథా భగవద్వాణ్యపి సర్వోత్పత్తిసమయే సముద్ర ఘోషవత్ అవ్యక్తైకభాషారూపాపి తత్తచ్ఛ్రోతృదేశం ప్రాప్తా సతీ తత్తద్భాషాత్మనాపరిణమతి, విచిత్రశక్తిత్వాత్"

హైందవులందును సూక్ష్మమైన అవ్యక్తమైన సచ్చిదానంద స్వరూపమైనవాక్కు పరా పశ్యంతీ మధ్యమా వైఖరీ విధానముగా వ్యక్త మగు నని నమ్మిక గలదు.

సూక్ష్మా వాగనపాయినీ పరచిదా
నందాత్మికో యా పరా
యా పశ్యంతి త్యపి బర్హిణోదరసవ
ర్ణా న్స్వహాన్ బిభ్రతీ,

పంజాబ్యాశ్రితేయా విశల్యకరణీ
యా మన్యమానా బహిః।
విద్యాతీర్థమునే ర్నిరూపణవిధా
కావ్యైః పునః కైర్వృతిః॥

ఈవిధముగా నే దృష్టినుంచి విమర్శించినను ద్రావిడవాదము నిల్చుట లేదు. బ్రాహ్మణ ద్వేషజన్య మైన ఈద్రావిడవాదము పామరజన మనోరంజనార్థమే పుట్టినది. రాజకీయవిషయములయందు ఈవిధమైన విప్లవము తెచ్చిపెటి స్వార్థపరు లైన వారు హిందీభాషకును, సంస్కృతము నకును విరుద్ధముగా వాదించుచు, జనులను ముగ్ధులుగ చేయుచున్నారు. హిందూసంస్కృతిలో జాతి ద్వేషముల కవకాశము లేదని వీరికి తెలియదు. సనాతన సంప్రదాయమందు సకలవర్ణాశ్రమజాతి మతముల సామరస్యము సిద్ధమైనది. ఈసిద్ధాంతమే శివకేశవాభేదరూపముగు హరిహరేశ్వరునియందు దృష్టాంతీకరింపబడి యున్నదని తెలిపి విరమించు చున్నాను.

మారమణ ముమారమణం
ఫణితల్పం ఫణాధరాకల్పమ్,
మురమథనం పురమథనం
వందే శరగరుడతురగబాణాసనమ్॥



యువజనులు ఎవరు ఏవృత్తికి అర్హులో నిర్ణయించడం ఎట్లా?

కొవెర్లకోట సత్యనారాయణమూర్తి

"చివరకు ఇంగ్లాండును గురించి మనం ఆలోచించవలసినసంగతి "ఆ దేశపు ఎగుమతులూ దిగుమతులూ ఏ విధంగా వున్నాయి?" అని కాదు; "అక్కడ ఏడాది కెన్ని నౌకలు తయారవుతున్నాయి?" అని కాదు; "ప్రతియేడూ ఆ దేశంలోవున్న గనులలోనుంచి ఎన్నిటన్నుల రాతిబొగ్గును తవ్వి ఎత్తుతున్నారు?" అని కాదు:

"ఇంగ్లీషుప్రజ ఏ విధంగా అభివృద్ధి చెందుతోంది?" అన్నదే ప్రధానవిషయం"

—జే. బి. ప్రీస్ట్లీ.

పల్లెటూళ్ల సామాన్యజీవితం, కుటీరపరిశ్రమలు, కుటుంబకట్టుబాట్లు—వీటి పలుకుబడి క్షీణించి, పట్నవాసపుకాపురాలు, మరపరిశ్రమలు, విదేశవర్తకాలు, ఆధునికవిజ్ఞానం, సైన్సు, ప్రయాణసౌకర్యాలు, వార్తాసౌకర్యాలు అపారంగా అభివృద్ధిచెందుతున్నాయి గాని వాటితోబాటు వ్యక్తియొక్క జీవనోపాధికీ, సౌఖ్యానికీ అవకాశాలు హెచ్చడానికి బదులు క్షీణిస్తున్నాయి. పశ్చిమ రాష్ట్రాలలో చాలాచోట్ల వ్యక్తుల అభివృద్ధికీ సంఘఅభివృద్ధికీ కావలసిన ఏర్పాట్లను ప్రభుత్వమే చేయవలసివస్తోంది. ఇంతెందుకు? దేశంలోవున్న బిడ్డలను పెంచి, విద్యాబుద్ధులు నేర్పి, తగినవృత్తులలో ప్రవేశపెట్టే బాధ్యత కూడా తలిదండ్రులమీదగాక ప్రభుత్వం మీదనే పడుతోంది. "ఆవిషయంలో తల్లిదండ్రులకన్న ప్రభుత్వాని కెక్కువ తెలుసునా?" అని మనం అనుకోవచ్చును. కాని ఇప్పటి క్లిష్టపరిస్థితులలో తలిదండ్రులు బొత్తిగా నిస్సహాయులైపోతున్నారు. ప్రతిదేశంలోను ఆర్థికపరిస్థితులు ఏరోజు కారోజు మారిపోతున్నాయి. యుద్ధప్రయత్నాలు, జాతీయభావాలు, సైన్సు పరిశోధనలు, ఫాసిస్టులు, వార్తాప్రయాణ సౌకర్యాలు—ఇవి అభివృద్ధియైనకొద్దీ, వృత్తివ్యాపారాలు కూడా మారిపోతున్నాయి. పాతవృత్తులు పోయి కొత్తవి ఏర్పడుతున్నాయి.— ఈ ప్రవాహం వడికి వ్యక్తులు ఆగలేక ఇవతలబడిపోతున్నారు. ప్రతిదేశంలోను దుర్భరమైన నిరుద్యోగ సమస్య యేర్పడింది. పనిపాటులలో నేర్పుగాని, అభిరుచిగాని, నూతన పరిస్థితులకు అలవాటుపడే శక్తిగాని ఇప్పటి యువకులకు లేవు. ప్రతియేడూ స్కూళ్లలోనుంచి బైటపడుతూవున్న లక్షలాది విద్యార్థులను ఏవో వృత్తులలో ప్రవేశపెట్టడం అవసరమవుతోంది. పశ్చిమరాజ్యాలన్నిటిలోను ప్రభుత్వం యీ కార్యక్రమాన్ని విరివిగా సాగిస్తోంది. ప్రతిదేశంలోను ప్రభుత్వసహాయంతో ఎంప్లాయిమెంటు సంస్థలు వెలిశాయి. వాటితోడ్పాటువల్ల వృత్తినిరూపణ ఉద్యమం బాగా అభివృద్ధి చెందుతోంది. ఈమధ్యనే స్కూళ్లు కూడా ఈ వుద్యమానికి సహాయంచేయడం ప్రారంభించాయి. అదివరకు, 'వృత్తు'లంటే యేమిటో, ఏవృత్తులకు ఎట్టి సమర్థత లుండాలో వట్టి స్కూలు మాస్టర్ల కేమి తెలుసును అన్న నిరసనభావం వుండేదిగాని ఇప్పుడిప్పుడది నశిస్తోంది. స్కూలుమాస్టర్లుకూడా ఈ వుద్యమానికి ఎంతో సహాయం చేయగలరు అని స్పష్టమైంది.

నేడు ప్రతిదేశంలోను జాతీయ అభిమానాలు, అంతర్జాతీయ స్పర్ధలు, విరోధాలు, ప్రబలంగా వున్నాయి. వాటితోబాటు నిరుద్యోగసమస్య, వృత్తినిరూపణ ఉద్యమం కూడా అభివృద్ధి చెందుతున్నాయి.

ఏవిధంగా? ఇంగ్లాండు, జర్మనీ, ఇటలీ, స్విట్జర్లాండు దేశాలకు కావలసిన ఆహారపదార్థాలు ఆ దేశాలలో ఉత్పత్తికావటం లేదు; హాలండు, డెన్మార్కు, అమెరికా సంయుక్తరాష్ట్రాలు ఆహారపదార్థాలను తమ అవసరాలకు మించి అపారంగా ఉత్పత్తి చేస్తున్నాయి. ఇటలీకి రాతిబొగ్గు కావాలి; ఇంగ్లాండు సప్లయిచేయగలదు. ఇంగ్లాండుకు నూనె కావాలి; రష్యా సప్లయిచేయగలదు. ముడిలోహాన్ని ఫ్రాంసు జర్మనీదేశాలు సప్లయిచేసేటట్టయితే, ఉత్పత్తియైన సరకులను రష్యాదేశం కొనేమాటవుంటే, స్విట్జరులాండుదేశం అన్నిరకాలైన యంత్రాలను తయారు చేయగలదు. కాని, సాధ్యమా?

అంతర్జాతీయవర్తకవ్యాపారాలకు వుండే ఆటంకాలను రద్దుచేసి, జాతిమతభాషావైషమ్యాలను రూపుమాపి, ప్రతిదేశంలోను ప్రజల జీవనప్రమాణాన్ని హెచ్చించగలిగితే లోకాన్ని ఇప్పుడు కలవరపెడుతూవున్న యీ చిక్కులు, సమస్యలు ఉండనే వుండవు. అంతర్జాతీయగౌరవాలు, మర్యాదలు, నమ్మకాలు నశించడంవల్లనే ప్రతిదేశానికీ యీ కష్టాలు సంప్రాప్తమయినాయి.

స్థూలదృష్టిలో, నేటి పశ్చిమరాజ్యాలు ప్రజాప్రభుత్వాలనీ, నిరంకుశాధికార ప్రభుత్వాలనీ రాజకీయంగా రెండు రకాలుగా వున్నాయి. అందులో ప్రజాప్రభుత్వాల ఆదర్శాలు

ఈ మాదిరిగా వుంటాయి: తన అభిరుచుల ప్రకారం, సమర్థతల ప్రకారం, ఇష్టాయిష్టాల ప్రకారం అభివృద్ధి చెందడానికి సంఘంలో వున్న ప్రతివ్యక్తికీ నిరాటంకమైన స్వేచ్ఛా, అవకాశమూ వుండాలి. అందుకు కావలసిన విద్యను నేర్పును సంపాదించడానికి తగిన అవకాశాలను ప్రజలకు సమకూర్చ వలసిన బాధ్యత ప్రభుత్వానిది. ఇతర స్వాతంత్ర్యాలతోపాటు ఇష్టం వచ్చిన వృత్తులను అభ్యసించి వాటిలో ప్రవేశించడానికి స్వాతంత్ర్యమూ అవకాశమూ ప్రజ లందరికీ సమానంగా వుండాలి. వాటిని సమకూర్చే విధి కూడా ప్రభుత్వానిదే. అందువల్ల వ్యక్తులకూ జనసామాన్యానికీ కూడా ఎంతో లాభం కలుగుతుంది.

నిరంకుశ ప్రభుత్వాధికారుల ఆదర్శాలు అవి కావు. వారి ఉద్దేశంలో వ్యక్తుల లాభం వేరు; సంఘ క్షేమం వేరు. వ్యక్తుల లాభాలతోపాటు సంఘ క్షేమం పెంపొందించడం ప్రభుత్వం యొక్క ముఖ్యధర్మం. వ్యక్తిస్వలాభం కోసం సంఘ క్షేమానికి రాష్ట్రాభివృద్ధికీ వ్యతిరేకంగా ప్రవర్తించరాదు. అంతేకాదు, రాష్ట్రంయొక్క ఆశయాలను, ఉద్దేశాలను ఆచరణలో పెట్టడంలో, పెంపొందించడంలో వ్యక్తి ఒక సాధన మాత్రుడేగాని, నిమిత్త మాత్రుడేగాని సర్వస్వతంత్రుడు కాడు. రాష్ట్రంయొక్క ఆదర్శాలను అభిప్రాయాలను ఆచరణలో పెట్టడంకోసం ప్రజలకు కావలసిన విద్యా బుద్ధులను ప్రభుత్వమే ఏర్పాటు చెయ్యాలి. అనుకూలమైన కార్యక్రమాలను ఏర్పాటుచేసి, ఆచరణలో పెట్టి నడిపించాలి. సంఘంమొత్తానికి లాభప్రదమైన కార్యక్రమం ప్రజ లొక్కొక్కరికికూడా లాభప్రదంగా వుండకపోవచ్చును. అట్లుండకపోయినా నష్టంలేదు. సంఘ క్షేమం యెదుట, వ్యక్తిలాభం అంతముఖ్యమైన విషయం కాదు. ఆ కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టడంకోసం ప్రజలకు మిలటరీకి మోస్తరుగా కఠినశిక్షణ ఇవ్వాలి. అవసరమైతే ప్రజల స్వాతంత్ర్యాన్ని కూడా అణచివేయవచ్చును. "వ్యక్తి స్వాతంత్ర్యమే అంత ముఖ్యమైన విషయమా?" అని మొన్న నే ఒక జర్మనుమంత్రి అడిగాడు. ఇవి నిరంకుశాధికారుల ఆదర్శాలు — కాని క్రియలో మాత్రం ప్రతిదేశమూ, అన్ని విషయాలలోను, ఈరెండింటిలో ఏదో ఒక ఆదర్శం క్రిందకు వస్తోందని కేటాయించి చెప్పడానికి వీలులేకుండా ఉంది. ఇంగ్లాండు, ఫ్రాంసు, అమెరికా సంయుక్తరాష్ట్రాలు పేరుకు ప్రజాప్రభుత్వాలన్నమాటే కాని ఇష్టం వచ్చిన పనిలో ప్రవేశించడానికి ఈ మూడు దేశాలలోను వ్యక్తికి సంపూర్ణమైన అవకాశాలులేవు; ధనహీనుడు తన కిష్టం వచ్చిన వృత్తిని అభ్యసించలేక పోతున్నాడు. ఇంగ్లాండు, ఫ్రాంసు దేశాలలో ఉన్నతవిద్యాసంస్థలలోను, వృత్తులలోను 'గొప్ప'వారికుండే అవకాశాలు సామాన్యులకు లేవు. ఆ 'గొప్ప'తనం డబ్బువల్ల వచ్చినదే. ఇంగ్లీషు 'పబ్లిక్ స్కూలు'లలో చదివే అదృష్టం ధనవంతులకే గాని సామాన్యులకు లేదు. ఇప్పు డిప్పుడు బీద వారు విద్యార్థి వేతనాలద్వారా సెకండరీ స్కూళ్లలో విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈ విధంగా ఇంగ్లీషు బీదవిద్యార్థులలో నూటికి సుమారు ౩౦ మందికి ఉచితంగా సెకండరీ స్కూలు విద్య లభిస్తోంది. చదువుకొనేవారికి డబ్బు లేక పోవడంవల్లనైతేనేమి, విద్యాధికారులకు బీదవారియెడల వుండే నిరసనభావంవల్లనైతేనేమి ఆక్సుఫర్డు, కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయాలలో సామాన్యులకు ప్రవేశం దొరకడమే లేదు. అట్టివారికి ఇంగ్లాండులో వున్న చిన్న యూనివర్సిటీలలో కొంతవరకు ప్రవే[illegible]రుకుతోంది.

ఈ ఆటంకాలు మినహాయిస్తే ఇంగ్లాండు, ఫ్రాంసు, అమెరికా సంయుక్తరాష్ట్రాలలో ప్రజలు తమకు ఇష్టం వచ్చిన వృత్తులలో ప్రవేశించవచ్చును. ఇటలీ, జర్మనీ, రష్యా దేశాలలో ఆయా ప్రభుత్వాల ఆర్థిక, సాంఘిక, రాజకీయ సిద్ధాంతాలు ప్రజల స్వాతంత్ర్యానికి అడ్డం వస్తున్నాయి. ఇంగ్లాండు, ఫ్రాంసు అమెరికాలలో ఆ విధమైన అవరోధాలు లేవు.

నేటి ఇటలీ, జర్మనీ, రష్యా దేశాలలో చెలరేగుతూవున్న నిరంకుశాధికారుల ఆజ్ఞలకు ప్రజలు ఎదురుచెప్పరాదు. ఆర్థిక, రాజకీయ విషయాలలో ఆ ప్రభుత్వాలు కఠినమై నిర్బంధచర్యను అవలంబిస్తున్నాయి. వేలకు వేలు ప్రజలను తమ కిష్టంలేని వృత్తులలో బలవంతంగా ప్రవేశపెడుతున్నాయి. ఆనిర్బంధ విధానం ప్రజల దేశాభిమానాన్ని పురికొల్పడంతో ప్రారంభమై, కఠినశిక్షలతో ముగుస్తోంది. ప్రాచీన హిందూదేశంలో మోస్తరుగానే నేడు ఆదేశాలలో ప్రభుత్వం వృత్తి నియమాలను ఏర్పాటుచేసి అమలులో పెడుతోంది. ఆనియమాలకు, నిర్బంధాలకు లోబడి ప్రజలు తమఇష్టం వచ్చిన వృత్తులలో ప్రవేశించవచ్చును. ఇందుకు జర్మనీదేశ వృత్తాంతం ఉదాహరణగా చెప్పవచ్చును. ప్రాచీన హిందూదేశంలో మోస్తరుగా నేటి జర్మనీలోకూడా, కొన్ని విషయాలలో ప్రజలకు కాలూ చెయ్యీ మెదల్చడానికి అవకాశాలు లేకుండా కట్టుదిట్టాలను, నిర్బంధాలను ప్రభుత్వం ఏర్పాటుచేసింది; కాని వ్యక్తుల అభివృద్ధియే, వారి క్షేమమే ఆకట్టుబాట్ల ప్రయోజనం; వారివిద్యావిధానంయొక్క ఆదర్శం. "యుద్ధానికి పూర్వం జర్మనీదేశంలో కుల కట్టుబాట్ల ఆటంకాలవల్ల సామాన్యపు పని వాళ్లబిడ్డలకు ఉన్నతవిద్యావృత్తులలో గాని, గవర్నమెంటు ఉన్నతఉద్యోగాలలో గాని ప్రవేశం దొరికేదికాదు. విద్యాధికుల, సైన్య ప్రొఫెసర్ల తరగతులలో చేరడానికైనా అర్హత లభించేదికాదు".

నాజీ ప్రభుత్వం వచ్చినతర్వాత ఈవ్యత్యాసాలు చాలామట్టుకు నశించాయి. ఇప్పుడా

---

1. 'Vocational guidance through-out the world' by Keller and Viteles, 1937.

దేశాలలో అధికారులు సిద్ధాంతంలో మాత్రమే కాకుండా ఆచరణలో కూడా కేవలం డబ్బునూ పుట్టుకనూ మాత్రమే గౌరవం చెయ్యటం లేదు. భాగ్యవంతుడు కానీ, బీదవాడు కానీ, యూనివర్సిటీలో చేరడానికి ముందు ప్రతి విద్యార్థి విద్యార్థినీ ఆరునెలలకాలం ఏదో ఒకవిధమైన చేతిపని చెయ్యాలి. అదిగాక స్కూలు చదువులు ముగిసినతర్వాత ప్రతి విద్యార్థీ, విద్యార్థినీ ఒక యేడాదికాలం గ్రామాలలో పొలంపని చెయ్యాలి. వారు రాష్ట్రానికి చేయవలసిన సేవలు ఇవి. నిరుద్యోగసమస్యను తగ్గించడానికి ఇవి కొంత వరకు సాధనాలు. వాటివల్ల విద్యార్థులకు కూడా కొంతలాభం కలిగినప్పటికీ, వాటిని ఏర్పాటుచేయడంలో ప్రభుత్వంయొక్క ఉద్దేశం రాష్ట్రసేవగాని వ్యక్తుల లాభం కాదు. విచక్షణలేకుండా విద్యార్థులు అందరూ ఉన్నత చదువులకు పోకుండా జాతీ ప్రభుత్వంవారు అనేక ఆటంకాలను ఏర్పాటు చేస్తున్నారు. విద్యార్థుల ఆరోగ్యమూ, జాతి, సాంఘిక, రాజకీయాభిప్రాయాలూ నాజీపక్షానికి అనుకూలంగా వుండాలి; విద్యలోను పరిశ్రమలలోను, రాజకీయ, సాంఘికవిషయాలలోను ముందు ముందు జాతీయనాయకులు కాదగినవారుగా వుండాలి. యూనివర్సిటీలలో చేరగోరే విద్యార్థులమొత్తం సంఖ్యను ప్రతియేడూ ఒకపరిమితిని ఏర్పాటు చేస్తున్నారు (౧౯౩౮ లో ౨౦,౦౦౦ మంది, ౧౯౩౫ లో ౧౫,౦౦౦ మంది, యీ విధంగా). విద్యార్థుల సంఖ్యలో విద్యార్థినులు పదింటికొక్కరు చొప్పున మాత్రమే వుండాలి. నాజీపార్టీవారి పరీక్షలకాగ కలిగినవారిలో తెలివితేటలు లేనివారిని ఏరివేసి తెలివితేటలున్న వారికే ఉన్నత విద్యకు ప్రవేశ మిస్తున్నారు. రష్యను సోవియటు ఆదర్శాలంటే జర్మనులకు తలనొప్పేగాని క్రియలోమాత్రం ఈ రెండు దేశాలలో నిరంకుశాధికార ప్రభుత్వాలు ఇంచుమించు ఒక్కతీరుగానే నడుస్తున్నాయి. పనివాళ్ల కోసమే సోవియటు ప్రభుత్వం రష్యాలో ఏర్పడింది. కాని ప్రభుత్వానికి నిరంకుశాధికారం వుంటేనేగాని ఆ ఆదర్శాన్ని ఆచరణలో పెట్టడం సాధ్యం కాలేదు. అక్కడకూడా వ్యక్తుల ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా సంఘక్షేమం కోసం ప్రజలను వివిధ వృత్తులలో నిర్బంధంగా ప్రవేశపెట్టి పనిచేయించవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. నేడు రష్యాలో నిరుద్యోగ సమస్య లేదు. ప్రతివ్యక్తికి ఏదో పనిపాటులు దొరుకుతున్నాయి. ఎవరైనా తను కేటాయించబడ్డ పనిని నిరాకరించి, పని దొరకలేదని భిక్షమెత్తుకుని కూచుంటే వారికి సంఘబహిష్కారం తప్పదు. వారు ఖైదీలకన్న తక్కువ స్థితికి వస్తారు. మాస్కోనగరంవద్ద వున్న 'బాల్షివో' అనే ఖైదీల సెటిల్మెంటులో ఖైదీలకుండే స్వాతంత్ర్యం మాస్తే ఆశ్చర్యం వేస్తుందని చూసినవారు వ్రాశారు. వాళ్లను ఖైదీలని పిలవడానికి కొంతమాత్రం వీలుండదట. వాళ్లు చివర రోజులలో వారానికొకసారి తమ యిళ్లకు వెళ్లి రావచ్చును; ఇష్టముంటే మాస్కో యూనివర్సిటీలో విద్యార్థులుగా చేరి చదువుకోవచ్చును. వాళ్లు ఖైలుకుతిరిగి ఎందుకు వస్తున్నారు? అక్కడినించే ఎందుకు పారిపోవడం లేదు? జవాబు సులభంగా తెలుస్తూనే వుంది. ప్రభుత్వ మొక్కటే దేశంలో ప్రజలకు పనిచెప్పే సంస్థ. ప్రభుత్వమే యజమాని. ప్రతిరష్యనుకూ తాను రష్యను పౌరుడనని చూపడానికి ఒకగుర్తుకార్డు వుండాలి. అదిలేకపోతే అతడి కాదేశంలో ఏహక్కులూ వుండవు. రాజకీయంగా అతడు హంతకుడితో సమానుడు అవుతాడు. ఖైదులోవున్నా బైటవున్నా అతడికి జీవనోపాధిని కల్పించగల సంస్థ ప్రభుత్వ మొక్కటే. ఇక అతడు పారిపోయే దెక్కడకు?

అమెరికా దేశంలో, సెకండరీస్కూళ్ల చదువులు ముగిసేవరకూ విద్య ఉచితం; చాలా చోట్ల అది నిర్బంధంకూడాను. అందువల్ల విద్యార్థుల జనసమ్మర్దం సెకండరీ స్కూళ్లలోనే అధికంగా వుంది. వృత్తినిరూపణ ఉద్యమం చాలామట్టుకు సెకండరీ స్కూళ్లలోనే అభివృద్ధిఅవుతోంది. ఇటలీ, జర్మనీ, ఫ్రాంసు దేశాలలో అట్లా కాదు. అక్కడ సుమారు ౧౫ ఏళ్లవయస్సులో ఎలిమెంటరీ స్కూలు చదువులను ముగించుకొని ఏదో పనులలో ప్రవేశింపగోరే విద్యార్థులకు, వృత్తి స్కూళ్లలో చేరి విద్యాభ్యాసం చేయగోరేవారికీ, లేదా ఏదో వృత్తులలో ప్రవేశించి రోజుకు కొన్నిగంటలు చొప్పున వాటికి సంబంధించిన వృత్తివిద్యలను అభ్యసించగోరేవారికి, వృత్తినిరూపణ ఉద్యమం చాలా సహాయం చేస్తోంది. జర్మనీలో నాజీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంఘిక జాతీయ పరీక్షలకు ఆగగలిగిన విద్యార్థులకు ఇతర దేశాలలోకన్న ఎక్కువ సమర్థతతో వృత్తినిరూపణసహాయం లభిస్తోంది. కాని ధనంతోటి, పుట్టుకతోటి నిమిత్తం లేకుండా కేవలం తెలివితేటలనుబట్టి యువకు లందరకూ కూడా సమానమైన అవకాశాలు, ఇతరదేశాలలోకంటె స్విట్జర్లాండులో అధికంగా వున్నాయి. జాతి, జన్మ, ఐశ్వర్య వివక్షతలతో నిమిత్తంలేకుండా వృత్తిసమర్థతను సంపాదించిన యువకు లందరకూ ఆ దేశంలో సమాన అవకాశాలు కలవు. సోవియటు రష్యాలో అట్లా కాదు. మనిషి పుట్టడం, జీవించడంకూడా ఏదో ఒక వృత్తిని అభ్యసించడం కోసం, అందులో పనిచెయ్యడం కోసం అని వారి అభిప్రాయం. అది పనివాళ్ల రాష్ట్రం, పనివాళ్ల దేశం, పనివాళ్ల ప్రభుత్వం, పనివాళ్ల అధికారం. అక్కడి సంఘంలో పనివాళ్లకే గొప్ప, పనివాళ్లకే గౌరవం, పనివాళ్లకే మర్యాద, ఘరానాపదవి. వృత్తివిద్య, యూనివర్సిటీ చదువులూ, ఉన్నత సాంకేతిక విద్య, వృత్తినిరూపణ ఉద్యమమూ—అన్నీ పనివాళ్లలాభంకోసమే; వాళ్ల అభివృద్ధి కోసమే. కాని వ్యక్తిస్వాతంత్ర్యానికి, యథేచ్ఛకు, విరగబాటుకు ఆదేశంలో అవకాశాలు చాలా తక్కువ.

యూరపు ఖండంలో ప్రతిదేశంలోను యూనివర్సిటీలలో హెచ్చిపోతూవున్న విద్యార్థుల జనసమ్మర్దాన్ని గురించి తీవ్రంగా ఆలోచిస్తున్నారు. ఈసమస్య ఈవిషయమై అంతర్జా

లీమ విద్యార్థిసంఘంవారు రెండు రిపోర్టులను ప్రకటించారు. జర్మనీలో చేస్తూవున్నట్లుగా యూనివర్సిటీలలో చేరగోరే విద్యార్థులసంఖ్యను నిర్బంధంగా తగ్గించడంతోపాటు వృత్తి నిరూపణ ఉద్యమాలు అభివృద్ధిచేయడం కూడా అవసరమని వారు హెచ్చరించారు. ఇప్పటి ఉన్నత విద్యలను అభ్యసించినవారంరికీ ఉదరపోషణ సరిగా జరగటం లేదు. కొంతమంది విద్యార్థులు యూనివర్సిటీలలో ఉన్నత విద్యలకు పూనడం నిష్ప్రయోజనం. సంఘ పరిస్థితులు అతివేగంగా మారిపోతున్నాయి. కాని సెకండరీ స్కూలు చదువులు సంఘంతోపాటు మారటం లేదు. అవి వెనకబడి పోవడమే ఇంతమంది విద్యార్థులు చదువుల కోసం యూనివర్సిటీలలో మూగడానికి కారణం. ఇది ఆ రిపోర్టుల సారాంశం.

"ప్రజల సేవకుపాధికి దారిచూపగల శక్తి ఉన్నతవిద్యకు కలిగేటంతవరకూ, ఉన్నతవిద్యను అభ్యసింపగోరే విద్యార్థుల సంఖ్యను నిర్బంధంగా తగ్గించడం అవసరమే; కాని తగ్గించడం వృత్తులవరించిన ఒకనిర్ణీత పద్ధతినను సరించి జరగాలిగాని అధికారుల చిత్తవృత్తినిబట్టి కాదు.

"చాలాదేశాలలో, సంఘం సాంకేతికంగా అభివృద్ధి చెందుతూ వున్నంత వేగంగా స్కూలు చదువులు మార్పు చెందటం లేదు. ఉన్నత విద్యా సంస్థలలో విద్యార్థి జనసమ్మర్దం అధికం కావడానికి ఇదేకారణం. సెకండరీ స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలు పాతపడి పోయిన అభిప్రాయాలను పట్టుకుని వేళ్లాడుతున్నాయి. అందువల్ల నిరుద్యోగ సమస్య అధిక మవుతోంది.

నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలంటే యూనివర్సిటీలలో విద్యార్థుల జన సమ్మర్దాన్ని తగ్గించాలంటే ప్రతిదేశంలోను విద్యకు నిర్దిష్టమైన ఒక కార్యక్రమం ఏర్పాటు చెయ్యాలి. విద్యార్థుల సాంకేతిక అభివృద్ధికి తగిన అవకాశా లేర్పడాలి"

వృత్తినిరూపణ ఉద్యమం కడచినఐరోపా యుద్ధంతర్వాత యూరోపుఖండమంతటా వ్యాపించింది. అందుకు ముఖ్యంగా తోడ్పడ్డవారు మానసికశాస్త్రవేత్తలు. తమ శాస్త్రంవల్ల లోకానికి చాలా ఉపకారం జరగడానికి అవకాశం వుందనీ, మానవ స్వభావం విషయమై చేయబడ్డ పరిశోధనలు ప్రజల ఆర్థికసమస్యలను పరిష్కరించడానికీ, వృత్తినిరూపణ ఉద్యమాలను ప్రోత్సహించడానికీ ఉపయోగపడుతాయనీ వారు గ్రహించారు. ౧౯౦౩ లోనే కేటల్ అనే మానసిక శాస్త్రవేత్త ఈవిధంగా వ్రాశాడు:

"మానవస్వభావాన్ని 'సైన్స్'గామాత్రమే కాకుండా కళగాకూడా పరిశోధించడం మా కర్తవ్యం ... ఇనుమును తీసుకొని ఉక్కుగా మార్చి, ఆఉక్కును పదునుపెట్టి కత్తిని తయారుచేసినట్లే మానసిక ప్రపంచకంలో ప్రతిపనికీ తగినమనిషిని ఏరి, అతనికి తగిన విద్యను నేర్పి, తర్ఫీదు చెయ్యాలి."

"యువకునికి అనుకూలమైన వృత్తిని నిరూపించడం, ప్రపంచమనేసముద్రంలో జాగ్రత్తగా తన జీవితనౌకను నడుపుకోడానికి సముద్ర పటాన్ని అతనిచేతిలో పెట్టడంవంటిది. నీటి మీద అతడుపోగలమార్గం అతనికి బలంమీదా, సమర్థతమీదా, ధైర్యంమీదా, ఇతరసాధన సంపత్తిమీదా ఆధారపడి వుంటుంది. ఎక్కువ అనుభవమూ, విజ్ఞానమూగలనావికుడు మిక్కిలి దూరాన ఉన్న రేవును చేరుకోగలడు; అపాయాలులేనిదారులలో తననౌకను నడుపుకోగలడు.[2]"

అవిధంగానే, నేటికాలపు యువకునికి ఆధునిక మానసికశాస్త్రం చాలా సహాయం చేస్తోంది.

౧౯౧౬ లో అమెరికాలో హార్వర్డు విశ్వవిద్యాలయంలో మన్స్టెర్బర్గ అనేమానసిక శాస్త్రవేత్త, 'మానవ స్వభావాన్ని ఆయావృత్తులకు అలవాటుచేయడం ఎట్లాగ?' అన్న విషయాన్నిగురించి పరిశోధనలు చేశాడు. అప్పటి టెలిఫోను సంఘంవారి కోరికమీద, ఆవృత్తిలో నాకరీలకొరకు దరఖాస్తులుపెట్టిన అభ్యర్థులలో అర్హులను ఏరడంకోసం మనస్తత్వానికిచెందిన పరీక్షా విషయాలను కొన్నిటిని నిర్ణయించాడు. పట్నాలలో రోడ్లమీద సామాన్యంగా జరిగే ప్రమాదాలకు మానసిక కారణాలను కని పెట్టాడు. మోటారు యంత్రాలను నడిపే వారికి వుండవలసిన ప్రత్యేకసామర్థ్యాలను గురించి పరిశోధనలు చేశాడు.

అతని పరిశోధనలు, అతని తర్వాత వారికి దారి చూపాయి. ౧౯౧౨ లో ఇటలీదేశంలో గెమిలీ అనేమానసికశాస్త్రవేత్త వాయువిమాన చోదకుల కుండవలసిన మానసికలక్షణాలను నిర్ధారణచేశాడు. ఆపరిశోధనలు వాయువిమానచోదకులను నియమించడంలో చాలా ఉపయోగకరంగా వుండేవి. ౧౯౧౫ లో జనీవాలోవున్న మానసిక పరిశోధనశాల, గడియారాల పరిశ్రమలోను, టెలిఫోనులలోను పనిచేసేవారికి వుండవలసిన మనోవృత్తులను గురించి పరిశోధనలు చేసింది. ఫ్రాంసు, బెల్జియం మొదలైన దేశాలలోకూడా వృత్తుల నిరూపణకు మానసికశాస్త్రం ఎంతవరకు తోడ్పడగలదో నిర్ణయించడం కోసం విస్తారంగా ప్రయత్నాలు జరిగాయి

౧౯౧౪ నాటి మహాయుద్ధంతో ఐరోపాఖండంలో మానసికశాస్త్రం చాలా అభివృద్ధి చెందింది. ముఖ్యంగా, యుద్ధంలో ఏ మనుష్యులు ఏ విధమైన పనిపాటులకు మిక్కిలి అర్హులో మానసికశాస్త్రసహాయంవల్ల నిర్ణయించడంకోసం పరిశోధనలు జరిగాయి. సైన్యానికి, నావికాదళాలకు, విమానదళాలకూ ఎటువంటివారు అర్హులో నిర్ణయించడం అవసరమైంది. "ఇంగ్లాండులో, జర్మనీలో, ఫ్రాంసులో, ఇటలీలో, అమెరికా సంయుక్తరాష్ట్రాలలో వాయువిమాన

2. F. M. Earle: Methods of choosing a career, 1931, P, 293.

చోదకులను, గూఢచారులను, గూఢచారము లైన పలు మర్మమైన పనులలో పనిచేయవలసిన వారిని మానసికశాస్త్రపద్ధతుల ప్రకారం పరీక్షించి నియమించడం ప్రారంభించారు. ఆచరణలో ఆ ప్రయత్నాలు జయప్రదం కావడం వల్ల యుద్ధం తర్వాతకూడా పరిశ్రమలలో పనివాళ్లను నియమించడంకోసమూ, ఇతరత్రా యువకులకు వృత్తులను నిరూపించడంకోసమూ ఆపద్ధతులను విరివిగా వాడడం ప్రారంభించారు".3

పైగా యుద్ధంతర్వాత ప్రతి దేశంలోను వేలకు వేలు వికలాంగులైన నిరుద్యోగులు తయారైనారు. వాళ్లందరికీ ఏవో వృత్తులు కల్పించవలసి వచ్చింది. అందువల్ల మానసిక శాస్త్ర పరిశోధనలకు మరీ ప్రోత్సాహం కలిగింది. ప్రతిదేశంలోను మనుష్యబలాన్ని సాధ్యమైనంతమట్టుకు సార్థకమైన, అర్థోత్పాదకమైన పనిపాటులలో వినియోగించి, ప్రజల ఆర్థిక పరిస్థితులను అభివృద్ధి చేయవలసిన అవసరం ఏర్పడింది. అంతర్జాతీయ వర్తకవ్యాపార సరళిలో జరుగుతూ వున్న పోటీలలో, తన మనుష్యబలాన్నీ, ప్రకృతి సంపదనూ ఎక్కువ సార్థకంగా అర్థోత్పాదకమైన పనిపాటులలో వినియోగించుకొనే దేశానికే గెలుపు అని ప్రతిదేశమూ గ్రహించింది. అందువల్ల ఇంచుమించు అన్ని దేశాలూ తమ ప్రజలను వృత్తి నిరూపణ కార్యక్రమానికి దింపుతున్నాయి.4

వృత్తి నిరూపణ ఉద్యమంలో మానసిక శాస్త్రంవాడుక విరివి అవుతోంది. ఆశాస్త్ర పరిశోధనశాలలు వృత్తినిర్ణయ పద్ధతులను పరిపూర్ణత పొందించడంకోసం పాటుపడుతున్నాయి. ఒక ఉదాహరణ: జర్మను రైల్వే శాఖలో సాంకేతికనిమిత్తం దరఖాస్తుచేసిన వారిని పరీక్షించి వారిలో అర్హులను నిశ్చయించడం కోసం ప్రత్యేకంగా 3 మానసిక పరిశోధన శాలలు, అందుకు సంబంధించి ౨౫ ఆఫీసులు కలవు. వాటిలో ౮౫ మంది మానసిక శాస్త్రవేత్తలు పనిచేస్తున్నారు (౧౯౩౬). వారు ఏటేటా సుమారు ౧౫,౦౦౦ మంది అభ్యర్థులను పరీక్ష చేస్తున్నారు.

జర్మను పోస్టాఫీసులశాఖకు ఒక్క బెర్లిను నగరంలో మాత్రమే ఒక మానసిక పరిశోధన శాల కలదు. ఇదిగాక ౮౦ చోట్ల మానసిక పరీక్షలు జరుగుతున్నాయి. ఈవిధంగా వివిధ శాఖలలో ఉద్యోగులను పనివాళ్లను నియమించడంకోసం ఇటలీ, బెల్జియం, పోలండు, రష్యా, అమెరికా సంయుక్త రాష్ట్రాలు మొదలైన దేశాలన్నిటిలోను మనస్తత్వ పరీక్షలు జరుగుతున్నాయి.

వృత్తి నిర్ణయానికీ, నిరూపణకూ స్వల్ప భేదం వుంది. ఒకవృత్తికి ఎవరు అర్హులు అన్నవిషయం నిర్ణయించేది వృత్తినిర్ణయ సంస్థ. అది సమర్థతగల పనివాళ్లను నియమించుకొనేటందుకు ప్రొప్రైటర్లు మేనేజర్లు మొదలైన యజమానుల ఉపయోగం కోసం ఉద్దేశింపబడ్డది. వృత్తినిరూపణ సంస్థ ఉద్దేశం అది కాదు. 'ఒక విధమైన తెలివి తేటలుగల యువకుడు ఏయే వృత్తులకు అర్హుడు?' అన్నది వృత్తి నిరూపణ ఉద్యమం నిర్ణయించవలసిన విషయం. ఆ వుద్యమం వ్యక్తుల అభివృద్ధికోసం, ఉపయోగంకోసం ఉద్దేశింపబడ్డది. ఆ విధంగా ప్రజలను వారివారికి అనుకూలమైన వృత్తులలో ప్రవేశపెట్టడం సంఘానికంతకూ లాభమే.

ఉదాహరణకోసం వృత్తినిరూపణ ఉద్యమం అమెరికాసంయుక్తరాష్ట్రాలలో పనిచేస్తూవున్న విధం వివరిస్తాను.

ఐరోపాఖండంలో వృత్తి నిరూపణ ఉద్యమం 'ఎంప్లాయ్మెంటు సంస్థల'లోనుంచీ మానసికశాస్త్ర పరిశోధన శాలలలోనుంచీ బైలుదేరి అభివృద్ధి చెందింది. దానికి స్కూలు అధికారులు, వృత్తుల యజమానులు విరివిగా సహాయం చేస్తున్నారు. కాని అమెరికా సంయుక్తరాష్ట్రాలలో ఈవుద్యమాన్ని చాలావరకు స్కూళ్లే నడుపుతున్నాయి; అందులో ముఖ్యంగా సెకండరీ స్కూళ్లలో ఎక్కువ పని జరుగుతోంది. కొన్నిచోట్ల సెకండరీ స్కూళ్లు ఎంప్లాయ్మెంటు సంస్థలనుకూడా నడుపుతున్నాయి. వేర్వేరువృత్తులు, పరిశ్రమలు, ప్రభుత్వంవారిచే నడపబడుతూవున్న ఎంప్లాయ్మెంటు సంస్థలు వాటికి చాలా తోడ్పడుతున్నాయి. విద్యార్థులు తమకు అనుకూలమైన వృత్తులను ఎన్నుకొని, వాటిలో తర్ఫీదును పొంది, పనులలో ప్రవేశించి, అభివృద్ధి చెందేటట్లు వారికి సహాయం చేయవలసిన పూచీ తమదే అని అమెరికను సెకండరీ స్కూళ్ల ఉద్దేశం.

ఈవుద్యమం యొక్క కార్యక్రమం:

(౧) ఒకొక్క విద్యార్థియొక్క జీవితం ఇంట్లో, స్కూలులో, విరామకాలంలో ఆటపాటలలో ఏవిధంగా వుంటుందో సవిస్తరమైన రికార్డును జాగ్రత్తతో తయారు చెయ్యడం.

(౨) అతని తెలివితేటలను, సమర్థతలను, వృత్తిఅభిరుచులను పరీక్షించి, పరీక్షాఫలితాలను సమన్వయం చెయ్యడం.

(౩) అతనితో స్వయంగా మాట్లాడి, ఆవిధంగా అతన్నిగురించి అనేకసంగతులు తెలుసుకోవడం.

(౪) వృత్తులకు సంబంధించిన పనిపాటులలో విద్యార్థులకు ప్రత్యక్షానుభవం కలుగజేసి ఆవిధంగా వారిసమర్థతలను కనిపెట్టడం.

(౫) వృత్తులలో చేర్పించడంలో విద్యార్థులకు తోడ్పడడం.

(౬) విద్యార్థులు ఆయావృత్తులకు సంబంధించిన సాంకేతికలనుగురించి తెలుసుకోవలసిన

3. M. S. Viteles; "Psychology in Business in England, France, and Germany," 1928, P. 207–220.

4. Problems and methods of Vocational guidance, Geneva. 1922, p. 16–19.

విషయాలను పుస్తకాలు, పాఠాలు, మొదలైన సాధనాలద్వారా వారికి తెలియ చెయ్యడం.

(౭) ఇతరతర వృత్తులలో ప్రవేశించిన పాతవిద్యార్థుల అభివృద్ధిని గురించి అప్పు డప్పుడు తెలుసుకుంటూ వుండడం.

ఈ కార్యక్రమాన్ని ఏ లోపాలులేకుండా అమలులో పెడుతూవున్న సంస్థలు బహుస్వల్పంగానే వుండవచ్చును. ఒక్కొక్క స్కూలులో ప్రయత్నాలు ఒక్కొక్క విధంగా వుంటాయి. కొన్ని మిక్కిలి సంతృప్తికరమైనవి; కొన్ని కావు.

స్కూలురికార్డు:—దీనిలో యీ క్రిందివిషయాలు నమోదుచేసివుంటాయి: (౧) విద్యార్థి యొక్క ఇష్టాయిష్టాలు, అభిరుచులు, మానసికాభివృద్ధి ఏవిధంగా వున్నది; (౨) విద్యార్థి స్కూల్లో మొదట ప్రవేశించి నప్పుడు ఏవిధంగా ఉన్నదీ, తర్వాత ఏవిధంగా అభివృద్ధి చెందినదీ; (౩) ప్రతిటరము చివరా విద్యార్థిప్రోగతి, వ్యక్తిత్వము, పనిచేసే అలవాట్లు, ఏవిధంగా అభివృద్ధి చెందాయో తెలుపుతూ ఉపాధ్యాయుల రిపోర్టు; (౪) విద్యార్థికి ఏ విషయంలోనైనా ప్రత్యేకంగా సమర్థత, అభిరుచి వున్నయెడల వాటిని గురించి రిపోర్టు; (౫) విద్యార్థిలో కనబడే మార్పులను ఎప్పటికప్పుడు రికార్డుచెయ్యడం; (౬) విద్యార్థినిగురించి డాక్టరురిపోర్టు.

ఇంత వివరంగా విద్యార్థులను గురించి రిపోర్టు తయారుచేయడం అంటే ఉపాధ్యాయులకూ విద్యార్థులకూ కూడా చిరాకులు పరాకులు కలగడం సహజమేగాని విద్యార్థుల భావిఅభివృద్ధికీ వారు అనుకూలమైనవృత్తుల లో ప్రవేశించడానికీ ఇవి చాలా తోడ్పడతాయి. ఇందులో రెండు చిక్కులు లేకపోలేదు. ఒక్కొక్కవిద్యార్థిని గురించి ఒక్కొక్కవిషయం జాగ్రత్తగా తెలివి తేటలతో రికార్డుచేయడం కష్టమొకయెత్తు. రికార్డుచేయబడ్డవిషయాలను జాగ్రత్తగా సమన్వయంచేసి వాటికి సానుభూతితో అర్థం చెప్పడం మరోయెత్తు. ఎన్నివిషయాలను రికార్డు చేసినప్పటికీ, ఇంకా కొన్ని కావాలనే ఉంటాయి.

పరీక్షలు:—రికార్డులు తయారుచెయ్యడంతోపాటు పరీక్షలుకూడా అవసరం. పరీక్షలంటే మన దేశంలో ముఖ్యంగా ప్రత్యేకం ఏడాదికొకసారి ప్రశ్నపత్రాలను ఇచ్చి చేసేవికావు. మనస్తత్వపరీక్షల ద్వారా విద్యార్థులలో నిగూఢంగా వున్నశక్తి సామర్థ్యాలను బైటపెట్టడం: కనిపెట్టడం. ఇది మానసికశాస్త్రం అనే భూతఅద్దంతో పరీక్షిస్తేనేగాని సాధ్యంకాదు. "విద్య, మానసికశాస్త్రం,—ఈ రెండూ విద్యార్థుల శక్తిసామర్థ్యాలను కొలవడానికి మంచిసాధనాలు. విద్యార్థులసంగతి సందర్భాలను పూర్తిగా గ్రహించడానికి ఈ రెండూ చాలా సహాయం చేస్తున్నాయి. వీటిసహాయం లేకపోతే వృత్తినిరూపణనుగురించి ఇచ్చే సలహాలు కేవలం పొల్లుఅంచనాలుగా పరిణమిస్తాయి. పైగా విద్యార్థులు సాముద్రికం, జ్యోతిషం మొదలైన వంచనలో పడకుండా ఇవి కాపాడుతున్నాయి. విద్యార్థులు సరియైన పద్ధతులలో తమ్ము తాము నడుపుకోడానికి చాలా సహాయం చేస్తున్నాయి"[5]

విద్యార్థులతో సంప్రతించి సలహాఇవ్వడం:- స్కూలుఅధికారులు, ఉపాధ్యాయులు అప్పుడప్పుడు విద్యార్థికి సంబంధించిన సమస్యలన్నిటిని గురించి అతనితోటే, తలిదండ్రులతోటే చర్చించి సలహాఇస్తూ వుంటారు.

"మా ఉపాధ్యాయులు అందరూ వృత్తులనుగురించి సలహాలిచ్చేవారే" అని అమెరికను స్కూళ్లలో అనుకుంటున్నారట. కాని ఆచరణలో స్కూలుమాస్టరు వృత్తిసలహాదారుగా ఉండజాలడు. అందుకు కావలసిన తీరికగాని అవకాశాలుగాని అతనికి వుండవు. వృత్తినిరూపణకు కావలసిన విషయాలన్నిటినీ అతడు తెలుసుకోలేడు. ఉపాధ్యాయుడి పనివేరు; వృత్తినిరూపకుని పని వేరు. అందుచేతనే అనేక అమెరికను స్కూళ్లలో ఇప్పుడిప్పుడు ప్రత్యేకంగా వృత్తినిరూపకుణ్ణి నియమిస్తున్నారు.

ఈ వృత్తినిరూపకుడు తన సలహా కావలసివున్న విద్యార్థులను స్వయంగా కలుసుకొని ఈ క్రింది సంగతి సందర్భాలను వారికి తెలియజేసి తనసలహా ఇస్తాడు:—

(౧) పగటి స్కూళ్లలోను, సాయంకాలపు స్కూళ్లలోను వృత్తిస్కూళ్లలోను చదువుకోడానికి గల అవకాశాలను గురించి:

(౨) విద్యార్థులు ప్రవేశింపగోరే వృత్తులను గురించి:

(౩) ఖాయంగాను, లేక, తాత్కాలికంగాను, లేక రోజుకు కొన్ని గంటలు చొప్పున నౌకరీలు కావలసినవారికి వాటిని సంపాదించుకొనే పద్ధతులను గురించి:

(౪) ఆయావృత్తులలో అభివృద్ధిచెందడం, ప్రోత్సాహం సంపాదించుకోవడం, ఇతర నౌకరీలకు మార్చుకోవడం వగైరా విషయాలను గురించి:

(౫) విద్యార్థులు తీరుబడి సమయాలలో చేయదగిన పనిపాటులను గురించి:

ఇటువంటి సంగతులను విద్యార్థులకు, తలిదండ్రులకు, స్కూలు ఉపాధ్యాయులకు, వృత్తులవ్యాపారాలయజమానులకు, గ్రంథాలు, రిపోర్టులు, నోటీసులు, ఉపన్యాసాలు, రేడియోలు, సినిమాలు మొదలైన సాధనాల ద్వారా తెలియచేస్తాడు.

ప్రత్యక్షానుభవం (Practical experience):—

ఏపనినయినా స్వయంగా చేస్తేనేగాని అలవాటుకాదు. కాబట్టి విద్యార్థులకు పనిపాటులలో ప్రత్యక్షానుభవమూ, తర్ఫీదూ

5. Vocational guidance—Keller & Viteles. P. 44.

అవసరం. ముందు ముందు వారు కేవలం పుస్తకచదువులలో మాత్రమే మునిగి తేలే వారు కాగూడదు. చేతుల్లతో కష్టపడి పనిచేయగల అభ్యాసంకూడా వారికి కలగాలి. ఐరోపాఖండంలో ఎలిమెంటరీస్కూళ్లు సహితం ఈ విషయాన్ని బాగా గ్రహించాయి. ఇంకా, అమెరికను స్కూళ్లే కొంచెం వెనకపడి వున్నట్లు తెలుస్తుంది. కాని ఇప్పటిప్పు డవికూడా ఉత్సాహంతో ఈ కార్యక్రమాన్ని ఆచరణలో పెడుతున్నాయి. వాటిఉద్దేశం విద్యార్థులకు చిన్నప్పటినుంచీ ఏదో వృత్తిని నేర్పడం కాదు; ఇక ముందు వారు పొందబోయే వృత్తి తర్ఫీదుకు సెకండరీస్కూలులోనే ప్రవేశం కలిగించే వృత్తిఅర్హతకు గట్టి పునాదులు వేయడం.

"(స్కూలు విద్య ముగిసినతర్వాత మనం ఏంచేయాలి?, ఏ వృత్తిని అభ్యసించాలి' అన్న) వృత్తి భావం విద్యార్థులకు ఎలిమెంటరీస్కూళ్లలోను, సెకండరీస్కూళ్లలోను ఇప్పటికన్న విరివిగా కలగచెయ్యకపోవడం ఆశ్చర్యకరమైనవిషయమే! అట్లా కలిగించడంవల్ల గొప్ప ఉపయోగం కలుగుతుంది. స్కూలులో మాష్టర్ల సంఖ్య మరీ ఎక్కువయి పిల్లలు చాలా బాధ పడుతోంది అని అనుమానంగా వుంది; అందులోనూ, తమ బ్రతుకంతా క్లాసుగదులలో గడుపుతూ ప్రపంచానుభవంఅంటే ఏమిటో తెలియని, తెలుసుకోడానికి భయపడే ఆడ మాష్టర్లతోటి."

వివిధవృత్తులలో ప్రవేశింప గోరువారు ఆవృత్తులనుగురించి తెలుసుకోవలసిన సంగతి సందర్భాలను విద్యార్థులకు తెలియ చేయడంలో ఐరోపాకన్న అమెరికాలే పైచేయిఅని విద్యావేత్తలు అంగీకరించారు. ఈ విధమైనసంగతి సందర్భాలను సేకరించడం కోసం ఉపాధ్యాయులూ విద్యార్థులూకూడా కలిసి కృషిచేస్తున్నారు. వృత్తినిరూపణ కార్యక్రమంలో ఇది చాలా ముఖ్యమైన విషయం.

"(ఆధినంగా వివిధ వృత్తులనుగురించి సంగతి సందర్భాలను తెలుసుకోవడంలోని) ముఖ్యోద్దేశం ఆవృత్తులమీద, వాటికి సంబంధించిన సమస్యలమీద విద్యార్థులకు ఆశ్రద్ధ కలిగించడం. అందుకోసం సాధారణమైన్స్కూ స్తరుగా యావిషయాలనుకూడా వివిధ కండా ప్రతియేడూ స్కూళ్లలో బోధించాలి. ఏదో ఒకయేడు బోధించి వదిలివేస్తే చాలదు."

అమెరికాలో జాతీయ వృత్తినిరూపణ సంఘంయొక్క పరిశోధనశాఖ ఈవిషయమై చాలా కృషి చేస్తోంది. ఆ నానావృత్తులను గురించి విద్యార్థులు తెలుసుకోవలసిన విషయాలను సేకరించి సమన్వయం చేసింది. ఈవిధమైన కృషిచేస్తూవున్న పదకొండు ప్రత్యేక సంస్థలు ఒక పద్ధతిని సామాన్య నియమాలతో పనిచేస్తూ, ఒకదానిసలహాను మరొకటి పొందుతూ పరస్పరమూ సహాయం చేసుకుంటున్నాయి. క్రమంగా ఈ కృషి నానాటికీ ఒక్క యాజమాన్యంకింద, ఒక పద్ధతిని జరగడానికి అవకాశాలున్నాయి. అప్పుడు ప్రతిసంస్థా సేకరించిన స్థానిక విషయాలు జాతికంతకూ ఉపయోగపడడానికి వీలుంటుంది.

ఈ మధ్య అమెరికాలో ఈవుద్యమాన్ని గురించి అనేక గ్రంథాలు ప్రచురణ అవుతున్నాయి. "ఈ గ్రంథాలు వరదలుగా వచ్చి మార్కెట్టును ముంచెత్తుతున్నాయి" అని వకరు వ్రాశారు. ఈ గ్రంథాలజాబితా అచ్చులో ౩౦ పేజీలు అవుతుందట! ఏడాదికి ఇట్టిం అసమం ౫౦౦ పుస్తకాలకన్న అధికంగానే అచ్చు అవుతూవున్నట్లు అంచనా వేశారు (౧౯౩౬).

తగినవృత్తులలో ప్రవేశపెట్టడం :

ఈకార్యక్రమంలో వున్న భాగాలు:—

(౧) ఒక్కొక్క విద్యార్థిని గురించి తయారుచేసే రికార్డు. ఆరికార్డులోవుండే విషయాలు:— అతనిస్కూలు రికార్డు, ఇంటి పరిస్థితులు, కుటుంబ ఆర్థిక పరిస్థితులు, అతని ఇష్టాయిష్టాలు, వృత్తులలో అభిరుచులు, ఆశయాలు, ఆదర్శాలు, ఉద్దేశాలు వగైరా.

(౨) ప్రస్తుతం అందుబాటులో వున్న ఖాళీలు, వాటివృత్తాంతం, ఆవృత్తులలో ఇదివరకు పనిచేసినవారి అనుభవాలూ, వగైరా.

(3) ఆ నానావృత్తుల ధోరణి; వాటిలో చేరగోరే యువకుల కుండవలసిన లక్షణాలూ వగైరా.

'విద్యార్థుల రికార్డుల కేంద్ర సంస్థ'లో పాతవిద్యార్థు లందరిని గురించి సంపూర్ణమైన రికార్డు దొరుకుతుంది. దానిని భద్రంగా జాగ్రత్తపెట్టి కాపాడుతున్నారు. వృత్తి సలహాదారుల కారికార్డు చాలా అవసరం.

స్కూలు చదువులు ముగిసి వృత్తులలో ప్రవేశించిన విద్యార్థులు ఏయే వృత్తులలో ఏ విధంగా అభివృద్ధి చెందుతున్నారో అప్పు డప్పుడు తెలుసుకోవడం అవసరం. అది తెలిస్తేనేగాని వృత్తినిరూపణ ఉద్యమం ఏ విధంగా పనిచేస్తోందో తెలియదు. అందువల్ల ఈ వుద్యమం వ్యాపించివున్న అమెరికను స్కూళ్లలో తమ పాతవిద్యార్థుల ప్రస్తుత స్థితిగతులను ఏడాది, మూడోయేడు, ఐదోయేడుతర్వాత కనుక్కుంటున్నారు. అట్లా కనుక్కోవడంవల్ల,

(౧) దేశంలో వున్న చదువులు, వృత్తులు యువకులకు ఎంతవరకు ఉపయోగకరంగా వున్నాయో తెలుస్తుంది.

(౨) ఒక్కొక్కవిధమైన తెలివితేటలకు సమర్థతలకు దేశంలో ఎంత అవసరముందో, ఎంతవసతి వుందో తెలుస్తుంది.

---

6. A.D. Richard - Organisation and Supervision of guidance in Public Education, p. 159.



నెలనెలకు పెరిగిపోవుచున్న ఖర్చును తగ్గించుటెట్లు అనునదే మిమ్ము బాధించుచున్న ప్రశ్న.

సమాధానము బహు తేలికగా యొసంగవచ్చును.

ఎక్కువ ఖర్చైన ఫానులను మీరు వాడుచున్నారు. క్రొత్తరకము ఇండియా లేక **భారత్** ఫానులకంటె మీరు వాడు ఫానులు రెండింతలు ఎక్కువగా విద్యుచ్ఛక్తిని ఖర్చుపెట్టుచున్నవి. ప్రాత ఫానులను తీసివేసి, వాటిస్థానే ఇండియా లేక భారత్ ఫానులను అమర్చుడు.

ఇది అవివేకమైన సూచనగా ప్రప్రథమమున కన్పించవచ్చును. కాని ఆరీతిగా చేసిన మాసూచన తగిన సలహాయనియు, మితవ్యయముతో కూడినదనియు మీకే స్పష్టమగును. ఇందుమూలమున ఎల్లకాలము వచ్చుచుండు విద్యుచ్ఛక్తి బిల్లులమొత్తము తగ్గుటే కాకుండా, చాల శ్రేష్ఠమైన పంకాలను పొందినవారగుదురు. ఈ ఫానులు తిరుగునప్పుడు నిశ్శబ్దముగానుండును. పండ్లతరబడి బాగుగా పనిచేయును.

THE INDIA ELECTRIC WORKS, LIMITED, 12-A, Lingha Chetty Street, MADRAS.

(౩) యువకులకు పనిపాటులు దొరికే స్థలాలు, అవకాశాలు, యజమానులపేర్లూ తెలుస్తాయి.

(౪) పనిపాటులు దొరకకుండా ఎంత మంది యువకులు తిరుగుతున్నారో తెలుస్తుంది.

అమెరికా సంయుక్తరాష్ట్రాలలో ఈ వుద్యమం సెకండరీస్కూళ్ళలోను, వృత్తి స్కూళ్ళలోను చాలా అభివృద్ధి చెందు తోంది. సాధారణంగా విద్యార్థి జీవితంలో ౧౪-౫ ఏటనే, అతడే వృత్తిలో ప్రవేశించాలో నిర్ధారణచేయవలసి వుంటుంది. అల్లా నిర్ధారణ చేయడంలో సమర్థులైనవారిసలహా అతడికి అవసరం. తుదకు ఎన్నోయేట వృత్తిలో ప్రవేశించినా, ఈలోపుగానే, అనగా సెకండరీస్కూలులో చదివేటప్పుడే అతడు సాధ్యమైనంతవరకు ఏవృత్తిలో ప్రవేశింప బోయేదీ తనమనస్సులో నిశ్చయంచేసుకొని వుండాలి. తరువాత అనుభవాలనుబట్టి అతని అభిప్రాయం మారినప్పటికీ, సెకండరీ స్కూలు వయస్సుకే అతడికి 'వృత్తిధోరణి' ఏర్పడాలి.

అమెరికాసంయుక్తరాష్ట్రాలలో నేడు అమలులో వున్న వృత్తినిరూపణ ఉద్యమం యొక్క ముఖ్యలక్షణాలు ఈవిధంగావున్నాయి. స్థానికపరిస్థితులనుబట్టి వివిధరాష్ట్రాలలో కొన్ని వ్యత్యాసాలుండడం సహజం. ఉదా: (౧) న్యూఆర్లియన్సురాష్ట్రంలో నీగ్రోజాతివారికి అనుకూలమైన వృత్తులను గురించి ప్రత్యేక ప్రయత్నాలు జరుగు తున్నాయి.

(౨) మిన్నాపోలిసురాష్ట్రంలో, అక్కడి స్థానికవృత్తులనూ, వాటి సాంకేతికపద్ధతులనూ, సమస్యలనూ వివరిస్తూ ఒకమాసపత్రికను ప్రకటిస్తున్నారు.

(౩) న్యూయార్కురాష్ట్రంలో ౧౩ జిల్లాలు కలిసి ఒక వృత్తినిరూపణ ఉద్యోగిని పోషిస్తున్నాయి.

(౪) ఈ సందర్భంలో, న్యూయార్కు రాష్ట్రంలోవున్న ఫీల్డ్‌స్టను స్కూలు ప్రత్యేకంగా చెప్ప తగ్గది. గాంధీమహాత్ముని విద్యావిధానంప్రకారం విద్యార్థి వకప్రధాన వృత్తిని అభ్యసిస్తూ తద్వారా దేశచరిత్ర, భూగోళం మొదలైన ఇతర విషయాలను అభ్యసించ వలసివస్తే, ఈ స్కూలులో కూడా, విద్యార్థి తనకు అభిమానంవున్న ఒక విషయాన్ని ప్రధానంగా అభ్యసిస్తూ తద్వారా తాను నేర్చుకోవలసిన ఇతరవిషయాలన్నిటినీ అభ్యసించాలి. ఈవిషయమై ఆస్కూలు ప్రధానోపాధ్యాయుడు ఈవిధంగా వ్రాశాడు.

"నేటిప్రపంచకంలో వయస్సువచ్చిన వ్యక్తులకు జీవనాధారంగా వుంటూవున్న వివిధ వృత్తులలో దేనిలో తనకు అభిరుచిగలదో విద్యార్థి తెలుసుకోడానికి ఈ స్కూలు సహాయపడుతోంది. ఆవృత్తులు పరిశ్రమలు, చిత్రకళలు, వర్తకవ్యాపారాలు మొదలైనవాటికి సంబంధించినవి కావచ్చును; లేదా గణితము, దేశచరిత్ర, భూగోళం, ఫ్రెంచి, జర్మను భాషలు మొదలైన సామాన్యవిషయాలకు సంబంధించినవైనా కావచ్చును. ఏవిషయమైనాసరే, విద్యార్థితనకు ముఖ్యంగా అభిరుచివున్న విషయంలో చాలా కృషిచేసి, ఆ సంబంధంలోనే ఇతర విషయాలనుకూడా నేర్చుకోవడానికి అవకాశం ఇస్తున్నాము."

మనస్తత్వ పరీక్ష.

పరీక్షాసమయంలో విద్యార్థి ప్రవర్తన, దానిఅర్థము — టామ్ గార్ట్‌క్ అను మనస్తత్వ పరిశోధకుని సిద్ధాంతము ననుసరించి:

I ప్రారంభంలో :

1. శ్రద్ధతో వింటాడు: పరీక్ష చేసేవాని వంక నిబ్బరంగా చూస్తాడు అంటే అతని స్వభావం యీ కింది వాటిలో ఏదో వకటిగా ఉండాలి:

   ౧. నిజంగా వింటున్నాడు. ౨. ఒకడు చెప్పేది వినకుండా వాణ్ణి చూస్తూ వుండ గలడు.

2. గదిచుట్టూ చూస్తూవుంటాడు అంటే,
   ౧. ఏకకాలంలో అనేక విషయాలను గురించి ఆలోచించగలడు. ౨. మనసు నిలకడ లేదు. ౩. ఎదుటివాడు చెప్తూ వున్న విషయంలో అతనికి అభిరుచిలేదు.

3. ఎదురు ప్రశ్నలడుగుతాడు అంటే,
   ౧. సరిగ్గా వినలేడు; కొంచెం చెవుడు. మనసునిలకడ లేదు. ౨. అర్థం చేసుకో లేడు. ౩. ఆ విషయంలో అతనికి అభి రుచి లేదు. ౪. వెంటనే జవాబియ్య కుండా, ఆలోచించుకోవడంకోసం కాలం గడుపుతున్నాడు. (అడిగే ప్రశ్నలనుబట్టి యీ సంగతి స్పష్టమవుతుంది.)

4. ప్రశ్న లేవీ అడగడు అంటే,
   ౧. మొద్దు. ౨. అంతా బాగా తెలుసును. ౩. పని ముగించాలని తొందరగా వుంది.

5. ప్రశ్నలకు జవాబు లివ్వడం తొందర తొందరగా ప్రారంభిస్తాడు అంటే,
   ౧. చురుకైనవాడు. ౨. ఇచ్చిన ప్రశ్నలలో అభిరుచి వున్నది. ౩. వెంటనే గ్రహిస్తాడు. ౪. దూరపాలోచన లేదు.

6. నెమ్మదిగా ప్రారంభిస్తాడు అంటే,
   ౧. పరీక్షావిషయాలలో ఉత్సాహంలేదు. ౨. అభిరుచి లేదు. ౩. ఈరెండూ లేవు.

7. అనుమానంతో ప్రారంభిస్తాడు అంటే,
   ౧. పని అర్థం కాలేదు. ౨. జాగ్రత్త అయినవాడు. ౩. వెంటనే మనస్సు నిశ్చయం చేసుకోలేడు. ౪. సిగ్గూ భయమూ వున్నాయి. ౫. ఆ విషయంలో ప్రయత్నించడం ఇష్టంలేదు.

8. జవాబు లివ్వడం ముగిసినతర్వాత మౌనంగా వున్నాడు అంటే,
   ౧. మౌనం అతని స్వభావం. ౨. ప్రశ్న విషయం చాలా ముఖ్యమైన విషయమన్న ఆదుర్దా. ౩. జవాబులు సరిగా ఇవ్వ లేదని విచారం.

9. జవాబు లివ్వడం ముగిసిన తర్వాత ఖులాసాగా వున్నాడు అంటే,

౧. అన్య జా ధోరణిలో వున్నాడు. ౨. పని అంటే ఆట. ౩. అనవసరంగా ఆదుర్దాపడే స్వభావం కాదు.

10. జవాబు లివ్వడం ముగిసిన తర్వాత పట్టు దలగా వున్నాడు అంటే,

౧ చాలా ఆదుర్దా. ౨. దుఃఖం.

11. తనశక్తి సామర్థ్యాలను గురించి ముందు గానే తనకు తాను చెప్పుకొంటాడు అంటే,

౧. ఇదంతా బహుతేలిక అని. పరీక్ష తేలికగా వుంది. కష్టాలను గుర్తించక పోలేదు; లేదా జవాబు: గర్వం: ౨. ఉత్సాహం; నిజంగా అభిరుచి వుంది. లేదా, అవాలోచితమైన ఉత్సాహం. ౩. పరీక్షలో నెగ్గలేదు; తనశక్తి తా నెరుగడు; లేదా, ఆత్మవిశ్వాసం లేదు. చేయవలసిన పనిని సరిగా అర్థంచేసు కోడు. అభిరుచి లేకపోవడం కప్పి పుచ్చుతాడు.

12. అందరూ వినేటట్లుగా పరీక్షావిష యాన్ని విమర్శిస్తాడు అంటే,

౧. విషయంతో నిర్లక్ష్యంకావాలన్న అభి లాష. ౨. తప్పులు పట్టే స్వభావం. ౩. అహంభావం.

II పనిచేసేటప్పుడు:

13. పని ప్రారంభించడం సావధానంగా అంటే,

౧. పరీక్ష కష్టంగా వుంది. జాగరూకత గల స్వభావం. సావధానంగా ఆలోచిం చడం అతని స్వభావం.

తొందరగా ఆలోచన లేకుండా అంటే,

౧. వెంటనే గ్రహిస్తాడు. (౨) ఆలో చించలేడు. ౩. ఆ పని ముగించడానికి ఇష్టంలేదు.

ఎప్పుడూ ఒక్క ధోరణిలోనే పనిచేస్తాడు అంటే,

(౧) బుద్ధిమాంద్యము. (౨) అదే సరియైన పద్ధతి అన్న నమ్మకం. (౩) అవాలోచిత ప్రకృతి.

ప్రతిసారీ మరొకొత్త పద్ధతిని ప్రయత్నిస్తాడు అంటే,

(౧) అనేక మార్గాల ప్రయత్నించగల ఆలోచన లున్నాయి. ఎల్లాగో సాధిం చాలి అన్న పట్టుదల. 'దీనిని సాధిం చాలి. ఇది నావిధి' అన్న జ్ఞానం.

14. శ్రద్ధగా చేస్తాడంటే,

పనిచేసేటప్పుడెల్లా కార్యసాఫల్యమే అతని మనోదృష్టిలో వుంటుంది. గమ్య స్థానం చేరాలన్న ఆదుర్దా. చేతిలో పనిని త్వరగా ముగించాలన్న ఆదుర్దా. ఇంగారుగా తనచుట్టూ చూస్తూవుంటా డు. అభిరుచి లేదు. గందరగోళం పడు తున్నాడు. మనసు నిలకడ లేదు.

15. పనిచేసేటప్పుడు మనసు నిలకడ (పని చేసినంతసేపూ అతని దృష్టి బల్లమీంచి చలించదు) అంటే,

౧. పనిలో అభిరుచి. ౨. పరీక్షాధికారి దగ్గర వున్నాడన్న భయం. ౩. ఓర్పు; పట్టుదల.

16. పనిచేసేటప్పుడు మనసు నిలకడలేదు అంటే,

౧. కొత్తజాగాలో వున్న చిత్రాలు చూడామన్న కుతూహలం. ౨. పనిలో అభిరుచి లేదు. ౩. శ్రద్ధ లేదు. ౪. ఉత్సా హం లేదు.

17. పనిచేసేటప్పుడు ఉల్లాసం, అయిష్టత, ఆశ్చర్యం వగైరా భావాలు చూపుతాడు: అవి మొదటినుంచి చివరదాకా వుంటే,

౧. పరీక్షాధికారియెడల నమ్మకం వున్నది. ౨. పరస్పర సహాయం, ఉల్లాసం కల బుద్ధి. ౩. గౌరవం లేదు; లేదా శ్రద్ధ తక్కువ.

వాటిని అప్పుడప్పుడు చూపిస్తే,

౧. తన ప్రయత్నం సఫలమవుతూవున్న దన్న సంతోషం. ౨. లేదా, వైఫల్యం కారణాలు కొనవచ్చును.

పైకి కనపరచపోతే,

౧. భావోద్రేకాలు ఎన్నడూ అతి దరి గవు. ౨. అన్నీ తెలిసివుండడంవల్ల భావో ద్రేకాలు పుట్టలేదు. విద్యార్థికున్నతవల్ల అలవాటువల్ల, పనకు నిబ్బరంవల్ల.

18. (శరీర) అవయవాల కదలికలు తాను చేస్తూవున్న పనికి అనుకూలంగా వుంటే,

౧. తెలివైనవాడు. ౨. బాగా కసరత్తు చేసిన వాడు. ౩. కార్యసాఫల్యము అవు తుంది అన్న వుత్సాహంతో పనిచేస్తు న్నాడు.

అనుకూలంగా లేకపోతే,

౧. అవయవాల కదలికలు అతని స్వాధీ నంలో లేవు. ౨. ఆలోచనలు అతని వశ్యంలో లేవు.

19. పనిచేసేటప్పుడు అతనిప్రకృతి చురుకుగా వుంటే,

౧. చురుకుతనం. ౨. పనిభారంలోనుంచి బైటపడదామన్న కోరిక.

మాంద్యంగా వుంటే,

౧. మందస్వభావము. ౨. సోమరి. ౩. పనియెడల అశ్రద్ధ.

20. పనిచేసే చేతుల కదలిక — జాగ్రత్తగా, కొలిచినట్టుగా వుంటే,

౧. అనుభవంకలవాడు. ౨. అది అతని స్వభావం.

హడావిడి లేకుండా, నిశ్చలంగా వుంటే,

౧. స్వభావసిద్ధమైన సమర్థత. ౨. మిక్కి లి దృఢసంకల్పం.

అతివేగముగా, అడావిడిగా వుంటే,

౧. స్వభావసిద్ధమైన సమర్థత. ౨. తొందర ౩. ఆలస్యం లేకుండా కార్యసాఫల్యం చేసుకుందామన్న ఆదుర్దా.

కూ లి మ ని షి

"కరుణ కుమార"

౧

మాయదారి గాలివాన ఏమని కొట్టిందో-కుదిపిపెట్టి పారేసింది. పచ్చంగా బంగారం పండే పొలాలు, అపరంజికంటి కయ్యలు, రామరామ, ఈ మూడేళ్లుగా మళ్లా అట్లాంటి పంటా లేదు, అట్లాంటి పాడీ లేదు రైతుకు: శిస్తులు మజరాపోకుండా సర్కారుకు మేలు చేయడానికి, ఏటికి కావలసిన్ని నీళ్లు తగలడం, పొలంలో కర్ర నచ్చాయంటే నచ్చాయనకో వసంతిప్ప, మళ్లా అట్లాంటి ఫలితం ఎరగరు జనం. సముద్రంమీదనుండి వస్తుం దంటారు కూడా ఇంతహోలాహాలమే ఎత్తుకొనివచ్చిందో ఏమోగాని, నారాయణ! ఆగాలిప్పుర్న తగిలినంత మేరా పైర్లే గాదు, పంటలే గాదు, పొలాలేగాదు, చెట్లే గాదు, చేమలే గాదు; పురుగు నాకినట్టు మాడి చక్కాపోయినై - అనేను వినవుగాలో! అఘిడియులగాయకు పశువులకూ, మనుష్యులకూ కూడా పీడి పట్టుకొన్నట్టు పట్టుకొన్నది గదా! పొలంపాయ పోయి కయ్యలో అడుగుపెట్టాలంటే, వొలికళ్లో అడుగు పెట్టినట్టు, ఏడుపు వచ్చేది! ఏరెట్టు బట్టినా ప్రేతకళే! ఇక్కడ మేత లేక పసరాలను పడమటికి కంచెల్లోకి తోలి పెట్టినే, ఈ కనిగా డక్కడకూడా దాపురించాలనా? ఆ రాజ్యంలో కూడా ఏం దెబ్బ తగిలిందో, తాగను నీళ్లా, మేయను మేతా లేక, ఇసిరివాపూ, జెబ్బవాపూ, తగిలి ఎక్కడిపసరం అక్కడే తా అని చావడం మొదలెత్తుకొన్నది. ఇం కెట్లా జనం తీనించేది? కయ్యకి ఎంతలేని వత్తువలు చేసినా, ఎంతెంత కలుపులు తీసినా, ఏమో మహాపండే తోర్లా పడేటట్లు, మొదటమొదట్లో పచ్చంగా ఎక్కి రావడమూ, తీరా పొట్టపగిలి వన్ను తీసే అడుగునవు మెడవిరుపో, దుంపతెగులో, మసక పొట్లో తగిలి వొరి తాలూ గొంగూ మాత్రం శేలమీవ పడడమూను. ఎంతలేని మోతుబరి కమతా లయినేమట్టుకు, ఇట్లాంటి దెబ్బలు తగిలితే కాలెత్తకుండా ఎన్నాళ్లని నిలకొక్కుకొని ఉండగలవు?

అట్లాంటిది, మూడేళ్లకింద పండినపంట మళ్లా ఈఏడూ పండింది. ఈ ఏడుకూడా పంటలు పాశిగా లేలివట్టయినే, ఇక అగడ్డ విడిపించి ఏదేశమైనా లేచిపోవాలని ఉన్నారు ప్రజలు. కాని - అధికవంగుకి దయ చల్లగా ఈ ఏడూ వాశోల్లనూ, గద్దేళనూ, కత్తెరలనూ, కాడిమాన్లనూ, పేడ దుప్పలనూ పసుపూ కుంకుమా పెట్టి, కోడిపిల్లను కోసి దిగదుడిచి పారేసి, ఏ ఘడియని కయ్యలో కాలుపెట్టి ఏరువాక సాగించారో గాని, ఈ మూడేళ్లబోర్రీ ఒక్కసారిగా ఈ ఏడు తీసుకొన్నది. అదీ పంట అంటేను.

మృగశిరాప్రవేశం కావడంతోటే పదిమట మబ్బు లేవడం, తూర్పునుండి పైరుగాలి తోలడం, రెండు మూడు పదున్లు దిమ్మరించి కాలం చల్లబడడమూను. ఎప్పుడు కురిసిందో, కార్తి తిరిగి కార్తి పెట్టేవరకల్లా వచ్చె, గట్లు తెగ్గోసుకుంటూ, లంకలు ముంచెత్తుకొంటూ, ఎర్రటి ఒంద్రామట్టితో కూడా వచ్చింది ఏరు. నారు పోసినవాడు నీరు పోయకుండా ఉంటాడా? విత్తనాలు నానబెట్టి నారుకయ్యలు తడిపి చల్లిచల్లడంతోనే, రెపరెపలాడుతూ, మూడోనాటికల్లా మూరెడేసి పొడుగున ఎదిగివచ్చింది మొక్క. అదునంటే అదీ అదును. నారు కయ్యలో మనిషి ఒంగి నైకి చెయ్యెత్తితేనే గాని అసలు అగుపడే వాడు కాడు. అంత మెండుగా పోసిన ఆకుమళ్లు యినా పరినాటు లందుకొని నారు పెరకతో ఏవరకు రొయ్య చేపమూతిమీద మిలాల్లాగా మూరెడేసి లోతున వేళ్లు మూసుకొని మొలక ఊడిరాదే! ఆనారు పెరకలేక ఖైదులు మంటలెత్తి అల్లాడి పోయారు ఆ సేద్యగాళ్లు. అట్లాంటి వత్తువగల నారు నాటితే, కనిగాడు నెత్తికెక్కి ఏగాలి వానో, ఏవరదలో పట్టి కొట్టుకపోతే చెప్పలేంగాని లేకుంటే పైరు దావమంటేమాత్రం చస్తదా?

మఖా, పుబ్బా, ఉత్తరా కార్తులు వచ్చేసరికే సాక్షీదాగా వరినాట్లు పూర్తిఅయి పోయి అప్పుడే కలుపుతీత లందుకొన్నారు జనం. ఆః! ఎంత కలుపులే! ఈ మూడేళ్లుగా నీళ్లు ఎద్దడై, పసిగా అందక నాటువేసిన మలి రోజుకే గుంగ బలిసినట్లు మనిషెత్తున పెరిగి, ఆకలుపుతీతకే అరోగ్యా ఎకరాకి పట్టుం, ఏకుం కూలి. అట్లాంటిది ఈఏడు తూమెడూ తూమెడ్డన్నరపాతో తొలిమారుమట్టుకు కలుపు తీయించేస్తే, ఇక ఎట్లా కన్నులెట్టు కన్నెత్తి చూడవలసిన అగత్యం లేకుండా పోయింది. రెండున్నర నెలలు నిండకుండా పారిందే ఏరు. ఏరెట్టుపోటా లాళ్లకట్టి, ఏ లెట్టు జనం అరిస్తే, నిలిచిపోయి అల్లాడిపోయారే ఈ రేడు. ఆకొత్తనీటి పురవడిదెబ్బకు భయపడి, ఆఖరుకు పడవ ఆడడంకూడా నిలిచి పోయి, జనాన్ని ఇద్దరికి అద్దరికి రవాణా చేయడానికి రైలువా ట్లోక ప్రత్యేక లాకలు నడిపించి కోయుకొన్నారుగదూ డెబ్బులు!

అది పంటంటే పంట గాదు. ఎంత పనికిమాలిన నాదారు చేసయినా, ఎకరా పుట్లు కనిపప్పంట అనే రావాలి. ఎక్కడైనో చెరువుకింద, కట్టకదాన మాలమాదిగవాళ్లకు

పర్కారునా ఇచ్చిన చవరభూములుగూడా ఈ యేడు బిట్టికి పండినట్లు చిరకపండైనై. ఇక మేలురకం దొంపులు అడిగేరూ! అబ్బ! మేలిమిబంగారం! వెన్ను ముట్టుకుంటే గుప్పెట భరిపోతుం దా ఉరువు! ఒక్కొక్కక్క్రర చెరుకుగడంతలావున పెరిగి గంటలు కట్టి, అడివి అల్లుకొన్నట్లు అల్లుకొని పోయింది. అంత లావుక్ర్రా కూడా వెన్ను బరువు భరించలేక నేలమీద పడి పారకాడి పోతోంది. గనిమెమీద నిలబడి పొలంచాయ చూస్తే, ఎర్రంగా కన్ను చెదిరిపోతోంది. వెన్ను చేతికి తీసుకొని చూస్తే ముంతెడు గింజలు రాలినట్లు రాలుతున్నవి. దిష్టి తగలకుండా అడుగడుక్కీ కట్టిన సున్నపుపతలేనా, గడ్డిబొమ్మలేనా, దిష్టిబొమ్మలేనా, తాటాకులేనా — ఒక టేమిటి! చూస్తే భయంకూడా అవుతోంది. ఈతట్టూ ఆతట్టూ విరగబడిన పైరుతో గనిమెలు కప్పడిపోయి, ఎవరి దొంపు ఏదో కూడా సరిగ్గా చిక్కడం లేదు.

అట్లా — ఈ వాగర్త వాగర్త అంతా ఏకటాకేని పండిం దీయేడు.

వచ్చేసింది — సంకురాత్రి కూడా వచ్చేసింది. పెద్దపండగ చేసుకొని పెద్దలకు పెట్టుకోవడం, కనుమా, ముక్కనుమా పోనిచ్చి కయ్యలో కొంగడమూను. అయిపోవాలె! గంటలమీదా మినిట్లమీదా కోత లయిపోయి కుప్పలు పడాలె. అప్పుడు గాని రైతుకు నిద్రపట్టక. ఈ మాడ్లీగా పడమటినుండీ ఉత్తరాదినుండీ పండగనెల పట్టేవరకే కూలీజనం తండాలు తండాలుగా దిగిపోయేవారు. ఈ యేడు వాళ్ల దేశం కూడా పండి, చేతినిండా కూలి చిక్కిందో ఏమో, పండగనెల గడిచిపోయినా, జనం అనుమ్మరం లేదు ఈ తడవ.

ఈ ఏడు కోత లెట్లాగబ్బా! దిగులుపడి పోతున్నారు రెడ్లు. సిద్ధాన్నం! నోట్లోకిపోదు కూడు! మహాలక్ష్మి పొలంలో ఆడుకొంటోంది; ఈ పల్లెకొంపల్లో పరిస్థితులు ఏమీ బాగుండడం లేదు. ఏతట్టుబట్టినా అఁ, ఊఁ, అంటే ఈ కూలీముండాకొడుకులు పష్టెలూ పథిలూ తీర్మానాలూను. నిరుడు సంవత్సరం అసలే పంటలు ఏమో గామో అయి పెట్టుబడిగింజ లయినా వస్తాయో రావో అని రైతు అల్లాడిపోయిన రోజుల్లోనే, అప్పూరిరైతు మూర్తిరెడ్డిని ఈకూలీజనం పెట్టిన తిప్పలు తిప్పలుగావు. ఆయనచేతికింద నీళ్లు త్రాగి ఆయన దగ్గర జీతాలకు కుదిరిన సేద్యగాళ్లే ఎదురు తిరిగారే! ఇక ఏవేవంటో వచ్చిన ముంతకూలి ముండావాళ్ల సంగతి అడగాలెనా? మాట్లాడితే అన్నం పెట్టేశేరు బియ్యం పావలాడబ్బులని ఒకటే దరువుకు మళ్లీ కూర్చున్నారు వాళ్లు. ఏనాడూ ఎరగని మామూళ్లన్నీ ఎప్పటికప్పుడు కొత్తవితీసుకొనివచ్చి మెండోడ్డుకొని కూర్చుంటున్నా రీమిడిమేలపు పశువులు! ఈ గడ్డ పుట్టింది మొదలు వాళ్ల అన్నం వాళ్లు తెచ్చుకోవేటట్టూ, ముంతెడు వడ్లూ, జేడ డబ్బులూ ఇచ్చేది అనాది మామూలు. అట్లాంటిది ముంతెడు వడ్లకి తోడు అరణా లివ్వవలసిందని ఏడిచారు. సరే నని ఒప్పుకున్నారు. కడుపు నిండడంలేదు. రేపటివేళ చద్దిదాహం పోయించమన్నారు. దానికీ ఒప్పుకొని, ఉదయంపూట అంబలి పోయిస్తూ వచ్చారు రైతులు. నిరుడు సంవత్సరం, ఆ ఏర్పాటుతోనేసి, శేరుబియ్యం పావలా డబ్బులూ యిచ్చి, పగటన్నం మొలగొలుకులు కూడు పెట్టించవలసిందని - ఇంకోబేరం పెట్టారు. అబ్బబ్బా! వీళ్లతో రణపోరూ, కత పోరూను. వాళ్లకి తెలియదు. ఒకరు చెప్తే వినరు. గ్రేదాటు.

మూర్తిరెడ్డి అంతటివాడు - వాళ్లు అడిగినంత కూలీ యిచ్చి నిరుడు కోతలు కోయించుకొన్నాడే! సేద్యగాళ్ల పెట్టుబళ్లు చాలడం లేదు, సంవత్సరానికి పందుం గింజలూ, రెండు జతల గుడ్డలూ, వరహారొక్కం పెట్టుబడి పెట్టి, నెలకు ఇద్దుంగింజలు యిస్తేనే గాని, మేడితోక అట్లా ముట్టుకోమని ఎదురు తిరిగితే, పాపం! అంతలావురెడ్డీ, ముక్కుమీద వేలేసుకొని, 'ఏమిరా కాలం!' అని ఆశ్చర్యపోయాడు. అట్లాంటిది, ఈసంవత్సరం పంటలు చూడొస్తే, బంగారం పండి బలిసోతున్నాయి. కూలివాళ్లు చూడొస్తే అవిధాన్న ముక్కుపట్టని ముత్యాలై వాళ్లు కూర్చున్నారు. ఎక్కడికి పోతారు రెడ్లు? ఏపూరు పోయినా, గిరాకీరోజులు, రద్దీ దినాలు! ఇదే పోరుగమూ! పోనీ, అడిగినంత కూలీ ఇస్తా మనుకొన్నా, రెండుకాళ్లూ, రెండుచేతులూ ఉన్న మనిషంటూ, ఉరువు అగుపడితే ఎట్లానయినా ఊరేగవొచ్చు. ఒంటినిండా గుడ్డా, కడుపునిండా కూడూ లేని జనాన్ని ఇంత చాలీచాలకుండా పుట్టిస్తే, సృష్టి ఎట్లా జరగా లనుకొన్నా డీభగవంతుడు! ఏయెకరమో ఆరెకరమో అయితే ఒకరోజుపట్టు. రెండురోజులయినా మానె, ఎట్లనో ఏడ్చి అయిం దనిపించుకోవచ్చు. వేయేసి ఎకరాలు, నూరేసి ఎకరాలు, రెండువందలేసి ఎకరాలు పెట్టుకొని ఊరేగే కమతా లీగండం గడిచి గట్టెక్కేది ఎట్లా?

గోచీపాత పెట్టుకొని అర్ధదిగంబరత్వంతో తిరిగేమనిషి ఆడదిగాని, మొగాడుగాని, వయసువాడుగాని, ముసలివాడుగాని, కంటి కగుపడితే సరి, వెంటబడుతున్నారు ఆసాములు. 'కూలివిషయాని కేమితే, అందరికంటే ఇంకో చిన్నడబ్బు అదనంగానే తీసుకో' అని చెయ్యిపట్టుకొని లాక్కునిపోతున్నారు. కొంతమంది మరీ పెద్దపెద్ద ఆసాములు, ఒకటి రెండు రోజులు ముందుగానే జాగ్రత్తపడి, కుటుంబాల సహితంగా గ్రేలసుంపులాగా తోలుకొనిపోయి, బండెలదొడ్లో పెట్టినట్లు పశువులకొట్టాలలో పెట్టి, తలుపులు బిగించి, రాత్రింబగళ్లు కొద్దాకీలు చేసుకొంటున్నారు — కూలీజనాన్ని!

౨

"అబ్బా! అమ్మా! అమ్మా!..."


"......................."

ఉడిపి శ్రీకృష్ణవిలాస్

UDIPI SRI KRISHNA VILAS

(ఫలహారము, భోజనము, వసతికి తగిన నిలయము)

వివిధ రకముల తీపి, కారము, పిండివంటలు, చల్లని పానీయములు గలవు. కాఫీ చాల రుచిగా ఉండును.



టీ పార్టీలు చిన్నవి పెద్దవి గూడ యేర్పాటు చేయబడును.

టెలిఫోన్: 8200.

1/4 మౌంటురోడ్డు, మద్రాసు.

భోజనము సెక్షన్

98A, వాలాజా రోడ్డు,

మౌంటు రోడ్డు.

సంతృప్తి భోజనము ఏర్పాటు చేయబడును.

భోజనవసతుల సెక్షన్

"ఉడ్‌లాండ్సు"

రాయపేట.

నవీనకాలపు సానిటరీ ఏర్పాటులతో కూడిన పరిశుభ్రమైన గదులు, భోగమునకు తగిన వసతి వేడినీరుగూడ సప్లయి చేయబడును.

ప్రజల అభిరుచులకు తగురీతిగా అన్ని ఏర్పాట్లు చేయుదుము.

మీ ఆదరణ అభిమానములను అపేక్షించుచున్నాము.

కె. కృష్ణారావు, ప్రొప్రైటరు.

న్యూఇండియా ఎస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్

మదరాసు

NEW INDIA ASSURANCE Co., Ltd., MADRAS.

భారతదేశములోని జాతీయ భీమాసంస్థలలోకెల్ల చాలగొప్పది. ప్రపంచమున వివిధప్రాంతములందు శాఖలున్నవి. అంతర్జాతీయ పేరు ప్రతిష్ఠలుగలది.

హెడ్ ఆఫీసు:
బొంబాయి.
★
బ్రాంచి:
4/5, ఫస్టులైన్ బీచి,
మదరాసు.

జీవితము, అగ్నిప్రమాదము, స్టీమరు, మోటారు కారు, బస్సు, బాడుగ మోటారు, లారీ, పనివాండ్ర నష్టపరిహారము, దొంగతనము, ప్లేటుగ్లాసు, విశ్వాసము గ్యారంటీ, వ్యక్తిపరమైన ప్రమాదము మున్నగు వాటికి, నగలు తదితరవిలువగల ఆస్తులకు ఇన్ షూరెన్సు వ్యాపారము చేయబడును.

రాష్ట్రమున వివిధప్రాంతములందు చురుకుగా పనిచేయు ఏజంట్లు కావలెను.

వివరములకు ఈక్రింది ఎడ్రసుకు వ్రాయుడు:—
కె. కె. శ్రీనివాసన్, బ్రాంచి మేనేజరు.

వందావేసినమూలధనము
రు 3,56,05,275
చెల్లించిన మూలధనము
రు 71,21,055
★
31-12-37 తేదీకి నిధుల మొత్తము
రు 2,28,07,602
చెల్లించిన క్లైములమొత్తము
రు 7,00,00,000 మించినది.

బూటకమైన అడ్వర్టయిజుమెంటుకు సుమారు రాళ్లకు మోసపోకుండా మంచి నాణ్యమైన వజ్రములను కొనుడు

తంతివిలాసం:

"సెమంతకా"
తిరిచ్చి



రిజిష్టరు నెం. **2827**

తోమ సయిజు
కమలం 1 కి 0—8—0

బేసరి సయిజు
కమలం 1 కి 0—6—0

మాయొక్క
స్పెషల్ సెమంతకా వజ్రములు

ప్రత్యేకముగా ప్రకాశమునకు మరియు కాంతికి నిజమైన వజ్రములకు సమానముగా వుండును

మాఫ్యాక్టరియందు మిక్కిలి శ్రేష్ఠులును మంచిఅనుభవముగల పనివారిచేత మా స్వంత యెదుట తయారుచేయబడును.

ఎప్పటికి తక్కువగాకుండుటకు పటుత్వము గట్టితనమునకు మరియు కాంతిప్రకాశమునకు మేము గ్యారంటిగా యుండగలము.

దయచేసి మావజ్రములను ఒకసారి ఆర్డరుఇచ్చి పరీక్షింపుడు.

దొరకుస్థలము:
మోతీరంగయ్య శెట్టియారు సన్,
జ్యూయిలర్, పెద్దబజారువీధి, తిరుచ్చినాపల్లి.

మాఏజంట్లవద్ద దొరకును. ఆర్డరు ఇచ్చినయెడల సెమంతక వజ్రములచేత తయారుచేయించి నగలుపంపగలము. ఏజెంట్లు కావలయును.

"ఇస్సు: ఇస్సు: పరమాత్ముడా! తండ్రీ! పగవాడికూడా వద్దురా!..."

అని ఆ తాటాకుల చుట్టుగుడిసెలో గడ్డి మీద ఈతాకులచదర పరుచుకొని, మూలుగుతోంది — లక్ష్మి.

మినుకుమినుకు మంటోంది — ఓ చన్నని పగెంలాంటి బుడ్డీదీపం. పక్కలో కూర్చొని తల నిమురుతున్నాడు — మామ పెంచెలుగాడు, బుడ్డీదీపం క్రీనీడ కాంతిలో తళతళలాడే కళ్లల్లో కళ్లు పెట్టుకొని, నుదుటిమీద నుదురు చేర్చి.

"అమ్మీ! నువ్విలా ఆయాసపడితే నాకు దిక్కెక్కడ"నన్నాడు పెంచెలు.

"పరమాత్ముడా! నారాయణమూర్తీ! ఊఁ! ఊఁ! అబ్బ! నే బతకనమ్మో! మామా!" అని కంట నీరు పెట్టింది లక్ష్మి.

"ఓర్చుకో! ఓర్చుకో! అమ్మీ! ఆ నారాయణమూర్తి పెట్టినగడియ ఇంకా రాలేదు" అని ఓదారుస్తున్నాడు పెంచెలు.

"మామా! దినానికి తేటబియ్యం, పాల లాడబ్బులూ, పైటన్నం పాడయి పోయింది గదే ఈ రోజు! నా కీగండం రాకుంటే, నీచెయ్యికి నాచెయ్యి కలిపి ఇద్దరం తెచ్చుకొనేవాళ్లం గదే!..." అని ఇస్సు మన్నది లక్ష్మి!

"ఎంతదూరం చెప్పినా నువ్వు ఆపూరు విడిచిపెట్టవు గదూ —" అన్నాడు పెంచెలయ్య.

"అమ్మో! ఓ రెండు నెలలపాటు దినులు లేకుండా పొయ్యేది గదే, మామా —" అని మూలిగింది లక్ష్మి.

"అబ్బా! నా రెక్క లుండంగా నీకడుపు నిండదూ? రోపలేని మనిషివి కదల్లేవు పెడల్లేవు. నీ రెండు కొడినులకే నాకడుపులో అన్నం తీసి నీకడుపులో పెట్టి బతికించుకొంటాను నిన్ను. ఆపూరు మరిచిపో".

"ఇస్సు: ఇస్సు: నువ్వయినా కూలి మానుకొన్నావా లేదే! రద్దీదినాలు పోగొట్టుకోవోక" అన్నది లక్ష్మి.

"ఆనారాయణమూర్తి దయపెట్టి, రెండు తలలూ వేరయి పిల్లా తల్లీ సుఖంగా ఉన్నారనుకొంటేగాని నే కూలికే పోను. ఎదవ డబ్బులైరి" అన్నాడు పెంచెలు.

"అమ్మో! అబ్బా! అమ్మా! నాప్రాణాలు పోతుండై మామా! కానిరోజులు వచ్చినవై, ఎట్లా చేస్తావో" అని ఏడిచింది లక్ష్మి.

"నువ్వేడవబోక పిల్లా! మొన్న నే చిన్నరెడ్డి పాదాలు పట్టుకొని రూపాయి గింజలు నాయుడు తెచ్చుకొన్నాను గదా! ఆగింజలతో ఇంకా పదిరోజులదాకా దినులు లేరు. అటుపైని దేవుడే ఉంటాడు —"

"మాయదారి కానుపు. ఈపాటికి బయట పడవలసిందే, పడిందిగాదు. ఏం చేయను. పదిరోజుల కిందటనే ఈబరువు పొదిలిపోతే, బిడ్డని ఒళ్లోకట్టుకొని అయినా పోయేదాన్ని కూలికి."

"నీ ఇష్టమూ నా ఇష్టమూనా? మన దినాలు మంచివైతే ఆ తొలికాన్పుకు పుట్టిన పిల్లోడే దక్కేవాడు. ఇంకో ఏడాదికి ఏబ్రాసి గొడ్డుకాడనయినా పెట్టుకొంటే చేతి కక్కురకు వచ్చేవాడు" అని తల నిమిరాడు పెంచెలు.

"నా మొఖాన్ని అరాత లేదు మామా!" అని పెనిమిటి మెడ చుట్టువేసుకొన్నది లక్ష్మి.

"ఏడవోకు: నీరోజు మంచిదయి, ఈ కడుపు పండకూడదూ?" అని ఆమె కళ్లు తుడిచాడు పెంచెలు.

"అబ్బా! మామా! ఈ రాత్రి గడిచేదెట్లనే? ఇంట్లో రెండో ఆడదిక్కు లేదు. నువ్వొంటరిగాడివి. ఎట్లా చేస్తావే?" అని చాపమీద పొర్లింది లక్ష్మి.

"ఆడదయితే అవనమా? అన్ని పనులూ నేనే చేస్తాను. ఆ కాన్పుకు మా అమ్మ ముసిలిముండ ఉండబట్టి ఆదుకొంది. ఎన్నాళ్లుంటారు ముసలోళ్లు. నాకు నువ్వూ, నీకు నేనూ, మనిద్దరికీ ఆ భగవంతుడూ దిక్కు. దినులు పనలేక: బుడ్డితో బుడ్డెడు బ్రాందీ తెచ్చి తయారుగా ఉంచాను" అని ధైర్యం చెప్పుతున్నాడు పెంచెలు.

ముఫ్ఫయ్యేళ్లు పెంచెలుగాడికి. మాలవాడు. పిడుగు. పిడిరాయిలాంటిదేహం. తండ్రిరుణం కేవలం చిన్నతనంలోనే తీరిపోయింది. ఒక్కగాక ఒక్కపిల్లవాడు కాకిపిల్ల కాకికి ముద్దు గదూ. ప్రాణాలన్నీ ఆ కొడుకుమీద పెట్టుకొని పెంచి పెద్దవాణ్ణి చేసింది తల్లి.

తన తల్లిదండ్రులవల్ల అతగానికి సంక్రమించిన ఆస్తి ఐశ్వర్యం కండలు మెలిదిరిగిన తనశరీరం తప్ప రెండో ఆధారం మేమీ లేదు - అధికారికి. పేడితోక పట్టుకొని ఎద్దులను ముల్లుకర్రతో తోలి భూమిని చీలికలు చేసే శక్తి అతని బాహువుల్లో ఉన్నది గాని భూమేలేదు అతగాడికి. చేతిలోకి పేడితోకే లేదు - ఆమనిషికి. తా నిప్పుడు తాటాకుల గుడిసె వేసుకొని జీవించే ఆచోటు పెద్దరెడ్డిది. పక్కన ఉన్న మామిడిచెట్లనూ, తోటకయ్యనూ, మిరపచేనూ కాపాడి చేస్తుండే షరత్తు మీద అస్థలంలో గుడిసె వేసుకొని స్థావరం ఏర్పాటుచేసుకో నిచ్చాడు పెద్దరెడ్డి. కూలిపని చేసుకొని పొట్ట పోసుకొంటున్నాడు — పెంచెలు. ఎర్రటి ఎండలు కాసినా, కుంభపోతగా వర్షాలు కురిసినా, పిడుగులు పడినా ఝంఝామారుతం వీచినా వాడి కామట్టు గుడిసే పెట్టని కోట, పెద్దరెడ్డి అనుగ్రహం.

భార్యకు ప్రసవదినాలు. తొలికాన్పు నష్టమై పోయినదిలగాయతు ఆ దంపతులు పిల్లలకోసరం అలమటించి పోతున్నారు. భార్యకు పెనిమిటేగాని పెనిమిటికి భార్యగాని క్షణం ఎడమైతే భరించలేని ప్రేమకారం వాళ్లిద్దరికీని. అందువల్ల భార్యను ఆస్థిలో

విడిచి కూలిపనికి పోలేక, ఇంటిపట్టునే నిలిచి పోయాడు పెంచెలు.

ఆరాత్రి తెల్లవార్లూ లక్ష్మి వేదనపడు తూనే ఉన్నది. ప్రసవం కాలేదు. కంటిమీద కును కెటువంటిదో మరిచిపోయి, మంత్రసానిపని తానొంటరిగా జరిపించడానికి సిద్ధపడి కూర్చున్నాడు - పెంచెలు

ఇంకా తెకువజామే! కోళ్లు కూసే సమయం. తూర్పున చుక్క పొడిచిన వేళ. భార్య బాధ పడిపడి, అలిసి పోయిందో, స్మృతి తప్పిపోయిందో, గంట నేపటినుండి మాటా మంతీ మూలుగూ ముక్కూ లేకుండా అట్లా పడిఉన్నది. పెంచెలయ్యకు భయం వేసింది. బుడ్డిదీపం ఆమె ముఖందగ్గర పెట్టి పరీక్షించి చూచుకొన్నాడు. ముక్కువెంట శ్వాసఆడు తూనే వున్నది. గుండెలు కొట్టుకొంటూనే ఉన్నవి. నాడి ఆడుతూనే ఉన్నది. ఒంటరిగాడు ఏమి చేయగలడు!

బయట ఎవ్వరివో కిర్రుచెప్పుల చప్పుడు.

"పెంచెలుగా!" అని ఇద్దరు మనుష్యుల కంఠధ్వని ఏకకాలమందే అతని చెవిని పడింది.

ఓ బొబ్బిలి కేక వేసి, పెన్ను చరిచినట్టు అదిరిపడి గడగడలాడే గుండెను గుప్పిట్లో పెట్టుకొని బయటికివచ్చాడు పెంచెలుగాడు. చూస్తే పెద్దరెడ్డీ చిన్నరెడ్డీను...

వాడు తనకళ్లు తానే నమ్మలేకపోయాడు. 'ఏమి విచిత్రం, ఎన్నడూ లేదే! అన్నదమ్ములయినా గర్భశత్రువులే. ఒకరిపచ్చ మరొకరు ఓర్వలేని ఏలోదరులే! మొన్న మొన్నటి వరకూ కుటుంబాస్తి పంపకంవిషయంలో తగవులు పెట్టుకొని కోర్టు కెక్కి, కత్తులు నూరుకొన్న అన్నదమ్ములు, ఆ సమయ మేమిటి? ఏకకాలంలో రావడ మేమిటి? ఆ పిలవడ మేమిటి?'

నిర్విణ్ణుడై పోయాడు పెంచెలుగాడు.

"కోతకు మనుష్యులు చాల్లేదు. నువ్వూ నీపెళ్లామూ కూడా రావాలి, రండి" అని ఇద్దరూ పాఠం అప్పచెప్పినట్లు ఒక్కపాటిగా పిలుస్తున్నారు. పెంచెలుగాడికి భంగారుగా ఉన్నది.

"కోత ఎక్కడ సామీ!" అని అడిగాడు.

"వరవల చేలో" అని పెద్దరెడ్డి,

"అంకమ్మ దొంపుల్లో" అని చిన్నరెడ్డి తమతమ పొలాలు గుర్తు చెప్పారు.

పలకలేదు పెంచెలుగాడు.

"పలకవేం?" అని యిద్దరూ అడిగారు మళ్లా.

పలకలేదు పెంచెలుగాడు.

"నీళ్లు నమిలితే ప్రయోజనం లేదు. రెండేళ్లుగా నా స్థలంలో గుడిసెవేసుకొని కాపరం ఉంటున్నావు — తెలుసునా" అన్నాడు పెద్దరెడ్డి.

"మొన్ననే గదరా, పాటికి లేవని తూమెడు వడ్లు నాముకు తెచ్చుకొన్నావు నాదగ్గర -" అన్నాడు చిన్నరెడ్డి.

"చిత్తం -" అన్నాడు పెంచెలు.

"మరి నోరులేదూ? ఖండితంగా చెప్పెయ్యి" అన్నాడు చిన్నరెడ్డి.

"ఏం చెప్పేది సామీ? గుడిసెలో ఆడ మనిషి కనలేక మాటలేకుండా పడిపోయింది. ఆ మనిషి కుదురుగా ఉంటేనేగాని నేను కూలికి రాలేను నా ఏలినవాడా?—" అన్నాడు పెంచెలు.

"అటయితే నాకాడ వొడ్లు ఎందుకు తెచ్చుకున్నావూ?—" అని అడిగాడు చిన్నరెడ్డి.

"నాముకు తెచ్చుకొన్న గింజలు కదా సామీ అని. ఉగాదినాటికి నాముతో కూడా మీ గింజలు మీకు కొలిచేస్తాను; కాకే పెట్టుకోను లే" అన్నాడు పెంచెలు.

"ఆ పప్పు లేమీ ఉడక వోయ్! అబ్బయ్యా! నువ్వూ నీపెళ్లామూ కూడా కోతకి వస్తారని గదా నేను గింజలు కొలిచిపెట్టింది? నాము నాము అంటే ఎవరికోసరం ఇస్తావు నాము? నాము కొలిస్తే కోతపని ఏంగావాలనుకొన్నావు?" అని చిన్నరెడ్డి తొందర చేశాడు.

"ఆడమనిషిని ఆవిధాన్ని విడిపించి నే నెట్లా వచ్చేది సామీ?" అన్నాడు పెంచెలు.

"నువ్వు వదుస్తావా? మెడమీద నాలుగు గరీతాలు పెట్టుమంటావా?" అని చిన్నరెడ్డి చేతికర్ర వాడి మెడమీద పెట్టి ముందుకు నెట్టాడు.

నాలుగడుగులు ముందుకు తూలేడు పెంచెలు.

"నేను రావడానికి లేదు సామీ" అంటున్నాడు పెంచెలు.

"ఎవడికోసరం వస్తావు? గింజలు తేరగా ఉన్నా యనుకొన్నావూ?" అని మళ్లా నెట్టాడు చిన్నరెడ్డి. ఇంకో నాలుగడుగులు తూలేడు పెంచెలు. ఇదంతా నిదానంగా చూస్తూవున్న పెద్దరెడ్డికి చుర్రుమనింది.

"ఏంకోయ్! పెద్దమనిషి నామనిషి నట్లా నెట్టుకొంటూ పోవడం?" అని అడ్డుతగిలేడు పెద్దరెడ్డి.

"ఏమోయ్ నెట్టితే?" అని ఎదిరించాడు చిన్నరెడ్డి.

"వాడు నామనిషి-" అన్నాడు పెద్దరెడ్డి.

"నీమనిషి! గడించావు. నామనిషి" అన్నాడు చిన్నరెడ్డి.

"నువ్వు పుట్టించావు! ఇప్పటికి రెండేండ్లుగా నా స్థలంలో వాడు గుడిసె వేసుకొని కాపరం ఉంటూంటే నీమనిషెట్లా అయినాడోయ్?" అన్నాడు పెద్దరెడ్డి.

"నిన్నగాక మొన్న నాదగ్గర తూమెడు వడ్లు నాముకు తెచ్చుకొంటే నీమని షెట్లా అయినాడు—" అన్నాడు చిన్నరెడ్డి.

"అబ్బో! నానా యిచ్చాడోయి గింజలు. తూమెడు వడ్లు ఇచ్చాడంట. తిరిపెం! వదరా

మనచేలోకి, పదరా ఏంచేస్తాడో చూశాం"– అని పెద్దరెడ్డి పెంచెలుగాడిచెయ్యి పట్టుకొని లాగేడు.

"ఏమేకిరా నీవు పోయేది? కాళ్లు విరగ బొడుస్తా చూడు!" అని చిన్నరెడ్డి పెంచెలుగాడి జుట్టు పట్టుకొని తనపక్కకి లాక్కొన్నాడు.

"సాములారా! నే నిద్దరికీగూడా కూలికి రాలేను సామీ! కోపలేనిమనిషి, ఒళ్లు తెలియకుండా నడిసెల్లో పడిపోయింది—" అని గోలపెట్టుకున్నాడు పెంచెలు.

"నడిసెల్లో మనిషి. చావనీ. పీడ విరగడై పోతుంది" అని పెంచెలుగాడి మెడమీద కఱ్ఱపెట్టి నెట్టాడు చిన్నరెడ్డి.

"ఏందోయ్? ఈ దౌర్జన్యం! ఈ పాలి వాడివంటిమీద చెయ్యి వేయి, చెప్తా నీపని." అని పెద్దరెడ్డి చిన్నరెడ్డిమీదికి వచ్చాడు.

"ఏందోయి నువ్వు చేసేది? పక్షీ!" అన్నాడు చిన్నరెడ్డి.

"పక్షీ, ఎవరురా? దుంకా!" అన్నాడు పెద్దరెడ్డి.

"దుంకా గింకా అన్నావంటే, మూతిపళ్లు రాలాయి భద్రం—" అన్నాడు చిన్నరెడ్డి.

"మూతిపళ్లు రాలితే తల చెక్కలుగా పగుల్తుం" దన్నాడు పెద్దరెడ్డి.

"నీ అబ్బ లేచిరావాలిరా ముండకొడకా!" అని పక్కన ఉన్న రాగోలుకఱ్ఱ తీసుకొని పెద్దరెడ్డిమీదికి దూకాడు చిన్నరెడ్డి.

"నీ ఆయువు మూడింది రారా! లమ్డీకొ" అని పక్కన ఉన్న కొడవలి తీసుకొని చిన్నరెడ్డిమీదికి వచ్చాడు పెద్దరెడ్డి. గడగడ లాడుతున్నాడు పెంచెలు.

"కొట్టుకోబోకండి సామీ!" అని యిద్దరి పందునా దూరాడు పెంచెలు.

అన్నదమ్ముల ఆగ్రహం ఒక్కసారిగా పెంచెలుమీదికి తిరిగి,

"ఛీ! మాలమాదిగకొడకా! ఇద్దరికీ కూలికి వస్తానని చెప్పి మోసం చేస్తావా? చావు గాసిదకొడకా!—"

అని కొడవలి, రాగోలుకఱ్ఱ ఏకకాలమందే పెంచెలుగాడికి తగిలిపెట్టారు సోదరులు.

"చచ్చాను బాబో!—" అని నెత్తురు చిమ్ముకొని నేలమీదపడ్డాడు పెంచెలుగాడు.

"నేను ఎందుకు పుట్టాను బాబో!" అన్నట్టుగా నెత్తురు చిమ్ముకొని నేలమీద పడి కేరు కేరుమని ఏడిచింది నడిసెల్లో బిడ్డ.



'సాంగ్ యాంగ్'



శ్రీరంగారావ్ నిప్పాణి

బహుదూరమున నున్న తూర్పుసముద్రపుదీవులలో "బాలి" యను చిన్నదీవియందు హిందూమతము అనేక విషమస్థితుల నెదిరించుచు తన స్వశక్తిచే కొనయూపిరి గలిగి ప్రాణావసానదశయందున్నది. మనోహరమయిన ఈ దీవియొక్క అపురూప ఆచారములలో దైవికమగు "సాంగ్ యాంగ్" నాట్యకళను మించినది వేరొండు లేదు. సంవత్సరములో అనేక పర్యాయములు శ్రీ మహావిష్ణుప్రీతిగా ఈ నాట్యము ఒనరింపబడుచున్నది. విద్యాపాండిత్యఆచారములకు లోటు గలుగనీయక, వృద్ధిపరచుచు హిందూమతవ్యుత్పన్నతను గ్రహించుటయందు పాలనేశియనులకన్న (Polinecians) వేరొకరు లేరు. ఇంతకును పాలనేశియనులు హిందూమతమును సంపూర్ణముగ ననుకరించ లేదు.

అందుచే "సాంగ్ యాంగ్" నాట్యము వారియొక్క మతసంబంధమైన పారవశ్యతాభినేతమేగాక, ఉన్నతసాంప్రదాయకమైన నాట్యకళ. ఇది ఇంపైన జేగంటలు మొదలగు సంగీతసాధనములతో కూడి చిత్రభ్రమచే మైమఱపించును.

సాధారణముగా అంటువ్యాధులు మొదలగు రోగములు సంభవించి దిగులొందజేయుతరి, హిందువులు రామభజన చేయురీతి వారు ఈ నాట్యము చేయుదురు. ఈ సంస్కారము 'జేలలాంగ్'నందు ఒక్కపర్యాయము చూచుట నాకు తటస్థించినది. సువర్ణచ్ఛాయ గలిగి విలువైన దుస్తుల ధరించిన ఇరువురు చిన్న బాలికలను దేవాలయపు పూజారి తోడ్కొనివచ్చి వారిని దైవపీఠమున కెదురుగ భక్తితో మోకరింపజేసెను. వారియెదుట ధూపపాత్ర ముంచబడెను. ప్రమిదదీపములచే చుట్టును అలంకరింపబడెను. (పతెంద) పురోహితుని మంత్రోచ్చారణము వినుచు ప్రేక్షకులు నిశ్శబ్దముగా నుండిరి. అత్తరి ఆ బాలికలు మైమరపింపజేయునట్టి యాధూప ఆఘ్రాణమువలన మత్తెక్కి నిద్రచెందిరి. తోడనే వారు శిరస్సులు త్రిప్పదొడంగిరి. తక్షణమే జేగంటలు మ్రోయింపబడెను. బాలికలు ద్రుతసంగీతమునకు సరిగా, తలలు త్రిప్పుచు కొంతవడికి స్మృతి దప్పి క్రింద బడిపోయిరి. అచ్చటగల స్త్రీలందరును వారి నొసటియందలి స్వేదమును దుడుచుచు వారి శిరస్సులపై సువర్ణకిరీటముల నుంచిరి.

కొంతసడికి మెల్లగా నిద్రావస్థనుండి లేచిరీతి ఆ బాలికలు మేల్కాంచి లేచిరి. వారాసమయమున బహు చక్కదనము గల్గి, శాస్త్రోక్తముగా, శిరః, పాద, హస్త భావనాభినయములచే నాట్యమభినయింప నారంభించిరి. తన్నాట్యసంబంధమైన కీర్తనలను స్త్రీలతో గలసి, పురుషులునహా పాడదొడంగిరి. దానిచే సంతసమేగాక ఉద్రేకమునహా గల్గెను. దైవసంబంధమగు "సాంగ్ యాంగ్" నాట్యము ఆశ్చర్యమును గొల్పి నా మనసును కరగించినది. ఇయ్యది నా గ్రామమందు కొన్ని సంవత్సరములకు మునుపు జరిగిన పరిస్థితిని జ్ఞప్తికి తెచ్చినది. అచట ఒకనది యొడ్డున నున్న గొప్ప వటవృక్షచ్ఛాయలో (పరివ్రాజక) సన్న్యాసులు విడిదిచేసియుండిరి. పిల్ల వాయువులతోగూడిన ఆనాటిరాత్రి వెన్నెలలో నిశ్శబ్దముగా నుండుతరి, అచట నుండువారందరును నిద్రజెందిరి. నాకు సహా నిద్రవచ్చెను. కాని అంతలో అచటి సన్న్యాసుల "హరిబోల్" అను ఉచ్చారణము సమస్వరమున వినబడెను. అయితే ఒకమాట. నే చెప్పజాల. అది యేమి మాయయో! సమాధానచిహ్నము ఎరుకపరచురీతి గోచరించెను. హృదయశమనముగ

'బాలి' హిందూదేవాలయ దేవదాసీలు.




వీరు 'బాలి' హిందూదేవాలయంలోని దేవదాసీలు; నర్తకులు. ప్రాచీన హిందూపౌరాణిక గాథలను పాడి అభినయిస్తారు. ఇందునిమిత్తం వీరిని చిన్నప్పటినుంచి తర్ఫీదు చేస్తారు; కాని రజస్వలలయిన తరువాత వీరి నిట్టి కార్యములలో ప్రవర్తింప నీయరు. వీరు ధరించినవి కమలాలంకృతములయిన సువర్ణ కిరీటములు.

నిట్టూర్పు వదల కుతూహలము గల్గెను. దుఃఖదౌర్భాగ్యము మరుగయ్యె. నిశ్చలత్వము నన్నావరించెను. 'సాంగ్ యాంగ్' నాట్యము గాంచినపుడు గూడా నాకిట్టి యనుభవమే కలిగెను. హిందువులమైన మన జాతి ఔన్నత్యమును సూచించు సంస్థ లన్నిటికంటె నే చూచిన వేడుక బహువింత యైనది. ఆనాట్యము, సంగీతము విష్ణుదేవునికి మనభక్తి పారవశ్యతను ఆరాధనను సూచించును.


నాట్యము కాగానే అబ్బాలికలను బంగారుకుర్చీలపై కూర్చుండజేసిరి. పిమ్మట అచటి వ్యాధిగ్రస్తులు తమ రోగనివారణార్థమై ఆబాలికల హస్తులను తాకిరి.

'బాలి' ప్రాచీన హిందూదేశపు కుమార్తె. ఆమె పుట్టినింటినుండి వేర్పడినది. ఆమెతల్లి ఆమెను మరచిపోయి యెన్నో యుగములైనది. అయినను బాలీపిలుపు తిరుగు లేనిదయ్యెను. పునరుద్ధరణమునకై ఆమె పడు వేదన తీవ్రమైన దని 'సాంగ్ యాంగ్' నాట్యము సూచించుచున్నది. బాలినీయులమతము నశింపక మున్నే, హిందూమతము పాశ్చాత్యనాగరికతలో మునుగుటకుమున్నే, ప్రతి హిందువును, బాలినీయ జాతిమతము హిందూమతముతో ఐక్యమగునట్లు యత్నింపవలెను.



పంచాయతీలరాజ్యమే కావలెను

గాదిచర్ల హరిసర్వోత్తమరావు



మతములో దేవుడు, నీతిలో సత్యము, ప్రవర్తనలో ధర్మము ఏవిధంగా మనదేశములో మనకు సర్వసమాదరణీయము లయిన పదాలో, సంస్థలలో 'పంచాయతీ' కూడ అంత సర్వసమాదరణీయమయిన పదంగా కనిపిస్తుంది. ఏగ్రామానికి పోయి ఏజాతిలో బుట్టినవారినైనా, ఏ అంతస్తువారినైనా, స్త్రీనైనా- పురుషునైనా, ఎవ్వరినైనా పలకరించడములో 'పంచాయతీ' అనేమాట యెత్తినామా ఆ వ్యక్తి అది యేదో తనకు చాల దగ్గరివస్తువయినట్టు వెంటనే గురుతించుననడానికి సందేహము లేదు.

'పంచాయతీ' మన కాస్తము

ఇంత ఆప్తత్వం మన కీపదముపెడల కలుగడానికి కారణ మేమి? గాలి, నీరు, ఆహారము మానవులయి పుట్టిన మనకు ఎట్లు ప్రతినిమిష ము ఆవశ్యకము లయిన వస్తువులుగా ఏర్పడినవో ఈపంచాయతీ అనే సంస్థకూడ మానవ సంఘానికి మనదేశములో అంత అవసరమయినదిగా ఉంటూవచ్చినది. నిజానికి పంచాయతీ భావము మనరక్తంలో భాగమయిపోయింది. 'ఏం పంచాయతీ పెట్టుకొన్నారయ్యా!' 'నాకు నీకు పంచాయతీ చెప్పేవాడో?' అనే వాక్యాలు మనప్రజల జీవితములో దినమూ వినవస్తూనే ఉంటాయి. పంచాయతీ అనేసంస్థలు లేనిచోటకూడ ఇట్టి వ్యవహారమేర్పడిందం టే మనకీ వస్తువు ఎంత విడువరానిదో అర్థమయిపోతుంది.

స్థానికజీవితానికి పరమసాధనము

నిజంగా స్థానికజీవితానికి పంచాయితీ పరమ సాధనముగా ఉండేది. ఇంట గెలిచి రచ్చ గెలవమన్నాడు. ఊరు బాగుపడితే ఊర్వి బాగుపడుతుంది. పల్లె పట్టణము గావలె, కాదు, పల్లె ప్రాంతం గావాలె. ప్రాంతమే రాజ్యం కావాలె, తద్వారా ప్రపంచం గావాలె. ఇదే సహజపరిణామం. దీన్ని మన పెద్దలు కనిపెట్టినంత చక్కగా ఇతరదేశాలలో, ఇప్పుడు కనిపెట్టినా, ఇదివరలో కని పెట్టినవారు గారు.

పంచాయతీ జనసభ, ప్రతినిధిసభ

ఒక్క విషయము ఆలోచిద్దాము. కొలవరి కాలంలో పంచాయతీల ప్రాబల్యం వచ్చిన తరువాత "ఏం పంచాయతీ పెట్టుకొన్నారయ్యా?" అంటే మూకగా చేరి ఏ మల్లరిగా మాట్లాడుకొంటున్నారయ్యా అనే యెవగింపు టర్థము ద్యోతక మవుతున్నా, ఇందులోని పరమార్థంమాత్రము ఎవ్వరికైనా గోచరిస్తుంది. స్థానికులైనవా రంతా ఒకచోట చేరడము, గట్టిగా విషయా లాలోచించడం, మన కాచారముగాఉండి ఉండవలెననుటస్పష్టము. 'నా జేమి నీకు పంచాయతీ చెప్పేవాడా?' అనేది వెక్కిరింపుమాటగా తోచినా దీని పరమార్థంకూడా సులభంగానే ద్యోతక మవుతుంది. ప్రాతినిధ్యం నెత్తినవేసుకొని వాడు నీకు న్యాయం చెప్పేవాడా అనే యెత్తిపొడుపుగాదా యిది? కాబట్టి మనదేశములో పంచాయతీఅంటే తామే సమూహంగా చేరి ప్రజలందరూ మాట్లాడుకొనేదీ కలదనీ, ప్రాతినిధ్యమిచ్చి పనిచేయించడమూ కలదనీ స్పష్టీకరిస్తున్నాయి ఈవాక్యాలు. మానవుడు సంఘంగా చేరడానికీ, పరస్పరబాంధవ్యం పెంపుగొనడానికి సహజసాధనం భాష. కాబట్టి మన భాషలోనే పంచాయతీ ప్రాశస్త్యము కనిపిస్తుందని ఇంతవరకు వివరించడమయినది.

పంచాయతీల ప్రాచీనచరిత్ర

పంచాయతీలను గురించిన ప్రాతచరిత్ర వివరంగా ఇచ్చుట వ్రాయవలసినపని లేదు. గ్రామాలలో పంచాయతీ లేర్పడి సర్వసమష్టి ఆస్తిమీద అధికారం పెట్టుకొని సర్వవ్యవహారాలూ చూచుకుంటూ పన్నులనూళ్లతోకూడా చేసి యిస్తూ రావడముచేత మనప్రజలు రాము డేలినా - రావణు డేలినా మాకు చలనము లేదు, పొస్తునే నైతికధైర్యాన్ని సంపాదించి యుండినారని అందరు చరిత్రకారులును నేటివరకు వ్రాస్తూనే ఉన్నారు. బ్రిటిషువారు మనదేశా న్నాక్రమించుకొని గ్రామజీవితాన్ని విచ్ఛిన్నముచేసి కకావికలు పరచేవరకూ పంచాయతీలు సజీవంగానే ఉండినవని అందరూ ఒప్పుకొంటూనే ఉన్నారు. ఇటీవలి పరిశోధనలనుబట్టి గ్రామపరిపాలనకు పంచాయతీ ఒకటే ఉండేదనీ, సాధారణముగా గ్రామములో పరస్పర సహకారము చేసుకొని జీవించే అన్నివర్గాల పెద్దలును అందులో ఉండడముచేత న్యాయ విచారణకు సంబంధించిన చిల్లరవిషయాలు, గూడ సాక్ష్యము, వ్రాతలు, కోర్టేర్పడి విచారించడము లేకుండా ఇట్టి సశాస్త్ర ప్రక్రమ పద్ధతికి రాకుండానే – ఆపెద్ద లెవరో పిలిచి చెప్పడముతో పరిష్కార మగుచుండినవనీ, అట్లా పరిష్కారము కానివాటికి అప్పటి కప్పుడు పార్టీలసమ్మతితోను, ఆవశ్యకమయినప్పుడు చీట్లువేయడముమూలకముగాను న్యాయవిచారణ పంచాయతీ యేర్పరచేవారనీ, ఒకపంచాయతీ తీర్పువిషయములో వివాద కలిగితే రెండవపంచాయతీ యేర్పరచి

దానితీర్మానమే సాధారణంగా తుదితీర్మాన ముగా నిర్ణయించేవా రనీ తేలినది. పరిపాలన చేసే పంచాయతీల నిర్మాణవిషయమునందు గూడ అనేకవివరములు తెలియవచ్చినవి. కొన్ని కొన్నిచోట్ల పెద్దపల్లెలలో నేటి యూనియనులలోను మునిసిపాలిటీలలోను వలెనే వార్డు లేర్పరచబడి యుండినవనీ, ఒక్కొక్క శాఖలో పనిచేయడాని కొక్కొక్క కమిటీ ఏర్పడుతుండేదనీకూడ నిర్ణయ మయి నది. ఈదినం వేసినవిధంగా ప్రజలు వోట్లు వేస్తుండినారా అనేవిషయములో మాత్రము ఏవిధమయిన సాక్ష్యమూ కన్పించడములేదు. ఒండొరులయెడల గౌరవంతో సహనంతో శాంతంతో గ్రామ కార్యనిర్వహణములో ఒక్కొక్కపని కొక్కొక్కరుగా నడుము బిగించి ఏర్పడిన వర్గాలపెద్దలు (వీరినే కులా లన్నారు) పంచాయతీలో ఆపెత్తనంచేతనే సభ్యులుగా ఉన్నట్లు తోస్తుంది. అట్లాంటి పెత్తనము తనవర్గం తననడవడివిషయము నందు తృప్తిపడి ఆక్షేపించనియప్పుడే కలుగు తుందిగాని ఇతరత్ర కలుగదు. కాబట్టి అదీ ఒక విధమైన వోటే అనవచ్చును. ఇప్పుడు మనిషి నివసించే గ్రామభాగాన్ని పట్టి వోటు చీటీమూలకంగా ఏర్పడితే అప్పుడు మనిషి చేసేవృత్తినిబట్టి అందులో అతనికిగల గౌరవాన్నిబట్టి అతడుగా స్థాన భ్రష్టత్వం తన నడవడిచేత పొందేవరకు ప్రజల మనోగతమైన సమ్మతిచేత వోటు ఏర్పడుతూఉండే దన్నమాట. నేటిపరిస్థితు లలో ఆర్థికసమస్యలే బలవత్తమ మగుచుండ డము మనము చూస్తున్నాము. కర్షకులు స్థలమాహాత్మ్యంచేత వచ్చేవోట్లు, ధనికులు పెట్టుబడిదారులు కొట్టుకుపోతున్నారు; కాబట్టి, మా మా వర్గాలవారికిగా మాకు వోట్లియ్యండి అనేసందర్భా లేర్పడినవి. కాబట్టి ప్రాతకాలపు పంచాయతీ ప్రాతినిధ్యవిధానం లోని మూలసూత్రమునకు మనకు అర్థము కొంత గోచరించడానికి వీలుంది. అంత మాత్రంచేత ఆనాటి స్వరూపములోనే మన పంచాయతీలను నిర్మించగలమని ఎవ్వరును భ్రమపడవలదు.

గ్రామహానికి గ్రామసంస్థ

బ్రిటిషుప్రభుత్వపు చేతిలో నలిగి పంచా యతీలు నశించిపోయిననాటినుండి గ్రామ సీమలసౌభాగ్యముకొరకు, గ్రామములోనే పరిపాలనకేమి, న్యాయవిచారణకేమి, ఇతర కార్యాలకేమి సంస్థ లేర్పడి పని చేయవలె నను ఆందోళన జరుగుచునే వచ్చినది. ఎచ్చటో కూర్చున్న ప్రభుత్వం, ఎచ్చటో యేర్పడిన కోర్టు, ఎంతమంది నౌకరుల నేర్పరచుకొన్నా, గ్రామసీమలసౌభాగ్యం పెంచలేరనువాదము నిరంతరము వినిపించుచునేవచ్చినది. 'డి సెం ట్రలై జేషన్' అనేమాట చాలాకాలము మన దేశములోని రాజకీయవేత్తలు తారకమంత్ర ముగా పెట్టుకొంటూవచ్చినారు అనేరిటే స్థానికస్వపరిపాలనశాఖ యని మునిసిపాలిటీలు జిల్లాబోర్డులు వగైరా లేర్పడెను. ఇర్రిగేషన్ పంచాయతీ లేర్పడినవి. తరువాత గ్రామాల ఆర్థిక అవసరాల కొరకుని ౧౯౦౪లో కో ఆపరేటివు సొసైటీ లేర్పరచి వానినిర్వహణకు పంచాయతీ లేర్పడినవి. ౧౯౦౫-౦౬ సం వత్సరాలలో వందేమాతరం ఉద్యమ మారంభ మయ్యేటప్పటికి ప్రజలహక్కులు సాధించ వలెననే దృష్టి అంతటా వ్యాపించినది. ౧౯౧౩-వ సంవత్సరములో ఫారెస్టుపంచా యతీ లారంభమయినవి. ఈవిధంగా ప్రజల సంస్థలయెడల దృష్టి పారడంచేత ప్రాతపం చాయతీలపునరుద్ధరణ బలవత్తరము కాజొచ్చినది.

ప్రత్యక్ష పంచాయతీ శాసనము

౧౯౩౦-వ సంవత్సరమునుండి ప్రత్యక్ష పంచాయతీయుగము మరల ఆరంభమయినది. అప్పటికి జిల్లాబోర్డులు, తాలూకాబోర్డులు విరివిగా వ్యాప్తమయి యుండినగూడా గ్రా మాలమీది శ్రద్ధ వీరి కెక్కువగా లేదనడము స్పష్టమవుతూ ఉండినందున, స్థానికంగా ఊళ్లు శుభ్రముచేసుకోడానికి, రోడ్లు వేసుకో డానికి, దీపాలు పెట్టుకోడానికి, విద్యాలయాలు పెట్టుకొని నడుపుకోడానికి, వగైరాపనులన్ని టిని చేసుకోడానికి గ్రామాలవారి కోరికమీద పంచాయతీలు పెట్టుకోవచ్చుననీ, ఆపంచాయ తీలు గవర్నమెంటువా రేర్పరచేపంచాయతీల రిజిస్ట్రారుజనరలు అధీనములో నుండవలసినదనీ ౧౫-వ నంబరుశాసనము ౧౯౩౦ లో చేసిరి. గ్రామాల కవసరమగు పను లన్నిటిని జాబితా చేసి—వాగజముదు కొట్టివేయడముతో కూడ—అందులో అన్నిపనులుగాని, కొన్నిపనులు గాని, ఒకేపనిగాని నిర్వహించడానికి పంచా యతీ లేర్పడవచ్చునని నిర్ణయించిరి. ఈపం చాయతీ నిర్మాణమును నిర్వహించడానికి గౌరవ అర్గనైజరు లని పేరు పెట్టి గౌరవో ద్యోగులను రిజిస్ట్రారుజనరలు నియమించెను. దివాన్ బహదూరు ఎన్. గోపాలస్వామి అయ్యంగారు మొదటి రిజిస్ట్రారుజనరలుగా ఏర్పడిరి. శ్రీ టి. జి. రుద్రభట్టుగారు రెండవ వారు. కో ఆపరేటివు సొసైటీలు ఆరంభించి నప్పుడు గ్రామగ్రామానికి సొసైటీలు పెట్ట వలెనని ఎంత ఉత్సాహముతో పని జరిగెనో అంతకంటె ఎక్కువ ఉత్సాహముతో పంచా యతీల నిర్మాణము జరిగెను. వేలకు వేలు పంచాయతీ లేర్పడెను.

అదే ౧౯౩౦-వ సంవత్సరములోనే గ్రామ పంచాయతీకోర్టుల ఆక్టుకూడ నిర్మించిరి. ఈ కోర్టు లిప్పు డనేక గ్రామాలలో ఏర్పడి పని చేయుచున్నవి. కాన వీనివిషయ మిప్పట్టున ఎక్కువవిస్తారముగా వివరింప నక్కరలేదు.

౧౯౩౦-వ సంవత్సరపు ౧౫-వ శాసనము.

౧౯౩౦-లో ఆరంభమయిన గ్రామపంచా యతీలకు నియమితమైన ఆదాయమార్గా లేర్ప రచలేదు. సర్కారువా రిచ్చేగ్రాంటులు, గ్రామపు ఉమ్మడి ఆదాయాలుతప్ప ఇతరము లేమీ కన్పించలేదు. శాసనములో కొన్ని కొన్ని పన్నులు వేసుకోవచ్చునని వ్రాయు నేమో వ్రాసిరి. కాని పన్ను బరువు మోయ లేని రైతుపై మళ్లీ పన్ను వేయడం సాధ్యము కానిపనిగా ఉండినది. ఉమ్మడి ఆదాయాలు పల్లెటూళ్లలో తమస్వత్వము చేసుకొన్న పెద్ద మనుష్యు లనేకప్రాంతాలలో నున్నారు. వానిని పంచాయతీల ఉపయోగముకొరకు మార్చుకోవడముకూడ కష్టమయినది. అందు

చేత పంచాయతీలు విరివిగా ఏర్పడినా, కార్యసాధన చేయవలెనన్న దీక్షకూడా ఉండినా, కొన్నికొన్ని ప్రాంతాలలో తప్ప అంతటా పనిజరగడము కష్టమయినది. అట్లుండియుకూడ అనాటి యూనైటెడ్ గ్రామపంచాయతీలు చేసినపని అద్భుతముగానే కన్పించినది.

ఆయాక్టుక్రింద గ్రామ పంచాయతీలు, గుంటూరు, సేలము, పడమటి గోదావరి ఉత్తర ఆర్కాటు, అనంతపురములవంటి జిల్లాలలో చాల విస్తారముగా స్థాపితమయినవి. ఆరువేలపంచాయతీలు మొత్తముమీద నిర్మితమయినవి. నేడు వేలకు పైబడియున్నవి.

ఈ గ్రామపంచాయతీలు బహుశ్రద్ధగా చేసినపని విద్యాలయముల నిర్వహణ. క్రొత్త విద్యాలయాలు పెట్టడము, విద్యాలయాలకు భవనాలు కట్టించడము, గ్రామాలలో చదువులయెడల అభిమానము పుట్టించడము, ఈ పంచాయతీలు చక్కగా జరిపినవి. ౧౯౨౪-౨౫-వ సంవత్సరములో గ్రామపంచాయతీలు తమస్కూళ్లు నడుపుకొనడమేగాక (ఒకప్పుడు వీనిసంఖ్య ౨౦౦౦ వరకుండినది), ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూళ్లను కొన్నిచోట్ల చూచుకొనుచుండినవి, కొన్నిచోట్ల తాలూకాబోర్డు స్కూళ్లను వాని ఏజంట్లుగా నిర్వహించినవి. కొన్నిచోట్ల నిర్బంధవిద్యావిధానమును నిర్వహించినవి.

పంచాయతీలు విద్యావిధానము విషయములో నడిపిన కార్యక్రమమువిషయమయి మొదటిసంవత్సరపు అనుభవముతోనే అప్పటి రిజిస్ట్రారుగారలుగా క్రిందిరీతిగా వ్రాసిరి.

"ఇప్పటి విధానముక్రింద విద్యాలయాల నుపక్రమించియుండు పంచాయతీ లన్నీ కూడ వానియభివృద్ధియం దెక్కువశ్రద్ధ చూపినవి. వీనికి భవనాలు సంపాదించడములోను, ఉదారముగా ఇతరసామగ్రిలా చేర్చడములోను ఎక్కువ ఆసక్తిస్థితితో పనిచేసినవి. మొదటి సంవత్సరపుటనుభవము చాల ఉత్సాహజనకంగా ఉంది. ప్రాథమికపాఠశాలలను నిర్వహించడమును గ్రామపంచాయతీల వశము చేసినయెడల వానిక్రమాభివృద్ధికలుగునని అందుకయ్యే వ్యయభారము న్యాయరీతిగా పంపకము కావడానికి అవకాశ ముండవచ్చునని ఎదురు చూచినవారి యాశలు కొంత పూర్తి కావడము సంభవించినది."

ప్రాథమిక పాఠశాలల విషయమందేగాక గ్రంథాలయముల నిర్వహణమునందును గ్రామ పంచాయతీలు అభినివేశము కనుపరచినవి. అందుకని సంవత్సరము సంవత్సరమును రు. ౫,౦౦౦, అథవా రు. ౧౦,౦౦౦ ప్రత్యేక విరాళములు గవర్నమెంటు ఇచ్చినా రనడమే దీనికి తార్కాణము.

రోడ్లు, దీపాలు, గ్రామపారిశుద్ధ్యము విషయాలలో గొప్పశ్రద్ధతో పనిచేసిన పంచాయితీలును ఎన్నియో ఉండినవి.

కాని పైని వివరించినరీతిగా వీనికి నియమితమైన ఆదాయము లేకపోవడముచేత గవర్నమెంటువారి గ్రాంటుల మీదనే ఆధారపడడము ముఖ్యమయినందున ఇట్టి ఇట్టిపనులు తప్పక గ్రామపంచాయతీలు చేయవలెనను నిర్బంధము లేకపోయినందున నీదలూ, విజ్ఞాన వికాసాలు తక్కువైనవారూ నివసించే ప్రాంతాలలో ఎక్కువపని చేయడమునకు వీలుగాక వీనిపని పాడుపడేటి పన్నేరంక్రింద ఏర్పడింది. అందువల్ల లెక్కకు ౬౦౦౦వేల పంచాయతీ లున్నా కార్యసాధన ఏకాంతమైనా చేయగల పంచాయతీలు చాలా తక్కువవని కన్పించినవి. నాటికి ఏపటో పదునైనో కళాపూర్ణముగా నున్నట్లు కన్పించినవి.

లోకల్ బోర్డులలో పంచాయతీలు

౧౯౨౦-వ సంవత్సరపు ఆక్టులోని ఈ లోపములు స్పష్టముగా కన్పించడమే కాకుండా గ్రామాలలో వేరువేరు పేర్లతో ఏర్పడిన ఇతరసంస్థలు-ఫారెస్టు పంచాయతీ, ఇరిగేషన్ పంచాయతీ, పంచాయతీకోర్టు, ధర్మాదాయములకమిటీ-ఇత్యాదు లన్నిటికిని ఎన్నికలు పెట్టడముమూలకముగాను ఒకటితో నొకటి సంబంధములేని స్థితిలో పనిచేయడము చేతను ఈయన్నింటి కార్యక్రమాన్ని కేంద్రీకరించే సంస్థ గ్రామ పంచాయతీ పేరట గ్రామములో ఉండడము ప్రజల కనుకూలముగా నుండుననీ, క్రమముగా ప్రాతకాలపు పంచాయతీల స్వరూపమును మరల ప్రత్యక్షము చేయడానికి వీలవుతుందనీ ౧౯౨౬లో శాసనసభలు ప్రవేశించిన కాంగ్రెసుసభ్యులకు కొందరికి తోచినది. ఇతరపార్టీలలోనివారికి కిని గ్రామపంచాయతీల కొక నవీనస్థానము కల్పింపవలసియున్నదనడము అర్థమయియుండినది.

౧౯౩౦-వ సంవత్సరములో ౧౯౨౦-వ సంవత్సరపు గ్రామపంచాయతీల ఆక్టును రద్దుచేసి పంచాయతీలను లోకలుబోర్డుల ఆక్టులో జిల్లాబోర్డు తాలూకాబోర్డులతో పాటు స్థానికపరిపాలనలోని మూడవ యంగముగా అంగీకరించుచూ లోకలుబోర్డు శాసనమును సవరించిరి. అప్పటి శాసనసభలో కాంగ్రెసువారు అధికారము వహింపలేదు. జిల్లాబోర్డు ప్రెసిడెంట్లు తాలూకాబోర్డు ప్రెసిడెంట్లు ఎక్కువమంది సభ్యులుగా నున్నారు. కాబట్టి గ్రామప్రజలను సర్వవిషయాలలోను వారిప్రదేశములలో స్వతంత్రాధికారులను చేయవలసిన దనే ఉద్దేశముతో తెచ్చిన సవరణలు అంగీకృతములు కాలేదు. వేయిజనాభాగల ప్రతిగ్రామమునకును పంచాయతీలు నిర్బంధముగా పెట్టవలెననీ, ఈపంచాయతీల ప్రాతినిధ్యముతోనే తాలూకాసంఘాలు జిల్లాసంఘాలు ఏర్పడవలెననీ, జిల్లాబోర్డు తాలూకాబోర్డులకు గ్రామపంచాయతీలమీద అధికారము లుండరాదనీ, లోకలుబోర్డుల ఆదాయములో ఎక్కువభాగము ఎక్సైజు ఆదాయములో కొంతభాగము పంచాయతీలకు చెందవలెననీ, ఫారెస్టు, ఇరిగేషను ఇత్యాదులకు వేరువేరే పంచాయతీలు పెట్టకుండా అన్నిటికిని గ్రామపంచాయతీనే ఆధారము చేసి రివిన్యూవారిచేతులలోను ఫారెస్టు

డిపార్టుమెంటు చేతులలోను ఇతర డిపార్టుమెంటుచేతులలోను ఉన్న గ్రామనియమకార్యాలు, పోరంబోకులు, గ్రామకర్తాలు, డొంకలు, కాలువలు, చెరువులు, కుంటలు, అడవులు, వగైరా సమష్టిఆస్తి గ్రామపంచాయతీలకు చెందిపోవలె ననీ ఆసించినవారి యాశలు ఆచట్టములో ఫలించలేదు. కాని లోకల్ బోర్డుల సెస్సు ౧-౧-౬లో అర్ధశా పంచాయతీకి చెందవలసిన దనియు, కొన్ని కొన్నిపన్నులు వేసి పంచాయతీలకు ద్రవ్యోపపత్తి కలిగింపవచ్చు ననియు ప్రభుత్వమువారి ఉత్తరువు ననుసరించి ఎచ్చటనైనను పంచాయతీలేర్పరచవచ్చు ననియు ఈసంస్థలకు సంబంధించి జాయింటు కమిటీలని సమష్టిసంఘా లేర్పడవచ్చు ననియు, అదివరకు జిల్లాబోర్డులు మునిసిపాలిటీలు చేస్తూఉండిన పనులేగాక గవర్నమెంటువారు పంచాయతీలకు గ్రామాటవులు, ఇరిగేషనులు, గవర్నమెంటు ధర్మములు వేనినైనను నిర్వహించుట కిచ్చివేయవచ్చు ననియు, ఇతరస్థానికసంస్థలు ప్రజాసంస్థలు తాము చేసేపనులు పంచాయతీలద్వారా చేయవచ్చు ననియు, గ్రామానికి అనుకూలమైన పన్ను అని ఏది తోచినా గవర్నమెంటువారు అనుమతిస్తే గ్రామావసరాలకుగాను విధింపవచ్చు ననియు ఇన్నిఏర్పాటులును ఆచట్టములో చేర్చబడెను. కాని ఇన్ని ప్రభుత్వమువారు తలచుకుంటే యేర్పడేపనులు; లేకపోతే కానివి. వారు తలచుకోలేదు. ఇవి కాలేదు.

౧౯౩౦-వ సం. పు ఆక్టేల పనిచేయలేదు ?

వారు తలచుకోకుండా ఉండడానికి కొన్నికారణాలు కలిగినవి. ప్రజలసంస్థలు ఎక్కువావడము బలవంతులకు బ్రిటిషునిరంకుశాధికారులకు గిట్టకపోవడ మని సహజంగా చెప్పే మొదటి కారణము. అది నిజమని నమ్మదగినది కూడాను. రెండవది పంచాయతీ రిజిస్ట్రారు జనరలుపదవిని తీసివేసి లోకలుబోర్డులు మునిసిపాలిటీలు అన్నిటికీ లోకలుబోర్డుల ఇనస్పెక్టరును అధికారిని చేయడము. పంచాయతీలను లోకలుబోర్డులలో చేర్చడముచేత ఈపని చేయవలసివచ్చిన దనడము సత్యమే. గవర్నమెంటుకు శ్రద్ధ ఉంటే ఈకారణం ఆటంకమయి యుండవక్కరలేదు. అయితే లోకలుబోర్డుల ఇనస్పెక్టరులక్రింద పనిచేయవలసిన పంచాయతీఆఫీసరులను తాము దబ్బిచ్చి నియమింప తలపెట్టిన గవర్నమెంటు కూడను వీరిని జిల్లాబోర్డుక్రింది నౌకరులను చేసివేసిరి. అదీగాక చట్టములోనే, తాలూకాబోర్డు లున్నంతకాలము పంచాయతులను వానికిని జిల్లాబోర్డులకును, అవి పోయిన తరువాత జిల్లాబోర్డులకును అంకితముచేసిరి. ఈయన్నిటిద్వారా పంచాయతీలకు జరిగిన ఉపకారము సున్న, నిరోధమువాత్రము మిన్న. సర్కారువారి రూల్సు చేసే అధికారము లోకలుబోర్డుల ఇనస్పెక్టరుకు సంక్రమించడము, అతనికి ఆతనిడిపార్టుమెంటుకు జిల్లాబోర్డులకు దగ్గరిచుట్టరిక ముండడము, జిల్లాబోర్డులలోని పార్టీలమూలకంగా పంచాయతీఆఫీసర్లు అధికారంలో ఉండే పార్టీ అంశగల జిల్లాబోర్డు ప్రెసిడెంటుల తరువాత తామే బోర్డా చలాయించేవార లనుకొని గ్రామపంచాయతీలకు మిత్రులు, సచివులు, బాంధవులుగా నుండడము మానుకొని యాజమాన్యము వహించడము జరిగెను. పంచాయతీల యభివృద్ధితో జిల్లాబోర్డుల ప్రాముఖ్యము నశించుననే సహజమైన భయముచేత జిల్లాబోర్డులకు పంచాయతీల ప్రత్యేకాభివృద్ధి దీక్ష లేకపోవడము కలిగినది. అందులో ఆశ్చర్య మేమియు లేదుగాని ఒక్కఫలము మాత్రము తప్పలేదు. తాలూకాబోర్డు జిల్లాబోర్డు పంచాయతీల ఆఫీసర్లు లోకలుబోర్డు ఇనస్పెక్టరు గవర్నమెంటు అను పంచశక్తి పరంపరలో దిన ముకగవర్నమెంటు ఉత్తరువు గంటకొకరీతినా పడి పంచాయతీలకు గల కొద్దిస్వాతంత్ర్యాలు కట్టుబడిపోయి అవి కదలుటకు మెదలుటకులేని పరిస్థితులు కల్పితమయిపోయినవి. ఉద కొకపత్రికకు చందా యిచ్చుకొనుటకుగూడ వానికి స్వాతంత్ర్యము లేకపోయినది. ఆ యుత్తరువుమాత్ర మిటీవలనే రద్దయినది. ఉత్తరువులవలన కలిగిన నిరోధ మొకటే నిరోధ మనుకొనవలదు. పంచాయతీలకు ప్రభుత్వమువా రిచ్చుచుండిన గ్రాంటులు స్థిరపరుచుకొనిపోయినవి. లోకలుబోర్డు నిర్మాణము వగైరాలమాట యెట్లున్నా కూడను గ్రంథాలయాల కిచ్చుచున్న గ్రాంటు కూడా అదృశ్యమయినది. మరియొకసంగతి. లోకలుబోర్డుల ఆజ్ఞక్రిందికి పంచాయతీలను తేవడానికిపూర్వమే అచ్చటచ్చట పది పదిగ ఇరువది యిరువదిగ పంచాయతీలు చేరి జాయింటుకమిటీ లేర్పరచుకొని వానిమూలకముగా మంచిమంచి మేధావు లయిన స్థానికులకు గ్రామములసేవ కవకాశము కలిగి చక్కనిపని ఆరంభ మయి యుండినది. ౧౯౩౦-వ సంవత్సరము శాసనములో జాయింటుకమిటీ లేర్పడడానికి అవకాశ మున్నందున తరువాతకూడ ఆపని బాగా చురుకుగా జరిగినది. నెల్లూరుజిల్లాలో నామకల్లు, తూర్పుగోదావరిజిల్లాలో ఆలమూరు, ఉత్తర ఆర్కాటులో పెద్దూరు మొదలగు జాయింటుకమిటీలు అద్భుతముగా పని జరిపినవి. గుంటూరుజిల్లా అంతటా జాయింటుకమిటీ లేర్పడడమునకొరకు గొప్ప ప్రచారము సాగినది. కాని జాయింటుకమిటీ పెత్తనము జిల్లాబోర్డుల పెత్తనానికి పంచాయతీఆఫీసర్ల కొరతనానికి ఆటంకములు కాబట్టో మరి యేకారణముచేతనో శ్రీ బొబ్బిలి రాజాగారి ముఖ్యమంత్రిత్వకాలములో జాయింటుకమిటీలు ఏర్పడడము శాసనవిరోధమని సర్కారువారు జాయింటుకమిటీల ఉద్యమమును చంపివేసిరి. ఎన్ని విశ్వప్రయత్నములు చేసినను జాయింటుకమిటీ లేర్పరచడము శాసనవిరోధము కాదని ఇప్పటికిని కాంగ్రెసుప్రభుత్వమువారుకూడ ప్రకటించి యుండలేదు.

పంచాయతీల ఆందోళన; వారు కోరే చట్టము

దేశములో కలిగియుండు ప్రజలవికాసము కారణముగా పంచాయతీలవా రందరునుఏకమై తమఅభిప్రాయములను వ్యక్తపరచే ఉపాయములను వెదకుకొనుచునే యున్నారు



ఏప్రిల్ నెలలో విడుదల

శ్రీ శారదా రాయలసీమ ఫిలిమ్స్‌వారి

జయప్రద

డైరెక్టరు :—

చిత్రపు

నరసింహారావు.

మ్యూజికల్ డైరెక్టరు :—

మాస్టర్

ఎస్. రాజేశ్వరరావు.

నటీనటవర్గము :

సి. యస్. ఆర్,	నరసింహారావు,
యశోద,	బైరెడ్డి,
లలిత,	కమాల్,
సంపూర్ణ,	మాస్టర్ సత్యం,
కుందాపిచ్చయ్య,	సూరి.

ఈటాకీలోని గీతమును

హిస్‌మాస్టర్స్ వాయిస్ ప్లేట్లలో వినండి!

For bookings

Sree Sarada Rayalaseema Films Ltd.,

No. 6. Harrington Road,
Chetpat, MADRAS.



౧౯౩౨-వ సంవత్సరము ప్రాంతమునుంచే మద్రాసు రాష్ట్రీయపంచాయతీల యూనియను స్థాపితమయి పనిచేయుచున్నది. ఇది స్థాపితము కావడానికి కొద్దిగా పూర్వమే 'గ్రామపంచాయతీ' యను పత్రికను మద్రాసు ప్రావిన్షియల్ కో ఆపరేటివు యూనియన్ వారు, అన్ని పంచాయతీలపరముగా, సంవత్సరమునకు పైబడి, ఇంగ్లీషు, తెలుగు, అరవములలో చక్కగా నడిపి పని చేసిరి. పంచాయతీల సంఘ మేర్పడినపిదప వీరికృషి మూలకముగా ౧౯౩౭లో జాయింటుకమిటీలకు పునర్జన్మము కల్గినట్లయి మద్రాసు శాసనసభలో శాసనమున కొకరీతి సవరణ జరిగెను. దానివలనను ప్రయోజనము లేకపోయినది. తాలూకాబోర్డులు రద్దయినపుడు సెస్సులలో వానికి చెందవలసినభాగము జిల్లాబోర్డు కివ్వనుండెగా దానిని పంచాయతీల కిమ్మనుచు ఈ పంచాయతీ యూనియనువారే పరిశ్రమచేసిరి.

౧౯౩౭లో కాంగ్రెసుప్రభుత్వము ఏర్పడడముతో మనకిక పంచాయతీరాజ్యము త్వరలో ఏర్పడునుందనే విశ్వాసము ప్రజలకు, నాతోటి పంచాయతీరాజ్యాభిమానులకు కలిగినది. ౧౯౩౮-వ సంవత్సరారంభమున చెన్నపట్టణములో మనకోస్తాలోని పంచాయతీల ప్రతినిధులసమావేశము జరుపునట్లుగా ప్రావిన్షియల్ యూనియనువారు నిశ్చయించిరి. కాంగ్రెసు రాజ్యారంభములోని మొదటిసభ యగుటచే ఈ సమావేశానికి వచ్చే ప్రతినిధులఖర్చులు పంచాయతీలవారు పెట్టుకోవచ్చునని అప్పటి లోకలుబోర్డుల ఇనస్పెక్టరు శ్రీ ప్రాటీగారు ఉత్తరువిచ్చిరి.

౧౯౩౮-వ సంవత్సరము మొదటిమాసమునందే, అంటే జనవరిలోనే, మహాసమావేశము జరిగినది. ౩౦౦౦లకు పైబడి ప్రతినిధులు హాజరైనారు. వీరు ఏకకంఠముగా జిల్లాబోర్డులు రద్దుకావలెనన్నారు. జిల్లా కార్యనిర్వహణకు పంచాయతీలే ఆధారభూతములనబట్టి శాసన మేర్పడవలెనను మద్దేశముతో ప్రభుత్వమువారు తేయేవివరములతో బిల్లు పెట్టవలెనో ఆ పూర్తివివరము లన్నిటిని అన్ని తీర్మానములుగా నాలోచించి నిర్మించి నిర్ణయించినారు. ఆసమావేశము జరిగిన వెంటనే ఈరాష్ట్రీయసంఘమువారు 'గ్రామపంచాయతీపత్రిక' యనునొక మాసపత్రిక ప్రకటింప నారంభించిరి.

మహాసభవారు పంచాయతీ బిల్లుకొరకు చేసిన తీర్మానముల ననుసరించి తమపరముగా ఒకబిల్లునే సిద్ధముచేసి ౧౯౩౮ వ సంవత్సరము ఆగష్టుమాసపు సంచికగా వెలువరించిరి. వారీబిల్లును తొమ్మిదధ్యాయములక్రింద విభాగించిరి. మొదటి అధ్యాయమున బిల్లులో ఉపయోగించుపదముల నిర్వచనము వగైరా లున్నవి. రెండవ అధ్యాయమున పంచాయతీల నిర్మాణమునకు ఏర్పాటులు గలవు. అందులో ముఖ్యము: పంచాయతీ పరిపాలన అంతటను ఏర్పడవలెను, వయోజనవోటుమీద ఎన్నికలు జరుగవలెను. సభ్యులందరు ఎన్నుకోబడినవారే ఉండవలెను, అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు ఎన్నుకోబడినవారుండవలెను. పంచాయతీ అధికారములు ధర్మములు మూడవ అధ్యాయమునందు చెప్పినారు. ఇది వరలో లోకలుబోర్డుల ఆక్టులో చెప్పిన నిర్బంధ ఐచ్ఛిక ధర్మములుగాక అడవుల పరిపాలన ఇరిగేషన్ పరిపాలన చేర్చినారు. గ్రామనౌకరులమీద శిస్తువసూలు వగైరాల మీద తనిఖీ — ఇవన్నియు చేర్చినారు; అంటే ఇకమీద ఫారెస్టు పంచాయతీలని ఇరిగేషన్ పంచాయతీ లని లేక వగైరా వేరువేరు పంచాయతీ లుండడానికి వీలులేదు. తొమ్మిదవ అధ్యాయము సివిల్ క్రిమినలు న్యాయవిచారణ గ్రామ పంచాయతీల స్వాధీనము చేయవలసినదని కోరడము చేత పంచాయతీ కోర్టులు గ్రామమునసబు కోర్టులు రద్దగును. ప్రాతిశాసనములో ఉన్నట్లే గవర్నమెంటువారుగాని ఇతర స్థానిక సంస్థలుగాని వేరే వ్యక్తులు, సంఘములుగాని ఏపనినైనను పంచాయతీలద్వారా చేయించవచ్చును. ధర్మాదాయములతో కూడ చేర్చియుండడముచేత పంచాయతీరాజ్యము గ్రామములలో పూర్ణముగా ఉండడానికి అవకాశమున్నది. నాలుగవ అధ్యాయములో జాయింటుకమిటీలు నిర్బంధముగా ఏర్పరచితీరవలె నన్నారు. కాబట్టి జిల్లా అంతటికి పంచాయతీరాజ్యము వ్యాపించవలెనని సూచించినారు. అయిదు, ఆరవఅధ్యాయాలలో పంచాయతీ ఆస్తిఖండముల వివరించినారు. గ్రామములోని సర్కారు ఆస్తి అంతా భూమి, కొండలు, చేను, అడవి, కాలువ, గని, కుంట, వగైరాలు పంచాయతీవి. ఒక్కొక్కప్పుడు ప్రభుత్వము తాను పెట్టుకొనే పంచాయతీశాఖ అధికారులను లక్ష్యముగా ఇచ్చే ఇతరు లెవ్వరును ఈ ఆస్తిని ఉపయోగించుకొనుటకు హక్కును కలుగజేయకూడదు. తాము కావలెనన్నచో పన్నులు పంచాయతీ చేతులలో వానికి అధికారముండెగా సర్కారు, జమీందారీ గ్రామములందు ఇనాముభూములలో కందాయాలు, శిస్తు అంతా ౧-౧-౬ పంచాయతీకి చెందవలెను. చేలపంటలు వగైరాల ఫలము, అపరాధాలు వగైరాలు, గ్రామములో జరిగేపనులకు — చదువులసెస్సు ఇతరసెస్సులతో కూడ — గవర్నమెంటువారిచ్చే గ్రాంటులు ఇన్నీ గ్రామపంచాయతీఖండములో చేరవలెను. ఏడవ అధ్యాయములో పంచాయతీల కుండదగిన పరిపాలనాధికారములు వివరించినారు

ఎనిమిదవ అధ్యాయమున పంచాయతీలపై తనిఖీవివరణ మున్నది. పూర్వమునందువలె పంచాయతీల రిజిస్ట్రారుజనరల్ ఏర్పడవలెను. జిల్లాపంచాయతీ ఉద్యోగియులు వగైరాలను ప్రభుత్వము నియమించవలెను. వారు రిజిస్ట్రారుజనరలుక్రింద పని చేయవలెను. వీరి ద్వారా తప్ప ఇంకొకవిధముగా నెవ్వరును పంచాయతీలపై అధికారులు కాకూడదు. పదకొండవ అధ్యాయములో వ్యాజ్యములు, ప్రాసిక్యూషనులు వగైరాలనుగూర్చియు చెప్పినారు.

గ్రామ పునర్నిర్మాణము

గ్రామపునర్నిర్మాణ మనుపేరిట అనేక రీతుల అనేక పేర్లతో, వయోజనవిద్యతో కూడ పనిచేయడము సంభవించుచున్నది. కేంద్రీకృత ప్రయత్నము లేకపోవడముచేత ఇది యొక్కువ ఫలప్రదము కావడము లేదు. మదరాసు గవర్నమెంటువారి వ్యవసాయ, సహకార, వైద్య, ఆరోగ్య, పశుచికిత్సాశాఖలే యేకముఖముగా ఆలోచించి పనిచేయడములేదని గొప్పఫిర్యాదు చాలకాలముగా నున్నది. ద్వంద్వప్రభుత్వమున్నప్పు డెట్లు జరిగినా కాంగ్రెసుప్రభుత్వ మేర్పడినతరువాత వ్యర్థప్రయత్నము ముండరాదు. గ్రామమునకును ఈమాటయే యవ్వయించును. గ్రామపంచాయతీని కేంద్రముచేసి పనిచేయవలసిన ఆవశ్యకత కలిగినదనడము అర్థముకాగలదు.

గాంధీజీ చూపిన దోవ

(అవంతిబోంధు) సంస్థానములో ప్రజాప్రభుత్వప్రకటన చేయించు అసంస్థానాధీశ్వరుడు గాంధీజీనాయకత్వమున వేసిన పంచాయతీప్రణాళిక మనకు తారకము కాదగియున్నది. పంచాయతీలే అచట స్వరాజ్య సంస్థలు. అందులోనుండే తాలూకాసంస్థలు. వానిలోనుండే రాజ్యశాసనసభ. అందులోనుండే కార్యనిర్వాహకమంత్రులు.- రాజ్యాదాయమునందు సగము పంచాయతీలది. దీనితో కూడ ప్రజ లందరిని అనుమానములలో అక్షరజ్ఞులను చేసిరి.

ఈ కోస్తాలో మద్రాసుశాస్త్రీయ పంచాయతీల యూనియన్ వారు తమ బిల్లులో కోరినది ఇంతకంటె ఎక్కువేమున్నది? వారు కోరినది నిజముగా ఇంతకంటె చాల తక్కువ. కాంగ్రెసుమంత్రు లింకా యీ విషయమున ఆలసింపరాదు. ఆలసించుటకు వీలులేదు.

పని పన్ను

యూనియన్ వారి బిల్లును ప్రభుత్వమువారాలోచించేటప్పుడు కొద్దిపాటి సవరణలు పొందవలసియుండును. కాని పన్నులవిషయములో మాత్ర మొకమాట చెప్పవలెను. డబ్బు పన్ను లికముందు పెంచడానికి వీలులేదు. పెంచరాదు. ప్రజ లిప్పుడే క్రుంగిపోతున్నారు. కాని ప్రాచీనాచారముగా మనదేశములో గ్రామ సమష్టికార్యాలకు గ్రామమువా రందరును దేహపరిశ్రమచేయుటను కలదు. 'సోమవారదళాలు' అని పేరుపెట్టి ప్రతికుటుంబమువారును ఒక్క మనిషిచొప్పున వారమున కొకదినము చేయవలెనని నిర్బంధము పెట్టి, లేకపోతే సంవత్సరమునకు ఇన్ని రూపాయలపన్ను వేస్తామని నిర్ణయించి, మైసూరు ప్రభుత్వమువారు అచ్చటి గ్రామాలంతటా పంచాయతీలు పెట్టి యేర్పరచి గ్రామములకు రోడ్లు వేయించినారు. గ్రామముఖములు సుందరపరచినారు. గ్రామములోని మురుగుడుగుంటలు పల్లములు పూడ్చినారు. తక్కినవిషయములు అచ్చట నేమియున్నను నుండు గాక! మనము ఈవిషయము వారివద్దనుండి గ్రహింపదగినది. మన ప్రభుత్వమువారు త్వరగా పంచాయతీబిల్లు పెట్టుదురు గాకయనియు, అందులో ఈసూత్ర మిముడ్తురు గాక యనియు నాప్రత్యేకముకోరిక.

వెంటనే పని పూనవలెను

క్రొత్తబిల్లు పెట్టకుండగనే ప్రాతచట్టము క్రిందనే గవర్నమెంటువారు తలచుకొంటే అన్ని పనులును పంచాయతీలచేత చేయించడానికి వీలున్నదని పైననే వ్రాసితిని. వారు అన్నిచోట్లను పంచాయతీ లేర్పరచుటకును వీలున్నది. కాబట్టి క్రొత్తచట్ట మేర్పరచే వరకు ప్రాతచట్టములో ఎంతెంత పంచాయతీల మూలకముగా పరిశ్రమ చేయించవలెనో మంత్రులు కూర్చొని ఆలోచించితే కావలసినంతపని చేయవచ్చును. జాయింటుకమిటీ లేర్పరచడానికి వెంటనే ఉత్తరువులు వేస్తే వానిమూలకంగాను చాలాపని సాగడానికి అవకాశ మున్నది. ఈపనికి మంత్రిసత్తములకు మేలొక్కల్పుట పంచాయతీ అభిమానుల విధి.



కాశ్మీరసంస్థానము

సురవరం ప్రతాపరెడ్డి

అందమైనపూలు—మురికిజనులు

ప్రభువుహిందువు—ప్రజలు ముసల్మానులు

ప్రదేశము ఆరోగ్యప్రదము—ప్రజలు రోగగ్రస్తులు

ముసల్మానులకు బాధ్యతాయుత ప్రభుత్వము కావలెను—

హిందువులకు అవసరములేదు

కాశ్మీరము—హైదరాబాదు—రెండును పరస్పరగుణపాఠము నేర్పునట్టివి



ఇప్పటి కాశ్మీర సంస్థానాధిపతులు

మొత్తము ౫౬౨ దేశీయసంస్థానములలో హైద్రాబాదురాష్ట్రము అన్నిటికన్న పెద్దదని అందరును అనుకుందురు. వైశాల్యమునుబట్టి చూచినచో దాని అంతకన్న మించిన సంస్థాన మింకొకటి కలదు. అది కాశ్మీరసంస్థానము. హైద్రాబాదు సంస్థానవైశాల్యము ౮౨,౬౯౮ చదరపుమైళ్లు. కాశ్మీరసంస్థానవైశాల్యము ౮౪,౪౭౧ చదరపుమైళ్లు; అనగా హైద్రాబాదుసంస్థానముకన్న ౧,౭౭౩ చదరపుమైళ్ల వైశాల్యము ఎక్కువగా కాశ్మీరములో ఉన్నది. ఇట్లు వైశాల్యములో పెద్దదైనను కాశ్మీరసంస్థాన జనసంఖ్యమాత్రము చాల కొద్దిగా ఉన్నది. కారణమేమనగా కాశ్మీరము హిమాలయ పర్వతములో నున్నది. అంతయు పర్వతమయమే. సంవత్సరములో ఆరునెలలు నిరంతరము చలి, మంచు ఉండును. ఆసంస్థానపు హద్దులు అటు అఫ్గనిస్థానమువరకు, ఇటు పంజాబువరకును వ్యాపించినవి. జనులు చాల బీదవారు. పన్నులభారము భరింపరానిదై యున్నది. జనులలో చాల మురికితనము గలదు. అనేకులు కొత్తబట్టలు కట్టుకొనిన ఇంచుమించు అవి చినిగిపోవువరకును ఉతుకరు. స్నానముచేయుటకూడ చాల తక్కువ. అనేకులు ఇంచుమించు నెల కొకమారు స్నానము చేయుదురు. జనుల భోజనము విశేషముగా మాంసము చేపలు రొట్టెలు. అక్కడి హిందువులలో కాయస్థులవంటి పైజాతులుకూడ చేపలు తిందురని ప్ర

టీకి. హిందూముసల్మానుహోటలులు కొన్ని తావులలో ఒకటిప్రక్కన నొకటిగా నుండును. ఒక ప్రక్క మాంసపాకము జరుగుచుండును. దానిప్రక్కననే హిందువుల శాకాహారముకూడ సిద్ధమగుచుండును. కాశ్మీరమునకు ముఖ్యపట్టణము "శ్రీనగరము". ఇది పర్వతములలో నున్నది. పూర్వమునుండియు ఇదియే ముఖ్యపట్టణము.

సంస్కృతమందు సాహిత్యాభిరుచిగలవారు కల్హణుని రాజతరంగిణియను గ్రంథమును చదివియుందురు. అందు కాశ్మీర దేశచరిత్ర మహాభారతకాలమునుండి క్రీ. శ. ౧౧౨౦ వరకు వ్రాయబడినది. అది ఉత్తమ కవితాగ్రంథమేకాక సత్యమైన చారిత్రకగ్రంథ మనియు పాశ్చాత్యులచేతను ప్రశంసింపబడినది. క్రీ. శ. ౧౨౫౦ తర్వాత కాశ్మీరచరిత్ర మారుచు వచ్చినది. ముసల్మానుల దండయాత్రలు ప్రారంభ మయ్యెను. వారితాకుడు సంపూర్ణముగా అభాగముమీదనే బలముగా తగులుచు వచ్చెను. తద్ద్వారా అచ్చటి హిందువులు క్రమముగా ముసల్మానులైరి. రాజ్యచరిత్ర అనేకవిధాల మారుచు వచ్చెను. ఆచరిత్ర ప్రకృతపరిస్థితులకు సంబంధము లేనందున దాని విస్తృతముగా వ్రాయ నవసరములేదు.

కాశ్మీరము చాల సుందరప్రదేశము. పర్వతాలు, నదులు, అరణ్యాలు, సరస్సులు, సుందరప్రకృతి, పచ్చిపువ్వులు, సమృద్ధిగా పండు అడవిపండ్లు, మంచిచలువ, ఇవన్నియు పాశ్చాత్యులను విశేషముగా ఆకర్షించుచున్నవి. ఎండకాలములో ధనికు లనేకులు కాశ్మీరములో నివాసమునకై వెళ్లుచుందురు.

కాశ్మీరవిషయము వ్రాయుటకు ముందు దానికిని మన హైద్రాబాదు నకునుగల తారతమ్యము కొన్ని అంకెలతో చూపింతును.

	కాశ్మీరము	హైద్రాబాదు
వైశాల్యము	౮౫౮౮౫ చ. మైళ్లు	౮౨౬౯౮ చ. మైళ్లు
జనసంఖ్య	౩౬,౪౬,౨౪౩	౧కోటి -౪లక్షలచిల్లర
ప్రతిచదరపుమైలుకు	౪౩మంది	౧౭౩మంది
నగరములు	౩౯	౯౮
పల్లెలు	౮౯౦౩	౨౧,౭౫౦
ముసల్మానులు	౨౮,౧౭,౬౯౬	౧౫,౩౫,౦౦౦
హిందువులు	౨౬,౩౮,౨౨౨	౧,౨[illegible],౦౦,౦౦౧
సిక్కులు	౫౦,౬౬౨	౫,౧౭౮
బౌద్ధులు	౩౮,౨౨౪	౫౨
క్రైస్తవులు	౨౨౬	౧,౫౧,౦౦౦
జైనులు	౫౯౭	౨౧,౫౪౩
ముసల్మానులు నూటికి సుమారు	౭౫	౧౧
హిందువులు నూటికి సుమారు	౨౦	౮౮
విద్యావంతులు నూటికి	౪	౫
సంస్థానాదాయము	౨,౪౭,౦౦,౦౦౦	౮,౦౦,౦౦,౦౦౦

ఇవి ఉభయసంస్థానములలోని తారతమ్యములు. ఒక్కవిషయము: ముఖ్యముగా గమనింపవలసిన దేమనగా, కాశ్మీరులో అల్పసంఖ్యాకులైనవారు హిందువులు. హైద్రాబాదులోని అల్పసంఖ్యాకులు ముసల్మానులు. కాశ్మీరులో హిందువులకే విశేషముగా ప్రభుత్వోద్యోగములు లభించినవి. హైద్రాబాదులో విశేషముగా ముసల్మానులకే ప్రభుత్వోద్యోగము లియ్యబడినవి. కాశ్మీరులో అధికసంఖ్యాకులైన ముసల్మానులు బహుకాలమునుండి ప్రజాస్వత్వములకై ఆందోళనము చేయుచున్నారు. హిందువులు దానిని ప్రతిఘటించుచున్నారు. హైద్రాబాదులో బహుకాలమునుండి అధికసంఖ్యాకులైన హిందువులు ప్రజాస్వత్వములకై ఆందోళనము చేయుచున్నారు. ముసల్మానులు ప్రతిఘటించుచున్నారు. కాశ్మీరములోను సత్యాగ్రహము గతసంవత్సరమె ప్రారంభమైనది. అందు ఎక్కువగా ముసల్మానులే పాల్గొనినారు. అయితే హిందువులుకూడ కొందరు దానితో

దర్శించండి!　　　　　　　　　　　　　　　　　ధన్యులు కండి!

వాహినీ పిక్చర్స్ వారి

తెలుగు సాంఘిక చిత్రమ్

వందే : : మాతరమ్



ఆంధ్ర యశోరేఖలకు ఆలవాలము
శృంగారవిలాసములకు శృంగాటకము
మాతృదేవతాపూజకు మార్గదర్శకము
దీనసేవానిరతికి దివ్యదీపము

ఆణిముత్యాలవంటి నటులు
తేనెతేటలవంటి పాటలు
రాతిగుండెలు కరిగించే సన్నివేశాలు

అందమైన ఫొటోగ్రఫీ　　　　　　సహజమైన శబ్దం

ముఖ్య పాత్రధారులు:—

కాంచనమాల, నాగయ్య మొదలైన నటులు నటించినారు

దర్శకుడు :
బి. యన్. రెడ్డి

★

సాంకేతికపర్యవేక్షకులు :
రామనాథన్, శేఖర్

★

రచయిత :
రాఘవాచార్య

★

సంగీతము :
చిత్తూరు నాగయ్య

BOOKINGS WITH :

VAUHINI PICTURES LTD.

43, ACHARAPPAN STREET, **MADRAS.**

పాల్గొని జైలుకుపోయినారు. హైద్రాబాదులోను సత్యాగ్రహము గతసంవత్సరమే ప్రారంభమైనది. హిందువులే దానిలో పాల్గొని జైలుకు పోయినారు. ముసల్మానులు పాల్గొనలేదు. కాశ్మీరసత్యాగ్రహము రాజకీయమైనను అది మతవర్గసంబంధమైనది (కమ్యూనల్) అని అచ్చటి ప్రభుత్వమువారును హిందువులు నిర్ణయించినారు. హైద్రాబాదు సంస్థాన కాంగ్రెసు సత్యాగ్రహము నిస్సందేహముగా రాజకీయమైన దైనను దానిని ప్రభుత్వమువారును, ముసల్మానులును మతవర్గముక్రింద కట్టివేసినారు. ఉభయసంస్థానములలో ప్రాథమికస్వత్వములను క్రొత్తశాసనములచేతను, ప్రాతశాసనముల చేతను అణచివేసియున్నారు.

దేశీయసంస్థానములం దంతటను ౧౯౩౮-వ సంవత్సరాదినుండి ప్రజోద్యమములు తీవ్రరూపము దాల్చుచు వచ్చినవి. తిరువాన్కూరులోను, మైసూరులోను, ఒరిస్సాసంస్థానములలోను, మిలటరీవారు ఉద్యమములందు పాల్గొన్నవారిని కాల్చినారు. రాజకోటలోను, ఖివావారులోను ఉద్యమములు తీవ్రరూపము దాల్చినవి. అదేసందర్భములో కాశ్మీరులోను ప్రజోద్యమము తలయెత్తినది.

క్రీ. శ. ౧౯౩౮-వ సంవత్సరము వరకు కాశ్మీరులో ముస్లింమహాసభ యొకటి స్థాపింపబడి పనిచేయుచుండెను. పేరునుబట్టియే అది ప్రత్యేకమతవర్గమునకు చేరినదగుటచేత దానిలో హిందూ సిక్కు శాఖలు చేరినవారు కారు. ఆసంస్థానములో ప్రజానాయకుడైన షేఖు మహమ్మద్ అబ్దుల్లా యనువారు ముసల్మానులలోను, తర్వాత హిందువులలోను, సిక్కులలోను మంచి పలుకుబడి సంపాదించుకొనినారు. వారియుత్తమవర్తనమును జూచి వారికి కాశ్మీరుగాంధీ అనుబిరుదుకూడ అచ్చటిప్రజలిచ్చినారు. వారు "హమ్దర్దు" అను ఉర్దూపత్రికద్వారా అచటి జనులలో మంచి ప్రబోధము కలిగించినారు. అయినను వారియుద్యమమునకు బలము కలుగలేదు. గతసంవత్సరము వారు జవహర్లాలు నెహ్రూగారిని కలసి వారిసలహాను కోరినారు. నెహ్రూగా రంతయు విని సంగతులు తెలిసికొని ముస్లింమహాసభాస్వరూపమును మార్చి జాతీయమహాసభగా జేసి ప్రచారము చేయు మనియు, హిందువులనుగూడ తమ యుద్యమములోనికి తీసుకొనవలెననియు సెలవిచ్చినారు. అదేవిధముగా జూన్ ౧౯౩౮-వ సంవత్సరములో అధిక సంఖ్యాకులైన ముసల్మానుల అభిప్రాయముతో ముస్లింమహాసభ జాతీయ మహాసభగా మారెను. హిందూ సిక్కులలోని ముఖ్యనాయకులు చాల ఉదారభావమును దూరదృష్టిని ప్రకటించినారు. వారును ప్రజల యుద్యమములలో పాల్గొనినారు.

"ప్రభువు మాహిందువేకదా,
హిందువులము మేము ప్రభు
వర్గమువారమేకదా కావున
ప్రభువుగాని ప్రభుత్వముగాని
ఏమిదౌర్జన్యము చేసినను మేము
వారికి సహాయము చేయ
వలెను వారిపక్షముగానే.

"అబద్ధం వా సుబద్ధం వా
కుంతీపుత్రో వినాయకః"

అనుసామెతనే దృష్టిలో
నుంచుకొని ప్రచారము
చేయవలెను. బహుళసం
ఖ్యాకులైన ముసల్మాను
ప్రజల కోరికలు, మంచి
వైనను, న్యాయబద్ధమైనను,
అందరకును సమానముగా
వర్తించునవైనను, అవి
ముసల్మానులచే ప్రతిపా
దింపబడిన వగుటచేత
వంకరటింకరతర్కముతో
ప్రతిఘటించవలెను"

అను తత్త్వములో కాశ్మీరహిందూనాయకులు దిగినవారు కారు. వారి యీహృదయ వైశాల్యము, దూరదృష్టి సత్యాభిమానము ప్రశంసనీయగుణము లైయున్నవి.

ఇట్లు హిందూ ముసల్మాను లుభయులును ఏకీభవించి జాతీయోద్యమ స్థాపనకు కారకులైరి. అట్లుండినను హిందువులు విశేషముగా ఈయుద్యమములో చేరలేదు. కారణ మేమన వారి కిప్పటి దుండు సౌకర్యములు, ముఖ్యముగా నుద్యోగసౌకర్యములు, ముం దుండవేమో యనుభయమే వారిని బాధించుచున్నది. అదేవిధముగా హైద్రాబాదులోను ముసల్మానులు హైద్రాబాదుసంస్థాన కాంగ్రెసులో చేరుట కొప్పుకొనరు. హైద్రాబాదునగరములో ముసల్మానులచే నడుపబడునట్టి ఉర్దూపత్రికలలో ప్రతిదినమును హైద్రాబాదు సంస్థాన కాంగ్రెసును దూషించుట

పరిపాటియైపోయినది. మరియు ఉద్యోగములపై ముసల్మానునాయకులకు ఎక్కడలేని పట్టింపు కలదు. "మాకిదొక్కటే జీవనాధారముగ మిగిలినట్టి వ్యవహారము" అని వారు పలుమారు ప్రకటించియున్నారు. ఇంతేకాక కాశ్మీరులోను, హైదరాబాదు రాజ్యములోను అధికసంఖ్యాకులపై అల్పసంఖ్యాకులకు విశ్వాసము తక్కువగా నున్నది. అది సహజమే.

కాశ్మీరు ప్రజల యుద్యమమును గురించి చర్చించుటకుముందు ఆసంస్థానములోని సుమారు రెండున్నర కోట్ల రూపాయీల సంవత్సరాదాయమును ప్రభుత్వమువా రేవిధముగా వ్యయము చేయుచున్నారో తెలిసికొనుట యవసరము. ఆవ్యయము ఈక్రిందవిధముగా నున్నది.


న్యాయస్థానము		
లకుగాను	రు	౪,౬౦,౦౦౦
పోలీసు	"	౧౨,౭౧,౦౦౦
సైన్యము	"	౪౭,౪౦,౦౦౦
విద్య	"	౨౧,౯౪,౦౦౦
వైద్యము	"	౯,౩౪,౦౦౦
వ్యవసాయము	"	౨,౬౧,౦౦౦
నిర్మాణశాఖ	"	౧౭,౩౬,౦౦౦
ఇతరములు	"	౨౭,౦౦,౦౦౦

ఇందు ముఖ్యముగా గమనింపవలసిన విషయములు రెండు. ప్రభువుగారి సొంతవ్యయము నూటికి ౧౬ పాళ్లు. మొత్తము రాష్ట్రములోని ప్రజలవిద్యకు ఖర్చు నూటికి ౧౦ పాళ్లు. కాశ్మీరరాష్ట్రములోని ప్రజలు అతిదరిద్రులు. వారికి విద్యయు ఇంచుమించు శూన్యము. వైద్యసౌకర్యములు అంతకన్నను తక్కువ. మొత్తము రాష్ట్రములో ౭౫ వైద్యాలయములే యున్నవి. ప్రాథమిక స్వత్వముల జాడయే లేదు. ఇట్టిదుస్థితిని తొలగించుటకే అచ్చట జాతీయోద్యమము ప్రారంభమయ్యెను. ౧౯౩౮-వ సంవత్సరము ఆగష్టు ౨౬-వ తేదీనాడు కాశ్మీర మంతటను "బాధ్యతాయుతప్రభుత్వదినము"ను వేడుకతో చేయుటకై అచ్చటినాయకులు నిర్ణయించిరి. ఊరూర ప్రచారము చేయించిరి. ఆదినమునాడు సుమారు ౨౦౦ స్థలములలో పెద్ద పెద్ద సభలు చేసి ఈ క్రింది తీర్మానమును అంగీకరించిరి...


"ఈమహాజనసభ ప్రస్తుత ముండునట్టి నిరంకుశ ప్రభుత్వమును సంపూర్ణముగా ఖండించుచున్నది. ప్రజలబాధలను తొలగించుటకు బాధ్యతాయుత ప్రభుత్వస్థాపన యొక్కటియే తగినట్టిదని అభిప్రాయ మిచ్చుచున్నది. కావున ప్రజ లందరును రానున్న పోరాటమునకు సిద్ధపడవలెను. అందు జయమందిననేకాని ప్రజల ఆర్థిక, రాజకీయ, సాంఘిక, విముక్తి సిద్ధించ నేరదు."

ప్రజ లొకప్రక్క సిద్ధమగుచుండ, కాశ్మీరప్రభుత్వమువారు చేతులు జోడించుకొని ఊరక కూర్చున్నవారు కారు. వారును సంసిద్ధులైనారు. శిక్షాస్మృతిలోని సూత్రాలను విరివిగా ప్రయోగించినారు. అవి చాల వని "19-L' ఆర్డినెన్సు" అనుపేరుగల విచిత్రమగు ఫర్మానును బయటికి తీసినారు. దాని నెన్నడో ఏమూలనో ఏప్రత్యేక పరిస్థితికో ౧౯౩౩లో ఉపయోగించియుండిరట. దాని త్రుప్పు దులిపి సానబెట్టి మెరుగునిచ్చి వాడిగా నున్నదని నిబ్బరపడినతర్వాతనే ప్రయోగములోనికి తెచ్చినారు. పత్రికలపై దెబ్బతీసినారు. వారియ్యజాలనంత ధనము ధరావతు కోరినారు. అంతటితో చాలపత్రికలు ఆగిపోయినవి. ఇం కేమున్నది. అంతయు అంధకారమే. సుమారు వెయ్యి (౧౦౦౦)మందిని అచిరకాలములోనే జైళ్లలో మూసివేసినారు. కాశ్మీరగాంధీని మొదలే పట్టినారు. వారితో సాహచర్యము గలిగి సమ్మతిని కనబరచిన హిందువులను జెయిళ్లలో వేసినారు. ఇట్లు త్యాగము చేసిన హిందూనాయకులలో ముఖ్యులైనవారు కశ్యపబంధు, జయలాల్, ప్రేమనాథబజాజ్, శ్యామలాల్ సర్రాఫ్, అనువారు. సల్గురుశాసనసభాసభ్యులైన ముసల్మానులు, ౨౦ మంది వకీళ్ళును, అనేకులు విద్యార్థులును నీయుద్యమములో పాలుగొనినారు. కాశ్మీర ప్రభుత్వము వారు చాల ఘోరములను గావించినారు. అనేకుల యిండ్లను శోధించినారు. వంటకుండలతోసహా వేలము వేసినారు. బజారులలో వందలకొలది జనులను వీపులపై ఇతర ప్రదేశములపై వాతలు పడ కొట్టినారు (హైద్రాబాదులోను ప్రజానంరక్షక శాసన మను అష్టదిగ్బంధక శాసనములో కొరడాలతో కొట్టుఅధికారము న్యాయాధికారుల కిచ్చుసూత్రమును హెచ్చుచేసి శాసనము గావింప నున్నట్లువదంతి.

కాశ్మీర చిత్రములు




౧-వ చిత్రము : శ్రీనగరదృశ్యము — కాశ్మీరము



౨-వ చిత్రము : నాగీమ్‌బాగ్ — కాశ్మీరము



3-వ చిత్రము: 'వూలర్ సరస్సు' — కాశ్మీరము



4-వ చిత్రము: అమరనాథగుహ: హిమలింగము — కాశ్మీరము

ఇట్టి ఘోరముల ఫలితముగా కాశ్మీరులోని సత్యాగ్రహోద్యమము రహస్యముగా పనిచేయుటకు మొదలు పెట్టెను. అయినను ప్రస్తుత పరిస్థితులనుబట్టి కొంతకాలమువరకు దానిని ఆపివేయుటయే మంచిదని నిర్ణయించి అచ్చటి నాయకులు సత్యాగ్రహమును ౧౯౩౯-వ నవంబరు నెలలో ఆపుదలచేసిరి.

ఈ కాశ్మీరోద్యమమును గమనించుచుండువారలకు అడుగడుగునకు హైద్రాబాదు రాష్ట్రపరిస్థితులే జ్ఞాపకమునకు వచ్చును. కాశ్మీరులోవలె హైద్రాబాదులోను సత్యాగ్రహోద్యమము ఆపుదల చేయబడినది. కాశ్మీరులోని రాజకీయఖైదీలను విడువలేదు. ఇచ్చటను లేదు. ఈ రెండుసంస్థానముల సమస్యలును కేవలము స్థానిక సమస్యలు కావు. కాశ్మీరు ముసల్మానులకొరకై రెండుమూడేండ్లక్రిందట బ్రిటిషిండియా ముసల్మానులు తండోపతండములుగా వెళ్లి జెయిళ్లలో పడిరి. హైద్రాబాదు హిందువులకొరకై బ్రిటిషిండియా హిందువులు అసంఖ్యాకముగా వచ్చి జైళ్లలో పడుచున్నారు. ఇట్లు చూచిన ఈ రెండు సంస్థానముల సమస్యను అఖిలభారతసమస్య గాభావించి పరిష్కరింపవలసి యుండును.



స్వరాజ్యోద్యమము: ప్రపంచపరిస్థితులు

మామిడిపూడి వెంకటరంగయ్య

ప్రస్తుతకాలమున మన స్థితిగతులను బాగుచేసుకొనుటకై మన మనేక ప్రయత్నములను చేయుచున్నాము. వీటి అన్నిటిలో స్వరాజ్యసంపాదనమునకై మనము చేయుచుండు ప్రయత్నము చాల ముఖ్యమైనది. ఇందు జయము లభించిన యెడల తక్కిన వన్నియు సులభసాధ్యము లగును; లేనియెడల తక్కిన ప్రయత్నము లన్నియు విఫలము లగుట తప్పదు.

స్వరాజ్య మనగా నేమి? గడచిన నూటఏబది సంవత్సరములనుండి బ్రిటిషువారు మన దేశమునకు పాలకులుగ నున్నారు. రాజ్యాధికారమంతయు వారి చేతులలో నున్నది. వారేలాగు ఆడించిన ఆలాగు మన మాడవలసిన స్థితిలో నున్నాము. ఈ అధికారమునుండి వారిని తొలగించి, మన దేశముపై రాజ్యాధికారము మనమే వహించుట స్వరాజ్యము. స్వరాజ్యోద్యమము పూర్తిగ కొనసాగుటలో మనము మెట్లను దాటవలసియున్నది. బ్రిటిషువారిని అధికారమునుండి తొలగించుట మొదటిమెట్టు; ఆ అధికారమును మన చేతిలో పడవేసికొనుట రెండవ మెట్టు; మన చేతిలో పడిన అధికారమును నిలబెట్టుకొనుట మూడవ మెట్టు. బ్రిటిషువారి అధికారమును తొలగించి మొదటి మెట్టును దాటినంతమాత్రమున మనకు స్వరాజ్యము వచ్చునని అనుకొనుట గొప్ప పొరపాటు. తక్కిన రెండు మెట్లను దాటుటకు శక్తియున్నగాని స్వరాజ్యము ప్రాప్తించదు. మన గమ్యస్థానము స్వరాజ్యముగాని బ్రిటిషువారి అధికారమును తొలగించుట మాత్రము కాదు. ఇది మన మెన్నటికిని మరవగూడని విషయము. మన దేశచరిత్రనుండి మనము నేర్చుకొనవలసిన విశేషములలో ఇది చాల ప్రధానమైనది.

స్వరాజ్య సంపాదనమునకై మన మిప్పుడు చేయుచుండు ప్రయత్నము మన చరిత్రలో మొదటిది కాదు. ఇంతకుపూర్వ మిట్టి ప్రయత్నములు రెండు జరిగియున్నవి. కాని ఆ రెండింటియందును మొదటిమెట్టును మాత్రమే మనము దాట కలిగితిమి. రెండవ మెట్టు ఎక్కుటకు పూర్వమే ప్రతికూలపరిస్థితులు సంభవించుట వలన మన హస్తగతము కావలసియుండిన అధికారము పరాయివారి చేత చిక్కెను. అందుచేత రెండు ప్రయత్నములు విఫలము లయ్యెను. వీటిలో మొదటిది రాజపుత్ర నాయకుడగు రాణా సంగ్రామసింహుడు పదునారవ శతాబ్దములో చేసెను. అంతకుముందు నాలుగు శతాబ్దములుగ మన దేశముపైన రాజ్యాధికారము అఫగన్‌వంశపు రాజుల చేతులలో నుండెను. వారిలో ఆఖరువారగు లోడీరాజులు బలహీనులుగ నుండుటయు, వారిది యగు ఢిల్లీ సామ్రాజ్యము విచ్ఛిన్నమగుచుండుటయు చూచి, రాజపుత్రమహావీరుడగు సంగ్రామసింహుడు స్వరాజ్యమును సంపాదింప ప్రయత్నించెను. అందుకై తక్కిన రాజపుత్ర రాజ్యముల నేకముల వశపరచుకొనెను; చిన్న చిన్న మహమ్మదీయ రాజ్యములలో కొన్నిటిని స్వాధీనము చేసుకొనెను. అటుతర్వాత ఢిల్లీసుల్తానగు ఇబ్రహీం లోడీతో యుద్ధము చేసి అతని నోడించుటకు తగిన సమయము నిరీక్షించుచుండెను. కొద్దికాలములో అట్టి సమయము దొరకు ననియు, అందు అఫగన్ రాజులు ఓడిపోయెద రనియు, ఢిల్లీ పట్టణము హిందూ సామ్రాజ్యమునకు ప్రధాన నగర మగు ననియు సంగ్రామసింహుడు నమ్మియుండెను. కాని, ఉన్నట్లుండి, మన దేశమునకావలనుండి విదేశరాజగు బాబరు మన దేశముపై దండెత్తివచ్చి ఇబ్రహీంలోడీని ఓడించి ఢిల్లీని, వశపరచుకొని తర్వాత సంగ్రామసింహుని ఓడించి మొగలాయిసామ్రాజ్యమును స్థాపించెను. అదివరకు దేశమును పాలించుచుండిన అఫగనుల అధికారము తొలగి

పోయెనే గాని, దాని స్థానమున స్వరాజ్యము స్థాపితము కాక మరియొక పరరాజ్యము — మొగలాయీరాజ్యము స్థాపిత మయ్యెను.

స్వరాజ్యమునకై మనము రెండవ పర్యాయము పదునెనిమిదవ శతాబ్దమున ప్రయత్నము చేసియుంటిమి. అప్పటికి మహారాష్ట్రులు స్వరాజ్యోద్యమమునకు నాయకులైరి. వారి రాజ్యమును స్థాపించిన శివాజీ యొక్కయు, శివాజీకి తర్వాత, వారికి మంత్రులైన బాలాజీ విశ్వనాథుడు బాజీరావు మొదలగువారియొక్కయు శక్తిసామర్థ్యముల మూలమున వారి యుద్యమము కొనసాగుటయు స్వరాజ్యస్థాపనములో మొదటి మెట్టగు మొగలాయీల అధికారము తొలగుటయు జరిగెను. కాని రెండవ మెట్టును వారు పూర్తిగ దాటుటకు ముందే ఐరోపాఖండవాసులగు బ్రిటిషువారు నౌకాబల సహాయమున మన దేశమునకు వచ్చి, కోటలు కట్టుకొని, కొద్దికొద్దిగ రాజ్యాధికారమును సంపాదించి, తుదకు మహారాష్ట్రుల నోడించి, తమ సామ్రాజ్యమును వ్యాపింపజేసిరి. మొగలాయీల అధికారము తొలగిపోయెను; కాని దానివలన స్వరాజ్యఫలము లభించుటకు బదులు మరియొక పరాయివారి అధికారము దేశమందు నాటుకొనెను.

బ్రిటిషువారి అధికారమును తొలగించి స్వాతంత్ర్యమును స్థాపించుకొనుటకై మన మిప్పుడు చేయుచుండు ప్రయత్నము మన స్వరాజ్య ప్రయత్నములలో మూడవదిగని చెప్పవలసియున్నది. తక్కిన రెండు ప్రయత్నములకును పట్టిన గతియే దీనికి పట్టకుండ మన మీ యుద్యమమును మిక్కిలి జాగ్రత్తతో నడిపించుకొనుట అత్యావశ్యకము. మన దేశముపై ప్రస్తుతము బ్రిటిషువారు చెలాయించుచుండు అధికారము తగ్గిపోవచ్చును; అంతమాత్రము చేత స్వరాజ్యము మనకు నిస్సంశయముగ లభించునని చెప్పుటకు వీలులేని పరిస్థితులలో మన మున్నాము. ఆ పరిస్థితు లేవియో కొంచెము విమర్శించుకొనుట మంచిది.

ఈ సందర్భమున దేశచరిత్ర నుండి గ్రహించవలసిన సత్యము మరియొకటి యున్నది. పదునెనిమిదవ శతాబ్దమందును పందొమ్మిదవ శతాబ్ద ప్రారంభమునను బ్రిటిషు వారు మన దేశమును జయించి పాలింపగలుగుటకు ప్రధాన కారణము వారు మన దేశములో మనవారితో చేసిన యుద్ధములు కాదు. వారి వ్యాపారమునకును సామ్రాజ్యమునకును అడ్డు తగిలిన తక్కిన ఐరోపా జాతివారిని ఓడించుటబట్టియే వారికి మన దేశము లభించెను. వారు మనలను ఖండాంతరములందు జరిగిన యుద్ధములలో జయించిరి. వారికిని ఫ్రెంచివారికిని ఇందువిషయమై అనేక యుద్ధములు జరిగెను. అందు తుదకు ఫ్రెంచివా రపజయము గాంచిరి. అందుచేత ఫ్రెంచివారికి బదులు బ్రిటిషువారు మనకు పాలకు లగుట సంభవించెను. అట్లుగాక ఆ యుద్ధములలో ఫ్రెంచివారే జయము గాంచి యుండినయెడల వారే మనకు పరిపాలకులై యుండెడివారు; అనగా, మన దేశముపై ఎవరు అధికారము వహించవలెనను విషయము ప్రపంచ పరిస్థితులవలన నిర్ణయింపబడినదే గాని, కేవలము మన దేశపు పరిస్థితులవలన మాత్రమే నిర్ణయింపబడలేదు.

ఇప్పుడుగూడ ప్రపంచ పరిస్థితులకును మన దేశపు రాజకీయ పరిణామమునకును ఎంతో దగ్గిరసంబంధమున్నది. బ్రిటిషువారి అధికారమును తొలగించుటకు మన మనేక ప్రయత్నములను చేయుచున్నాము. ఈ ప్రయత్నములను అడ్డుకొనుటకు కావలసినంత శక్తి వారికి లేకపోవుట చేత వారు రాష్ట్రములపై అధికారమును కొంత వదలుకొని ప్రజలచే ఎన్నుకొనబడిన మంత్రుల అధీనము చేసిరి. రాష్ట్రములందు కొంతవరకు మనకు స్వరాజ్యము వచ్చినది. కాని ఇది అసంపూర్ణమగు స్వరాజ్యము. బ్రిటిషువారి ప్రతినిధియగు గవర్నరుకు ఇప్పటికిగూడ ఎంతో అధికారమున్నది; అతనిని కాదని మంత్రులు తమ ఇష్టానుసారము ప్రవర్తించుటకింకను వీలు లేదు. కేంద్రప్రభుత్వమం దిప్పటికిగూడ మనకు కొంచెమైనను స్వరాజ్యము లభించలేదు. రాజ్యాధికారమున కంతకును మూలసాధనమగు సేనయు నౌకాబలమును విమానబలమును బ్రిటిషువారి యధీనమందే యున్నది. ఇది గాక స్వదేశ సంస్థానములందలి అధికారమంతయు బ్రిటిషువారి చేతులలోనే యున్నది. వివిధము లగు ఈ అధికారముల నన్నిటిని మనము

సంపాదించుటకై చేయుచుండు ప్రయత్నములు సఫలము లగుటకు ప్రపంచపరిస్థితులు అనుకూలించియున్నవా? ప్రతికూలించియున్నవా?

స్థూలదృష్టితో చూచినయెడల ప్రపంచ పరిస్థితులు అనుకూలించియుండునట్లే అగుపడును. పందొమ్మిదవ శతాబ్ద ప్రారంభమున ఫ్రెంచివారి నాయకు డగు నెపోలియన్ చక్రవర్తిని ఓడించిన తర్వాత ఇటీవలివరకు బ్రిటిషువారితో సమానముగ యుద్ధముచేసి వారిని ఓడించగల సమర్థు లెవ్వరును ఐరోపాఖండమందు బయలుదేరరైరి. బ్రిటిషువారి నౌకాబలము అద్వితీయమై యుండెను. మహాసముద్రములును, వానిలోని రాదారులును, ఆమార్గములలోని ముఖ్య ప్రదేశములును వారి అధీనమందుండెను. వారి నౌకాబలముతో తులతూగగల నౌకాబలము మరెవ్వరికిని లేకుండెను. అట్టి బలములను సంపాదించుటకు ప్రయత్నించిన జర్మనీవారిని ౧౯౧౪ మొదలు, ౧౯౧౮ వరకు జరిగిన మహాసంగ్రామమందు బ్రిటిషువారు ఓడించి, వారి నౌకాబలమును నాశము చేసిరి. గనుక బ్రిటిషువారిని కాదని వారి వశమందున్న రాజ్యమును హరించుటకు కావలసిన శక్తి సామర్థ్యములు ప్రపంచములో ఎవ్వరికిని లేకుండెను. కాని ఇటీవల ఇదంతయు మార్పు గాంచుచున్నది. దీని కనేక కారణములు కలవు. వీటిలో మొదటిది ఆకాశ విమానముల ప్రాధాన్యము. యుద్ధమందు శత్రువులను సంహరించుటలో పూర్వకాలమందు సైన్యములకును నౌకలకును ఎంతటి ప్రాధాన్య ముండెనో అంతకంటె ఎక్కువ ప్రాధాన్యము ఈ కాలమున ఆకాశవిమానములకున్నది. ఆకాశబలమందు బ్రిటిషువారికంటె జర్మనీవారును, వారి మిత్రులగు ఇటలీవారును, జపాన్వారును అధికులుగ నున్నారు. రెండవది ఇదివరకు బ్రిటిషువారి అధీనమందుండిన సముద్రమార్గములను ఇటలీవారును జర్మనీవారును జపానువారును చాలవరకు అడ్డగలిగియుండుట. సముద్రమార్గము లన్నిటిలో మధ్యధరా సముద్రమార్గము బ్రిటిషువారికి మిక్కిలి ముఖ్యమైనది. ఇది వారిసామ్రాజ్యమున కంతకును హృదయమువంటిది. స్పెయిన్ దేశము ఫ్రాంకో వశ మగుటచేతను, జర్మను ఇటాలియన్ సైనికు లనేకులా దేశమం దుండుటచేతను, మధ్యధరాసముద్రమునకు మధ్యన ఇటలీదేశ ముండుటచేతను, పాలెస్టయిన్లోని అరబ్బులు కలహమును విడనాడకుండుటచేతను బ్రిటిషువారి మధ్యధరాసముద్రపు మార్గము అపాయకర మైన స్థితిలోనికి వచ్చియున్నది. ఇట్లే ఇటలీవారు అబిసీనియాను జయించినందున ఎఱ్ఱసముద్రపు మార్గమును అడ్డగించుటకు వారి కవకాశ మేర్పడియున్నది. చీనాదేశమందు జపాన్వారు గాంచుచున్న విజయముల మూలమున పసిఫికుమహాసముద్రమందు వారిబల మధికమై అచటనుండి వారు సింగపూరు బర్మా ఇండియాలకు ప్రమాదము కలిగించుట కవకాశ మేర్పడియున్నది. బ్రిటిషువారి ఆధిక్యము తగ్గుసూచన లున్నవని అనుకొనుటకు మరియొక కారణము కూడ కలదు. బ్రిటిషువారి జనసంఖ్య నాలుగు కోట్లున్నర; జర్మనీవారి ప్రస్తుతపు జనసంఖ్య ఎనిమిదికోట్లు. వారికిని ఇటలీవారికిని గాఢమైన మైత్రి కుదిరినది. ఏషియాఖండమందంతట సామ్రాజ్యాధికారమును స్థాపించుటకు పూనియుండు జపాన్వారు వీరితో కలిసియున్నారు. ఈ మూడుజాతులవారికిని సామ్రాజ్యకాంక్ష విపరీతముగ నున్నది. ఈ కాంక్షను తీర్చుకొనుటలో న్యాయాన్యాయములను, ధర్మాధర్మములను విమర్శించుట అనావశ్యకమని వారితత్వము. ఇందుకై వా రెట్టిక్రూరమార్గమునైనను అనుసరించుటకు సిద్ధపడియున్నారు. క్షాత్ర మొక్కటియే ఉత్తమగుణ మనియు, దేశములోని వా రందరును క్షత్రియధర్మము ననుసరించి, యోధులై, సామ్రాజ్య వ్యాప్తికి పోరాడవలసిన దనియు వారిమతము. వారి నెదుర్కొనుట అనిన రాక్షసుల నెదుర్కొనినట్లే. ఇట్టివారితో యుద్ధము చేయుటకు అందరును జంకుచుండుటలో ఆశ్చర్యమేమి యున్నది? ప్రపంచసామ్రాజ్యమునకై పదునెనిమిదవ శతాబ్దమందు ఫ్రెంచివారును, ఇంగ్లీషువారును పోరినట్లు ఈశతాబ్దమందు ఒక పక్షమున జర్మనులు ఇటాలియనులు జపానువారును, రెండవ పక్షమున ఇంగ్లీషువారును ఫ్రెంచివారును ఎదుర్కొని పోరుపరిస్థితులు ఏర్పడియున్నవి; అనగా బ్రిటిషువారిని ధిక్కరించగల మనుధైర్యము గల

వారు కొందరు ఇప్పుడు ముందుకు వచ్చుచుండుటచేత బ్రిటిషువారు మనతో రాజీకి వచ్చి మన దేశముపైనా యిదివరకు చెలాయించుచున్న అధికారములో చాలభాగమును వదలుకొనెదరేమో అను ఆశ మనము పెట్టుకొనుట కవకాశ మేర్పడుచున్నది. మనయొక్క సహాయము మైత్రి వారికి చాల అవసరమగు సమయము సంప్రాప్తించుచున్నది. అందుచేత స్వరాజ్యమును సంపాదించుటలో ప్రస్తుతపు ప్రపంచపరిస్థితులు మన కనుకూలించుచున్నట్లున్నవని చెప్పుటకు కారణము లగపడుచున్నవి.

కాని, ప్రపంచ పరిస్థితులు నిజముగ మన కనుకూలించి యున్నవా? స్వరాజ్య సంపాదనమందు మనము దాటవలసిన రెండవ మూడవ మెట్లను దాటుటలో మన కనుకూలించునట్లుగ నున్నవా అనువిషయమును మన మాలోచింపవలెను. బ్రిటిషువారు గత మహాసంగ్రామానంతరము కనడా, ఆస్ట్రేలియా, దక్షిణ ఆఫ్రికా, న్యూజీలండు మొదలగు రాష్ట్రములపై అదివరకు వారి కుండిన అధికారము నంతయు వదలుకొనిరి. ఇవన్నియు ఇప్పుడు స్వతంత్ర రాష్ట్రములుగ నున్నవి. కాని ఎంతవరకు ఈరాష్ట్రములవారు బ్రిటిషువారి సహాయము లేక వారి స్వరాజ్యమును రక్షించుకొగలవారను విషయమును గురించి వారికే ఇప్పుడు సంశయము కలుగుచున్నది. సామ్రాజ్యకాంక్షలేని బలవంతులు ప్రపంచమందు లేనంతవరకు వీరిస్వాతంత్ర్యమున కెట్టి భంగము కలుగజాలదు. కాని జపాను జర్మని మొదలగు దేశములలోనివారు ఏలాగైన సామ్రాజ్యములను జయింపవలెనని బయలుదేరిన తర్వాత ఈరాష్ట్రములవారందరును భయపడ మొదలుపెట్టుచున్నారు. బ్రిటిషువారితో సంబంధము పెట్టుకొనుట మంచిదా? ఆసంబంధమును పూర్తిగ త్రెంచుకొనుట మంచిదా? అనే సంశయము వారి కిప్పుడు కలుగుతున్నది. ఇట్లే బ్రిటిషువారికి మనపై ఇప్పు డుండు అధికారము తగ్గినంతనే నిజమైన స్వరాజ్యము మనకు లభించునా లభించదా? అనే విషయమున జర్మనివారు, ఇటాలియనులు, జపాను వారు — వీరిమూలమున మన కేమైన ప్రమాదము కలుగనున్నదా లేదా అను అంశము విచారించుట మిక్కిలి ముఖ్యముగ నున్నది బ్రిటిషువారి అధికారము తొలగునాటికిని సామ్రాజ్యకాంక్షగల జపాన్, జర్మని, ఇటలీ మొదలగు దేశములవారినుండి ప్రమాదము కలుగునాటికిని విస్తార అవకాశ ముండుటయు, అట్టి అవకాశములో వారి నెదిరించుటకు కావలసినంత నౌకాబలము సైనికబలము ఆకాశబలము మనము సంపాదించుటయు సంభవించినయెడల స్వరాజ్యము మనకు దక్కును; లేనియెడల పదునారవ శతాబ్ది మందలి సంగ్రామసింహుని ప్రయత్నమున్ను, పదునెనిమిదవ శతాబ్దమందలి మహారాష్ట్రుల ప్రయత్నమున్ను ఏవిధముగ పరిణమించెనో ప్రస్తుత కాలపు మన స్వరాజ్యోద్యమముకూడ అదేవిధముగ పరిణమించునేమో అను సంశయము కలుగుచున్నది.

ప్రాచీనకాలమందు మహావైభవోపేతమగు రోమసామ్రాజ్య మొకటి యుండెను. ఐరోపాఖండములోని దేశము లనేకములు అందులో చేరి యుండెను. బ్రిటిషువారి దేశము కూడ అందులోనిదే. కాని ఎంతకాలమువరకు ఆసామ్రాజ్య ముండెనో అంతకాలమువరకు బ్రిటిషుదేశమును సామ్రాజ్యాధికారులే రక్షించుచుండిరి. అందుకై వారిసైన్యము లనేకము లాదేశమం దుంచబడెను. ఆదేశములో పుట్టి పెరిగినవారు నిరాయుధులై యుండిరి. యుద్ధము చేయవలసిన అవసరము లేకుండుటచేత యుద్ధ మన నేమియో మరచిపోయిరి. ఇట్లు కొన్ని వందల సంవత్సరములు గడచెను. తర్వాత కొంత కాలమునకు భీకరులగు శత్రువులు రోమునగరముపై బడిరి. అప్పుడు ప్రధానపట్టణమును రక్షించుకొనుటకై సామ్రాజ్యములో మూలమూలల నున్న సైన్యముల నన్నిటిని రోము పట్టణమునకు వచ్చునట్లు రోముచక్రవర్తి లేర్పాటుచేసిరి. బ్రిటిషు దేశములోని రోమనుసైన్యములుకూడ వెళ్లిపోయెను. అటుపిమ్మట కొంతకాలమునకు బ్రిటిషుదేశముపై శత్రువులు దండెత్తివచ్చిరి. వారి నెదిరించుటకు రోమనుసైన్యములు లేకపోయెను; దేశములో పుట్టి పెరిగినవారికి యుద్ధము చేయ నేర్పు లేకపోయెను. అందుచేత దేశము శత్రువశమయ్యెను. రోమనుల అధికారము తొలగి

పోయెను గాని బ్రిటన్లకు స్వరాజ్యము మాత్రము రాలేదు.

ప్రస్తుతము మనము ఇట్టి అవస్థలో ఉన్నాము. బ్రిటిషువారి అధికారము పూర్వమువలె మహోన్నతదశయందు లేదు. వారి నెదుర్కొనగల శత్రువులు ముందుకు వచ్చుచున్నారు. పట్టుదలతో మనము పోరినయెడల వారు వారి అధికారమును వదలుకొని ఆస్ట్రేలియా మొదలగు రాష్ట్రములకిచ్చినటువంటి స్వతంత్రమును మనకిచ్చినను ఇయ్యవచ్చును. కాని ప్రపంచ మండలి పరిస్థితులు మిక్కిలి ప్రమాదకరములుగ నున్నవి. మన దేశముపై సామ్రాజ్య కాంక్షగల బలవంతులనేకులు కన్ను వేసియున్నారు. ఎంతవరకు మనము స్వరాజ్యమును నిలబెట్టుకొనగలవారమో చెప్పుటకు వీలులేన ట్లున్నది. స్వరాజ్యసమరమును జరుపుటలో ఏక్రమము నను సరించి వెళ్లుట మంచిదో మననాయకు లాలోచించవలసియున్నది. బ్రిటీషువారి అధికారము తొలగినంత మాత్రముననే మనకు స్వరాజ్యము వచ్చినదని అనుకొనుటకు వీలులేదని చెప్పుటలో గల సత్య మిదియే. స్వరాజ్యోద్యమమునకు మూడుమెట్లున్నవనుమాట మనము మరవగూడదు.



సత్యస్వరూపం

కొడవటిగంటి కుటుంబరావు

అందరికీ సత్యం కావాలి. దానితో ప్రతి ప్రాణికీ ప్రయోజనం ఉంది. అప్రయత్నంగానో ప్రయత్నపూర్వకంగానో ప్రతిజీవీ సత్యాన్వేషణ చేస్తున్నది. సత్యం చలనం లేనిదీ, మార్పు చెందనిదీ. క్షణక్షణమూ మార్పు చెందే ఈ ప్రపంచంలో మనం ఆధారపడవలసినది సత్యమే. అదే చలించినట్టయితే మనకు విశ్వాసా లుండటం అసంభవం, మనకు జ్ఞానాన్వేషణ అసాధ్యం.

మనదృష్టిలో కొందరు సత్యాన్ని ఎరుగలేనివాళ్లుగానూ, సత్యం అవసరం లేని వాళ్లుగానూ కనిపించటం కద్దు. అంతమాత్రానికి వారికి సత్యంతో ప్రయోజనం లేదనీ వారికి విశ్వాసాలు లేవనీ భావించటం పొరపాటు. ఒకరు శాస్త్రంలో నమ్మకం గలవారు కావచ్చును. మరొకరికి మోక్షంలో విశ్వాసం ఉండవచ్చును. ఇద్దరూ చెరొక సత్యాన్ని నమ్ముతున్నారు. అట్లా చెయ్యటం వల్ల ఇద్దరికీ రెండు రకాల ప్రయోజనం ఉంటున్నది. "సత్యం ఇంత విరుద్ధంగా ఉంటుందా? ఇన్ని రకాల సత్యా లున్నాయా?" అన్న ప్రశ్నలకి ముందు ముందు సమాధానం స్పష్టంగా చెబుతాను. ప్రస్తుతానికిమటుకు సత్యం ఒకటేనని నమ్మే వారు ఒకే సత్యాన్ని అనేక దృక్పథాలనుంచి చూడటానికీ ఆరాధించటానికీ అవకాశం ఉందని సమాధానపడవచ్చును.



ఏవో కొన్ని విశ్వాసాలు లేకుండా జీవించటం ఎవరితరమూ కాదు, కాని మనం విశ్వసించేవి అసత్యా లయినప్పటికీ సగం సత్యా లయినప్పటికీ మనకు పని గడిచిపోతున్నది. కనకనే నిన్న ఏవిశ్వాసంకోసం కొందరు ఆత్మార్పణ చేసుకున్నారో ఈనాడు దానికి విరుద్ధమైన విశ్వాసంకోసం మరికొందరు ఆత్మార్పణ చేసుకుంటున్నారు. పరస్పర వైరుధ్యంగల మతాలను అవలంబించి మానవులు ఒకేవిధమైన ఆధ్యాత్మికసంతృప్తి పొందగలుగుతున్నారు. దీన్నిబట్టి చూస్తే మనకు సత్యంకంటెకూడా సత్యమందు మనకుగల విశ్వాసంతోనే విశేషంగా ప్రయోజనం ఉన్నట్టు కనిపిస్తుంది.

ఇంతేకాక ఒకసత్యమందు మనకుగల విశ్వాసంవల్ల మన కెంత ప్రయోజనం ఉందో దాన్నిబట్టే ఆ సత్యమందు మనకుండే విశ్వాసంయొక్క గాఢత్వంకూడా నిర్ణయమవుతున్నట్టు కనిపిస్తుంది. భగవంతు డున్నాడని నమ్మేవాడికీ లేనివాడికీ జీవితం ఇంచుమించు ఒకేవిధంగా వెళ్లిపోవచ్చును. కాని ఎక్కాల పుస్తకం అబద్ధమని అనుమానించినవాడికీ నిజమని నమ్మినవాడికీ జీవితం ఒకవిధంగా వెళ్లటం అసంభవం. అందుకనే మనలో ఎవరంయినా ఎక్కాలపుస్తకంలో ఉండే విశ్వాసం భగవంతుడిలో ఉంచలేం. ఎక్కాల పుస్తకంలోకంటె భగవంతుడియందు ఎక్కువ విశ్వాసం ఉన్నట్టు ఎవరైనా నటించినట్టయితే వారు మూర్ఖంగా వంచకులో అయి ఉండాలి. అటువంటివారి ప్రవర్తనను జాగ్రత్తగా పరిశీలించినట్టయితే వారికి భగవంతుడియందున్న విశ్వాసంలో ఎక్కువవిశ్వాసం లేదని బయటపడటమే కాకుండా ఏదు కొంగ దారైనా వారికి తప్పకవచ్చిన ఇచ్చినట్టయితే ఎక్కాలయందు వారికున్న విశ్వాసంలో ఎంతవిశ్వాస ముండేదీ బయటపడి తీరుతుంది.

ఒకఅభిప్రాయం సత్యం కాకపోయినప్పటికీ అది మనదృష్టికి సత్యంగా కనిపించినంత కాలమూ — అది సత్యమని మనం విశ్వసించినంతకాలమూ — మనం దాన్ని ఆధారం చేసుకోగల మని పైన తెలుసుకున్నాం. కాని మనఅభిప్రాయాలు స్థావరంగా ఉండటంలేదు. అవి పరివర్తన చెందుతూ ఉండటమూ, సంస్కారం పొందుతూ ఉండటమూ, అంతరించి పోతూ ఉండటమూ మనం చూస్తూనే ఉన్నాం. మనవిశ్వాసాలు ఇట్లా మార్పు చెందకపోయినట్టయితే మన సంస్కారమూ నాగరికతా నిలిచిపోయేటందుకు అవకాశం ఉంది. కొంతకాలంక్రితం సంపూర్ణమైన సత్యాలుగా భావించబడి ఈనాడు అసత్యాలుగా పరిణమించిన కొన్ని అభిప్రాయాలు తీసుకుని అవి శాశ్వత సత్యాలుగా గణించబడితే జీవితం ఎట్లా అధోగతికి పొయ్యేదో మనం కొంతవరకు ఊహించవచ్చును. సహగమనాచారంలో మన పూర్వులకుండిన విశ్వాసం ఈ విధమైన విశ్వాసాలలో ఒకటి. మనం సహగమనాన్ని ఏ దృష్టితో చూస్తున్నామో మన ముందువాళ్లు అస్పృశ్యతనూ, విడాకులులేని వివాహాలనూ ఆ దృష్టితోనే చూస్తారని భావించవలసి ఉంది. దీన్నిబట్టి మనంచేర్చుకోదగిన కేమంటే మనం ఏ విశ్వాసాలవల్ల ప్రస్తుతం కొంత ప్రయోజనాన్ని సాధిస్తున్నామో అవి సంపూర్ణమైన సత్యాలని భావించుతూ కూడా

వాటిని ప్రశ్నయపర్యంతమూ అందరూ సంపూర్ణమైన సత్యాలక్రింద పరిగణించాలనే భ్రమకు లోనవకుండా ఉండటం.

జాతిగా సంస్కారం అవసరం లేని శాశ్వతసత్యాలు కూడా ఉన్నవని నేను సమ్మతిస్తాను. ఎక్కువ ఆ జాతివే. కాని వాటినిగురించి ఉద్రేకం తెచ్చుకోవాలని ఎవరికీ తట్టదు. దురదృష్టవశాత్తూ కాలవశాన మార్పుచెందేవి, రెండవరకానివి అయిన సత్యాలను సమర్థించటానికే మనం ఉద్రేకం తెచ్చుకుంటాం.

సత్యాన్వేషణపరునికి పరమవిరోధి ఈ ఉద్రేకమే. ఉద్రేకం మెదడును వంచేస్తుంది. తను సమర్థించే సత్యంయొక్క బలాన్ని అపహరిస్తుంది; లేదా, తను అన్వేషించే సత్యాన్ని దూరం చేసుకుంటుంది. సత్యాన్వేషణపరునికి ఉద్రేకమే కాక మంచీ చెడూ వివక్షణకూడా లేదు. విజ్ఞానంలో కూడా ఉన్నవి శాస్త్రగ్రంథాలు. వాటిలో మంచీ చెడూ అనే రెండు మాటలకూ ఎక్కడా అవకాశం ఉండదని నేను వేరె చెప్పనక్కరలేదు. మంచి చెడ్డలు ఆదిలో ఉండేవికావు, అంతంలో ఉండబోయేవీకావు; మధ్యలో మనమీలోకంలో మానవులం కల్పించుకున్నవే.

ఉద్రేకాన్నీ ద్వంద్వాన్నీ విసర్జించిన వాడే మనవిశ్వాసాలను సంస్కరించగలడు. (ఎవరూ సంస్కరించకుండానూ మార్చకుండానూ మనవిశ్వాసాలు వాటికవి మారవు.) వాడు శాస్త్రీయమైన దృష్టిగల వాడు.

శాస్త్రీయమైనదృష్టి ఏ సంఘంలో తక్కువగా ఉంటుందో ఆ సంఘం తప్పనిసరిగా వెనకపడి ఉంటుంది. అందుకు కారణాలు క్లుప్తంగా వివరిస్తాను.

శాస్త్రీయ మైనదృష్టి కలవాడిబుద్ధి అనుక్షణమూ "ఏమిటి? ఎందుకు?" అని ప్రశ్నిస్తూ ఉంటుంది. అటువంటి జిజ్ఞాసలేనిదే సత్యం బయటికి రాదు. శాస్త్రీయమైనదృష్టీ, జిజ్ఞాసా ఆదరణలేని మనసంఘంలో విజ్ఞానవ్యాప్తీ దాన్ని అనుసరించి విశ్వాసాల సంస్కారం కావటమూ జరగదు. అనేక శతాబ్దాలపాటు విశ్వాసాలు చెక్కుచెదరకుండా ఉండటమేకాక వాటిని సమర్థించే వారు వాటివిషయమై చాలా ఉద్రేకాన్ని ప్రకటిస్తారు. మనకు అనాదిగా వస్తున్న సత్యాలు శాశ్వతసత్యాలే అనుకుంటాం. అవి చలనంలేని సత్యాలని నిరూపించటానికి సహాయపడేవి ఉద్రేకంకాదు — విజ్ఞానమూ, శాస్త్రీయమైనదృష్టీని. సంప్రదాయంగా వస్తూ విజ్ఞానంచేత సంస్కారం పొందని అభిప్రాయాలు మనం చాలా అమలులో ఉంచాం. చిన్నతనంలోనే భర్తపోయిన పిల్ల యావజ్జీవమూ ఏకాంతజీవనం చెయ్యగలదనీ, అట్లా చెయ్యటం ఎట్లాగో ఆ పిల్లకూ తల్లిదండ్రులకూ చాలామంచిదనీ మనం విశ్వసిస్తున్నాం. మనిషికీ మనిషికీ పుటకలోనే కులంవల్ల తారతమ్యం ఏర్పడుతున్నదనీ, అది అలవాట్లవల్లా పెంపకంవల్లా పోదనీ మనం విశ్వసిస్తున్నాం. ఇటువంటి విశ్వాసాలు అసంఖ్యాకంగా ఉన్నాయి. వాటి యాథార్థ్యం గురించి ఒకనాడు మానవులకు ఎటువంటి సంశయమూ ఉండి ఉండక పోవచ్చును. కాని ఈనాడు ఆ యాథార్థ్యాన్ని కొంచెమైనా పరీక్షించేటందుకు తగిన విజ్ఞానం ప్రపంచంలో బాగా ప్రబలిఉంది. శాస్త్రీయమైనదృష్టిలేని కారణంచేత మనం అసత్యాలని సులభంగా నిరూపించదగిన అట్టివాటిని విశ్వసించటం జరుగుతున్నది.

మూఢవిశ్వాసాలకుకూడా శాస్త్రీయమైన దృష్టి లేకపోవటమే కారణం. నిజానికి విశ్వాసాలన్నీ ఒక జాతివే. ఏ విశ్వాసాన్నీ సాంతంగా నిరూపణచేసే న్యాయం(Logic)చేత నిర్ధారణ చెయ్యలేం. అందుకని ఎంత మూర్ఖుడుకూడా ప్రతి అభిప్రాయాన్నీ విశ్వసించడు. మన విశ్వాసాలవల్ల ఏదో ప్రయోజనం ఉండాలి. మన విశ్వాసాలవల్ల మనకు ప్రయోజనము లేకపోగా పైపెచ్చు నష్టం ఉన్నప్పుడు కూడా వాటిని మనం పట్టుకు వేళ్లాడుతుంటే మన విశ్వాసాలు మూఢవిశ్వాసాలవుతై. నిజానికి ఎవరి విశ్వాసంవల్ల ఎవరికి కేవలమైన లాభం కలుగుతున్నదో మరొకరు కనుక్కోవటం చాలా కష్టం. ఎవరి మూఢవిశ్వాసాలను వారు కనుక్కోవాలి. దానికి శాస్త్రీయమైన దృష్టీ విజ్ఞానమూ అత్యవసరం.

ఒకటిమాత్రం ఒప్పుకోవాలి — విజ్ఞానమూ శాస్త్రీయమైనదృష్టీ అభివృద్ధి అయినకొద్దీ విశ్వాసాలయందు గాఢమైన అభిమానం తగ్గుతుంది. కాని ఇట్లా జరగటం తప్పుకాదు. అటువంటి పరిస్థితి కలిగినప్పుడే మనకు మన విశ్వాసాలవల్ల అధికమైన ప్రయోజనమూ అల్పమైన అపకారమూ జరిగేది.

శాస్త్రీయమైనదృష్టి అలవడటంవల్ల మనకు కలిగే మరొకలాభం ఏమంటే మనకు విశ్వసించగలదాన్ని గురించి ఎంత బాగా తెలిసి ఉంటుందో విశ్వసించరానిదాన్ని గురించి కూడా అంత బాగా తెలిసి ఉంటుంది. ప్రస్తుతం మన సంఘంలో మన విశ్వాసాలనే మనం సరిగా అర్థం చేసుకోం; మన విశ్వాసాలకు విరుద్ధంగా ఉన్న విశ్వాసాలను ఎట్లా అర్థం చేసుకోగలం? భగవంతుడియందు విశ్వాసం ఉండ గలిగినవాడు తన విశ్వాసాన్ని కొంతవరకు సమర్థించగలగటమేకాక నాస్తికుడి వాదనను సాంతం అర్థం చేసుకుని దానిలో లోపాలుకూడా చూపించ గలిగి ఉండటం శాస్త్రసమ్మతమైనపని. కాని మనం మన విశ్వాసాలను ఉద్రేకంతో సమర్థించినంతకాలమూ మనకు విరుద్ధంగా ఉన్న విశ్వాసాలనుగురించీ, వాటివల్ల మనకు ఉండదగిన ప్రయోజనం గురించీ నిష్పాక్షికంగా ఆలోచించలేం. ఇటువంటప్పుడు మనకు రెండువిధాల హానికలుగుతూ ఉండవచ్చును. మన విశ్వాసాలు మనకు అపకారం చేస్తూ ఉండవచ్చును; మనం ఆమోదించలేని విశ్వాసాలవల్ల మనకు కలగదగిన ప్రయోజనం దూరం అవుతూ ఉండవచ్చును....ప్రస్తుతంలో మనకీ రెండువిధాలా హాని జరుగుతూ ఉండటం నిర్వివాదాంశం.

ఇక విశ్వాసాల సంగతి కట్టిపెట్టి సత్యం సంగతివిచారింతాం. ఆరెంటికీ ఉన్న సంబంధం అందరికీ సులభంగా అర్థమయేదే. మనం ఏ విషయాన్ని కానివ్వండి యథార్థ మని నమ్మకుండా విశ్వసించలేం. దేన్నీ విశ్వసించలేని పరమ నాస్తికుడు కూడా తన కళ్లనూ చెవులనూ నమ్మకుండా ఉండలేడు. మనకళ్లూ చెవులూ ఏవిధంగా మననివంచిస్తవో తెలుసుకోగలిగిన శాస్త్రజ్ఞుడు ఆ వంచనను గురించి సత్యం తెలుసుకొని తనజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకుంటున్నాడో, ఏశాస్త్రజ్ఞుడైనా తన జ్ఞానేంద్రియాలను నమ్మకపోవటానికి తోడు అవి చేసేవంచనయొక్క విధానాన్ని కూడా నమ్మలేక పోయినాడో అతనికి జ్ఞానం అసంభవం.

ఈసత్యంయొక్క స్వరూపం ఏది? ఇది మనకు ఎప్పుడూ అందుబాటులోనే ఉన్నట్టుంటుంది; ఎప్పుడూ అందదు. పైగా సత్యం అనేకస్వరూపాలలో ఉన్నట్టు కనిపిస్తుంది. ఒక ప్రయోజనం సాధించటానికి మనం సత్యంకింద స్వీకరించేది మరొక ప్రయోజనం సాధించటానికివట్టిఅబద్ధంగా కనిపిస్తుంది. ప్రాణులంతా ఒకటేనని నమ్మవలసిన ఆవశ్యకత ఉన్నట్టే, ఏఇద్దరు ప్రాణులూ ఒకటికావని గుర్తించవలసిన ఆవశ్యకతకూడా ఉంది.

సత్యాలలో తారతమ్యం ఉందని జ్ఞానాన్వేషణ చేసేవారికి సులభంగా తెలుస్తుంది. వెలుతురు సమరేఖలలో ప్రసరిస్తుం దనేది ఒకసత్యం. దాన్ని అనేక విధాల రుజువు చెయ్యవచ్చును. అద్దంలో చూసి పాపడ తీసుకునే ప్రతిఆడదీ ఆవిషయం రుజువు చేస్తూనేఉంది. కాని విజ్ఞానికి పైన చెప్పినది స్థూలంగానే సత్యం. వెలుతురు సమరేఖల్లోనే పోదనీ, అదికూడా పక్కదార్లు తొక్కుతుందనీ శాస్త్రజ్ఞుడు రుజువుచెయ్యగలడు. ఇంకా సూక్ష్మంగా వెళ్లినకొద్దీ వెలుతురుయొక్క ప్రసారాన్ని గురించిన సత్యం సామాన్యమానవులకు దుర్గ్రాహ్యమైపోతుంది.

ఈ విధంగా సూక్ష్మంగా పోగా పోగా పరిపూర్ణమైన అసలుసత్యం మానవుడికి గ్రాహ్యమవుతుందా? ఆ ఆదర్శస్థితిలో వివిధసత్యాలకు ఏకత్వం సిద్ధించుతుందా? ఈ ప్రశ్నలకు వేదాంతులు ఇదివరకే ఏదో విధంగా సమాధానం చెప్పి ఉంటారు. కేవలమూ వేదాంతదృష్టిలో కాక భౌతికశాస్త్ర దృష్టిలో ఈ ప్రశ్నలకు ఏ సమాధానం లభిస్తుందో చూతాం.

భగవంతుడు మానవుడికి అనేకరకాల మానసిక శక్తులు ప్రసాదించాడు. అందులో న్యాయశక్తి ఒకటి. జ్ఞానం ఆధారం చేసుకుని సిద్ధాంతం చెయ్యగలశక్తి న్యాయశక్తి. జ్ఞానం పంచేంద్రియాలద్వారా సంపాదించినది. పంచ జ్ఞానేంద్రియాల సహాయం లేకుండానే సత్యాన్ని చూడగల అసామాన్యశక్తి కొందరు మహాత్ముల కున్నదని మరి కొందరు నమ్మగలుగు తున్నారు. ఉండవచ్చును. కాని ఆ మహాత్ములజ్ఞానం వారికే తప్ప ఇతరులకు వినియోగపడటం అసంభవం. వారు కనిపెట్టిన సత్యాన్ని ఇతరులు అర్థం చేసుకోగలగటం కాని, ఆ సత్యమందు నిజమైన విశ్వాసం ఉంచగలగటం కాని ఇతరులకు అసాధ్యం. అటువంటి మహాత్ములుకూడా చాలా సకృతుగా ఉన్నారని భావించాలి. వారిని తప్పించి తదితరులు సత్యాన్ని అవగాహన చేసుకోవటానికి న్యాయశక్తి (logicalfaculty) తప్ప మరొకటి లేదు. జన్మతహా మూఢులైన కొందరు (congenital imbeciles) న్యాయశక్తినికూడా వినియోగపరచలేనిమాట వాస్తవమే. కాని వారిసంఖ్య జాస్తిగా ఉండదు. పాశ్చాత్యదేశాలలో ఇటువంటి మూఢులు రెండువందలమందికి ఒకరు చొప్పున ఉన్నారని వింటున్నాం; మనదేశంలో అంతకంటె కొంచెం ఎక్కువగా ఉన్నట్టు కనిపిస్తారు. అయినప్పటికీ జనబాహుళ్యానికి విశ్వాసాలు కల్పించేదీ, సత్యస్వరూపం ప్రకటించేదీ న్యాయశక్తే.

న్యాయశక్తి సంపూర్ణంగా మన జ్ఞానేంద్రియాలమీద ఆధారపడి ఉందనుకున్నాం. పంచేంద్రియాలద్వారా మనం అనేకవిషయాలు గమనించగలం, వాటి అనుభవంమీద అనేకవిషయాలు ఊహించగలం, కొన్నికొన్ని విషయాలకుగల అవినాభావసంబంధం గమనించి సిద్ధాంతాలుకూడా చెయ్యగలం. నీటిని నిప్పుమీద పెడితే అది వేడెక్కుతుంది. దాని పరిమాణం జాస్తి అవుతుంది. ఆఖరుకు అది ఆవిరి అవుతుంది. వేడికి వస్తువులపరిమాణం జాస్తికావటమే కాక ఆ జాస్తికావటం ఎప్పుడూ ఒకేవిధంగా ఉన్నస్థితినిబట్టి ఉంటుందని గమనించి వస్తువులవేడిని కొలవటానికి మనం ఉష్ణమాన మనే సాధనాన్ని చేసుకోగలిగాం. దాని సహాయంవల్ల నీరు ఆవిరికావటం ఎప్పుడూ ఒకే ఉష్ణస్థితిలో జరుగుతుందని గమనించి నూరుడిగ్రీలు (సెంటిగ్రేడ్) దాటితే నీరు ఆవిరిరూపంలోనే ఉంటుందని సిద్ధాంతంచేశాం. కాని సూక్ష్మంగా గమనిస్తే నీరు ఆవిరికావటం ఎప్పుడూ సరిగా నూరు డిగ్రీలకే కాదని గమనించగలిగాం. ఈ తభావతుకూ గాలిఒత్తిడికీ నీటిలో కరిగిఉన్న పదార్థాలకూ సంబంధం ఉందని గ్రహించగలిగాం.

మన జ్ఞానాన్వేషణ ఎంతదూరం పోయినా పై పద్ధతినే పోతూఉంది. ఎంతదూరం పోయినా మనం పంచేంద్రియాలూ వాటిని శాసించే బుద్ధీ — వీటికి అతీతంగా వెళ్లం; వెళ్లలేం; వెళ్లితే మనం న్యాయాన్ని అతిక్రమించి వెళ్లినవాళ్ల మవుతాం. ఈ విధంగా మనం చెయ్యగల సిద్ధాంతాలను, ఆర్జించిన సత్యాలను, నిరూపించటంకూడా ఇంద్రియాల ద్వారానే.

ఇంద్రియాలను ఎంతమాత్రమూ నమ్మరాదనే సంగతి తెలుసుకోవటానికి వేదాంతి కానవసరం లేదు. రోజూ మనం ఇంద్రియాల వంచననే కాక దాన్నించి తప్పించుకోవటం కూడా తెలుసుకుంటున్నాం. కంటిని తీసుకున్నట్టయితే దూరానఉన్న వస్తువును కన్న చిన్నదిచేసిచూపిస్తుంది. కాని దూరాన ఉన్న వస్తువులు చిన్నవని మనం భ్రమపడం. ఆకుపచ్చఅద్దాలు పెట్టుకుని నీలాకాశం చూస్తే ఆకు

పచ్చరంగుగా కనిపిస్తాయి — పచ్చగాగాని నీలగాగాని కనిపించవు. అల్లాగే గెవ్వులుకూడా వంచించుతై. మనం సమీపిస్తున్న రైలు ఇంజనుకూతయొక్క శ్రుతి హెచ్చుగున్నట్టు వినిపిస్తుంది — ఒక స్టేషనులో ఉన్నప్పటికీ. ఆ విధంగానే మన చర్మానికి కొన్ని వస్తువులు చల్లగానూ మరికొన్ని వేడిగానూ తగులుతై. ఏది చల్లని వస్తువులో ఏది వేడివస్తువులో నిర్ణయించటానికి శాస్త్రీయమైనపద్ధతి ఏదీ లేదు. ప్రతి వస్తువులోనూ కొంత వేడి ఉంది. మనచర్మం ఇతరవస్తువులనుంచి వేడి గ్రహించుతున్నప్పుడు ఆ వస్తువులలో వేడి ఉన్నదనీ, ఇతరవస్తువులకు వేడి నిస్తున్నప్పుడు అవి చల్లగా ఉన్నవనీ భ్రమపడుతుంది.

మనకు ద్వంద్వాలన్నీ ఇంద్రియాలద్వారానే కలుగుతున్నవనటానికి మన స్పర్శజ్ఞానమే తార్కాణం. ప్రకృతిలో చీకటీ వెలుతురూ అంటూ లేదు; శక్తిప్రసారం మాత్రమే ఉంది. ఆ ప్రసారంలో కొంతభాగంమాత్రమే కన్ను స్వీకరించగలదు. దాన్నే మనం వెలుతురు కింద పరిగణించి మిగతా ప్రసారాన్ని చీకటిగా గణించుతున్నాం. మనం కన్ను పొడుచుకున్నా కనిపించని చీకట్లో కొన్ని జీవరాసులు సులభంగా చూడగలవనేది నిర్వివాదాంశం. మనం హాయిగా చూడగల వెలుతురులో చూడలేని జీవులుకూడా ఉన్నై. మనం చూడలేని శక్తిప్రసారాన్ని ఫొటోగ్రాఫ్ ప్లేటు రికార్డు చెయ్యగలదు. మనం వినలేనంత హెచ్చుశ్రుతి శబ్దాలను కుక్కలు వినగలవని చెబుతారు.

ఇదంతా తెలుసుకుంటే మన ఇంద్రియాలు ఏమంత ఆదర్శప్రాయంగా పనిచెయ్యటం లేదని తెలుస్తుంది. మాటవరసకు మనకు ఆదర్శప్రాయంగా పనిచేసే ఇంద్రియాలే ఉన్నవనుకుంటే మనం పరమసత్యాన్ని గ్రహించగలుగుతామేమో ఆలోచించటం ఇక్కడ అప్రస్తుతం కాదు.

ఆదర్శప్రాయంగా పనిచేసే కంటిని తీసుకుందాం. వెలుతురుయొక్క ప్రకృతి తెలియకుండా ఆదర్శప్రాయంగా పనిచేసే కంటిని నిర్వచించటం అసంభవం. వెలుతురును గురించిన విజ్ఞానం కూలంకషంగా ఇక్కడ వివరించలేను కనక ఆదర్శప్రాయమైన కంటియొక్క బాట్లు రెండు రకాలుగా ఇక్కడ చెబుతాను. అన్ని రకాల శక్తిప్రసారాన్నీ హెచ్చు తగ్గులు లేకుండా సమంగా చూడగల కంటికి ఏవస్తువూ కనిపించటానికి అవకాశంలేదు. ఒక రంగుగల వస్తువును మనం చూడగలుగుతున్నామంటే దానికి ఆ వస్తువుతాలూకు వెలుతురే కాక నీడకూడా సహాయభూతమవుతున్నది. అనేకరంగులతో కూడుకున్న దృశ్యాన్ని చూసేటప్పుడు వెలుతురు నీడలే కాక రంగులు కూడా మనకు ఆధారభూతమవుతున్నై. ఆదర్శప్రాయమైన కన్ను వెలుతురు నీడలనూ రంగురంగులనూ తేడా కనిపెట్టగూడదు. అస్థితిలో దానికి చూసేశక్తే ఉండదు. మన ఆదర్శప్రాయమైన కంటికీ గుడ్డికంటికీ వ్యత్యాసమూ లేదు. ఆదర్శప్రాయమైన చూపును మరొక విధంగా చిత్రించవచ్చును. కన్ను రంగులను చూడగలగటంకూడా స్థూలంగా చూడటమే అవుతుంది. ఆదర్శప్రాయమైన కన్ను కాంతిప్రసారంయొక్క పరమాణువులను (quanta) చూడాలి. ఆపరమాణువులకు మనం గుర్తించే కాంతికుండే భౌతిక విలక్షణాలేవీ ఉండవు. కాంతిసహాయంవల్ల మనం చూసేవస్తువులు తాలూకు పరమాణువులైనా అంతే.

కొందరు శాస్త్రజ్ఞులు Law of Emergence అనేదాన్ని గుర్తిస్తున్నారు. దాని ప్రకారం అణువులకు లేనిలక్షణాలు అణుసముదాయాలకు ఆపాదింపుతై. ఇందులో అబద్ధం ఏమీలేదు. నీటియొక్క గుణాలేవీ నీటి అణువులకు ఉండవు. నీటిఅణువు 0° డిగ్రీల వేడికి ఘనీభవించదు. 100° డిగ్రీల వేడికి ఆవిరిగా మారదు. అటువంటి లక్షణాలన్నీ నీటి అణువుల సముదాయానికిమాత్రమే వర్తించుతై. ఆవిధంగానే, బొగ్గుయొక్క అణువులు నల్లగా ఉంటవని గాని మైలుతుత్తు అణువులు నీలంగా ఉంటవనిగాని అనుకోవటం తప్పు అవుతుంది.

మన మేధస్సుకూడా Law of Emergenceకు లోబడి పనిచేస్తున్నదే. మనం న్యాయశక్తి అన్నా, జ్ఞాపకశక్తి అన్నా, భావనాశక్తి అన్నా అవి మెదడుతాలూకు వివిధభాగాల్లోఉండే జీవకణాల సముదాయంయొక్క ఉమ్మడి లక్షణాలు. విడివిడిగా ఆ జీవకణాలకు ఇటువంటిశక్తి ఉండటం అసాధ్యం.

కొన్ని పరమాణువుల సముదాయమైన కన్ను, దానిలో ఉన్న పరమాణువుల ఉమ్మడి లక్షణాల(emerged qualities) తో పనిచేస్తూ ఇతరవస్తువుల తాలూకు పరమాణువుల లక్షణాలను కనిపెట్టటం అసంభవం.

ఆవిధంగానే మనన్యాయశక్తి కూడా కొంతవరకే సూక్ష్మంగా వెళ్లగలదు కాని అంతకు మించి వెళ్లగలగటం అసంభవం. న్యాయశక్తిని మించిన శక్తులున్న మహాత్ములుండిఉంటారని ఇంతకుపూర్వం ఒప్పుకున్నాం. కాని ఆ శక్తులుకూడా ఉమ్మడిలక్షణాలు (emerged factors) అయిఉండాలి కనక వాటిద్వారాకూడా పరమసత్యం (ultimate truth) తెలియటం అసంభవం. ఆపరమసత్యం పరమాణువులకే సంబంధించి ఉంది. దాన్ని గురించి తెలుసుకోవటానికి అవకాశం ఉంటే అది మరొకపరమాణువుకే ఉండాలి. కాని పరమాణువు గుణాతీతమైనది. తెలుసుకోవటమనేది ఒకసముదాయానికి సంబంధించినది కాని ప్రత్యేకాణువులకు సంబంధించినది కాదు.

ఇంతకూ అసలు పరమాణువులే లేవేమో! మనం పరమాణువుగా భ్రమిస్తున్నదాన్లో ఇంకా సముదాయాలున్నవేమో!



గంగాధరుని శిలాశాసనము

శ్రీ శేషాద్రిరమణకవులు

హనుమకొండ కాకతీయరాజులకు ఓరుగంటికంటె ముందు రాజధానిగ నుండెను. ఇచటఁగల శిలాశాసనములలోఁ బన్యాక్షిపతి శాసనము, ప్రోలరాజు శాసనము, రుద్రదేవుని శాసనము ప్రకటితములు. ఈ ప్రాచీన నగరములో శిలాశాసనములను వెదకుటకై చాల సముద్రములో మొదలు చివరలేని శాసనఖండము దొరికినది. అది దాదాపుగ నిరుపయోగస్థితిలో నుండెను. దీనికి సంబంధించిన శకలములతో బాటు వెదుకఁగా వెదుకఁగా రెండు సంవత్సరముల ప్రయత్నఫలితముగ సిద్ధసాగరమను తటాకములో పలుపుబాళ్లలోఁ బ్రకృత శాసనము గోచరించినది. ప్రాఁచుకుపట్టియున్న ఈ శిలను శాసనమని గుర్తించుటలోను దీనిని గొనివచ్చి గ్రంథాలయావరణమున భద్రము చేయుటకును స్థానిక ప్రముఖులును న్యాయవాదులునగు అన్నన్నిగ్రలు తూము వరదరాజులుగారు మిగులఁ దోడ్పడిరి. శాసనప్రకటన మునకు ముందువారికి మేముఁ కృతజ్ఞత దెలుపుట మా ప్రధాన కర్తవ్యము.

ఈ శాసనశిలను బాలసముద్రములోని శాసనశిలాఖండమునకును జత కుదిరినది. ఇంకఁ గొంతభాగము లభింపవలసియున్నది. ఇంతలో హనుమకొండనుండి ఈ విశేషమునకు దూరస్థలమునకుఁ బరివర్తన ముగుటచే మిగిలినశాసన భాగములు వెదకుటకు వీలు గలుగలేదు. అప్పుడీసితిమిగాని శాసనశిలలు అరిగియుంటచేఁ బ్రతులు చక్కఁగా రాలేదు. శిలపయి నీరు సున్నము పూసి మిగుల శ్రమపడి శాసనస్థములగు శ్లోకములను వ్రాసికొంటిమి. కాకతీయ చరిత్రమునకు సంబంధించిన అపూర్వచరిత్రాంశము లుంటచేఁ పరిశోధకులకు ఉపకరించునని దీనిని ప్రకటించుచున్నారము. ఈ శాసన మింతవఱకుఁ బ్రచురింపఁబడలేదు.

లిపి హనుమకొండ రుద్రదేవుని శాసనలిపిని బోలియున్నది. అక్షరము లంతగా లోతుగాఁ జెక్కఁబడనందునఁ దటాక జలపాతముచే రెండు వైపుల అక్షరములు అరిగిపోయినవి. ఒక వైపు ధర్మరక్షణమును గూర్చిన శ్లోకములును, ఇంకొకవైపు దేవతప్రతిష్ఠాదికములను గూర్చిన వివరము లుంటచే విడిచి, చరిత్రమునకు సంబంధించినంతవఱకు మాత్రమె రెండు వైపుల నుండి పూర్తిగా వ్రాసితిమి. ఈ శిలకు సంబంధించిన శకలమున రుద్రదేవుని విజయములును ప్రసన్నకేశవాలయప్రశంసయు మేడరాజును జయించిన యంశములును గలవు దాదాపుగఁ బ్రకటితభాగమున కది పునరుక్తప్రాయము. ఇందలి చరిత్రాంశముల గమనింపుదము.

ఇంతకుమున్న ప్రకృతశాసనకర్త యగు గంగాధరుని శిలాశాసనము నగునూరులో నుండఁగా రాజకీయోద్యోగులు దానిని కరీము నగరమునకుఁ గొనివచ్చి మండలాధికారి గృహామునఁ బ్రాతివేసిరి. మేము కనిపెట్టినయది తెలంగాణాశాసన సంపుటములోఁ గాకతీయ శాసనములలో ౬- వదిగా కరీమునగరము శాసన మను పేరఁ బ్రకటింపఁబడినది. ఆంధ్రుల చరిత్రములో ఐదవ సంపుటములో నీశాసనము కొంతవఱకు విమర్శింపఁబడినది. కరీము నగర శాసనము పద్యమయము. ప్రకృత శాసనము శ్లోకమయము. శ్లోకకవిత మిగుల రమణీయముగా నున్నది.

వంశక్రమము:— విష్ణునాభికమలమునుండి బ్రహ్మ జనించెను. బ్రహ్మకు అత్రియు నతినికి దత్తాత్రేయుఁడు జనించెను. తద్వంశమున వేంగీవిషయవర్తుఁడగు కొమ్మన జన్మించెను. కొమ్మన కుమారుఁడు నారాయణుఁడు. నారాయణుని పుత్రుఁడు గోవిందుఁడు. గోవిందుఁడు కుప్పమాంబల కుమారుఁడె గంగాధరమంత్రి. గంగాధరుని పేరుగల భాగము పోవుటచే కరీము నగరు శాసనమునుండి నామమును దీసికొంటిమి.

రెండవవైపునఁగల శాసనశ్లోకముల వలనఁ గొన్ని క్రొత్త చరిత్రాంశములు తెలియుచున్నవి. మేడక్షితిపాలునినుండి చక్రకూట ప్రభువు మాదకఖేటకోరమును హరించెను. ఆ చక్రకూటప్రభువును రుద్రదేవుఁడు గజసంఘ యుక్తముగా జయించెను. మేడభూపాలుఁడు రాజ్యమును గోల్పోయి మాల్యవత్పర్వ

తేను నాక్రమించెను. రుద్రదేవుడు మేడరాజును రణరంగమున జయించి, యతనినగరము దహించి సేతువును ఖండించి తాలోపవనము నరికివేసినాడు. మేడరాజు తన పూర్వులార్జించిన కీర్తిని అభిమానమును ఐశ్వర్యము నేగాక అడుగకున్నను రుద్రదేవునకు కొంధాను నగరము నొసంగెను. రుద్రదేవుడు మేడరాజు యొక్క మదపుటేనుగులను రెంటిని గైకొనెను. తరువాత పులస్త్యనామ నగరమును రుద్రదేవుడు కొల్పుటయు నపుడు నెలువడిన పొగ మేఘమువలెనుండి నెమిళ్లకు అకాల వర్షాబ్దదర్శన వినోదము కల్పించుటయు వర్ణింపబడినది. పులస్త్య నామనగరము పోలవాస. ఇది జగిత్యాల తాలూకాలో నున్నది. మేడరాజు మేడవరము పాలించురాజు. ఇది ఒరంగల్లునెంత పాకాలతాలూకాయం దేరువలోని కురువపట్టిలో నున్నది. రెండవ శిలా ఖండములో "దాసీవ మేడక్షితిపాలలక్ష్మీః యస్యాంగణం సించతి నిర్వ్యళీకా" అను శ్లోక భాగముగూడ మేడరాజును రుద్రదేవుడు జయించుట బలపఱచుచున్నది. ఇందుఁ జేర్కొనఁబడిన చక్రకూటవిషయాధీశ్వరుఁడు కన్నరదేవరాజునకు జగదేకభూషణ వీర సోమేశ్వరునకు మధ్యనున్న ఒకానొక రాజు కానోపు! మొదటి ప్రోలరాజు చక్రకూటము జయించినట్లు భాజిపేటదగ్గ శాసనమునఁ గలదు. రుద్రదేవుఁడును చక్రకూటము జయించె ననుసంగతి ప్రకృతశాసన మెఱింగించుచున్నది.

కరీము నగరశాసనమువలన గంగాధరుని చరిత్రము గ్రహింప వీలగుచున్నది. ఈతఁడు విద్యాబుద్ధులు నేర్చి పరిణయానంతరము వేఁగి దేశములోని వెల్లకినుండి హనుమకొండకుఁ జేరినాఁడు. ఘోరతరాజిలోఁ గలఁడు అకుంఠితచిత్తుఁడునగు కాకతి ప్రోలరాజు ఇతనిని నగరపాలకునిగా నియోగించెను. ప్రోలరాజు పరోక్షమున అన్యకుంఠాపుర నాథుండగు రుద్రభూపతిచేత అమాత్యసంపద, నియోగవృత్తి, దళము, సితాతపత్రము భూషణాదికములు బడసెను. డొండెండు అను నగ్రహారము బ్రాహ్మణుల కొసంగి అందు త్రికూటశివాలయము చెఱువు ప్రతిష్ఠించెను. ఇది జనగాము తాలూకాలోని తొండ అను గ్రామము కావచ్చును. హనుమకొండలోఁ బ్రసన్న చెన్నకేశవస్వామిని రుద్రేశ్వరము చెంతఁ బ్రతిష్ఠించెను. ఈ ప్రసన్న కేశవాలయము పురమధ్యమునఁ గలదని చెప్పఁబడెను. ఇపుడా యాలయము లేదు. ప్రకృతశాసనము ప్రసన్న చెన్నకేశవ ప్రతిష్ఠ తెలుపునది. హనుమకొండలోఁ బున్నేశ్వరాలయము నెంగట శివాలయము నెలకొల్పి త్రిమూర్తులఁ బ్రతిష్ఠించెను. గంగాచెయ చెఱువుకడ కేశవుని బ్రతిష్ఠించెను. ఇపుడీ యాలయములు నశించినవి. హిడింబ తీర్థమునఁ జెక్కు దేవకేను లంతకుముందె గలవు. గంగాధరుఁ డచట విష్ణుని ప్రతిష్ఠచేసెను. హిడింబ తీర్థమన నీరు గల్లు చెంతగల మెట్టు రామప్పగుట్ట. హిడింబ క్షేత్రప్రశంస ప్రతాపరుద్రీయ నాటక ప్రకరణమునను ప్రతాపచరిత్రమునను గలదు. పట్టశాలలో జనోహరి అను ధర్మమునుచే జైనాలయము కట్టించెను. సంవర్తకేశ్వరమున శివాలయములు తటాకములు, హనుమకొండలో రుద్రేశ్వరము చెంత శివ విష్ణు దేవాగారములు, మంత్రకూటమున శివాలయము, వసునూరిలో చతుర్వింశతిమూర్తులు గల జైనాలయము విష్ణుదేవాలయము నెలకొల్పెను. ఇంతియగాక గంగాధరుఁడు సప్తసంతానములు బడసెను. వసునూరులోని దేవాలయములు మనోహరములగు శిల్పములతో నీతని మహోన్నతస్థితికి దార్కాణగా నున్నవి. హనుమకొండలో రుద్రదేవునికాలమున గంగాధరుఁడు "తటాకసేతౌ గిరిమస్తకేచ సమ్యక్ ప్రతిష్ఠాప్య శివస్య లింగం" అను మాటలచేఁ జెఱువు కట్టపయినను శైలశిఖరమునను శివాలయములఁ బ్రతిష్ఠించినట్లు కలదు. తటాకముపయి గల శివాలయము అంతరించినది. గిరిమస్తకమున శివాలయపు గుర్తులు సైతము లేకున్నవి.

కాకతీయసామ్రాజ్యము పాలించిన రుద్రదేవునకుఁ బ్రధానమంత్రియై జినధర్మములకుఁ బ్రాణభిక్ష నొసంగుచు శివాలయములు విష్ణ్వాలయములు నెలకొల్పి సప్తసంతానములఁ బడసి విజయలక్ష్మిని రాజేంద్రునికి వైవశము చేసిన గంగాధరమంత్రిచరిత్రమును గ్రహించుటకు శిథిలదేవాలయములు రెండు శాసనములుమాత్రము మిగిలినవి. ఆతఁ డొండిదకృతి యేనాఁడో అంతరించినది. ఈతని యభిమానస్థలమగు వసునూరు కరీంనగరమునకు నాల్గు క్రోశముల దూరములో నున్నది. అచటఁ గల మహాలయములు సందర్శించినచో నీతని మహోన్నతస్థితి కొంతవఱకేని గోచరింపఁ గలదు. మ. ఘ. నిజామువారితవమువారి నివేదికలయందును కాకతీయసంచికయందును గంగాధర నిర్మితాలయ ప్రతిబింబము గలదు, ఇతరత్ర నేర్కొనఁబడని రుద్రదేవుని విజయములు, మేడరాజు వృత్తాంతము, సందిగ్ధముగా నున్న పోలవాసవిజయము, చక్రకూటాక్రమణము ప్రకృతశాసనమువలనఁ దెలియుటచే నీ శాసనము మిగుల విలువగలది. గాతెరా సంఖ్య మేసెలలో ఈ శాసనము గుర్తింపఁబడినది.



క్రొత్తరకము చీరెలు తదితర దుస్తులు సిద్ధముగా నున్నవి.

SATRAMDAS KISHINCHAND,

16, 17, 18 Rattan Bazar, P. T. Madras.

బ్రాంచీలు :—

విజయనగరము, న్యూ సిల్కుహౌల్.

విశాఖపట్టణము. సిల్కు స్టోర్సు.

బెనారెస్ స్టోర్స్,
285, చైనాబజారు, మద్రాసు.

జీవితభీమాకు

The New Guardian of India Life Insurance Co., Ltd. Madras

న్యూగార్డియన్ ఆఫ్ ఇండియా లైఫ్ ఇన్ష్యూరెన్సుకంపెనీ లిమిటెడ్ మద్రాసువారితో సంప్రదింపుడు

(లైఫ్ ఎస్సూరెన్సుకంపెనీలచట్టము ననుసరించి చెల్లింపవలసిన డిపాజిటు రు 2 లక్షల మొత్తమును ఈకంపెనీవారు చెల్లించిరి.)

అందరికి అనుకూలించు పాలసీసౌకర్యము లీ కంపెనీలోగలవు.

పాలసీ నిబంధనలు అందరికి అందుబాటులోనే ఉన్నవి.

ఎష్యూరెన్సు, ఏజన్సీమరతుల విషయమై పూర్తివివరములు కోరువారు నేరుగా హెడ్ ఆఫీసునకుగాని, లేక కంపెనీ బ్రాంచి లేక జిల్లా ఆఫీసులకు దరఖాస్తులను పంపుకొనవచ్చును.

హెడ్డాఫీసు :
ఎస్ప్లనేడ్, మద్రాసు.
పోష్టుబాక్సు నెం 89.

యన్. నారాయణన్,
మేనేజరు.


మొదటి వైపు

౧. స్వస్తి(శ్రీ) జయశ్చాభ్యుదయశ్చ॥ జయతి ము
౨. రరిపుః సదయస్యదంష్ట్రాంకుర...మధీశయు
౩. వరాహాస్యభాజః విధాఖిలముకుళ్యాగ్రసం
౪. గిపివ భ్రమరీవ దోరధికం రరాజ పృథ్వీ॥
౫. నాభీసర స్యుదర స్మధుకైటభారే రంభోరుహా
౬. (న్వ)తద్ధృతిఃసమభూ ద్వ్రత్ర।సామస్వనైర్మ్ముఖ
౭. చతుష్టయనిర్గ్గతైర్య్యజుఃపద్మాదిభిః భ్రమరవన్నిత
౮. రాం విభాతి॥ నిశ్శేష వేదనివహైక నివాసభూమి స్త
౯. త్రాత్మజః సమభవ న్మునిర త్రినామా। ఉజ్జీనయన్న
౧౦. (యన) మీశవిలోచనాధిదగ్ధం యదీయనయనాత్మ
౧౧, మజాయతేందుః॥ యస్య ప్రసాదాత్ క తపీ
౧౨. య్యసూను బ్బుజానసహస్రేణ శశాస పృథ్వీం
౧౩. మురారిమూర్త్తిః కిల సాపి దత్తాత్రేయాభిధో
౧౪. యస్య బభూవ సూనుః॥ యతో ప్యశాపాకరమా
౧౫. త్రకేణ నిశ్శ్రీకమాసీత్సురరాజరాజ్యం। దుర్వాస
౧౬. స్తస్యపుర త్రయారిమూర్త్తిః పితా యశ్చ జగత్ప్రసి
౧౭. ద్ధః॥ పతివ్రతాశాపనిరుద్ధచండ భానూదయా
౧౮. ర్థం సముపాసితా చ। విరించినారాయణచంద్రమూ
౧౯. త్రై ర్య్యస్యానసూయాకిల ధర్మ్మపత్నీ॥ సెల్ల
[క్షాత్ర్యా
౨౦. గ్రహారస్య వేంగీవిషయవర్త్తిని॥ వంశః ప్రేమవృ
[త్తో భూ
౨౧. ర్య్యశ్రుతిశీలసమన్వితః॥ సమభవదధవంశేత్రతని
౨౨. స్సీమసత్వః సకలవిబుధవర్గ్గః సమ్మతః కొమ్మరా
౨౩. జః॥ చిరతరమధితస్థు బ్బ్రంధవా యస్యగేహే క
౨౪. మలవనమివోచ్చైహాంసవర్గ్గః సుఖేన॥ నారాయ
౨౫. ణ స్తస్య సుతో బభూవ పారాయణ స్సజ్జనమండ
౨౬. లస్య। సౌజన్యపీయూషరసేన యస్య సంవర్ద్ధితో
౨౭. మానతరుర్బుధానాం॥ నిఖిల జగదమందానంద
[బృందో
౨౮. పకారీ సమజని చ తనూజ స్తస్య గోవిందరాజః।
౨౯. రజతగిరిహిమాంశుస్పర్ద్ధినీ యస్య కీర్త్తి స్త్రిజగతి
౩౦. నిజబంధూన్ప్రతానాసాధితోచ్చైః॥సాధ్వీతురుకమా
౩౧. భిఖ్యా గృహిణీ తస్య చాభవత్ । యానసూయా
[భర్త్తరి

రెండవ వైపు

౧. యస్య ప్రతాపహుతభుక్శిఖమావలీ
౨. ఘా। ముంచంతి నైవ జగతాం మహితక్షితీ
౩. శాః॥ జహార యో మాన్యఖేటకారనా
౪. మాపి మేడక్షితిపా ద్బలేన। తచ్చక్రకూ
౫. టక్షితిపాల ముచ్చై ర్జగాయ యత్ర
౬. ద్వీపసంఘు యుక్తం॥ నిత్యోదయః ప్ర
౭. తిదిశః ప్రసరత్ప్రతాప శ్రీరుద్రదేవనృప
౮. తిః సవితా చ నిత్యం। నీచాంగతిం దినకరో
౯. భజతే కదాచిత్ కాకత్యవంశతిలకస్తు
౧౦. సదోచ్చవృత్తిః॥ దహతు దహతు దు
౧౧. ర్గో రాజధానీ మమాసౌ ప్రలయము
౧౨. పగతాః కిం మాల్యవచ్చైలవృత్తాః ఇతి హ
౧౩. సతి గిరిస్థో నిర్జితో యేన మేడ
౧౪. క్షితిపతి రతిమాత్రం కటువాద్యం వితన్వ
[బిభేదస
౧౫. తుం నగరం దదాహ జహార హాస్తిద్వితయం
౧౬. మదాంధం। లులావ తాలోపవనం హఠేన
౧౭. యో మేడరాజం సమరే విజిత్య॥ అని
౧౮. చ్ఛన్నపి కాంధాతుం యస్మై మేడనృపో ద
౧౯. దౌ। విభూతిం చాభిమానంచ కీర్తించ కులసం
౨౦. చితాం॥ క్రుద్ధో యత్ర పులస్త్యవాసనగరీ
౨౧. ప్రోద్దామధూమావలీ శ్యామవ్యోమ వి
౨౨. లోక్య చండపటహాధ్వానం సమాకర్ణ్య చ సం
౨౩. చింత్యాంబుధరాగమం పునరపి వ్యాకీర్ణబ
౨౪. ర్హిప్రజః సానందం ననృతు మ్మయూరనివహా
౨౫. శ్శైలాగ్రరంధ్రస్థితాః॥ యో శ్యామాక తుష్టో
౨౬. పవాసవిధినా తత్యాసు విద్యా సదా య
౨౭. ద్దాగ్గత్య విషణ్ణవల్లభజనై ర్గాఢం సమాలింగితః॥

తా. క. మొదటివైపు రెండవవైపు శాసనశిలలోని చివరభాగములు లేవు.



మిశ్రమమంత్రివర్గములు

వంద్రంగి రాజేశ్వరరావు

నూతన రాజ్యాంగ ప్రణాళిక ననుసరించి రాష్ట్రీయ స్వపరిపాలన అమలులోనికి వచ్చినది. మొదటి సంవత్సరము పూర్తి అగుటయే కాక రెండవసంవత్సరమందుకూడ సగముకు పైగా గడచినది. ప్రజాపరిపాలనము బాధ్యతాయుతమగు మంత్రివర్గము, పార్టీపద్ధతి ననుసరించి నడచును. పార్టీపద్ధతి సాధారణముగ రెండు విధములుగ నుండును. ఒక్కపార్టీగాని లేక అంతకన్న ఎక్కువ పార్టీలుగాని ప్రభుత్వబాధ్యత వహించును. ప్రస్తుతము కాంగ్రెసు మంత్రివర్గములున్న రాష్ట్రములందు కాంగ్రెసుపార్టీ ప్రభుత్వబాధ్యత వహించినది. కాని పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రమందు, అస్సామునందుగల కాంగ్రెసు మంత్రివర్గములను గురించి కొంచెము చెప్పవలసియున్నది. పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రమందున్న పార్టీ లన్నిటిలోను కాంగ్రెసు అధికసంఖ్య కలదైనను, శాసన సభయందు మాత్రము మెజారిటీ లేదు. అట్లు మెజారిటీ సంపాదించుటకు హిందూ సిక్కు జాతీయ వాదుల సాయము కోరవలసి వచ్చినది. కాని వా రందరకును కాంగ్రెసుసంస్థయందు మిక్కుటమగు గౌరవము అభిమానము ఉండుటచేత పైకి పూర్తిగ కాంగ్రెసుమంత్రివర్గమువలెనే పని జరిగిపోవుచున్నది.

అస్సామునం దిటీవలివరకు బెంగాలు, పంజాబు, సింధురాష్ట్రములందువలె మిశ్రమ మంత్రివర్గ ముండెను. ఇటీవల కాంగ్రెసు మంత్రివర్గ మేర్పడుటకుపూర్వము రెండు సార్లు మంత్రివర్గమందు మార్పులు జరిగెను. గవర్నమెంటు దరిదాపు పదిసార్లు శాసన సభయందు ఓడిపోయెను. చివరకు విశ్వాస రాహిత్యతీర్మానము పెట్టు ప్రయత్నము మీద ఉండగా అప్పటి ప్రధానియగు సర్. సాదుల్లా గారు తమమంత్రివర్గమును రాజీనామా నిచ్చిరి. ఉన్నపార్టీలలో కాంగ్రెసుపార్టీ సంఖ్య ఎక్కువగా నుండుటచేత కాంగ్రెసు మంత్రివర్గ మేర్పడెను. కాని కాంగ్రెసుపార్టీకి మెజారిటీ లేదు. మొదట కొన్నిరోజులవరకు ముస్లిముమంత్రి దొరకలేదు. చివర కిద్దరు ముసల్మానుమంత్రులను సంపాదించిరి. చిక్కులంతటితో వదలలేదు. తేయాకుతోటల యజమానులైన యూరపియనులు ప్రతిపక్షమందు చేరిరి. కాని మిగతరాష్ట్రములందు యూరపియనుప్రతినిధులు అధికారమందున్న పార్టీకే సహాయము చేయుచున్నారు. అస్సామునం దిట్లు తారుమా రగుటకు కారణము లేకపోలేదు. తేయాకుతోటలందు కార్మికులపరిస్థితులు బాగులేదు. కాంగ్రెసు అధికారమునకు వచ్చినచో తమనిరంకుశత్వము అడుగంటు నని స్వలాభాపేక్షులై యిట్లు చేయుచున్నారు. ప్రస్తుతము ప్రతిపక్షము వా రందరును కలసి శాసనసభయందు మెజారిటీ కలిగియున్నారని తెలియుచున్నది. ఇట్టిపరిస్థితులందు కాంగ్రెసుమంత్రివర్గ మెంత కాలము చిరస్థాయిగ నుండునో చెప్పుట కష్టము. మిగతపార్టీసభ్యులను చీలదీసి ఎప్పటి కప్పుడు జాగ్రత్తగ కాలము గడపవలసి యున్నది. ఇట్టిపరిస్థితులలో మంత్రివర్గము నిశ్చలమనుబుద్ధితో నిక్కరముగపని చేయుట కష్టము.

బెంగాలునందు నేయొక్కపార్టీకి మెజారిటీ లేకపోవుటచేత మిశ్రమమంత్రివర్గ మేర్పడినది. మంత్రులలో జమీందారులు, కర్షకులు, వర్తకులు ఆదిగాగల వివిధతరగతుల ప్రతినిధు లున్నారు. ఈ కేబినెటుయందును ఏకగ్రీవముగ నుండుట అసంభవము. అభిప్రాయ భేదములు తీవ్రమైనపుడు నవుషరాలీగారిచేత రాజీనామా నిప్పించవలసివచ్చెను. విశ్వాస రాహిత్యతీర్మానము తెచ్చినపుడు యూరపియను లడ్డుపడి మంత్రివర్గమును రక్షించిరి. కాని యిది శోచనీయము. ఇంతటితో రాష్ట్రీయస్వపరిపాలన మడుగంటినదని చెప్పవచ్చును. యూరపియనులు తలచుకున్నచో మంత్రివర్గమును కీలుబొమ్మవలె త్రిప్పగలరు. నిజమగు అధికారము వారిచేతియందే కలదు.

సింధునందు మొదటినుండియు పరిస్థితు లధ్వాన్నముగ నున్నవి. సర్ గులాము

1939 సంవత్సరపు హిల్‌మన్

మిన్క్స్

20 క్రొత్త లక్షణములతో

అద్భుతమైన తగ్గింపు ధరలు

నూతన మితవ్యయము:— గ్యాలను 1 కి 40 మైళ్లు మైలేజి ఋజువు చేయబడినది; ఆర్. ఏ. సి. పరీక్షయందు గ్యాలను 1 కి 47½ మైళ్లు. హిల్‌మన్ పరిశోధనాఫలితముగ- దీనిలో క్రొత్త ఇంజినీరింగు లక్షణములు కలవు. మోటారుకార్ల పారిశ్రామిక చారిత్రలో అమూల్యమైనది.



మరియు

ది హిల్‌మన్ "14"

నిజమైన అయిదు సీటరు

ఈ సరికి ఉన్నవాటిలో ఉత్తమమైనది.

మిక్కిలి తక్కువ ధర

—: డిస్ట్రిబ్యూటర్లు :—

రాణి (మద్రాస్) లిమిటెడ్

RANE (Madras) LTD.,

జనరల్ పాటర్స్ రోడ్డు,


వకోంటురోడ్, మద్రాసు.

హూన్సేను హిదయతుల్లాగారి మంత్రివర్గము మెజారిటీ లేక రాజీనామా నిచ్చినపిమ్మట కాంగ్రెసుపార్టీ సహాయముతో ఖానుబహాదూరు అల్లాబక్సుగారు మంత్రివర్గము చేర్చిరి. కాంగ్రెసుసహాయమును పొందుటకై జీతములను తగ్గించుకొనుట, మూడవతరగతి రైలుప్రయాణముచేయుట, ఖద్దరు కట్టుట మొదలగుపనులను చేయుచువచ్చిరి. కాని పరిస్థితు లింతటితో చక్కబడలేదు. సుక్కూరు ఆనకట్టు పరిసరమందుగల భూములపై శిస్తును హెచ్చించుటకు మంత్రివర్గము సమకట్టెను. ఇట్లు చేయవలెనని గవర్నరుయొక్క కోరిక యుండెను. కాని యీపని కాంగ్రెసువారికెంతమాత్రము యిష్టము లేదు. ఈసందర్భమున మంత్రివర్గమును ప్రతిఘటించుటకు సిద్ధపడిరి. ఈసందర్భమున పూర్తిగా కాంగ్రెసుమంత్రివర్గము చేర్పరుప వలెనని కొందరు కోరిరి. కాంగ్రెసు ప్రమాణ పత్రమును అంగీకరించుటకు మంత్రివర్గమువారు సమ్మతించిరి. కాని పరిపూర్ణవిశ్వాసము లేనివారు పదవులకై కాంగ్రెసులో చేరినచో చివరకు కాంగ్రెసుసంస్థయొక్క అంతస్తు చెడిపోవును. దూరదృష్టిగల అజాదు, పటేలు ఆదిగాగలవా రిందుల కొప్పుకోలేదు. శిస్తు హెచ్చింపును ప్రస్తుత మొకసంవత్సరము వరకును ఆపుదలచేసి రాజీపడిరి. ఇటీవల కరాచీయందు ముస్లిములీగుసభ జరిగినపుడు ముసల్మానుసభ్యుల నందరను ఏకముచేసి లీగు మంత్రివర్గము చేర్పరుచుటకై జిన్నాగారు విశ్వప్రయత్నములు చేసిరి. కాని కార్య సాఫల్యము కాలేదు. అచటనున్న పార్టీ లన్నియు వ్యక్తులకు సంబంధించినవిమాత్రమే. ఇట్టిపరిస్థితులందు భవిష్యత్తునుగురించి యేమి చెప్పుటకును వీలులేదు.

పంజాబురాష్ట్రమందు మంత్రివర్గ మొకింత స్థిరముగా నున్న దని చెప్పవలెను. అచటి ప్రధానామాత్యులగు సర్ సికందరు హాయతు గారి వివేకము, పరిపాలనాపటిమ చాలవరకు కలసివచ్చినవి. కాని యూనియనిస్టుపార్టీలో నున్న ముస్లిముసభ్యులు ముస్లిములీగుసభ్యులు కూడను. మంత్రివర్గమునకు సహాయముచేయు హిందువు లేదో యొకహిందూసంస్థకు చెందిన వారే. ఇట్టికలయిక అస్వాభావిక మగుటచే చిరస్థాయిగ నుండజాల దని వేరుగ చెప్ప నవసరములేదు. ఇటీవల శాసనసభయందు ప్రధానిగారు వర్తకులకు, వడ్డీవ్యాపారులకు నష్టముగల్గు బిల్లులు ప్రవేశపెట్టినపుడు విషమ పరిస్థితు లేర్పడినవి. ఇంతవరకు మంత్రివర్గమునకు సహాయముచేయుచుండిన హిందువులే వ్యతిరేకులైరి. కాని ముస్లిముసభ్య లధిక సంఖ్యాకు లగుటచే ఇబ్బంది కలుగలేదు. అయినను ఎప్పుడైనను పరిస్థితులు తారుమారైన ఆశ్చర్యపడనక్కరలేదు.

ప్రస్తుతపరిస్థితులను రాజకీయ దృష్టితో జాగ్రత్తగ పరిశీలింపవలసియున్నది. ఇంగ్లండు నందు మిశ్రమమంత్రివర్గములు అరుదు, కాని ప్రస్తుతమున్న జాతీయప్రభుత్వ మొకవిధముగ మిశ్రమమంత్రివర్గ మని చెప్పవలసియున్నది. అందువల్ల ప్రతిపక్షమందును రాజీపడ వలెను. ఇంగ్లీషువారు స్వతహా రాజీ నభిలషించెదరు. అప్రమాణము రాజీ అగుటవల్ల పరిపాలన మొకకట్టుగ జరుగదు. ఇట్లు జరుగుట ప్రభుత్వమునకు ప్రతిపక్షమునకుకూడ నష్టమే. ఇట్టిమెజారిటీమంత్రివర్గము రాజకీయముగ సక్రమమూ అనుసంధానము కలుగ వచ్చును. సర్ తేజబహాదూరు సప్రూగారి అభిప్రాయప్రకారము ఎట్టి ఆక్షేపణయు లేదు. ఇంగ్లండునందు ౧౯౧౬-వ సంవత్సర మందును దరిమిలాను ౧౯౨౧-వ సంవత్సర మందును ఇట్టిమంత్రివర్గము లుండెను. కాని యిందువల్ల సమష్టిబాధ్యత (Joint Responsibility)కు ముప్పువచ్చును. మంత్రులు వివిధపార్టీలకు చెందినవారు. ఏకగ్రీవ మను నది యుండదు. ప్రతిమంత్రియు తనపదవిని పలుకుబడిని తనపక్షమునకు లేక సంఘమునకు బలముచేకూర్చుట కుపయోగించును. చివరకు స్వలాభాపేక్ష విపరీతముగ పెరుగును. పోటీ, వంతులకు అంతుండదు. ప్రతిపాల పక్షమందున్న వివిధపార్టీలు మంత్రివర్గమం దున్న కొన్నిపార్టీలతో కుట్రలు పన్ని ప్రభుత్వమును హస్తగతము చేసుకొనుటకు ప్రయత్నించును. ఆఖరికి మంత్రివర్గము కప్పలతక్కెడవలె తయారగును. ఇందువల్ల కలిగెడునష్టములను వివరింపనక్కరలేదు.

కాని యిట్టి మిశ్రమమంత్రివర్గమువల్ల ఒక్కలాభము కలదు. ఒకపార్టీకి పూర్తి మెజారిటీ యున్నపుడు ఆపార్టీ యితరుల అభిప్రాయములను లెక్కచేయక తనయిష్టాను సారము ప్రవర్తించుట సహజము. మిశ్రమ మంత్రివర్గమం దట్టిపని సాధ్యముకాదు. ఒకరిపై ఒకరు సదా ఆధారపడియుండ వలెను. అయినను చివరకు నష్టమే ఎక్కువని చెప్పవలెను. రాజకీయపరిజ్ఞానము, ప్రజాభిప్రాయము పెంపొందించినయెడల పున్నతాదర్శములుగల రాజకీయసంస్థలు ప్రాముఖ్యములోకి వచ్చును. అపుడు సాంఘికవిభేదములతో నిమిత్తము లేక ప్రజాప్రభుత్వము సక్రమముగ పార్టీపద్ధతులమీద జరుగును. ఇట్లు జరుగుటయే సకలవిధముల శ్రేయోదాయకము.



నాగేశ్వరమనీషి జీవిత తత్త్వము

జొన్నలగడ్డ సత్యనారాయణరావు

"ఈతనిస్థానము నెవ్వ రాక్రమింపగలరు" అని విశ్వదాత దివంగతు డైనంతన మిగుల వాపోవుచు మహాత్ముడు వాక్రాసెను.

నాడు దశదిశలనుండి కన్నీటికాల్వలు పాల్వారినవి.

తీవ్రమైన ఆక్రందనము ఆంధ్రహృదయమును చీల్చుకొని వెడలినది. ఆంధ్రజనయిత్రి రక్తమందు రక్తమై, ఆయువులోని ఆయువై, ఈతల్లిజీవితమున గలసియున్న శక్తి అంతర్హితమైనది.

దేశోద్ధారకుడు ౧౮౬౭ లో నుదయించి ౧౯౩౮ లో నస్తమించెను. ఉదయాస్తమయములనడుమ దక్షిణాకాశమున తేజరిల్లిన ఈజీవితమెట్టిదో అసంఖ్యాకు లవలోకించిరి.

పుంఖానుపుంఖముగ వస్తువును పరిశీలించి, దాని ప్రాణమై, అందు నిహితమైన నిజము సూత్రమెట్టిదో భౌతికశాస్త్రవేత్త కన్గొనును. పూర్ణపర్యాలోచనమునకు పని గల్పించు పూర్ణపదార్థము పరిశీలనము పూర్ణమనుభవమునకు కట్టెదుటనుండుట ముఖ్యము. విశ్వదాత సంపూర్ణ జీవితమును పరీక్షించినపుడే హృదయస్థ ప్రాణసూత్ర—మట్లందు చలించిన భావనిచయ మెట్టిదో కన్గొనగలము. ఈతని జీవిత చరిత్రమందలి బహుళాంశములను పూసగ్రుచ్చినట్లు తెలుపుట నా ప్రస్తుతాశయము కాదు. మానసికయవనికపై నీచరిత్రమందలి అద్భుత దృశ్యములను విలోకించి, వీని నిహితార్థమును, వీనిని ప్రాణప్రదీప్తము లొనరించిన ఉజ్జ్వల భావశబలతను, వీనిని మహోత్కృష్టములు కావించిన గంభీరతత్త్వమును కనుగొనుటే నా ప్రస్తుతోద్దేశము.

ఆంతరంగిక నయనము ప్రోల నీయుద్దేశమును నిలిపియే ఏతాదృశవిచారమునకు గడంగితిని. మహాపురుషజీవితచరిత్రను నాకొలంది కొలది మథించి, నే బడసిన నిగమనతరకల (వీని గుణపరిశీలన మొనరింపుడు) పాఠకలోకమున కొసగుచున్నాను. తత్త్వార్థప్రకాశకము పరికొలిపిన వివిధ జీవితాంశములను హృత్పీఠ మునిడి, భావపంథయందు పఠితలకు చేయూతలగు విమర్శముల నిందు నిలుపుచుంటిని.

ప్రధానాశయమున కుపశాఖలై యుండు భావపరంపరలకు (ఔచిత్యమునకు భంగము రాని తెలివున, రసమునకు చెఱుపురాని తీఱున) తావొసగినగాని తత్త్వార్థమందలి లోతు మానసగోచరము కాదు. చిత్తమున కాయాసము గొలుపక సామాన్యపాఠకుల దృష్టి నాకర్షించుటకును, జటిలభావార్థము నవలీలగ హృద్గతము గావించుటకును సముచిత దృష్టాంతములను విషయతత్త్వమున స్వయంభువులై యుదయించు అలంకారములను రచనమున ప్రవేశపెట్టుట గ్రంథకర్త కర్తవ్యము. ఈసాహితీ సూత్రముల నెఱుంగుట యొకటి. వీనిని స్వీయరచనమున ప్రయోగించు నేరిమినందు టొకటి. కలము చేబూని హృదయపూర్వకమైన ప్రయత్నము చేయుచు పరితోషమందుచుంటి నంతియే! కాని ఈనేరిమి నందితినో లేదో విజ్ఞానదృష్టిగల పాఠకులే నిర్ణయింతురు గాక!

భూగోళమున పెద్దంజలు వేసిన ప్రజ్ఞాధురీణులు ఈగోళమును ధిక్కరించు గోపురశిఖరాగ్రములపై పుట్టలేదు. భూగోళపథమున నెతికి నెతికి చేసారినను, వీరిజన్మస్థలము లందు కానరావు. ఉత్కృష్టజీవులకు పురిటిల్లయినవి మూలమూలలనుటకు ప్రపంచచరిత్రల నుండి బహుళదృష్టాంతములను పేర్కొనవచ్చును. మహాపురుషులను, మహానదులను, దేవతలను కనినచోటు లిట్టివియనికదా మహాభారతము వచించుచున్నది! సూర్యభగవానునే చూడుడు. ఇతడు మింటికొనపై నుదయించునా? ఆదర్శకర్మవీరుడై, తనకర్మక్షేత్రమున నీతడెంతో శ్రమించిన యనంతరమే విహాయసాగ్రమున మహోజ్జ్వలుడై తోచును!

దేశోద్ధారకునికీర్తివల్లరి దేశము నెల్లకడలందు ప్రాకినయనంతరమే ఈతని పుట్టినచోటెద్ది యని జిజ్ఞాసువు లరసిరి. అంతకుమున్న ఎలకుఱ్ఱు ఎందున్నదో ఎందఱెఱిగిరి?

ఎవ్వరు నెఱుంగనియూరిలో మిఱ్ఱుపల్లములందు, ముండ్లతొట్టియలో పెరిగినశిశు వీడే? ఆంధ్రమాత హృదయమున నద్భుతశక్తియై నిలిచి, మహాజ్యోతియై, పరంజ్యోతి గలవాడు వీడే? నిష్ఠురమైన నిష్పచ్ఛరమున నిర్భృత ప్రాణియై పొగిలినబాలకుడు వీడే? అవిరళ కనకవృష్టి నురియించిన ఘనహృదయుడై, అసంఖ్యాకుల అశ్రుధారల నభిషిక్తుడై, సుమవిమానారూఢుడై అమరపురికరిగిన విశ్వదాత యితడే? దిగ్దిగంతములనిబిడ యశుడే? వేల్పుగడ్డ వదాన్యత నెఱుప నేగినవాడ్లకిది యేడ? మానులందు తెప్పటడుగు లిడిన బడుగుబాలకుడు వీడే? కల్పకమై నందనమున నెలకొను వీడే? దారుణజీవిత ప్రతిదారుణమున దారిగానక తారాడిన నిరీహసింహము వీడే? బహుళకుసుమోన్మేష ప్రభాజాలము వెలారించిన వీరవతంసుడై, వీరస్వర్గమును జూరగొనిన త్యాగి వీడే?

జయా ఫిల్మ్స్ వారి

మహానంద



కళాసృష్టికి పరిపుష్టి నొసంగి
కావ్యశిల్పానికి వన్నెలుదిద్దే
కళాప్రపూర్ణులు
మా సాంకేతిక శాస్త్రజ్ఞులు
భారత భాగ్యోదయానికి
ప్రబలకంటకంగా ఉండేపడుపు
వృత్తిని నిర్మూలించి స్త్రీ సంఘాని
కంతా జీవం ప్రసాదించే
శీలప్రభావం

మా కథా వస్తువు

అభినయచాతుర్యంలో ఆంధ్రా
వనినంతా ఆనందవార్ధి
ధిలో లలాడించి ఆంధ్రుల అభి
మానాన్ని మూరగొన్న
అణి ముత్యాలు

మా నటీనటులు

ఆధునిక పరికరాలలో
అమర్చబడి ఆంధ్రేతరులకు
సయితము అబ్బురపాటు
గల్గించిన ఆంధ్రకళా
లక్ష్మీకాటపట్టు మా స్టూడియో

ఆదరింపడం మీ వంతు — ఆనందింపజేయడం మా వంతు

తారాగణం

కృష్ణవేణి - అద్దంకి - పారుపల్లి - బాలసరస్వతి మొదలగువారు.

వివరాలకు:— జయ అండ్ కో., మిర్జాపూర్ హౌస్, మైలాపూర్, మదరాసు.

తెలియరానిది

నీడవలె నిశ్శబ్దముగా నుండునది

దాక్షిణ్యమెరుగని విధిప్రకారము "తెలియరానిదే"

ముందేమి జరుగనున్నదో

వేగముగా నానాటికి సమీపించి

మిమ్ములను ముట్టడించున్నది . . .

తెలియరాదు

అశాశ్వత మనుదానిని త్రోసిపుచ్చి, పొందవలసినదే జీవిత భీమా రక్షణ.

భావిస్వాతంత్ర్యమునకు భద్రతకిదియే వివేకమైన పద్ధతి.

వ్యాపారస్థితి		
పాలిసీలు (మించినవి)	రు. 14	కోట్లు
లైఫ్ ఫండ్	రు. 2.85	,,
ఆస్తులు	రు. 2.97	,,
చెల్లించిన క్లెయిములు	రు. 1.6	,,

నేడే భీమా చేసికొనుము

ది హిందుస్థాన్ కో-ఆపరేటివు ఇన్సురెన్సు సొసైటీ లిమిటెడ్.

స్థాపితము 1907. హెడ్ ఆఫీసు: కలకత్తా.

మద్రాసు బ్రాంచి:—"హిందుస్థాన్ బిల్డింగ్సు"
107, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.



అణువై మనుజాలందు మందరగిరి యను కొట్టినో, శెలంధ్రిగోడలందు మొదట మసలి, ఒక వంక నీలాచలముతోడను, వేఱొకవంక హిమాద్రితోడను, మఱొకదిక్కు మేరుమహీధ్రముతోడను, ఇంకొకదిశ హేమవసుధాధరముతోడను నెకసక్కెములు సలుపు జీవితోన్నతి నందు కొట్టినో, భూమిలో పుట్టి ధ్రువతార కౌశాలు కొట్టినో, సుకిపెలో తొలి యడుగిడి, అజాండమున నిండు కుదియడు గిడజాలు కొట్టినో యూహింపుడు. అనిర్వచనీయమైన ఏకాదృశ మహోన్నతి నందజాలు మహాద్భుతశక్తి మనుష్యహృదయమున కలదని స్మరించినవారు మనుష్యులం దెందరుందురు? సుందెలోనికి చూడ్కి నిగిడించి, అందలి ప్రదీపమునకు మహోద్వేగమున దేశేలు వాయగలవారు మానవులలో నెందరుందురు? ఇట్టివారు యుగయుగములందు కడుంగడు నల్పసంఖ్యాకులై జనింతురు. అసాధ్యములు వీరటి కుక్కలై, వీరిముట్టును దిరుగును. దిక్పాలకులు వందిమాగధులై, వీరివెక్క నిలిచి గుణసంకీర్తన మొనరింతురు. వీరిచరణోపాంతములందు తపోదీక్షనంద సురపురవాసులు పంచపురూపున భూతలమున నవతరింతురు. వీరి గుణదివ్యగుల కొజ్జబంతు లావరించుకొని గ్రహతారకాఘుంబు మిక్కిలి మక్కువపడును. హరిహర పద్మజాదులు వీరికీర్తిశాంగణములందు నిలిచి, ఐక్యకంఠమున నానందగీతిక నాలపింతురు.

మహాపురుషులందు వీరు కలమానికములు. అనంత కాలపథమున పాంథులై యుగములును, మహాయుగములును కడచుచుండ నే మహాస్థమందో (కృష్ణపక్షాంతమున సన్ని గడియలతో దాటనిచ్చి నింగి నొకవంక దోచు చంద్రవంక చందమున) వీ రుదయింతురు. పంయుక్తములైన చిన్నికొలనులు మహోజ్యోతిర్మయ తేజస్విలీల, బహుభవ తపఃఫలముల కలయికకతన వీరిజీవితములు సృష్టియై ప్రకాశించుచుండును.

నాగేశ్వరరావు తపస్వి. ఈతనియాత్మ ధర్మయుతమగుకొనిన తపోభూమి మిగుల విశాలమైనది. ఇందది మజిలీలు పలుపురున్నది. పెక్కు మజిలీలు కడచినవి. తరువాతి మజిలీ సాధారణముగ మఱింత మహిమోపేతమై యుండును. దేశ మింకను సంపూర్ణసముద్ధరణమును నందలేదుకదా! పరహితార్థమై కడపటి మజిలీ కడపుటకై దేశోద్ధారకుడు తపోభూమియం దింకొకమా రవతరించును.

తన యంగీయంబెలి ప్రత్యంగకములు మండియు పైకి వెడలించి అర్థిజనుల కప్పన మనిన విశ్వదాత, తన శరీరమునుండి కండలు కోసి యిచ్చుటకై మనమున్నలో మరల బుట్టును. ఎముకలేనిచేతితో ఆశ్రితులకు కాసు లొసగిన మహాపురుషుడు, అసంఖ్యాకుల రక్షణమునకై తనవెన్నెముక నూడదీయుడు మహోత్సుకుడై యుండియుండును. ఈశ్వర ప్రసన్నత నంది మహాశౌర్యములకు విజయము చేకూర్చుటకై పరార్థజీవులు తమ ప్రాణములను నివాళిగా నర్పింతురు. ప్రస్తుత ప్రపంచపరిస్థితులను పరిశీలించుతఱి, ఇట్టి నివాళి ఎంతేని అక్కఱయైయున్నదని, నేమను భావికాలమందును ఎన్నేని దీపకళికలు తేజరిల్లవలెనని గ్రహింతుము. జగతిమండిపంకిలము గతింపనంతదనుక మహాపురుషులు తమధర్మప్రాప్తికై ప్రాకులాడెదరు. తమదృష్టిలోని శాంతిపరిసరమున విజయకేతనము కలయెత్తనంతకాలము స్వర్గభోగములందు వారిభజన మొనరించుటకై వీరు సమ్మతింపరు.

ఎలకుట్టులో పుట్టిననేమి, ఎడారిలో పుట్టిననేమి, గతకాలమునుండి తపసాచరించుచునుదయించిన జిజ్ఞాసువు అలసభావము నాశ్రయించి, అడిగిమడిగి యుండనేరదు. కదల మొదలక బొగ్గ పడియుండును గాని నిప్పు నెరసు పడియుండునా? నన్నడిగితిరా, నిరసులోని ప్రత్యణువు ఉజ్జ్వలదీప్తిగల నేత్ర మందును. నెరసుహృదయమందు ప్రజ్వలించు పరార్థకాంక్షయే బహుళములైన దానిమాడ్కి

లందు తేజరిల్లుచున్న దని వచింతుము. తన దీప్తికతన నెరసు తనజీవితాశయసిద్ధి నందును. తపస్వి తేజస్వియై తన యుత్కృష్టాదర్శముల నందుచు ధన్యజీవి యగును.

కర్ణగల మిణుకులు హృదయకుండమందలి జిజ్ఞాసానలమునుండి వెడలునెరసులే! ఉజ్జ్వల ప్రాణమును, చలనమును వెలుగునకు స్వతస్సిద్ధములైన గుణములు. తేజఃపూరిత నేత్రుండైన జిజ్ఞాసువు—హృదయమున యజ్ఞకుండము నిడికొనిన జిజ్ఞాసువు ఎందుపారసనాదిన నేమి, ఏయబ్బకడుపున పుట్టిననేమి, ఏయమ్మ పాలిత్రాగియుందు పెరిగిననేమి, ఉదాత్తమైన తనజీవితోద్దేశమునకు చూక్కి నిలిచి యుంచి, ఏయంకిలిని లెక్కసేయక, ఏయడలును గుండెలపైని తట్టనీయక దానిదెస నడచిపోవును.

తండ్రి బుచ్చయ్యగారు నాగేశ్వరరావు పుట్టినకోటలోనే యుండవలెనని వాంఛించిరి. కాని బాలకునిప్రకృతి సుఖకరమైన గృహజీవితమున కట్టువడియుండుట కంగీకరింపలేదు. నాగేశ్వరరావు రెక్కలు కట్టి కాని భారతవియత్తలమున నెగసినాడు.

నెరసు ప్రజ్వరిల్లుటకు వాయువులను తోడసువరుపున జిజ్ఞాసను తేజఃపూరితి మొనరించుటకు సహృదయుల ప్రోత్సాహము సహకారి యగును. నాగేశ్వరరావున కట్టిప్రోత్సాహము నుగూర్చినవ్యక్తులు నలుగు రుండిరి. జగద్ధాత్రిని దలపించు జనయిత్రియే తొలుత నీతనిని బందరున కంపెను. ఈయమకతన తా నాంగ్లవిద్య నందుటచే, కాలక్రమమున తన స్వాంతయూరున నెలకొలిపిన పాఠశాల కీత డామె పేరు పెట్టినాడు. శ్యామలాంబ జగద్ధాత్రికి రూపాంతరమేకదా! నాడే నాగేశ్వరరావు యాత్ర ఆరంభమైనది. మలిఘట్టమైన మదరాసున నీతడు కొంతవరకు రెంటాల వేంకట సుబ్బారావు కేలూత నందినాడు. మన మహాపురుషులలో

1. సుబ్బారావుశక్తి అద్భుతమైనది; ప్రత్యేకమైనది. ఒకరు నడచిపోవు పుంతయందు కాలిడుట ఈతని ప్రకృతికి ప్రతికూలము. ఒరుల మనసులను లట్టరితలపు లీతని చిత్తమునుండి చిలచిల సుదయించుచుండెడివి. సహజశక్తిసంపన్నులైన సమకాలికులలో దక్షిణావనియం

నసేవులకు శిక్షణాసంస్థయైయుండిన క్రైస్తవ చే అచటి ప్రధానాచార్యులై యుండిన మహా నాగేశ్వరరావుగారును కావశ్యకమైన కొలు కళాశాలయం దీతడు విద్యార్థియై యుండుట వీరుండు, డాక్టర్ మిల్లర్ ఆదర్శజీవితము గొప్పదని నా యభిప్రాయము. నాలక

దీత వద్వితీయు డని చెప్పనొప్పును. ఈతని పాండితి సర్వతోముఖమైనది. సాహిత్యమును, తత్త్వశాస్త్రము నొకే కంటజూచి రెండింటిని చక్కగ జీర్ణించుకొనిన ఆధునిక విద్యాధికులలో వింధ్యపర్వతముల కీవల నీతడే మొదటివాడేమో! ఆంధ్రమందును, ఆంగ్లమందును, సంస్కృతమందును సమానమైన పాండితి నందిన దిట్ట ఈతడు. ఆంగ్లమందును గూడ చక్కని కైత చెప్పగలనేర్పరి వేంకటసుబ్బారావు. కథలను, వ్యాసములను పద్యములను వ్రాయుటయం దీతడు సిద్ధహస్తుడైనాడు. శృంగారముతో తుందిలమైయున్న ఈతని "సురాభాండేశ్వరము" పెక్కండ్రు కవుల దృష్టి నాకర్షించినది. ఇందలికథ నైతికవిధుల ననుసరించి నడువలేదు. అట్లనిన పచ్చిశృంగారముపరమాశయమై ఇందు ప్రవేశించెనని తలపరాదు. ఉచితమైన పట్టున మనసు వలరించు తాత్త్వికభావమును వేంకటసుబ్బారావు తిలకించువాడు. వాడి కోరలతో విజృంభించు సంఘదురాచారముల నవలోకించినపు డీతనినుండెచప్పుడు మిక్కుటమయ్యెడిది. తన హృదయవేదనమును తివరచ నమున ప్రతిధ్వనింపజేయువా డీతడు. నిరంతర మీతని చెవిబడిన వితంతు విలాపము లీతని "కమలాలేఖ"లందు అక్షరబద్ధములై అసంఖ్యాకుల మనసులను కదలించివేసినవి. ఈ గ్రంథప్రతు లిరువదియైదువేలు అవలీలగ చెల్లిపోయినవి. కాళిదాసుపై పూలుచల్లును ప్రతిదిన మీతడు నిజాంతరంగమున షేక్స్పియరునకు ప్రణమిల్లువాడు. శృంగారకవిత్వమున కాళిదాసందిన మహోన్నతస్థానమును గురించి సర్వతోముఖమైన షేక్స్పియరుప్రజ్ఞను-మహోజ్జ్వలమైన షేక్స్పియరుప్రతిభను అనవరత మీతడు ప్రస్తుతించుచుండు వాడు. అంతటితో మిన్నకొనియుండక సహజపరిశీలనాశక్తిని, స్వతంత్రపర్యాలోచనాప్రజ్ఞను పురస్కరించుకొని ఆంగ్ల మహాకవి నాటకములకు నేవగల వ్యాఖ్యానములు వ్రాయుచుండువాడు. "ఒథెల్లో" నాటకము నెడల నాటుగల గాఢానురక్తిని గమనించి, వేంకటసుబ్బారావుగారును ఆమహానాటకము నెడల నట్టి ప్రీతియే యుండెడిదని పండితకవులు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు నాతో చెప్పిరి. తన సంస్కృతపరిజ్ఞానము కతన ప్రాచీన భారత భావస్రవంతి ఎట్లు ప్రవహించెనో ఈత డెరుగువాడు. తన యాంగ్లభాషాపరిజ్ఞానమువలన ప్రతీచీ వసుంధరలో క్రొత్తపోకడలతో ప్రవహించు భావనిర్ఝరిణి నీతడు కన్గొనువాడు. ఈ వెల్లువకును, ఆ వెల్లువకును తనహృదయమును సంగమక్షేత్ర మొనరించువాడు. ఇందుండి అపూర్వమైన భావపూరమును గ్రహించి, తన రచనలందును క్రియలందును జోయువాడు. ఈతని భావశబలతయందు ప్రకటితమైన సహజశక్తి ఈతని క్రియాసఫలతలో గూడ ప్రకాశమగుచుండెడిది. ఈతని నిఘంటువులో "దైన్యము"నకు, "నిట్టూర్పు"నకు చోటుండెడిదికాదు. ఈతని యూహాకు పరిమితిలేదు. కావున నిముసములో చక్కని యుపాయమరసి, కష్టమునకు వెక్కిరించుచు నిలిచిన ఇక్కట్టునే క్షణములో పల్టీ కొట్టించువాడు. సాహిత్యమేమి? వైద్యశాస్త్రమేమి? న్యాయశాస్త్రమేమి? మూడింటికిని పొందుగూర్చి తన బొందిలో నిలుపుకొనిన అద్భుతశక్తి సంపన్నుడు సుబ్బారావు! పాండితిని, ప్రతిభను, క్రియాకౌశలమును తన పట్టపురాణులు కావించుకొనిన ఆంధ్రదశరథు డీతడు. న్యాయవాదియై విజయుడైనను, పుంతలోని మేకయనుట కిచ్చగింపని మనుష్యుడగుటచే, నల్లగౌనును బుట్టదాఖలా చేసి సొంతమందుల చేర్చి కూర్చి నవ్యవాణిజ్యమార్గములగుండా జగతిమీదికి వానిని వుత్తెంచువాడు. నాలుగుద్వారములనుండి గజ్జెలందియలు ఘల్లుఘల్లున రమాసతి ఈతని నట్టింట ప్రవేశించినది. లక్ష్మీదేవి నీతడు తన యినుపపెట్టెలో కట్టియుంచలేదు. ఆర్తులు ద్వారసమ్ముఖమున నిలిచినపు డామెను నట్టింటినుండి వారిగోడు దీర్ప బంపువాడు. నిరుపేదలైన విద్యార్థులకు పెంపుడుతండ్రియై ఉచితసాహాయ్య మొనరించుచుండువాడు. చదువరులకై ఈత డొక వసతిగృహమును నెలకొలిపినాడు. తంబుచెట్టివీథిలో ఇపు డాంధ్రపత్రిక యున్న నెలవున వసించుచుండిన నాగేశ్వరరావు, (తా నొకప్పుడు పేదవిద్యార్థియై యున్నచోటునందే పదంపడి తన విజయధ్వజమును ప్రతిష్ఠింప జాలినందులకును, పల్వురకు నెలవు నీయజాలినందులకును విశ్వదాత ఎంతో యానందించుచుండువాడు) కొండా వేంకటప్పయ్య, ఎల్. ఎస్. సుబ్బారావు(ఇతడిపుడు మైసూరులో విద్యాశాఖయందు డైరక్టరుగా నున్నాడు)లు వేంకటసుబ్బారావుదృష్టి నాకర్షించిరి. నాగేశ్వరరావు గుండెలో రగులుచుండిన చెరసును తొలుత గుర్తించిన మహాపురుషు డీతడే! గుర్తించి, సహృదయుడగుటను, ఈయువకునకు తన మేనకోడలి నర్ధాంగలక్ష్మిగజేసి, ఈతనిని తన సన్నిహితుని గావించుకొనినాడు. మానవశీలముగ నాగేశ్వరరావుగారును, వేంకటసుబ్బారావుగారును పూర్వభవమునుండి దగ్గఱిచుట్టములై యుండెదనని నా దృఢవిశ్వాసము. ఈశ్వరేచ్ఛ ఈచుట్టములను ప్రస్తుతభవమునగూడ కలిపినది. జిజ్ఞాసువైన నాగేశ్వరరావు రెప్పవాల్చక వేంకటసుబ్బారావు సర్వతోముఖప్రజ్ఞ నవలోకించువాడు. ఆతని ప్రబోధములకు చెవులొగ్గి, దృష్టాంతములకు కను లప్పగించి అక్కఱను రీతి తన హృదయము నర్పించుకొని నాగేశ్వరరావు రెక్కలను పెద్దవి గావించుకొనినాడు. స్థూలదృష్టితో పరికించితిమేని, నాగేశ్వరరావు యత్నములకు వేంకటసుబ్బారావుపునాదికలు మేలుబంతు లాయెనని చెప్పవచ్చును. తనభావ్యున్నతికి చక్కనై నవవాదని చేయునవసరమున ఎన్నియుక్తులను వేంకటసుబ్బారావుపద్ధతినుండి కైకొనినను, నాగేశ్వరరావు సంపూర్ణభవన నిర్మాణమును స్వీయయత్నములచేతనే చేయించెనని సూక్ష్మదృష్టికలవ గ్రహింపగలము. "Victoria Depot"నుండి కొంతకొంక భావమును కైకొని, "William & Co"నాలుకంగ తన

ఆనాటికానాడు అభ్యుదయపరంపర!

ప్రాగ్జ్యోతి ఫిలింస్ లిమిటెడ్

మేనేజింగు ఏజెంట్సు.

సినీ వర్కర్స్ లిమిటెడ్.

ఆనాటికానాడు పరిశ్రమలో పురోగాములగుచున్నారు.

స్వకీయ కార్తికేయ స్టూడియోలో

(బిషప్స్‌గార్డెన్స్, 8. గ్రీన్‌వేస్ రోడ్డు, అడయారు.)

యీ క్రింది చిత్రాలు నిర్మిస్తున్నారు.

PRAKJYOTHI Films Ltd

कर्मण्येवाधिकारस्ते मा फलेषु कदा च न।

శ్రీశైల పుణ్యక్షేత్రములో
శివరాత్రి పుణ్యదినోత్సవ దృశ్యము!

ఆరోగ్యశాఖామంత్రి
గౌ. డాక్టరు టి. యస్. రాజుగారి
అమోఘ ఉపోద్ఘాతోపన్యాసంతో, ఆనందప్రదమైన గాన
విశేషాలతో సంవత్సరాదినాడు దక్షిణ భారతదేశం
అంతటా వెలువడబోతూంది.

తమిళచిత్రాలన్నింటికి తలమానికమైన చిత్రము!

'కవికలామేఘము'

నిర్మాతలు!

సేలం మోహినీ పిక్చర్స్, లిమిటెడ్.

ప్రధాన పాత్రధారి సుప్రసిద్ధ గాయకశిరోమణి
టి. రాజరత్నం పిళ్లై
(తిరువావదుతురై వాస్తవ్యులు.)

తెలుగు ఫిలిం నిర్మాతలకు సర్వసౌకర్యదాయకమైనదీ, సర్వసమృద్ధమైనదీ అయిన స్టూడియో ఒక్కటే
సమర్థులయిన పారిభాషికవేత్తలు, సహకారవిధానంమీద నిర్వహిస్తోన్న ప్రాగ్జ్యోతివారి

కార్తికేయ స్టూడియో!

యాతడు గాంధీమహాత్ముడే! ఈతని సఖ్యము కతన, ప్రోత్సాహమువలన నాగేశ్వరమనీషి ప్రతిభ కడుంగడు తీవ్రమైనది. తన సుఖశాంతులకును, ఆహార నిద్రలకును నీరువదలి దరిద్రనారాయణసేవను ప్రధానాశయము గావించుకొని ఒకేఒక యేట దోలిమాలిన, పడంపడి రెండు పర్యాయములును కారాగారమున ప్రవేశించి, ధనుదమైన శ్రమను దెచ్చుకొని, రక్తమాంసముల నాపెనుధూతమును తినినిచ్చి, పవిత్రీకృతములైన తన యుత్కృష్టాశయములు కోటివస్తులట్లు తన చుట్టు దేజిల్ల నీమహాపురుషుడు దివిదప బయనమైనాడు.

అనురాగ పూరిత హృదయుడై, భక్తి భరిత స్వాంతుడై, కళాప్రపూర్ణ డీ నలువురు వ్యక్తులపూతనామముల నుచ్చరించుచు, వీరి గుణగణముల మగ్గడించువాడు కదా!

కేవల జ్ఞానసంపాదనమే జిజ్ఞాసువు కర్తవ్యము కాదు. ఉత్తుంగశిఖరముమీదికి తాను తన తనకు (ఈశ్వరప్రేరణను పురస్కరించుకొని యే యనుడు) సెలుగె యొసగువారిని, మార్గదర్శకుల భజించి వారి దివ్యగుణములను తనవి గావించుకొని ఘనతరకీర్తిసంపన్ను డగుటయు నీతని కర్తవ్యమే! జిజ్ఞాసువైన నాగేశ్వరరా వీకర్తవ్యములను తోడ్తోడన నిర్వహించుచు, తన యాంతరంగిక శక్తిని, హృదయమహత్త్వమును ప్రకటించుచుండు వాడు.

తన్నుబోలు జిజ్ఞాసువుల వైజ్ఞానికసాహచర్యము నపేక్షించినాడు. నూతన విజ్ఞానవృద్ధికై ఈ విజ్ఞాని విశేషధనమును వెచ్చించినాడు. ప్రజ్ఞాధురీణుడైన లక్ష్మణరావుమనీషి అస్తమించిన అనంతరము ఆంధ్రవిజ్ఞాన సర్వస్వమునకై ఈత డెంతేని కృషి సలిపినాడు; సుప్రసిద్ధ పరిశోధకుడైన సోమశేఖరుని దాపున జేర్చుకొనినాడు. కళోపాసన దేశసేవలకై పరివ్యక్తులను వినియోగించు యోగ్యులే ఈతని ఛత్రముక్రింద నిలిచిరి. ఈతడు నెలకొలిపిన పవిత్రసంప్రదాయమునకు శోభాకరని, ఈతని పూతకర్తవ్యమును తనది గావించుకొని ఈతనిజామాత ఆంధ్రమాత కానందము గొల్పుట కల్యాణాత్మకమైన విషయము కాదా?

తాము తప్పటడుగు లిడిన దినములలో తమకు చేయూత నొసగినవారిని తాము పెద్దంజలు చేయుకొని విస్మరించుట తమవిధి యని విశ్వసించువారును, వారిపై నిందలంతయు తమ ధవళకీర్తిపై మసిరాలునని యడలువారును నేడు గోచరించుచున్నారు కదా! వీరిని విలోకించి నాగేశ్వరరావుచరిత్రను పరీక్షింపుడు. అదెంత యుత్కృష్టమైనదో, ఆతనిహృదయ మెంత యున్నతమైనదో గ్రహింపజాలుదురు. గుణసామ్యమువలె గుణవ్యత్యాసము విమర్శనమునకు మిగుల నావశ్యకమైన అంశమేకదా!

జిజ్ఞాసువు మనస్తత్త్వము మహాద్భుతమైనది! పలుతెఱుగుల దీనిని పరిశీలింప వచ్చునుగదా!

భూగర్భమును త్రవ్వినపుడు జలము నిపలో కి గుడుము. ఈనీరమున కెరటములు లుండవు. జిజ్ఞాసువు సందేహాని తోలి యోచన మిట్లే యుండును. అది యనిచలితమై, ప్రశాంతమై యుండును. మనన సమయమున తపస్వి మనసు పాతాళగంగవలె నున్న నేమి, ఉద్దేశసిద్ధి నంది చరితార్థతగన నిశ్చయించినంతన, నది విశేషముగ చలించి కైలాసశిఖరాగ్రమున విడియ బోవును. కొండకొననై నిలిచి, కదలనెందలక నక్షత్రపుంజమును విలోకించు టొకటి; దృష్టి బడిన తారకల జేరుటకై అవిరామముగ వియత్తలమున రెక్కల నాడించు టొకటి! ఎందో మిన్ను మిన్నుమను తలపులు పెలయుచున్నవి, ఇది తనకేల యని జిజ్ఞాసువు మిన్నకొని యుండడు; ఒక్కటొక్కటిగ చుక్కలను తనయొక్క చేర్చుకొనవలెనని నిశ్చయించి మానసికముగ నీత నూర్ధ్వగమనికకు గడంగును. దీర్ఘయోచనమున బడుంగున మునింగియుండక బహుళశక్తుల నంది, చెన్నుమద్దువలె బ్రహ్మాండము వరచేత నిడికొని పలుకదలను అద్భుతప్రాణి ఈతడు! యోచనసమయమున వీని మానసము పూజామందిరమందలి కృష్ణవిగ్రహ

ప్రవేశపెట్టియుండును. ఇదియే క్రమక్రమముగా పెరిగి "Amrutanjan Depot" యాయెనని తెలుపవచ్చును. కాని ఇది యేడ? అది యేడకే నే దీని గగనమును చుంబించుచు, బహుదేశముల మూడ్కుల నాకర్షించుటలేదా? పెద్దంజలు చేయుచు మదరాసును, వేంకటసుబ్బారావును విడిచి పోయినను నాగేశ్వరరావు ఈమహిమంతునెడల గాఢానురాగము గలిగి యుండువాడు. సుబ్బారావు దివంగతుడైన యనంతరమాతని పవిత్రస్మృతిపై ఈతడు జనవరిని పూలుచల్లువాడు. ఎవ్వరైన తన జీవితచరిత్రను వ్రాయ నుంకించినపుడు "వేంకటసుబ్బారావుగారి చరిత్రను వ్రాయుడు. ఆతడు మహానుభావు" డని దేశోద్ధారకు డనుచుండువాడు. దినమణి కరణి వెలింగిన విశ్వదాత జీవితమునకుమున్న వేంకటసుబ్బారావుజీవిత మరుణోదయమై యుండె నని చెప్పకతప్పదు. రెంటింటిపై రెండుకన్ను లుంచినగాని ఈయుజ్జ్వల జీవితములందలి సంపూర్ణ సౌందర్యము నెఱుగజాలము. దివంగతుడైన దేశోద్ధారకుని జీవితచరిత్రను వ్రాయుభాగ్య మెవ్వరికి లభించునో తెలుపజాలము. ఎవరికి లభించినను ఈ ప్రధానాంశమును దృష్టియందు నిడికొని, ఈ మహాపురుషుల జీవితములందు వెలసినసంబంధ బాంధవ్యము నుచితరీతి నుల్లేఖింతురుగాక! అట్లొనరించినపుడే విశాలహృదయుడైన నాగేశ్వరమనీషి అమృతాత్మ ఆనందించును. నిక్కమైన అంశములపై నాధారపడిన జీవితచరిత్రలును, విమర్శనగ్రంథములును మనలో కొలదిగ నుండుటచే వేంకటసుబ్బారావు జీవితమహత్త్వమునుగాని ప్రతిభాతత్త్వమునుగాని ఎఱిగినవా రెందఱో నేడు కానంబడుటలేదు. "ఆంధ్రమహాపురుషుల"లో గాలక్రమమున నీపిరున కుచితపీఠస్థలి నీయ నాళపడుచున్నాను. నాయుద్దేశమును పాఠకలోకము ప్రసన్నదృష్టితో వీక్షింపదా?

హోమమువలె, జరింపబడున్నను, స్వీయకురుక్షేత్రమున నీతడు తన యరదమును నడుపగడంగినంతనవడి పార్థసారథుల జరజర గమ్యస్థానముదెస సాగిపోవును...

తపను తీవ్రమైనకొలది జిజ్ఞాసువు హృదయమునుండి వహ్ని వెడలును. తపోవహ్నియం దెట్టి తేజ ముండెను? ఎట్టియుష్ణశక్తి ప్రజ్వలింపను! ప్రశాంతాశ్రమములందే తపోవహ్ని జ్వలించుచుండునని పురాణములను పరిశీలించినపు డేల కన్గొందుమో గ్రహించితిరా?

ఈతనిహృదయము ప్రభాతసమయ శిశిరబిందువును పోలునదని చూడ దెలుపవచ్చును. మంచుతుంపురు పచ్చని గరికపైన నిలుచును. కాని దీనిమాడ్కి సూర్యభగవానునిపై నిబద్ధమైయుండును. తాను అణుమాత్రమైనదాననని, భాస్కరుడు తనకంటె కోటికోటిమడుంగులు పెద్దయని ఎఱింగియు రవికిరణముల నలవఱచుకొనవలె ననియే ఇది కాంక్షించును. దీని ఏకాగ్రదృష్టియం దీకాంక్ష కేంద్రీకరింపబడి యుండును.

వేడికిరణము తేజఃపూరితమైన సూర్యగోళమునుండి ప్రసరించునట్లు, ధూమరేఖ ధగధగమండు నిప్పుగుండమునుండి వెడలువడువున నేకాగ్రదృష్టి మనువుల కందని మహోజ్జ్వల జిజ్ఞాసనుండి వెడలును. సమిధ లధికమైనకొలది కీలికీలలు వేగవంతములై యెగయును. తపస్సధికమైన కొలది దృష్టిలోని తేజస్సు ఘనతరముగుచుండును. సమిధలు జ్వలించుచు వేడిమిని హెచ్చించుచుపోవ్వన, తపస్సమయమున నాంతరంగికశక్తులు హృదయకుండమున సజ్జ్వలములై విజృంభించుచు, ఎనలేని బలమును బుట్టించును, దానిని మాడ్కిలోనికి పుత్తెంచును.

ఏకాగ్రదృష్టి కొకవంక బరమాశయమును రెండవవంక బూర్ణోక్త హృదయశక్తులును ఉండెను. చేతిదండము మూలమున పరశురాముని శక్తినంతను శ్రీరాముడు తన వశమొనరించుకొనినట్లు, తపఃప్రభావమున ఘనతరశక్తులనందిన మనుష్య హృదయము ఏకాగ్రదృష్టికలన పరమాశయమును తన సామ్యముగావించుకొనును. అద్భుతమైన యీనిమిత్తము వలననే ఇది వైకుంఠధామమునుండి శ్రీవిష్ణువును దనలోని కాకర్షించుకొనును.

ఇట్టి మాడ్కికతన ప్రాతఃకాల శిశిరకణము సూర్యమండలమును తన గుండెయందు చేర్చుకొనును. రెప్పవాల్చక మంచుతుంపురును పరికింపుడు. బిందుసుందరి హృదంతరాళమున వివిధ రాగములతో తళుక్కుత్తు చేయుకిరణములు మీకనులకు గోచరించును.

జిజ్ఞాసకాలవాలమైనగుండె అణువుకంటె పెద్దది కాకున్నను, తనతపోద్రవ్యమును త్రివ్వి పోసికొనదు. దైన్యమునుగాని, దుఃఖమును గాని దరిచేరనీయదు. మార్తాండునిమాడ్కి మహదాశయమును తన తపఃఫలముకతన తనయది గావించుకొనును! జిజ్ఞాసువులు అతికాయులు కారు. మహాకాయులు కారు. వీరి తపను అత్యద్భుత మగుచు బ్రహ్మాండము కోహినూరుమణివలె వీరిగుండెలందు జేరుకొనును. మంచుబుబ్బులిలోని సూర్యులందు తపోధనులు మనియుండువా రనిబింబము. నన్నడిగితిరా వీరి గుండెలను సూర్యులందే వీరి తపముచే నాకర్షింపబడి, గగనమునుండి హిమాద్రికాపుర ముండెడిదని వక్కాణింతును.

ఆత్మవిశ్వాసమునకును, ఏకాగ్రదృష్టికిని అవినాభావసంబంధము కలదు. గుండెలోని విశ్వాసము చలించినపుడే దృష్టినుండి పరమాశయము చెదరిపోవును. ఆత్మవిశ్వాసము, జిజ్ఞాస, తపము, చిత్తైకాగ్రత సాహసము ఎడబాటు నెఱుగక, పాండవులట్లుండి తమ ధర్మక్షేత్రమును మహాపురుషహృదయముల గాంచి, దానిని తమ నెలవు గావించుకొని, శంఖములు పూరించుచునడునట్లె తనిసి యుండును. వీని కీశ్వరసాహాయ్య మనివార్యమనుట స్పష్టాంశమేకదా! నేడేర్పడు మహాపురుషు లీశ్వరునిపై మనసులు నిలిపి ఈశ్వరాలోకమున వెలుంగువారే!

మనుజుని భావ్యున్నతిని ముందే చొరేగి అక్కఱకైన తెన్నున (ఇది కష్టభూయిష్ఠమై యుండవచ్చును) వానిని నిలిపి, వాని కురుక్షేత్రమును తానే నిర్ణయించి, ఈశ్వరు డాతని నందు నిలుపును.

"నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్" అని కదా భగవంతుడు పలికినాడు. ఒకొక్క ఉత్కృష్ట కృత్యమును నిర్వహించుటకు జగదీశుడు భవపరంపరల తపసుకతన సర్వత సంసిద్ధనరునొక్కరుని నిమిత్తముగా చేకొనును. సంపూర్ణ భావమున నీకార్యత నివ్వటిల్లుటకై వలసిన వ్యవస్థల నీశ్వరుడే కావించును. ఈనరుని తలపులందు తానే తేజరిల్లి, ఈతని క్రియలయందు తానే అధ్యక్షుడై నిలుచును. కావున నీపూరుషుని భావములును, క్రియలును, వాక్కులును, నడకలును ఈశ్వరప్రేరితములేకదా!

సర్వతోముఖమైన ఆంధ్ర సముద్ధరణమున కక్కఱకైనవ్యక్తి నాగేశ్వరరావని జగదీశు డాతని నెన్నుకొనెను.

తాను నిర్దేశించిన ధనువును చేబూనవలయునని వీరుని చెవులందు, అత డుదయించిన ముహూర్తమున జగదీశుడు తనయుద్దేశమును తియ్యని గుసగుసలలో నొనిపి జారవిడుచును. శిశువుహృదయము చలింప మొదలిడినపుడే ఈయుద్దేశ మాచలనమున ప్రవేశించును. ఈ డింభకుని గుండెకడ చెవి యొగ్గి వినుడు. ఎడందచప్పుడున దివ్యశక్తి కలదని గ్రహింతురు. హృదయమునుండియే రుధిరధార లంగప్రత్యంగములలోనికి ప్రవహించును. ఉత్కృష్టభావ మిందేయుద్భవించి, Pineal glaud ను కదలించి మెదడును తట్టునని మనశ్శాస్త్రవేత్తలు నే డనుచున్నారు. హృదయస్థ ఈశ్వరోద్దేశము, ఆయువుపట్టున తొలుత లేగంట మ్రోగించి అంతరంగమును ప్రతిధ్వనింపజేయును. ఈవీరుని రక్తనాళములందును, ధమనిస్నాయువులందును, మేధయందును ఈశ్వరోద్దేశము వెలసియుండును. కావున నీతని భావగమనమును, జీవిత గమన

ముందంజవేయుచున్న భారతదేశపు ఫిలిమ్!

శత్రువు నిన్ను కనిపెట్టియున్నాడు!

న్యూఢిల్లీలో మొదటిసారి ప్రదర్శింపబడినప్పుడు
21—2—39 తేదిన
గౌ॥ రాజప్రతినిధి దంపతులచే
ఆదరింపబడి, ప్రశంసింపబడినది.

THE NEW THEATRES LIMITED CALCUTTA

న్యూథియేటర్స్ లిమిటెడ్
(కలకత్తా)
వారిచే ప్రదర్శింపబడుచున్న
జాతీయఆవశ్యకతకు తగిన

"శత్రువు"

అనిపిలువబడే

DUSHMAN

డైరక్టుచేసినది:—
నితిన్ బోస్
భారతదేశపు సినిమాపరిశ్రమకు
ఖ్యాతితెచ్చిన ప్రముఖుడు.

నటీనటవర్గము
సైగాల్, లీలా దేశాయ్,
నసీం, పృథ్వీరాజ్, దియో
బాల, నేమో

ఇప్పుడు ప్రదర్శింపబడుచున్న
స్థలములు,
బొంబాయి, ఢిల్లీ, కరాచీ,
జబల్ పూర్, పూనా-
మద్రాసునకు
త్వరలో రానున్నది.



విడుదల చేయువారు:—
కలకత్తా ఫిలిం ఎక్స్చేంజి,
60, అర్మీనియన్ వీధి, మద్రాసు.

"DUSHMAN" అను ఈ చిత్రమును
చూచిన పిమ్మట చెప్పవలసినది
టి. బి! నీవేరే 'దుష్మన్'

జెనిత్ లైఫ్ ఎష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

ZENITH LIFE ASSURANCE Co. Ltd.

హెడ్ ఆఫీసు : బొంబాయి.

స్థాపితము : **1916**

ఆంధ్ర దేశమున పలుకుబడి సమర్థతగల జిల్లాఆర్గనైజర్లు ఏజంట్లుకావలెను.

కంపెనీ తరఫున పనిచేయువారికి మంచి ఆదరణ, సంతృప్తికరమైన ప్రతిఫల మొసంగబడును.

దరఖాస్తులను ఈ దిగువ ఎడ్రసుకు పంపవలయును :

కంపెనీ బ్రాంచిఆఫీసు,
ఆర్మీనియన్ వీధి,
మదరాసు.

ఆభరణములగు శ్రేష్ఠమైన చిలకమార్కు వజ్రములు

రిజిస్టర్డు — ట్రేడుమార్కు

రంగూన్ వజ్రములలో చిలకమార్కు వజ్రములు శ్రేష్ఠమైనవి. సీమకమలముల లాటిన కాంతి, మెరుగు, పూతి యావత్తున్నుండును. సాదా స్పెషల్ వజ్రములు, నీలాలు, పచ్చలువజ్రరాలు, కలర్ రాళ్లు, ఎరుపు కెంపులు దొరకును. ధరలు సరసముగా ఉన్నవి. ఒకసారి ఆర్డరుయిచ్చిన మీకు తప్పక సంతృప్తి కలుగును.

టి. వి. గోవిందరాజులునాయుడు,
98, మొగల్ వీధి, రంగూన్.

టి. వి. గోవిందరాజులునాయుడు,
175, పెద్దబజారు, తిరుచునాపల్లి.

ఆనందమా ? – ఆరోగ్యమా ?
ఏది మీ జీవితానికి పరమావధి ?
మేహ, సుఖరోగ, బొల్లి, బోధ, కుష్టువులు
అను చీకటికూపంనుండి రోగులను
ఆరోగ్య ప్రపంచానికి తేగల,
25 సం॥ల అనుభవమైన
మా

లెప్పర్‌క్యూర్

(రిజిస్టర్డు)

ఈనాడు భారత దేశమంతటా ఖ్యాతి చెందివుంది-!!
అడ్డులేని నివారణ-హామీగల చికిత్సాక్రమం-!!
☞ దగా ప్రకటనలకు మోసపోకుడు.

మూలసంస్థ :

లక్ష్మీ అండ్ కో, (రిజిస్టర్డు)

వాత్రేరు, R. S. పోస్టు.

బ్రాంచీలు :
144, బ్రాడ్వే లేక పోస్టుబాక్సు నెం. 137, మద్రాసు.
గాంధీనగరం, బెజవాడ.

మున ప్రత్యేక ప్రాముఖ్యము గలిగియుండును. కన్నుగల చూపరులు వీనిని వీక్షించి నంతన, నీతని గుర్తింతురు. బాలకుడైయుండగనే ఈతడు సామాన్యమానవుడు కాడని వీరు చెప్పివేయగలరు. ఇట్టివారిలో కెంటాల వేంకటసుబ్బారావొక్కండని చెప్పనే చెప్పితిని. బాలకుడైన నాగేశ్వరరావు గుండెలోని ఘంటారవము నీతని చెవులు వినగలిగెను.

ఇట్టివీరు లందఱును తమ్ముగలను తొలుత తమంతట తామే గుర్తించుకొందురని తెలుపజాలము. పదపడి తరువాతనైన వీరిట్లు గుర్తించుకొనుట అనివార్యము కావున వీరి వందులకు పురికొలుపు పరిస్థితులను జగదీశుడు సృష్టించును. "ఈశ్వరాదేశము నాదలగాని ఉత్కృష్ట సాహిత్యసేవకై యవతరించితి"నని మిల్టన్ కవీంద్రుడు ఇరువదియారేండ్ల యువకుడై యుండగనే గుర్తించినవాడు. అప్పటి కుచితరీతి తన కర్తవ్యమును తాను నిర్వహింపలేదని అతడు మిగుల వాపోయినాడు. మహావీరులైనను స్పష్టవాక్కులందు తమ భావిజీవితమును గుఱించి జోస్యము చెప్పజాలరు. కాని వీరికిని దుర్గ్రాహ్యమగు దేవత యొండు వీరి యంతరంగములందు పనిచేయుచుండును. వీరి నది సరిగ నిద్దురపోనీయదు. విశ్రాంతి గొననీయదు. వీరిచే ముందంజ వేయించియే కొంతదనుక వీరి మనసులను కుదుట బఱచును. పదంపడి హృదయకుహరమున తనభవనము సాగించి, తరువాతియడుగునకు వీరిని పురికొలుపును. మనసాన్యాంతరంగము పరస్పరములు కలవి. లోనుండి పనిచేయుశక్తులు వీనిలో వేర్వేఱు స్థానముల నాక్రమించుకొనును. ప్రకృతికి నెదురును, ఎదుమునను, దినుమనుగూడ నివి యుండును. పర్యాంతములను సావకాశముగ ప్రకృతిలో నిక్షేపాకర్షించుకొని విశేషముగా మనమును పలిపి క్రియకు గడంగవలె ననిన, మానవుడెన్నో చేతల జేయలేడు. విపదవస్థలందు ప్రకటిలో క్రియకు గడంగి ఆత్మరక్షణమునందజాలడు. పలకపడుచుపుడు దివాలువ చెప్పలేమంతెరాము (పూర్వాలోచనమును, పశ్చాత్తాపమును పలుపక) మా తలపడుచుండుపు మాన వముగూడ ఒక్కొక్కపుడు విశేషముగ తీవ్ర సందర్భములందు ప్రకటిలో శరీరమును కార్యమున కుద్యమింపజేయును. పూర్వాపర పర్యాలోచనము ప్రశంసనీయమైనదయ్యు, దీని కవకాశ మీయని దుర్దాంత సంఘటనములు మనుష్య జీవితమును పలుమాఱు మార్కొనితీరును. పుంఖానుపుంఖమైన ఆంతరంగికపరిశీలనమును, సంపూర్ణమైన హృదయపతనమును ధ్యానసమయమునకును, ప్రార్థనాకాలమునకును స్థగిత మొనరింపవలెను. ప్రత్యుత్పన్నమతి వలనబుచ్చుకొనువాడే సర్వతోముఖమైన మేధాశక్తి నందగలడు. మనతత్త్వ మెద్దియో ఎఱిగి, చిత్తమునకు స్వతస్సిద్ధమైన గమనికను గమనించి, దాని ప్రకృతికి ప్రతికూలమైన పంథయందుగాక అనుకూలమైన గతియందు దానిని గదల నిచ్చి తన గమ్యస్థానము చెంత సద్దానిని పుత్తెంచువాతడే మహామేధావి కాగలడు. మనస్సు విద్యుచ్ఛక్తికంటె వేగవంతమైనది. చేపట్టి దాని కిచ్చి కుంటుమని నిర్బంధించిన పట్టినచోట కదలక కడంగగలుగునా? లేడిచే నెవ్వరైన దుక్కిదున్నించగలరా? తెటిల్లతనెవ్వడైన నిలాయి కొనపై బంధించి పెండ్లి పందిరిలో నిలుపగలడా? గూనివానివలెగాని, కుంటివానివలెగాని నడుచునది మనసు కాదు. బ్రహ్మాండమును నిముషములో చుట్టిరాగల దానికి కనుకంపుగమనిక నెవ్వరాపాదింపజాలుదురు? సంకెళ్ళలో మనసు నుంచి, అనుగమనుగున దాని గమనమును నిరోధించి, అన్యాయముగ దాని నెత్తికి బానిసతనమునుగట్టి దానిచే తనసేవ్యండును గాని పనియగల విభూతియెంత? మనసును చరచర నడువనిచ్చి మహామేధావులు విశ్వమంతటి అద్భుతదృశ్యముల నవలోకించి, అతుల భావ విభూతిని చేబట్టుచుందురు. సురపురమున ప్రవేశించి, నిత్యయౌవనోత్సాహపులు మసలి, "హా హా" "హూ హూ"ల వీణా గానామృతమును తనివార గ్రోలి కవిత్లల్లజులు తన్మయభావమున మునిగితేలు చుందురు. చదువునపుడును, వ్రాయునపుడును, ఉపన్యసించునపుడును జిజ్ఞాసువు మనో గతిని నిరోధింపక తన కర్తవ్యమునకు కడంగవలెను. అపుడే ఈతని శైలి సెలయేరువలె ప్రవహించును. అపుడే ఒకశాఖనుండి వేఱొక శాఖమీదికి ఎగయుపక్షివలె వీనిమనసు గ్రంథస్థపంక్తులపై దుముకుచు, తోడన భావసామగ్రిని గైకొనుచు ముందుల కరుగును. తా చెప్పదలచు విషయముల నన్నిటిని ముందే సిద్ధముగానుంచుకొని ఉపన్యసించువాడు పరుసు కడచేతినంతన జఠిలపడవలెను. శ్రోతలం దెవ్వండైన నేయంశమును గుఱించియైన ప్రశ్నించిన యెడల తత్పూర్వము దీనిని మనన మొనరించుకొనినవాడు కాడుకావున నే యుత్తరమును నీయజాలక, ఈతడు తొట్రుపడును. మతిమంతుడు తనప్రతిభపై, తన యాంతరంగికశక్తిపై నెంతేని విశ్వాసముంచి, విశేషసాహసముతో నీ విశ్వాసమును సాకారించును, పఠనాగారమందును, ధ్యానసమాధియందును, ప్రార్థనాలయమందును, హృదయమందిరమందును నీతడు పలుపు దైనికవ్రతమునకు భంగము రానీయక, ఆత్మవిశ్వాససాహసములను పురస్కరించుకొని ఈతడు తన రచనమునకు, వచనమునకు గడంగినచో, తొలుత నీతడూహింపజాలని ఉదాత్తభావములు తమంతట తాము వీని రచనమున భువనవిశానమువలె దొరలి దాని కపూర్వసౌందర్య మొసగి, ఈతని మనసు నద్భుతానందములతో నింపివేయును. తా నెఱుగని, తాను గుర్తింపజాలని మహాశక్తి యొండు తనయందుండి తనచే నుత్కృష్టమైన సృష్టిగావించుచున్నదని, తన్ను మహోత్కృష్టప్రక్రియలకు పురికొలుపుచున్నదని ఈతడు గ్రహించును. తినుచును, కూర్చుండుచు నడువువాడును, మాట్లాడుచు, నిద్రించుచు వ్రాయువాడును పగను దనుక తమ మనసులను గోనెలో కట్టి ఘుల్లుగట్టితో వెనుక నుండి పాలించునాకే! జేకురు, సంకెలు దీయునట్టి ... గాని, పేరచయిత గాని చేయజాలునది యేమి! ... సంక్తి ... పంక్తిని ... 'పరిగంగలు' పోలు ... మనసు పై

వాని దృష్టినున్న విషయమునుండి దానిని దూరముగా నెట్టివేయును. ఇట్టి పరిణామ మనిక విషయగ్రహణమునకు తోడుపడక, విషయమునుండి చూడ్కిని తలిమి, దూర మగ నేపుంతలలోనో గిరవాటు వేయును. కావున పరిజ్ఞాతిని మనసును వదులనిచ్చి నరు వువాడే, అవలీలగ విషయమును వ్యాప్తతను గావించుకొనును. కేవలము చదువునకే కాదు మనసునకు సంబంధించిన ప్రతి క్రియపట్ల నీసూత్రము చెల్లును. కఠినంగను క్లిష్టమైన విష యము ప్రత్యక్షమైనపుడు (నల్లరాతిని బద్దలు కొట్టుటకు వాడినవదము అక్కరనట్లు) వాడియైన చూడ్కునే పరిత ప్రయోగింప వలెను. కింగ్ కాంగ్ మగాని లేని నాక్కను గాని గామా దీకొనునపుడు నముయము చరచర నడువకున్నను అది దుర్విధయము కాదు. ఈతనిశక్తి అక్కరలైనపని దూర కును గావున నది ఘనతరమే యగును. విష యము బలిష్ఠమైనపుడు సర్వశక్తులను తనలో కేంద్రీకరించుకొని మనసు దానిని మార్కునవో దానిదృష్టి చెదరిపోదు, దాని క్రియ వ్యర్థవిజృంభణము కానేరదు. కైబరు కనుమలలోని కలిగి చూడును. కొండసారంగ మున జొచ్చుకలిగి ధూమశకట మల్లనల్లన నడచునుగాని దూరదింపజనలె నెగిరిపోవని నుత్తింపరు. ఇంధనతీలుల శక్తులు మార్కున నపుడు వానిగమనపంథ మట్లోక తెలుపన మందు నని భౌతికశాస్త్ర విద్యార్థు లెఱు గుదురు. క్లిష్ట విషయములోని శక్తి చలన ప్రేరితముగ గాక చలనరహితముగనే పని చేసినను (The force in it is not Kinetic but potential) పరితదృష్టి కెదురైనపుడు గతవాగమునను నది కొంత మార్పు కలిగించివేయును. ఈయంశములు వీరిని వరకపట్లనూని వర్తించును. ఈతనిశక్తి అసామాన్యమైనదని ఈతనియొద్దేశ ముత్కృష్ట మైన దని తెలిపితినిగదా! పైని జెప్పబడిన చదువరి యాంతరంగిక శక్తికంటె ఈతని యాంతరంగిక శక్తి గొప్పది. అసాధారణ పరిభాషమన్వితుడైన రసయితయును, వక్త యును, ఈచిరుడును పైదోడులు. తానెఱు గని మహత్తరశక్తి యొండు తన హృదయ స్పందనమున సారథియై యధివసించుచున్న దని విశ్వసించి, ముందుగల దీర్ఘమార్గమందలి అంగుళాంగుళము ముందే పరీక్షింప గమకిం పక ఈతెరువుతుదగల ఫలము నెఱుగుటకై అంకెలను చేర్చుకొని తోడన "Rule of three" లెక్కకు గడంగక, మహత్తరశక్తి కిని, ఈశక్తితో కలదాను నాత్మవిశ్వాస మునకును, వాని కైదైన సాహసమునకును భరి పడు గమనము నవలంబించి ఈతడు సాగిపోవును. పోవును, పోవును, తొలుత దానూహింపజాలని అద్భుతదృశ్యముల నెన్ని టినో కని ముగ్ధుడై, వీనిని తనవి గావించిన ఆంతరంగిక దివ్యశక్తి నీతడు వేయినోళ్ళ ప్రస్తుతించి, తాను దాన్కికియకు నిమిత్తమై నందులకు తనలో సంతసించు కులుకును; కాని కనులు మూసికొని ఈతడు నడువడు. చేతిలో పడిన ప్రసిద్ధదృవశె పురోభాగమందలి తీరుతాం గణమున నీతడు చూరబెడడు. కష్టెదురుటి క్లిష్ట పరిస్థితుల నవి వేమరుచనుడై యవలోకించి, వానిని మార్కును నవసరమున దవగమనము నక్కరలైన మార్పు నీత దవలంబించును. ఎదుటి శక్తి తన నహితశక్తి సంపూర్ణమైనపని కల్పించును; కావున నముచితమై, తాత్కా లికమైన దీని చలన పరివర్తనము ఈశక్తిని తగ్గించుటకు మాఱు హెచ్చించును. వ్యర్థ విజృంభణము కదా ఈశక్తి భంగపాటును, చిత్తైకాగ్రతకు చెఱుపును, ధ్యానగతి కవాంత రమును, దృష్టికి విచ్ఛలదిడివేతకు దెచ్చి పెట్టును.

ఈశ్వరోద్దేశము నొండు సుందరయందుడికొని నాగేశ్వరరావు జరించెనని తెలిపితిని. అవ్వలి యవనిలో నాత్మప్రకాశము గావించుకొన దలపడు ఇకిగర్భస్థజలధారవలె నీతని హృదయ స్థగభిరాభిప్రాయము స్వప్రకాశమునకై బహు ధా ప్రయత్నింప గడంగినది. ఇది నాగేశ్వర రావును నిద్దురపోనిచ్చినదికాదు. తలిదండ్రు లాపగాడి సజ్జులువ్వను తినని చ్చెడిదికాదు. సట్టింటి సంతృప్తినుండి ఈతని గదలించినది ఈ యాంతరంగిక చలనమువ, ఆత్మవిశ్వాస మును, సూజసాహసమును, నైసర్గిక స్ఫూర్తిని పురస్కరించుకొని తరువాతి యాటపందిళ్ల దెస నీతడు సాగిపోయినాడు. ముందుగతిని గుఱించి గభీర పర్యాలోచనము కీతడు గడంగలేదు. నాగేశ్వరరావు రాహుకాల మును చూచి పయనము కాలేదు. మీనమేష ములను లెక్కించుచు దీర్ఘయోజనమును గావించినవా, నీతడు హేండ్‌బెట్‌వలె సాగిన లాడువాడు. అపూర్వ భావనివహ ప్రవేశము నకై హృదయద్వారమును తెఱచి, కలను గాని, సాహితీజగతిలో చరచరపోవు ప్రతి భాసమన్విత మహారచయితవలె వీరుడు కదలిపోయినాడు. భావిపంథ యంతయు యవనికమీది ఓనిమా బొమ్మరలె నీతని పురో భాగమున గోచరింపలేదు. కనువిం దొనరించు కోటివస్తు లెదుట గాంచిలేదు. తనకై బందరు కలకత్తాలలో సచ్చనోదనమువ, బొంబాయి మదరాసులలో నిత్యకల్యాణమును తడవి యుండెనని కోకపక్షి ఈతని చెవులందు నూదలేదు. శుభాశుభలను చేబూనిన గ్రహ రాశి నీతడు వీక్షింపలేదు.

తొలియంజలోనే విజయకేతన మెగుర సునో, మలియంజ చచ్చినజే యగును గదా! సుమవృష్టిని గురియించు సురవర్గము ముందే దృగ్గోచరమగునో, పథాగ్రమందే దేవదుందు భులు మ్రోగులబడునో, సుందటి యడుగువందె ప్రయత్నవల్లి పుష్పఫలశోభిత యగునేని, కేల హాలమును బూనకమున్నే మంగళగీతిక లాల పించు కిన్నరకాంత లెదురయ్యెదరేని, కాలు కదల్చుటకు ముందే గులాబి సెజ్జ కమలపందు వొనరించునేని, పెద్దంజలు వేయుచు మానవు లందఱును పెద్దపనులకు పూనుకొందురు. కల్యా ణతిలకమును నొసట దిద్దుకొని పెండ్లికొమ రితవలె కర్తవ్యము కట్టెదుట దోచునేని, అసంఖ్యాకులు పెండ్లికొమరులై జగతిని ఆత్యద్భుతమైన కల్యాణవేదికను కావించి పైతురు. పసపు కుంకుములపై మాడ్కినిలిపి, ముత్తైపునేపలకై శిరము లొగ్గి, కల్యాణగీతి

కను వీను లొడ్డి, కత్తులకై కొన్కులకై రోకిళ్లొగ్గి మహావీరులు ముందంజ వేయరు. పదునైన కోరలను, వాడియైన గోళ్లను కలిగినదయ్యు, కర్తవ్యమునకు వీరు విడాకులు సమర్పింపరు. కాలక్రమమున నిది గంధర్వ భూమిని యగునని గ్యారంటీ యొసగువారు గాని పత్రము వ్రాసి రిజిష్టరుచేసి చేతబెట్టు విద్యాలవారుగాని వీరి కెదురురారు. సన్నిహితవిజయము యజ్ఞపాత్ర చేబూని ప్రత్యక్షము కాకపోయినను, తెరువుసుదవ్వైన, కొండకోనసైన పాయసను నందిందు విజయము తపసియుండునని యెవ్వరును తెలుపజాలరు. పథమునకిర్వంకల మల్లెలును మొల్లలును నిలుచునో, పథికులు విలాసపూరుషులే యగుదురు కాని వీరవరులు కారు. లోనిసత్తువను కొల్చునవి నిష్ఠురకష్టములు కాని పూలచెండులు కావు. దృఢనిశ్చయమునకు పని కల్పించునది రాళ్లవానగాని పూలవానకాదు. గుండెనిబ్బరము పరియజాలునవి వేడితుంపురులు గాని పన్నీటి బిందువులు కావు. ఇచ్ఛాశక్తికి పేరుదెచ్చునది అగ్నిపరీక్ష గాని సమ్ముఖ విజయము కాదు. వజ్రసంకల్పమునకు వన్నె దెచ్చునవి అగచాట్లుగాని అచ్చట్లును ముచ్చట్లును గావు, ముప్పతిప్పలుగాని ముద్దులును మురిపెములును గావు. కాని, ఏప్రతికూల ముహూర్తమందైన నిరాశ హృదయమునకై దాడి వెడలకుండుటకై వీరపురుషులు తమ గుండెలందు సదాశను నిలుపుదురు. ఇది దివ్యప్రదీపము వంటిది. గుండెయను కుప్పెలో నిది వెలుగునంతకాలము చీకటిలోనే వర్ధిల్లు దైన్యమును, భయమును, సంశయమును అంతరంగమున ప్రవేశింపజాలవు. కావలసిన కారణాంతర మెట్లున్నను, మహాపురుషులు దుష్ట పరిస్థితులతో పోరుసమయమందైనను కాంతియుతస్వప్నము లల్లుదు ఆనంద గీతిక లాలపించుచునే యుందురు. కావున వీరివాక్కులుత్సాహపూరితము లై యుండును. అష్టదిక్కులనుండి అష్టకష్టములు మార్కొనువేళ నెపోలియన్ "నేను యూరపును; నా కర్తవ్యము పెద్ద" దని కొండకోననుండి లంఘించి, తనదృష్టాంతమున చేయూతజేసి, అనుచరులచే లంఘింపజేసినాడు. ఈవీరవతంసుని తీక్ష్ణదృష్టిజూచి అడలుచే చుక్కలు పడెకె ననినాడు శైరకామహాకవి ! అసాధ్యము లీతని జూచి, కాలుకొలది పరుగెత్తవవి ! భయదమైన పర్వతాగ్రమున పండ్లతిట్టను చూచి ఈతను మీది కులుకలేదు. ఈతని పదాశయము, ఆత్మవిశ్వాసమును ఇట్టి తిట్టలో పుట్టలేదు ; ఇది వానిసహజహృదయగ్రంధమున నుదయించినదే ! ప్రవంచనము తరువాత నెంతపని చేసినను, ఆవీరవరుని దీర్ఘయోచనమందు గాని దురంత దుఃఖమందు గాని మునిగియుండక, ఇదియే ఆతని యంతరంగమందలి అద్భుతశక్తిని విజృంభింపజేసి, దానిగళమున మజ్జ్వలమైన కీర్తిమణిని గట్టినది.

డిగ్రీలలో భేద ముండవచ్చును ; కాని, వీరులగుణము లాంతరంగికముగ వ్యత్యాసము నెఱుగవు.

తన కర్తవ్యశంఖరసీమయందు కల్యాణ మాల్యమును విలోకింపకున్నను, నాగేశ్వరరావు నా దుత్సాహముతో, నానందముతో సహజవిధమున తన గమనమును సాగించినాడు. వాడికొమ్ములుగల అరిష్టములను డీకొనినపుడు అక్కఱగుకీతిని గతిని నిరోధించి, దృష్టిని చెదరనీయక, చిత్తైకాగ్రతను బన్నము రానీయక, ధృతి సాహసములను చలింపనీయక, హృదయస్థశక్తిపై సంపూర్ణ విశ్వాసముంచి ఈశ్వరభక్తుండుకావున నీశ్వర సాహాయ్యమును దివ్య గావించుకొని, ఇక్కట్టులను నెట్టివేసి, యాత్రను విశేషముగ సాగించినయనంతరము తొలుత దానూహింపని ప్రజ్ఞాప్రకటనమును తన చేయువున నవలోకించి, అంతరంగికముగ నాగేశ్వరరావు మిక్కిలి యక్కజంపడి యుండును. తనకర్తవ్య మీశ్వరప్రేరిత మని మది నెంచి, ఈశక్తివ్యక్తీకరణమున కీశ్వర మహిమయే యుత్తరవాది యని నమ్మి, తా నందినఫల మీశ్వర ప్రీత్యర్థము ప్రజాళి చేతులందు బెట్టి, దేశోద్ధారకుడు ధన్యజీవి యైనాడు.

మహాపురుషులు అదృష్టవంతులని ఎందఱో అపోహపడెదరు. కాని అదృష్టమునకుగాక దురదృష్టమునకు వీరు మిగుల సన్నిహితులని బుజావు చేయవచ్చును. వీరిని మార్కొను శత్రువులు మఱెవ్వరిని మార్కొనవు. వీరి సుఖకాంక్షులపై రక్తవర్షము కురియించు మారీచసుబాహులు పల్వురు కలరు. వీరి యగ్నిపరీక్ష ఒక్కనాటితో కడముట్టునది కాదు. చితిమంటలో వీరితో సహగమన మొనరించునంతదనుక నది నిలిచియుండును. వీ రెఱుగున్నను (విధ్యతనుండు మసలుచున్నను) సహస్రదృక్కులు వీరిని వెన్నాడుచునే యుండును. వీరి హృదయమహత్త్వ మెఱిగిన సహృదయులకంటె, గభీరమైన వీరి గుండెలందు మునుగీతసీదలేని మూర్ఖులసంఖ్య, —ముక్కుఱులైన మూర్ఖులసంఖ్య మిన్న కావున పూవులకంటె ముండ్లే వీరిపై మిక్కుటముగ పడును. వీరియఖండ మనవరతము వెలుంగుచుండవలెనని వీరిసమ్ముఖమందలి దీపాగ్ని నిరంతరము జ్వలించుచుండవలెను. తమ వ్రతమండపమునుండి వీరు కదలుచో నిజాంతరంగములం దొకకన్ను నిలిపియుంచుట వీరు విస్మరించుచో, వీరిని అక్కున జొక్కపట్ట గనిపెట్టుకొనియున్న ప్రలోభములు గజ్జెలందియలతో చివాలున వీరియందు విజృంభించును. మనోహరముగ మెరాల నాట్యమాడి మోహంపు దృష్టాలమున వీరి మానసముల నాకర్షించు పసుమోము మేనకలు పూర్వోక్తదైత్యులకంటె బలసంపన్నలు. కొండొక ప్రలోభమునకు తమ బుద్ధిని కుదువబెట్టి, "వలదు ! వల" దని అంతరంగమునుండి ఆత్మ యఱచుచున్నను, తమ యగ్నిహోత్రమున నీరు పోసి, చివాలున పరనవాటికనుండి యువ్వలికి లంఘించి, "హా ! ప్రాణప్రియా !" యని దానిని కవుంగిలించుకొని, ఈశ్వరచరణ ద్వంద్వమున సమర్పింపవలయు విరిదండచే దాని గళము నలంకరించి, అమృతబంధుర మైనదని యాశపడి విషాక్తమైన దానియధర మాని పతితులైన మహాపురుషులు ప్రపంచమున

గలరు. తా మధిష్ఠించిన దివ్యసింహాసనము నుండి (శత్రుప్రహారములచే విఱిగి భూమిపై పడిన కోటబురుజులవలె) నేలగూలిన ముని రాజుల విషాదగాథల నెఱుగవా ? స్మృతి పథమునష్టయితము సురుషులను అదృశ్యములై యున్నతలే, భావగ్రహణమునకును దైనిక జీవిత విధానమునకు నెట్టి బాంధవ్యములేని తలే, యుగచాతురాలను కలుప పంక్తులమై యున్న తలే, ఉద్దేశములు క్రిమిబంధురములై యున్నను, పేరుప్రతిష్ఠ నిలవబెట్టుకొనుటకు వలసిన వ్యవస్థలు ప్రచారమందనుడు, ప్రకటనమందనుడు, ప్రదర్శనమందనుడు అవలీలగ దృగ్గోచర మగుతలే దమతోంటిగద్దెలనుండి స్వస్వ రూపములతో (సత్య మెన్నటికిని మఱుగున దాగియుండదు కావున) సభాలన గూలిపడు పెద్దలను వీక్షింపజాలుట విడ్డూరము కాదుసుడీ. ఒకప్పుడు పూజా పీఠములందు దేవోమూర్తులై యధివసించిన మహనీయులు కొందఱు పదపడి వికృత స్వరూపులై గోచరించి, వీరపూజాధురంధరులు చల్లినపూలను తలవంపులను, జిజ్ఞాసువుల మనసులకు దుఃఖమును గలిగించి రని ప్రపంచ చరిత్రలు తెలుపుచున్నవి. కార్లైలు ప్రభృతులు వీరపూజ (Hero-worship) వలెపి పలువుర నిందులకు గురికాలిపిరి. వీరపూజ దేశౌన్నత్యమునకు, జాతి మహత్త్వమునకు ఆవశ్యకమైన పరిశోధనస్థానము. ఈ యుత్కృష్టకర్తవ్యమును నిర్వర్తించి కార్లైలాదులు తమ దేశమాతల కానందమును గొలిపిరి. తమపూజలందు వీరవరులు పదంపడి వెలికిల బడెదరో, ఘనతరప్రజ్ఞ నందిన ఈశ్వరునవకు సన్నిహితు లయ్యెదరో వా రెఱుంగజాలరైరి. మఱెవ్వరుకాని ఎఱ్ఱెటుంగ జాలుదురు ? పవిత్రమైన తమ ధర్మమును నిర్వహింపుచే రుండుంగగలరు. ఒరుల భావిప్రవర్తనమును గుఱించి రాయి గ్రద్ది, గ్యారంటీయని కంఠ మైత్రి జగదీశుడైన బలుకలేనితలే వీ రెట్లు పలుకగలరు ? నాగేశ్వరరావు బూడిదపులుము కొనినబుషి కాదు కాని, తనయింద్రియ హయములను దశదిశల బరుగిడనీయని మహా వీరుడు. సమకాలమునగాని పరోక్షమునగాని ఈతని చరిత్రయం దెట్టిమచ్చను వేలెత్తి చూపగలిగినవా రెవ్వరును లేరు. దైనికజీవితమున భండయుగమును నిర్వహించిన మహాపురుషు డాతడు. తన యగ్నిహోత్రమున నీటి బింకువులనుకాని, తన నిష్కళంక చరిత్రముపై మురికితుంపురులనుకాని రాలనీయని మహాత్ము డాతడు. క్రమనిష్కళత్వ, కఠోర తప సుకత్వ, తా నధిష్ఠించిన శిఖరమునుండి జారిపడకుండుటయేకాదు యింగ్లండైనవంగక కైలాసములోనికి రహదారి నేర్పరచికొని, ఈశ్వరపక్షమున స్థానమునందిన మహనీయ గుణగరిష్ఠుడు నాగేశ్వరరావు.



గోలీ శిల్ప చిత్రములు



౧-వ చిత్రము : మనుష్య ప్రతిమలు



౨-వ చిత్రము : నలగిరి వశీకరణము



వెస్సంతర జాతకము

౩-వ చిత్రము : రాజకుమారుడు తన 'ధర్మసత్రము'నకు బోవుట



వెస్సంతర జాతకము

౪-వ చిత్రము : గజదానము



క   చ

వెస్సంతర జాతకము

౫-వ చిత్రము : (క) వృషభ, (చ) శకట దానము




క   చ

వెస్సంతర జాతకము

౬-వ చిత్రము : క. రాజకుమారుడు, అతనిభార్య పిల్లలను ఎత్తుకొనివెళ్లుట

చ. పిల్లలను దానమిచ్చుట



క చ ట

వెస్సంతర జాతకము

౭-వ చిత్రము: క. రాజకుమారి తన కుటీరమునకు వచ్చుట

చ. పితామహుడు పిల్లలను విడిపించుట

ట. యక్షీప్రతిమ



౮-వ చిత్రము: ఛద్దంతజాతకము



గోలీ శిల్పములు

[ఈ గోలీ శిల్పములను గుఱించి శ్రీ టి. యన్. రామచంద్రన్‌గారు వ్రాసిన పొత్తము మద్రాసు ఎగ్మోరు గొర్నమెంటు మ్యూజియమువారు ఒక 'బులెటిను'గ ప్రకటించినారు. దాని ననుసరించి వ్రాసినదే కథావృత్తాంతము. అచ్చటచట ఒకటి రెండు భేదములు కలవు. — **మల్లంపల్లి సోమశేఖరశర్మ.**]

[ఈ సంచికయందలి గోలీ శిల్పచిత్రములు ఎగ్మోరు గొర్నమెంటు మ్యూజియము సూపరింటెండెంటుగారి అనుమతితో.]

తెలుగు దేశమున నొకప్పుడు బౌద్ధమతము ముమ్మరముగ వ్యాపించి యుండినట్లు చెప్పుట చర్విత చర్వణము. బౌద్ధనిర్మాణావశేషము లాంధ్రదేశమున అనేక ప్రాంతముల గానవచ్చుచున్నవి. ఆంధ్రచరిత్ర పాఠకులు అమరావతి, నాగార్జునుని కొండ ప్రదేశములయందు బయలు పడిన బౌద్ధకళా సంపదను గుఱించి యిదివర కెరిగియేయున్నారు. వాని నెరిగినంత యెక్కువగా గోలీ బౌద్ధ శిల్పములను గురించి యెరుగరనుట సత్యదూరము కానేరదు.

గోలీ యన్నది గుంటూరుజిల్లా, పల్నాడుతాలూకా యందలి గ్రామము. ఈ గ్రామమునకు వాయవ్యదిశ నొకమైలున్నర దూరమున ఒక దిబ్బ యుండగా దానిని పుదుచ్చేరియందుండు ఫ్రాన్సుదేశస్థుడు డాక్టరు జి. జే. దుబ్రాయిదొరగారి ప్రోత్సాహమున త్రవ్వినారు. త్రవ్వగా అందుండి బౌద్ధస్థూపమునకు సంబంధించిన శిల్పచిత్రములతో గూడిన శిలాఫలకములు కొన్ని కానవచ్చినవి. వాటి నన్నిటిని ప్రస్తుతము మద్రాసు, ఎగ్మోరునందలి చిత్రవస్తు ప్రదర్శనశాలలో భద్రపరిచినారు. చెన్నపురి వచ్చువారు ఆ శిల్పచిత్ర ఫలకముల నచ్చట చూడవచ్చును. ఈ సంచికయందు వాటిలో గొన్ని శిల్పచిత్ర ఫలకముల రూపము చూపబడినది.

గోలియందు దొరకిన యీ శిలాఫలకము లన్నిటి మీదను అమరావతి, నాగార్జునునికొండ స్తూప శిలాఫలకములమీదవలెనే బుద్ధుని జీవితమునకు సంబంధించిన, జాతక కథలకు సంబంధించిన చిత్రములు చెక్కబడినవి. ఒక్కొక్క ఫలకమును చెక్కవిభాగములుగ విభాగించి, ఆ యొక్కొక్క విభాగమున కథకు సంబంధించిన ఒక్కొకదృశ్యమును చెక్కుదురు. కొన్నికొన్ని గాథలు, కథలు అతివిస్తరముగను, కొన్నికొన్ని అతి సంగ్రహముగను చెక్కబడినవి. ఇట్లు కథ చెక్కుట పూర్తియైన పిదప ఒకటి రెండు విభాగములలో మనుష్య, నాగ, యక్షాది చిత్రములను చెక్కుట యాచారము. అటు తరువాతి విభాగమున మరల నొక క్రొత్తగాథ, లేక క్రొత్త కథ యారంభమగును. ఈవిధమున అమనుష్యాది విచిత్రములు కథ సంపూర్ణమనుటకు గుర్తు. ఒక్కొక్క విభాగమును 'గడి' యని వ్యవహరింతము.

ఈ సంచికయందు ముద్రితములైన గోలీ శిల్ప చిత్రములలోని మొదటి చిత్రఫలకమున మూడు 'గళ్లు' కలవు. మొదటి 'గడి'యందలి ఏనుగు మొదలైన చిత్రములు రెండవ చిత్రమునకు సంబంధించినవి. తరువాతి రెండవ గడిలో స్త్రీపురుష ప్రతిమలును, మూడవ గడియందు నాగరాజ చిత్రము నున్నవి. ఇవి కథకు సంబంధించని విడిచిత్రములు. ఇట్టి చిత్రములను మలచుటలో కథాసమయములుకాని, శిల్ప సమయములుకాని ఏమియు అడ్డురాక శిల్పికి కావలసినంత స్వేచ్ఛ యుండును. ఇవి ఇప్పటి ఖండకావ్యముల వంటివి. ఇట్టి విడిచిత్రములను చిత్రింపవలసివచ్చినప్పుడు బౌద్ధకాలపు శిల్పులు ఆ కాలపు సాంఘిక జీవితమునుండి వృత్తములను గైకొనుట వాడుక. ఇట్టి చిత్రములు చూచువారి మనస్సును రంజింపజేసి కథాఘట్టానుసరణమున నుండి కొంత విశ్రాంతి కలిగించుటకు సాధారణముగ ప్రణయలీలలు చిత్రించుచు వచ్చినారు.

రెండవ చిత్రమువలన దెలియవచ్చునది 'నలగిరి'యను ఏనుగును బుద్ధుడు తన శాంతి ధర్మప్రభావమున వశపఱచుకొనుటను దెలుపు గాథ. ఇది సాధారణముగ ఆనాటి బౌద్ధ శిల్పులకు చాల ఇష్టమైన వృత్తము. నాగార్జునకొండ, అమరావతిస్తూప శిలాఫలకములమీదను, ఇతరస్తూపపు శిలాఫలకములమీదను ఈ గాథ పలుమాఱులు చిత్రిత మయినది.

దేవదత్తుడు బుద్ధుని దగ్గరబంధువులలో నొకడు. కాని యతడు కడు దుర్మార్గుడు. బుద్ధునికి పేరు ప్రతిష్ఠలు వచ్చుచున్నందుకు, అతనికి గౌరవ మర్యాద లెక్కువగుచున్నందుకు అతనికి అసూయ, ఈర్ష్య జనించి, అతడు బుద్ధుని ఎట్లయినను కడతేర్చుటకు అనేక ప్రయత్నములు చేయును. ఈ చిత్రమున సూచిత మయినది అట్టి ప్రయత్నములలో నొకటి.

బుద్ధుడు మహాబోధివిజ్ఞానము నంది, తనమతమును బోధించుచు ఒకప్పుడు శిష్యులతోగలసి మగధయందలి రాజగృహ నగరమునకు వచ్చును. అచట నొక సంపన్న గృహస్థుడు బుద్ధుని, అతని శిష్యులను దనయింట విందుకు పిలుచును. అది తెలిసి, దేవదత్తుడు అజాతశత్రు మహారాజునొద్ద నలగిరి యనునొక భయంకరమైన యేనుగుండగా దానిని బుద్ధుడు తన శిష్యులతో ఆ సంపన్న గృహస్థు నింటికి వెళ్లు మార్గమున వదలిపెట్టవలసినదని ఆ మహారాజు మావటీనిని ప్రోత్సాహ పెట్టును. మావటీడు అందుల కంగీకరించి నలగిరిని వదలివేయును.

చిత్రము కుడివైపు భాగమున స్వేచ్ఛగ వదలివేయబడిన ఆ నలగిరి తన కడ్డువచ్చిన మనుష్యులను కొందరిని కాలితో త్రొక్కి, మరికొందరిని తొండమునకు చుట్టబెట్టి చంపి నానా బీభత్సము చేయుచున్నట్లు చూపబడినది. ఏనుగు ఒక స్త్రీని కాళ్లక్రింద వేసి త్రొక్కుచున్నది. ఆమె కెదురుగ, మీదకు వచ్చు నా యేనుగును చూచుచు భయభ్రాంతుడై ఒక మనుష్యుడు కూర్చున్నాడు. ఉద్ధతితో వచ్చు ఆ యేనుగను చూచి కొందరు-చిత్రమున నలుగురు; వీరిలో ఇద్దరికి చేతిలో కర్రలున్నవి — వెనుకకు తిరిగి తిరిగి చూచుచు కలయద్రొక్కుకొని ముందుకు పరుగిడుచున్నారు. ఎడమవైపు భాగమున బుద్ధుడు తన నైదుగురు శిష్యులతో బయలుదేరి సంపన్న గృహస్థు నింటికి వెళ్లుచున్నాడు. పరవళ్లు త్రొక్కుచు వచ్చుచున్న ఆ యేనుగును చూచి బుద్ధుడు ఏమాత్రము మిసిమింతుడు కాక, చలింపక మందరాచలమువలె సుస్థిరుడై మూర్తీభవించిన శాంతమువలె నిలుచున్నాడు. క్రోధోద్రేకముతో బీభత్సము కావించుచున్న ఆ నలగిరి వచ్చి వచ్చి ఆ పరమ కారుణికమూర్తి, పరమ శాంతమూర్తి బుద్ధునిముందు మోకరించి అతని పాదపద్మములకు నమస్కరించుచున్నది. ప్రక్కనున్న జనము ఈ యత్యద్భుత సంఘటనను చూచి విస్మయాద్భుత సూచకముగ చేతు లెత్తి ఆనందము నొందుచున్నారు. బుద్ధుడు తనదివ్య ప్రభావముచేత తన కపకృతి చేయవచ్చిన 'నలగిరి'ని వశము చేసికొనును. దేవదత్తుని దుష్ప్రయత్నము విఫలమగును. ప్రేమ 'అప్రేమ'ను జయించెను.

తరువాతి ౩, ౪, ౫, ౬, ౭ చిత్రములు ఒకటే జాతకకథకు సంబంధించినవి. దీనికి ప్రాకృతమున 'వెస్సంతర జాతక'మని పేరు. బుద్ధుడు అనేకములుగ నున్న తన పూర్వజన్మలలో ఒకమారు 'వెస్సంతరు'డను రాజకుమారుడుగ జన్మించెను. అతడు వైశ్యబృందమునడుమ వైశ్య

వీథిలో జన్మించుటచేత అతనికి వెస్సంతరుడని పేరు కలిగినది.

వెస్సంతరుని భార్యపేరు మాద్రి; తండ్రిపేరు సంజయ మహారాజు.

వెస్సంతరునికి అడిగిన వారికి లేదనకుండ నిచ్చుదానగుణము ఒక వ్యసనముగ పరిణమించినది. తానెక్కడనున్న నక్కడ వఱపన్నది లేకుండజేయు తెల్లయేను గొకటి వెస్సంతరునియొద్ద నుండెను.

ఇట్లుండ నొకప్పుడు కళింగ దేశమున వానవర్షములు లేక దుర్భిక్షము సంభవించెను. వెస్సంతరుని త్యాగశీలమును, తెల్లయేనుగు వృత్తాంతమును దెలిసికొన్న కళింగదేశ బ్రాహ్మణులు కొందరు అతనియొద్దకు వెళ్లి శ్వేతగజమును యాచించిరి. ఏమాత్రమును సంశయింపక యాతడు వారి కా యేనుగును దాన మిచ్చెను.

ఈ సంగతి తెలిసి ప్రజలు ఆగ్రహావిష్టులై అమూల్య ధనము—ఆ తెల్ల యేనుగును—దాన మిచ్చివేసె నని సంజయ మహారాజుకడ కరిగి మొఱ పెట్టుకొని, అట్టివానిని రాజ్యమున నుండనిచ్చుట ప్రజలకు క్షేమము కాదని బోధించి వెస్సంతరుని పుత్రకళత్రసమేతముగ రాజ్యమున నుండి వెడల గొట్టింతురు. వెస్సంతరుడు రాజ్యమును వదలిపెట్టి భార్యాపుత్రులతో నడవుల కరుగును. అచటికి కూడ అతనిని వెదకికొనుచు యాచకులైన మఱికొందరు బ్రాహ్మణులు రాగా వారికి క్రమముగా తన రథమును, పిదప గుఱ్ఱములను, తన యిరువురు పిల్లలనుగూడ నిచ్చివేయును. తుదకు ఇతని దాతృత్వమును పరీక్షింపగోరి మాయా బ్రాహ్మణవేషముతో వచ్చి అతని భార్యనే యడిగిన శక్రునికి (ఇంద్రునికి) వెస్సంతరుడు ఆమెను సైత మిచ్చివేయును. అప్పు డాతని దాతృత్వాగరిమ కాశ్చర్యము నొంది శక్రుడు నిజరూపము దాల్చి ప్రసన్నుడై యతని భార్య నతని కిచ్చి వేయుటయేగాక అతని కనేకవరములనుగూడ ప్రసాదించును. వెస్సంతరుని తండ్రియైన సంజయుడు పిల్లలను దానముగ ప్రతిగ్రహించిన బ్రాహ్మణునికి వలసిన ధన మొసంగి వారిని విడిపించును. పిదప నతడు పిల్లలను దీసికొని, కుమారుని కోడలిని వెదకికొనుచు నరణ్యముల కరిగి వారిని కలసికొని తుదకు తన రాజ్యమునకు దీసికొనిపోవును. ఈ విధముగ కథ సుఖాంతముగ పర్యవసించును.

ఈ కథ ఈ గోలీ శిల్పచిత్రములయందువలె మఱెచ్చటను ఇంత విస్తరముగ చిత్రింపబడ లేదు.

ఇక మూడవ చిత్రమును చూతము. వెస్సంతరుడు వాడుకగా దానకార్యములను నిర్వర్తించుచుండు తన 'ధర్మసత్రము' (దానగృహము)నకు పరిచారికా బృందము పరివేష్టించి రా ఏనుగు నెక్కి వెళ్లుచున్నాడు. దానసమయమున కవసరమైన జలకుండికను, దాన మిచ్చునపుడు పోయుజలమును బట్టుటకు ఒకపాత్రమును పరిజనులు నెత్తిని బెట్టుకొని కొనిపోవుటను చిత్రమున కుడివైపు భాగమున చూడగలము. ఈ పరిజనమున కత్తులు కటారులు పుచ్చుకొని పోవు అంగరక్షకులును, రాజసేవకులును గూడ నున్నారు.

నాల్గవచిత్రము ఈ కథలోని మరియొక ఘట్టమును దెలుపుదృశ్యము. ఇచ్చట కుడివైపు భాగమున బండిని తగులును నిలువుగా నొక స్తంభము వంటిది కలదు. ఇట్టిదే మరియొకటి చిత్రమున నెడమవైపు చివరి భాగమునను నున్నది. ఈ రెండు స్తంభములకు నడుమ గల దృశ్యము తెలుపు విషయ మిది: కళింగదేశమున గల్గిన మహాక్షామమును దొలగించుకొను నుద్దేశముతో శ్వేతగజమును వెస్సంతరునినుండి యాచింపవచ్చిన కళింగ బ్రాహ్మణులు ఈ చిత్రమున కుడివైపుభాగమున నున్నారు. ప్రధానముగ మనకు ముగ్గురు కనబడుచున్నారు. వారి వెనుకనున్న జనసమూహములో మరి కొందరు కూడ నుండవచ్చును. కథ ననుసరించి ఇట్లు యాచింపవచ్చిన బ్రాహ్మణులు ఎనమండ్రు. వెస్సంతరుడు ఏనుగు తొండమును ముందరి బ్రాహ్మణుని కుడిచేత నుంచి, "తుభ్యమహం సంప్రదదే న మమ" అని తన రెండు చేతులతోను పట్టుకొన్న జలకుండికలోనుంచి నీళ్లు వదలుచున్నాడు. అవసరమయినచో జలకుండికలో మరల నీళ్లుపోయుటకు వెస్సంతర రాజకుమారునికి వెనుక నొక మఱుగుజ్జు జలపాత్రను బట్టుకొనియున్నాడు. విడిచిన దానజలము పడుటకై సరిగా తొండమునకు దిగువ నొకపాత్ర మున్నది. దాన

ప్రతిగ్రహము చేయు బ్రాహ్మణులు ముగ్గురు ఎడమచేత సంచులు పట్టుకొనియున్నారు. ఈ సంచులలో ప్రాయికముగ దాన మిచ్చుచుందర రాజకుమారు డిచ్చిన సువర్ణ దక్షిణ యుండవచ్చును. ఈ తెల్లఏనుగును రాకొమరుడు దానమిచ్చుచున్నందులకు విచార హృదయులై ప్రజలు బ్రాహ్మణులకు వెనుక ప్రక్కనుండి ఈ తంతు తిలకించుచున్నారు.

ప్రజలు సంజయు మహారాజునొద్దకుపోయి ఈ వృత్తాంతమంతయు జెప్పి, రాజకుమారుని అతని 'దానపిచ్చి'కి నిందించి అతనిని రాజ్య బహిష్కృతుని గావింపనాతని (మహారాజును) కుద్బోధించు విషయము ఇందు చిత్రింపబడలేదు.

అయిదవ చిత్రము రాజ్య బహిష్కృతుడైన వెస్సాంతర రాజకుమారుడు తనభార్య మాద్రిని, తనయిరువురు పిల్లలను వెంటబెట్టుకొని, హయములు పూన్చిన రథము నెక్కి అడవులకేగుటను దెలుపును. కథలో వెస్సంతరుడు రథారూఢుడై వెళ్లినట్లుండ నీ చిత్రమున శిల్పి యతడు రెండెడ్ల బండిలో వెళ్లినట్లు చిత్రించెను. ఈ కథకు బండిలో వెళ్లినట్లు తెలుపుపాఠాంతర మేదయిన నాడు ఆంధ్ర దేశమున వాడుకయందుండెనో, లేక శిల్పియే స్వతంత్రించి యట్టి మార్పు చేసెనో తెలియదు. కాని రాజ్య వైభవమునెల్ల బోవిడిచి, రాజ్య బహిష్కృతుడయి అడవులకేగినవాడు రాజకుమారుడైన నేమి గాక, అత్యంతము సామాన్యునివలె అతడు రెండెడ్ల బండిలో వెళ్లెను టలోనె యెక్కువ ఔచిత్య మున్నది. ఒకవేళ కథకు పైని చెప్పిన యట్టి పాఠాంతరమే లేకపోయినచో ఆనాటి ఆంధ్రశిల్పులు తమ కళా రచనములయందు ఎక్కువ యౌచితిని పాటించుచు వచ్చినారని చెప్పవచ్చును. బండి నితోలుచున్నవాడు వెస్సంతరుడు. బండి గూటిలోనుండి మనకు అతనిభార్య మాద్రియు, అతని ఇరువురు పిల్లలును కనబడుచున్నారు. క్రీస్తుశకము నాలుగవశతాబ్దిని కృష్ణాతీరమున ఆంధ్ర దేశమునందు వాడుకలో నుండిన ఎడ్లబండ్లు ఎట్టివో దీనినిబట్టి మనము గ్రహింపవచ్చును. ఈ చిత్రము 'క' భాగమున కుడి ప్రక్క దిగువ నొక పెద్ద పులి, ఒక సింహము, ఒకకోతి, ఒక తేలు చిత్రింపబడుటవల్ల బండి అటవీప్రదేశమున ప్రవేశించుచున్నట్లు సూచన యగుచున్నది.

వెస్సంతరు డడవుల కరిగినపిదప మరల అతనిని యాచించుటకు నలుగురు బ్రాహ్మణులు పట్టణమునకు వెళ్లి, జరిగిన యావద్వృత్తాంతమును దెలిసికొని అతడు వెళ్లిన త్రోవనుబట్టి వెదకికొనుచు పోయి తుద కతనిని గలసికొని దానము వేడుదురు. అప్పుడు వెస్సంతరుడు తనయొద్ద ఇయ్యదగిన దేదియు లేక బండికి కట్టిన వృషభములను వారికి దానమిచ్చును. ఇందువలననే 'క' భాగమున గనబడు నెద్దులు 'చ' భాగమున గనబడవు. పిదప తమ పిల్లల నిరువురను బండిలో గూర్చుండబెట్టి వెస్సంతరుడును, అతనిభార్యయు బండిని లాగుదురు. ఈ దృశ్యము ౫-వ చిత్రమున 'చ' భాగమున జూపబడినది. ఈ భాగమునందలి లేడియు, సింహమును ఆ ప్రాంతము అరణ్యమని తెలుపును. మరల ఇచ్చటికి కూడ ఇరువురు బ్రాహ్మణులు వచ్చి, వెస్సంతరుని దానమడుగుదురు. ఈ యిరువురిలో ఒకడు గొడుగు వేసుకొని యున్నాడు; మరియొకడు అతని ప్రక్కనే నిలబడినాడు. వీరికి వెస్సంతరుడు బండిని దానమిచ్చి పంపివేయును. పైన ఖేచరులు అతని దాతృత్వమును ప్రశంసించి యతనిని కీర్తించుచున్నారు. 'చ' భాగమున కుడివైపు నున్న చెట్టుతో ఈ రంగమాఖరు. ఈ చెట్టు తరువాతి చిత్రములు తరువాతి కథాభాగమును తెలుపునవి. వీటినిమిత్తమిక ఆరవ చిత్రమును చూతము.

ఆరవచిత్రము 'క' భాగము శకటదానానంతరము జరిగిన కథ తెలుపును. బండిని దానమిచ్చిన పిదప వెస్సంతరుడును అతని భార్యయు ఒక్కొక రొక్కొక బిడ్డ నెత్తికొని పోవుదురు. ఈ భాగమున పైన సింహములు, క్రింద ఏదుపందులు నుండుటనుబట్టి వారు అరణ్యమున ప్రయాణము చేయుచున్నట్లు స్పష్టమగుచున్నది. వెస్సంతరుడు కుమారుని తనభుజములమీద గుర్రమెక్కించుకొనిపోవుచున్నాడు. మాద్రి తనకూతురిని చంకనెత్తుకొని పోవుచున్నది. 'చ' భాగమున చుట్టు గుడిసెవంటి యొకకుటీర మున్నది. అడవిలోని ఈ కుటీరమున వెస్సంతరుడును, అతని భార్యయు నివసించు

చున్నారు. కుటీరమున కెడమ భాగమున మరల నర్థియై వచ్చిన ఒక బ్రాహ్మణునికి రాజకుమారుడు తన బిడ్డల నిరువురిని దానమిచ్చుట మనము చూడ గలము. అర్థియైన బ్రాహ్మణుడు గొడుగు వేసికొని యున్నాడు. రాజకుమారుడు తన పిల్లలను బ్రాహ్మణునిముందు నిలబెట్టి అతని కుడిచేతిలో దానజలమును పోయుచున్నాడు. తుదకు నిర్భాగ్యులయి వనముల నివసించు ఆ రాజకుమారునివలన నుండి అతని బిడ్డలను గూడ బ్రాహ్మణుడు దానముగ గ్రహించుట మానవులకే కాదు, జంతువులకు ప్రకృతికికూడ కష్టము కలిగించువిషయము. ఈ భావమును శిల్పి కోతిచిత్రములమూలమున వెల్లడించినాడు. ఒకకోతి బ్రాహ్మణుడు వేసికొన్న గొడుగును లాగుచున్నది. మరియొకకోతి బ్రాహ్మణుని వెనుక నుండి వచ్చి అతనిబట్ట పట్టుకొని లాగుచున్నది. ఈ దృశ్యమునంతను గుడిసెమీదనుండి పరిశీలించి చూచుచున్న వేరొకకోతి ఈ దానమునకు విఘ్నము కలిగించి దాని నాపుటకో యన్నట్లు కోపముతో బ్రాహ్మణుని మీది కురకబోవుచున్నది.

ఈ 'చ' భాగముననే పైన మరియొక దృశ్యము కలదు. అది దానానంతర కథ. ఎడమచేత గొడుగు పట్టుకొని ఒక బ్రాహ్మణుడు తన కుడిచేతి కర్రతో పిల్లలను కొట్టుచు, వారిని దన యింటికి దీసికొని పోవుచున్నాడు. పిల్లలిద్దరు ఆదెబ్బలకు భయపడి ఒకరి నొకరు కౌగిలించుకొని, బెదరుచు బెదరుచు మధ్య మధ్య వెనుకకు భీతితో బ్రాహ్మణునివైపు చూచుచు సాగిపోవుచున్నారు.

కుటీరమునకు కుడివైపున చిత్రితమైన కథాభాగమునకు ఏడవచిత్రమును బరిశీలింతము.

ఏడవ చిత్రమున 'క', 'చ', 'ట' లను మూడు విభాగము లున్నవి. 'క' విభాగమున వెస్సంతర రాజకుమారుడు కుటీరప్రాంతమునందలి యొకవృక్షముఛాయను పద్మాసనము వేసికొని, ఒక యరచేతిమీద నొకయరచేతిని బెట్టుకొని ధ్యాననిమగ్నుడయి యున్నాడు. మాద్రి అడవులకరిగి పండ్లు ఫలములు మొదలైన సంబారములను గూర్చుకొని కావడిలో బెట్టుకొని, తన కెదురుగ నుండు సింహమును, పులిని చూచియో, లేక మాల తాను లేనిసమయమున నింటియొద్ద నే యాపదమైన మూడినదనియో భయపడుచు, అలసిపోయి, సొలసిపోయి వెళ్లుచున్నది. కథ ననుసరించి చూచినచో మాద్రి దూరమున నడవిలో నుండినప్పుడే వెస్సంతరుడు బిడ్డలను దానమిచ్చుట జరిగినది. దానకాలమున సింహమును, పెద్దపులియు, చిరుతపులియు ఆమె త్రోవ కడ్డు వచ్చునట్లు చేసి యామె సకాలమునకు కుటీరమును జేరకుండ జేసినారట దేవతలు. ఆమెప్రక్కనున్న చెట్టుమీద నొకపక్షికూడ చిత్రింపబడినది. మాద్రి యింటికి వచ్చువేళకు పూర్వమె పక్షులు తమ తమ గూండ్లకు చేరుకొన్నవని, అంతకు పూర్వమె సూర్యాస్తమయమయ్యెనని, ఆమె కుటీరమునకు వచ్చునరికి ప్రొద్దుపోయెనని దీనివలన దెలియుచున్నది. ఆమె కుటీరమునకు వచ్చియు రాగానే బిడ్డలను దానమిచ్చిన విషయమును దెలిపి ఆమెకు ఖేదము కలిగించ కుండుటకును, కుటీరమునందలి నిశ్శబ్దతను గమనించి పిల్లలనుగురించి ఆమె తనపై ప్రశ్నవర్షము కురిపింపకుండ జేయుటకును వెస్సంతరుడు ధ్యానసమాధి నున్నాడు.

ఏడవ చిత్రము 'చ' భాగము ఈకథ యందలి కడపటి భాగమును దెలుపును. పిల్లలను దానముగ గైకొని వారిని దనతో గొనిపోవుచున్న బ్రాహ్మణుడు సంజయ మహారాజు రాజధానిగుండ బోవుచు, దైవనియోగమున మహారాజ ప్రాసాదమును చేరును. మహారాజు పిల్లలు తన మనుమలని, వెస్సంతరుడు వారి నాబ్రాహ్మణునికి దానమిచ్చెనని తెలిసికొని, తాను తన కొడుకునకు, కోడలికి చేసిన యపచారమునకు, అపకృతికి బిట్టువగచును. సింహాసనస్థుడైన యా మహారాజు తన మనుమలను వచ్చి తన తొడమీద గూర్చుండ గోరును; కాని తాము స్వేచ్ఛాజీవులము కామని చెప్పి వారు తమ తాతగారి కోరికను నిరాకరింతురు. అటుపిదప మహారాజు ఆబ్రాహ్మణునికి వలసినధనము నొసంగి తన మనుమలను విడిపించి దగ్గరకు తీసికొనును. ఆమహారాజు కుడితొడమీద నొకరు, ఎడమ తొడమీద నొకరు అతని మనుమలు కూర్చున్నారు. మహారాజు వెనుక ప్రక్కనుండి ఇరువురు పరిచారకులు

వారికి ఏదోపులిదుచున్నారు. క్రింద నేలమీద కూర్చున్న యొక మరుగుజ్జు ఏదియో యొక మధుర పానీయముతో నింపిన పాత్రను కాబోలు తన మొగము పైకెత్తి వారికి చూపించుచున్నాడు.

వెస్సంతరజాతకకథచిత్రణ మింతతో పూర్తియయినది. భార్యను శక్రునికి దానమిచ్చుట, వెస్సంతరుడును అతని భార్యయు తిరిగి రాజ్యమునకు వచ్చుట యనునవి చిత్రింపబడలేదు.

ఏడవ చిత్రమునందలి 'ట' భాగమునందలిది యక్షీచిత్రము. యక్షి అత్యద్భుతమయిన భంగిమమున నిలబడి జంత్రవాద్యమేదియో వాయించుచున్నది.

ఎనిమిదవ చిత్రము 'ఛద్దంత' జాతకకథను దెలుపును.

బుద్ధుడు తన పూర్వజన్మలో నొక దానిలో 'ఛద్దంతుడు' (షడ్దంతుడు-ఆరు దంతములు గలవాడు) అను రాజగజముగ జన్మించినాడు. అతనికిరువురు భార్యలు. ఛద్దంతునికి చిన్నభార్యయన్న నెక్కువమక్కువ యని ఈసు చెంది పెద్దభార్య అతనిపై కక్ష వహించును. ఆమె చనిపోయి స్త్రీగ జన్మించి, కాశీరాజును పరిణయమాడి అతని వలపులబరిణెయైనది. ఆమెకు పూర్వజన్మస్మృతి యుండిన కతన తన పూర్వజన్మ వృత్తాంతము తలపునకు వచ్చి, ఛద్దంతునిపై బగ దీర్చుకో నెంచి తనకు జబ్బుగా నున్నట్లు నటించి, తాను స్వప్నమున ఆరుదంతములు గల నొక యేనుగును చూచితి ననియు, తన కా యేనుగు దంతములను గొని తెచ్చి యిచ్చిన తనవ్యాధి కుదురు ననియు తన భర్తతో చెప్పును. కాశీమహారాజు నాజ్ఞను గైకొని సోణుత్తరుడను సాహసుడైన యొక వేటకాడు రాణికడకు వచ్చి, యామె నియోగమును దెలిసికొనును. అతడామె చెప్పినచొప్పున హిమవత్పర్వతప్రాంతమున కేగి అచ్చట గజయూథమునడుమ నున్న ఛద్దంతుని బొడగాంచును. ఆ మహాగజమును బట్టుకొనుటకై యత డొక గొయ్యి త్రవ్వును. ఛద్దంతు డా దారిని వెళ్లుచు, తటాలున నాగోతిలో కూలిన వెనుక సోణుత్తరుడు దానిని జంప బ్రయత్నించును. ఛద్దంతుడు అమ్మృగయుని తాకకను, అట్టి యతని చెయ్దమునకును గల కారణము తెలిసికొని తన దంతములను గోసి యొసగుటలో తానుకూడ నాతనికి తోడ్పడును. దంతములను గోసిన పిదప ఛద్దంతుడు చనిపోవును. పిదప వేటకాడు ఆ దంతములను గొని పోయి రాణికి చూపించును. రాణి వాటిని చూచినంతనే ఛద్దంతుడు మృతి నొందినట్లు తెలిసికొని తాను కావించిన యకార్యకరణమునకు బిట్టు వగచి ఆశోకభారమున గుండె బ్రద్దలై మరణించును. ఈ కథయే ఎనిమిదవచిత్రమున చిత్రితమైనది.

ఈ ఎనిమిదవ చిత్రమున రెండు విభాగము లున్నవి. ఈరెండువిభాగములను విడదీయుచున్నది నిలువుగా నున్న ఒక స్తంభమువంటిది. ఎడమవైపు విభాగమున పైన గజయూథమున్నది; ఇందుక క్రింద పెద్ద దంతముతో ఛద్దంతు డున్నాడు. చిత్రమున ఎడమకోన దిగువను చూపినది తామరకొలను. అందుండి పద్మములను దీసి వేఱొక యేనుగు ఛద్దంతుని కిచ్చుటయో, ఛద్దంతుడు మరొక యేనుగు కిచ్చుటయో జరుగుచున్నది. ఈవిభాగమున కుడిప్రక్క, సోణుత్తరుడు ఛద్దంతుని బట్టుకొనుటకై తీసిన గొయ్యి ఉన్నది. ఈగోతిలో కూలినాడు గజేంద్రుడు. వేటకానినుండి సకల వృత్తాంతమును దెలిసికొని, తనదంతముల నతడు కోసికొనుట కనుకూలముగ నుండునట్లు ఛద్దంతుడు కాళ్లు వంచి నేలమీద మోకరించినాడు. వేటకాడుకూడ తన మోకాళ్లను నేలమీద నానిచి ఛద్దంతుని దంతములను రంపముతో కోయుచున్నాడు. ఉదారహృదయుడై ఛద్దంతుడు రంపము నరొకకొనను తన తొండమునకు చుట్టబెట్టుకొని పట్టుకొని తన దంతములను కోయుటలో తానుకూడ వేటకానికి సహాయపడుచున్నాడు. దంతములను కోయుచుండగా గలిగిన తీవ్రబాధకు ఛద్దంతుడటుమటించిపోవు నుండుటచేత కానచ్చును, ఆదుర్భరబాధకు సూచకముగ తోకమెలికెలు తిరుగుచున్నది.

తరువాత ఈ గడియందే పైభాగమున, కోసిన దంతములను తీసికొని ఒక పొడుగాటి కర్రకు వాటిని కట్టివేసి ఆ కర్రను భుజముమీద

పెట్టుకొని శోణుత్తరుడు మోసికొని పోవుచున్నాడు.

ఈ యెనిమిదవ చిత్రము కుడిగడి యందు సింహాసనముమీద కాని రాజును, అతని యొడిలో అతని రాణియు గూర్చుండి యుండగా శోణుత్తరుడు తాను తెచ్చిన దంతములను ఒక చిన్నగంపలో పెట్టి వారికి చూపుచున్నాడు. వాటిని చూడగనే రాణి గుండె పగిలి చని పోయినది. ఒడినుండి పడిపోవుచున్న రాణిని రాజు పట్టుకొనుచున్నాడు. రాజు చుట్టునున్న పరిచారికలు రాణిని చూచి తొట్రుపాటునొంది భయ భ్రాంతులయి, విచారవదనములతో నున్నారు.

గోలీ శిల్పములలో పైనివివరించినవి కొన్ని. ఇంకను గలవు కాని శిల్ప చిత్రములు చెడిపోయి, అవి చక్కగ నుండనందున విడిచిపెట్టబడినవి.

ఈ గోలీ శిల్పములు క్రీస్తుశకము మూడవ శతాబ్దినాటివని యూహించుచున్నారు.

త్రిపురి కాంగ్రెస్



వాలంటీరుదళము : పతాకవందనోత్సవము (కడపటిదినము)

చిత్రపటములవివరణము

నాట్యకళా పితామహ శ్రీహరి ప్రసాదరావుగారు

ఆంధ్రదేశమున శ్రీహరి ప్రసాదరావుగారి నటనామాహాత్మ్యము తెలియనివా రుండరు. ఆంధ్రదేశమునందు మొట్టమొదట యేర్పడిన నాటకసమాజములలో గుంటూరు హిందూ నాటకసమాజము (రత్న కంపెనీ) ఒకటి. ఇందు శ్రీహరి ప్రసాదరావుగారు ప్రతి నాటకమున ప్రధాన నాయకపాత్రను, శ్రీ కోపల్లె హనుమంతరావుగారు నాయికా పాత్రను ధరించుచుండువారు. అదివరకు ఆ సమాజములో శ్రీ కొండుభట్ల సుబ్రహ్మణ్య శాస్త్రిగారి ఆధిపత్యమున వచన నాటకములు మాత్రమే ప్రదర్శించు చుండువారు. శ్రీ పోలూరి హనుమంతరావుగారి యాజమాన్యము వచ్చిన తరువాత హరి ప్రసాదరావుగారు చిత్రనళీయము, చేతీసంహారము, శాకుంతల, సారంగధర, హరిశ్చంద్ర మొదలగు పద్యములతో గూడిన నాటకములనుగూడ ప్రదర్శించువారు. శ్రీ ప్రసాదరావుగారు నటించిన రెండు నాటకములలోని రెండు దృశ్యములు ఈసంచికయందు చూపబడినవి.

* * *

శ్రీమతి టి. అన్నపూర్ణగారు

ఈ యాంధ్రమహిళామణి పంజాబు రాష్ట్రమునందలి అఖిల కళాశాలా, పాఠశాలా విద్యార్థులలో జరిగిన గానకళ పోటీ పరీక్షలో సితారు వాద్యమునను, గాత్రపాట యందును కృతార్థురాలై బహుమానములను పొందినది.

* * *

శ్రీమతి జి. కే. సీతాలక్ష్మిగారు

ఈబాలిక వయస్సు తొమ్మిదిన్నర సంవత్సరములు. తండ్రి జి. కే. రావుగారు. వెలమవారు. స్వగ్రామము, బొబ్బిలి (విశాఖపట్టణము జిల్లా); ప్రస్తుతము రంగూనులో నున్నారు.

ఈబాలిక ఫిడేలు వాద్యమున కదుసేర్పు సంపాదించినది ఈమె శ్రీమహాత్మ గాంధీ జన్మదినోత్సవ సందర్భమున సంగీతపు పోటీపందెములలో పాల్గొని, గెలుపొంది యొక వెండి పతకమును, సర్వతీయమహా సభా సందర్భమున ౨౯-౧౨-౧౯౩౯ వ తేదీని జరిగిన సంగీతపు పోటీపందెములలో పాల్గొని బర్మా ప్రధానియైన డాక్టరు బామాగారిచే మొదటి బహుమానము బంగారు పతకమును, రెండవ మార్వాడీ యువజన మహాసభా సందర్భమున ౮-౧-౧౯౪౦ వ తేదీని జరిగిన సంగీతపు పోటీపరీక్షలో పాల్గొని, మొదటి బహుమానము నంది, రంగూన్ విశ్వవిద్యాలయము వైస్ చాన్సెలరును, బర్మా శాసనసభ అధ్యక్షులునగు యూ. సేట్ గారిచే బంగారు పతకమును, ఇతర బహుమతులను, సర్టిఫికెట్లను బడసినది.

* * *

శ్రీ ముండా బుచ్చిరామారావుగారు

వీరు వాయవ్య సరిహద్దు (North Western Frontier Province)లో మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీస్‌లో ఉన్నతోద్యోగమునందున్న ఆంధ్రులు.







Edited, Printed and Published by S. Sambhu Prasad,
at Andhra Patrika Press, No.7, Thambu Chetty Street., Madras.